ఆయుర్వేద శిక్ష చతుర్థస్కంధము

4

రసౌషధవిజ్ఞానము

సంపాదకులు

ఆయుర్వేదోద్ధారక, భిషగ్రత్న,

డా॥ ఆచంట లక్ష్మీపతి, బి ఏ ఎమ్ బి, & సి ఎమ్

ప్రచురణ

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

1989

T. T. D. Religious Publication Series No. 351

ముందుమాట

ఆయుర్వేదో ధనుర్వేదో గాంధర్వశ్చేతి తే త్రయః
అర్థశాస్త్రం చతుర్థం తు విద్యా హ్యష్టాదశ స్మృతాః

ఆయుర్వేదం అష్టాదశవిద్యలలో ఒక్కటి అతిప్రాచీనమైనది అశ్వనీదేవతలు దేవవైద్యులనీ, ఇంద్రాదులకు చికిత్సలు చేశారనీ పురాణాలు చెపుతున్నాయి అమృతం అజరత్వమునూ, అమరత్వమునూ, ప్రసాదించే రసాయనం కదా! అది సముద్ర మథన సమయంలో ధన్వంతరిచే వెలికి తీసుకరాబడింది సోమయాగంలో సోమలత వుపయోగింపబడటం అందరెరిగినవిషయమే చంద్రుడికి ఓషధీశుడనిపేరు వెన్నెలచేత అనేకములైన ఓషధులు ఫలపుష్పములై ప్రజోపయుక్తము అవుతున్నది సంజీవని అనే ఓషధిని తెచ్చి హనుమంతుడు మూర్ఛితులైన వానరులకు ప్రాణదానం చేశాడు ఈనాడుకూడా కొందరు శల్యవైద్యులు పరంపరగా ఆకువసరుతో, విరిగిన ఎముకలను పరిచేసి మహోపకారం సల్పడం జగద్విదితమే

ఆయుర్వేదవిద్య వేదకాలంనుంచి భారతీయుల ఆదరాభిమానాలతో బహుముఖంగా అభివృద్ధిచెందిన అమోఘ ప్రక్రియ అనడం నిస్సందేహం పరదేశీయుల వైద్యవిధానం భారత దేశంలో చక్కగా పాతుకపోవడంవల్ల, పైగా ఆ విధానం స్వల్పకాలంలో, తాత్కాలికమైనా ఉపశమనం కూర్చడంవల్ల జనసామాన్యం దానిపై మోజు చూపడంవల్ల మన ఆయుర్వేదం అంతగా ముందుకురాలేక పోతున్నది

ఈ స్థితిలో ఆయుర్వేద వైద్యవిధానమును ఉద్ధరించుటకు చేయదగిన ప్రయత్నాలలో అతిముఖ్యమైనది ప్రాచీనాయుర్వేద గ్రంథాల పునర్ముద్రణ ఆ పుస్తకాల కోవకు చెందిన గ్రంథం ఈ "రసౌషధవిజ్ఞానము" ఈ గ్రంథ సంపాదకులు డాక్టరు (స్వ)

ఆచంట లక్ష్మీపతిగారు ఆయుర్వేద అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులువారు

భిషగ్రత్న లక్ష్మీపతిగారి సంపాదకత్వమున వెలువడిన ఈ అమూల్య గ్రంథములో రసము – దాని స్వరూప స్వభావములు, పుటాదులు వేయువలసిన విధానము, రోగములపై దాని ఉపయోగము విపులముగా చర్చింపబడినది మరియు అనేక మూలికలు, లోహములు, రత్నములు వాటి భేదములు నాణెము గుర్తించు విధానము శుద్ధిపరచురీతి తెలుపబడియున్నది

పలురకముల రోగములను మాన్పగల భస్మములు, రసములు, రసాయినములు, లేహ్యములు తయారుచేయువలసిన విధానము ఈ గ్రంథం చక్కగా వివరించి చెపుతుంది

తి తి దేవస్థానంవారు తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద శాశాలను స్థాపించి ఐదుసంవత్సరముల కోర్సు ప్రవేశ పెట్టటమేగాక రెండు ఆయుర్వేద చికిత్సా కేంద్రాలుకూడా నిర్వహిస్తున్నారు

ఆయుర్వేద కళాశాలలో వైద్య విద్య నభ్యసించే విద్యార్థులకేగాక ఆరోగ్యాన్ని అభిలషించే జనసామాన్యమునకు గూడ ఎంతో ఉపకరిస్తుంది ని మా విశ్వాసం ఈ గ్రంథమును తి తి దేవస్థానమువారు స్వీయ ప్రచురణగా స్వీకరించి పునర్ముద్రణ చేయుగలిగినందుకు సంతోషిస్తున్నాము

సిహెచ్ వేంకటపతిరాజు,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి

ముదివర్తి కొండమాచార్యులు
Asst to the Controller of Publications
20—9—89

పీఠిక

ఆయుర్వేదశిక్ష - ఔషధగ్రంథమునందలి నాల్గవభాగము రసౌషధ విజ్ఞానమనువిషయము ప్రథమభాగముయొక్క సంపాదకీయ ప్రస్తావనముబట్టి పాఠక మహాశయులకు విదితమేగదా!

వ్యాధిసామాన్యమునకు జేయుచికిత్స 'దైవవ్యపాశ్రయము, యుక్తివ్యపాశ్రయము, సత్త్వావజయము' అని మూడువిధములుగా నున్నది. అందు చరకాదులచే త్రివిధ చికిత్సలలో మణిమంత్రాదిరూపము దైవవ్యపాశ్రయముగా జెప్పబడి, తత్తత్ప్రకరణములందు ఆయావిధానములు నిరూపింపబడినవి. అయితే, రసతంత్రప్రవర్తకులు 'సాద్యైవీ' త్యాదివాక్యములచే రసముతో జేయబడు చికిత్సయే దైవవ్యపాశ్రయ చికిత్సయని దెలిపియున్నారు. అందుచే నీ విషయములో మతభేదము గాన్పించుచున్నది. ఏది యెటులున్నను అనేక వ్యాధులలో రసౌషధ ప్రయోగముచే రోగి యతిశీఘ్రముగా వ్యాధివిముక్తుడగుట తథ్యము. ఈ విషయమునుగురించిన వివరము ఈ గ్రంథమునందలి యుపోద్ఘాత ప్రకరణమునందు జూడనగును.

రసతంత్రప్రవర్తకులు తమచికిత్స కనేక ఖనిజములను గ్రహించియున్నారు. వీటిసమ్మేళనములో తమచికిత్సాభాగమును విస్తరింపజేసిరి. అయితే వీరలు కేవలము పాదరసమునకే ప్రాధాన్యత నిచ్చినట్లును, మిగిలిన ఖనిజములను ఆ రసముతో నయ్యది సర్వవ్యాధులందు ప్రయోగపడుట కనువగునటుల సంయోగపరచుటకు వానిని గ్రహించియున్నట్లును తత్తత్ప్రకరణములందలి 'మాతబంధనకారకాః ,'' అను మున్నగు వాక్యములచే దెలియగలదు. కాని, అంతమాత్రమున రసేతరఖనిజములకు స్వతంత్రప్రయోగార్హత లేదని తలంపరాదు. అవియు సర్వవ్యాధులందు స్వతంత్రముగ ప్రయోగింపబడుచునే యున్నవి. అయితే రసశాస్త్రమునం దెచ్చట జూచినను బాహుళ్యముగ

నయ్యెవి రసముతో మిశ్రము జేసి యుపయోగింపబడినట్లు తెలియుచున్నది గాని, వాటికి వ్యస్తప్రయోగములంతగా నున్నట్లు గానరాకున్నది ఇందుచే నీ శాస్త్రమున పాదరసమే ప్రధానద్రవ్యముని వారిచే గ్రహింప బడినట్లు చెప్పవలసి వచ్చుచున్నది

చరక సుశ్రుతాదులు తమతమ సంహితలలో ద్రవ్యవిభాగమును జేయునప్పుడు పార్థివవర్గములో నీ ఖనిజములను దెలిపియుండియు, వీనిని గమతమ చికిత్సాభాగములలో విరివిగా బ్రయోగింపక కేవలము వన స్పతులనే యేల స్వీకరించియున్నారో చెప్పుటకు వీలుగాకయున్నది వీరియు పేతునుబట్టి యూహింపగా వారికి సమకాలమునందుగాని, పూర్వకాలమునందుగాని యీ ఖనిజద్రవ్యములతో జేయబడు చికిత్స ప్రత్యేకముగ వాడుకలో నొక తెగవారిచే నవలంబింపబడుచున్నట్లు తెలియగలదు అటులగానిచో నంతప్రఖ్యాతమైన చికిత్సాశాస్త్రము యొక్క ప్రవర్తకులగు చరకాదులు తమగ్రంథములందు ఖనిజేతర ద్రవ్యములకంత ప్రాధాన్యతనొసంగి, యీ ఖనిజముల కచ్చటచ్చట మిగుల స్వల్పప్రయోగములను మాత్రమే దెలుపుచుండుటకు తగిన ప్రబలమైన హేతువ్వంతరము గానుపించకున్నది

ఈ శాస్త్రము క్రీస్తుశకపరమునందు ప్రవర్తింపజేయ బడినట్లుగా పాశ్చాత్యవర్గమువారు దెలుపుచున్నారు కాని కొన్ని ప్రమాణాంతర ములచే నిమ్మది క్రీస్తుకు పూర్వముననే ప్రవర్తింపజేయ బడినట్లు చెప్ప వలసియున్నది ఈ శాస్త్రప్రవర్తకు లొక లోహమును మరియొక లోహ ముగా బరిణమింపజేయుటకు నలయు పరిశోధనలు వేదకాలమునందే జేసియున్నట్లు ఈ క్రిందివచనములనుబట్టి స్పష్టమగుచున్నది అందు వెండి బంగారముగా మార్చబడినట్లు సూచించు మంత్రమిట్లు దెలుపబడినది

'తద్దుర్వర్ణం హిరణ్యమభవత్। తద్దుర్వర్ణస్య హిర ణ్యస్యజన్మ। సద్వితీయ మతప్యత। సోऽతామ్యత్।

సమ్రాడ్గ్వాభవత్। తత్సువర్ణం హిరణ్యమభవత్।
య ఏవం సువర్ణస్య హిరణ్యస్య జన్మ వేద।
సువర్ణ ఆత్మనా భవతి। దుర్వర్ణోఽస్య భ్రాతృవ్యః॥"
(తై-బ్రా అ 2 - ప్ర 2 - అను 4)

మరియు, నీకాలమున ఖనిజములతో జేయుచికిత్సగూడా నీ క్రిందివాక్యము తెలుపుచున్నది

"శూషం సరస్వతీభిషక్। సీసేన దువా ఇంద్రియం॥"
(తై-బ్రా-అ 2 ప్ర 6 అను 11)

అని వేదములలోగలదు

చరకమునందును, ఈ క్రింది ప్రయోగములచే రసౌషధచికిత్స ప్రచారములో నుండెనని తెలియగలదు

(1) "పక్వాత్యాష్టౌ చోద్ధృత్య కనక రజత తామ్ర ప్రవాళ కాలాయస చూర్ణభాగ సంయుక్తం॥'
(చ-చి-అ 1 - పా 1-58)

(2) "సమనశ్శిలాః। నేత్రాంజనం మణీనామోషధీనాంచ మాంగల్యానాం విషస్యచ। ధారణా జగదానాంచ సేవనాన్న దవేజ్జ్వరః॥"
(చ-చి-అ 3-306, 309)

(3) "వైడూర్యముక్తా మణిగైరికాణాం మృచ్ఛంఖ హేమామలకోదకానాం। పానాచ్ఛమంగచ్ఛతి రక్తపిత్తం॥'
(చ-చి అ 4-79)

(4) "పంచమూలీ కషాయేణ సక్షౌద్రేణ శిలాజతు। పిబేత్తస్య ప్రయోగేణ వాతగుల్మాత్ప్రముచ్యతే॥"
(చ-చి-అ 5-89,)

(5) "శిలీత ప్రయోగో రసేనజాత్యాః సమాక్షికః పరమః। సప్తదశ కుష్ఠఘ్నీ మాక్షిక ధాతుశ్చ మాత్రేణ। శ్రేష్ఠం గంధకయోగాత్ సువర్ణమాక్షిక ప్రయోగాద్వా। సర్వవ్యాధి నిబర్హణమద్యాత్కృష్టి రసంచ నిగృహీతం॥ వజ్రశిలాజతు సహితం సహితం వా యోగరాజేన సర్వవ్యాధి ప్రశమనమద్యాత్కృష్టి నిగృహ్యనిత్యంచ॥"

(చ-చి అ 7-70, 72)

అని చరకమున రసగంధకాది ఖనిజముల ప్రయోగములు జ్వరాది వ్యాధులందు తెలుపబడినవి

(1) "ఊషకసైంధవ శిలాజతు కాసీస ద్వయహింగూని తుత్థకంచేతి। ఊషకాదిః అశ్మరీ శర్కరా మూత్రకృచ్ఛ్ర గుల్మ ప్రణాశనః॥"

(సు-సూ అ 38-37 38)

(2) "అంజన రసాంజన నాగపుష్ప అంజనాది ర్గణో హ్యేష రక్తపిత్త నిబర్హణః॥"

(సు-సూ-అ 38-41,42)

(3) "కాసీసం రోచనాంతుత్థం హరితాలం మనశ్శిలాం।
మాసాదూర్ధ్వం తతస్తేన కృష్ణ మాలేపయే
ద్వ్రిణం॥" (సు-చి-అ 1-97, 98)

(4) "సౌరాష్ట్రీ గైరికం తుత్థం పుష్పకాసీస సైంధవం।
రోధ్రం రసాంజనం దార్వీం హరితాలం మనశ్శిలాం।

> తచ్చూర్ణం క్షౌద్రసంయుక్తం ఉపదం శేషు
> పూజితం॥'' (సు-చి-అ 19-41)

(5) ''వైడూర్యం యత్ స్ఫాటికం వైద్రుమంచ మౌక్తం
శాంఖం రాజతం శాతకుంభం। చూర్ణం సూక్ష్మం
శర్కరా క్షౌద్రయుక్తం శుక్తింహన్యా దంజనంచైత
దాశు॥'' (సు-ఉ-అ 10-15)

(6) ''మండూర లోహాగ్నివిడంగ పథ్యా వ్యోషాంశకః
సర్వసమాన తాప్యః। పాండ్వామయంహా న్త్య
చిరేణఘోరం॥'' (సు-ఉ-అ 44-23)

ఈ మున్నగు ఖనిజప్రయోగములు సుశ్రుతమునగూడ చెలుపబడియున్నవి ఇటుల చికిత్సావిషయములనుబట్టి చూడగా నీశాస్త్రము క్రీస్తుకు పూర్వముననే వ్యాప్తిలోనున్నట్లు విశదమగుచున్నది

రసశాస్త్రప్రవర్తకులు పాదరసమున కత్యంతప్రాముఖ్యత నొసంగియున్నట్లు ఇంతకుముందే జెప్పియున్నాము రసము మిక్కిలి శక్తివంతమైనది దీని ప్రభావమును శ్రీభగవద్గోవింద పాదులిట్లు తెలిపియున్నారు

> ''పరమాత్మనీవ నియతం భవతి లయోయత్ర భవతి
> సర్వసత్వానాం। ఏకోఽసౌరస రాజః శరీరమజరా
> మరం కురుతే॥' (ర-హృ)

మరియు,

> ''మూర్ఛిత్వా హరతి రుజం బంధన మనుభూయముక్తి
> దోభవతి। అమరీ కరోతి సుమృతః కోఽన్యః కరు
> ణాకరః సూతాత్॥'' (ర-హృ)

మరియు, నిత్యనాథసిద్ధుడు—

"సిద్ధే రసే కరిష్యామి నిర్దారిద్ర్యమిదంజగత్"

అనియు,

"నిర్దారిద్ర్యమిదం జగత్"

అనియును తెలియుచున్నాడు. ఇట్టుల నీ రససిద్ధులు పాదరసముపై ననేక పరిశోధనలు జేసి, తత్ప్రభావమును లోకమునకు పైవిధముగ వెల్లడించియున్నారు. ఇక నిట్టిరస సమ్మిశ్రితములైన యౌషధముల సహాయమున జేయబడు చికిత్సా ప్రభావమును గురించి వేరుగ జెప్పవలెనా?

ఈ రసౌషధవిజ్ఞానము మిక్కిలి విపులమైనది. ఈ శాస్త్రము నంతను మేము తిరిగి యాంధ్రమున వ్రాయుట యసమంజసమగును. కాని యందలి ముఖ్యసూత్రములను ఆయుర్వేదము నభ్యసించువారలకు సులభముగ బోధపడునటుల విమర్శించి యీ గ్రంథమున సమకూర్చియున్నాము. ఇయ్యది ఖనిజవర్గము విషవర్గము జాంతవవర్గము అను మూడు విభాగములతో గూడి యున్నది.

అందు ఖనిజవర్గమున పాదరసముయొక్క సంస్కారములు జారణాంతవరకు విపులముగ చర్చింపబడినవి. మిగిలినవి రసవాదముకొరకు జెప్పబడినవిగాన యయ్యవి యిందు విడువబడినవి. సర్వసామాన్యముగ వ్యాధులం దుపయోగింప దగియున్నవిగాన ఉపరసములకును లోహములకును రత్న-ఉపరత్నములకును శోధనమారణములు మాత్రమే వర్ణింపబడినవి. మరియు నా ఖనిజద్రవ్యము జేరియున్నట్టియు, వ్యవహారములో ప్రసిద్ధికెక్కినట్టియు, నత్యంతఫలప్రదమగునట్టియు రసౌషధయోగములును, వాని నిర్మాణవిధానములును, అందందు స్వానుభూత విధానములును ప్రతిద్రవ్యముయొక్క కడపట జేర్చియున్నాము. ఈ యోగములు వైద్యవిద్యాభ్యాసకులకును, వైద్యాభ్యాసకులకును గూడ మిక్కిలి యుపయోగకరములుగా నుండునని మాయాశయము.

ఈ రసౌషధములయొక్కయు, ఇతరౌషధముల యొక్కయు సూచికను విషయసూచికతో జతపరచి యున్నాము మరియు, రసౌషధనిర్మాణము వలన, వానిశోధన మారణాదిసంస్కారములకును అనేకములగు ఉపకరణము లవసరములుగాన, అవి ప్రస్తుతమెంతవరకు గావలెం యున్నవో వానిని తత్తత్ప్రకరణములందు వివరించియున్నాము శాస్త్రమునందలి సాంకేతికపదముల (పారిభాషికపదముల) యొక్క వివరణముగూడా తత్తత్ప్రసంగములందు నిరూపింపబడినవి మరియు, నవసరములని తలపబడునట్టి మానపరిభాషయు, మరికొన్ని యంత్రపుటాదుల వివరణమును పరిశిష్ట ప్రకరణమున చేర్చియున్నాము

విషవర్గము: రెండవభాగమున విషముయొక్క స్వరూపము, వాని యధిష్ఠానభేదములు, వానిమాత్రాపరిమితి, ప్రస్తుతము లభించునట్టి స్థావరవిషములయొక్కయు, జాంగమవిషములయొక్కయు ప్రత్యేకగుణములు, వీటిశోధనము మాత్రాధిక్యతచే గలుగు వికారములు తత్తద్వికారశమనోపాయములు మున్నగునవి వర్ణింపబడినవి

మూడవభాగమగు జాంగమవర్గమున జాంగమద్రవ్య నిరూపణము, అందు హెచ్చుఉపయోగమునందున్న కస్తూరి, గోరోజనము, లాక్షా, మధు, మధూచ్ఛిష్టము, క్షీరవర్గము, క్షీరవికృతులగు దధితక్రనవనీత ఘృతవర్గములు, మూత్రవర్గము వీని నిరూపణము, గుణవర్ణనములను విషయములు చేర్చబడినవి ఈ జాంగమములలో నింకను అనేకములు చెప్పబడియున్నను వాటికి సత్ప్రయోగములు మాత్రమే యుండుటం జేసి వానినెల్ల గ్రంథవిస్తరభీతిచే నిందుచేర్చక విడిచిపెట్టితిమి

ఇటుల శాస్త్రసాంప్రదాయములకు విరుద్ధముగాక యథోక్త విధానమున నీ శాస్త్రమునందలి విషయములు ఎల్లరకును సులభముగ

తెలియునట్లు ఇందు వివరింప బ్రయత్నించితిమి ఇట్టి గ్రంథము నాయుర్వేదము నభ్యసించువారలును, ఆయుర్వేదాభిమానులును సాదరమున స్వీకరించుదురని ఆశించుచున్నాము

ఇది మా ప్రథమప్రయత్నమగుటచే ననేక లోపములుండవచ్చును విజ్ఞులావిషయములను సాదరముతో దెలిపినచో రెండవసారి వానినెల్ల కృతజ్ఞతతో సవరించుకొందును

ఈ గ్రంథరచనకు మూలకారణభూతులును, అస్మద్గురువర్యులును, ప్రాణాచార్య, ఆయుర్వేదోద్ధారక, భిషగ్రత్నేత్యాది బిరుదాంకితులును, అగు శ్రీ శ్రీ శ్రీ ఆచంట లక్ష్మీపతి, బి యే, యమ్ బి సి యమ్ మహాశయులకు నా కృతజ్ఞతను దెలుపుకొనుచున్నాను

ఇట్లు

బుధజనవిధేయుడు

ఇం॥ వేం॥ శర్మ

గ్రంథకర్త

విషయసూచిక

ఆయుర్వేదశిక్ష ఔషధస్థానము

ద్వితీయసంపుటము 4-వ భాగము

రసౌషధ విజ్ఞానము

N B, ఫుట్ నోటులలో వ్రాయబడిన విషయముగూడ మిగుల ముఖ్యమైనదగుటచే దానినిగూడ నీ విషయసూచికలో చేర్చియున్నాము Γ అను గుర్తు ఫుట్ నోటులలోని విషయమని సూచించును

3-వ అధ్యాయము

5-వ అధ్యాయము

6-వ అధ్యాయము

8-వ అధ్యాయము

రసౌషధ విజ్ఞానము

ఔషధయోగసూచిక

రసౌషధ యోగములు

ఇతరౌషధయోగములు

రసౌషధ విజ్ఞానమునం దుదహరింపబడిన

గ్రంథములపేర్లు—వాని సంకేతములు

రసరత్నసముచ్చయము	ర ర స
రసేంద్రసారసంగ్రహము	ర-సా సం
ఆయుర్వేదప్రకాశ	ఆ-ప్ర
రసరత్నాకరము	ర రత్నాకర
రసమంజరి	ర-మం
ఆనందకందము	ఆ-కం
భావప్రకాశ	భా-ప్ర
రసపద్ధతి	ర-ప
రసరత్నాకరము	ర-ర
రసహృదయతంత్రము	ర-హృ
రసకామధేను	ర-కా
పారదసంహిత	పా-సం
బసవరాజీయము	బ-ర
వైద్యచింతామణి	వై-చిం
రసయోగరత్నాకరము	ర-యో-ర
ఆంధ్రవైద్యచింతామణి	ఆం వై-చిం
భైషజ్యరత్నావళి	భై-ర
రసకామధేను	ర-కా-ధే
రాజనిఘంటు	రా-ని
రసప్రకాశసుధాకరము	ర-ప్ర-సు
అష్టాంగహృదయ ఉత్తరస్థానము	అ-హృ-ఉ

శార్ఙ్గధరసంహిత	శార్ఙ్గ-సం
ఆయుర్వేదవిజ్ఞానము	ఆ-వి
యోగరత్నాకరము	యో-ర
ఆంధ్రఆయుర్వేద ఫార్మసీ ఔషధయోగములు	ఆం ఆ-ఫా-ఔ-యో
రససంకేతకలిక	ర-సం-క
అష్టాంగహృదయచికిత్సాస్థానము	అ హృ-చి
శాలిగ్రామనిఘంటు	శా-ని
ధన్వంతరినిఘంటు	ధ-ని
గదనిగ్రహము	గ-ని
సుశ్రుతసంహిత	సు-సం
రసేంద్రభాస్కరము	ర-భా
వాగ్భటఉత్తరస్థానము	వా-ఉ
రాజవల్లభనిఘంటు	రా-వ
నిఘంటు ఆదర్శము	ని-ఆ
అనుపానమంజరి	అ-మం
చరకసూత్రస్థానము	చ-సూ
చరకచికిత్సాస్థానము	చ-చి
సుశ్రుతచికిత్సాస్థానము	సు-చి
సుశ్రుతఉత్తరస్థానము	సు-ఉ
సుశ్రుతకల్పస్థానము	సు-క
బృందమాధవము	బృంద
చక్రదత్త	చ-ద
వైద్యమనోరమ	వై-మ
నిఘంటురత్నాకరము	ని-ర
శోఢలనిఘంటు	శో-ని
శివదత్తనిఘంటు	శి-ద

సుశ్రుతశారీరస్థానము	సు-శా
రాజమార్తాండము	రా-మా
వంగసేన	వం-సే
హారీతసంహిత	హా-సం
వైద్యజీవనము	వై-జీ
వాగ్భటశారీరస్థానము	వా-శా
వైద్యనిఘంటు	వై-ని
బృహద్యోగతరంగిణి	బృ-యో
వైద్యకశబ్దసింధు	వై-శ-సిం
చరకకల్పస్థానము	చ-క
సుశ్రుతసూత్రస్థానము	సు-సూ
ఆత్రేయసంహిత	ఆ-సం
వాగ్భటచికిత్సాస్థానము	వా-చి
బృందమాధవము	బృం-మా
వాగ్భటము	వా
రసజలనిధి	ర-జ
రసతరంగిణి	ర-త
అష్టాంగసంగ్రహసూత్రస్థానము	అష్ట-సం-సూ
కాశ్యపసంహిత సిద్ధిస్థానము	కాశ్యప-సిద్ధి
అష్టాంగహృదయసూత్రస్థానము	అ-హృ-సూ
పరిభాషాప్రదీపిక	ప-ప్ర
ద్రవ్యగుణసంగ్రహము	ద్ర-గు-సం
సర్వౌషధిగుణకల్పము	స-గు-క

ఆయుర్వేద శిక్ష

(A Text-book of Ayurveda)

ద్వితీయ సంపుటము

ఔషధస్థానము

4 వ భాగము

రసౌషధవిజ్ఞానము

(ఖనిజవర్గము)

1-వ అధ్యాయము

ఉపోద్ఘాతము

శ్లో॥ యద్గండమండలగల న్మధువారిబిందు
పానాలసాతినిభృతా లలితా లిమాలా ।
సద్గుంజితేన వినిహన్తి నవేంద్రనీల
శంకాం స నో గణపతిః శివమాతనోతు ॥

శ్లో॥ ఇందీవరీభవతి యచ్చరణారవింద
ద్వంద్వే పురందర పురస్సర దేవతానాం ।
వందారుతాకలయతాం సుకిరీటకోటిః
శ్రీశారదా భవతు సా భవపారదా వ ॥

శ్లో॥ ఆధివ్యాధి సమూహపాటనపటు ర్దారిద్ర్యవిద్రావణో
లోకద్విష్టజరాపరాక్రమహరః పాపౌఘ నిర్నాశకః ।

స్వేచ్ఛాహార విహారసౌఖ్యజననో దివ్యాష్టసిద్ధిప్రద
శ్రీ శంభోః కరుణారసోరసవర స్తస్మై నమో మాభువి ॥

అనంతకళ్యాణ గుణప్రదమగు పాదరసమును బురస్కరించుకుని ప్రవర్తింపజేయబడినదియగుటచే నీ శాస్త్రము రసశాస్త్రమని చెప్పబడును. పాదరస మత్యంత రసాయన మగుటంజేసి దీనికి రసాయన శాస్త్రమని గూడ వ్యవహారము గలదు. ఈ రసాయన చికిత్సచే సిద్ధి పొందినవార లనేకులుగలరు. వారు సిద్ధులని వ్యవహరింపబడుచున్నారు.
(దర్శనములు 519-వ పుట చూడుము)

రససిద్ధులు

శ్లో॥ ఆదిమశ్చంద్రసేనశ్చ లంకేశశ్చ విశారదః।
కపాలీ మత్తమాండవ్యౌ భాస్కర శ్శూరసేనకః॥
రత్నఘోషశ్చ శంభుశ్చ సాత్త్వికో నరవాహనః।
ఇంద్రదో గోముఖశ్చైవ కలంబిర్వ్యాడి రేవచ॥
నాగార్జున స్సురానందో నాగబోధీయశోధనః।
ఖండ కాపాలికో బ్రహ్మా గోవిందో లంపకోహరిః
స ప్తవింశతి సంఖ్యాకా రససిద్ధి ప్రదాయకాః॥
ర-ర-స

అట్టి సిద్ధులలో ఆదిముడు చంద్రసేనుడు, లంకేసుడు విశారదుడు, కపాలి, మత్తుడు, మాండవ్యుడు భాస్కరుడు శూరసేనుడు, రత్నఘోషుడు, శంభువు, సాత్వికుడు, నరవాహనుడు ఇంద్రదుడు, గోముఖుడు కలంబి, వ్యాడి, నాగార్జునుడు, సురానందుడు, నాగబోధి యశోధనుడ, ఖండుడు, కాపాలికుడు, బ్రహ్మ, గోవిందుడు లంపకుడు హరి యనువారలు ముఖ్యులు. వీరలు రససిద్ధిని బడసి యీ శాస్త్రీయచికిత్స ననేకవిధములుగా విస్తరింపజేసిరి. ఈ చికిత్స మంత్ర

తంత్ర యంత్రాదులతో గూడినది యగుటంజేసి దైవ చికిత్సయని గూడ వ్యవహరింపబడుచున్నది. దీనియందు గ్రహింపబడిన ఖనిజము లనేకములు గలవు. అందు పాదరసము ప్రధానమైనది. ఇతరములగు ఖనిజములలో గొన్ని మహారసములు, ఉపరసములు, సాధారణ రసములు అని * కొందరిచేతను, కేవలము ఉపరసములని మరికొందరిచేతను † చెప్పఁబడినవి. మరికొన్ని ఖనిజములు రత్నములుగను, మరికొన్ని ధాతువులుగను జెప్పబడినవి. కొంద రీ రత్నములలో గొన్నింటిని ప్రధానరత్నములుగను, కొన్నింటిని యుపరత్నములుగను ధాతువులలో గొన్నింటిని ప్రధానధాతువులుగను, గొన్నింటిని యుపధాతువులుగను ‡ జెప్పుచున్నారు.

ఇవి యెల్ల ప్రధానముగు రసనామక ద్రవ్యమునకు రసాయనత్వమును సిద్ధింపజేయుటకై యీ శాస్త్రమున గ్రహింపబడినవి. అట్లని వీటికి వ్యాధులందు ప్రయోగార్హత లేదని తలంపరాదు. ఇవియు రసమువలె సమస్త వ్యాధులం దుపయోగింపదగినవియే. ఇటుల రసాది ద్రవ్యోపకరణములచే జేయబడు నీ రస చికిత్స యితర చికిత్సలన్నింటిలో నుత్తమమైనదిగా దలియదగినది.

---

* రస వాగ్భటుడు రసరత్న సముచ్చయమున నీ విధముగ జెప్పియున్నాడు.

† మంథాన భైరవుడు ఆనంద కందమునందును, మాధవాచార్యుడు ఆయుర్వేద ప్రకాశయందును అటుల జెప్పియున్నారు. మరియు నీ మాధవాచార్యుడు రసవాగ్భటునిచే మహారసాదివర్గములలో జెప్పఁబడిన గొన్ని ఖనిజముల నుపధాతువులనుగా గ్రహించియున్నాడు.

‡ మంథాన భైరవుడును, మాధవాచార్యుడును అటుల నుపరత్నములను, ఉపధాతువులను జెప్పియున్నారు.

రసౌషధమునకు శ్రేష్ఠత

శ్లో॥ సాధ్యేష్వభేషజం సర్వం ఈరితం తత్త్వవేదినా।
అసాధ్యేష్వపి దాతవ్యో రసోఽతః శ్రేష్ఠ ఉచ్యతే॥
ర-సా-సం

అల్పమాత్రోపయోగిత్వా దరుచే రప్రసంగతః।
క్షిప్రమారోగ్యదాయిత్వా దౌషధేభ్యోఽధికో రసః॥
ర-సా-సం

ముక్త్వైకం రసవైద్యంతు లాభం పూజాం చ కీర్తనం।
తృణకాష్ఠౌషధై ర్వైద్యః కో లభేత వరాటికాం॥ ఆ-ప్ర.

మూలికాదులతో జేయబడిన యౌషధము కేవలము సాధ్యములగు వ్యాధులందే ప్రయోగింపదగును అసాధ్యములగు వ్యాధులందు దీనిని ప్రయోగార్హత లేదు అనగా నిష్ప్రయోజనమైనదని భావము రసౌషధము సాధ్యములగు వ్యాధులందే గాకుండ నసాధ్యములగు వ్యాధులందుకూడ ప్రయోగింపదగియుండును అనగా రసౌషధ మెట్టివ్యాధులందు ప్రయోగింపబడినను అయ్యది నిశ్చితమైన ప్రయోజనకారి యగునని భావము మరియు నీ రసౌషధము మూలికాదికృతమువలెగాక ప్రయోగమునందు మిక్కిలి స్వల్పపరిమితిని గలిగియుండును అమ్లలవణకటుతిక్తకషాయ రసములవలెగాక దీనికి యరుచియందు ప్రసక్తియే యుండనేరదు అనగా నాస్యమున కెట్టి వికారమును గలిగింపక యనాయాసముగ నాస్వాదింపదగియుండును ఆస్వాదించినయెడల మిక్కిలి యచిరకాలముననే సునిశ్చిత ఫలప్రదమగును వరాటికాతుల్యముగు (గుడ్డిగవ్వంతైనను విలువలేని) తృణకాష్ఠాదికృతచికిత్సవలెగాక యీ రసచికిత్స యార్థికముగను, పారమార్థికముగను నుత్తమమైనది కావున చికిత్సలకెల్ల నిట్టి గుణవిశిష్టమైన యీ రసచికిత్స తలమానికమని వేరుగ జెప్పవలెనా?

రసోపరసాదులకు శోధనాదుల ఆవశ్యకత

౯॥ ఏవం సర్వ ఉపరసాః ధాతవః ఉపధాతవో
రత్నాన్యుపరత్నాని విషోపవిషప్రభృత
యశ్చ శుద్ధాఃసన్తో మృతా అమృతావా
యథావచనం యోజ్యాః నాశుద్ధా ఇతి॥ ఆ-ప్ర

ఇందుపయోగింపబడు ద్రవ్యములలో గొన్ని భూమియందును, గొన్ని జలమునందును గొన్ని పర్వతములందును లభించునవి యగుటం జేసి వానికట్టి సహవాసమువలన తత్తద్దోషములు సంక్రమించును ఈ దోషములను యథావతుగా దొలగించిననేగాని యవి యుపయోగార్హములు గా నేరవు ఇంతియేగాకుండ నవి వికారప్రదములుగా గూడ నగును అందుచే వాటినుపయోగించుటకు ముందు గా తత్తద్దోషనివృత్తికై చక్కగా శోధింపవలెను కొన్ని యిటుల శోధించిన మాత్రాన ఉపయోగింపదగియుండును మరికొన్ని శోధనమారణములు జేయబడిగాని యుపయోగింపదగియుండవు మారణమనగా భస్మీకరణము ఇందువలన నాయాద్రవ్యములకు మిక్కిలి లఘుత్వమేర్పడి శారీరకధాతువులందు లీనమగునట్టి యతిసూక్ష్మపరిణామమును బొందినవి యగును ఈ పరిణామము నిర్దుష్టముగ నైనదా లేక దుష్టముగ నున్నదా యని నిర్దిష్ట భస్మపరీక్షాక్రమము * ననుసరించి పరీక్షించినయ్యెడల నే

---

* భస్మపరీక్ష—శ్లో॥ మృతం తరతియత్తోయే లోహం వారితరంహితత్। అంగుష్ఠ తర్జనీ పృష్టం యత్తద్రేఖాంతరే విశేత్॥ మృతలోహం తదుద్దిష్టం రేఖాపూర్ణాభిధానతః। గుడగుంజా సుఖస్పర్శ మధ్వాజ్యైః సహయోజితం॥ నాయాతి ప్రకృతిం ధ్మానా దపునర్భవ ముచ్యతే। తస్యోపరి గురుద్రవ్యం ధాన్యం చోపనయేద్ధ్రువం॥ హంస

వాటిని యుపయోగించవలెను. అయ్యది దుష్టమైన పరిణామమైనచో శరీరమున నుపకారము చేయుటకు మారుగా నపకారమునే జేయునది యగును. కావున ఈ విషయమై వైద్యుడు మిక్కిలి బుద్ధికుశలత గలిగి యుండవలెను.

ఖనిజముల నిట్టుల పరిణమింపజేయుటకు గొన్ని సాధనము లవసరములైనవి. అవి పుటయంత్రములని చెప్పబడును. ఇవి యనేకవిధములుగా నుండును. వీటి వివరణము ప్రత్యేకముగ తత్తత్ప్రకరణముల గావింపబడును.

వత్తీర్యతే వారిణ్యుత్తమం పరికీర్తితం। కాష్ఠ్యేణ సహాసంయుక్తం ధ్మాతం కాష్ఠ్యేణ చేల్లగేత్॥ తదా నిరుత్థ మిత్యుక్తం లోహం తదపునర్భవం॥ ర-ర-స భస్మపరీక్ష --వారితరము, రేఖాపూర్ణము, అపునర్భవము ఉత్తమము నిరుత్థము అని యైదువిధములు మూతి వెడల్పుగనుండు ఒక కాచపాత్రను శుద్ధజలముచే పూరించి మృతలోహమును మిక్కిలి స్వల్పముగ నాజలముపై నుంచిన యది నీటిలో మునుగక పైననేయుండి యొకప్రక్కనుండి మరియొక ప్రక్కకు చలనముగలిగి యున్నచో నట్టిది వారితరభస్మమనబడును. మృతలోహమును కొద్దిగా నంగుష్ఠ తర్జన్యంగుళములతో గ్రహించి, తిరిగి విడిచిపెట్టి చూచినచో నా యంగుళములయొక్క రేఖలమధ్య నంటుకొనియున్న నయ్యది రేఖాపూర్ణ మనబడను. బెల్లము, గురివెందగింజ, గుగ్గిలము, తేనె, నెయ్యి అనునవి మిత్రపంచక మనబడును. ఈ మిత్రపంచకముతో సమానముగ మృతలోహమును జేర్చి మర్దించి, గోళముగా జేసి, దీని నొకమూసయందుంచి కోష్ఠీయంత్రమున నూదినచో నట్టి భస్మకు తిరిగి నిజస్వరూపము గలుగ

ఈ ఖనిజద్రవ్యము లిట్లుపయోగార్హతను జెంది వ్యస్తముగను, సమస్తముగను నుపయోగింపబడుచుండును వ్యస్తముగ ననగా విడి విడిగా నుపయోగింపబడునవి సమస్తముగ ననగా రెండుగాని, మూడు గాని, యనేకముగాని ఖనిజములు గ్రహింపబడి, వాని నేకరూపమున సంయోగపరచి యుపయోగించుట ఈ రసయోగములు సాధారణముగా రసగంధక మిశ్రితములుగనే యుండును అందుచే నివి పక్వాపక్వ భేదముచే రెండువిధములుగ సిద్ధముజేయబడును అందు పక్వౌషధము లగ్నిసంయోగముచే జేయదగియుండును ఇవియే పంటౌషధములనియు, సిందూరములనియు వ్యవహరింపబడుచుండును అపక్వౌషధములు అగ్ని సంయోగములేక కేవలము మర్దన భావనాది సంస్కారములచే జేయదగి యుండును ఇవి కజ్జల్యౌషధములని వ్యవహరింపబడుచుండును†

కుండిన నయ్యది యపునర్భవ మనబడును వారితరపరీక్ష యందువలె మృతలోహమును జలముపై వేసి దానిపై బరువుగనుండు నొక బియ్యపుగింజ నుంచినచో నప్పుడుగూడ నది నీటిలో మునుగక హంసవలె తేలి (ఒకటికంటె హెచ్చుగ గూడ బియ్యపు గింజలను మోయగల శక్తిని కొన్ని భస్మములు కలిగియుండును) నీటిపై యొకప్రక్కనుండి మరియొక ప్రక్కకు ఆడుచున్న నయ్యది యుత్తమమనబడును అపునర్భవ పరీక్షకు నిలిచిన లోహభస్మను వెండితో జేర్చి కోష్ఠియంత్రమున నూదినచో నది వెండితో నంటికొనియుండిన యాభస్మ నిరుత్థమనబడును

† శ్లో॥ ధాతుభి ర్గంధకాద్యైశ్చ నిర్ద్రవైర్మర్దితో రసః । సుశ్లక్ష్ణః కజ్జలాభోఽసౌ కజ్జలీ త్యభిధీయతే॥ ర-ర-స పాదరసమును ధాతువులతోను గంధకాదులతోను జేర్చి

ఈ ద్వివిధౌషధ నిర్మాణమునకుగూడ కొన్ని యంత్రముల సహాయ మావశ్యకమైయున్నది ఈ యంత్రములయొక్కయు, సౌషధనిర్మాణము యొక్కయు వివరణములు ప్రత్యేకముగ నాయా ప్రకరణములందు గావింపబడును.

మరియు నీరసములయొక్క సిద్ధికి మరికొన్ని ద్రవ్యములుగూడ నీ శాస్త్రమున గ్రహింపబడియున్నవి అవి విషములు, క్షారములు, జాంతవములు అని చెప్పబడును. ఇవిగూడ తత్తత్ప్రకరణమున ప్రత్యేకముగ వివరింపబడును.

రసశాస్త్ర విభాగములు

శ్లో॥ నిశ్రేయసేతువైద్యానాం వ్యాధితానాం హితాయచ।
వాదినాం కౌతుకార్థాయ వృద్ధానాం దేహసిద్ధయే॥
మంత్రిణాం మంత్రసిద్ధ్యర్థం విదితాశ్చర్యకారకం।
పంచఖండ మిదంశాస్త్రం సాధకానాం హితాయచ॥
రసఖండేతువైద్యానాం వ్యాధితానాం రసేంద్రకే।
వాదినాం వాదఖండేచ వృద్ధానాంచ రసాయనే।
మంత్రిణాం మంత్రఖండేచ రససిద్ధిః ప్రజాయతే॥

రసరత్నాకర

ఇట్టి యుత్తమములగు చికిత్సాంగములతోను, నియమములతోను గూడిన యీ రసశాస్త్రము రసఖండము, రసేంద్రఖండము, వాదిఖండము, రసాయనఖండము, మంత్రఖండము అని యైదుభాగములుగ విభజింప

ద్రవరహితముగా కాటుకవలె మర్దించినచో నయ్యది కజ్జలి యనబడును ఈ కజ్జలి సహితముగ మర్దనభావనాది సంస్కారములతో నగ్ని సంయోగము లేకయే నిర్మింపబడునట్టివి కజ్జల్యౌషధములు

బడినది. అందు వైద్యుల శ్రేయస్సుకొరకు వివిధములగు ఖనిజములు మహారస ఉపరస-ధాతు-రత్న భేదముచే విభాగింపబడి వీటికి ప్రత్యేకముగ లక్షణములు, భేదములు, శోధన మారణ సత్త్వపాతనాది ప్రక్రియా విశేషములు ఈ ప్రక్రియా విశేషములకు వలయు యంత్రాద్యుపకరణములు మున్నగువానితో వర్ణింపబడినట్టి భాగము రసఖండమనబడును. ఈ రసఖండమున చేర్కొనబడిన ఖనిజములతో వ్యాధిపీడితులకు హితమగునట్లు తత్తద్వ్యాధులం దుపయోగించునట్టి వివిధౌషధ నిర్మాణ విధులతో వర్ణింపబడినట్టిది రసేంద్రఖండమనబడును. వృద్ధులకు హితమగునట్లు అనగా జరామరణముల రేకుండజేయుటకు అనువగునట్లు పై ద్రవ్యములలో నిర్మించిన రసాయనౌషధములతో వర్ణింపబడినట్టిది రసాయనఖండమనబడును. తామ్రము, వంగము మున్నగు లోహములను పాదరససహాయమున స్వర్ణాద్యుత్తమలోహములుగ బరిణమింపజేయుటకు వలయు రససంస్కారవిశేషములతో వర్ణింపబడినట్టిది వాదఖండమనబడును. ఈ ప్రక్రియావిశేషములన్నియు యథాశక్తిగ సిద్ధించుటకు వలయు మంత్రవిశేషములతో వర్ణింపబడినట్టిది మంత్రఖండమనబడును.

ఈ యైదుభాగములలో కడపటి రెండుభాగములందు చెప్పబడిన ప్రక్రియావిశేషములు మిగుల ప్రయాసభూయిష్ఠములగుటచేతను, అందువలయు సాధనసంపత్తి లభ్యము గాకపోవుటచేతను నీ రెండింటినివిడచి, మొదటి మూడు విభాగములును విశేషముగ నవలంబింపదగియుండును.

సంప్రదాయానుసరణమునకు ఆవశ్యకత

శ్లో॥ నక్రమేణ వినా శాస్త్రం నశాస్త్రేణ వినాక్రమః।
శాస్త్రం క్రమయుతం జ్ఞాత్వాయః కరోతి ససిద్ధిభాక్॥
నాసౌ సిద్ధి మవాప్నోతి యత్నకోటి శతైరపి।
తస్మాత్సర్వ ప్రయత్నేన శాస్త్రోక్తాం కారయేద్భిషక్॥

ర-రత్నాకర

క్రమభిన్నముగ నేశాస్త్రము నుండనేరదు శాస్త్రభిన్నముగ నే క్రమమును ఒప్పదు కావున క్రమయుతముగు శాస్త్రమును జక్కగా దెలిసికొనవలెను మరియు శాస్త్రమర్యాదలను (సంప్రదాయములను) విడచి యనేకకోట్ల ప్రయత్నములు చేసినను రసనిర్మాణము సిద్ధింప నేరదు కావున యెల్లప్పుడును శాస్త్రసాంప్రదాయముల ననుసరించుట యుక్తము

2-వ అధ్యాయము

రసము

రసనామములు

శ్లో॥ రసేంద్రః పారదః సూతః సూతరాజశ్చ సూతకః।
శివబీజో రసస్సప్త నామాన్యేవం రసస్యతు॥

ర-సా-సం

రసేంద్రము, పారదము, సూతము, సూతరాజ, సూతకము, శివ బీజము, రసము అను నీ యేడును రసనామములు

రసలక్షణము

శ్లో॥ అన్త స్సునీలో బహిరుజ్జ్వలో యో
మధ్యాహ్న సూర్యప్రతిమప్రకాశః।
శస్తోఽథధూమ్రః పరిపాండురశ్చ
చిత్రో నయోజ్యో రసకర్మసిద్ధ్యై॥ ర-మం

అంతర్భాగమున నీలవర్ణమును, బహిర్భాగమున మిగుల ప్రకాశ మును మధ్యాహ్నకాలమునందలి సూర్యునివంటి కాంతిని గలిగినట్టి రసము ప్రశస్తమైనదియగును ధూమ్రవర్ణమును, పాండురవర్ణమును, చిత్రవర్ణమును గలిగినట్టి రసము గ్రహింపదగినదికాదు

రసదోషములు - వికారములు

శ్లో॥ నాగో వంగో మలో వహ్ని శ్చాపల్యంచ విషం గిరిః।
అసహ్యాగ్ని ర్మహాదోషాః నిసర్గా త్పారదేస్థితాః॥
ఆ ప్ర

నాగము (సీసము), వంగము (తగరము), మలము, వహ్ని, చాపల్యము, విషము, గిరి, అసహ్యాగ్ని యనునవి రసమునందు స్వభావముచే నేర్పడు మహాదోషములు.

శ్లో॥ జాడ్యగండౌ తనౌ నాగాత్ కుష్ఠం వంగా ద్రుజో మలాత్।
దాహో వహ్నే ర్వీర్యనాశ శ్చాపల్యా న్మరణం విషాత్॥
గిరేః స్ఫోటో ఽగ్న్యసహాతా దోషా న్మహో ఽభిజాయతే॥
ఆ ప్ర

ఈ మహాదోషములలో నాగదోషమువలన జడత్వము, గలగండయును, వంగదోషమువలన కుష్ఠవ్యాధియు, మలదోషమువలన శూలయు, వహ్నిదోషమువలన దాహమును చాపల్యదోషమువలన వీర్యనాశమును, విషదోషమువలన మరణమును, గిరిదోషమువలన విస్ఫోటములు, అసహ్యాగ్నిదోషమువలన మూర్ఛయు సంభవించును

దోషవిభాగము

శ్లో॥ విషంవహ్ని ర్మలశ్చేతి దోషా ముఖ్యతమా స్త్రయః।
రసే మరణసంతాప మూర్ఛానాం హేతవః క్రమాత్॥
యౌగికౌ నాగవంగౌ ద్వౌ తౌ జాడ్యాధ్మానకుష్ఠదౌ।
ఔపాధికాః పునశ్చాన్యే కీర్తితా స్సప్తకంచుకాః॥
భూమిజో గిరిజో వార్జో ద్వౌచ ద్వౌ నాగవంగజౌ।
ద్వాదశై తే రసే దోషాః ప్రోక్తా రసవిశారదైః॥

భూమిజః కురుతే కుష్ఠం గిరిజో జాడ్యమేవచ।
వారిజో వాతసంఘాతం దోషాఢ్యం నాగవంగజో॥
ఆ ప్ర

పైని యుదహరింపబడిన దోషములలో విషము వహ్ని, మలము అను నీ మూడు దోషములు మిగుల ప్రధానములైనవి ఇందు, విష దోషమువలన మరణము, వహ్నిదోషమువలన తాపము మలదోషము వలన మూర్ఛయు గలుగును మిగిలినవానిలో నాగవంగదోషములు రెండును యౌగికదోషములని చెప్పబడును ఈ దోషములవలన జడత్వము, ఆధ్మానము, కుష్ఠము అను నీవ్యాధులు గలుగును మరియు, భూమిజదోషము, గిరిజదోషము వారిజదోషము, నాగదోషములు రెండు, వంగదోషములు రెండు అను నీ యేడుదోషములుగూడ రసము నందుండును ఇవి యౌపాధికదోషములు, లేక కంచుకదోషములు అని వ్యవహరింపబడును ఇటుల ప్రధానదోషములు మూడును, యౌగిక దోషములు రెండును, కంచుకదోషము లేడును గలసి మొత్తముమీద రసమునందు పదిరెండు దోషములుండునని యెరుంగవలెను అందు భూమిజదోషము కుష్ఠవ్యాధిని, గిరిజదోషము జడత్వమును, వారిజదోషము వాతవ్యాధులను, నాగవంగదోషములు వివిధవ్యాధులను గలిగించును

రసశోధనమున ఆవశ్యకత

శ్లో॥ అతోదోష నివృత్యర్థం రసః శోధ్యః ప్రయత్నత ।
శోధితో రసరాజస్తు సుధాతుల్య ఫలప్రదః॥
దోషహీనో యదాసూతః తదామృత్యు జరాపహః।
సాక్షాదమృత మప్యేష దోషయుక్తో రసోవిషం॥ ఆ ప్ర

రసము దోషములతో గూడియుండిన యది విషమువలె మరణమునకు హేతువగును దోషవిహీనమగు రసము అమృతముతో సమాన

మునగనుండి జరామృత్యువుల గలుగకుండ జేయగలుగును ఇట్టిరసము సాక్షాత్తు అమృతమనియే చెప్పదగినది కావున యిట్టి గుణసంపాదన ముకై రసమును సర్వవిధముల శోధింపవలెను

రసశోధనము *

శ్లో॥ ఇష్టికా రజనీ చూర్ణైః షోడశాంశై రసస్యతు।
మర్దయే త్త్రిప్తఖల్వేహి జంబీరోత్థద్రవై ర్దినం॥
కాంజికైః క్షాలయేత్సూతం నాగదోషం విముంచతి।
విశా లాంకోలచూర్ణేన వంగదోషం వినాశయేత్॥
రాజవృక్షో మలంహన్తి చిత్రకో వహ్నిదూషణం।
చాంచల్యం కృష్ణధత్తూర స్త్రిఫలా విషనాశనం॥

---

* పాదరసమునకు జేయు శోధనము, సామాన్యము, విశిష్టము అని రెండువిధములు అందు నాగవంగాది దోష ములను దొలగించుటకు జేయదగిన శోధనము సామాన్య శోధనమని యెరుంగవలెను ఈ శోధనము కేవలము మర్దన క్షాలనగాలన విధులతో జేయదగియున్నది విశిష్టశోధనము రసమున కుత్కృష్ట గుణాపాదనమునకై జేయవలెను ఇట్టుల జేయదగిన క్రియ సంస్కారనామముచే వ్యవహరింప బడును ఈ సంస్కార క్రియలో గొంతభాగమువలన రస మున కత్యంత పరిశుద్ధతయు, అత్యంత గుణవర్ధకిములగు బీజాదుల సమ్మేళనమునందు వానిని గ్రహించునట్టి శక్తియు నేర్పడును మరి కొంతభాగమువలన రసమున కత్యంత ప్రభావ మేర్పడును

కటుత్రయం గిరింహన్తి అసహ్యాగ్నిం త్రికంటకః।
ప్రతిదోషం కలాంశేన తత్రచూర్ణం సకన్యకం॥
సవస్త్రగాలితం ఖల్వే నూతం క్షిప్త్వాయథాక్రమం।
ప్రత్యేక ప్రత్యహం యత్నాత్ సప్తరాత్రం విమర్దయేత్।
ఉద్ధృత్యాచారనాళేన మృద్భాండే లవేత్సుధీః।
సర్వదోష వినిర్ముక్తః స ప్తకంచుక వర్జితః॥
జాయతే శుద్ధసూతో౽యం యోజయే ద్రసకర్మణి॥

ఆ ప్ర

యథోక్త పరిమితిగల * రసమును తప్తఖల్వమున † గ్రహించి,

---

* రసకర్మకు గ్రహింపవలసిన రసపరిమితి—శ్లో॥ శతం పలానాం పంచాశత్ పంచవింశతివా పునః। దశవా పంచవాదేవి నైతస్మా దూనమిష్యతే॥ అ-కం బహు ప్రయాస సాధ్యత్వాత్ ఫలం స్వల్పంయతో భవేత్॥ ఆ-ప్ర —రసకర్మకై నూరుపలముల రసమునుగాని, ఏబది పలముల రసమునుగాని, యిరువదియైదు పలముల రసమునుగాని, పదిపలముల రసమునుగాని, యైదుపలముల రసమునుగాని గ్రహింపవలెను ఇంతకు తక్కువ పరిమితిని గ్రహింపగూడదు ఏలయనగా—ఈ రసకర్మ లన్నియు మిక్కిలి ప్రయాసముచే సాధింప దగినవి అటుల ప్రయాసము జెందినను కడపటికి ఫలము మిక్కిలి స్వల్పముగానే లభించును అనగా నుత్తమ ఫలము నిచ్చునట్టి రసముయొక్క పరిమితి ఈ రసకర్మల నన్నిటిని చేసినపిమ్మట మిక్కిలి స్వల్పమగు

యందు రసమునకు పదునారవభాగముండునట్లు ఇటుకరాయి చూర్ణమును పసపు చూర్ణమును జేర్చవలెను ఎమ్మట నాఖల్వమునందు అందలి ద్రవ్యములు మునుగునంతవరకు నిమ్మపండ్ల రసమునుబోసి జాగ్రత్తగా నూరవలెను ఇటుల నొక దినము అనగా ఇరువదినాలుగు గంటల కాలము మర్దించిన ఎమ్మట నాఖల్వమునందున్న ద్రవ్యములనెల్ల నొక నూలిబెడల్పుగల మృత్పాత్రలోనికి గ్రహించి యందు నిండుగా ఉష్ణ

నని భావము ఇందుచే రసకర్మలను జేయుటకు రసమును మిక్కిలి హెచ్చు పరిమితిగనే గ్రహించుట యుక్తము

† తప్తఖల్వము—శ్లో॥ అజాశకృ త్తుషాగ్నించ భూనయిత్వా భువితిష్ఠేత్ । తస్యోపరిస్థితం ఖల్వం తప్తఖల్వమిదం భవేత్ ॥ అ-ప్ర —ఉపయోగింపబడు ఖల్వముయొక్క దైర్ఘ్య వైశాల్యములకు దగినట్లు దైర్ఘ్య వైశాల్యములు గలిగి, యొకయడుగులోతు గలిగిన గోతిని భూమిలోత్రవ్వి అందు సగమువరకు ఎండిన మేకమలముచే పూరించవలెను ఎమ్మట నీమలమున కుపరిభాగమును ఊముకచే పూరించి యగ్నిని రగుల్పవలెను నిప్పు బాగుగ నంటుకొనిన ఎమ్మట దానిపై ఖల్వమునుంచిన యట్టిది తప్తఖల్వమని చెప్పబడును ఈ యంత్ర నిర్మాణమువలన రసమునకు మర్దన క్రియకై కావలసినంతే యుష్ణమే ఏర్పడునుగాని యంతకు మించి యేర్పడుట కవకాశము లేదని గ్రహింపవలెను ఆనంద కందమున "లోహ జేవాశిలోత్థేవాఖల్వే సూతం వినిక్షిపేత్ । అని చెప్పబడి యుండుటచే నిట్టియంత్ర నిర్మాణమునకు లోహముతో జేసిన ఖల్వమునుగాని, ప్రశస్తమైన శిలతో జేసిన ఖల్వమునుగాని గ్రహించదగును

కాంజికమును * బోయుచు చేతితో నందలి ద్రవ్యములను రుద్దుచును క్షాళనము † చేయవలెను ఇటుల క్షాళనము జేసినపిమ్మట వెండించి పరిశుద్ధమైన వస్త్రముచే వేరొకపాత్రలోనికి వడియగట్టవలెను ఈక్రియా విధానములవలన రసమునందుండు నాగదోషము పోవును ఇక వంగదోష నివృత్తికై పైపరిమితి ననుసరించి చేదుపుచ్చకాయల చూర్ణమును, ఊడుగు విత్తుల చూర్ణమును జేర్చియు, మలదోషనివృత్తికై శేలపట్టచూర్ణమును, వహ్నిదోష నివృత్తికై చిత్రమూల చూర్ణమును, చాంచల్యదోషనివృ

---

* కాంజికము (పులినీరు)—శ్లో॥ సంధితం ధాన్యమండాది కాంజికం కథ్యతే జనైః ॥ భా-ప్ర ధాన్యములు, గంజి మున్నగువాని నొకభాండముననుంచి యందు తగుమాత్రము జలముబోసి కొన్నిదినములు సంధానము జేయగా పులిసినట్టి ద్రవము కాంజికమని వ్యవహారింపబడును దీనిని నిప్పుపై వెచ్చజేసిన యయ్యది యుష్ణకాంజిక మనబడును

† రసక్షాళన విధానము—రసమును క్షాళనము జేయునప్పుడు మిక్కిలి జాగరూకత గలిగి యుండవలెను లేనిచో నది భూగతమై వ్యర్థమగును మృత్పాత్రలోనికి గ్రహింపబడిన ద్రవ్యమునంతను చేతితో చక్కగారుద్దియా ద్రవమును మాత్రము మెల్లమెల్లగా వేరొక మూతివెడల్పుగల పాత్రలోనికి వంపుకొనవలెను ఇటుల పలుమార్లు ఆకాంజికమును పోయుచు, చేతితో రుద్దుచును ఆయన్యపాత్రలోనికి వంపుకొనుచుండవలెను ఇటుల నందలి రసేతర ద్రవ్యమంతయు ద్రవముతోగలిసి బయటకు వచ్చువరకును జేయవలెను పిమ్మట నీ పాత్రను ఎండలో నుంచవలెను ఇక అన్యపాత్రయందు వంపుకొనినట్టి ద్రవమును మెల్లమెల్లగా బయటకు

త్తికై నల్లయుమ్మెత్త బీజముల చూర్ణమును విషదోషనివృత్తికై త్రిఫలా చూర్ణమును, గిరిదోషనివృత్తికై త్రికటుకచూర్ణమును, అసహ్యాగ్నిదోష నివృత్తికై గోక్షురచూర్ణమునుచేర్చి పైవిధముగనే ప్రత్యేక ప్రత్యేక ముగ కలబందరసములో నొక్కొక్కదినము చొప్పున మర్దించుచు పై విధముగనే యుష్ణకాంజికములో క్షాలనము జేయవలెను ఇటుల రసమున కుక్తవిధి ననుసరించి తత్తద్దోషనివృత్తికై ప్రత్యేక ప్రత్యేకముగా మర్దన క్షాళనములను జేసినచో నయ్యది కంచుకాది దోషరహితమై పరిశుద్ధమగును

రససంస్కారములు

శ్లో॥ స్యాత్స్వేదనం తదనుమర్దన మూర్ఛనంచస్యాదుత్థితిః
పతనరోధ నియామనాని। సందీపనం గగనభక్షణ మాన
మత్ర సంచారణం తదనుగర్భగతాద్రుతిశ్చ। బాహ్యా
ద్రుతి స్సూతకజారణాస్యా ద్రాగ స్తథా సారణకర్మ
పశ్చాత్। సంక్రామణం వేధవిధి శ్శరీర యోగ స్తథాష్టా
దశధాత్రకర్మ।　　　　　　　　　ఆ ప్ర

స్వేదనము, మర్దనము, మూర్ఛనము, ఉత్థాపనము పాతనము రోధము, నియామనము దీపనము అభ్రకభక్షణము, చారణము, గర్భ ద్రుతి జారణము, బాహ్యద్రుతిజారణము, గంధకజారణము, రాగము

వంపుకొని తిరిగి యందు కాంజికమునుజేర్చి పై విధముగనే రుద్దుచు దీనినిగూడ బయటకు వంపుకొనవలెను ఇటుల పలు మార్లు చేయగా మొదటిపాత్రలో క్షాళనము జేయునపుడు ప్రక్కమార్గమున నేమైనరసము బయటకు బోయినచో నది యీపాత్రయందు లభ్యమగును ఈపాత్రనుగూడ పై విధముగనే యెండలో బెట్టవలెను ఇదియ రసక్షాలన విధానము

సారణము, క్రామణము, లోహవేధము, శరీరయోగము (లేక) శరీరవేధము అనునవి పాదరసమునకు అత్యంత దోషవిశుద్ధి కొరకును, రసాయనాద్యుత్కృష్టగుణాపాదనమునకును జేయదగినట్టి సంస్కారములు పదునెనిమిది యని తెలియవలెను

స్వేదన విధానము *

శ్లో॥ త్ర్యూషణం లవణంరాజీ లశునం త్రిఫలార్ద్రకం।
మహాబలా నాగబలా మేఘనాదః పునర్నవా॥

---

* శ్లో॥ ఇత్యష్టౌ సూతసంస్కారాః సమాద్రవ్యే రసాయనే। శేషాఃద్రవ్యోపయోగిత్వాన్న తే వైద్యోపయోగినః॥ ర-ర-స పదునెనిమిది రససంస్కారములలో మొదటి యెనిమిది స్వేదనాది దీపనాంతమువరకు గల సంస్కారములను జేసినచో రసమునకు రసాయన గుణమేర్పడుననియు మిగిలినవి ద్రవ్యోపయోగమునకే యుపకరించుననియు జెప్పబడి యుండుటను బట్టి యీ గ్రంథమున యీ యెనిమిది సంస్కారముల విధానమే వివరింపబడును మరియు నీసంస్కారములకు ఎమ్మట జెప్పబడిన జారణ సంస్కారము జేసినగాని, అనగా—శ్లో॥ అజారయంతః పవి హేమగంధం వాంఛంతి సూతాత్ఫల మప్యుదారం। క్షేత్రాదనుప్తాదివ సస్యజాతం కృషీవలాస్తే భిషజశ్చనుందాః॥ అ-ప్ర—క్షేత్రమునందు బీజావాపనముచేయకయే యందుండి ఫలము నపేక్షించి నటుల రసమునందు అభ్రకాదుల జారణము జేయకయే యందుండి రసాయనాద్యుత్తమ గుణముల నపేక్షించిన యాక్షేత్రరసములు రెండును సమానఫల

మేషశృంగీ చిత్రకశ్చ నవసారః సమం సమం।
రసస్య షోడశాంశేన సర్వంయుంజ్యాత్ పృథక్ పృథక్॥

ములసే యొసంగునవి యగును అనగా నవి యెట్టిఫలమును నియ్యజాలవు అని చెప్పబడి యుండుటనుబట్టి రసమునకు తనుగుణము కలుగజాలదని తెలియుచున్నది కావున పై వానితోబాటు అభ్రక-స్వర్ణ-గంధక జారణవిధానములు గూడ ఇందు వివరింప బడును

ఈ స్వేదనాద్యష్ట సంస్కారములయొక్క లక్షణము లీ క్రింద వివరింప బడును

స్వేదనలక్షణము—శ్లో॥ క్షారామ్లై రౌషధై ర్వాపి దోలాయంత్రే స్థితస్యహి। పాచనం స్వేదనాఖ్యం స్యాన్మల శైథిల్యకారకం॥ ర-ర-స —రసముయొక్క అంతర్భాగమున నిమిడియున్న దోషములకు శైథిల్యమును గలిగించుటకై అనగా—రసముతోనుండు సంబంధమునుండి విడువట్లు చేయుటకై దోలాయంత్రమున క్షారామ్లౌషధములతో రసమును జేర్చి పాచనము జేయుట స్వేదన మనబడును మర్దనలక్షణము—శ్లో॥ ఉదితై రౌషధై స్సార్థం సర్వామ్లైః కాంజికై రపి। పేషణం మర్దనాఖ్యం స్యాద్బహిర్మల వినాశనం॥ ర-ర-స —రసమునకు బహిర్భాగమున నంటియున్న తత్తద్ని సంబంధమైన మలమును దొలగించుటకై దీనిని ఔషధద్రవ్యములతో జేర్చి, యమ్లద్రవములతోను, కాంజికములతోను ఖల్వయంత్రమున మర్దించుట మర్దన మనబడును మూర్ఛన లక్షణము—శ్లో॥ మర్దనాదిష్ట భైషజ్యైః

ఏతత్సమ స్తంవ్య స్తంవా పూర్వాప్లే నైవ పేషయేత్ ।
ప్రలింపే త్తేన కల్కేన వస్త్రంచాంగులిమాత్రకం॥

నష్టపిష్టత్వకారకం । తన్మూర్ఛనంహి వంగాదిభుజకంచు
కనాశనం॥ ర-ర-స —రసమునకు జలగిరి భూసంబంధమైన
దోషములను దొలగించుటకై మర్దన సంస్కారమునకు
జెప్పబడిన ద్రవ్యములతో నష్టపిష్ట మగునట్లు జేయుట
అనగా రసము నా ద్రవ్యపిష్టమునందు లీనమగునట్లు మర్దిం
చుట మూర్ఛన మనబడును ఉత్థాపనలక్షణము—శ్లో॥
స్వేదపాతాది యోగేన స్వరూపాపాదనం హియత్ । తదు
త్థాపన మిత్యుక్తం మూర్ఛావ్యాపత్తి నాశనం॥ ర-ర-స —
రసమునకు మూర్ఛన సంస్కారముచే నేర్పడిన వ్యాపత్తును
దొలగించుటకై స్వేదపాతాదియోగమున తిరిగి నిజరూప
మును గలిగించునట్టిక్రియ యుత్థాపనము లేక యూర్ధ్వ
పాతన మనబడును పాతన లక్షణము—శ్లో॥ ఉక్తౌషధైర్మ
ర్దిత పారదస్యయంత్రస్థిత స్యోర్ధ్వ మధశ్చతిర్యక్ । నిర్యా
తనం పాతన సంజ్ఞముక్తం వంగాహిసం పర్కజకంచుకఘ్నం॥
ర-ర-స —ఉక్తౌషధములతో పాదరసమును మర్దించి,
యూర్ధ్వాధస్తిర్య క్పాతన యంత్రములందుంచి, యూర్ధ్వాధస్తి
ర్యక్కులుగ దానిని తిరిగి యాకర్షించుటకై చేయుపాకము
పాతనసంస్కార మనబడును ఇందువలన రసమునందున్న
వంగనాగ దోషములకు విముక్తి యేర్పడును రోధన లక్ష
ణము—శ్లో॥ జలసైంధవ యుక్తస్య రసస్యదివసత్రయం ।
స్థితిరాస్థాప నీకుంభే యాసారోధన ముచ్యతే॥ ర-ర-స —

తన్మధ్యే నిక్షిపేత్సూతం బద్ధ్వాత త్రిదినంపచేత్।
డోలాయంత్రేఽమ్లసంయుక్తేజాయతే స్వేదితోరసః॥

అ ప్ర

త్రికటుకములు, సైంధవలవణము, ఆవాలు, కల్లుప్పు, త్రిఫలములు, అల్లము, మహాబల, నాగబల, చిత్రికూర (భేదము), గలిజేరు, దుష్టపుతీగె (దీని యభావమున కర్కాటకశృంగిని గ్రహించవలెను), చిత్ర

ఒక కుండయందు జలమునుబోసి యందు సైంధవలవణమును గలిపి, రసము నీ ద్రవమునందు మునిగియుండునట్లు మూడుదినములుంచిన యయ్యది శోధనసంస్కార మనబడును పాతన సంస్కారముచే నష్టమైన వీర్యమును తిరిగి యీ శోధన సంస్కారమువలన రసము సంపాదించుకోనగలుగును నియమన లక్షణము—శ్లో॥ శోధనాల్లబ్ధవీర్యస్య చపలత్వ నివృత్తయే। క్రియతే పారదేస్వేదః ప్రోక్తం నియమసంహితత్॥ ర-ర-స —శోధన సంస్కారమువలన తిరిగి సంపాదించిన వీర్యముగల రసమునకు చపలత్వమును నివారించుటకై స్వేదనము జేయుట నియమన సంస్కారమనబడను దీపనలక్షణము—శ్లో॥ ధాతుపాషాణ మూలాద్యైః సంయుక్తో ఘటమధ్యగః। గ్రాసార్థం త్రిదినంస్వేదః దీపనం తన్మతంబుధైః॥ ర-ర-స రసమునకు అభ్రకాదులను గ్రసించునట్టి బుభుక్షను గలిగించుటకై దానిని కాసీసము పాషాణములు, ఓషధులు మున్నగువానితో జేర్చి స్వేదనవిధి ననుసరించి మూడుదినములు స్వేదనము జేసిన యయ్యది దీపన సంస్కార మనబడును

మూలము, నవాసారము అను నీ ద్రవ్యముల నొక్కొక్కటి రసమునకు పదునారవభాగముండునట్లు గ్రహించి మెత్తగా చూర్ణించవలెను పిమ్మట నీ ద్రవ్యచూర్ణములను ప్రత్యేక ప్రత్యేకముగ గాని యన్నింటిని గలిపి గాని ఖల్వమునందుంచి యందు ధాన్యామ్లమును † కాంజికము

---

† ధాన్యామ్లము — శ్లో॥ నానాధాన్యై ర్యథాప్రాప్తై స్తుషవర్జై ర్జలాన్వితైః । మృద్భాండం పూరితం రక్షేత్ యావదమ్లత్వ మాప్నుయాత్॥ తన్మధ్యే ఘనవాబ్రుండీ విష్ణుక్రాంతా పునర్నవా । మీనాక్షీచైవ సర్పాక్షీ సహదేవా శతావరీ॥ త్రిఫలాగిరికర్ణీచ హంసపాదీచ చిత్రకా ॥ సమూలకాండం పిష్ట్వాతు యథాలాభం వినిక్షిపేత్॥ పూర్వామ్ల భాండమధ్యేతు ధాన్యామ్లకమిదం భవేత్ । స్వేదనాదిషు సర్వత్ర రసరాజస్య యోజయేత్॥ అ-ప్ర — యువలు, గోధుమలు, వడ్లు, చోళ్లు, కొఱ్ఱలు, పెసలు కందులు, శనగలు మినువులు, అలచందలు, నువ్వులు మున్నగు ధాన్యజాతులను లభ్యమగు నంతవరకు సంపాదించి వాటి పైపొట్టుపోవువరకు దంచి వీటి మొత్తమునకు నాలుగురెట్లు అధికముగా నుండునంత జలములో గలిపి దీని నంతను ఒక భాండమునందు జేర్చవలెను పిమ్మట తుంగముస్తలు, బ్రాహ్మి, బోడతరము, విష్ణుక్రాంత, గలిజేరు, పొన్నగంటికూర, జలబ్రహ్మి, సహదేవి, పిల్లిపీచర త్రిఫలములు, నీలపువ్వ విష్ణుక్రాంత, హంసపాది, చిత్రమూలము ఈ ద్రవ్యములను సమూలముగ లభ్యమగు నంతవరకు సంపాదించి ముద్దగానూరి, దీనిని పై భాండమున జేర్చి,

కొంచెముగా బోయుచు నవనీతమువలె నగువరకు మర్దించవలెను పిమ్మట నీపిష్టము నొక వస్త్రఖండమునకు అంగుళప్రమాణమున బూసి, దీని మధ్యభాగమున రసమునుంచి, డోలాయంత్రమున ‡ నా వస్త్రఖండమును బంధించవలెను అటుల బంధించినపిమ్మట నా యంత్రమునందు ధాన్యామ్లమును ఆ వస్త్రబంధమునకు కొంచెము క్రిందుగా నుండు నంతవరకు బోసి ఎమ్మట నీ యంత్రమును పొయ్యిమీదనుంచి సన్నని మంటతో మూడుదినములు పాకము చేయవలెను ఇందువలన ధాన్యామ్లమునుండి వచ్చు ఆవిరివలన రసమునకు స్వేదనసంస్కారమగును.

బాగుగా పులియు నంతవరకు సంధానము జేసి యుంచవలెను ఇటుల సంధానము జేయబడినట్టిది ధాన్యామ్లమని వ్యవహరించబడును దీనిని రసకర్మ లన్నింటిలోను ఉపయోగించవలెను

‡ డోలాయంత్రము—శ్లో॥ ద్రవద్రవ్యేణ భాండస్య పూరితార్ధోదరస్యచ । ముఖస్యోభయతోద్వార ద్వయం కృత్వా ప్రయత్నతః॥ తయోస్తు నిక్షిపేద్దండంతన్మధ్యే రసపోటకం । బధ్వాతు స్వేదయేదే తద్దోలా యంత్రమితి స్మృతం॥ ర-ర-స —ఒక భాండమునకు కంఠమువద్ద నొకదాని కొకటి యెదురుగ నుండునట్లు రెండు రంధ్రములను జేసి వానియందొక సన్నని దండమును ప్రవేశపెట్టి దానికి మధ్యగనంటి వ్రేలాడియుండునట్లు పాదరసమును గట్టియుంచిన మూటను అమర్చవలెను పిమ్మట నాభాండమున నీ మూటకు క్రిందుగా నుండునట్లును భాండముయొక్క అర్ధభాగము నిండియుండునట్లును చెప్పబడిన ద్రవద్రవ్యమును బోసి పాకము జేసినట్టి యంత్రము డోలాయంత్ర మనబడును

యెన్నటి స్వాంగశీతలమున ** ఆ యంత్రమునుండి వస్త్రబంధితమైన రసమును జాగ్రత్తగ నొకపాత్రలోనికి గ్రహించి పూర్వము రసశోధన ప్రసంగమున జెప్పబడినట్లు ఉష్ణకాంజికములో గాని, ఉష్ణధాన్యామ్లములో గాని, యుష్ణ ఆరనాళములో †† గాని చక్కగా క్షాళనము జేసి వస్త్రగాళనము జేయవలెను ఇటులనే ప్రతిసంస్కారమునకును కడపట క్షాళనగాళనములను జేయుచుండవలెను

మర్దన విధానము

శ్లో॥ భిషగ్విమర్దయేచ్చూర్ణై ర్మిలిత్వా షోడశాంశతః।
సూతస్య గాలితైర్వస్త్రై ర్వక్ష్యమాణ ద్రవాదిభిః॥

** స్వాంగశీతలము—శ్లో॥ వహ్నిస్థమేవ శీతం య త్తదుక్తం స్వాంగశీతలం॥ ర-ర-స —స్వేదనాది పాకాంతమున పొయ్యినుండి యగ్నిని దొలగించిన పిమ్మట, రససహితముగనె యాయాయంత్రములు యథాపూర్వముగ బొయ్యిమీదనుండియే తమంతట తాము సంపూర్ణముగ శీతలములైనచో నట్టి శీతలము స్వాంగశీతల మనబడును

†† ఆరనాళము—శ్లో॥ ఆరనాలంతు గోధూమైః ఆమైస్సన్నిస్తుషీకృతైః। పక్వైర్వా సంహితైస్తత్తు సౌవీర సదృశంగుణైః॥ ర-ర-స —పచ్చిగనుండు గోధుమలను పైపొట్టు తొలగిపోవునట్లు దంచి శుభ్రపరచి యందు హెచ్చుపరిమితిగ నీళ్లుబోసి యుడికించవలెను పిమ్మట దానినంతను ఒకభాండమునందుంచి పులియువరకు సంధానము చేయవలెను ఇటుల సిద్ధమైనది యారనాళమని చెప్పబడును

గృహధూమేష్టికాచూర్ణం తథాదధి గుడాన్వితం।
లవణాసురిసంయుక్తం క్షిప్త్వాపూతం విమర్దయేత్॥ ఆ ప్ర

స్వేదనకర్మచే సంస్కృతమైన రసమును ఖల్వము * నందుంచి, యందు వస్త్రగాలితము చేయబడిన గృహధూమము (కరిదూపము),

---

* ఖల్వయంత్రము—శ్లో॥ ఖల్వయంత్రం ద్విధాప్రోక్తం రసాది సుఖమర్దనే। షోడశాంగుల కోత్సేధా నవాంగుల సునిమ్నరా॥ చతుర్వింశాంగులా దీర్ఘా ఘృష్ణిద్వాదశాంగులా। వింశత్యంగుల దీర్ఘావా స్యాదుత్సేధ దశాంగులా॥ ఖల్వప్రమాణం తజ్ఞేయం శ్రేష్ఠం స్యాద్రసమర్దనే। షోడశాంగుల విస్తార ఖల్వోభవతివర్తులః॥ చతురంగుల నిమ్నంచ మధ్యేఽతిమసృణీకృతం। మర్దనీ నిబిడాధస్తాత్ సుగ్రహాచ శిఖోపరి॥ ఇదంహివర్తులం ఖల్వంమర్దనేఽతిసుఖప్రదం। అయసాశాంతలోహేన లోహఖల్వమపీదృశం॥ఆ-శం.

ఖల్వయంత్రము రసాదులను సుఖముగా మర్దించుటకై రెండువిధములుగా నుండును అందు దీర్ఘముగా నుండునది యొకటియు, వర్తులముగా నుండునది యొకటియు అని తెలియవలెను మరియు నిది తిరిగి శైలలోహాభేదముచే రెండువిధములుగా నుండును అనగా రాతిఖల్వము, లోహఖల్వము అని భావము అందు రాతిఖల్వమును సాధారణ మర్దనమునకును, లోహఖల్వము రసమును అగ్ని సంయోగముతో మర్దించుటకును ఉపయోగింపదగి యుండును దిర్ఘఖల్వముయొక్క ప్రమాణము పదునారంగుళముల యెత్తును, తొమ్మిదియంగుళముల పైశా

ఇటుకరాయి, సైంధవలవణము అవాలు వీటియొక్క చూర్ణములను పెరుగును బెల్లమును ఒక్కొక్కటి రసమునకు పదియారవభాగముండునట్లు చేర్చుకొని మూడుదినములు చక్కగా మర్దించవలెను ఈ మర్దన క్రియయందు పెరుగు బెల్లములయొక్క సంయోగముచే నంతయు కోక

ల్యమును, ఇరువదినాలు గంగుళముల దైర్ఘ్యమునుగలిగి, అందు పదిరెండంగుళముల దైర్ఘ్యముగల మర్దించునట్టి పాత్రముతో గూడినదిగా చేయబడినట్టి ఖల్వము శ్రేష్ఠమైనది ఎరి యు, నిరువదియంగుళముల దైర్ఘ్యమును, పదియంగుళముల యెత్తును గలదిగ జేయబడినట్టిది గూడా శ్రేష్ఠమైనదియే అయితే "మునిమితై ర్నిమ్న స్తథై వాంగులైః పాల్యాం ద్వ్యంగులవిస్తరశ్చ మస్ృణోఒతీవ' అను ప్రమాణమునుబట్టి యీఖల్వములయొక్క లోతు ఏడంగుళములును అంచులగా రెండంగుళముల మందమునుగలిగి మిక్కిలి నునుపుగ నుండ వలెనని యిట గ్రహించవలెను వర్తుల ఖల్వముయొక్క ప్రమాణము—పదునారంగుళముల వైశాల్యమును, నాలు గంగుళముల లోతును, అంచు మిక్కిలి నునుపును గలదిగా జేయబడినట్టి వర్తులఖల్వము గూడ శ్రేష్ఠమైనది ఇం దుప యోగింపబడు పాత్రము చివరభాగమున చేతితో పట్టు కొనుట కనువుగను అధోభాగమున అనగా నూరునట్టి భాగమున సమముగను నునుపుగను నుండునట్లు జేయబడ వలెను లోహఖల్వములు—ఇవిగూడ పై విధముగనే ఉత్సేధ దైర్ఘ్యవైశాల్య నిమ్నములను గలిగి యుండు నట్లు జేయబడవలెను ఇవి యగ్ని సంయోగముచే రస మును మర్దించుట కుపయోగించునవిగా నుండును

ముద్దగానైనచో నా ముద్ద నూర్ధ్వపాతనయంత్రము * నందుంచి పాకము జేసి రసమును తిరిగి యాకర్షింపవలెను

మూర్ఛన విధానము

శ్లో॥ గృహకన్యామలంహన్తి త్రిఫలావహ్నినాశనీ।
చిత్రమూలం విషంహన్తి తస్మాదేభిః ప్రయత్నతః॥
మిశ్రితం మర్దయేత్సూతం సప్తవారాణి మూర్ఛయేత్।
ఇత్థం సమ్మూర్ఛితస్సూతో దోషశూన్యః ప్రజాయతే॥
ఆ-ప్ర

రసమునందుండు మలదోషమును కలుబందయు, వహ్నిదోషమును త్రిఫలములును, విషదోషమును చిత్రమూలమును హరింపజేయ సమర్థములు గాన మర్దన సంస్కారము జేయబడిన రసము నీ ద్రవ్యములతో జేర్చి ఖల్వమునం దేడుదినములు † మర్దించవలెను ఇటులజేసిన, రసము ఆయాదోషములనుండి విముక్తమగును

* ఊర్ధ్వపాతన యంత్రము—దీనినిగురించిన వివరములు పాతన సంస్కార ప్రసంగమున దెలియనగును

† "సప్తవాసరాణి మూర్ఛయే దితిధాతువాదే, నరసేషు" ఆ-ప్ర అను ప్రమాణము ననుసరించి యేడుదినములు మూర్ఛనము జేయుట ధాతువాదమున కేగాని, రసౌషధనిర్మాణమునకు గాదని దెలియుచుండుటచే సామాన్య పరిభాష ననుసరించి మూడుదినములు మాత్రము చేయదగునని యిట గ్రహింపవలెను అయితే యిట నొక్కొక్క ద్రవ్యముతో మూడుమూడు దినములు మూర్ఛనము జేయవలెనని తెలియవలెను మరియు నిందు జెప్పబడిన ద్రవ్యములను రసమునకుపదియారవభాగముండునట్లు గ్రహింపవలెను

ఉత్థాపన విధానము

శ్లో॥ తత ఉత్థాపయేత్సూతం ఆతపేనింబుకార్దితం।
ఉత్థాపనావశిష్టంతు చూర్ణం పా తనయంత్రకే॥
ధృత్వాగ్నా వూర్ధ్వ భాండాప్తం సంగృహీత్వారదం
భిషక్॥ ఆ-ప్ర

సమార ద్యాది ద్రవ్యములందు మూర్ఛనము బొందిన రసమును (ఆ ద్రవ్యపిష్టమును) ఆ ఖల్వమునందుండగనే అందు జంబీర స్వరసమును బోసి యా ఖల్వమును తీవ్రమైన ఎండలో నుంచి గాఢముగా మర్దించవలెను ఇటుల జేసినచో నాపిష్టమునుండి శైథిల్యమును బొంది రసము బయటకు వచ్చును ఈ రసమును వేరొక పాత్రలోనికి గ్రహించవలెను రసమింకను ద్రవ్యపిష్టమున లీనమై శేషించియున్నట్లు తెలిసినచో నా పిష్టమును ఊర్ధ్వపాతన యంత్రమ * నందుంచి పాకముజేసి యారసమును గ్రహించవలెను ఈ విధముగా ద్రవ్యపిష్టమునందు లగ్నమైన రసమునందుండి బయటకు వచ్చునట్లు జేసినపిమ్మట నా రసమునకు యథోక్తవిధి ననుసరించి క్షాళన గాళనములను జేయవలెనుT

పాతన సంస్కారము

గ॥ తచ్చత్రివిధం-ఊర్ధ్వాధస్తిర్యగ్భేదాత్॥ ఆ-ప్ర

---

* ఊర్ధ్వపాతన యంత్రమునందు పాకము జేయు విధానమును, అందుండి రసమును గ్రహించు విధానమును పాతనసంస్కార వివరణమునందు జూడనగును

T ఈ విధముగ మూర్ఛన సంస్కారమునకు బిమ్మట ప్రతిలేడవుకును ఉత్థాపనక్రియ జేయుచు క్షాళనాదికముల నాచరింపవలెను

ఊర్ధ్వపాతనము, అధఃపాతనము తిర్యక్పాతనము అని పాతన సంస్కారము మూడువిధములుగా జేయదగియుండును

ఊర్ధ్వపాతన విధానము

శ్లో॥ భాగా స్త్రయో రసస్యార్క చూర్ణస్యైకో౽థనిం
బుకైః। ఏతత్సమ్మర్దయేత్తా వద్యావదాయాతిపండతాం॥
తత్పిండం తలభాండస్థ మూర్ధ్వభాండే జలంక్షిపేత్।
కృత్వాలవాలం కేనాపిదత్వా చార్ద్రింహి ప్లోతకం॥
సమ్ముద్ర్యాగ్ని మధ స్తస్య చతుర్యామం ప్రబోధయేత్।
యుక్త్యోర్ధ్వ భాండసం లగ్నం గృహ్ణీయాత్పారదంతతః॥
ఊర్ధ్వపాతన ముత్యుక్తం భిషగ్భిః సూతశోధనే॥

ఆ-ప్ర

ఉత్థాపన సంస్కారము చేయబడిన పాదరసము మూడుభాగములు, తామ్రచూర్ణము ఒకభాగము ఈ రెండింటిని ఖల్వమునందుంచి, యందు జంబీర స్వరసమును కొంచెము కొంచెముగా విడుచుచు రస తామ్రములు రెండును ఒకదానితో నొకటి కలిసి ముద్దయగువరకును మర్దించవలెను ఎమ్మట నాముద్దను ఊర్ధ్వపాతనయంత్రమునందలి యధోభాం

---

* పాతనయంత్రము— శ్లో॥ రసూతభాండవివర మన్య ద్గిలతిభాండకం। తథాసంధిర్ద్వయోః కార్యః పాతనాత్రయయంత్రకే॥ ఆ-ప్ర — నిర్దిష్ట పరిమాణముగల రెండు భాండములను గ్రహించి, వీనిలో నొక భాండమున పాదరసమునుంచి, రెండవభాండముయొక్క ముఖము ఆ రసభాండముయొక్క ముఖములో ప్రవేశించి యుండునట్లమర్చి యీ రెండింటియొక్క సంధికి మృత్తికచే

సంధిలేపము జేసి యుంచిన యయ్యది పాతనయంత్ర మనబడును ఈ యంత్రము ఊర్ధ్వపాతన-అధఃపాతన - తిర్యక్పాతన కర్మలు మూఁడింటికిని యుపయోగింప దగియుండును అందు (1) రసమునుంచిన భాండము పొయ్యిమీఁద నుండునట్లుజేసి యంత్రమును నిలువుగనిలిపి యుంచిన యయ్యది యూర్ధ్వపాతన యంత్రమగును "సమ్మృద్యాగ్ని మధస్తస్య" (ఆ-ప్ర) అను ప్రమాణము ననుసరించి ఇందు పాదరసమున్న భాండమున కధోభాగ మున అగ్నిని ప్రజ్వలింప జేయవలెను (2) పై విధముగ సంధానము జేసిన భాండసంపుటములోని యూర్ధ్వభాండము యొక్క లోపలి యుపరిభాగమున రసపిష్టమునుబూసి అధో భాండమున ద్రవద్రవ్యమునుబోసి (ఇందు భాండములకు సంధిబంధనము చేయుటకు పూర్వముననే పైనిజెప్పిన కర్మల రెంటింటిని జేసి యుండవలెనని యిట దెలిసికొనవలెను) ఈ సంపుటముయొక్క నాలుగుభాగములలో నడుభాగములు భూమిలో నుండునట్లు పాతియుంచిన యయ్యది యధఃపాతన యంత్ర మగును "ఉపరిష్టాత్ త్వేధత్తే" (ఆ-ప్ర) అను ప్రమాణము ననుసరించి యిందూర్ధ్వ భాండముయొక్క యుపరిభాగమున నగ్నిని ప్రజ్వలింప జేయవలెను (3) పై విధముగ సంధానము జేసిన భాండసంపుటములో నొక భాండ మున రసపిష్టమునుంచి రెండవభాండమున ద్రవద్రవ్యమును బోసి (ఇందుగూడ భాండములకు సంధిబంధము జేయుటకు పూర్వముననే పైనిజెప్పిన కర్మల రెండింటిని జేయవలెనని యిట దెలిసికొనవలెను), రసపిష్ట ముంచిన భాండము

డముయొక్క లోపలనుంచి యంత్రముయొక్క సంధికి వహ్నిమృత్తిక †చే

పొయ్యిమీద నుండునట్లును ద్రవద్రవ్యమును బోసిన భాండము ఒకప్రక్కగా పొయ్యికి కొంచెము క్రిందుగావంగి యుండునట్లును అమర్చిన యయ్యది తిర్యక్పాతన యంత్ర మగును "రసాధో జ్వాలయే దగ్నిం" (ఆ-ప్ర) అను ప్రమాణము ననుసరించి యిందు రసమునుంచిన భాండమున కధోభాగమున నగ్నిని జ్వలింప జేయవలెను ఈ యంత్రముల కుపయోగింపు భాండములయొక్క ప్రమాణ మిట్టిది యని నిశ్చయించుటకు సాధ్యము గాజేరదు "యంత్రప్రమాణం వదనా ద్గురో ర్జ్ఞేయం విచక్షణైః। రసస్యమానానియమాత్ కథితుం నైవశక్య తే॥" (ఆ-ప్ర) అను వచనమును బట్టి సంస్కారము జేయబడు రసముయొక్క పరిమాణ మనేక విధములుగానుండును అని తెలియుచుండుటచే నాభాండములయొక్క పరిమాణముగూడ రసముయొక్క యాయా భిన్నభిన్న పరిమాణముల ననుసరించియే యుండునని దెలియవలెను కావున రసకర్మ జేయుకాలమున గ్రహింపబడిన రసముయొక్క ప్రమాణమునకు దగినట్లు భాండములయొక్క పరిమితిని గురుముఖమునుండి గ్రహింపవలెను

† వహ్నిమృత్తిక—శ్లో॥ ఖటికాపటు కిట్టైశ్చమహిషీదుగ్ధ మర్దితైః। వహ్నిమృత్స్నా భవేద్ఘోర వహ్నితాపసహాఖలు॥ ర-ప —సుద్దరాయి, సైంధవలవణము, మండూరపురాయి వీటిని సమాంశములుగ గ్రహించి, ఖల్వము

దృఢముగ సంధిలేపము ‡ జేయవలెను పిమ్మట రసపుష్టము నుంచిన భాండమును పొయ్యిమీదనుంచి, యూర్ధ్వభాండముయొక్క

నందు మెత్తగ చూర్ణించి యందు కొంచెము కొంచెముగా గేదెపాలను బోయుచు జిగురు వచ్చువరకు నుర్దించవలెను ఇటుల సిద్ధముసేయబడినట్టిది వహ్నిమృత్తిక యనబడును దీనితో సంధిలేపము జేసిన మెట్టి తీవ్రమైన యగ్ని తాపమునకును సంధి శిథిలీభూతము గానేరదు

‡ సంధిలేప విధానము —— భాండముల యొక్క సంధి కనబడకుండునట్లు మొదట నా సంధికిచుట్టును మృత్తికతో పలుచగ వేపనము జేసి సరి జేయవలెను పిమ్మట పలుచని వస్త్రఖండములను రెండంగుళముల వెడల్పును భాండసంధియొక్క నిడివికి తగినంత నిడుపును గలిగినవిగా కత్తిరించి యాఖండముల కొకవైపున మాత్రమే యామృత్తికను పలుచగ వ్రాసి యా సంధికి చుట్టును యంటియుండునట్లు ఆ వస్త్రఖండములను చుట్టబెట్టవలెను ఇటుల చుట్టబెట్టునపుడు మధ్యమధ్య బొగుపులు లేకుండునట్లు బలముగలాగుచు చుట్టుచుండవలెను మరియు, మృత్తికను బూసిన వైపుననే యా వస్త్రఖండము భాండసంధినంటి యుండునట్లు దానిని చుట్టవలెను పిమ్మట నటుల చుట్టి యుంచిన వస్త్రఖండముయొక్క యుపరిభాగ మంతటను తిరిగి యా మృత్తికచే పలుచగ వ్రాసి సరి జేయవలెను ఇటుల మూడుసారులుగాని, అయిదు సారులుగాని, యేడుసారులు

యూపరిభాగమున తడిగుడ్డతో గాని బంకమన్నుతో గాని మాషకల్క
ముతో గాని గాజులను గాను లోనుగాను యుండునట్లు గాలి (పోదని)ని కట్టి
యుంగు తిలజలమున || గోపి గాలుగ తూసుకులు అగ్నిచే పాకము
జేయవలెను ఊర్ధ్వభాండముపై నున్న జలము వేడెక్కు చుండవ
డెల్ల దానిని జాగ్రత్తగ బయటకు దొలగించుచు శీతలజలముచు బదిగి
పోయుచుండవలెను ఇట్లు నియమిత కాలయవరకు పాకము జే

గాని పై విధముగ మృల్లిప్త వస్త్రఖండములతో సంధిని
బంధింపవలెను ద్వితీయాది మృల్లిప్త వస్త్రఖండములను
చుట్టబెట్టునప్పుడు పూర్వ వస్త్రఖండముయొక్క యగ్రభాగ
ములు కప్పబడి యుండునట్లు అనగ వీటి యగ్రములు సరి
యొకవైపున సంధించునట్లు చూడవలెను ఇట్లు నన్నిటిని
చుట్టబెట్టిన పిమ్మట 1 మృత్తికతో వాటికి యుపరిభాగమున
దళసరిగ నంతటను బూసి సరిజేసి యెండించవలెను రెండు
కంటె హెచ్చుగా వస్త్రఖండములను చుట్టవలసి యున్నచో
మధ్యమధ్య నెండించుచు సంధిలేపమును పూర్తిసేయ
వలెను ఈ విధానము సర్వత్ర రసకర్మలలోను పుటకర్మ
లలోను అనుసరింపదగి యుండును

|| శీతల జలమును పోయుటవలన శీతలస్పర్శచే నూర్ధ్వ
భాగమునకు వచ్చిన రసము క్రిందనే యంటియుండును
అట్లుల జేయనిచో నదితిరిగి యధోభాగమునకైన బోవును,
లేక సంధిని విడదీసుకొని బయలుకైనను బోవును కావున
రసము నిట్టుల యూర్ధ్వభాగమున నుంచుటకై మధ్యమధ్య
శీతల జలమును పోయుచుండవలెను

స్వాంగశీతలమున నూర్ధ్వభాండముయొక్క లోపలి యుపరిభాగమున ధూమరూపమున నంటియుండు రసమును మిగుల జాగరూకతతో గ్రహింపవలెను ¶

¶ యంత్రమునుండి రసమును గ్రహించువిధానము— స్వాంగశీతలమున యంత్రముయొక్క సంధిబంధనమును జాగ్రత్తగావిప్పి యూర్ధ్వభాండమును దీసికొని దానియొక్క ముఖము పైకియుండునట్లును, కొంచెము ప్రక్కవాలుగ ఒరిగి యుండునట్లును ఒక చుట్టకుదురుపై దానిని నిలబెట్టి యుంచవలెను అప్పుడు చూచినచో భాండముయొక్క లోపలి భాగమంతయును విభూతిచే పూయబడినట్లు కానుపించును పరిశుభ్రముగను మెత్తగను ఉండు వస్త్రఖండమును చిన్నబంతివలెచుట్టి దీనితో మెల్లమెల్లగా నా విభూతివంటి ద్రవ్యమును లోవైపునకు ఆ భాండముయొక్క ముఖమునుండి క్రమక్రమముగా నడుగుభాగమువరకు తుడుచుచు రసముయొక్క సూక్ష్మరేణువులు దగ్గరగా జేరునట్లు జేయవలెను పిమ్మట పరిశుద్ధముగను, వెడల్పుగను నుండు ఒకపాత్రపై పరిశుద్ధమైన వస్త్రమును నాలుగు మడతలుగా మడిచి యాపాత్రపై కప్పి దానిపై యాభాండమునందలి ద్రవ్యమును జాగ్రత్తగా జారవిడువవలెను పిమ్మట నా వస్త్రముయొక్క నాలుగు కొనలను ఒకటిగాగలిపి యెడమచేతితో దృఢముగ గ్రహించి కుడిచేతితో సంగరి ద్రవ్యమునకు కొంచెముమీదుగా నా వస్త్రమును పట్టుకొని కుడివైపునకు మెల్లమెల్లగా పిగించి మెలిపెట్టుచుండవలెను ఇటులజేసినచో నా వస్త్రమునుండి రసము దోషవిముక్తమై ధారగా నా పాత్రలోనికి జారును

అధఃపాతన విధానము

శ్లో॥ త్రిఫలాశిగ్రు శిఖిభి ర్లవణాసురిసంయుతైః।
నష్టపిష్టం రసంకృత్వా లేపయే దూర్ధ్వభాండకే॥
ఊర్ధ్వభాండోదరం లిప్త్వా అధోభాండే జలం క్షిపేత్।
సంధిలేపం ద్వయోఃకృత్వా తద్యంత్రంభువిపూరయేత్॥
ఉపరిష్టా త్పుటె దత్తే జలేపతతి పారదః।
అధ పాతనమిత్యుక్తం సిద్ధాద్యైః సూతకర్మణి॥
ఆ-ప్ర

త్రిఫలములు, ములగవిత్తులు, చిత్రమూలబీజములు, సైంధవలవణము, ఆవాలు అను ద్రవ్యములను ఊర్ధ్వపాతనముచే సంస్కరింపబడిన రసమునకు పదునారవభాగముండునట్లు గ్రహించి, మెత్తగ చూర్ణించి, వీటిని యీ రసముతో జేర్చి జంబీరస్వరసమును కొంచెము కొంచెముగా బోయుచు నష్టమగునరకును అనగా నా ద్రవ్యాస్వరములో లీనమగునంతవరకు నూర్దించవలెను ఎమ్మట నీ పిష్టమును అధః పాతన యంత్రములోని యూర్ధ్వభాండముయొక్క లోపలి యుపరిభాగమున బూసి యధోభాండమున జలమును బోసి, సంధిలేపముజేసి యంత్రమును క్త విధానమున భూమిలో పాతియుంచి, యూర్ధ్వభాండముయొక్క యుపరిభాగమున పుటమును వేయవలెను అనగా నిచ్చట కుక్కుటపుటము * ను వేయవలెను. లేక, రసప్రమాణము ననుసరించి

* కుక్కుటపుటము—శ్లో॥ పుటం భూమితలేయత్తు ద్వితస్తి ద్వితయోచ్ఛ్రియం। తావచ్చ తలవిస్తీర్ణం తత్స్యాత్కుక్కుటకంపుటం॥ ర-ర-స —రెండఙుగుల విస్తీర్ణముగల భూమితలముపై (నేలమీద) రెండఙుగులయెత్తున పిడకలనుబేర్చి పుటమువేసిన యయ్యది కుక్కుట పుటమన

యిరువది ఎడకలతో గాని అంతకు అధిక సంఖ్యగల ఎడకలతో గాని పుటము వేయవలెను ఇట్లుల జేసిన యధోభాండస్థలమునందు రసముపడును స్వాంగశీతలమువ యంత్రమునువిప్పి జాగ్రత్తగ రసమును గ్రహించవలెను

బడును ఇట భాండముయొక్క యుపరితలముపై నిక్షిప్తులమై వేయవలెనని గ్రహింపవలెను

† అథ పాతన విధానముగ యంత్రనిర్మాణ సంప్రదాయము శాస్త్రమున నిట్లు తెలుప బడినది "అధోభాండే జలంక్షిపేదితి వచనాత్ సంపుట పాత్రమధ్యే జలంప్రాప్యతే, తచ్చసంప్రదాయ విరుద్ధం అతఃసంపూర్ణాంబుని పాత్రాంతరే భూమౌనిఖాతితే తస్యోపరి సంపుటం దద్యాత్ పశ్చాత్తస్య సంపుటస్య అధ పాత్రస్య సంధిరోధః కార్యఇతి తాత్పర్యతో జ్ఞేయం । (ఆ-ప్ర) అధ పాతన యంత్రములో జలమును పోయుట శాస్త్రసాంప్రదాయమునకు విరుద్ధమగును అందుచే వేరొక భాండముగ (కొంచెము మూతి వెడల్పుగలిగి సంపుటముయొక్క యధోభాగము కొంచెము లోపలికి దిగుటకు వీలుగనిగి నట్టిది) నిండుగా నీళ్లుపోసి దానిపై సంపుటమునుంచి సంధిబంధనము జేసి పిమ్మట పైనిజెప్పినట్లు భూమిలో పాతవలెనని యిటగ్రహించవలెను ఈ విధముగ జేయుటవలన యంత్రమునందు జలము లేక పోయినను దాని నంటియున్న జలముయొక్క స్పర్శచే రసము ఊర్ధ్వపాతన యంత్రమునందువలె నధోభాండమున నంటుకొని యుండును దీనిని గ్రహించు విధానము పైదాని యందువలెనే యని తెలియవలెను

తిర్యక్పాతన విధానము

శ్లో॥ ఘటేరసంవినిక్షిప్య సజలంఘటమన్యకం। తిర్యఙ్ముఖం
ద్వయోఃకృత్వా సమ్ముఖం రోధయేత్సుధీః॥ తత్రైవ
ఘట్యాం సంస్థాప్య యత్నతస్తు తతోభిషక్। ఘటాధో
జ్వాలయేదగ్నిం యావత్సూతో జలంవిశేత్॥ తిర్య
క్పాతన మిత్యుక్తం సిద్ధైర్నాగార్జునాదిభిః॥ ఆ-ప్ర

అధఃపాతనకర్మచే సంస్కరింపబడి రసమును పూర్వోక్తమగు తిర్యక్పాతనయంత్రమున నుంచు, అనగా పొయ్యిమీద నుంచవలసిన భాగములో నుంచి * రెండవభాండమున జలమునుబోసి, వీటికి సంధానముచేసి యథోక్తవిధిని సుమర్చి రసస్థభాండమున క్రిందిభాగమున నగ్నిని జ్వలింపజేసి రస మన్యపాత్రస్థమైన జలమునందు బడువరకును అనగా నియమితకాలము బాకలుచేయవలెను. స్వాంగశీతలమున యంత్రమును విప్పి అందు జలస్థమైన రసమును జాగ్రత్తగా గ్రహింపవలెను†

* తిర్యక్పాతనసంస్కారమునకు పూర్వము రసమున కిట్టి మర్దన విశేషమును ఇట నిర్దేశింపక పోయినను "ధాన్యాభ్రకంరసం తుల్యం మర్దయే దారనాలకైః। నష్టపిష్టేన తత్పాత్యం తిర్యగ్యంత్రే దృఢాగ్నినా॥" (ర-ర) అనెడి నిత్యనాథసిద్ధుని వాక్యము ననుసరించి రసమునకు సమముగా ధాన్యాభ్రకమును జేర్చి యారనాళముతో నష్టపిష్టమగువరకు మర్దించిన పిమ్మటనే యటుల యంత్రమునందుంచవలెనని గ్రహించవలెను

† ఈ త్రివిధ పాతన కర్మలవలన గలుగు ప్రయోజన మిట్లు వర్ణింపబడినది "మిశ్రితౌ చేన్నాగవంగౌ రసే

రోధనవిధానము (లేక) శోధనవిధానము

శ్లో॥ ఏవం కదర్థిత సూత షండత్వ మధిగచ్ఛతి।
తన్ముక్తయేఽస్య క్రియతే శోధనం కథ్యతేఽతల్॥
విశ్వామిత్ర కపాలేవా కాచకు ప్యా మధ ఎవా।
సృష్ట్యంబుజం * వితీ ప్యత్రత్రి తన్మజ్జ్ఞావధి।

విక్రయ హేతునా। తాభ్యాంస్యాత్ కృత్రిమోదోష తన్ముక్తి పాతనాత్రయాత్॥' (ఆ-ప్ర)—రసమునందు సహజముగా నాగవంగి దోషములుండును అట్టి దోషయుక్తమగు రసమునందు వర్తకులు లాభముకొరకై తిరిగి నాగవంగ దళములను జేర్చిన (రసమునందు సీసపురేకులను తగరపు రేకులను జేర్చినచో సులభముగ నవి రసముతో గలిసి దానియొక్క బరువును వృద్ధిజేయును)-చో వీటివలన కృత్రిమదోషము సంక్రమించును ఈ పాతన కర్మలవలన నా దోషము నశించును

* సృష్ట్యంబుజ మను పదమునకు సైంధవ లవణ యుక్త జలమనియును మూత్రము స్త్రీరజస్సు, శుక్రము అనియును భిన్నభిన్న మతముల యర్థము గానుపించుచున్నది కాని ''యుక్తంతు సృష్ట్యంబుజం అరుణాయాః షోడశ వార్షికాయాః స్త్రియః ఆర్తవం అని ఆయుర్వేద ప్రకాశ కర్తయగు శ్రీ మాధవాచార్యుడు జెప్పిన యర్థమే యుక్తముగా దోచుటవలన నిట పైవిధముగా నర్థము వ్రాయబడినది

పూరయే త్త్రిదినం భూమ్యాం రాజహస్తప్రమాణతః ॥
అనేన సూతరాజోఽయం షండభావం విముంచతి॥

ఆ-ప్ర

స్వేదనాదిపాతనాంతకర్మలచే రసమునకు వీర్యము నశించును తిరిగి నిజవీర్యమును బొందుటకై రోధనసంస్కారమును జేయవలెను పరిశుభ్రమైన కొబ్బరిచిప్పలోగాని, గాజుపాత్రలోగాని యట్టి సంస్కృతరసమునుంచి, అందు నిర్వ్యాధియై షోడశవర్షప్రాయముగలిగిన స్త్రీయొక్క యార్తవమును ఆ రసము మునిగియుండునంత పరిమితి జేర్చి యా పాత్రపై యుక్తగా మూతచే మూసి దీనిని భూమిలో కొటం బావునకారలోతున గొయ్యి త్రవ్వి యందు మూడుదినములు పాతియుంచవలెను ఇందువలన పాదరసము తిరిగి లబ్ధనిజవీర్యమగును

నియమన విధానము

శ్లో॥ సర్పాక్షీ చించికావంధ్యా భృంగాబ్దకనకాంబుభిః।
దినం సంస్వేదితః సూతః నియమాత్ స్థిరతాం వ్రజేత్॥

ఆ-ప్ర

పాన్నగంటియాకు, చింతాకు, గొడ్డుబోడాకర వేరు, గుంటకలగర తుంగముస్తలు, నల్ల ఉమ్మెత్తాకు వీటియొక్క స్వరసములతో ప్రత్యేకముగ ఒక్కొక్కదినము చొప్పున రోధనకర్మచే సంస్కరింపబడిన రసమునకు దోలాయంత్రవిధానమునననుసరించి స్వేదముజేసిన యెడల యీ నియమనసంస్కారముచే చాంచల్యరహితమై స్థిరత్వమును బొందును

దీపన విధానము

శ్లో॥ కాసీసం పంచలవణం రాజికామరిచానిచ।
ద్విశిగ్రుబీజమేకత్ర టంకణేన సమన్వితం॥
ఆలోడ్య కాంజికే దోలాయంత్రే పాచ్యోదినైస్త్రిభిః॥
దీపనం జాయతే సమ్యక్ సూతరాజస్యజారణే॥
ఆ-ప్ర

నియమకకర్మచే సంస్కరింపబడిన రసమును దోలాయంత్రమున కట్టి, అన్నభేది, సాముద్రలవణము, సైంధవలవణము, సౌవర్చలవణము బిడాలవణము కాచలవణము, ఆవాలు మిరియాలు, ఎర్రములగ బీజములు, తెల్లములగ బీజములు కలిగారము వీటిని యథాలాభముగ గ్రహించి కాంజికముతో ముద్దగా నూరి దీనిని కాంజికములో కలిపి దీని నంతను ఆ యంత్రమున యథావిధిని పూరించి మూడుదినములు పాకము చేయవలెను ఇటుల చేసిన రసమునకు అభ్రకాది జారణమునకై బలరూ గ్రసనశక్తి యేర్పడును

అనువాసన విధానము *

శ్లో॥ దీపితం రసరాజంతు జంబీర రససంయుతం।
దినైకంధారయేద్ఘర్మే మృత్పాత్రే వా శిలోద్భవే॥
ఆ-ప్ర

* ఈ యనువాసనము—రసరత్నాకరము ఆయుర్వేద ప్రకాశమున్నగు గ్రంథములలో నధికముగ గానుపించు చున్నది దీనితో మొత్తము పందొమ్మిది రససంస్కారము

దీపనకర్మచే సంస్కారింపబడిన రసమును ఒక మృన్మయపాత్రము నందుగాని శిలాపాత్రమునందుగాని యుంచి యందు జంబీరస్వరసమును ఆయ్యది మునిగియుండునంత పరిమితిగ బోసి యొకదినము తీవ్రమైన ఎండలో నుంచిన రసమున కనువాసనమగును. ఈ సంస్కారమువలన రసమునకు అత్యధికమైన గ్రసనశక్తి కలుగును †

లగుచున్నవి ఇది నియమ భిన్నముగ గానుపించినను నిత్య నాథాదులవచన గౌరవమును బురస్కరించుకొని యీ సంస్కార విధానముగూడ నిట వివరింపబడినది

‡ స్వేదనాది దీపనాంత సంస్కారములచే సంస్కరింపబడిన రసము సర్వదోష వినిర్ముక్తమగును కాని యను వాసన కర్మనుగూడ జేసినగాని యీ దోషములు పూర్తిగా నశించవనియు దోషములు పూర్తిగ నశించిన గాని రసమునకు అధిక గ్రసనశక్తియు అధిక ప్రభావమును గలుగజాలవనియు దలచి యీ తొమ్మిదవ కర్మగూడ పైవానితో జేర్చి చెప్పియున్నట్లు తెలియుచున్నది "స్వేదనాది నవకర్మ సంస్కృతః సప్తకంచుక వివర్జితో భవేత్ । అష్టమాంశ మవశిష్యతే యదాశుద్ధసూత ఇతికథ్యతే బుధైః ॥ (౮-౮) స్వేదనాది నవకర్మలచే సంస్కరింపబడిన రసము తొలుత గ్రహింపబడిన పరిమితిలో నేడుభాగముల నట్టి కర్మలచే బోగొట్టుకొని యెనిమిదవ భాగముతో నిలిచి యున్న యయ్యది సప్తకంచుక వివర్జితమై సంపూర్ణముగ శుద్ధమైనదని తెలియవలెనని శ్రీనిత్యానాథుడు చెలిపి యున్నాడు

రసమునకు ముఖీకరణ విధానము †

శ్లో॥ సాస్యోరసః స్యాత్పటు శిగ్రుతుత్థైః సరాజికైః షోష
ణకైస్త్రిరాత్రం। ఘృష్టస్తత స్స్విన్నకచు సువర్ణముఖా
నయం ఖాదతి సర్వధాతూన్॥ ఆ-ప్ర

సైంధవలవణము, మునగబీజములు, మయూరతుత్థము, ఆవాలు త్రికటుకములు వీటని ప్రత్యేకముగ నవవాసిత రసమునకు పదియారవ భాగముండునట్లు గ్రహించి మెత్తగా చూర్ణించి, యీరసములో జేర్చి ఖల్వమున కాంజికములో మూడురాత్రులు (72 గంటలు) చక్కగా మర్దించి ఘృష్టముగా జేయవలెను పిమ్మట దీనిని డోలాయంత్రమున కాంజికములో స్వేదనము జేసి స్వాంగశీతలమున క్షాళనాదికములను జేసిన యీరసమునకు ముఖమేర్పడును అనగా సువర్ణాది ధాతువుల నన్నాయాసముగ భుజింపగల సామర్థ్య మేర్పడునని భావము

చారణావిధానము *

శ్లో॥ త్రుటిశో దత్వా ప్రదిలం సోష్ణేఖల్వే అభ్రసత్వ సే
మాది। చరతిరసేంద్రః క్షితిఖగ వేతసబంబిర బీజపూ
రాన్లైః॥ ఆ-ప్ర

---

† ముఖీకరణము—జారణకర్మకు ముందుగ చారణ కర్మ చేయవలెను ఈ చారణము "సముఖా నిర్ముఖాచేతి చారణా ద్వివిధాపున" (ర-ర-స) సముఖము నిర్ముఖము అని రెండు విధములుగా జేయబడును

* చారణము—శ్లో॥ రసస్య జఠరే గ్రాసక్షేపణం చారణా మతా॥ ర-ర-స —జారణము చేయుడగిన ద్రవ్య

ముఖవంతమైన రసమును తప్త ఖల్వమునందుంచి సంస్కరింపబడినట్టియు †, యథోక్తప్రమాణమున

మును రసముయొక్క జఠరమునందు ప్రవేశపెట్టుట అనగా రసముచే నాద్రవ్యమును దినిపించుట చారణ మనబడును ఇది మూడువిధములుగా నుండును "గ్రాసః పిష్టిర్గర్భః త్రిలక్షణాచారణా భవతి॥" (ర-హృ) అవి గ్రాసము పిష్టి గర్భము అని చెప్పబడును అందు గ్రాస మనగా కేవలము అభ్రకమును రసముచే దినిపించుట గ్రాసచారణ మన బడును హేమాదులను తినిపించుట పిష్టీ చారణ మన బడును ఇటుల దినిపించిన ద్రవ్యములను రసస్వరూపమున బరిణమింపజేయుట గర్భచారణ మనబడును ఈ గర్భ చారణమే జారణమని దెలియనగును జారణ ప్రసంగమున దీని విధానము వివరింపబడును

† అభ్రక సత్వాదులకు సంస్కారవిధానము—

శ్లో॥ ఘనసత్వంఖలు రవిణా రసాయనే ద్వం ద్వకంయోజ్యం। రక్త గణపాతభావితగిరి జతుమాక్షిక గైరిక దరదై ॥ర-హృ

—అభ్రక సత్వమును రసాయనార్థమై రసమునందు జారణ చేయుటకు ముందు ఈ సత్వమునకు సమముగ తామ్రమును గలిపి, మూసలో కరిగించి రక్తవర్గ కషాయమున ఆవా పము జేయవలెను పిమ్మట గోమూత్ర శిలాజతు, స్వర్ణ మాక్షికము, గైరికము హింగుళము వీటి నభ్రకసత్వము నకు సమముగ నుండునట్లు ప్రత్యేకముగ గ్రహించి రక్తవర్గ కషాయముతోనూరి యీ యభ్రకతామ్ర ద్వంద్వమునకు

పలుమార్లు లేపనముజేసి యెండించవలెను. పిమ్మట దానిని మూసలోనుంచి కోష్ఠీయంత్రమున నభ్రకసత్వము మిగులు వరకు నూదవలెను. ఈ విధముగ సంస్కరింపబడిన యభ్రక సత్వమును చారణార్థమై యుపయోగించవలెను. స్వర్ణాదులకు సంస్కారము — శ్లో॥ శుద్ధం స్వర్ణంచ రజతంచ బీజమిత్యభిధీయతే। చతుఃషష్ఠ్యంశతో బీజప్రక్షేపో ముఖముచ్యతే॥ ఏవంకృతే రసో గ్రాసలోలుపో ముఖవాన్ భవేత్। కరిణాస్యం లోహనికరో భవతి భక్షితుం। ఇయంహి సముఖాప్రోక్తాచారణా ముఖచారిణా. ర-ర-స — సంస్కరింపబడిన స్వర్ణము రజతమును బీజములని చెప్పబడును. శ్లో॥ బీజానాం సంస్కారః కర్తవ్యః తాప్యసత్వ సంయోగాత్। యేన ద్రవంతి గర్భే రసరాజస్యాగ్నిసంగేన ఆ-ప్ర — గ్రాసయోగ్య పరిమితిగల స్వర్ణమునుగాని, రజతమును గాని సమాంశముగ స్వర్ణమాక్షిక సత్వముతో జేర్చి జంబీరము బీజపూరము మున్నగు నమ్లవర్గ స్వరసకషాయముల సహాయమున పక్వబీజములుగా జేయవలెను. అనగా — "సమమాక్షిక కృతవాపం సమమాక్షిక సత్వసంయుతం హేమ। గర్భేద్రవతి చ జరతిచ॥ (ర-హృ) అని చెప్పబడుటచే స్వర్ణమునకు సమముగ స్వర్ణమాక్షిక చూర్ణమును జేర్చి యొక మూసయం దేకముగా కరిగించి యాద్వంద్వమును రేకుగా సాగగొట్టి దీనికి సమాంశముగ స్వర్ణమాక్షిక సత్వ చూర్ణమును పై జంబీరాది స్వరస కషాయములచే నూరి కల్కముగాజేసి దీనిని యాద్వంద్వదళములకు పలుమార్లు లేపనము జేసి యెండించి మూసలోనుంచి స్వర్ణము మిగులు

‡ గ్రహింపబడినట్టియు నభ్రక సత్వమును ॥ గాని, స్వర్ణాది లోహము

వరకు కొలిమిలో నూదవలెను ఇటులజేయగ స్వర్ణము మున్నగునవి పక్వబీజములని వ్యవహరింపబడును వీటిని రసమునందు చారణ జారణములు జేసినచో రసమునకు ముఖమును అనగా ఇతర కఠినలోహములను భక్షించునట్టి శక్తియు రసాయనత్వమును గల్గును

చార్యద్రవ్య ప్రమాణము—శ్లో॥ వతుష్షష్ట్యం శకః పూర్వోద్వాత్రింశాంశోగ్రతీయకః । తృతీయ షోడశాంశస్తు చతుర్థోఽష్టాంశ ఏవచ॥ తా—ప్ర—రసమునందు చారణము చేయదగిన గ్రాస ద్రవ్యముయొక్క మొదటి పరిమాణము రసములో నరువది నాల్గవవంతును రెండవ పరిమాణము ముప్పది రెండవవంతును మూడవ పరిమాణము పదియారవవంతును నాల్గవ పరిమాణము ఎనిమిదవ వంతును ఉండవలెను అనగా చార్యద్రవ్యమును అరువది నాల్గవభాగమునుండి ఆరంభించి యొక్కొక్క భాగమునకు చారణ జారణములను యథోక్తరీతి చేయుచు నాభాగముల నన్నిటిని పూర్తిచేయవలెనని భావము

॥ అభ్రక సత్వపాతనము (లేక) నిష్కాసనము—శ్లో॥ చూర్ణీకృతంగగనపత్రరుధాకనాలె ధృత్వాదినైకమవశోష్య చ సారణస్య । భావ్యం రసై సదను మూలరసైః కదల్యా పాదాంశటంకణయుతం శఫరైః సమేతం॥ పిండీకృతంతు బహుధా మహిషీమలేన సంశోష్య కోష్ఠగతమాశుధమేద్ధఠాగ్నౌ। సత్వంపతత్యతిరసాయన జారణార్థం

యోగ్యంభవేత్సికతాలో గుణాధికంచ॥ ఆ-భ్ర పత్రాభ్రక మును మెత్తగా మర్దించి యొకదిన మారనాళమునందుంచి బాగుగా నెండించవలెను పిమ్మట అడవి కందయొక్క రసమునందుంచి యొకదినము భావనచేసి యెండించవలెను అటుపిమ్మట నరటిదుంప రసమునందుంచి యొకదినము భావనచేసి యెండించవలెను బాగుగ నెండిన యీ యభ్రకచూర్ణమునకు నాల్గవవంతు వెలిగారమును మత్స్యములను కప్పి మెత్తగా నూరవలెను పిమ్మట నీ పిష్టమును మినాపసులము (పాపిడి) తో చేర్చి బాగుగా కలియగలిపి (అందుకు ప్రమాణాః గోలకాః) అని చెప్పుటచే విప ముష్టిగాయంత ప్రమాణమున నేకములుగా ముద్దలను చేసి యెండించి ఒక్కొక్కటిగా మూసయందుంచి కోష్ఠీయంత్ర (కొలిమి) మున గాఢముగ నూదిన చో చిన్న చిన్న రవ్వలుగా నభ్రకసత్వము పైకివచ్చును అందలి కాచ కిట్టములను తొలగించి యభ్రవ్యలకు మాత్రము గ్రహించి దీని పరిమితికి సమానముగ మిత్రపంచకము (గుంజాబీజము, టంకణము, గుగ్గిలము, ఘృతము మధు అనునవి జేం మిత్రపంచకమనబడును) ను జేర్చి ముద్దగాచూరి, మూసయందుంచి కొలిమిలో గాఢముగా నూదిన చో రవ్వలన్నియు గలిసి యొక లోహఖండమువలె నగును పిమ్మట "రసే జారణార్థాయ శోధయిత్వాజార్యం" అని చెప్పబడుటచే దానిని లోహమునకువలె శోధించి యుక్తవిధానమున సంస్కరించి రసమునందు జారణము చేయవలెను

లనుగాని వీటియొక్క సమ్మేళనక్రమము ¶ ననుసరించి కొంచెము కొంచెముగా చేర్చుచు, మర్దించుచు, కాసీస చూర్ణమును * కలిపిన యమునేత్రకషాయములతోను జంబీర స్వరసముతోను, హరీతకుల రసముతోను గారవలెను ఈ విధముగ జేసినయెడల గ్రాసద్రవ్యములను రసములో చారణ చేర్పవలెను †

¶ చార్యద్రవ్య సమ్మేళనక్రమము—శ్లో॥ ఆదౌ ఖల్వే మృదితాం ఫిష్టిం హేమ్నశ్చతుర్గుణం రసశ్చరతి। తేరసస్య తార కర్మా దత్వా సూతే ఆతోగగనం॥ (ర–రా)—పూర్వో క్తివిధి సంస్కార సంస్కృతమైన రసమును తప్తఖల్వమునం దుంచి సంస్కృతమైన స్వర్ణమునుగాని, రజతమునుగాని యథోక్తవిధిని చారణను జేయవలెను వీనికి పిమ్మట అభ్రకసత్వమును చారణము చేయవలెను గ్రంథాంతరములలో ‘అభ్రసత్వహేమాది’ అని చెప్పబడియున్నను వీటిని యీపైని వివరించిన క్రమము ననుసరించియే రసము నందు సమ్మేళనము చేయవలెనని గ్రహింపవలెను

* ‘అర్కభాగనే త్రిదినం పర్యుషిత మారనాలంగ గనాదిక జారణేశస్తం’॥ (ర–వ్యా) అను న్యాయము నను సరించి కాసీసచూర్ణమును ఆయమ్లద్రవములలో గలిపి, దీనిని రాగిపాత్రలో మూడుదినము లూరబెట్టి వనియగట్టిన పిమ్మట నీద్రవములో పట్టి రసమును నూరవలెనని యిట దరియవలెను

† శ్లో॥ జారితస్య తుస్సర్వబీజం దత్వా చార్యం చ పూర్వవత్। జారయేచ్చ పునస్తద్వత్ ఏవం కుర్యా

జారణ విధానము

(స్వర్ణ-అభ్రక గర్భద్రావణ-జారణ గంధకజారణవిధానములు)

శ్లో॥ పట్వమ్లక్షారగోమూత్ర స్నుహీక్షీర ప్రలేపితే।
బహిశ్చబద్ధే వస్త్రేణభూర్జే గ్రాసవినేశితే ॥

త్సనుంక్రమాత్ ॥ ర-ర — ఉక్తపరిమాణ విభాగములలో కొక్కొక్క విభాగమునకును మధ్య మధ్య జారణాంతపాకములను అనగా నాలుగు విభాగములుగ విభజింపబడిన గ్రాస ద్రవ్యపరిమాణములలో ప్రతి విభాగమునకును వరుసగ చారణ-గర్భద్రావణ-జారణపాకములను జేయవలెను ఇట్టి క్రమయుక్తమైన క్రియా విధానమువల్లనే గ్రాసద్రవ్యములకు రసమునందు చారణాదు లేర్పడును

* జారణము—శ్లో॥ గ్రాసస్య చారణం గర్భద్రావణం జారణం తథా। ఇతి త్రిరూపా నిర్దిష్టా జారణావరవార్తికైః॥ ర-౧-స — చారణము గర్భద్రావణము జారణము అని గ్రాసద్రవ్యమునకు జేయు జారణము మూడు విధములు రసమునందు జారణముచేయబడు ద్రవ్యము గ్రాసమని చెప్పబడును ఇందలి చారణక్రియ చారణా విధాన ప్రకరణమున వివరింపబడినది మిగిలినవి రెండును ఇట వివరింపబడును అయితే వీటియొక్క క్రియావిధానములలో గల పరస్పర సామ్యతనుబట్టి వాటికి విభేదము లేదని తోచగలదు ఏలయన యీ క్రియావిధానమునందలి యుద్దేశ్యము పరిణామమై యున్నది అనగా చారితద్రవ్య

మును రసరూపముగ బరిణమింపజేయుట యని భావము
కాని "గర్భద్రుత్యా రహితో గ్రాసః చీర్ణోపి నైకతాం
యాతి। ఏకీభావేనవినా నజీర్యతే తేనసాకార్యా"॥ (ర-హృ)
అని చెప్పబడినది అనగా—గ్రాసద్రవ్యమునకు రసమునందు
చారణము జేసినంతమాత్రమున నది రసముతో నేకత్వమును
బొందనేరదు కావున యిట్టి యేకత్వాపాదనమునకై ముందు
గా దానికి రసగర్భమున ద్రవరూపమును గలిగించవలెను అని
తెలియగలదు కావున గర్భద్రావణ క్రియ ప్రత్యేకముగనే
జేయదగియుండును పైనిచెప్పినట్లుగ ఈ రెండు క్రియ
లను వాటి విధానమున సామ్యత యుండుటనుబట్టి యవి
రెండును (గర్భద్రావణము - జారణము) ఈ జారణాప్రకరణ
మున వివరింపబడును అందు గర్భద్రావణము—శ్లో॥ గ్రస్త
స్య ద్రావణం గర్భే గర్భద్రుతి రుదాహృతా॥ ర-ర-స —
చారణము చేసిన ద్రవ్యమును రసగర్భమున ద్రవింపజేయు
నట్టి క్రియ గర్భద్రావణమని జెప్పబడును జారణము—
శ్లో॥ ద్రుతగ్రాస పరీణామో బిడయంత్రాదియోగతః। జారణే
త్యుచ్యతే॥ ర-ర-స —రసగర్భమున ద్రవింపజేయబడిన
ద్రవ్యమునకు రసముతో బిడయంత్రాదిసహాయమున నైక్య
తను బొందించునట్టి క్రియ జారణమనబడును బిడము—
శ్లో॥ క్షారైరమ్లైశ్చగంధాద్యై ర్మూత్రైశ్చ పటుభిస్తథా।
రసగ్రాసస్య జీర్ణార్థం తద్బిడం పరికీర్తితం॥ ర-ర-స —
క్షారములు, అమ్లద్రవ్యరసములు, గంధకాదులు, మూత్ర
ములు, లవణములు వీనితో గ్రాసద్రవ్యమును రసమునందు

క్షారారనాల మూత్రేషు స్వేదయే త్త్రిదినం భిషక్।
క్రమేణానేన దోలాయాం జార్యం గ్రాస చతుష్టయం।
ఆ-ప్ర

జీర్ణింపజేయుటకు జేయబడు కల్కము బిడమని చెప్పబడును రసమునకుత్తమరసాయనశక్తిని గలిగించుటకై చేయబడు ఈ జారణ కర్మయందలి ప్రధానోద్దేశ్యము నెరవేరుటకు అనగా గ్రాసద్రవ్యమును రసముతో నైక్యత నొందించుటకు నాలుగువిధములగు గ్రాసపరిమాణ విభాగములకు పైని జెప్పబడినట్టియు నిట చెప్పబోవునట్టియు క్రియావిధానములననుసరించి నాలుగు చారణములను, నాలుగు గర్భద్రావణములను, నాలుగు జారణములను ప్రత్యేక ప్రత్యేకముగ జేయవలెను అయితే, శ్లో॥ వినాగంధేన యేమర్త్యా కుర్వతే ధాతుజారణం। నతేషుధా జాయతే సూతే జీర్యంతే ధాతవో౽పన॥ తస్మాద్గంధః పునర్జార్యః సూతే వహ్నివివృద్ధయే॥ ర-కా అని చెప్పబడుటచే గంధకము బీజగ్రహణశక్త్యుత్పాదకమును, బీజపాకసమర్థమును అగుటంబట్టి గ్రాసద్రవ్యములయొక్క ప్రథమ పరిమాణ విభాగములను చారణముచేయుటకు ముందును, ప్రతిజారణాంతమునందును గంధకముతో రసమునకు జారణము జేయవలసియుండును ఇటుల రసమునకు జేయు జారణముల మొత్తము గంధకముతో జేరి ముప్పదిమూడు అని దెలియవలెను

స్వర్ణ - అభ్రకములతో గర్భద్రావణ విధానము —లవణవర్గ † ద్రవ్యములను, క్షారవర్గ ‡ ద్రవ్యములను ఖల్వమునందుంచి, యందు ఆమ్లరసవర్గ ** ద్రవ్య స్వరస కషాయములతోను, మూత్రవర్గము

---

† లవణవర్గము—శ్లో॥ లవణానిపడుచ్యంతే సాముద్రం సైంధవం బిడం। సౌవర్చలం రోమకంచ చూలికా లవణం తథా॥ ట-ట-స —సముద్రలవణము, సైంధవలవణము, బిడాలవణము, సౌవర్చలవణము, రోమకలవణము, చూలికా లవణము అను నీ యాఱు లవణములను గలిపి లవణవర్గమని చెప్పబడును

‡ క్షారవర్గము—శ్లో॥ క్షారత్రయం సమాఖ్యాతం యవసర్జికటంకణం। పలాశముష్కకక్షారౌ యవక్షారస్సు వర్చికా॥ తిలనాలోద్భవఃక్షారః సంయుక్తం క్షారపంచకం॥ ట-ట-స —యవక్షారము, సర్జక్షారము, టంకణక్షారము అనునవి మూడును గలసి క్షారత్రయమనబడును మోదుగ చెట్టు క్షారము, మొక్కపుచెట్టు క్షారము, యవక్షారము, సర్జక్షారము, నువ్వుచెట్టు క్షారము అను నీ యైదును గలసి క్షారపంచకమనబడును ఇందలి క్షారత్రయమునుగాని, క్షారపంచకమునుగాని క్షారవర్గముగా గ్రహించవలెను

** అమ్లవర్గము—శ్లో॥ అమ్లవేతస జంబీర నింబూశం బీజ పూరకం। చాంగేరీ చణకామ్లంచ అమ్లికంకోల దాడిమం। అంబష్టాతింతిడీకంచ నారంగం రసపత్రికా। కరవందం తథాచాన్య దమ్లవర్గః ప్రకీర్తితః॥ చణకామ్లశ్చ సర్వేషాం ఏకఏవ ప్రశస్యతే। అమ్లవేతస మేకంవా సర్వేషా

తోను††, జెముడు పాలతోను ప్రత్యేకముగ నూరి, యొక బిళ్ళవలె జేసి దీనిని పరిశుద్ధమగు భుజపత్రియాకుపై యంటించి, దీని మధ్యభాగమున కొంచెము పల్లముగనుండునట్లు జేసి యందు చారితరసము నుంచవలెను పిమ్మట నీ పత్రముగ పరిశుద్ధమగు దళసరిగనుండు ఒక వస్త్రఖండముపైనుంచి దీనియొక్క నాలుగు కొనలను దగ్గరగాచేర్చి యా వస్త్రఖండములో మణిగియున్న భుజపత్రియాకున కూర్ధ్వమున నొక

ము త్తమోత్తమం॥ రసాదీనాం విశుద్ధ్యర్థం ద్రావణే జారణే హితం। కోలదాడిమ వృక్షామ్లు చుల్లికా చుక్రికారసం॥ పంచామ్లకం సముద్దిష్టం తచ్చోక్తం చామ్లపంచకం॥ ర-ర-స —పుల్లప్రబ్బలి, నిమ్మపండు గజనిమ్మపండు మాదీఫలము పులిచింత, సెనగపులుసు చింతపండు రేగుపండు దానిమ్మపండు, అంబష్ట (పులిచింతభేదము) చింతాకు, నారింజపండు చుక్కకూర శాకపండు అనునవి యమ్లవర్గ మనబడును వీనిలో రసశోధనమునకును, గ్రాసద్రావణమునకును, గ్రాసజారణమునకును సెనగపులుసు ఒక్కటియె శ్రేష్ఠమైనదనియు, పుల్లప్రబ్బలి మిక్కిలి శ్రేష్ఠమైనదనియు దెలియవలెను మరియు, వీనిలో రేగుపండు దానిమ్మపండు, చింతపండు మాదీఫలము పులిచింత యనునీ యైదునుగలసి యమ్లపంచకమని వ్యవహరించ బడును

†† మూత్రవర్గము—శ్లో॥ మూత్రాణి హస్తికరభమహిషీ ఖరవాజినాం। గోజావీనాం ॥ ర-ర-స —ఏనుగు ఒంటె, గేదె, గాడిద, గుఱ్ఱము, ఆవు, మేక అను నీ జంతువులయొక్క మూత్రములు మూత్రవర్గ మనబడును

న్నని త్రాడుతో నావస్త్రఖండమును చుట్టి కట్టవలెను అటుపిమ్మట నీ మూటను జాగ్రత్తగ దోలాయంత్రమున నమర్చి యాయంత్ర భాండమున క్షారజలము ‡‡ను ఆరగాలిమున, మూత్రవర్గమును ఈక్తపరిమితిని బూరించి, ప్రత్యేక ప్రత్యేకముగ మూడు దినములు స్వేదనము జేయవలెను ఇటులనే ప్రతి గ్రాస పరిమాణగ్రస్త రసమునకును స్వేదనము జేయవలెను ఇంగవలన గ్రస్తద్రవ్యమునకు రసగర్భమున ద్రవరూప మేర్పడును

రసగర్భద్రావితస్వర్ణ అభ్రకజారణ విధానము

శ్లో॥ తతః కచ్ఛపయంత్రేణ జ్వలనే జారయేద్రసం।
ఊర్ధ్వాధశ్చాష్టమాంశేన బిడందత్వా క్రమేణతు॥
ఆ-ప్ర

పూర్వోక్త క్రియచే గర్భమునంగు ద్రవరూపమును బొంది యున్నట్టి స్వర్ణాభ్రక గ్రాసములతో గూడియున్న రసమును కచ్ఛప

---

‡‡ క్షారజలము—క్షారవర్గమున జెప్పబడిన క్షారములను మెత్తగా చూర్ణించి, జలమునందుగలిపి, యొక రాత్రి యూరబెట్టి వడియగట్టిన జలము క్షారజలముగా గ్రహించ నగును

* ఈ విధముగ స్వేదనము జేసినపిమ్మట స్వాంగ శీతలమున నా యంత్రమునుండి రసమును జాగ్రత్తగా గ్రహించి యుష్ణకాంజికముతో క్షాళన విధానము ననుసరించి క్షాళనముజేసి యెండలో నారబెట్ట వలెను

తోను††, జైపుడు పాలతోను ప్రత్యేకముగ నూరి, యొక బిళ్ళవలె జేసి దీనిని పరిశుద్ధమగు భుజపత్రియాకుపై యంటించి, దీని మధ్యభాగమున కొంచెము పల్లముగనుండ నట్లు జేసి యందు చారితరసము నుంచవలెను పిమ్మట నీ పత్రముగ పరిశుద్ధమగు దళసరిగను నుండు ఒక వస్త్ర ఖండముపైనుంచి దీనియొక్క నాలుగు కొనలను దగ్గరగాచేర్చి యీ వస్త్రఖండములో నుణిగియున్న భుజపత్రియాకున కూర్ధ్వమున నొక

ము త్తమోత్తమం॥ రసాదీనాం విశుద్ధ్యర్థం ద్రావణే జారణే హితం । కోలదాడిమ వృక్షామ్ల చుల్లికా చుక్రికారసం॥ పంచామ్లకం సముద్దిష్టం తచ్చోక్తం చామ్లపంచకం॥ ర-ర స — పుల్లప్రబ్బలి, నిమ్మపండు గజనిమ్మపండు మాదీఫలము, పులిచింత, సెనగపులుసు చింతపండు రేగుపండు దానిమ్మపండు, అంబష్ట (పులిచింతభేదము) చింతాకు, నారింజపండు, చుక్కకూర శాకపండు అనునవి యమ్లవర్గ మనబడును వీనిలో రసశోధనమునకును, గ్రాసద్రావణమున కును, గ్రాసజారణమునకును సెనగపులుసు ఒక్కటియే శ్రేష్ఠమైన దనియు పుల్లప్రబ్బలి మిక్కిలి శ్రేష్ఠమైనదనియు దెలియవలెను మరియు, వీనిలో రేగుపండు దానిమ్మపండు, చింతపండు, మాదీఫలము పులిచింత యను నీ యైదునుగలసి యమ్లపంచకమని వ్యవహరించ బడును

†† మూత్రవర్గము—శ్లో॥ మూత్రాణి హస్తికరభమహిషీ ఖరవాజినాం । గోజావీనాం ॥ ర-ర-స — ఏనుగు ఒంటె, గేదె, గాడిద, గుఱ్ఱము, ఆవు, మేక అను నీ జంతువులయొక్క మూత్రములు మూత్రవర్గ మనబడును

గన్నని త్రాడుతో నావస్త్రఖండమును చుట్టి కట్టవలెను అట పిమ్మట నీ మూటను జాగ్రత్తగ దోలాయంత్రమున నమర్చి, యాయంత్ర భాండమున క్షారజలము ‡‡ ను అరగాళిమున, సూత్రవర్గమును ఉక్తపరిమితిని బూరించి, ప్రత్యేక ప్రత్యేకముగ మూడు దినములు స్వేదనము జేయవలెను ఇటులనే ప్రతి గ్రాస పరిమాణగ్రస్త రసమునకును స్వేదనము జేయవలెను ఇంగవలన గ్రస్తద్రవ్యమునకు రసగర్భమున ద్రవరూప మేర్పడును

రసగర్భద్రావితస్వర్ణ - అభ్రకజారణ విధానము

శ్లో॥ తత కచ్ఛపయంత్రేణ జ్వలనే జారయేద్రసం।
ఊర్ధ్వాధశ్చాష్టమాంశేన బిడందత్వా క్రమేణతు॥
ఆ-ప్ర

పూర్వోక్త ప్రకారమే గర్భమునందు ద్రవరూపమును బొంది యున్నట్టి స్వర్ణాభ్రకగ్రాసములతో గూడియున్న రసమును కచ్ఛప

‡‡ క్షారజలము—క్షారవర్గమున జెప్పబడిన క్షారములను మెత్తగా చూర్ణించి, జలమునందుగలిపి, యొక రాత్రి యూరబెట్టి పరియగట్టిన జలము క్షారజలముగా గ్రహించ నగును

* ఈ విధముగ స్వేదనము జేసినపిమ్మట స్వాంగశీతలమున నా యంత్రమునుండి రసమును జాగ్రత్తగా గ్రహించి యుష్ణకాంజికముతో క్షాళన విధానము నను సరించి క్షాళనము జేసి యొండలో నారబెట్ట వలెను

నీరావిరోగిణీం తత్ర ఛిద్రే కాచవిలేపితాం।
మృణ్మూషాం స్థాపయేత్తస్యా మూర్ధ్వాధస్తుల్య
గంధకం॥ రసం నిక్షిప్య తస్యోర్ధ్వం శరావేణ
విముద్రయేత్। వహ్నిపుఃగాగ్నిం తస్యోర్ధ్వం
జ్వాలయే ద్గురుమార్గతః॥ స్వాంగశీతం సముద్ధృత్య
పునస్తుర్యాంశగంధకం। దత్వాపూర్వక్రమేణైవ
జారయేత్ షడ్గుణం బలిం॥ ఆ-ప్ర

ణము స్వేదనాది దీపనాంత సంస్కారసంస్కృత రస
గంధక జారణము సామాన్యవిధి శోధిత రసగంధక జార
ణము హింగుళాకృష్ట రసగంధక జారణము అని నాలుగు
విధములుగా విభజింపవచ్చును అందు స్వర్ణాభ్రక జారిత
రసమునకు జేయునటి గంధక జారణము బీజగ్రహణశక్తిని
గలిగించునదియు, బీజపాకమును జేయునదియు రసాయన
శక్తిని వృద్ధిజేయునదియునై యుండును మిగిలిన మూడు
విధములగు జారణములును, "గంధకజారణ రహితః సం
శుద్ధోఽపిరసః రోగేషు న యోజ్యః, గదహన్తృత్వ శక్త్య
నుదయాత్। అతఃస్వేదనాది దీపనాంతైః సంస్కారైః రసం
సంశోధ్య ప్రోక్తవిధినా గంధకేన సమ్మూర్ఛ్యమాత్రయా
పథ్యయోగేన సంసేవ్యో యావ దారోగ్యమితి॥' (ఆ-
ప్ర) అను న్యాయము ననుసరించి కేవలము రోగహరణ
శక్త్యుత్పాదకములై యున్నవి ఇటుల జారణము జేయ
దగు గంధకముయొక్క పరిమితి రసమునకు సమగుణము

మొదలు సహస్రగుణములవరకు గ్రహింపదగి యుండును కాని వీటియన్నింటిలోను షడ్గుణ గంధకజారణము పైని చెప్పిన రెండు విధములగు ప్రయోగములకు జాలునని దెలియనగును ఈ షడ్గుణ గంధక జారణముజేయుట కనేక యంత్రములు గలవు కాని వాటిలో కచ్ఛపయంత్ర సహాయమునను, సికతాయంత్రసహాయమునను జేయుట సులభముగా నుండును అయితే యిందలి కచ్ఛపయంత్రమునందు జారణము జేసినచో రసము గంధకముచే బంధింపబడక జారితమయ్యు యథా పూర్వస్వరూపముననే యుండును సికతాయంత్రమున జేయబడు జారణ విధానమున రసము గంధకముతో మూర్ఛితమై బంధితమగును అనగా చాంచల్యాది రహితమై సిందూర రూపమున స్థిరముగ నుండును కావున గ్రాసద్రవ్యములకు పలుమార్లు చారణాది కర్మలను జేయవలసి యుండును గాన రసమును దాని నిజరూపమున నుంచుట యవసరముగా నుండును అందుకు నిట పైని జెప్పిన కచ్ఛపయంత్ర సహాయమున షడ్గుణాంత జారణములు జేయుట యుక్తము లేదా, యీ గ్రాసజారిత రసమునకు రసాయన సిద్ధికై భస్మత్వమును బొందించుటయే పరమావధిగాన యట్టుల ముందు జెప్పబోవు విధానమున భస్మరూపమును బొందించుటకు దగిన రూపమున (నిజరూపమున) నుంచుటకై గ్రాసజారణ కాలమున జేయు గంధకజారణముల నన్నింటిని కచ్ఛపయంత్రముననే జేసిన జేయవచ్చును లేక కడపటి గంధకజారణమును విడచి మిగిలిన వానినెల్ల యీ కచ్ఛపయంత్రముననే జేసి, యంతిమ జారణమును మాత్రము,

యంత్రము * సంపుటించి దీనికి యొవిధమవరంధముండునట్లు సిద్ధముజేయ

---

* కచ్ఛపయంత్ర నిర్మాణవిధానము — శ్లో॥ జలపూర్ణం దృఢంపాత్రం సువిశాలం సమాహరేత్ । తదన్తః ఖర్పరం దద్యాత్ సువిస్తీర్ణం సమందృఢం॥ విడందత్వా తదుపరి తిపే ద్విజభుజం రసం । ఉపరిష్టాద్విడందత్వా తతో లోహకటోరికాం॥ అయస్కాంతమయీం వాపి త్తలీభూత విగ్రహాం । ఉపరిష్టాదధోవక్త్రాం దత్వాసన్ధ్యగ్ని లేపయేత్॥ ఉపరిష్టా ద్వనోత్థానై రంగారై ఖర్పరంభజేత్॥ ప -సం — విశాలమైన ముఖమును, ఉదరమును గలిగి దృఢముగనుండు ఒక భాండమున నిండుగా నీళ్లుపోసియుంచవలెను కొంచెము దీర్ఘముగనుండి విశాలమైన ముఖమును పై భాండముయొక్క ముఖముద్వారా తదన్తస్థమైన జలములో మునిగియుండదగిన పృష్ఠమునుగలిగి దృఢముగ నుండునట్టి యొక శరావమును ఆ భాండముపై నుంచవలెను పిమ్మట నీ శరావమునందు బిడ మధ్యగతమైన గ్రాసగ్రస్త రసమునుంచి, దీనిపై ఇనుముతోగాని అయస్కాంతముతోగాని యిత్తడితోగాని చేయబడినట్టి చిప్పను బోర్లించి కప్పవలెను దీనియొక్క సంధిని మృత్తికచే దృఢముగ లేపనముజేసి, యూర్ధ్వభాగమున యీ శరావమునందు బొగ్గునిప్పులను యూరించవలెను లేక, పిడకలతో లఘువుగ పుటపాకమునైన జేయవలెను

బడిన బిడమును † గ్రహించి దీనిచే పారదము నూర్ధ్వాధోభాగములగుప్ప అనగా రసమును బిడమధ్యమున నుండునట్లు జేసి, యగ్ని సాయమున పాకము జేయవలెను. ఇటుల గ్రాసద్రవ్యములకు ప్రతిపరిమాణ విభాగమనరుస క్రమముగా జారణము జేయవలెను. ఇట్టి గ్రాసల గ్రాసద్రవ్యములను రసముతో నైక్యత యేర్పడను.

గంధక జారణ విధానము *

(1) శ్లో॥ ఆకంఠం కలశంపూర్ణా నిఖాయ జలసంభృతం।
శరావ స్తన్ముఖే స్థాప్యో మధ్యే ఛిద్రసమన్వితః॥

---

† బిడనిర్మాణము—శ్లో॥ దగ్ధంశంఖం రవిక్షీరైః భావితం శతధాతపే। తత పంచపుటైః పక్వంజారణే బిడముత్తమం॥ ర-ప —శంఖమును కాల్చి మెత్తగా చూర్ణించి యీ చూర్ణము నొక శరావమునందుంచి అందు జిల్లేడు పాలను నిండుగాపోసి బాగుగా కలియగలిపి యీ శరావము నెండలో నా పాలు ఇగిరిపోవువరకు నుంచవలెను తిరిగి యీ శరావములో జిల్లేడుపాలను బోయుచు నెండలో నెండించుచూ నీటుల నూరుమార్లు భావనజేయవలెను పిమ్మట నా పిష్టమును బాగుగా నెండించి యగ్నిసంయోగమున లఘువుగా నైదుమారులు పుటపాకము జేయవలెను ఇటుల సిద్ధమైనశంఖచూర్ణమును జారణకర్మకుత్తమమైన బిడముగా గ్రహింపనగును బిడనిర్మాణము క్షారామ్లాదిసంయోగమున ననేకవిధములుగా జెప్పబడియున్నను అందు సులభసాధ్యమైన విధానమొకటిమాత్రమే యిట నుదాహరింపబడినది

* ఈ జారణము—స్వర్ణాభ్రకజారిత రసగంధకజార

సిరావిమోగినీం తత్ర ఛిద్రే కాచవిలేపితాం।
మృణ్మూపాం స్థాపయేత్తస్యా మూర్ధ్వాధస్తుల్య
గంధకం॥ రసం నిక్షిప్య తస్యోర్ధ్వం శరావేణ
విముద్రయేత్। వన్యోపలాగ్నిం తస్యోర్ధ్వం
జ్వాలయేద్గురుమార్గతః॥ స్వాంగశీతం సముద్ధృత్య
పునస్తుర్యాంశగంధకం। దత్వాపూర్వక్రమేణైవ
జారయేత్ షడ్గుణం బలిం॥ ఆ-ప్ర

ణము. స్వేదనాది దీపనాంత సంస్కారసంస్కృత రస గంధక జారణము, సామాన్యవిధి శోధిత రసగంధక జారణము హింగుళాకృష్ట రసగంధక జారణము అని నాలుగు విధములుగా విభజింపవచ్చును అందు స్వర్ణాభ్రక జారిత రసమునకు జేయునట్టి గంధక జారణము బీజగ్రహణశక్తిని గలిగించునదియు, బీజపాకమును జేయునదియు రసాయన శక్తిని వృద్ధిజేయునదియునై యుండును మిగిలిన మూడు విధములగు జారణములును "గంధకజారణ రహిత సంశుద్ధోఽపిరసః యోగేషు న యోజ్యః గదహాన్తృత్వ శక్త్యనుదయాత్। అతఃస్వేదనాది దీపనాంతైః సంస్కారైః రసం సంశోధ్య ప్రోక్తవిధినా గంధకేన సమ్మూర్ఛ్యమాత్రయా పథ్యయోగేన సంసేవ్యో యావ దారోగ్యమితి॥" (ఆ-ప్ర) అను న్యాయము ననుసరించి కేవలము రోగహరణ శక్త్యుత్పాదకములై యున్నవి ఇటుల జారణము జేయ దగు గంధకముయొక్క పరిమితి రసమునకు సమగుణము

మొదలు సహస్రగుణములవరకు గ్రహింపదగి యుండును కాని వీటియన్నింటి కోను షడ్గుణ గంధకజారణము పైని జెప్పిన రెండు విధములగు ప్రయోగములకు జాలునని దెలియనగును ఈ షడ్గుణ గంధక జారణముజేయుట కనేక యంత్రములు గలవు కాని వాటిలో కచ్ఛపయంత్ర సహాయమునను, సికతాయంత్రసహాయమునను జేయుట సులభముగా నుండును అయితే యిందలి కచ్ఛపయంత్రమునందు జారణము జేసినచో రసము గంధకముచే బంధింపబడక జారితమయ్యు యథా పూర్వస్వరూపముననే యుండును సికతాయంత్రమున జేయబడు జారణ విధానమున రసము గంధకముతో మూర్ఛితమై బంధితము గును అనగా చాంచల్యాది రహితమై సిందూర రూపమున స్థిరముగ నుండును కావున గ్రాసద్రవ్యములకు పలుమార్లు చారణాది కర్మలను జేయవలసి యుండును గాన రసమును దాని నిజరూపమున నుంచుట యవసరముగా నుండును అందుకు నిట పైని జెప్పిన కచ్ఛపయంత్ర సహాయమున షడ్గుణాంత జారణములు జేయుట యుక్తము లేదా, యీ గ్రాసజారిత రసమునకు రసాయన సిద్ధికై భస్మత్వమును బొందించుటయే పరమావధిగాన యిట్టుల ముందు జెప్పబోవు విధానమున భస్మరూపమును బొందించుటకు దగిన రూపమున (నిజరూపమున) నుంచుటకై గ్రాసజారణ కాలమున జేయు గంధకజారణముల నన్నింటిని కచ్ఛపయంత్రముననే జేసినజేయవచ్చును లేక కడపటి గంధకజారణమును విడచి మిగిలిన వానినెల్ల యీ కచ్ఛపయంత్రముననే జేసి, యంతిమ జారణమును మాత్రము,

(2) శ్లో॥ కూపీకోటర మాగతం రసగుణైః గంధైః సులా
యాం విభుం విజ్ఞాయ జ్వలనే క్రమేణ సికతా
యంత్రే శనైః పాచయేత్। వారంవారమనేన
వృద్ధి విధినా గంధక్షరో సిద్ధగో సిందూరాఖ్య

సిందూరరూపమున మూర్ఛితమైయుండుటకూడ కొక విధ మగు భస్మరూపమును బొందుటయేగాన సికతా యంత్ర సహాయమున జేసినను జేయవచ్చును కేవలము సికతా యంత్రమున జేయబడు జారణమువలన మూర్ఛితమై సిందూరరూపముననుండు రసమును యోగములందు జేర్చుకొనవలసి వచ్చినచో నారసమునకు పాతనయంత్ర సహాయమున నిజరూపమును గలిగించి యటుల దానిని జేర్చుకొనవచ్చును లేక యటుల సిందూరరూపముననే గూడ నాయాయోగములందు జేర్చుకొనవచ్చును అయితే పైవిధముగ గ్రహింపబడిన రసము జారితరసమని జెప్పబడుచున్నది రసమును గ్రహింపక సిందూరరూపముననే యుంచినచో నయ్యది రససిందూరమని వ్యవహరింపబడుచున్నది వ్యవహారములో ధారాళముగ నుపయోగింపబడుచున్నట్టి యేక గుణ సిందూరము ద్విగుణసిందూరము షడ్గుణసిందూరము పూర్ణ చంద్రోదయము మకరధ్వజ మున్నగున వన్నియు గంధక మూర్ఛితములై, సిందూరరూపముననున్న రసములే యగుచున్నవి ఇట కచ్ఛపయంత్రమున జేయబడు జారణముపైని వివరించిన విధానమున జేయదగియుండును ఇక సికతాయంత్రమున జేయు విధానము వివరింపబడును

దిశో — నుభూయ భణిత కర్మక్రమో — యం
మయా॥ ఆ-ప్ర

(1) కచ్ఛపయంత్రసహాయమున జేయు గంధక జారణ విధానము—పూర్వోక్తవిధానముల చే హేమాభ్రజారితమైన రసముల నొక మృణ్మయపాత్రయందుంచి, సమాంశముగ గ్రహింపబడిన శోధితగంధకముచే దాని నూర్ధ్వాధోభాగములందు కప్పవలెను. అనగా—గంధకములో సగభాగము క్రిందుగ పాత్రయందు పరచి దానిపై రసముంచి, మిగిలిన గంధకభాగము దానిపై కప్పవలెను. పిమ్మట నొక ముఖమును ఈ పరమును గల యొక భాండమున గ్రహించి, దీని కంఠమువరకు భూమిలో పాతియుంచి దీనియొక్క ముఖమువరకు జలముతో బూరించవలెను. పిమ్మట దీని ముఖము కప్పునంత వైశాల్యముగల నొక శరావమును గ్రహించి దీని మధ్యభాగమున రసగంధకముల నుంచిన మూషయొక్క సగభాగము ప్రవేశించుటకు తగినంత వైశాల్యముగల రంధ్రమును జేసి యందుపై మూషను ప్రవేశపెట్టి వాటి సంధియందు దృఢముగ పంకమున్నతో లేపనము జేయవలెను. ఆ మూషయొక్క ముఖమునకూడ వేరొక శరావముచే గప్పి యా సంధికగూడ లేపనము జేయవలెను. ఈ విధమగు నిర్మాణమువలన మూష జలములో మునిగియుండుటవలన బట్టి రసమునకుగూడ జలసంబంధ మేర్పడును. అందుచే రసమునకు గంధకముతో సంబంధ మేర్పడకపోవుటయు అగ్నిని సహించుటయు నేర్పడును. ఇటుల యంత్రము సమర్చిన పిమ్మట పై శరావమును (జలభాండముయొక్క ముఖముపై నుంచిన శరావమును) బొగ్గ నిప్పులచే బూరించి నియమితకాల ముంచవలెను. లేక, పిడకలతో లఘుపుటములైన వేయవలెను. ఈ క్రియావిధానమువలన గంధకము రసమునందు జారితమగును. స్వాంగ శీతలమున పై విధముగనే మరియొక సమభాగము గంధకమును జేర్చి, యథాపూర్వముగ సంధిలేపానులను

జేసి, తిరిగి యగ్నిని ప్రజ్వలింపజేయవలెను ఇటుల క్రమముగా షడ్గుణ గంధక జారణమును బూర్తిజేయవలెను ఇదియే కచ్ఛపయంత్రసహాయమున చేయు గంధక జారణ విధానము

(2) సిక తాయంత్రసహాయమునజేయు గంధక జారణ విధానము*

సికతాయంత్రమున జేయు జారణము అంతర్ధూమ బహిర్ధూమ భేదముచే రెండువిధములుగా జేయబడును గంధకముయొక్క ధూమమును బయటకుబోకుండునట్లు జేసి పాకము జేయబడునట్టిది యంతర్ధూమ జారణమనియు గంధకముయొక్క ధూమమును బయటకు బోవునట్లు జేసి పాకము జేయబడునట్టిది బహిర్ధూమ జారణమనియును దెలియవలెను ఈయంతర్ధూమ పాకమున గంధకము యొక్క క్షయమును దెలిసికొనుటకుగాని తిరిగి గంధకమును జేర్చుటకు గాని సాధ్యముగానేరదు కావున జారణము జేయదగిన గంధకపరిమితినంతను ఒకేసారి రసముతో జేర్చి, కజ్జలిచేసి గాజుకుప్పెయందు నింపి జేయవలసి యుండును ఇందలి పాకలక్షణముగూడ ప్రత్యక్షముగి దెలిసికొనుటకు శక్యముగానేరదు కేవలము నియమితకాలము వరకు పాకము జేయవలసియుండును అయితే కచ్ఛపయంత్రము నందువలె యిందు గంధకధూమమును గూడ బయటకు బోనియ్యక పాకము జేయబడునుగాన యిట్టి జారణము బహిర్ధూమ జారణముకంటె మిక్కిలి శ్రేష్ఠమైనదిగా దెలియవలెను అనుభవమునుబట్టి ఒక తులము పరిమితిగల గంధకజారణమునకు మూడుగంటలకాలము చాలునని దెలిసి

—సికతాయంత్రము † నందు దృఢమగు కాచకూపికను ‡ లేక

కొనబడినది ఇక బహిర్ధూమపాకమున గంధకక్షయమును గాని పాకలక్షణమునుగాని ప్రత్యక్షముగా దెలిసికొనవచ్చును ఈ పాకము సులభమైనదనియే చెప్పవచ్చును

† సికతా యంత్రము—శ్లో॥ భాండే వితస్తి గంభీరమధ్యే నిహితకూపికే। కూపికా కంఠపర్యంతం వాలుకాభిశ్చ పూరితం॥ భేషజం కూపికాసంస్థం వహ్నినా యత్రపచ్యతే। వాలుకాయంత్రమేతద్ధి యత్రతత్ర బుధైః స్మృతం॥ పా-సం —కొద్దిగ విశాలమైన ముఖముగలిగియు పదిరెండంగుళముల లోతును (దైర్ఘ్యమును) కలిగియున్నట్టి మృద్భాండమును గ్రహించి, దాని మధ్యభాగమున నిలిచియుండునట్లు అందొక కాచకూపికనుంచి, దీని కంఠమువరకు కప్పియుండునట్లు ఆ భాండము నిసుకచే బూరించవలెను పిమ్మట నా కూపికయందు జారణౌషధమును బూరించి యగ్నిచే పాకము జేయబడునట్టిది సికతాయంత్రమనబడును దీనికే వాలుకాయంత్రమని కూడ వ్యవహారము గలదు

‡ కాచకూపికి—శ్లో। నాతిహ్రస్వాం కాచకూపీం నచాతిమహతీం దృఢాం। వాససాకర్దమాక్తేన పరివృత్య సమంతతః॥ సంలిప్య మృదువస్త్రైశ్చ శోషయేద్భానురశ్మినా। నిధాయభేషజం తత్ర ముఖంసంఛాదయేత్తతః॥ కరిష్యా దృఢయావాపి పచేద్యంత్రే విధానతః। కవచీయంత్రమేతద్ధి రసాదిపచనే హితం॥ పా-సం —ఎక్కువ పొట్టియు,

ఎక్కువ పొడుగునుగానట్టి యొక గాజుకుప్పెనుగాని, వ్యవహారములో వాడుకొనబడునట్టియు, ఎర్రని వర్ణముగలిగినట్టియు, సన్ననిముఖము గలిగి గుండ్రముగనుండు నట్టియు నలుబది తులముల ద్రవద్రవ్యమును భరింపగల యుదరమును గలిగినట్టియు ఒక గాజు సీసానుగాని గ్రహించవలెను. దీనిని పరిశుద్ధముగ కడిగి యెండబెట్టవలెను. ఈ సీసాయొక్క యధోభాగమున నుండు మధ్యభాగమునుండి ముఖభాగమువరకుగల పరిమాణమంత నిడివియు రెండంగుళముల వెడల్పును గలిగి యుండునట్లు పలుచని వస్త్రఖండములను కత్తిరించి యందొక్కొక్క వస్త్రఖండమును చదునైన బల్లపై పరచి ఒకరువచ్చునట్లు మెత్తగా నీళ్లతో నూరబడిన పుట్టమన్నును వాటి కొకవైపుననే పలుచగను, సమముగను, అంతట గప్పియుండునట్లును బూయవలెను. ఇటుల బూయబడిన వాటిలో నొక వస్త్రఖండమును దీసికొని దీనియొక్క యొక యగ్రభాగము సీసాయొక్క యడుగు మధ్యభాగమునందును రెండవ యగ్రభాగము సీసాయొక్క ముఖభాగమునందును అంటియుండునట్లు దానిని నిలువుగ సీసాకు అంటించవలెను. ఎచ్చట మధ్యమధ్య ముడతలు లేకుండునట్లు అధోభాగమునుండి ముఖభాగమువరకు తడిచేతితో నదుముచు సవరించవలెను. ఇటుల జేసిన యీ వస్త్రఖండము సీసాకు దృఢముగ నంటుకొనును. ఇటులనే రెండవదానినిగూడ మొదటిదాని ప్రక్కనుండునట్లు పైవిధముగ నంటించవలెను. అయితే యీ ద్వితీయాది వస్త్రఖండముల నంటించునప్పుడు పూర్వస్థవస్త్రఖండముయొక్క

కవచీయంత్రమును సిద్ధముజేసి, యుక్తవిధానమున || నమర్చి, యా కూపికలో నొకభాగము గంధకమును బోసి, ఎమ్మట నా యంత్రమును

నిలువుటంచుపై యుత్తరస్థవస్త్ర ఖండముయొక్క నిలువుటంచు మిక్కిలి గాఢముగా కప్పియుండునట్లు జూడవలెను ఇటుల నా సీసానంతటను కప్ప మరియొకసారి తడిచేతతో సమగ్రముగా నదుముచు సవరించవలెను పిమ్మట దీనిని యెండ నెండించవలెను ఇటులజేసిన యయ్యది యొకకవచమని దెలియవలెను ఈ విధముగా నేడుకవచముల నియ్యవలెను అప్పుడు కాచకూపిక జారణపాకార్హమైనట్లుగా గుర్తించవలెను అయితే యీ చెప్పబడిన విధానములో కూపికాముఖము తెరువబడియే యుండునుగాన యిట్టిది బహిర్ధూమపాకమునకే యోగ్యమైనదిగా నెంచవలెను కవచమిచ్చుటకు పూర్వమునందే కూపికయందు రసగంధక కజ్జలిని పూరించి, దీనిముఖము నొకగుండ్రని కుండపెంకుతో మూసి సంధిలేపనముజేసి, యీబిళ్లగూడ కప్పబడియుండునట్లు మరికొంచెము పైర్ఘ్యముగల మృల్లేపిత వస్త్రఖండములతో పై విధానము ననుసరించి కవచమిచ్చి సిద్ధముజేసినచో నయ్యది యంతర్ధూమ పాకమునకు యోగ్యమైనది యగును ఇట్లు రెండువిధములుగ సిద్ధముచేయబడినట్టివి కాచకూపికలనియు, కవచీయంత్రములనియు జెప్పబడును

|| యంత్రమునందు కూపికానిక్షేపణ విధానము— వాలుకాయంత్ర భాండముయొక్క యధోమధ్యభాగమున చిటికెనవ్రేలు దూరునంతటి బెజ్జమును జేసి, యాభాండము

బొయ్యిపై నుంచి క్రమాగ్నుల ¶ చె పాకము చేయవలెను ఈ పాకము నందు గంధకము బాగుగా కరగినట్లు తెలిసికొని గలభాగమునంతను

లోపల నా బెజ్జముపై రెండంగుళముల వైశాల్యముగలిగి గుండ్రముగనుండు ఒక కుండపెంకుతో కప్పవలెను ఇటుల జేయుటవలన నత్యధికోష్ణ సంయోగముచే నాయంత్ర భాండము పాకమధ్యమున పగిలిపోకుండుటయు, కావలసి నంత యుష్ణ మాబెజ్జముద్వారా లోపలకు ప్రవేశించి గుసు కలో సన్నివైపులకు సమముగ వ్యాపించుటయు నేర్పడును అందుచే బెజ్జము, పెంకును అవసరములని తెలియవలెను ఆ పెంకుపై తొలుత నొక యంగుళము మందముగ ఇసు కను సమముగ పరచి పెంకుకు నిదానముగనుండు నట్లు ఇసుకపై కూపికను నిలబెట్టి దీని కంఠమువరకు నాభాండ మును తిరిగి యిసుకచే బూరించవలెను

¶ క్రమాగ్నులు—సికతాయంత్రమున గంధక జార ణము జేయునప్పుడు పాకలక్షణము కనుపించువరకు నగ్నిని చల్లార్పకూడదు అనగా నియమిత కాలమువరకు అహో రాత్రము లగ్నిని ప్రజ్వలింపజేయుచునే యుండవలెనని భావము ఈ యగ్నిని ప్రజ్వలింపజేయుటయొక్క క్రమము నిట్లు దెలియవలెను "నిశ్శేష్యచుల్ల్యాం దహనం మంద మధ్య ఖరంక్రమాత్। ప్రజ్వాల్య ద్వాదశైంయామం స్వాంగ శీతలముద్ధరేత్॥ (ర-మం) యంత్రమును పొయ్యిపైనుంచి యగ్నిని క్రమముగా మందము మధ్యము, ఖరము అను నీ మూడు తరగతులుగా నియమితకాలములో విభజించి ప్రజ్వ

అందు జాగ్రత్తగా జేర్చవలెను కొంతకాలమున కీ రసగంధకము ల
రెండును గలసి నల్లని వర్ణముతో పంకమువలె గానుపించును ఈ సమ
యమున కమలాకృతిగ జ్వాల వచ్చునట్లు అగ్నిని హెచ్చించవలెను
ఇటుల కొంతకాలము పాకము జేయగా కూపకాముఖము * నందలి

లింపజేయవలెను ఈ మంద మధ్య ఖరములే వరుసగా దీపాగ్ని, కమలాగ్ని గాఢాగ్నియని వ్యవహరింపబడును అందు గంధకము కరగి రసముతో బాగుగా కలియువరకు దీపాగ్నితోను పిమ్మట గంధకక్షయమగువరకు కమలాగ్నితోను, అటుపిమ్మట పాకలక్షణము కానుపించువరకు గాఢాగ్నితోను పాకము జేయవలెను రెండు కట్టెలయొక్క సంయోగముచే దీపమువలె కేవలము యంత్రముయొక్క అడుగు మధ్యభాగమున స్పృశించునట్టి జ్వాలతోగూడి యగ్ని దీపాగ్ని యనబడును అయిదారు కట్టెలయొక్క సంయోగముచే తామరపువ్వువంటి యాకృతిగలిగి యంత్రముయొక్క మధ్యభాగము చుట్టును స్పృశించునట్టిజ్వాలాసముదాయముతోగూడిన యగ్ని కమలాగ్ని యనబడును అధికసంఖ్యగల కట్టెలయొక్క సంయోగముచే యంత్రముయొక్క ముఖమును స్పృశించునట్టి దీర్ఘమైన జ్వాలాసముదాయముతో గూడిన యగ్ని గాఢాగ్ని యనబడును ఇటుల క్రమముతో ప్రజ్వలింపజేయబడునట్టి యగ్నులే క్రమాగ్నులని తెలియవలెను

* కూపకాముఖమునందు జ్వాలాదర్శనము—అగ్ని సంయోగముచే గంధకము మండునట్టి స్వభావముగలదిగాన

జ్వాలాదర్శనమువల్లను కూపికలో ప్రవేశపెట్టబడిన సన్నని లోహ శలాకకు అంటియుండు మిక్కిలి పలుచని పంకమువంటి ద్రవ్య దర్శనమువల్లను గంధకక్షయమును తెలిసికొని తిరిగి మరియొక గంధక

ముట్టి పాకసమయమున కొంతకాలమైనపిమ్మట కూపిక యందు స్వయముగా మండుట ప్రారంభించును కాని గంధకము హెచ్చుపరిమితిలో నున్నప్పుడు కేవలము ధూమమే కూపికాముఖమునుండి వచ్చునుగాని జ్వాలరానేరదు గంధకము క్షీణించుట ప్రారంభించినప్పటినుండియు నది జ్వలించుట ఏర్పడును ఆ జ్వాలయే కూపముఖమున గానుపించును దీనియందు గానుపించు భిన్నభిన్న వర్ణములను బట్టి గంధకముయొక్క హెచ్చుతక్కువలను గుర్తింపనగును అనగా పీతరక్తహరితవర్ణము లాజ్వాలయందు గానుపించినచో గంధకము కొంచెము హెచ్చుగా నున్నట్లును, శ్వేతవర్ణము మాత్రము గానుపించినచో గంధకము మిక్కిలి తక్కువగానున్నట్లును తెలియవలెను

† లోహశలాక—పాకసమయమున కూపికలో సన్నని లోహశలాకను ప్రవేశపెట్టి తిరిగి పైకిదీసి చూచినచో దానికి మిక్కిలి తక్కువైన యార్ద్రతతో గూడి పలుచని పంకమువంటి ద్రవ్యము అంటుకొనియున్నట్లు కానుపించును దీనినిబట్టి గంధకక్షయమును గుర్తించవలెను గంధకము అధిక ప్రమాణముననున్నప్పుడు ఆపంకమువంటి ద్రవ్యము మిక్కిలి చిక్కగా శలాకకు అంటుకొనియున్నట్లు గానుపించును దీనినిబట్టి గంధకస్థితిని దెలియవలెను

భాగమును మెల్ల మెల్లగా ‡ నాకూపికయందు జేర్చవలెను ఈ సమయమున నగ్నిని కొద్దిగా తగ్గించి పాకము జేయవలెను ఎప్పుడు కొంత కాలమునకు అగ్నిని హెచ్చించుచు గంధకక్షయమును తెలిసికొనుచు మరియొక గంధకభాగమును జేర్చి యగ్నిని తగ్గించుచు నిట్లుల గంధకము యొక్క యారుభాగములను కూపికయందు జేర్చినయెప్పుడు గంధకక్షయమును తెలసి, యప్పుడు గాఢాగ్నిచే పాకము జేయవలెను ‖ ఇట్టుల పాకము జేయగా నిశ్శేషముగ గంధకమంతయు క్రమముగా రసమునందు జీర్ణమై రసమూర్ఛనమునకు హేతువగును అనగా గంధకజారణముచే రసము సిందూరరూపమున మూర్ఛితమై కూపికయొక్క కంఠము

---

‡ గంధకముయొక్క ద్వితీయాది భాగములను జేర్చునప్పుడు కొంచెము కొంచెముగా జేర్చుట యుక్తముగా నుండును ఏలయన - ఒక్కొక భాగమునే యొకేసారి జేర్చినచో నప్పటిస్థితియందు ఉష్ణాధిక్యతచే నాగంధకమంతయు నొకేసారి కరగి కూపీముఖమునుండి బయటకు పొంగిపోవును కావున పైవిధముగ జేయుట యోగ్యమగును

‖ గంధకభాగము లింకను మిగిలియున్నప్పుడు త్వరపడి యగ్నిని గాఢముగా ప్రజ్వలింపజేయరాదు గాఢాగ్ని సిందూరీకరణమునకు హేతువగును అప్పుడు తిరిగి గంధకసమ్మేళనమునకు యోగ్యత లేకపోవును జారణ సమయమున గంధకాంతమువరకు బాళముచేయగూడదు కావున యగ్నిని అన్నింటికిని కడపటనే గాఢముగా ప్రజ్వలింపజేయవలెనని తెలియవలెను

నందు లగ్నమగును ఇట్టి పాకముయొక్క లక్షణమును ¶ దెలిసి, యగ్నిని చల్లార్చి, స్వాంగశీతలమైన యంత్రము నుండి కూపికను దీసికొని, యందలి కూర్పిత రసమును నుక్తవిధానమున

¶ సిందూరపాకలక్షణము.—పాకావసానమున కూపికలో లోహశలాకను అడుగువరకు ప్రవేశపెట్టి, పైకితీసి చూచినచో కొంచెమైనను తడిలేక (నల్లని) బూడిదవంటి పొడిపదార్థ మాశలాకాగ్రభాగమున నంటుకొనియున్నట్లు కానుపించును తగుమాత్రముగ స్వచ్ఛమైన ధూమము కూపికాముఖమునుండి వచ్చుచుండును వీనినిబట్టి గంధక భాగము పూర్తిగా క్షీణించిపోయినట్లు తెలియవలెను ఈ లక్షణమును దృఢపరచుకొనుటకై యాశలాకను ఎఱ్ఱగా కాల్చి యొకసారి తిరిగి కూపికలో ప్రవేశపెట్టవలెను అప్పుడు ఏవిధమగు జ్వాలయు కూపికలో కానుపించకపోయినచో గంధకము క్షీణించినట్లు నిశ్చయింపవలెను మరియు కూపికాముఖమునుండి లోపలివైపుకు నిదానముగ జూచినచో దాని యధోభాగము మధ్యాహ్నార్క సదృశముగ గానుపించును దీనినిబట్టి గూడ గంధకరాహిత్యమును నిశ్చయింపవలెను పిమ్మట కొంచెముకాలము పేక్షించి మరియొకసారి శలాకను ప్రవేశపెట్టి చూచినచో తెల్లని బూడిదవంటి పదార్థమంటుకొనియున్నట్లు గానుపించును మరియు గంధకగంధ మేమాత్రమును లేకయుండును ధూమముగూడ నిలిచిపోవును అప్పుడు పాకము పూర్తియైనట్లు నిశ్చయించి యగ్నిని చల్లార్పవలెను

* గ్రహించవలెను అంతర్ధూమ విపాకమునగూడ రసము పై విధముగనే గార్భితమై కూపీకంఠమున లగ్నమైయుండును దీనినిగూడ పై విధముగనే గ్రహించవలెను ఇదియే నికతాళుంత్రసహాయమున చేయు గంధక జారణ విధానము

---

* కూపికనుండి సిందూరమును గ్రహించు విధానము—కూపికపైనున్న కవచమును పూర్తిగా తొలగించి, శుభ్రపరచి, దానియొక్క యడుగుభాగమును జాగ్రత్తగా పగులగొట్టి, యాభాగమును దూరముగా తొలగించవలెను ఎప్పుట కంఠలగ్నమైన సిందూరమును దీర్ఘముగను సన్నముగను నుండు కత్తివంటి సాధనముతో నా పగులగొట్టిన మార్గముద్వారా నిపుణముగ వేధించిన యయ్యది కూపిక నుండి పట్టువదల్చుకొని బయటకు జారును అట్టి దానిని వేరొక పాత్రలోనికి గ్రహించవలెను

† పైని వివరించిన విధానముతో గంధకముయొక్క షడ్భాగములను ఒక్కొక్కటిగా జేర్చుకొనవలెనని జెప్పబడినది కాని రసముతో గంధకభాగములనన్నిటిని ఒక్కసారి పర్యాయము జేర్చి కజ్జలిజేసి, యుక్తవిధానమున పాకము జేసినను జేయవచ్చును అయితే యొక్కొకభాగమునే జేర్చుచు పాకముజేసినప్పుడు క్రమజారణ మేర్పడుననియు కజ్జలిగా జేసి పాకముజేసిన యట్టిక్రమ ముండనేరదనియు నిట దెలియవలెను మరియు, గుణాపాదనమునకు క్రమపాకమే శ్రేష్ఠమైనది గాని, క్రమ భిన్నపాకము అట్లుగానేరదు కావున క్రమపాకమునే జేయుట హితము

ఉక్త సంగ్రహము

రసౌషధ నిర్మాణము జ్వరాదివ్యాధిహరౌషధ రసాయనౌషధ రూపముగ రెండువిధములుగా నుండును. ఇందు జ్వరాదిహరౌషధ నిర్మాణమునకు గ్రహింపఁబడునట్టి రసము స్వేదనాద్యష్ట సంస్కార సంస్కృతము సామాన్యవిధి శోధితము హింగుళాకృష్టము * అని

---

* హింగుళాకృష్టరసము—ఇంగిలీకమునుండి యాకర్షింపబడిన రసము హింగుళాకృష్ట రసమనబడును. ఇట్టి రసము శోధిత హింగుళమునుండి యూర్ధ్వపాతన యంత్ర సహాయమున నాకర్షింపఁబడియుండును. అయితే యనుభవములో నీక్రింద నుదాహరించిన విధానమున రస మాకర్షింపబడుచున్నది. పదునైదు తులముల పరిమితిగల శుద్ధహింగుళమును మెత్తగా చూర్ణించి దీనికి ద్విగుణముగా హరిద్రా చూర్ణమును గ్రహించి యీ రెంటిని బాగుగా కలియ గలిపి యుంచవలెను. ఎమ్మట పరిశుద్ధమై ఒకటిన్నర యడుగు ప్రమాణముగలిగి నలుచదరముగనుండు వస్త్రఖండమును బల్లపై పరచి దీనిమీఁద నా చూర్ణమునుంచి, దానిని యా వస్త్రఖండముయొక్క నాలుగంచులయందు నొక్కొక్క యంగుళము విడచి మిగిలినభాగమంతయు నది పలుచగను సమముగను వ్యాపించియుండునట్లు చేతితో నిపుణముగ సవరించవలెను. ఎమ్మట నావస్త్రఖండమును ఒకవైపునుండి వత్తివలె బిగువుగ చుట్టి దానిని సన్నని త్రాటితో చుట్టుచు బంధించవలెను. ఇట్లు బంధింపబడిన యావత్తిని మష్కికు ముడిచి యొక శరావమునందుంచి

మూడు విధములుగా నుండును స్వేదనాది ప్రకరణముల వివరించిన
సంస్కారవిధానమున సంస్కరింపబడినట్టి రసము మిగుల శ్రేష్ఠము.
రసశోధన ప్రకరణమున వివరించిన విధానమున సిద్ధముచేయబడిన

యందు ఎఱ్ఱని బాగుగ నిప్పులను తగుమాత్రముగా పూరించ వలెను. పిమ్మట నీ శరావమును గాలితగులని ప్రదేశము నందుంచి దీనికి మూడువైపుల మూడు పచ్చని చిల్లపెంకులను దగ్గరగానుండునట్లు నేలపై నుంచవలెను. పిమ్మట తన్ముఖములో శరావము అణగియుండునంతటి వైశాల్యముగల ముఖమును మిక్కిలి వైశాల్యముగల యుదరమును గలిగిన భాండమును గ్రహించి దాని నా శరావముపై బోర్లించి యా పెంకులపై నిలబడియుండునట్లు కప్పియుంచవలెను. భాండముయొక్క పృష్ఠముపై తడిగుడ్డను పరచవలెను. ఈగుడ్డ యారిపోయినచో తిరిగి తడిజేసి పరచుచుండవలెను. ఇట్లు జేయుటవలన ఆ పెంకుల సందునుండి తగుమాత్రము గాలి లోన ప్రవేశించి యందలి యగ్నికి సహాయము జేయుటయు, నందువలన యావత్తు క్రమముగా దగ్ధమగుటయు, నందుచే హింగుళాంతర్గతమైన రసము ధూమరూపమున యా భాండోదరమునందంతటను లగ్నమగుటయు నేర్పడును. స్వాంగశీతలమున నాభాండోదరమున నంటియున్న ధూమరూపరసమును ఊర్ధ్వపాతన సంస్కారానంతరము యంత్రమునుండి గ్రహించిన రసమువలె గ్రహించి శోధనము జేయవలెను.

రసమును, హింగుళమునుండి గ్రహింపఁబడు రసము. ఔషధయోగము
లందు జేర్చుటలో రెండవపక్షమునకే చెందినది యగును. అందుచే నష్ట
సంస్కార సంస్కృతమైన రసమే యట్టి ప్రయోజనమునకు గ్రహిం
చుట శ్రేయోదాయకము. రసాయనౌషధనిర్మాణమునకు స్వర్ణాభ్రక
జారణాంతము వఱకు గల సంస్కారములచే సంస్కృతమైన రసమునే
గ్రహించవలెను. ఎట్లనగా—"సంస్కారకలితః సూత సాకల్యేన స్వశక్తి
రసాయనతాం విప్రసిద్ధ్యతి।" (ఆ ప్ర) రసమునకు రసాయనత్వము
స్వర్ణాభ్రకజారణములు చేయనిదే కలుగనేరదు. కావున రసాయనౌష
ధములకు అట్టి జారితమైన రసము గ్రహించుట గాదియు. అయితే
యీ త్రివిధౌషధ నిర్మాణములో గ్రహింపఁబడునట్టి రసములకు ఆ రోగ
ములందు శక్తిని పూర్వము ప్రోక్తసిద్ధిని సంధానము జేయవలె
నను నియమము నవశ్యముగ పాటింపవలెను. 'గంధక జారణ రహితః
సంస్కారేణ వియోగేష్వయోజ్యః। న రసః స్వాత్ త్వాశు స్వస్థాన దర్శనాత్॥' (ఆ ప్ర) అని యు, 'బీజైర్భస్మైరభ్రక తృహేమ తారా
ర్కకాంతైః పరిజారితోఽయం। హత స్తత సర్వ గంధకేన నశీఘ్రసిద్ధో
విపులప్రభావః।' (ఆ ప్ర) అనియు రసాచార్యుల సిద్ధాంతము
అనగా రసౌషధ నిర్మాణమున కట్టి రసము గ్రహించినను దానికి
గంధక జారణము జేయనిదే వ్యాధిహరణశక్తి కలుగనేరదు. ఇటులనే
రసాయన ప్రసిద్ధికై హేమాభ్రకములను రసమునందు జారణము జేసినను

---

† "యది కేవలం రోగమ్లేచ్ఛా చేత్ స్వేదనాది
దీపనాన్తైః సంస్కారైః సంశోధ్య సంసేవ్యః"॥ ఆ-ప్ర
అను వచనమునుబట్టి సంస్కార సంస్కృతరసమే ప్రథము
గ్రాహ్యమనియు సామాన్యవిధి శోధితరసమును, హింగు
ళాకృష్ట రసమును రెండవపక్షముగ గ్రాహ్యములనియు రసా
చార్యుల సమ్మతములని తెలియవలెను

దీంతోగూడ గంధక జారణము చేయనిచో యట్టి ప్రయోగము సిద్ధింపనేరదు కావున గ్రాసమునందు యీ రెండు విధములగు ప్రభావములను సంపాదించుటకై దాని ముందుగా గంధక జారణ మవశ్యముగ చేయవలెనని తెలియవలెను

రస భస్మము

ఇది యూర్ధ్వభస్మ తలభస్మ యని రెండువిధములుగా నుండును. అందు ఒకానొక యంత్రమున పాకము జేయగా పాత్రయొక్క యూర్ధ్వ తలమున లగ్నమగునట్టిది యూర్ధ్వభస్మ యనబడును ఇది సిందూర రూపము కర్పూర రూపము అని రెండువిధములుగా నుండును ఇవి వరుసగా రససిందూరము రసకర్పూరము అను నామములతో వ్యవహరింపబడును ఈ రెండు విధములగు భస్మములను ఘనరూపముననే యనగా గడ్డగనే యుండును 'మూర్ఛితో వ్యాహరతిరుజం'', (ర హృ) అని చెప్పబడుటంచే ఈ రససిందూర రసకర్పూరములు రెండును కేవల మూర్ఛితరసములే గాన వ్యాధిహరణ హేతుక ప్రయోజనమునే కలిగి యుండును రసోపరసలోహాదులకువలె రసమును శుద్ధవిధానమున మారణము జేయగా పాత్రయొక్క యధస్తలమున స్వచ్ఛమగు తెలని వర్ణములో మార్దరూపమున నుండునట్టిది తలభస్మ యనబడును ''అమరీ కరోతి సుమృత ।'' (ర-హృ) అని చెప్పబడుటచే నీ మారితరసము రసాయన హేతుక ప్రయోజనమును కలిగియుండును ఇట్టి తలభస్మను సిద్ధముజేయుటకు ముందుగా రసమునకు బద్ధత్వమును కలిగింపవలెనని రసశాస్త్ర సిద్ధాన్తము రసమునకు బద్ధత్వము హేమాభ్రక గంధక జారణములచే కలుగుచున్నది ఇటుల బంధింపక, త్వరపడి రసమారణముజేసి యట్టి మారితరసమును సేవించినచో ''అబద్ధసూతం తు హతం ప్రమాదాత్ కరోతి కుష్ఠం ప్రబలం నరాణాం।'' (ర హృ-టీక)— నయ్యది ప్రబలమైన కుష్ఠవ్యాధిని కలిగించును ఇట కుష్ఠశబ్దమునకు

సమస్త తత్ప్రయోగములని యర్థమును గ్రహింపవలెను. కావున రసమూర్ఛనము చేయుటకుముందు సంబంధన మవశ్యము చేయవలెనని తెలియవలెను. ఈ రస బంధనమునకు వలయు హేమాభ్రకాది జారణవిధానము జారణప్రకరణమునుండి తెలియనగును. ఇక నీ మూడువిధములగు రసభస్మల విధానము లిట వరుసగా వివరింపబడును.

రససిందూర విధానము *

శ్లో॥ శుద్ధసూతంతు తత్తుల్యం శుద్ధగంధక మేవహి।
తయోః కజ్జలికాంకుర్యాద్దినమేకం విమర్దయేత్॥
మృత్కర్పటైర్విలిప్తాయాం కూప్యాం కజ్జలికాంక్షిపేత్।
వాలుకాయంత్రగాం యావత్పచే ద్దినచతుష్టయం॥
గృహ్ణీయా దూర్ధ్వసంలగ్నం సిందూరసదృశం రసం॥

ఆ-ప్ర

---

* రససిందూరము రసభస్మలలో నొక భేదమగుటచే నీ భస్మ ప్రసంగమున నిట దీని విధానమిట్లు దిఙ్మాత్రముగ జెప్పబడినది. గంధక జారణముచేతనే రసమునకు సిందూర భావమేర్పడును. అందుచే దీని పాకవిధానమందలి వివరములన్నియు గంధకజారణ ప్రసంగమున బూర్తిగ వర్ణింపబడినవి. కావున సికతాయంత్ర నిర్మాణము, కాచకూపికా నిర్మాణము, కాచకూపికా నిక్షేపణము, క్రమాగ్ని ప్రదానము, పాకలక్షణము, కూపికనుండి సిందూరమును గ్రహించువిధానము మున్నగు వానిని గంధక జారణ ప్రకరణము నుండి గ్రహింపవలెను.

సిందూరరసా ఊర్ధ్వపాతనము—పూర్వోక్త విధానమున శోధింపబడిన రసము గంధకము ... శుద్ధి ... విధాన మున గంధకమును మర్దించి ... శుద్ధముగా ... మర్దించి కజ్జలిచేయవలెను ... కజ్జలిని ... కాచిన ... ... వాలుకాయంత్రమున ... ... చేయవలెను ... ... ఊర్ధ్వపాతనమున లక్షణమైన ... ... ఇది ... చేయబడినది ఊర్ధ్వరసమ్ము [illegible]

రససిందూర గుణము

శ్లో॥ అథ గరళ నోగబృందం ధ్వంసతి కాయం మ గాధ్బలం
కురుతే। శుక్రంచాగ్నిచ వర్ధతే సిందూరాఖ్యో రస
పుంసాం। స్మరగ్యాయుగ్మానాగదగగానా దాపాంగల
శిఖా పరం వహ్నేస్తేజో బలకుచిరకాంవల్లి ముదిర।
అపిప్రౌఢస్త్రీణాం అతుల బలహాకీ నిధువనేరసః సిందూ
రాఖ్యః సకలగదగానో విజయతే। ఆ-ప్ర

రససింధూరము మాత్రాపరిమితి * ననుసరించి తిత్తిప్పియో

---

* రససిందూరమునకు మాత్రాపరిమితి—శ్లో॥ బం ధూకపుష్పారుణా మీశజస్య ధస్మప్రయోజ్యం సకలామ యేషు। నిజానుపానై ర్మరణం జరాంచ నిహన్తివల్లః క్రమ సేవనేన। ఆ-ప్ర—రససిందూరమును గూండు గురుగింజల పరిమితిని సమస్తవ్యాధులయందును ఆయా వ్యాధుల కను కూలమైన అనుపాన విశేషములతో సేవించవలెను

నముల కనువగు అనుపానవిశేషములతో † సేవింపవలెను ఇయ్యది సమస్తమైన వ్యాధులను శమింపజేయును జఠరాగ్నిని వృద్ధిపరచును రసాది ధాతువుల శక్తిని వృద్ధిజేసి శరీరమున కధికబలమును గలిగించును విశేషముగ శుక్రమును వృద్ధిజేసి కామోద్దీపనము గలిగించును

రసకర్పూర విధానము

శ్లో॥ శుద్ధసూతసమం కుర్యా త్ప్రత్యేకం గైరికం సుధీః।
ఇష్టికాం ఖటికాం తద్వ త్స్ఫటికాం సింధుజన్మ చ॥
వల్మీకం క్షారలవణం భాండరంజన మృత్తికాం।

---

† రససిందూరానుపానములు—శ్లో॥ వాతేసక్షౌద్ర పిప్పల్యపిచకఫరుజి త్ర్యూషణం సాగ్నిచూర్ణం పిత్తే సైలం సితేందు వ్రణవతి తు వరాగుగ్గులుశ్చారుశుద్ధః। చాతుర్జాతేన పుష్టౌ వారనయనఫలం శాల్మలీపుష్పవృన్తం కింవాకాంతాలలాటాభరణమపి రసేస్యాదనూపాన మేతత్॥ అ-ప్ర — వాతవ్యాధులందు మధుసహితమైన పిప్పలి చూర్ణమును, కఫవ్యాధులందు త్రికటు చూర్ణమును చిత్రమూలచూర్ణమును, పిత్తవ్యాధులందు ఏలకులు చక్కెర పచ్చకర్పూరము వీనియొక్క చూర్ణమును వ్రణరోగములందు త్రిఫలములు, శోధిత గుగ్గిలము వీటియొక్క చూర్ణమును ధాతుపుష్టికి చాతుర్జాతక చూర్ణమును, కొబ్బరినీళ్లు బూరుగు పువ్వుల తొడిమెల చూర్ణమును కుంకుమపువ్వు చూర్ణమును రససిందూర సేవనయందు అనుపానములుగా జేర్చుకొన [illegible]

సర్వాణ్యేతాని సంచూర్ణ్య వాససా పరిశోధయేత్॥
ఏభిశ్చూర్ణైర్యుతం సూతం యావద్యామం విమర్దయేత్।
తచ్చూర్ణ సహితం సూతం స్థాలీమధ్యే పరిక్షిపేత్॥
తస్యాశ్చ స్థాల్యా ముఖే స్థాలీ మపరాం ధారయేత్సమాం।
సవస్త్ర కుట్టితమృదా ముద్రయేదుభయోర్ముఖం॥
సంశోష్య ముద్రయేద్భూయో భూయః సంశోష్య
ముద్రయేత్। సమ్యగ్విశోష్యముద్రాంతాం స్థాలీం
చుల్యాం నిరోధయేత్। అగ్నిం నిరంతరం దద్యాత్
యావద్దిన చతుష్టయం। అంగార పరి తద్యంత్రం రక్షే
ద్యత్నాదహర్నిశం శనైరుద్ఘాటయేద్యంత్రం ఊర్ధ్వ
స్థాలీ గతం రసం। కర్పూరవత్సువిమలం గృహ్ణీయా
ద్గుణవత్తరం॥ ఆ-ప్ర

రసకర్పూరమూప ఊర్ధ్వపాకపు విధానము.—పూర్వోక్త విధానమున శోధింపబడిన పాదరసము కావిరాయి ఇటుకరాయి సుద్ద పటిక, సైంధవలవణము పుట్టమన్ను, చవిటి యుప్పు కుమ్మరావలోని మన్ను అను నీ ద్రవ్యములను సమభాగములుగా గ్రహించి యందు రసమును విడచి మిగిలిన వానిని మెత్తగాచూర్ణించి వస్త్రగాలితము జేసి యీ చూర్ణసముదాయముతో గూడ రసమును జేర్చి యొక జాముకాలము మర్దింపవలెను. పిమ్మట దీనినంతను ఒక భాండమునందుంచి దీని ముఖమును మరియొక భాండముయొక్క ముఖము పైకుండునట్లు (యూర్ధ్వపాతనయంత్రము వలె నమర్చి) వీటి ముఖసంధికి పలుమార్లు లేపనము జేసి యెండించవలెను. అది బాగుగా ఎండినపిమ్మట నీ సంపుటమును పొయ్యిపై నుంచి నాలుగహోరాత్రములు అగ్నిని విరామములేకుండా ప్రజ్వలింప

చేయవలెను స్వాంగశీతలమున యంత్రమును విప్పి యంత్రోర్ధ్వభాగమునకు లోపలి యుపరిభాగమునందు కర్పూరమువలె లగ్నమై యుండు రసమును జాగ్రత్తగా గ్రహించవలెను ఈ విధముగ సిద్ధముచేయబడినదిగూడ నార్ద్రరసకర్పూరమనియే చెప్పుడురు

రసకర్పూరగుణము

శ్లో॥ ఫిరంగ కరికేసరీ సకలకుష్ఠ కాలానలః అఖిలవ్రణ వినా
శకృద్వ్రిణదగత్త వ్యార్తిప్రదః। సువర్ణ్ణ సమవర్ణకృద్బల
హుతాశ తేజస్కరః సుసగడి తస్కర రసపతి
స కర్పూరకః। ఆ-ప్ర

రసకర్పూరమును మాత్రాపరిమితి * ననుసరించి యనుపాన పథ్య విశేషములతో సేవించిన ఇది ఫిరంగను సుర్కము, వ్రణము మున్నగు సమస్త వ్యాధులను శమింపజేయును గంభీరమగు వ్రణముల నతి శీఘ్రముగ మాన్పును జేయును శరీరమునకు బంగారుతో సమమగు వర్ణమును, బలమును గలిగించును జఠరాగ్నిని వృద్ధి పొందించును మరియు, "రమయతి రమణీశతకం" శుక్రమును వృద్ధి జేసి కామోద్దీపనము గలిగించును

---

* రసకర్పూరమునకు మాత్రాపరిమితి, అనుపానము, పథ్యము—శ్లో॥ వల్లం వల్లార్థంవా గుడేన జీర్ణేనరోగిణో దద్యాత్। దుగ్ధోదనం తు పథ్యం దేయం తస్మైచ తాంబూలం॥ ఆ-ప్ర—రసకర్పూరమును మూడు గురుగింజల పరిమితినిగాని, నాలుగున్నర గురుగింజల పరిమితినిగాని ప్రాత బెల్లముతో జేర్చి సేవించవలెను పాలు అన్నమును గలిపి

రసఫక్వ విధానము

శ్లో॥ కాఙ్ఙీరుంబరికా దుగ్ధరసం కించిద్విమర్దయేత్ ।
తద్దుగ్ధపట్టికాం గోళ్య మూషాయుగ్మం ప్రకల్పయేత్ ॥
[illegible] అత్రిముద్రాం ప్రకల్పయేత్ ।
ధృత్వాతద్గోలకం [illegible] పుటే-ధికే॥
పచేద్గజపుటే [illegible] భస్మ[illegible] ఆ-ప్ర

[illegible] రూప [illegible] —పూర్వోక్త విధానమున [illegible] సంస్కార సంస్కృతమైన [illegible] పాలతో [illegible] కాలము మర్దించి [illegible] ప్రశస్తమైన [illegible] మేడపాలతో [illegible] ప్రమాణ ముగల రెండు చిన్న [illegible] పై రస [illegible] దీనిని రెండు [illegible] లేపనము [illegible] ఎన్ని [illegible] పుటమును వేరొక [illegible] పుటముగ వహ్ని [illegible] చేయవలెను [illegible] బాగా [illegible]

పథ్యముగా దీసుకొనవలెను తాంబూలమును సేవించవలెను ఈ విధముగా జేసిన సమస్తవ్యాధులను శమింపజేసి యుక్తఫలప్రదమగును మరియు "లవంగదేవకుసుమ చందన కస్తూరీ కుంకుమైర్యుక్తం వాదేత్, వారణి। 'ఆ-ప్రలవంగము మంచిచందనము, కస్తూరి, కుంకుమపువ్వు అను నీ ద్రవ్యముల యొక్క చూర్ణముతో జేర్చి రసకర్పూరమును సేవించిన గూడ నుక్తఫలప్రదమేయగును

డించి యొక్క గజపుటమున * పాకము చేయవలెను. స్వాంగశీతలమున సంపుట సంధులను విదలించి చూచిన అందు రసము మృతమై యుండును ఇదియే రసభస్మ విధానము. యథావత్తుగ మృతమైన రసము యొక్క లక్షణమును † ఎఱింగి యట్టి భస్మను తత్తత్ప్రయోజనములకై యుపయోగించవలెను

---

* గజపుటము—శ్లో॥ రాజహస్త ప్రమాణేన చతురస్రంచ నిమ్నకం। పూర్ణంచోపలశాటిభిః కంఠావధ్యథ విన్యసేత్॥ పూర్వా చ్ఛగణతో-ర్ధాని గిరిణాని వినిక్షిపేత్। ఏతద్గజపుటం ప్రోక్తం మహాగుణ విధాయకం॥ ర-ర-స —ఒకటింబాతిక మూరెడు ప్రమాణమున లోతును, వైశాల్యమును గలిగి చతురస్రముగనుండు భూగర్తమును నేలమట్టమువరకు పిడకలచే నింపి వీటిపై పుటపాకము జేయబడు నౌషధ ద్రవ్యముగల శరావసంపుటమునుంచి దీనిపై భూగర్తమును నింపుటకు గ్రహింపబడిన పిడకల సంఖ్యలో సగము సంఖ్యగల పిడకలచే గప్పి యగ్నిని ప్రజ్వలింపజేయవలెను అనగా-ఒక్కొక్కటి 12 తులముల తూకముగల పిడకలచే భూగర్తమును నింపి, వీనిపై శరావసంపుటమునుంచి, యీ సంపుటముపై అటువంటి పిడకలనే పేర్చి యగ్నిని ప్రజ్వలింపజేసిన యయ్యది గజపుటమని చెప్పబడును

† మారితరసభస్మ లక్షణము —శ్లో॥ అతేజా అగురుః శుభ్రోలోహహాచంచలోరసః। యదానావర్తతేవహ్నౌ నోర్ధ్వంగచ్ఛేత్తదామృతః॥ ఆ-ప్ర — తేజస్సు లేనిదియు, గురుత్వము లేనిదియు, చాంచల్యము లేనిదియు, అగ్నిపైనుం

రసభస్మ గుణములు

శ్లో॥ రసాయనం త్రిదోషఘ్నం యోగవాహ్యతి శుక్రల ।
భస్మసూతో_బలాతంక నాశనస్త్వనుపానతః ॥ ఆ-ప్ర

రసభస్మను మాత్రానుసారముగ * సేవించిన యెడల యుత్తమ రసాయనమగును త్రిదోషములను శమింపజేయును ఔషధయోగ ములందు చేర్చినచో నవి ద్రవ్యములయొక్క గుణములను కలుగ [illegible] వ్యాధుల శమింపజేయును అది శుక్రమును వృద్ధిచేయును అనుపానభేదములతో నానా వ్యాధులను శమింపజేయును

చిన ధూమమును బుట్టించనియు ఊర్ధ్వగమనము లేని దియు నై శ్వేతవర్ణముగలిగి లోహమును భక్షించునదిగ నున్నచో నట్టి రసభస్మ సమ్యక్పాకమైనదని గుర్తించవలెను [ప్రస్తుతకాలమున బజారునందు దొరకు రసభస్మరో గ్రహింపబడుచున్నది మేముకూడ దీనినే గ్రహించి యో గములందు చేర్చుచున్నాము అయితే నిది పై లక్షణ ములు కల్పటలేదు ఆ-ర]

* రసభస్మకు మాత్రానిర్ణయము—శ్లో॥ వల్లమేకం నరే_శ్వేతు గద్యాణైకం గజేద్వయం। సర్వరోగ వినా శార్థం భిషక్సూతం ప్రయోజయేత్॥ ఆ-ప్ర —రసభస్మను మానవులకు మూడు గురుగింజల యెత్తుని అశ్వములకు [illegible] గురుగింజల పరిమితిని గజములకు తొం బైయారుగురుగింజలపరిమితిని సర్వవ్యాధులం గుపయోగింప వలెను ఈపరిమితిని యుత్తమ మాత్రగా తెలియవలెను

రసాయనమునకు రసభస్మసేవన విధానము *

శ్లో॥ క్షేత్రీకృత నిజదేహః కుర్వీత రసాయనం మతిమాన్।
విధినా పథ్యవిధానా దమర దేహతుల్య దేహః స్యాత్॥

---

* రసభస్మసేవనము—ఇది వ్యాధిహరణ హేతుకము రసాయన హేతుకము అని రెండు విధములుగా నుండును అందు "అథయది కేవలం రోగహన్తుమిచ్ఛాచేత్ స్వేదనాది దీపనాంతైః సంస్కారైరసంసంశోధ్య ప్రోక్తవిధినాసమ్మూర్ఛ్య మాత్రయా పథ్యయోగేన సంసేవ్యో యావదారోగ్యమితి। అథరసాయనగుణేచ్ఛాచేత్ ప్రోక్తవిధినా సంసాధ్య మారణవిధినా హత్వా మాత్రయా క్షేత్రీకరణపూర్వకం పథ్యయోగేన మండలావధి షణ్మాసం వర్షైకం ద్వివర్షం త్రివర్షం వా సంసేవ్యః। తదా తదుక్తఫల మాప్నోతి" ఆ-ప్ర —తత్తద్వ్యాధులందు పథ్యయోగమున మాత్రా పరిమితిననుసరించి వ్యాధి శమనమై పూర్ణారోగ్యముకలుగు వరకు సేవింపబడునట్టిది వ్యాధిహరణ హేతుకమగును క్షేత్రీకరణ పూర్వకముగా పథ్యయోగమున మాత్రాపరిమితి ననుసరించి యొక మండలము (45 దినములు)గాని, యారు మాసములుగాని, యొక సంవత్సరముగాని రెండు సంవత్సరములుగాని మూడు సంవత్సరములుగాని యుక్తఫలము సిద్ధించువరకు సేవింపబడునట్టిది రసాయన హేతుకమగును అందు సిందూర కర్పూర రూప రసభస్మసేవనము వ్యాధిహరణ హేతుకమును, చూర్ణరూప రసభస్మసేవనము రసాయన హేతుకమును నగునని యిట గ్రహింపవలెను

మృతాభ్రం భక్షయేన్మాస మేకమాదౌ విచక్షణః।
పశ్చాత్తం యోజయేద్దేహే క్షేత్రీకరణమిచ్ఛత॥ ఇతి
శుద్ధో జాతబలః శాల్యోదనజాంగలాది ముద్గరసైః।
ప్రభాతే భక్షయేత్సూతం పథ్యం యామద్వయాధికే॥
నోల్లంఘయే త్త్రియామంతు మధ్యాహ్నే చైవభోజ
యేత్। తాంబూలాంతర్గతేసూతే విడ్బంధో నైవజా
యతే॥ సకణామమృతాంభుక్త్వా మలబంధే స్వపేన్నిశి॥
ఆ-ప్ర

రసభస్మను సేవించుటకు పూర్వము మానవుడు తన శరీరమునకు క్షేత్రత్వమును గలిగించుకొనవలెను అనగా రసము శారీరకధాతువులలో లీనమగుటకు వలయు సంస్కారమును జేసుకొనవలెనని భావము ఇంగుక యథావిధిగ సిద్ధముజేయబడిన యభ్రకభస్మను † ఒక మాసము

---

† అభ్రకభస్మచే క్షేత్రీకరణము—శ్లో॥ దేవ్యారజో భవేద్గంధంధాతుః శుక్రంతథాభ్రకం। ఆలింగనేసమర్థాద్వా ప్రియత్వా చ్ఛివగేతసః॥ ఆ-ప్ర —ఈ ప్రమాణము ననుసరించి రసాభ్రకముల కన్యోన్యమైత్రి యున్నటుల దెలియ నగును అందుచేతనే రసాచార్యులు రససేవనకు ముందు శరీరమునకు అభ్రకముతో క్షేత్రీకరణము అవశ్యముగ జేయవలెనని జెప్పియున్నారు క్షేత్రీకరణమనగా భుజింపబడిన రసమును శారీరకధాతువు లాకర్షించి తమలో దానిని జీర్ణింపజేసుకుని తన్మూలమున నుత్తమరాసాయనిక శక్తివంతములగునట్లు జేయు శారీరకధాతు సంస్కార విశేషమని దెలియవలెను

సేవించవలెను. దీనిని సేవించునప్పుడు శాల్యోదనమును జాంగలాది మాంసరసముతోడన ముద్గరసముతోడను భుజించు చుండవలెను. పిమ్మట యథాప్రమాణమున రసభస్మను తమలపాకునందు మడచి నియమిత కాలము వరకు ప్రతిదినము ప్రభాతకాలమున సేవించవలెను. ఇటుల రసభస్మను సేవించునప్పుడు మధ్యాహ్నకాలమున అనగా ప్రాత్రియామాంతర కాలమున పథ్యమునుగూడ సేవించుచుండవలెను. తమలపాకునందుగా మడచి సేవించినచో రసభస్మవల్ల మలబంధము గలుగకుండును. ఒక వేళ మలబంధము కలిగినచో రాత్రికాలమున పిప్పలీ చూర్ణమును త్రిఫల చూర్ణమును భుజించి నిద్రింపవలెను.

రసాజీర్ణజ వికారములు అందు పరిహారము

శ్లో॥ రసాజీర్ణే మహావ్యాధిః లక్షయేద్భిషగుత్తమః।
అభ్యంగమనిలక్షోభే తైలైర్నారాయణాదిభిః॥
అరతౌ శీతతోయేన మస్తకే పరిషేచనం।
తృష్ణాయాం నారికేళాంబు ముద్గయూషం సశర్కరం॥
ఉద్గారేస్తు దధ్యన్నం కృష్ణజీరంససైంధవం।
కార్శికం స్వర్జికాక్షారం కారవేల్లీ రసప్లుతం॥
గోమూత్రం సైంధవయుతం తస్య సంస్రావణంపరం॥

అ-ప్ర

రసభస్మను సేవించునప్పుడు అపథ్యసేవనచే నది జీర్ణముగాక వాతవికారములను అరతిని తృష్ణను ఉద్గారమును గలిగించును. వీనిని రసాజీర్ణజ వికారములని గుర్తించవలెను. అందు వాతవికారములకు నారాయణాది తైలములతో నభ్యంగమును, అరతియందు శిరస్సున శీతల జలముతో పరిషేచనమును, తృష్ణయందు నారికేళ జలపానమును,

చక్కెర జేర్చిన ముద్గయూషమును, ఉద్గారమునందు కృష్ణజీరక సైంధవ లవణచూర్ణములను జేర్చి దధ్యన్నభోజనమును జేయవలెను ఈ యుపచారములకు రసాజీర్ణవికారములు శమించకపోయినచో నొక తులము సర్జక్షారమును కొంకరాకు రసమునందు గలిపిగాని, సైంధవలవణమును గోమూత్రమునందు గలిపిగాని పానముజేసి యా రసమును బయటకు స్రావణము జేయవలెను

రస సేవనయందు పథ్యములు

శ్లో॥ ఘృతసైంధవధాన్యాక జీరకార్ద్రిక సంస్కృతం।
తండులీయక ధాన్యాక పటోలాలంబుషాదికం॥
గోధూమ జీర్ణశాల్యన్నం గవ్యంక్షీరం ఘృతందధి।
హంసోదకం ముద్గయూష పథ్యవర్గ ప్రకీర్తితః॥

ఆ–ప్ర

ఘృతము, సైంధవలవణము, ధనియాలు జీలకర్ర, అల్లము వీనిచే సంస్కరింపబడినట్టి చిర్రికూర కొత్తిమీర, చెరుపొట్లాకు, అలంబుష (లజ్జాలు భేదము) మున్నగు శాకములు, గోధూమాన్నమును, ప్రాత వరియన్నము, ఆవుపాలు ఆవునెయ్యి, ఆవుపెరుగు, హంసోదకము, పెసరకట్టు అను నీవర్గమును రసభస్మమును సేవించునప్పుడు పథ్యముగా గ్రహింపవలెను

రస సేవనయం దపథ్యములు

శ్లో॥ బృహతీ బిల్వకూష్మాండం వేత్రాగ్రం కారవేల్లకం।
మాషంమసూరంనిష్పావాన్ కులుత్థంసర్షపాం స్తిలాన్॥
లంఘనోద్వర్తనస్నాన తామ్రచూడ సురాసవాన్।
అనూపమాంస ధాన్యామ్లం భోజనం కదలీదలే॥

కాంస్యేచ గురువిష్టంభి తీక్ష్ణోష్ణం చ భృశంత్యజేత్।
కూష్మాండం కర్కటీంచైవ కారవేల్లం కలింగకం॥
కుసుంభికాంచ కర్కోటీం కదలీం కాకమాచికాం।
కకారాష్టకమేతద్ధి వర్జయే ద్రసభక్షక ॥
కపోతాశ్చ కాంజికంచైవ తక్ర భక్తంచ వర్జయేత్।
కట్వమ్లతిక్తలవణాం పిత్తలంచవివర్జయేత్॥
బదరం నారికేళంచ సహకారంసువర్చలం।
నారంగం కాంచనారంచ శోభాంజన మపిత్యజేత్॥

ఆ-ప్ర

పెద్దములక, మారేడు, గుమ్మిడికాయ, పేముచిగుళ్లు కాకర కాయ, మినుములు, చిరుసెనగలు, అనుములు, ఉలవలు, ఆవాలు, నువ్వులు, ఉపవాసము నలుగుబెట్టుకుని స్నానముచేయుట కోడి మాంసము, సుర ఆసవము, అనూపజంతుమాంసము, ధాన్యామ్లము, అరటియాకునందు భోజనముచేయుట, కంచుపాత్రయందు భోజనము చేయుట, గురుతీక్ష్ణోష్ణ గుణములుగల పదార్థములు, మలబంధము చేయు పదార్థములు అను నీ వర్గమును రసభస్మను సేవించునప్పుడు అపథ్యముగా విడువవలెను మరియు గుమ్మిడికాయ, దోసకాయ, కాకర కాయ, పుచ్చకాయ కుసుంభధాన్యము, ఆగాకరకాయ, అరటికాయ, కామంచికూర అను నీ వర్గమునుగూడ నపథ్యముగా విడువవలెను మరియు పావురముయొక్క మాంసము, కరవాణి, మజ్జిగ, కట్వమ్లతిక్త లవణరసద్రవ్యములు పిత్తవర్ధకద్రవ్యములు, రేగుపండు, కొబ్బరికాయ, మామిడికాయ, ప్రొద్దుతిరుగుడుపువ్వు, నారింజపండు దేవకాంచనము, మునగకాయ అను నీ ద్రవ్యములనుగూడ రససేవనయందు అపథ్యములుగా విడువవలెను

రసయోగములు *

(1) రాజమృగాంకరసము

శ్లో॥ రసభస్మ త్రయోభాగా భాగైకం హేమభస్మకం।
మృతతామ్రస్య భాగైకం శిల గంధక తాళకం॥
ప్రతిభాగ ద్వయంశుద్ధం ఏకీకృత్య విచూర్ణయేత్।
వరాటాన్ పూరయేత్తేన అజాక్షీరేణ టంకణం॥
పిష్ట్వా తేన ముఖంరుద్ధ్వా మృద్భాండే తాన్నిరోధయేత్।
శుష్కం గజపుటేపచ్యాత్ చూర్ణయేత్స్వాంగశీతలం॥
రసోరాజమృగాంకోఽయం చతుర్గుంజః క్షయాపహః।
దశపిప్పలికా క్షౌద్రైః మరిచైశ్చైకోనవింశతి॥
సఘృతైర్దాపయేద్వైద్యో రోగరాజ ప్రశాంతయే॥
ర-ర-స

పూర్వోక్తవిధానమున చేయబడిన రససింధూరము మూడుభాగములు, స్వర్ణభస్మ మొకభాగము తామ్రభస్మ మొకభాగము శుద్ధిచేయబడిన మణిశిల రెండుభాగములు, శుద్ధిచేయబడిన గంధకము రెండుభాగములు, శుద్ధిచేయబడిన తాళకము రెండుభాగములు ఇటుల గ్రహించి

---

* శోధితరసముతోగాని రసభస్మతోగాని మిశ్రితములుగానట్టి యౌషధములు రసశాస్త్రమునం దెచ్చటను గానరావు అనగా రసాచార్యులచే గల్పింపబడిన రసౌషధయోగములన్నియు రసమిశ్రితములుగానే యుండును వానినెల్ల ఇతర గ్రంథములనుండి తెలిసికొనవలెను ఇచ్చటగొన్ని దిఙ్మాత్రముగ దెలుపబడును

ఖల్వమునం దన్నింటిని చేర్చి బాగుగా కలిపి నూరవలెను. పిమ్మట నీ చూర్ణమును ప్రశస్తమైన పచ్చగవ్వలలో పూరించవలెను. శుద్ధిచేయ బడిన టంకణమును మేకపాలలో జిగురువచ్చునట్లు వేరొక ఖల్వము నందు నూరి యీ ద్రవముచే ఆ గవ్వలయొక్క ద్వారములకు లేపనము చేసి యెండింపవలెను. పిమ్మట నీ శుష్కవరాటములను శరావసంపు టమునందుంచి సంధిబంధనము జేసి యొక గజపుటముచే పాకము జేయ వలెను. స్వాంగశీతలమున దగ్ధములైన యీవరాటములను గ్రహించి ఖల్వమునందు మెత్తగా నూరవలెను. ఇట్లుచేసిన యయ్యది తెల్లగను, మృదువుగను నుండు చూర్ణమగును. ఇది రాజమృగాంకరసమని వ్యవహ రింపబడును. దీనిని నాలుగు గురిగింజల పరిమితి చొప్పున పది పిప్పళ్లను, పందొమ్మిది మిరియములను మెత్తగా చూర్ణించి, యిందు కలిపి తేనెతో గాని, నేయితో గాని సేవించుచుండిన రాజయక్ష్మరోగము శమించును

(2) పూర్ణచంద్రోదయ రసము

శ్లో॥ పలంమృదుస్వర్ణదలం రసేంద్రం పలాష్టకం షోడశగంధ
కస్య। శోణైః సకార్పాసభవైః ప్రసూనైః సర్వంవిమ
ర్ద్యాథకుమారికాద్భిః॥ తత్కాచకుంభే నిహితం ప్రగాఢే
మృత్కర్పటైస్త ద్దివసత్రయంచ। పచేత్క్రమాగ్నౌ
సికతాఖ్యయంత్రే తతోరజః పల్లవరాగరమ్యం॥ నిగృ
హ్యచైతచ్చ పలంపలంచ చత్వారి కర్పూర రజస్త
థైవ। జాతీఫలం శోషణమింద్రపుష్పం కస్తూరికాయా
ఇహశాణమేకం॥ చంద్రోదయోఽయం కథితోఽస్య
మాషో భుక్తోఽనాగవల్లీదళమధ్యవర్తీ। మదోత్కటానాం
ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యకాండే॥
ఘృతం ఘనీభూతమతీవదుగ్ధం గురూణిమాంసాని సమస్త

కాని। మాషాన్నపిష్టాని భవన్తి పథ్యా న్యానందదాయీ
న్యపరాణిచాత్ర। వలీపలిత నాశన స్తనుభృతాంవయస్తం
భనస్సమస్త గదఖండన ప్రచురరోగ పంచాననః।
గృహే--గృహాభూపతి ర్భవతియస్య చంద్రోదయస్స
పంచశరదర్పితో మృగదృశాంభవేద్వల్లభః॥ రతికాలే
రతాంతే వా సేవితవ్యో రసోత్తమః। మానహానిం
కరోత్యేష ప్రమదానాం సునిశ్చితం॥ కృత్రిమం స్థావరం
చైవ జంగమంచాపి యద్విషం। నవికారాయ భవతి
సాధకే నాస్య వత్సరాత్। యథామృత్యుంజయాభ్యా
సాత్ మృత్యుంజయతి దేహినాం। తథాయం సాధకా
త్తస్య జరామరణనాశనః॥ తంత్రాంతరే ప్రసిద్ధోఽయం
మకరధ్వజ నామతః॥ బ-రా

శుద్ధిచేయబడిన స్వర్ణమును ఒకపలము యథోక్తవిధానమున సంస్కరింపబడిన పాదరస మెనమిదిపలములు, శుద్ధిచేయబడిన గంధకము పదియారుపలములు వీనిని గ్రహించి తొలుత స్వర్ణమును పాదరసములో గలిసిపోవునట్లు ఖల్వమునందు జక్కగా మర్దింపవలెను పిమ్మట పూర్వోక్తవిధానమున గోణసంస్కారము* గావించి, యందు

---

* రసప్రకరణమున పాదరసమునకు జేయదగు సంస్కారములను జూడనగును అట్టుల సంస్కరింపబడిన రసమునందే స్వర్ణము జారితమగును స్వర్ణజారణము జేయునపుడే సామాన్యముగా నన్నింటిని గలియనూరి పాకము జేసినచో పాకాంతమున స్వర్ణము ఉండుండి ప్రత్యేకముగ విడిపోవును అట్లు విడిపోవునట్లు జేయుట యీ యోగకల్ప

గంధకమును చేర్చి కజ్జలజేసి యెఱ్ఱప్రత్తిపువ్వుల స్వరసములో మూడు దినములును కలబందరసములో మూడుదినములును మర్దించి యెండించి మెత్తగా చూర్ణము జేయవలెను. దీనిని ఉక్తవిధానమున సిద్ధము చేయబడిన కాచకూపికయందు పూరించి దానిని వాలుకాయంత్రమునం దమర్చి మూడహోరాత్రములు క్రమాగ్నులచే పాకముచేసి స్వాంగశీతల మున కూపికయొక్క కంఠభాగమునందు లగ్నమైయున్న సిందూరమును గ్రహించవలెను. దీనిని మెత్తగా ఖల్వమున నూరినచో చేతచిగుళ్లవలె నెఱ్ఱని వర్ణముగలిగి యతిమనోహరముగ గానుపించును. ఇందు పచ్చ కర్పూర చూర్ణము నొకపలమును జాజికాయల చూర్ణము నొక పలమును, పిప్పళ్లి చూర్ణము నొక పలమును లవంగ చూర్ణము నొక పలమును కస్తూరి నొక శాణప్రమాణమును గలిపి బాగుగా గలియనూరవలెను †

నమునందలి యుద్దేశ్యముగాక స్వర్ణముచేతను గంధకముచేతను జారణముజేయబడిన రసమునకే యిందు జెప్పబడిన ఫలము సిద్ధించును. లేనిచో నిది నిష్ఫలమగును. కావున యథోక్తఫలప్రాప్తికై శాస్త్రసాంప్రదాయము ననుసరింపదగును. [ప్రస్తుతము వైద్యలోకమున సామాన్య విధానము ననుసరించియే యీ యోగము పాకము చేయబడుచున్నది. మేముగూడ నీ సాంప్రదాయమునే అనుసరించుచున్నాము. ఇందువలన బంగారము కూపికలో నడుగున బూడిదవర్ణముతో నిలిచిపోవుచున్నది. దీనిని సిందూరములోచేర్చి నూరి యుపయోగించుచున్నాము. ఆ-ల]

† ఇందు "జాతీఫలం శోషణ మింద్రపుష్పం" అను పాఠమునకు "జాతీపలం చోషణ మింద్రపుష్పం" అని మతభేదముగలదు. అందుచే శోషణశబ్దమునుబట్టి వాజీకరణా

ఈ విధముగ సిద్ధము చేయబడినట్టిది పూర్ణచంద్రోదయరసమని వ్యవహరింపబడును ఇదియే సంప్రదాయాంతరమున మకరధ్వజమనిగూడ వ్యవహరింపబడుచున్నది దీని నొక మాషప్రమాణము తమలపాకుమధ్యన మడచి సేవించుచు, అధికముగ నెయ్యి, పాలు, మధురగుణముగల మాంసములు, మాషపిష్టముచే సిద్ధముచేయబడిన భక్ష్యములు, ఇతరములగు పుష్టికర పదార్థములు వీనిని భక్షించుచుండవలెను ఇందువలన మిక్కిలి సంభోగశక్తి కలుగును రాజయక్ష్మాది సమస్తవ్యాధులును శమించి శరీరమునకు స్థిరత్వమేర్పడును మరియు, దీనిని మైథునమునకు పూర్వమునను పరముననుగూడ సేవించిన మిక్కిలి వీర్యశక్తి యేర్పడును మరియు, దీనిని నిత్యమును సేవించుచుండిన కృత్రిమ స్థావర జంగమ విషములనుండి యెట్టి వికారమును గలుగకుండును జరామరణములు లేక మానవుడు దృఢశరీరుడై చిరకాలము జీవింపగలుగును

ర్థమై చలవమిరియాలను జేర్చుకొనుటయు, మిగిలిన వ్యాధులందు ప్రయోగించుటకై యిప్పళ్లను జేర్చుకొనుటయు రెండు విధములగు సాంప్రదాయములుగలవు మరియు, "భుక్తో ఒహివల్లీ దలమధ్యవర్తి" అను వాక్యమునుబట్టి యీ యౌషధమును తమలపాకు మధ్యను మడచి భుజించవలెనని యర్థము దెలియుచున్నను అటుల భుజించుట కష్టమగును గాన తమలపాకుల రసముతో దీనిని మూడుదినములు మర్దించి యుక్తప్రమాణమున మాత్రలుజేసి సేవించుటగాని యటుల మర్దించి ఛాయాశుష్కముజేసి, తిరిగి మెత్తగా చూర్ణించి, దీనిని ఉక్తప్రమాణమున సేవించుటగాని సుకరముగా నుండునని దెలియవలెను

(3) వ్యాధిహారణ రసము

శ్లో॥ హింగులోత్థరసం భాగం ద్వాభాగౌ రసకర్పూరం।
రసతుల్యం బలిందద్యాత్ ఖల్వమధ్యేతు కజ్జలీం॥
దత్వాంగే మృత్పటంపంచ వాలుకాయంత్రగంపచేత్।
దినైకంతు క్రమాగ్నౌతు స్వాంగశీతలంసముద్ధరేత్॥
పూజయే ద్గురువిప్రాదీ న్యథారోగం ప్రయోజయేత్।
గుంజాచతుష్టయం ఖాదే న్నాగవల్లీ దలైర్యుతం॥
షండో౽పి లభతే పుంస్త్వం వాజీకరణముత్తమం।
అపుత్రః పుత్రమాప్నోతి జీవేచ్చ శరదాంశతం॥
వలీపలిత వ్యాచ్చ్యాలం వాతశ్లేష్మ నిబర్హణం।
అయంవ్యాధిహరస్సూతః వ్రాజ్యపా దేన నిర్మితః॥

బ-రా

శోధితహింగుళమునుండి గ్రహింపబడిన పాదరస మొకభాగము, రసకర్పూరము రెండుభాగములు, శోధితగంధకము ఒకభాగము ఇటుల గ్రహించి, ఖల్వమునందుంచి మెత్తగా కజ్జలివలె నూరవలెను. కోడిగ్రుడ్డుకు రంధ్రముచే యుండలి సొనను తొలగించి పరిశుద్ధముగా కడిగి యెండబెట్టి కాచమూషికవలెనే యైదుమారులు మృల్లేపిత వస్త్రఖండములచే కవచములనిచ్చి బాగుగా ఎండించవలెను. ఎప్పటి నీ విధముగా సిద్ధముచేయబడిన కోడిగ్రుడ్డునందు పైకజ్జలిని పూరించి దీనిని వాలుకాయంత్రమునందుంచి రససింధూరమువలెనే క్రమాగ్నులతో నొకదినము పాకముజేయవలెను. దీని పాకలక్షణము రససిందూరపాకము నటువలె గుర్తించవలెను. స్వాంగశీతలమున యా కోడిగ్రుడ్డుయొక్క కంఠమునందు లగ్నమైయున్న (సిందూరమువలె) యౌషధమును జాగ్ర

త్రగా గ్రహించి యుపయోగించవలెను. ఈ విధముగ సిద్ధము చేయబడి నట్టిది వ్యాధిహారణ రసమని చెప్పబడును. శుభదినమున గురువిప్రాదులను పూజించి నాలుగు గురిగింజల పరిమితిని యీ మహౌషధమును తమలపాకుమధ్యను మడచి సేవించవలెను. వలీపలితములను, హృదయశూలను, వాతశ్లేష్మవికారములను, ఉపదంశమును (ఖరంగ వ్యాధిని) శమింపజేయును మరియు వీర్యవృద్ధి కలిగించు వాజీకరణమగును ఈ సంస్కారమునకు జేయుచు ఆయువును వృద్ధిపొందించును

(4) వాతవిధ్వంసినీ రసము

శ్లో॥ రసం గంధకం నాగ వంగంచ లోహాంతథా తామ్రకం
వ్యోమనిశ్చంద్రకంచ। కణా టంకణం చోషణం నాగ
రంపై పృథగ్భాగమేకం క్షిపేత్ ఖల్వమధ్యే॥ తతో
వత్సనాభం చతుష్పార్థభాగంద్రుఢం మర్దయేద్వ్యోష
జైశ్చ త్రివారం। వరాచిత్రకైర్భార్గ కుష్ఠైస్త్రివారం
పృథగ్భావయే సింధువారార్ద్రివాసైః॥ తథా మోహినీ
జంభనీరైః పృథగ్వై మహాన్ వాతవిధ్వంసకోఽయం
రసశ్చ। సమీరే చ శూలే తథా శ్లేష్మరోగే గ్రహణ్యాం
తథా సన్నిపాతే చ మూకే॥ అపస్మారమాంద్యే చ
శీతేచ పిత్తే ప్లీహోదరే కుష్ఠరోగే చ దద్యాత్। స్త్రియ
సూతికా వాతరోగే తథైవ ద్విగుంజం ప్రదద్యాత్
ఇమం సూతరాజం॥ బ-రా

యథోక్తవిధానమున శుద్ధిచేయబడిన పాదరసము, శుద్ధిచేయబడిన గంధకము నాగభస్మము, వంగభస్మము, లోహభస్మము, తామ్ర

భస్మము, అభ్రకభస్మము, ఉప్పళ్లు, శోధితటంకణము, మిరియాలు, శుంఠి ఇటుల నీ ద్రవ్యములను సమభాగములుగ గ్రహించవలెను శుద్ధి చేయబడిన వత్సనాభిని నాలుగున్నర భాగములు గ్రహించవలెను ఎప్పుట నీ ద్రవ్యములలో తొలుత రసగంధకములను ఖల్వమునందు కజ్జలిగానూరి, అందు భస్మములను, ఉప్పళ్ళాది ద్రవ్యముల చూర్ణములను చేర్చి త్రికటుకముల కషాయముతో మూడుదినములును, త్రిఫలాకషాయ ముతో మూడుదినములును, చిత్రమూలకషాయముతో మూడుదినములును, గుంటకలగరాకు రసముతో మూడుదినములును, చంగల్వకోష్ఠుకషాయ ముతో మూడుదినములును వావిలాకురసముతో మూడుదినములును, అల్లపురసముతో మూడుదినములును, అడ్డసరపాకు రసముతో మూడు దినములును, గంజాయాకు రసముతో మూడుదినములును నిమ్మపండ్ల రసములో మూడుదినములును చక్కగా మర్దించవలెను ఇటుల సిద్ధము చేయబడినట్టిది వాతవిధ్వంసినీ రసమని వ్యవహరింపబడును దీనిని రెండు గురిగింజల ప్రమాణమున సేవించిన వాతవ్యాధులు, శూల, కఫజ వ్యాధులు, గ్రహణి, సన్నిపాతము, మూత్ర వాతము, అపస్మారము, అగ్నిమాంద్యము, శీతపిత్తము, ప్లీహోదరము, కుష్ఠము, సూతికావాతము మున్నగువ్యాధులు శమించును

(5) వాతగజాంకుశ రసము

శ్లో॥ అష్టభాగా రసస్యాం విషతింకో స్త థైవచ।
గంధకస్య త్రిభాగంచ కటుత్రయఫలత్రయం॥
గుంజామాత్రాం వటీంఖాదేత్ అశీతివాతనాశనం।
వాతగజాంకుశో నామ్నా హన్యాదు స్తంభం నిహన్తిచ॥

బ-రా

శుద్ధిచేయబడిన పాదరసము ఎనిమిదిభాగములు, శుద్ధిచేయబడిన విషముష్టిబీజచూర్ణ మెనిమిదిభాగములు, శుద్ధిచేయబడిన గంధకము

మూడుభాగములు, త్రికటుకములు ప్రత్యేకముగా మూడు మూడు భాగములు, త్రిఫలములు ప్రత్యేకముగా మూడు మూడు భాగములు ఇటుల గ్రహించి తొలుత ఖల్వమునందు రసగంధకములను కజ్జలిగా నూరి అందు మిగిలిన ద్రవ్యముల చూర్ణములను చేర్చి నిమ్మపండ్లరసముతో నేడుదినములు క్రమముగా మర్దించి యొక గురిగింజ పరిమితిని మాత్రలను చేసి నీడయందు శుష్కము చేయవలెను ఇటుల సిద్ధముచేయబడినట్టిది వాతగజాంకుశరసమని వ్యవహరింపబడును దీనిని సేవించినయెడల సమస్తవాతవ్యాధులును శమించును విశేషముగ నూరుస్తంభవాతము శమించును

(6) వాతరాక్షస రసము

శ్లో॥ మృతంసూతం తథాగంధం కాంతంచాభ్రకమేవచ।
తామ్రభస్మకృతం సమ్యక్ మర్దయిత్వా సమాంశకం॥
పునర్నవా గుడూచ్యగ్ని సురసాత్ర్యూషణం తథా।
ఏతేషాం స్వరసే నైవ భావయేత్త్రిదినం పృథక్॥
దత్వా లఘుపుటం సమ్యక్ స్వాంగశీతం సముద్ధరేత్।
వాతరాక్షస నామాయం వాతరోగే ప్రయోజయేత్॥
తత్తద్రోగానుపానేన ద్విగుంజా మాత్రసేవనాత్।
ఊరుస్తంభం వాతరక్తం గాత్రభంగం తథైవచ॥
ఆమవాతం ధనుర్వాతం వేదనా వాతమేవచ।
పక్షాఘాతం కంపవాతం సర్వసంధిగతం తథా।
సుప్తవాతం వాతశూల మున్మాదంచ వినాశయేత్।
తత్తద్రోగానుపానేన వాతాశీతి వినాశనః॥ వై-చిం

యథోక్తవిధానమున సిద్ధముచేయబడిన రససిందూరము, శుద్ధి చేయబడిన గంధకము, కాంతలోహభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ

ఇటుల వీనిని సమాంశములుగ గ్రహించి పాదరసము, గంధకమును తొలుత ఖల్వమునందు చక్కగా మర్దించి, అందు మిగిలిన ద్రవ్యములను చేర్చి తెల్లగలిజేరు వేరు స్వరసముతోను నిమ్మరసము తోను, చిత్రమూల కషాయముతోను తులసి స్వరసముతోను, త్రికటుకముల కషాయముతోను ప్రత్యేకముగ మూడుదినములు గొప్పగ మర్దించి చిన్న చిన్న బిళ్ళలుగా రొంచవలెను. ఎండిన పిదప శరావసంపుటమున బంధించి లఘుపుటమున పాకముచేయవలెను. స్వాంగశీతలమున సౌగంధమును గ్రహించి మెత్తగా ఖల్వమునందు నూరి యుంచుకొనవలెను. ఇట్లు సిద్ధముచేయబడినట్టిది వాతరాక్షస రసమని చెప్పబడును. దీనిని రెండు గురిగింజల పరిమితిని అనుపాన విశేషములతో సేవించిన ఊరుస్తంభము వాతరక్తము గాత్రస్తంభము, ఆమవాతము ధనుర్వాతము వాతశూల, పక్షాఘాతము కంపవాతము, సంధివాతము, సుప్తవాతము, కాల ఉన్మాదము మున్నగు సమస్తవాత వికారములను శమించును

(7) గ్రహణీ వజ్రకవాట రసము

శ్లో॥ మృతంసూతాభ్రకం గంధం యవక్షారం సటంకణం।
అగ్నిమంథం వచాం కుర్యాత్ సూతతుల్యాని మార్క
సుధీః॥ తతోజయంతీ జంబీర భృంగద్రావై ర్విమర్ద
యేత్। త్రివాసరం తతోగోళం కృత్వా సంశోష్య
ధారయేత్। లోహపాత్రే శరావంచ దత్వోపరివిముద్ర
యేత్। అధోవహ్నిం శనైః కుర్యాత్ యామార్ధం తత
ఉద్ధరేత్॥ రసతుల్యా మతివిషాం దద్యాద్వ్యోషం చ రసం
తథా। కపిత్థ విజయాద్రావై ర్భావయేత్ సప్తధా
పృథక్॥ ధాతకీంద్రయవా ముస్తా లోధ్ర ప్రతివిషా

శ్లో॥ ఏతైర్ద్విపై ర్భావయిత్వా దినైకం చ విశోష
యేత్॥ కాచే సద్రవకాచాఖ్యే మూషైకం మధునా
లిప్తేత్। వహ్నింసంగిం గిడం బిల్వం లవణం చూర్ణ
మేత్సమం॥ పిబే దుష్ణాంబునా సాను వాతజాం గ్రహణీం
జయేత్॥ బ-రా

రససిందూరము, అభ్రకభస్మ, శుద్ధిచేయబడిన గంధకము, యవక్షారము, శుద్ధిచేయబడిన టంకణము, చల్లివేరు, వస ఈ ద్రవ్యములను సమభాగములుగ గ్రహించి, తొలుత రససిందూరమును గంధకమున ఖల్వమునందు చక్కగా గలియునట్లు చేసి యందు మిగిలిన ద్రవ్యములను, చల్లివేరు వస వీని చూర్ణములను చేర్చి సోమంతాకు రసముతోను, బ్రహ్మమండూక రసముతోను, గుంటకలగరాకు రసముతోను ప్రత్యేకముగ మూడుదినములు మర్దించి, యీ మిశ్రమును నొక గోళమును జేసి యెండించవలెను. పిమ్మట నీ గోళము నొక యినపపాత్రయందుంచి దానిపై నొక శరావము గప్పి చేర్పగా సంధిబంధనము జేసి, యీ పాత్రలిని పొయ్యిమీద నుంచవలెను. తరువాత మందాగ్నితో నొకటన్నరజాము కాకముతో స్వాంగశీతలమున నందుండి యౌషధమును గ్రహించి ఖల్వమునందు మెత్తగా చూర్ణించవలెను. అందు అతివస చూర్ణమును, మారుగ బంక చూర్ణమును రససిందూరముతో సమముగ నుండునంత చేర్చి, వెలగాకు రసముతోను, గంజాయాకు కషాయముతోను ప్రత్యేకముగ నేడుదినములు మర్దించవలెను. పిమ్మట ఆరెపువ్వు, కొండ తాళ గింజలు, తుంగముస్తలు, కొడిసె (?)పట్ట, అతివస, తిప్పతీగె వీని కషాయములతో ప్రత్యేకముగ నొక్కొక్కదినము చొప్పున మర్దించి నూరబెట్టవలెను. ఇట్లు సిద్ధముచేయబడినట్టిది గ్రహణీ కవాట రసమని వ్యవహరింపబడును. దీని నొక గురుగింజ ప్రమాణముగ తేనెతోగలిపి సేవించి, చిత్రమూలము, శొంఠి బిడాలవణము, మారేడుపిందెలు

సైంధవలవణము వీనిని సమాంశములుగ చూర్ణించి యుష్ణోదకముతో గలిపి పానముచేసిన వాతజ్వరము శమించును

(8) వాతాగ్ని కుమార రసము

శ్లో॥ రసగంధౌచ ద్విభాగౌ పృథగాలం తథైకకం।
ఖల్వే కజ్జలికాంకృత్వా కాచకూప్యాం నిధాపయేత్॥
తతో వాలుకయంత్రేణ క్రమాగ్నౌ పరిపాచయేత్।
త్రిదినంచ భిషక్ సమ్యక్ స్వాంగశీతల ముద్ధరేత్॥
విఖ్యాతశ్చైష వాతాగ్ని కుమారో రస భూతలే।
అనుపానవిశేషైశ్చ ఖాదేత్ గుంజాప్రమాణతః॥
ఊరుస్తంభం పక్షవాతం ఖల్లీం ఖంజం తథైవ చ।
కంపవాతం ధనుర్వాతం జిహ్వాస్తంభాదికాన్ గదాన్।
కఫరోగాన్ జ్వరాంశ్చైవ సంతతాదీన్ వినాశయేత్॥
(గురుసాంప్రదాయము)

శుద్ధిచేయబడిన రసము రెండుభాగములు, శుద్ధిచేయబడిన గంధకము రెండుభాగములు, శుద్ధిజేయబడిన తాళకమొకభాగము ఎటుక గ్రహించి ఖల్వమునందు చక్కని కజ్జలిగా నూరవలెను దీనిని కాచకూపికయందు నించి వాలుకాయంత్రమునందు దగ్గర్చి మూడుదినములు క్రమాగ్నులతో జాగ్రత్తగా పాకముజేయవలెను స్వాంగశీతలమగు నా కూపికనుండి సిందూరమును గ్రహించి మెత్తగా చూర్ణించవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది వాతాగ్నికుమారరసమని చెప్పబడును దీనిని అనుపానవిశేషములతో గురిగి జప్రమాణమున సేవించినచో ఊరుస్తంభము, పక్షవాతము, ఖల్లీవాతము, ఖంజవాతము, కంపవాతము, ధనుర్వాతము, జిహ్వాస్తంభము మున్నగు సమస్త వాతవ్యాధులును, కఫవ్యాధులును సంతతాది విషమజ్వరములును శమించును

(9) హుతాశన రసము

శ్లో॥ గంధేశ టంకణాన్యేకం విషంచైవ ద్విభాగికం।
కపరీం శంఖభస్మంచ నిర్ధూమంచ త్రిభాగికం॥
అష్టభాగంచ మరిచం జంభనీరేణ మర్దితం।
గుల్మారోచక శూలేషు విషూచ్యాం వహ్నిమాంద్యకే॥
అజీర్ణే శ్వాసకాసేషు శైత్యే జాడ్యే శిరోగతే।
హుతాశన రసోనామ బ్రహ్మణా నిర్మితం పురా॥
ర-యో-ర

శుద్ధిజేయబడిన గంధక మొకభాగము, శుద్ధిజేయబడిన రస మొక భాగము, శుద్ధిజేయబడిన టంకణ మొకభాగము, శుద్ధిజేయబడిన వత్స నాభి రెండుభాగములు, శుద్ధిజేయబడిన పాంచుకుత్థము మూడుభాగములు, శంఖభస్మ మూడుభాగములు, కరిసూపము మూడుభాగములు, మిరియాల చూర్ణ మెనిమిది భాగములు ఇటుల గ్రహించి, తొలుత రసగంధకము లను ఖల్వమునందు కజ్జలిగా నూరి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి నిమ్మపండ్ల రసముతో నాలుగుదినములు చక్కగా మర్దించి గుంజా ప్రమాణముగ మాత్రలు చేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది హుతాశనరసమని చెప్పబడును దీనిని అనుపానవిశేషములతో సేవించినయెడల గుల్మము, అరుచి, శూల, విషూచి, అగ్నిమాంద్యము, అజీర్ణము, శ్వాస, కాస, శిరోగతమైన శైత్యము, జడత్వము మున్నగు నవి శమించును

(10) బాలసూర్యోదయ రసము

శ్లో॥ సూతం త్రైగుణ్యగంధం పరిమితమమృతం భానుతీక్ష్ణంచ
నేత్రం ఆరూఢం తచ్చతుర్థంగగనశరయుతం మారిచం

సర్వతుల్యం। ఏత ద్దద్యా న్నిహన్తి జ్వరవనదహనం
శ్వాసకాసంచ ఛర్దిం పాండుప్లీహ ప్రమేహం క్షయ
గుదజరుజం లింగదోషంచ పుంసాం॥ నారీణాం యోని
దోషం బహువిధ ప్రదరాన్ మూత్రకృచ్ఛ్రంచ సర్వం
నామ్నాయం బాలసూర్యోదయ ఇతి భువి ప్రఖ్యాపితో
వై మునీంద్రైః॥ బ-రా

శుద్ధిచేయబడిన రసము ఒకభాగము, శుద్ధిచేయబడిన గంధకము మూడుభాగములు, శుద్ధిజేయబడిన వత్సనాభి మూడుభాగములు, తామ్రభస్మము, లోహభస్మము, ఇవి రెండు రెండుభాగములు పొంగించిన యింగువ అర్ధభాగము, అభ్రకభస్మ మైదుభాగములు, మిరియాల చూర్ణము పదియారున్నర భాగములు ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిగా నూరి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి బాగుగా కలియనూరియుంచవలెను ఈ విధముగ సిద్ధముజేయబడినట్టిది బాలసూర్యోదయ రసమని వ్యవహరించబడును దీనిని అనుపానవిశేషములతో సేవించిన జ్వరము, శ్వాస, కాస, ఛర్ది, పాండు ప్లీహవృద్ధి, ప్రమేహము క్షయము, అర్శస్సు ఉపదంశము, యోనిదోషము, సమస్త ప్రదరములు మూత్రకృచ్ఛ్రము మున్నగు వ్యాధులెల్ల శమించును ఇందు మూలమున నెట్టి స్వరసములతోను భావన చెప్పకపోయినను హంసపాదిరసములోగాని, కలబంద రసములోగాని నూరి మాత్రలు జేసి యుపయోగించుట వైద్యక సాంప్రదాయము గలదు

(11) సూతికాభరణ రసము

శ్లో॥ స్వర్ణమభ్రం తథాగంధం వత్సనాభంచ లోహకం।
తామ్రంనాగం తథావంగం తారం వైక్రాంతపారదా॥

సమంగృహీత్వా నిర్గుండీ కారవల్లీ ద్రవైః పునః।
జంబీరస్వరసే నాథవర్షాభూ మార్కవద్రవైః॥
చిత్రకస్వరసేనాపి సురసాయా రసేనచ।
అర్కస్యచ కషాయేణ కన్యాయాస్స్వరసేనహి।
ముండ్యా స్తథాచపారాయాః లాంగల్యాఃస్వరసై స్తథా।
భావయి త్వాథ సంశోష్య కాచకుప్యాం నిధాపయేత్॥
పాచయే త్త్రిదినంసమ్యగ్ వాలుకాయంత్రతః సుధీః।
పున స్తంమర్దయేత్సమ్యక్ రసైః పూర్వోదితైః క్రమాత్॥
మేకాహి మహిషాశ్వానాం బర్హిణః కిటిదత్తయోః।
పత్తై ర్విమర్దయేద్యామం ముద్గమాత్రాంవటీంచరేత్॥
సూతికాభరణాఖ్యోయం రసో దేయో భిషగ్వరైః।
సూతికా సన్నిపాతాది దారుణేషు జ్వరేషుతు॥
దధ్యన్న మిక్షుఖండాంశ్చ దాపయే చ్ఛీతలోదకం॥

ఆం-వై-చిం

స్వర్ణభస్మ, అభ్రకభస్మ శోధితగంధకము, శోధితవత్సనాభి, లోహభస్మ, తామ్రభస్మ, నాగభస్మ, వంగభస్మ, రజతభస్మ వైక్రాంత భస్మ, శోధితపాదరసము ఇటుల వీనిని సమాంశములుగ గ్రహించి, కొంత రసగంధకములను కజ్జలిగా ఖల్వమునందు నూరవలెను. ఎమ్మట నందు మిగిలిన ద్రవ్యములను జేర్చి వావిలాకురసము చేతను, కాకరాకు రసము చేతను నిమ్మపండ్ల రసము చేతను, గలిజేరు వేళ్ల రసము చేతను, గుంటకలగరాకు రసము చేతన, చిత్రమూలకషాయము చేతను, తులసీ రసము చేతను జిల్లేడు వేళ్ల కషాయము చేతను, కలబందరసము చేతను, బోడతరపు కషాయము చేతను, చిరుబొద్ది కషాయము చేతను, పొత్తిదుంప

కషాయముచేతను ప్రత్యేకముగ మూడుదినములు చొప్పున మర్దించి, చిన్నచిన్న గుటికలుజేసి ఎండించి కాచకూపికయందుంచి వాలుకా యంత్రమున మూడుదినములు పాకముజేయవలెను పాకానంతరమున నాగభీమున గ్రహించి ఖల్వమునం దుంచి చూర్ణించవలెను. ఎమ్ముట పూర్వోక్త స్వరసకషాయములతో పూర్వోక్తవిధానముగ ఒక్కొక్కటిగా మర్దించి, ఎద్దు, పాము గున్నపోతు గుఱ్ఱము, నెమలి అడవిపంది, కోడి వీనియొక్క పిత్తకలచే ప్రత్యేకముగ నొక్కొక్కజాము చొప్పున భావనజేసి, పెసరగింజ ప్రమాణమున మాత్రలు చేయవలెను ఈ విధముగా సిద్ధముజేయబడినట్టిది సూతికాభరణ రసమని వ్యవహరింపబడును దీనిని సూతికావ్యాధులు, దారుణమైన సన్నిపాతజ్వరము వీనిలో సేవించిన వెంటనే యవి శమించును ఈ యౌషధమును సేవించునప్పుడు పెరుగు అన్నమును చెరకు ముక్కలను భుజింపవలెను శీతలోదకమును పానము చేయవలెను [ఇందు జమునకాక, పెద్దపులి మొదలగు జంతువులయొక్క పిత్తములతో గూడా చేర్చి మర్దించుట ఆంధ్రదేశమున సాంప్రదాయముగా నున్నది అం]

9-వ అధ్యాయము

ఉపరసములు *

శ్లో॥ గంధో హింగుల మభ్రతాలక శిలాః స్రోతోంజనం
టంకణం రాజావర్తకచుంబకౌచ స్ఫటికా శంఖఃఖటీ

---

* పారదేతర రసముల కిట్టి వర్గీకరణము రసరత్న సముచ్చయాది గ్రంథములందు గానుపించుచున్నది మహా రసములు—శ్లో॥ అభ్ర వైక్రాంత మాక్షీక విమలాద్రిజ

గైరికం। కాసీసం రసకం కపర్దశిఖితా బోలాశ్చ కంకుష్ఠకం సౌరాష్ట్రీచ మతా అమీ ఉపరసాః సూతస్య కించిద్గుణైః॥ తుల్యాః స్యుర్యదితే విశోధ్య విధినా సంసా

సస్యకం। చపలో రసకశ్చేతి జ్ఞాత్వాష్టౌ సంగ్రహేద్రసాన్॥ ర-ర-స —అభ్రకము, వైక్రాంతము స్వర్ణమాక్షికము, తారమాక్షికము శిలాజతు, మయూరతుత్థము చపలము, తీరతుత్థము అను నీ యెనిమిది ఖనిజములు మహారసములని గ్రహింపదగినవి ఉపరసములు—శ్లో॥ గంధాశ్మగైరికాకాసీస కాంక్షీ తాల శిలాంజనం। కంకుష్ఠం చేత్యుపరసాశ్చాష్టౌ పారదకర్మణి॥ ర-ర-స —గంధకము గైరికము, కాసీసము స్ఫటికము, తాళకము, మణిశిల అంజనము, కంకుష్ఠము అను నీ యెనిమిది ఖనిజము లుపరసములుగా గ్రహింపదగినవి

సాధారణరసములు—శ్లో॥ కంపిల్ల శ్చపరో గౌరీ పాషాణో నవసాగరః। కపర్దో వహ్నిజారశ్చ గిరిసిందూర హింగుళౌ। మృద్దారశృంగమిత్యష్టౌ సాధారణ రసాః స్మృతాః॥ రససిద్ధికరాః ప్రోక్తా నాగార్జున పురస్సరైః॥ ర-ర-స — కంపిల్లము, గౌరీపాషాణము నవసాగరము, కపర్దము, అగ్నిజారము, గిరిసిందూరము హింగుళము మృదారశృంగి అను నీ యెనిమిది ఖనిజములు సాధారణ రసములుగా గ్రహింపదగినవి ఇవి రససిద్ధిని గలిగించునవిగ నుండును

ఇటుల ఖనిజములకు వర్గీకరణము గానుపించుచున్నను

ధితాః సేవితా స్తత్తద్రోగహరానుపాన సహితై
ర్యోగై శ్చిరాయుఃప్రదాః॥ ఆ-ప్ర

గంధకము, హింగుళము, అభ్రకము, తాళకము, మనశ్శిల స్రోతోంజనము, టంకణము, రాజావర్తము చుంబకము స్ఫటికము, శంఖము, ఖటికము, గైరికము, కాసీసము, రసకము కపర్దము, సికత, బోలము, కంకుష్ఠము, సౌరాష్ట్రిమృత్తిక అనునవి యుపరసములని చెప్ప

ఇవి యెల్ల పారదసిద్ధికొరకే గ్రహింపబడినట్లుగా నా వర్గీకారులనిరూపణమునుబట్టి స్పష్టమగుచునే యున్నది మరియు, నివి యెల్ల పారదముకంటె కొంచెము తక్కువైన గుణములనే గలిగియుండునని గూడ దెలియగలదు ఇందుచేతనే పూర్వాచార్యుల మతములో పాదరస మొక్కటియే మహారసముగా నెంచబడి, మిగిలిన ఖనిజములన్నియు నుపరసములుగ, అనగా - ఆ మహారసమున కివి యనుబంధ రసములుగ గ్రహింపబడినవి ఇదియునుంగాక యీ ఖనిజములతో గావింపబడిన రసౌషధకల్పన యంతయు పారదాను బంధితముగనే యున్నదిగాని పారద భిన్నముగ నెచ్చటను గానరాదు అందుచే వీనికన్నింటికి ప్రత్యేక ప్రయోగము మృగ్యముగనే యుండును మరియు, వీనినట్లు మహారస - ఉపరస - సాధారణ రసములని యట్టి విభజనపూర్వకముగ వ్యవహరించుటకు వాని కట్టి మహత్త్వాది ధర్మములున్నట్లును, వాని నటులనే వ్యవహరింపవలసి యున్నట్లును నిరూపించుటకు దగిన ప్రమాణము లెందును గానరావు కావున పాదరసము నొక్కదానినే మహారసముగా జెప్పకొని, మిగి

బడును. వీనిని † యథోక్తవిధిని శోధించియు, భస్మరూపమును బొందించియు అనుపానభేదములతో జేర్చి సేవించినయెడల యవి తత్తద్రోగములందు పాదరసముకంటె కొంచెము తక్కువగు తత్వముఫలప్రదములగును

లిన ఖనిజముల నుపరసములుగ గ్రహించుటలో నెట్టి యుపరోధ ముండనేరదని మా యభిమతము ఇట్టి యభిమతముననే యవియెల్ల నీ యుపరస ప్రకరణమున జేర్చబడి వివరింపబడుచున్నవి అయితే, ఈ మహారసాదివర్గములందు జేర్కొనబడిన మాక్షికము, శిలాజతు తుత్థము, గిరిసిందూరము మున్నగు కొన్ని ద్రవ్యములు పూర్వాచార్యులచేత నుపరసవర్గమున గ్రహింపబడక ధాతువర్గమున నుపధాతువులుగా జేర్చబడినవి కావున నీ విధానము ననుసరించియే యవియెల్ల ధాతువర్గమున జేర్చి యీ గ్రంథమున వివరింపబడును

† ఏవంసర్వ ఉపరసాః శుద్ధాస్సన్తో మృతా అమృతావాయథావచనం యోజ్యా నాశుదా ఇతిదిక్॥ ఆ-ప్ర — ఈ సూచనబట్టి వీనిలో గొన్ని శోధితమాత్రమున ప్రయోగార్హములగుననియు, గొన్ని శోధింపబడినను భస్మీకృతములైనగాని యటుల ప్రయోగార్హతను గలిగియుండవనియును దెలియవలెను ఇట్టి వివేచనము ఇటుగావింపబడు తత్తద్వివరణములనుబట్టి గ్రహించవలెను

గంధకము

గంధకనామములు *

శ్లో॥ గంధకో గంధికశ్చైవ గంధపాషాణ ఇత్యపి।
సౌగంధికశ్చ కథితో బలి బలివసాపి చ॥ ఆ-ప్ర

గంధకము, గంధికము గంధపాషాణము, సౌగంధికము, బలి బలివస యనునవి గంధకనామములు

* గంధకనామార్థములు — శ్లో॥ క్షీరాబ్ధిమధనే చైవ తేత్ అమృతేన సహోద్ధితం। నిజగంధేన తాన్ సర్వాన్ హర్షయన్ దేవదానవాన్॥ తతో దేవగణైరుక్తం గంధకాఖ్యో భవత్వయం। బలినా సేవిత పూర్వం ప్రభూత బలహేతవే। వాసుకిం కర్షతస్తస్య దంష్ట్రాభ్యాం నిర్గతా। వసాగంధకగంధాఢ్యా తస్మాత్ నిస్సృత తనోః॥ గంధకత్వాచ సంప్రాప్త తస్మాత్ బలివసా స్మృతా। ఆ-ప్ర — పూర్వకాలము దేవదానవులు క్షీరసముద్రమును మధించినప్పుడు అందుండి యీ ద్రవ్య మమృతముతో గూడ నుత్పన్నమై స్వకీయ గంధముచే నా దేవదానవులను వ్యామోహితులనుగా జేసెను అందుచే నిది గంధకమని జెప్పబడుచున్నది అధికమైన బలసంపత్తుకై కొలుత నిది బలియను రాక్షసునిచే భుజింపబడినది యగుటచే బలియనియు వాసుకిని బలాత్కారమున లాగి చంపునప్పుడు అతని ముఖజ్వాలా స్పర్శచే యీ భుజింపబడిన గంధకము ద్రవీభూతమై యా రాక్షసుని శరీరమునుండి వసారూపమున బయటకు స్రవించినది యగుటచే బలివస యనియు జెప్పబడుచున్నది

ఈ గంధకమను ద్రవ్యము అగ్నిసంయోగముచే

ద్రవించునట్టియు మండునట్టియు స్వభావముగలది కావున గంధక మిశ్రితములైన ఔషధములను అగ్నియందు పాకము జేయునప్పు డది జ్వలింపకుండునట్లు జాగ్రత్తగలిగి యుండవలెను ఇది శ్వేతాది వర్ణభేదముచే ననేక విధములుగా నుండును అందు పసుపుపచ్చని వర్ణము గలిగినదియే విశేషముగా లభించును ఇదియు రెండు విధములుగా లభించుచున్నది అందొకటి రూక్షమైన పీత వర్ణముతోను వేరొకటి స్నిగ్ధమైన పీతవర్ణముతోను లభించును వీనిలో మొదటిది ఔషధములం దుపయోగింప నర్హముగ నుండదు ఇది సన్నముగను, లావుగను నుండు నళికలవలె నుండును రెండవది చిన్నచిన్న గడ్డల వలె నుండును ఇది చిలుకరెక్కల వర్ణమువంటి వర్ణము గలిగి ఔషధములం దుపయోగార్హమై యుండును శ్లో॥ శుకపిచ్ఛ సముచ్ఛాయో నవనీతసమప్రభః। మసృణః కఠిన స్నిగ్ధ శ్రేష్ఠో గంధక ఉచ్యతే॥ పీత శ్యామలసారాఖ్యః శ్రేష్ఠో రస రసాయనే॥ ఆ-ప్ర —మరియు, నిది నవనీతమువంటి కాంతిగలిగియుండును నునుపుగను కఠినము గను నుండును ఇట్టి గంధకమే చిలుకరెక్కల గంధక మనియు, అమలసార గంధకమనియు వ్యవహరింపబడును ఈ గంధకద్రవ్యముగూడ పాదరసమువలె సమస్త రసౌషధ నిర్మాణమునందును జేర్పదగినదిగ నుండును దీనితో పాద రసమును గలిపి నూరినచో రసమునకు కృష్ణవర్ణ మేర్పడును మరియు, నీ గంధకము, శ్లో॥ రసరాజరాగదాయీ

బీజానాం పాకజారణ సమర్థః। సూతక పక్షచ్ఛేదీ రసబంధే గంధకోఽభిహిత । ర- గ్రా —రసమునందు జీర్ణమై దానికి యెఱ్ఱని వర్ణమును గలిగించును స్వర్ణాది బీజములను రసములో జారణము చేయునప్పుడు అవి గంధకసంయోగమున చక్కగా పక్వములై రసమునందు లీనమగును రసమునకు చాపల్యగుణమును పోగొట్టి స్థిరత్వమును గలిగించును మరియు, ద్రవరూపమునుండు రసమునకు బంధనత్వమును అనగా ఘనస్వరూపమును గలిగించును ఈ గంధకము సాధారణముగ వ్యాధులందు పాదరసముతో గలిపియే ప్రయోగింపబడుచుండును కాని యక్కడక్కడ ప్రత్యేకముగ కూడ ప్రయోగింపదగినదిగనే యుండును ఈ గంధక జాతులలో "శ్వేతో-ఖటికా ప్రోక్తా లేపనే లోహ మారణే" ఆ-ప్ర —అని చెప్పబడుటచే వ్యవహారములో గ్రహింపబడుచున్న సుద్దయను ద్రవ్యమే శ్వేతగంధకమని తెలియగలదు ఇది కేవలము బహిర్లేపములకును, లోహ మారణమునకును మాత్రముపయోగింపదగినదిగా నుండును కాని, కొందఱు కర్పూర శిలాజితును శ్వేతగంధకముగా జెప్పుదురు ఈ రెంటిని నిప్పులపై కాల్చిన వాటినుండి గంధకగంధముత్పన్నమగును కావున వీనిలో నెయ్యది శ్వేత గంధకమో నిశ్చయింపవలసియున్నది రక్తవర్ణముగలగంధకము అచ్చటచ్చట గానుపించినను నయ్యది యౌషధార్థముగకు గాక వాదార్థమైయే ప్రయోగింపదగినదిగా నుండును కృష్ణవర్ణముగల గంధక మెచ్చటను గానుపించదు

గంధక శోధనవిధానము *

శ్లో॥ సాజ్యభాండే పయః క్షిప్త్వా ముఖంవస్త్రేణ బంధయేత్।
గంధకం పృష్ఠదేశేతు శ్లక్ష్ణచూర్ణితమర్పయేత్॥

---

* గంధకము శోధింపబడినంత మాత్రమున వ్యాధులం దుపయోగింపదగునట్టి ద్రవ్యముగా నుండును శుద్ధిజేయనిచో దీనినుపయోగింపరాదు శ్లో॥ అశుద్ధ గంధః కురుతేచ కుష్ఠం తాపం భ్రమం పిత్తరుజం తథైవ। రూపం సుఖం వీర్య బలం నిహన్తి తస్మాద్విశుద్ధో వినియోజనీయః॥ (ఆ-ప్ర)— శుద్ధిజేయక గంధకము నుపయోగించినయెడల నది కుష్ఠు రోగమును, శరీరతాపమును భ్రమను, పిత్తవికారములను కలిగించును అంగవైకల్యమును గలిగించును సుఖమును, వీర్యమును, బలమును బోగొట్టును అందుచే గంధకమును శుద్ధిజేసియే యుపయోగించవలెను ఈ శోధనము సామాన్యము విశిష్టము అని రెండువిధములుగా నుండును అందు పైనిజెప్పిన విధానము ననుసరించి యొకమారు శోధించుట సామాన్యశోధన మనదగును ఈ విధానము ననుసరించియే యేడుమారులు శోధనము జేసినచో నయ్యది విశిష్ట శోధన మనదగును శ్లో॥ గంధకో ద్రావితః భృంగ రసే క్షిప్తో విశుధ్యతి। సప్తధైవం భక్షణార్థం యోగార్థం సకృదేవతు॥ (ఆ-ప్ర)— ఏడుమారులు శుద్ధిజేయబడిన గంధకము ప్రత్యేక సేవనార్హతను గలిగియుండును ఒకమారు శుద్ధి జేయబడినది యోగములందు జేర్చుకొనదగియుండును

ఛాదయేత్ప్రాఘుదీర్ఘేణ ఖర్పరేణైవ గంధకం।
సంధిరోధ ప్రకర్తవ్యో భాండఖర్పరయోర్ద్వయోః॥
భాండం నిక్షిప్య భూగర్తే కించిద్రక్షే ద్బహిర్ముఖం।
జ్వాలయేత్ ఖర్పరస్యోర్ధ్వే జాతవేదం వనోపలైః॥

ఈ రెండువిధములగు శోధనములను నేఁటిక విధానముస జేయవచ్చును ఎట్లనగా — గంధకమును స్వల్పప్రమాణమున నొక యినుపగరిటెలో కరంగించి యావుపాలలోగాని భృంగరాజ స్వరసములోగాని పోసినయెడల నయ్యది శుద్ధమగును అయితే యీ విధానములో నొకప్పుడు గంధకము మండిపోవుటయు నష్టమగుటయుగూడ సంభవింపవచ్చును ఈ విధానము ఒకసారి శోధనమునకే తగుగానుండును గాని, యనేకమార్లు శోధించుటకనువుగానుండదు కావున పైని వివరించిన విధానము నా రెండువిధములగు శోధనలకు ననుసరించుట శ్రేష్ఠముగా నుండును మరియు నిట చెప్పబడిన భృంగరాజ స్వరసము పాలు అనునవియే గాకుండ మరికొన్ని ద్రవములలోగూడ గల్లు శోధించుట కలదు పైనిచెప్పిన ద్రవములతోగాక కుబందరసము, ముగలిచన్నల రసము అడ్డసరపాకుల రసము పల్లగలిజేరు వెల్ల స్వరసము వాకుడుకాయల రసము నేయి కేనె అనువానిని గ్రహించి వీనితో ప్రత్యేకముగ కొన్ని మార్లు శోధించినచో నయ్యది సేవించుట కుత్తమమైనదని వ్యవహారముగలదు [మేము గంధకమును మజ్జిగతో శుద్ధిజేయుచున్నాము బంగారుపూసలవలె అగుగున

తతః క్షీరే ద్రుతం గంధం శీతం ధౌతం జలేనతు।
వస్త్రఘృష్టం నిర్జలంతు శుద్ధం యోగేషు యోజయేత్॥
ఆ-ప్ర

దిగుచున్నది ఆ-ల]—ఇట్టుల గంధకమును శోధించినను దానిని సేవించుటకు ముందుగా దాని గంధమునకు వినాశమును గలిగింపవలెనని జెప్పబడియున్నది శ్లో॥ విచూర్ణ్య గంధకం క్షీరే ఘృతభావా పథింపచేత్। తత స్తాం ద్రవ రసం పుష్కర్దత్త వ్యపచేచ్ఛనైః॥ పశ్చాచ్చ పాతయేత్ క్వాథే జలే త్రైఫలసంభవే। జాయతే గంధకో గంధం నిజం నాస్తి సంశయః॥ (ఆ-ప్ర)—శుద్ధిజేయబడిన గంధకమును మెత్తగా మార్జించి యొక ఇనుపబాణలియందుంచి యందు ఆవు పాలను గోసి కలియబెట్టుచు నది యిరిగి ఘనీభవించువరకు సన్నని యగ్నిజ్వాలతో పాకముజేయవలెను పిమ్మట దీనిని పై విధముగనే ద్రాద్దుతియగు ఇప్పువ్వ మొక్కల స్వరసము నందుంచి గట్టిపడునగకు పాకముజేసి వెంటనే త్రిఫలాకషాయములోనికి జాలనము చేయవలెను అగి శాగుగ గడ్డకట్టి శీతలమైయున్నప్పుడు కషాయమునుండి గ్రహించి యారబెట్టవలెను ఇట్టుల జేసిన గంధకము దుర్గంధమును విడచి పెట్టును ఇట్టిదానిని మాత్రా పరిమితి ననుసరించి యనుపానవిశేషములతో యుక్తయోగముగ సేవించిన ఆ తద్వ్యాధులను శమింపజేయును గంధకసేవనకు శోధనము మాత్రమే చెప్పబడినది గాని భస్మవిధానము చెప్పబడలేదు కాని కొందరు దీనికి భస్మత్వమును గూడ కల్పించుచున్నారు

విశాలమైన ముఖముగలిగి హ్రస్వముగ నుండునట్టియు ఘృతముచే బూయబడినట్టియు యొక భాండమును గ్రహించి దీనిని కందరు

అది యెట్లన—శోధనవిభాగములో జెప్పబడిన యే క్రమము నందైన గంధకమును కరగించి యొకేయొక గడ్డవలె నగునట్లు ఢాలనము జేయువలెను. ఒక భాండమునందు సగము వరకు అర్జునక్షారమును పూరించి, దానిపై యీ గంధకపు గడ్డనుంచి, తిరిగి భాండకంఠమువరకు అర్జునక్షారమును పూరించి, యీ భాండముఖమును నొక శరావముచే గప్పి దృఢముగ సంధిలేపనము జేసి యెండించవలెను. పిమ్మట నీ భాండమును పొయ్యిపైనుంచి యీ భాండోపరిస్థశరావము వెచ్చబడువరకు సన్నని జ్వాలతో పాకము జేయవలెను. స్వాంగశీతలమున నా యర్జునక్షారమధ్యమున స్వచ్ఛమైన శ్వేతవర్ణముతో నుండిన గంధకము యొక్క గడ్డను గ్రహించి, దీనిని తెల్లని గాకు (మార్జారమోహిని) కల్కముయొక్క మధ్యనుంచి దళసరిగ మృల్లేపిత వస్త్ర ఖండములతో చుట్టి బాగుగా నెండించవలెను. శుష్కమైన యీ గోళమును యేబదియెడకల మధ్యనుంచి పుటపాకము జేయవలెను. స్వాంగశీతలమున మృదువుగను గంధక గంధ రహితముగను నుండు ఆ గంధకభస్మము గ్రహించవలెను. ఇటుల సిద్ధము జేయబడిన గంధకభస్మము అయిదు యవల ప్రమాణముగ తేనెతో సేవించిన మదుమేహము శమించును. ఈ పై విధానము ననుసరించి గంధకభస్మము నేను సిద్ధము చేసితిని. ఈ భస్మ స్వచ్ఛమై తెల్లని వర్ణముగలిగి యుండెను.

నరకు భూమియందు పాతి యా భాండమున సగమువరకు ఆవుపాలను బోసియుంచవలెను. పిమ్మట దీనిముఖముపై నొక పరిశుద్ధమైన వస్త్రఖండమును గప్పి మధ్యభాగమున కొంచెము పల్లముగ నుండునట్లు వస్త్రఖండము నమర్చి, యది భాండకంఠమున దృఢముగ నంటియుండునట్లు సూత్రముచే నా వస్త్రఖండముయొక్క యంచులపైనుండి భాండకంఠము చుట్టును బిగువుగ జుట్టి ముడివేయవలెను. పిమ్మట నా వస్త్రఖండముపై మెత్తగ చూర్ణింపబడి నూటయిరువది తులముల బరువుగల గంధకమునుంచి, యా భాండవక్త్రము నొక విశాలమైన శరావముచే గప్పవలెను. పిమ్మట నీశరావముయొక్క ఊర్ధ్వభాగమున నొక్కొక్కటి సుమారు పదిరెండుతులముల బరువుగల యిరువది పిడకలను జేర్చి యగ్నిని జ్వలింపజేయవలెను. ఇటుల జేసిన యిద్యది గార్హ్యపుటము జెప్పబడును. ఈ పుటపాకమువలన గంధకము ద్రవరూపమును దాల్చి, యా వస్త్రమునుండి క్రిందికి జారి యధస్థమైన క్షీరమున చిన్నచిన్న బిందువుల రూపమున పడును. ఈ బిందువులు అందలి శీతలస్పర్శచే తిరిగి ఘనీభవించి చిన్నచిన్న గుళికల రూపమును బొంది యవై యా క్షీరమునందు మునిగియుండును. స్వాంగశీతలమున నా భాండమునందు పరిశుద్ధమై యున్నట్టి యా గంధకమును దీసికొని దానిని శీతలజలముచే కడిగి యారబెట్టవలెను. ఇది గంధక శోధనవిధానము.

శోధిత గంధక గుణములు

శ్లో॥ గంధకః కటుకస్తిక్తః వీర్యోష్ణస్తువరః సరః।
పిత్తలః కటుకః పాకే కండూవీసర్పజంతుజిత్॥
హన్తి కుష్ఠం క్షయం ప్లీహ కఫవాతారసాయనః॥

ఆ-ప్ర

గంధకము, కటుతిక్తకషాయరసములను, సరగుణమును, ఉష్ణవీర్యమును కటువిపాకమును గలిగియుండును. పిత్తమును వృద్ధిజేయును

మిగుల రసాయనమగును కఫవాతములను శమింపజేయును కండూతిని, విసర్పమును, కృములను, కుష్ఠమును, క్షయమును ప్లీహవృద్ధిని పోగొట్టును

గంధక తైలవిధానము

శ్లో॥ ఆవర్త్యమానే పయసి దద్యా ద్గంధకజం రజః।
తజ్జాతదధిజం సర్పిర్గంధ తైలం నియచ్ఛతి॥
గంధతైలం గలత్కుష్ఠంహన్తి లేప చ్ఛ భక్షణాత్॥

ఆ-ప్ర

పాలు కాగుచున్నప్పుడు అందు మెత్తగ చూర్ణము చేయబడిన గంధకచూర్ణమును కొద్దిగ చేర్చి, యీ పాలు బాగుగా కాగినయెడల తోడుబెట్టవలెను ఇది దధిగ పరిణమించిన యెడల దీనినుండి వెన్నను గ్రహించి దీనిని కాచగా లభించిన ఘృతమే గంధకతైల మనబడును ఈ తైలమును మాత్రాయుక్తముగ భక్షించినను, పైకి లేపనము చేసి కొనినను గలత్కుష్ఠము నశించును *

గంధక సేవనా ప్రకారములు †

శ్లో॥ మూర్ఛకృత్య పలానిపంచ నితరాం గంధాశ్మనోయత్నతః
తచ్చూర్ణం త్రిగుణేతు మార్కవరసే ఛాయావిశుష్కీ-

---

* [ఇట 1 శేరు పాలకు 2½ తులముల గంధకచూర్ణమును జేర్చి, తైలమును పై విధముగా సిద్ధము జేసి యుపయోగించినాము ఆ-ల]

† గంధక కల్పన లనేకముగా జెప్పబడినవి కాని యిట నైదుకల్పనలు మాత్రము దిఙ్మాత్రముగ వివరింపబడును

కృతం। యత్స్యాచ్చూర్ణసుధాభయా మధుఘృతం ప్రత్యేకమేషాం పలం వృద్ధో యౌవనమేతి మాసయుగలం ఖాదన్నరః ప్రత్యహం॥ అ-ప్ర

(1) పూర్వోక్తవిధానమున శుద్ధిజేయబడిన గంధకమును మెత్తగా నూర్ణించి, యందుండి యైదుపలముల పరిమితిగల చూర్ణమును గ్రహించి దీనిని పదునైదుపలముల భృంగరాజస్వరసమునందు బాగుగా కలియగలిపి ఛాయాశుష్కము చేయవలెను. పిమ్మట హారీతకీచూర్ణము, మధు, ఘృతము అను నీ ద్రవ్యముల నొక్కొక్కపలము చొప్పున పై గంధకచూర్ణముతో గలిపి యొక గాజుపాత్రయందు భద్రపరచవలెను. దీనిని ప్రతిదినము యథోక్తప్రమాణమున రెండుమాసములు సేవించినయెడల మిగుల రసాయనమగును

శ్లో॥ యో వాప్యుగ్రమతిః సుమూర్ఛిత మిదం గంధాశ్మకృష్ణాసమం పథ్యాతుల్యమపి ప్రపూజితగురుః స్యాత్ దేవపూజారతః। ఆహారాదిషు యంత్రణాది రహితః స్యాత్పుష్టివీర్యాధికః ప్రోత్ఫుల్లాంబుజ నేత్రయుగ్మ విలసచ్చామీకరాభాసురః॥ అ-ప్ర

(2) పూర్వోక్తవిధానమున శుద్ధిజేయబడిన గంధకచూర్ణము, పిప్పలీచూర్ణము, హారీతకీచూర్ణము వీనిని సమాంశములుగా గలిపి మాత్రాయుక్తముగ సేవించిన ధాతువులకు పుష్టియు అధికవీర్యమును గలుగును నేత్రములకు స్వచ్ఛమైన దృష్టియు, ముఖమునకు కాంతియు గూడ కలుగను. ఇందు ఆహారాదులకు నియమములేదు

శ్లో॥ కలాంశ వ్యోషసంయుక్తం శుద్ధగంధం విమూర్ఛితం। అరత్నిమాత్రేవ సేవ్యో తద్విప్రకీర్యవి వేష్టయేత్॥

సూత్రేణ వేష్టయిత్వాథ యామం తైలే నిమజ్జయేత్।
ధృత్వా సందంశతో వర్తిం మధ్యే ప్రజ్వాలయేచ్ఛతాం॥
ద్రుతో నిపతితో గంధో బిందుశః కాచభాజనే।
తాం ద్రుతిం ప్రక్షిపేత్పత్రే నాగవల్ల్యా స్త్రిబిందుకాం॥
వల్లేన ప్రమితం శుద్ధం సూతేంద్రంచ విమర్దయేత్।
అంగుల్యాచ సపత్రాం తాం ద్రుతిం సూతంచ భక్షయేత్॥ కరోతి దీపనం తీవ్రం క్షయం పాండుంచ నాశయేత్। కాసం శ్వాసంచ శూలార్తిం గ్రహణీ మపి దుర్ధరాం॥ ఆమం వినాశయత్యాశు లఘుత్వం ప్రకరోతిచ। ఆ-ప్ర

(3) పూర్వోక్తవిధానమున శుద్ధిజేయబడిన గంధకమును చూర్ణించి, దీనికి పదియారవభాగము త్రికటుచూర్ణమును కలిపి, దీని నంతయు నొక పదిరెండంగుళముల చదరముగల పరిశుద్ధమైన వస్త్రఖండముపై పరచి వత్తివలె చుట్టి సన్నని దారముతో చుట్టి గట్టవలెను. ఇప్పుడట్టి వత్తిని తిలతైలమునందొక గంట మునగబెట్టి సందంశయంత్రముతో వత్తియొక్క మధ్యభాగమును బట్టుకొని దీని రెండుకొనలయందును అగ్నిని జ్వలింపజేయవలెను. దీని క్రిందిభాగమున నొక విశాలమైన గాజుపాత్ర నుంచినచో దానిలో స్రవించునట్టి వత్తినుండి గంధకము ద్రవరూపమున నా పాత్రలోనికి బడును. అట్టి గంధక ద్రవమునుండి మూడుబిందువుల నొక తమలపాకుపైనుంచి అందు మూడుగురుగింజల పరిమితిగల శోధితరసమును జేర్చి యది యా ద్రవరూప గంధకముతో కలియునట్లు వ్రేలితో మర్దవలెను. ఇప్పుడట నా తమలపాకు నాకులనే నమలి భక్షింపవలెను. ఇట్టి గంధకసేవనవలన జాఠరాగ్ని మిక్కిలి వృద్ధిపొందును. క్షయరోగము పాండువు కాస, శ్వాస, శూల,

గ్రహణి మొదలగు నీ వ్యాధులు శమించును తమదోషము శమించును శరీరమునకు లఘుత్వ మేర్పడును*

శ్లో॥ శుద్ధోబలిర్గోపయసా త్రివారం తతశ్చతుర్జాత గుడూచి
కాద్భిః। పథ్యాక్షధాత్ర్యేషధ భృంగనిరై ర్భావ్యోష్ట
ష్టవారం పృథగార్ద్రికేణ॥ సిద్ధేసితాం నూజయ తుల్య
భాగం రసాయనం గంధక సంజ్ఞితంస్యాత్। ధాతు
క్షయం మేహగణాగ్ని మాంద్యం శూలంతథా కోష్ఠ
గతాంశ్చ రోగాన్॥ కుష్ఠా న్యథా ష్టాదశరోగసంఘాన్
నివారయత్యేవచ రాజరోగం। కర్షోన్మితే సేవిత ఏతి
సుర్యో వీర్యంచ పుష్టం బలమగ్ని దీప్తిం॥ ఆ-ప్ర

(1) పూర్వోక్తవిధానమున శుద్ధిజేయబడిన గంధకమును ఆవు పాలతో మూడుమారులు భావనజేయవలెను ఎమ్మట చాతుర్జాతక కషాయము, గుడూచీ స్వరసము, హరీతకీ కషాయము, విభీతకీ కషాయము, ఆమలకీ కషాయము, భృంగరాజ స్వరసము, ఆర్ద్రక స్వరసము అనువానితో ప్రత్యేకముగ ఎనిమిది పర్యాయములు చొప్పున భావన జేయవలెను ఎమ్మట నిటుల సిద్ధమైన గంధకమునకు సమాంశముగ చక్కెరను గలిపి మెత్తగా నూర్దించవలెను ఇటుల జేయబడినది గంధకరసాయన మనబడును ఈ రసాయనమున మాత్రాపరిమితి

---

* [స్వానుభవము—శోధితగంధకము 10 తులములు, మిరియాల చూర్ణము 2½ తులములు, త్రిఫలా చూర్ణము 1½ తులములు ఇటుల కలిపి ఖల్వమునందు చక్కెరపై విధముగా తైలమును గ్రహించుచున్నాము ఆ-ల]

ననుసరించి పథ్యయోగమున సేవించినయెడల ధాతుగత క్షయము, ప్రమేహము అగ్నిమాంద్యము, శూల కోష్ఠగతవ్యాధులు, అష్టాదశ కుష్ఠములు, రాజయక్ష్మ అను నీవ్యాధుల శమించును ఆరోగ్యవంతుడగు ను. ఈ రసాయనమున శాస్త్రోక్తమాత్రా పరిమితిని రెండు క్రమముగ భుజించునప్పటికి అధికమైన వీర్యమును ధాతుపుష్టిని, బలమును, జఠరాగ్ని దీప్తిని గలవాడగును

శ్లో॥ వాతారితైలసంయుక్త త్రిఫలాక్వాథకేనతు। గంధకో రససంయుక్తో జరవ్యాధి వినాశన ॥ మాసమాత్ర ప్రయోగేణ శ్వాసకాస్యమితిద్ధునాత్। అర్శోభగంద రశ్చైవ తథాశ్లేష్మసముద్భవా ॥ నశ్యంతివ్యాధయ స్సర్వే మాసే నైకేన గంధకాత్। షణ్మాసస్య ప్రయోగేణ దేవతుల్యో భవేన్నర। హంసవర్ణాశ్చయే కేశాః పలితశ్చైవ ప్రలంబనీ నిలాదన్తా మందదృష్టిర్బల శుక్రాదిసంక్షయ ॥ నిర్జిత్య యౌవనంయాతి భ్రమర ఇవమూర్ధజాః। దివ్యదృష్టిర్మహాప్రాజ్ఞో వరాహా ఇవ కర్ణయోః॥ చక్షుషా తార్క్ష్యతుల్యోఽసౌ బలేన బల విక్రమః। దృఢదన్తో వజ్రకాయో ద్వితీయ ఇవశంకరః॥ తస్య మూత్రపురీషేణ శుల్బంభవతి కాంచనం। ఆ-ప్ర

(5) యోగోక్త విధానమున శుద్ధిజేయబడిన గంధకమును శుద్ధ పారదమును సమాంశములుగ కలిపి మెత్తగానూరి యందు త్రిఫలా చూర్ణమును, శుద్ధగుగ్గులు చూర్ణమును గంధకమునకు సమముగ జేర్చి యేరండతైలమున తగుమాత్రము కలిపి మెత్తగ నన్నిటని కలియగలిపి లేహ్యముపగా నూరవలెను దీనిని మాత్రాపరిమితిని ప్రతిదినము

సేవించవలెను ఇట్లు ఒక మాసము సేవించినయెడల అర్శస్సు, భగందరము కఫజవ్యాధులు ఇవి శమించును ఆరుమాసములు సేవించినయెడల విపర్యత్యము సంభవించును అనగా - నెరసిన కేశములకు భ్రమరకులవంటి వర్ణముగలుగును శరీరముపై నేర్పడు లంబమానము లగు ముడతలు నశించి శరీరమునకు దృఢత్వ మేర్పడును దృష్టిమాంద్యము నశించి గ్రద్దపక్షిదృష్టితో సమానమైన దృష్టి యేర్పడును అధికమైన బలము, ధాతువృద్ధి వరాహమువంటి శ్రవణశక్తియు నేర్పడును దన్తదార్ఢ్యము ఈశ్వరునివంటి తేజస్సును సంభవించును ఈ గంధక రసాయనమును సేవించినట్టి పురుషుని యొక్క మూత్రపురీషముల స్పర్శచే తామ్రము బంగారమగును

గంధక సేవనయందు పథ్యవిధానము

శ్లో॥ వమనైః రేచనైః పూర్వం దేహశుద్ధిం సమాచరేత్।
జాంగలాని తు మాంసాని ఛాగలాని ప్రయోజయేత్॥

ఆ-ప్ర

గంధకమును సేవించునప్పుడు తొలుత వమనవిరేచన కర్మలచే శోధనము జేసుకొనవలెను ఈ సేవా కాలమున జాంగలమాంసమును, మేకమాంసము (లేక) గొఱ్ఱె మాంసరసములను ఆహారమునందు చేర్చుకొని భుజించవలెను

గంధక సేవనయందపథ్యము

శ్లో॥ లవణామ్లాని శాకాని ద్విదలాని తథైవచ।
స్త్రీయశ్చారోహణం యానం సదా చైతానివర్జయేత్ ॥

ఆ-ప్ర

గంధకమును సేవించునప్పుడు లవణరసమును, ఆమ్లరసమును, అను కూరలను, పప్పులను, మైథునమును, అశ్వాది యానమును అపథ్యములుగా విడువవలెను

హింగుళము

హింగుళనామములు *

శ్లో॥ హింగుళం దరదం మ్లేచ్ఛం హింగుళశ్చూర్ణపారదం ।
సురంగం రసగర్భంచ బర్బరం రక్తమప్యథ॥ ఆ-ప్ర

---

* హింగుళ నామార్థములు—దరదం - దరదదేశమున నుత్పన్నమగునది మ్లేచ్ఛం - మ్లేచ్ఛదేశమున నుత్పన్నమగునది చూర్ణపారదం - చూర్ణరూపమునందు పాదరసమని వ్యవహరింపబడునది సురంగం రక్తం - మిక్కిలి ఎఱ్ఱని వర్ణముగలిగి యుండునది రసగర్భము - పాదరసమును తనగర్భమునం దిముడ్చుకొని యుండునది

హింగుళ భేదములు—ఇది సహజము కృత్రిమము అని రెండువిధములుగా నుండును అందు సహజము, ''దరద స్త్రివిధః ప్రోక్తః చర్మారః శుకతుండకః । హంసపాద స్తృతీయస్స్యా ద్గుణావా నుత్తరోత్తరః॥ చర్మారః శుక్లవర్ణః స్యాత్సపీతః శుకతుండకః । జపాకుసుమసంకాశో హంసపాదో మహోత్తమః॥'' (ఆ-ప్ర)—చర్మారము, శుకతుండకము, హంసపాదము అని మూడు విధములుగా

హింగుళము, దరదము, మ్లేచ్ఛము, చూర్ణపారదము, సురంగము, రసగర్భము, బర్బరము రక్తము అనునవి హింగుళనామములు

లభ్యమగును. అందు చర్మారహింగుళము శ్వేతవర్ణమును, శుకతుండక హింగుళము పీతవర్ణమును, హంసపాద హింగుళము మందారపుష్పముతో సమమైన యెఱ్ఱని వర్ణమును కలిగియుండును. వీనిలో హంసపాదహింగుళమే మిక్కిలి శ్రేష్ఠమైనది. దీనినే గ్రహించి యోగములందు జర్చుకొనవలెను. హింగుళము పై విధముగ పాదరసపు గనుల సమీపముననే లభించును. అందుచేతనే యిది చూర్ణపారదము రసగర్భము అనెడి నామములతో వ్యవహరింపబడుచున్నది. కృత్రిమ హింగుళము రసగంధకాది సంయోగముచే సిద్ధముజేయబడినట్టిది—"అశుద్ధపారదం భాగం చతుర్భాగంచ గంధకం। ఉభౌ కృత్వా లోహపాత్రే క్షణం మృద్వగ్నినా పచేత్॥ తస్మిన్ మనశ్శిలా చూర్ణం పారదాద్దశమాంశకం। క్షిప్త్వా చాల్యమయోదర్వ్యా ద్రవతాత్యక్తం సుశీతలం॥ తతస్తు ఖండశః కృత్వా కాచకూప్యాం నిరుధ్య చ। వాలుకాయంత్ర గర్భేతు దినం మృద్వగ్నినా పచేత్॥ క్రమవృద్ధాగ్నినా పశ్చాత్ పచేద్దివస పంచకం। సప్తాహాత్తు సముద్ధృత్య హింగులః స్యాన్మనోహరః॥" ఆ-ప్ర —శుద్ధి జేయబడని పాదరసము ఒక భాగము, శుద్ధిజేయబడని గంధకము నాలుగు భాగములు ఇటుల రెంటింటిని కజ్జలిజేసి యీ కజ్జలిని యొక యినుపకాణలియందుంచి కొంచెము కాలము మృద్వగ్నితో పాకము జేయవలెను. అనగా

గంధకము కరగి రసముతో బాగుగా సమ్మిశ్రితమగు వరకు పాకము జేయవలెనని యర్థము పిమ్మట నందు పాదరసములో బదియవవంతుండునట్లు శుద్ధిజేయబడని మనశ్శిలా చూర్ణమును జేర్చి యినుపగరిటతో పై ద్రవ్యములందు దీనిని కలియునట్లు కలిపి యీ బాణలిని క్రిందకుదించి చల్లార బెట్టవలెను పిమ్మట నా ద్రవ్యపిష్టమును చిన్న చిన్న ముక్కలుగా నగునట్లు నలియగొట్టి వీనిని కాచకూపికలో పూరించి, మృల్లేపిత వస్త్రఖండములచే కవచమిచ్చి యెండించవలెను తరువాత నీ కూపికను వాలుకాయంత్రమునం దమర్చి యొక దినము మందాగ్నిచేతను, నైదుదినములు మధ్యమ గాఢాగ్నులచేతను పాకముజేసి యేడవ దినమున అనగా స్వాంగశీతలమున నా కూపికయందు గడ్డగా సిద్ధమైన హింగుళమును గ్రహించవలెను ఇదియె కృత్రిమ హింగుళమని చెప్పబడుచున్నది ఇది కూడ సహజ హింగుళముతో పాటు బజారులో లభించును దీనినిగూడ యథావిధిగ శుద్ధిజేసుకొని యుపయోగించుకొనవలెను కాని సహజమైనదియే శ్రేష్ఠము కేవలము శుద్ధిజేయబడి యుపయోగింపబడు ఖనిజములలో నింగిలీకము గూడ జేరియున్నది అనగా—ఇంగిలీకమునకు, "హింగులస్య శోధనమేవదృష్టం రసగ్రంథేషు నాన్యక్రియాంతర మితిదిక్॥" ఆ-ప్ర—అని చెప్పియుండుటవల్ల శోధనమేగాని భస్మవిధానము లేదని తెలియవలెను

హింగుళ శోధనవిధానము

శ్లో॥ మేషీ క్షీరేణ దరద మమ్లవర్గైశ్చ భావితం।
సప్తవారం ప్రయత్నేన శుద్ధిమాయాతి నిశ్చితం॥

ఆ-ప్ర

గొఱ్ఱెపాలతోను, ఆమ్లవర్గ రసములతోను ప్రత్యేక ప్రత్యేకముగ నేడుమారులు భావన జేసిన హింగుళము పరిశుద్ధమగును. అనగా ఇంగిలీకమును ఖల్వమునందు మెత్తగా చూర్ణించి యాచూర్ణము మునుగునంత గొఱ్ఱెపాలను బోసి యొకరోజు బాగుగా మర్దించి, యెండలో నెండించవలెను. ఇటుల నేడుమారులు జేసి పిమ్మట నమ్లవర్గ ద్రవ్యములలో నొక్కొక్క ద్రవ్యముయొక్క రసములో పైవిధముగ నేడేసిమారులు భావన శోషణములను జేయవలెను. ఈ విధముగ జేసిన యది పరిశుద్ధమై యౌషధ యోగములందు జేర్చుకొనుటకు అర్హమగునని తెలియవలెను *

---

* స్వానుభూత సాంప్రదాయములు—(1) ఇంగిలీకమును మెత్తగా చూర్ణించి జంబీర రసముతో మూడుదినములు మర్దించి యెండలో బాగుగా నెండించిన శుద్ధియగును. ఈ విధముగ శుద్ధిజేయబడిన దానిని గూడ యోగములందు జేర్చుకొనవచ్చును. (2) ఇంగిలీకపు గడ్డను ఒక గాజుపాత్రయందుంచి యది మునుగునంత స్తన్యమునందు బోసి యా పాత్రను ప్రతిదినము ఎండలో నుంచవలెను. ఇటుల న స్తన్యము శోషించువరకు నుంచవలెను. ఈ విధముగ నేడుమారులు గాని, యిరువది యొకమారులుగాని చేయవలెను. ఇందు మొదటబోసిన

శోధితహింగుల గుణములు *

శ్లో॥ తిక్తం కషాయం కటుహింగులంస్యా న్నేత్రామయఘ్నం కఫపిత్తహారి। హృల్లాస కుష్ఠజ్వర కామలాంశ్చ ప్లీహామ వాతౌ చ గరం నిహన్తి॥ ఆ-ప్ర

యథావిధిగ శోధింపబడిన యింగిలీకము తిక్తకషాయ కటురసములను గలిగియుండును కఫపిత్తములను శమింపజేయును నేత్రవ్యాధు

త్త్వ మిగిరిపోగనే గిరిగి స్తన్యమును చేర్చుచుండవలెనని తెలియవలెను ఇటుల స్తన్యముతో భావన జేసినచో నయ్యది పరిశుద్ధమగును ఈ విధముగ శుద్ధిజేయబడిన హింగుళము పిత్తజ్వరములందును పిత్తవికారములందును నుపయోగింపదగియుండును (3) ఇంగిలీకపు గడ్డను ఒక శరావమునందుంచి దానిని భల్లాతకబీజములచే గప్పి యందు అగ్నిని ప్రజ్వలింపజేయవలెను భల్లాతకబీజము లన్నియు దగ్ధమైన పిమ్మట నా యింగిలీకపు గడ్డను అందుండి గ్రహించవలెను ఇటుల శుద్ధిజేయబడిన యింగిలీకము ఫిరంగవ్యాధులం దుపయోగింపదగి యుండును

* ఇంగిలీకమును యథావిధిగ శుద్ధిజేయక యుపయోగించినచో "అశుద్ధో దరదః కుర్యా దాంధ్యం క్షైణ్యం క్లమం భ్రమం। మోహం మేహంచ సంశోధ్య స్తస్మాద్వైద్యైస్తు హింగుళః"। (ఆ-ప్ర)—అంధత్వమును, బలక్షైణ్యమును బడలికను భ్రమను, మూర్ఛను, ప్రమేహమును గలిగించును. కావున హింగుళమును యథోక్తవిధానమున శోధించియే యుపయోగించవలెను

లను, హృల్లాసమును, కుష్ఠమును జ్వరమును, కౌబిలావ్యాధిని, ప్లీహ వృద్ధిని, ఆనాహాతమును కృత్రిమవిషమును పోగొట్టును

హింగుల యోగములు *

(1) ఆనందభైరవి

శ్లో॥ హింగులంచ విషం వ్యోషం మరిచం టంకణంకణాః।
మాతులుంగరసైః మర్ద్యం రస మానందభైరవం।
కాసశ్వాస క్షయే గుల్మే ప్రమేహే విషమజ్వరే।
తృష్ణాయాం గ్రహణీరోగే వ్యజీర్ణే సన్నిపాతకే॥
గుంజైకంతు ప్రదాతవ్యం రసానందభైరవం॥

బ-రా

---

* హింగుళముయొక్క ప్రయోగము రసౌషధము లందు రెండువిధములుగా నున్నది. అందు కేవలము శోధిత హింగుళమునే యోగములందు జేర్చుట యొకటియు, రెండవది శోధితహింగుళమునుండి పాదరసమును గ్రహించి, దానిని యోగములందు జేర్చుటయు నని తెలియనగును. హింగుళమునుండి రసమును గ్రహించు విధానమును గంధకజారణప్రసంగమున రసప్రకరణమునందు వివరింపబడి యున్నది. కావున హింగుళరసాకర్షణము నందుండి తెలియ నగును. ఇట మొదటి పద్ధతి ననుసరించి హింగుళమిశ్రితము లగు రసౌషధయోగములు, వీని నిర్మాణవిధానములును ఆతురుల సుఖబోధకై దిఙ్మాత్రముగ వివరింపబడుచున్నవి

పూర్వోక్త విధానమున శుద్ధిజేయబడిన యింగిలీకము, శుద్ధిజేయబడిన వత్సనాభి, త్రికటుకములు (ప్రత్యేకముగ), మిరియాలు, శుద్ధిజేయబడిన తాలిగాగము, ఎప్పళ్లు వీనిని సమభాగములుగా గ్రహించవలెను అందు ఇంగిలీకమును మొదట ఖల్వమునందుంచి మాదీఫలరసముతో జక్కగా మర్దించవలెను (ఇట జంబీరస్వరసముతో మర్దించుట సాంప్రదాయము) ఎమ్మట మిగిలిన ద్రవ్యములను మెత్తగా చూర్ణించి యందు జేర్చి పైరసముతోనే మాత్రాపాకము వచ్చువరకు మర్దించి గుంజాప్రమాణమున మాత్రలు జేసి ఛాయాశుష్కము గావించి భద్రపరుచవలెను ఇట్లుల సిద్ధముజేయబడినది ఆనందభైరవ యని చెప్పబడును ఇది యుక్తప్రమాణమున సేవింపబడినయెడల కాసను శ్వాసము, క్షయ, గుల్మము, ప్రమేహము, విషమజ్వరము, తృష్ణ, గ్రహణి, అజీర్ణము, సన్నిపాతజ్వరము అను నీ వ్యాధులను శమింపజేయును

(2) హింగుళేశ్వర రసము

శ్లో॥ తుల్యాంశంమర్దయేత్ ఖల్వే స్పలీం హింగుళం విషం।
గుంజార్థం మధునాదేయం వాతజ్వరనివృత్తయే॥

భై-ర

యథోక్త విధానమున శుద్ధిజేయబడిన హింగుళ చూర్ణమును, శోధితవత్సనాభి చూర్ణమును, ఎప్పళ్లి చూర్ణమును సమభాగములుగ గ్రహించి, యందు హింగుళచూర్ణమును ఖల్వమునందుంచి హంసోదకముతో నూరవలెను ఎమ్మట మిగిలిన రెండుద్రవ్యముల చూర్ణములను జేర్చి పూర్వమువలెనే హంసోదకములో మాత్రాపాకము వచ్చువరకు మర్దించి యర్ధగుంజాప్రమాణమున మాత్రలనజేసి ఛాయాశుష్కము జేయవలెను ఇట్లుల సిద్ధముజేయబడినది హింగుళేశ్వరరసమని వ్యవహ

శించబడును దీనిని తేనెతో జేర్చి సేవించినయెడల వాతజ్వరము శమించును

(3) మృత్యుంజయ రసము

శ్లో॥ విషస్యైక స్తథాభాగో మరిచం పిప్పలీకణాః। గంధకస్య తథాభాగో భాగస్స్యాత్ టంకణస్యవై। సర్వత్ర సమ భాగస్స్యా చ్ఛుద్ధ హింగుళకస్యతు। జంబీరేణవిమర్ద్యాథ ముద్గమాత్ర ంవటీంచ రేత్। మధునాసహసంప్రోక్తం సర్వజ్వరనివ్రుతయే। దధ్యోదకానుపానేన వాతజ్వర నిబర్హణః॥ ఆర్ద్రికస్వరసై పానం దారుణే సన్నిపాతకే। జంబీరరసయోగేన అజీర్ణ జ్వరనాశన॥ అజాజీగుడ సంయుక్తో విషమజ్వరనాశనః। అయంమృత్యుంజయో నామ రసః సర్వజ్వరాపహా॥ అనుపానప్రభేదేన నిహన్తి సకలాన్ గదాన్॥ భై-ర

శోధితవత్సనాభి యొకభాగము, మిరియాలు ఒకభాగము, పిప్పళ్లు ఒకభాగము, శోధితగంధక మొకభాగము, శోధితటంకణ మొకభాగము, శోధితహింగుళము * అన్నింటి మొత్తమునకు సమభాగము (అనగా నైదుభాగములు) ఇటుల గ్రహించి, అందు హింగుళమును తొలుత జంబీరరసముతో నూరి పిమ్మట గంధకమును చేర్చి యీ రెండు చక్కగా కలియువరకు పైరసముతోనే నూరవలెను అటుపిమ్మట

* [ఇచ్చట ఇంగిలీకమునకు బదులుగా పాదరసమును మే ముపయోగించుచున్నాము అల్లపురసముతో మర్దించు చున్నాము ఆ-ల]

మిగిలిన ద్రవ్యముల చూర్ణములను జేర్చి మాత్రాపాకము వచ్చువరకు శారసముతోనే నూరి ముద్గప్రమాణమున మాత్రలుజేసి ఛాయా శుష్కము జేయవలెను. ఇటుల సిద్ధము జేయబడినది మృత్యుంజయరసమని వ్యవహరింపబడును. దీనిని తేనెతో జేర్చి సేవించిన సర్వజ్వరములు శమించును. పెరుగుమీది తేటతో వాతజ్వరము, అల్లపురసముతో దారుణమైన సన్నిపాతజ్వరము, జంబీరస్వరసముతో నజీర్ణముచే గలిగిన జ్వరము, తెల్లజీలకర్ర, బెల్లము వీనితో విషమజ్వరమును ఇటుల ననుపాన భేదములతో నీయౌషధమును సేవించిన యీ జ్వరములెల్ల శమించును.

(4) సన్నిపాత భైరవి

శ్లో॥ తాళకం గంధకం సూతం వత్సనాభం త్రిభిస్సమం।
శిలాచ టంకణం చైవ సర్వత్రి సమహింగుళం॥
మర్దితం చిత్రజంబీరే శార్ద్రికేన దినత్రయం।
అనుపాన విశేషేణ సన్నిపాతక భైరవం॥
త్రిదోషంచాతిసారంచ కఫపాండు మహోచకం।
కుక్షిశూల ముదావర్త సన్నిపాతనికృంతనం॥

బ-ర

శుద్ధిజేయబడిన తాళక మొకభాగము, శుద్ధిజేయుబడిన గంధక మొకభాగము, శుద్ధిజేయబడిన పాదరస మొకభాగము, శుద్ధిజేయబడిన వత్సనాభి మూడుభాగములు, శుద్ధిజేయబడిన మణిశిల మొకభాగము, శుద్ధిజేయబడిన వెలిగార మొకభాగము, శుద్ధిజేయబడిన హింగుళము పై ద్రవ్యభాగములమొత్తమునకు సమభాగము ఇటుల గ్రహించవలెను. ఇందు రసగంధకములను కజ్జలిగా నూరియుంచవలెను. తాళకమును ప్రత్యేకముగ భావనకు జెప్పబడిన స్వరసములలో నేదొకదానిచేనైన

తళుకు నశించువరకు మర్దించి యుంచవలెను. ఎమ్మట హింగుళమును ప్రత్యేకముగ నైవిధముగనే మర్దించి యందు రసగంధక కజ్జలిని, తాళకభస్మమును, మిగిలినద్రవ్యముల చూర్ణములను జేర్చి యందు చిత్రమూలస్వరసమును బోసి మూడుదినములును, జంబీరస్వరసమును బోసి మూడుదినములును, అల్లపురసమునుబోసి మూడుదినములును చక్కగా మర్దించి మాత్రాకారము వచ్చినయెమ్మట ముద్గప్రమాణమున మాత్రలు జేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇట్లు సిద్ధముజేయబడినది సన్నిపాతభైరవి యని వ్యవహరింపబడును. దీనిని యనుపానభేదములతో సేవించినయెడల త్రిదోషములును, అతిసారమును, ఖాండువ్వును, అరుచియు కుక్షిశూలయు, ఉదావర్తమును, సన్నిపాతజ్వరమును శమించును.

(5) కర్పూరాది రసము

శ్లో॥ హింగులం ఫణిఫేనంచ ముస్తకేంద్రయవంతథా।
జాతీఫలంచ కర్పూరం సర్వం సమ్మర్ద్య యత్నతః॥
జలేన గుటికా కార్యా ద్విగుంజాపరిమాణతః।
జ్వరాతీసారిణే చైవ తథాతీసారరోగిణే।
గ్రహణీషట్ప్రకారే చ రక్తాతీసార ఉల్బణే॥ భై-ర

శుద్ధిజేయబడిన హింగుళము, నల్లమందు, తుంగముస్తలు, కొడిశపాలగింజలు, జాజికాయ, హారతి కర్పూరము వీనిని సమభాగములుగ గ్రహించి, అందు హింగుళమును ఖల్వమునందుంచి జలములో మొదట నూరి, ఎమ్మట నల్లమందును జేర్చి బాగుగా కలియువరకు నూరవలెను. అటుయెమ్మట తుంగముస్తలు, కొడిశపాలగింజలు, జాజికాయ వీని చూర్ణములను జేర్చి జలముతోనే మూడుదినములు చక్కగా మర్దించవలెను. తరువాత హారతి కర్పూరమును జేర్చి యొకదినము నూరి రెండు గురిగింజల పరిమితిని మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల

నర్ధము జేయబడినది కర్పూరాదిరసమని చెప్పబడును ఇందు మర్దనకు జలమునకు బదులు అజమోదార్కము నుపయోగించుట సాంప్రదాయముగా నున్నది దీనివలన జ్వరాతిసారము, అతిసారము, గ్రహణీ, రక్తాతిసారమును శమించును

(6) రసరాజ్రసము

శ్లో॥ హింగుళ స్యైకభాగంతు గంధస్యాష్టౌ తథైవచ।
లోహస్య రజసోభాగాన్ వేదసంఖ్యాన్ ప్రకల్పయేత్॥
రసకర్పూర మేకంతు సిందూరం చైకభాగికం।
సూతమేకం వినిక్షిప్య ఖల్వే సర్వం విమర్దయేత్॥
కుమారీస్వరసే నాథ గుటికాన్ కారయే ద్బుధః।
శరావసంపుటేరుధ్వా పాచయే న్మృదునాగ్నినా॥
గంధస్య చ తుయో యావత్ స్వాంగశీతే సముద్ధరేత్।
పునఃకుమారికాద్భి స్తం మర్దయేచ్చ విశోషయేత్॥
గుంజామాత్రా ప్రదాతవ్యా కాసశ్వాసాదికేషువై।
వాతవ్యాధీన్ తథాహన్యాత్ రసరాజ్రసఉత్తమః॥
(గురుసాంప్రదాయము)

శుద్ధిజేయ బడిన హింగుళ మొకభాగము, శుద్ధిజేయుబడిన గంధక మెనిమిదిభాగములు, శుద్ధిజేయుబడిన లోహరజను నాలుగుభాగములు, శుద్ధిజేయబడిన రసకర్పూర మొకభాగము, శుద్ధిజేయ బడిన రససింధూర మొకభాగము, శుద్ధిజేయుబడిన పాదరస మొకభాగము ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను ఖల్వమునందు కజ్జలిజేసి, మిగిలిన ద్రవ్యముల నంగజేర్చి కలబందరసముతో మూడుదినములు చక్కగా మర్దించి,

---

* [ఈ యోగములో మేము టంకణమునుగూడ చేర్చుచున్నాము ఆ-ల]

గుటికలుగాజేసి యెండించవలెను. పిమ్మట వీటిని శరావసంపుటము నందు (ఊర్ధ్వశరావమునకు మధ్యగా గంధకపు పొగ బయటకుపోవుట కనువుగానుండునట్లు చిటికెనవ్రేలు దూరునంత బెజ్జమును జేయవలెను) బంధించి, మృద్వగ్నితో నందలి గంధకము పోవువరకును పాకముజేయ వలెను. స్వాంగశీతలమున నౌషధమును గ్రహించి తిరిగి కలుబందరసము తో జక్కగా మర్దించి యెండించవలెను. ఇటుల సిద్ధముజేయబడి నట్టిది రసరాడ్రసమని వ్యవహరించబడును. దీనిని గుంజాప్రమాణమున సేవించినయెడల కాస, శ్వాస మున్నగు కఫజవ్యాధులును, వాతవ్యాధు లును శమించును.

(7) భేదిజ్వరాంకుశరసము

శ్లో॥ పారదం వత్సనాభంచ ప్రత్యేకం నిష్కసమ్మితం।
ద్వినిష్కం గంధకంచైవ టంకణంచ ద్వినిష్కకం॥
మరిచం పంచనిష్కంస్యాత్ షణ్ణిష్కం దన్తిబీజకం।
సింహీఫలరసై ర్మర్ద్యం ద్వియామం శ్లక్ష్ణతాంనయేత్॥
గుంజామాత్రాం వటీంకృత్వా ఛాయాశుష్కంచ కారయేత్। ఆర్ద్రికద్రవ సంయుక్తం జ్వరేజీర్ణే ప్రయోజయేత్॥ సర్వజ్వర హరం శీఘ్రం నామ్నా భేది జ్వరాంకుశం॥
బ-రా

శుద్ధిజేయబడిన హింగుళ (ఇట పాదరసమునకు బదులు హింగుళము నుపయోగమున జేర్చుట మా సాంప్రదాయము) మొక భాగము, శుద్ధిజేయబడిన వత్సనాభి యొక భాగము, శుద్ధిజేయబడిన గంధకము రెండు భాగములు, పొంగించిన వెలిగారము రెండు భాగములు, మిరియాల చూర్ణ మైదుభాగములు, శుద్ధిజేయబడిన దన్తీబీజ మారుభాగములు ఇటుల గ్రహించి, తొలుత హింగుళమును గంధకమును ఖల్వమునందుంచి బాగుగా కలియ నూరవలెను. పిమ్మట మిగిలిన ద్రవ్యములను జేర్చి

వావిడుకాయల రసముతో జక్కగా రెండు యామములు మర్దించి గురుగింజ ప్రమాణమున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినది ఛేదిజ్వరాంకుశ రసమని చెప్పబడును దీనిని అల్లపు రసముతో సేవించవలెను ఇంగువలన జీర్ణజ్వరము మున్నగు సమస్త జ్వరములను శమించును ఇది విరేచనము జేయును

(8) నిత్యానందరసము

శ్లో॥ హింగూళ సంభవం సూతం గంధకం మృతతామ్రకం।
కాంస్యంవంగం హరీతాలం తుత్థం శంఖం వరాటికా॥
త్రికటుత్రిఫలాలోహం విడంగం పటుపంచకం।
చవికా పిప్పలీమూలం హపుషాచ వచా తథా॥
శఠీపాఠా దేవదారు ఏలాచ వృద్ధదారకం।
త్రివృతా చిత్రకంద స్తీం గృహీత్వాతు పృథక్ పృథక్॥
ఏతా ని సమభాగాని సంచూర్ణ్య గుటకీకృతం।
హరీతకీరసం దత్వా దశగుంజో న్మితం శుభం॥
ఏకైకం భక్షయేన్నిత్యం శీతం చాను పిబేజ్జలం।
నిత్యానంద రసశ్చాయం మహాశ్లీపదనాశనః॥
రక్తజే పిత్తజే చాపి శ్లీపదే యోజయే దముం।
నాతః పరతరం కించి ద్విద్యతే శ్లీపదామయే॥ భై-ర

శోధిత హింగుళమునుండి గ్రహింపబడిన రసము, శోధితగంధకము, తామ్రభస్మ, కాంస్యభస్మ, వంగభస్మ, శోధితతాళకము, తుత్థభస్మ, శంఖభస్మ, వరాటికాభస్మ, త్రికటు చూర్ణము (ప్రత్యేకముగ), త్రిఫలా చూర్ణము (ప్రత్యేకముగ), లోహభస్మ, విడంగచూర్ణము, పంచలవణములు (ప్రత్యేకముగ), చవ్య చూర్ణము, మోడిచూర్ణము, బోడతర

చూర్ణము వచాచూర్ణము, కచోరాలచూర్ణము, చిరుబొద్దిచూర్ణము, దేవదారు చూర్ణము, ఏలకుల చూర్ణము, వృద్ధదారుబీజముల చూర్ణము, తెగడచూర్ణము, చిత్రమూలచూర్ణము, నాగదస్తీమూల చూర్ణము ఇటుల వీనిని సమాంశములుగ గ్రహించవలెను ఇందలి రసగంధకములను కజ్జలిగా నూరి, ఎమ్మట నందు మిగిలిన ద్రవ్యములనెల్ల జేర్చి కరక్కాయల కషాయముతో ఏడు దినములు నక్కాగానూరి 10 సురుగింజల ప్రమాణమున గుటికలుజేసి ఛాయాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయఁబడినట్టిది నిత్యానందరస మనబడును దీనిని శీతలజలానుపానముతో ప్రతినిత్యము సేవించవలెను ఇందువలన సప్త శ్లీపదములును శమించును మేదోవృద్ధి, గండమాల, అర్బుదము, అన్త్రవృద్ధియు శమించును

అభ్రకము

అభ్రకనామములు *

శ్లో॥ అభ్రకం గిరిజాబీజ మమలం గగనాహ్వయం॥

ర-సా-సం

ఆభ్రకము, గిరిజాబీజము, అమలము, గగనము అనునవి యభ్రకనామములు

---

* అభ్రకనామార్థములు—శ్లో॥ త ద్వజ్రం వజ్రజాతత్వా దభ్ర మభ్రరవోద్భవాత్ । గగనా త్పతితంయస్మా ద్గగనంచ తతోమతం॥ (ఆ-ప్ర)—పూర్వకాలమున నింద్రుడు వృత్రాసురుని వధించుటకై తన వజ్రాయుధమును పైకియెత్తినప్పుడు దాని తేజఃకణములు ఆకాశమునందు

వ్యాపించి మేఘధ్వనివలె ధ్వనిజేయుచు నవి పర్వతములపై బడియుండెను అట్టి తేజఃకణమే పర్వతములనుండి యభ్రక రూపమున నుద్భవించెను కావున నిది మేఘగర్జనముతో సమమై ధ్వనిజేయుచు క్రిందపడుటచే నభ్రకమని చెప్పబడు చున్నది వజ్రాయుధమునుండి యుత్పన్నమైనదగుటచే వజ్ర మనియు, పర్వతపు గనులనుండి యుత్పన్నమైనదగుటచే, గగనమనియు, పార్వతీదేవియొక్క బీజరూపమున నుత్పన్న మైనదగుటచే గిరిజాబీజమనియు, తేజఃకణరూపమున నుత్ప న్నమైనదగుటచే మలముతో గూడియుండనిదై యమల మనియు వ్యవహరింపబడుచున్నది

అభ్రక భేదములు—శ్లో॥ పీనాకం దర్దురం నాగం వజ్రంచేతి చతుర్విధం। కృష్ణాభ్రం కథితం ప్రాజ్ఞైః తేషాం లక్షణముచ్యతే॥ ముంచత్యగ్నౌ వినిక్షిప్తం పీనాకం దల సంచయం। అజ్ఞానాద్భక్షణం తస్య మహాకుష్ఠ ప్రదాయకం॥ దర్దురం త్వగ్నినిక్షిప్తం కురుతే దర్దురధ్వనిం। గోలకాన్ బహుశః కృత్వా తత్స్యాన్మృత్యుప్రదాయకం॥ నాగంతు నాగవద్వహ్నౌ ఫూత్కారం పరిముంచతి। తద్భక్షితమవ శ్యంతు విదధాతి భగందరం॥ వజ్రంతు వజ్రవత్తిష్ఠేత్ నచాగ్నౌ వికృతింవ్రజేత్। సర్వాభ్రేషు వరం వజ్రం వ్యాధి వార్ధక్యమృత్యుజిత్॥ (ఆయుర్వేదప్రకాశ)—అభ్రకము శ్వేత-రక్త-పీత-కృష్ణ వర్ణభేదముచే నాలుగువిధములుగా నుండును అందు శ్వేతాభ్రకము తారక్రియకును (వేధ

కర్మచే వంగమును రజతముగా జేయు నిమిత్తము పాదరసమునకు అభ్రకముతో జేయు జారణాసంస్కారము తారక్రియ యనబడును), రక్తాభ్రకము రసాయనమునకును, పీతాభ్రకము హేమక్రియకును (వేధకర్మచే తామ్రమునాత ములను స్వర్ణముగా పరిణమింపజేయు నిమిత్తము అభ్రకముతో పాదరసమునకు జేయు జారణాసంస్కారము హేమక్రియ యనబడును) కృష్ణాభ్రకము వ్యాధులకును శ్రేష్ఠములైనవిగా నుండును వీనిలో కృష్ణాభ్రకము తిరి పినాకము దర్దురము, నాగము, వజ్రము అని నాలుగువిధములుగా నుండును అందు పినాకమను కృష్ణాభ్రకమును అగ్నియందు గాల్చినప్పుడు విశేషముగా దళములను విడిచిపెట్టును అనగా దళరూపమున విడిపోవును. దీనిని సేవించుటవల్ల కుష్ఠువ్యాధి జనించును కావున ఇట్టి యభ్రకము గ్రాహ్యముకాదు దర్దురమను కృష్ణాభ్రకమును అగ్నియందు గాల్చినప్పుడు మండూకమువంటి ధ్వనిని బుట్టించును దీనిని సేవించుటవల్ల మలము గోళాకారముగ బరిణమించి మలబంధమేర్పడి తత్కాలమున మరణము సంభవించును కావున నిట్టి యభ్రకముగూడ గ్రాహ్యముకాదు నాగమను కృష్ణాభ్రకమును అగ్నియందు గాల్చినప్పుడు సర్పమువలె ఫూత్కారముజేయును దీనిని సేవించుటవల్ల భగందరమను వ్యాధి జనించును కావున నిట్టి యభ్రకముగూడ గ్రాహ్యముకానేరదు వజ్రమను కృష్ణాభ్రకమును అగ్నియందు గాల్చినప్పు డెట్టివికారములను జెందకయది స్థిరముగా

నిలిచియుండును దీనిని సేవించుటవల్ల నియ్యది వ్యాధులను ముసలితనమును మృత్యువును జయించును కావున నిది యన్నింటిలో శ్రేష్ఠమైనదై గ్రహింప యోగ్యమైనదిగా నుండును మరియు, శ్లో॥ స్నిగ్ధం పృథుదలం వర్ణసంయుక్తం భారతోఽధికం। సుఖనిర్మోచ్యపత్రంచ తదభ్రంశస్తమీరితం॥ (ర-ర-స)—నిగనిగలాడునట్టి పెద్ద పెద్ద దళములు గలిగినట్టియు మిక్కిలి కృష్ణవర్ణముగలిగినట్టియు అధికమైన భారముతో గూడియున్నట్టియు, అనాయాసముగ విడదీయుట కనువైన పత్రములను గలిగియున్నట్టియు కృష్ణాభ్రకము శ్రేష్ఠమైనదిగా గుర్తెరిగి యట్టి దానిని ఔషధార్థమై గ్రహించవలెను మరియు శ్లో॥ అభ్రముత్తరశైలోత్థం బహుసత్వం గుణోత్తరం। దక్షిణాద్రిభవం స్వల్పసత్వ మల్పగుణోత్తరం॥ (ఆ-ప్ర)—ఉత్తరదేశస్థములగు పర్వతపు గనులలో నుత్పన్నమైన యభ్రకము అధికమైన సత్వముతో గూడి యధిక గుణవంతముగ నుండును దక్షిణదేశస్థములగు పర్వతపు గనులలో నుత్పన్నమైన యభ్రకము స్వల్పసత్వముతో గూడి స్వల్పగుణవంతముగ నుండును కావున అట్టి గుణభేదమును గుర్తెరింగి యభ్రకమును గ్రహించవలెను మరియు శ్లో॥ అభ్రం గృహీతం ఖనితో భిషగ్భిః సంఖ్యానయిత్వా పురుషప్రమాణం। తద్భారవ త్సత్వఫలప్రదంస్యాద్గుణాధికం, స్వల్పగుణంతతోఽన్యత్॥ (ఆ-ప్ర)—అభ్రకపుగనులలో నిలువులోతున త్రవ్వి యచ్చట లభించినట్టి యభ్రకమునే గ్రహించవలెను

ఇది మిక్కిలి భారివంతమై గుణముతోగూడి యభ్రకసత్వముతో తుల్యమైన ఫలమును గలిగించునదిగా నుండును గనులలో నూర్ధ్వభాగమున లభించునట్టిది తేలికగను, స్వల్పగుణములు గలదిగను నుండును కావున గుణవంతమైన యభ్రకమును గ్రహించవలెనని తెలియవలెను అభ్రకము శుద్ధిజేయబడినంతమాత్రాన సేవింపదగినట్టి ఖనిజద్రవ్యము గానేరదు మారణముజేసియే యనగా శోధనానంతరము భస్మగా బరిణమింపజేసి దీనిని సేవింపవలెనని దెలియవలెను మరియు "దేవ్యా రజో భవే ద్గంధం ధాతుశ్శుక్రం తథాభ్రకం। ఆలింగనే సమర్థాద్వా ప్రియతాచ్ఛివ రేతసః॥ యథాస్యాజ్జారణాబహ్వీ తథాస్య ద్గుణావో భవేత్ ॥" (ఆ-ప్ర) అని చెప్పబడినది అనగా నభ్రకమునకును పాదరసమునకు నత్యంత సఖ్యతయున్నదనియు నిది రసమునందు జారణజేయుట కుపయోగింపబడుననియు, దీనితో నెంతహెచ్చుగ రసమునకు జారణముజేసిన యంత హెచ్చుగ రసమునకు గుణాధిక్యతను గలిగించుననియు చెలియుచున్నది మరియు, "ఘనరహితబీజచారణ సంప్రాప్తజళాది సిద్ధికృతకృత్యాః। కృపణాః ప్రవ్యసముద్రం వరాటికాలాభసంతుష్టాః॥" (ర-వ్యా) రసమునకు గుణోత్పాదనముకై స్వర్ణాదులను జారణముజేసినను అభ్రకజారణము జేయునిచో నది ప్రయోజనవంతము గానేరదు అభ్రకము రసమునందు జీర్ణమై "న పునః పక్షచ్ఛేదో ద్రవ్యత్వం వా వినాగగనం॥ అభ్రజీర్ణో బలవాన్ భవతిరసః॥ పక్షచ్ఛిన్నశ్చ

రసో యోగ్యః స్యాద్రసరసాయనయోః॥ (ర-హృ) దాని యొక్క చాంచల్యస్వభావమును నశింపజేసి స్థిరత్వమును గలిగించును ఇట్టి స్థిరభావము అభ్రకమును విడచి రసము నకు ఏ యితరద్రవ్యముచేతను గలుగనేరదు అట్లు స్థిరత్వ మును బొందించుటవల్ల నభ్రకముచే రసమునకు వ్యాధి హరణశక్తియందును రసాయనశక్తియందును బలమేర్ప డును కావుననే "తస్మాజ్జీవన్ముక్తిం సమీహమానేన యోగినాప్రథమం। దివ్యా తను ర్విధేయా హరగౌరీ సృష్టి సంయోగాత్॥" (ర-హృ) జీవన్ముక్తిని సాధించుటకు వలయు శరీరసిద్ధికి అభ్రకజారితమైన రససేవనము పరమో త్కృష్టమైనదని రసాచార్యులు దెలిపియున్నారు అయితే శరీరసిద్ధికై జేయు రససేవనమునకు ముందుగా శరీరమునకు క్షేత్రీకరణ మవసరమైయుండును "అకృతక్షేత్రీకరణే రసా యనం యోనరః ప్రయుంజీత। తస్యక్రామతినరసః॥ అభ్రస్య రసాయనినాం భత్యమిహాక్తితం పరం సత్వం॥" (ర-హృ) క్షేత్రీకరణము జేయక రసమును సేవించినయెడల నయ్యది శారీరకధాతువులందు లీనముగా నేరదు కావున ఇందుకు గూడ అభ్రకసేవనము ఆవశ్యకమైయున్నది ఇటుల ఖనిజ ద్రవ్యములలో నభ్రకమునకు పాదరసముతో నత్యంత సంబంధమున్నట్లు దెలియవలెను అభ్రకము సహజముగా రసాయనద్రవ్యము దీనిని యథోక్తవిధానమున నుపయో గించినచో నమృతముతో దుల్యముగ శరీరమున కుపక రించును

అభ్రకశోధన విధానము *

శ్లో॥ వజ్రాభ్రం వహ్నిసంతప్తం నిక్షిప్తం సప్తసప్తధా।
గోదుగ్ధే త్రిఫలాక్వాథే కాంజికే సురభీజలే॥
శుద్ధిమాయాతివిమలతః ప్రక్షిప్తం వాత్రిధాత్రిధా॥

అ-ప్ర

కృష్ణాభ్రకము (వజ్రాభ్రకము) ను కొలిమియందు నిపుణముగ దీనికి యగ్నితో సదృశమైన వర్ణము వచ్చువరకు గాల్చి యావుపాలయందును, త్రిఫలాకషాయమునందును, కాంజికమునందును, గోమూత్రమునందును ప్రత్యేకముగ నేడేసిమారులుగాని, మూడేసిమారులుగాని ముంచిన నయ్యది పరిశుద్ధమగును †

---

* అభ్రకమును కొలిమియందు గాల్చి కేవల మొక్క త్రిఫలాకషాయమునం దేడుమారులు ముంచినను అయ్యది పరిశుద్ధమగును ఇటుల జేయుట స్వానుభూత సాంప్రదాయమని తెలియవలెను

† ఇట శోధనమునకు గ్రహింపబడు ద్రవ ద్రవ్యముల పరిమితి యభ్రకము మునిగియుండుటకు గావలసినంత యని తెలియవలెను మరియు నొక్కొక్క ద్రవమునం దేడుమారులు ముంచవలెను అనగా నాయొక్కొక్క ద్రవము నేడేసి విభాగములను జేసికొని,తొలుత నొక ద్రవముయొక్క యేడు విభాగములలో మొదటి విభాగమున గాల్చిన యభ్రకమును ముంచి యందుండి గ్రహించి, తిరిగి దీనిని కొలిమిలో గాల్చి యాద్రవముయొక్క రెండవ విభాగమునందు ముంచవలెను ఇటులనే యాద్రవముయొక్క యేడు

ధాన్యాభ్రక విధానము

శ్లో॥ పాదాంశ శాలిసంయుక్త మభ్రం బద్ధ్వాథకంబళే।
త్రిరాత్రం స్థాపయేన్నీరే క్లిన్నంవైమర్దయేత్కరై ॥
తస్నీర సవయత్నేన యావత్సర్వం స్రవేత్తతః।
కంబళాద్గళితం సూక్ష్మం వాలుకా సదృశం చయేత్॥
తద్ధాన్యాభ్రక మిత్యుక్తం మారణం చాప్యథో భవేత్॥
ఆ-ప్ర

పూర్వోక్త విధానమున శుద్ధిజేయబడిన యభ్రకమును బాగుగా నెండించి హస్తముతో రుద్దినయెడల కొద్దిగ ఖర చూర్ణమువలె నగును అందు నాల్గవభాగము ధాన్యమునుజేర్చి, రెండంటిని కలియగలిపి దీని

విభాగములందును ముంచినపిమ్మట రెండవ మూడవ నాల్గవ ద్రవములయొక్క సప్తవిభాగములందును అభ్రకమును గాల్చి ముంచుటను క్రమముగా బూర్తిచేయవలెను అనగా నీ నాలుగు విధములగు ద్రవములలో మొత్తము ఇరువది యెనిమిదిమారు లభ్రకమును గాల్చి ముంచవలెనని దెలియనగును మూలమునందు మూడుమారులైనను ముంచవలెనని జెప్పబడియున్నది కాని, యేడుమారులు ముంచుటయే సాంప్రదాయమని గ్రహించవలెను

[అభ్రకమును రేగుచెక్క కషాయముతో శుద్ధి జేయుట గూడ గలదు మే మీ కషాయముతో నభ్రకమును గాల్చి యేడుమార్లుముంచి శుద్ధిజేసి యున్నాము ఆ-ళ]

వంటను ఒక కంబళియందుంచి, (పరిశుద్ధమైన గోనెగుడ్డయందైనను, దళసరిగనుండు వస్త్రమునందైనను నుంచవచ్చును) వదులుగా నుండు నట్లు మూటగట్టి, దీని నొక వెడల్పుగనుండు పాత్రయందుంచి యది మునిగియుండునంత జలము * ను బోసి యటులనే గాఢదినము లూర బెట్టవలెను ఎమ్మట నా మూట నా జలమునందుంచియే హస్తములతో బలముగ రుద్దవలెను ఇటుల జేయుటవలన ధాన్యములతో గలిగిన సంఘర్షణముచే నభ్రకము నలిగి యా మూటనుండి మిక్కిలి మృదుత్వము గలిగి సూక్ష్మరూపమున నందు నిసుకరేణువుల సదృశమున నా ద్రవము నందు జారును ఇటుల నా మూటయందలి యభ్రకమంతయు నా ద్రవమునం దట్లు జారువరకును హస్తములతో రుద్దుచుండవలెను ఎమ్మట నా పాత్రము నిండలోనుంచి యూర్ధ్వభాగమున మిక్కిలి పలుచగ తేరిన ద్రవమును బయటకు బోవునట్లు జేయుచుండవలెను ఈ విధముగ గొంతకాలము చేయునప్పటికి యడుగుభాగమున నభ్రకము మిక్కిలి చిక్కని నవనీతమువలె నిలిచియుండును ఇదియే ధాన్యాభ్రకమని వ్యవహరింపబడును మరియు నిది [illegible] చుండును ఎమ్మట దీనిని జాగ్రత్తగ [illegible] భస్మీకరణ మునకై యుపయోగించవలెను.

అభ్రకభస్మ విధానము

శ్లో॥ ధాన్యాభ్రకం సమాదాయ ముస్తాక్వాథైః పుటత్రయం।
తద్వత్పునర్నవానీరైః కాసమర్దరసైస్తథా
నాగవల్లీదలైస్తద్వత్సూర్యక్షీరైః పుటత్రయం।
క్వాథై ర్వటజటోత్థైశ్చ త్రిః పుటే న్ముసలీజలైః॥
త్రిర్గోక్షుర కషాయేణ త్రిః పుటేద్వానరీరసైః।
మోచకందరసైః పాచ్యం త్రివారం కోకిలాక్షజైః॥

రసైః పుటేత్ తతో లోహైః క్షీరాద్యేకం పుటం ముహుః॥
దధ్నాఘృతేన మధునా స్వచ్ఛయా సితయా తథా॥
ఏకమేకం పుటం దద్యాత్ దద్భస్మైవం మృతిర్భవేత్॥
సర్వరోగహరం వ్యోమ జాయతే యోగవాహకం॥

ఆ-ప్ర

ధాన్యాభ్రకమును ఖల్వమునంగుంచి, యిది మునుగునంత పరిమితిని యుంగము స్తలకషాయము నందుబోసి చక్కగా మూడుదినములు మర్దించవలెను పిమ్మట నాబ్ష్టమును చిన్నచిన్న చక్రికలను (బిళ్లలను) జేసి, వీని నొక విశాలమైన శరావమునందుంచి యెండింపవలెను అవి బాగుగా యెండినపిదప వేరొక శరావ సంపుటమునందుంచి దృఢముగ సంధిబంధనము జేసి యెండించవలెను పిమ్మట నీ సంపుటమును బాగుగా యెండిన గిరిండకముల (పిడకల) మధ్యనుంచి యొక గజపుటముచే * పాకము జేయవలెను స్వాంగశీతలమున నా సంపుటమునందుండి

---

* గజపుటము—దీనియొక్క లక్షణము రసప్రకరణమున రసభస్మ విధానమునందు వివరింపబడియున్నది అందు జూచి గ్రహింపనగును పుటపాక మనగా—"రసాది ద్రవ్యపాకానాం ప్రమాణజ్ఞాపనం పుటం। నేష్టో న్యూనాధికః పాకః సుపాకం హితమౌషధం॥ (ర-ర-స) రసాది ద్రవ్యములయొక్క పాకము అనగా వీటికి శారీరక ధాతువులందు లీనమగుట కనువగు అతి సూక్ష్మరూపమైన పరిణామము బొందించు నిమిత్త మగ్నిచే జేయబడు సంస్కారము పుటపాక మనబడును ఈ సంస్కారము శరావసంపుటముయొక్కగాని, మూషా సంపుటముయొక్కగాని సహాయ

గ్రహించి యందలి దగ్ధమైన యభ్రక చక్రికలను దీసికొని వానిని ఖల్వమునందుంచి మెత్తగా నూరవలెను ఎమ్మట పైవిధముగా తుంగముస్తల కషాయమును జేర్చి మూడుదినములు మర్దించి పుటపాకము జేయవలెను ఇటుల ముస్తా కషాయములో మూడు పుటములను, పునర్నవా స్వరసములో మూడు పుటములను, కొనమర్ద స్వరసములో మూడు పుటములను, నాగవల్లీదల స్వరసముతో మూడు పుటములను, అర్కక్షీరములో మూడు పుటములను, మర్రియూడల స్వరసములో మూడు పుటములను, నేలతాడిగడ్డల స్వరసముతో మూడు పుటములను, దురదగొండివేళ్ళ కషాయములో మూడు పుటములను, అరటిదుంప రసములో మూడు పుటములను, నీరుగొబ్బివేళ్ళ కషాయముతో మూడు పుటములను వేయవలెను ఎమ్మట నిదేవిధముగ గొద్దుగపట్ట కషాయముతో నొకపుటమును, ఆవుపాలతో నొక పుటమును, ఆవు పెరుగుతో నొక పుటమును, ఆవు నేయితో నొకపుటమును, తేనెతో నొక పుటమును, తెల్లని చక్కెరతో (శర్కరోదకముతో) నొక పుట

ముతో జేయబడునది యగుటచే పుటమనిగూడ వ్యవహరింపబడుచున్నది ఈ సంస్కార మట్టి ద్రవ్యములకు హెచ్చుగగాని, తక్కువగగాని చేయకూడదు ఎంతయగ్నిచే నెన్నిమారులు జేసిన యాద్రవ్యములకు శారీరకధాతువులలో ననాయాసముగ లీనమగునట్టి పరిణామ మేర్పడునో యన్ని పుట సంస్కారములనే జేయవలెను హెచ్చుగ జేసినచో దగ్ధవీర్యములగును తక్కువగ జేసినచో శారీరక ధాతువులందు లీనముగాక పోవును కావున అట్టి ప్రమాణమును దెలుపుటయే పుటపాకమునందలి యుద్దేశ్యమని దెలియవలెను

ముగ జేయవలెను ఇటుల పుటపాకము జేసినయెడల నయ్యది సమస్త రోగహరమునగను, రోగవాహిగను నుండు భస్మరూపమున బరిణమించును †

---

† స్వానుభూత సాంప్రదాయమునందలి యభ్రకభస్మ విధానము—ధాన్యాభ్రకమును తొమ్మిదిపౌనుల పరిమితిగల దిగా గ్రహించి త్రిఫలా కషాయముతో మూడు దినములు చక్కగా మర్దించి, యాపిష్టమును దళసరిగ నాలుగు చక్రికలనుజేసి గాఢమగు న తపమున నెండించవలెను పిమ్మట నొక్కొక్క చక్రికను దళసరిగనుండు వస్త్రఖండముచేజుట్టి వీటికి పైని బంకమన్నుతో దళసరిగా బూసి బాగుగా నెండించవలెను పిమ్మట నీ చక్రికలను ఒక్కొక్కటి సుమారు పదిరెండు తులముల బరువుగల యైదువందల గిరీండకముల మధ్యనుంచి పుటపాకము జేయవలెను స్వాంగ శీతలముగ నందుండి యా చక్రికలను గ్రహించి, పైనియుంటి యున్న మృల్లేపమును దొలగించి తిరిగి పైవిధముగనే మర్దనము జేయుచు ముప్పది పుటములను బూర్తిచేయవలెను ఇటుల జేయబడు మూడు, లేక, నాలుగు పుటపాకములకే యభ్రకము చక్కని గైరికమువంటి వర్ణముగలది యగును మరియు, శరావసంపుటమున నరువది పుటములు వేయు నప్పటి కెట్టి లక్షణములు గానుపించునో యవియన్నియు పైని వివరించినట్టి ముప్పది పుటపాకములవల్లనే యభ్రకము నందు గానుపించును తరువాత నిదేవిధముగ కుక్కపొగాకు రసముతో పది పుటములన జలప్పలి రసముతో పది

పుటములను వేయవలెను ఎమ్మట మఱ్ఱియూడల స్వరస ముతో రెండు పేక, మూడు పుటములు పైవిధముగనే వేసినచో నయ్యది చక్కని సిందూరమువంటి వర్ణముగలది యగును ఇటుల పాకముజేయుటవలన నభ్రకమునకు మృదుత్వ-లఘుత్వ-వారితరత్వాది భస్మ లక్షణములన్నియు నేర్పడి, యది వ్యాధులయం దుపయోగార్హ మగుచున్నది

[ధాన్యాభ్రకమును మేము మొదట కుక్కపొగాకు రసముతోను, మఱ్ఱియూడల కషాయముతోను ఎమ్మట పంచవల్కల కషాయముతోను మర్దించి మొత్తము నూరు పుటములు వేయుచున్నాము ఆ-ల]

విశేషసూచన— శ్లో॥ శతాదిస్తు సహస్రాంతః పుటో దేయో రసాయనే। దశాదిస్తు శతాంతః స్యా ద్వ్యాధినాశన కర్మణి॥ సహస్ర పుటపక్షేతు భావనాపుటసంభవేత్। ఋద్ధ సంతు తథా నస్యా దితిప్రాచాం హి సంమతం। ఆ-ప్ర — అభ్రకభస్మమొక్క సేవనము పాదరసమునకువలెనే రసా యనహేతుకము వ్యాధిహరణ హేతుకము అని రెండు విధములుగా నుండును అందు ప్రమేహాది వ్యాధులందు సేవించుట వ్యాధిహరణ హేతుకమనియు జరామృత్యువుల జయించుటకై సేవించుట రసాయనహేతుకమనియు దెలియ నగును ఈ ద్వివిధ ప్రయోజనములకు నభ్రకభస్మ ద్వివిధముగనే సిద్ధముజేయ దగియున్నది అందు వ్యాధి హరణమునకై నూరు పుటపాకములను రసాయనమునకు వేయి పుటపాకములను జేయవలెను అయితే నూరు పుట

అభ్రకభస్మ గుణములు *

శ్లో॥ అభ్రం కషాయం మధురం సుశీత మాయుఃకరం ధాతు
వివర్ధనంచ। హన్యాత్ త్రిదోష వ్రణమేహకుష్ఠ ప్లీహో

ములు వేయుచో ప్రతితడవునకును నుక్తరసములతో మర్ద
నము జేయవలసియుండును వేయి పుటములు వేయుచో
నూటయొకటవ పుటమునుండి వేయి పుటముల ఆఖరువరకు
కేవలము భావనయే జేయదగియుండును అనగా నిందు మర్ద
నమున కవసరములేగు కేవలము ఉక్తరసములతో భావన
జేయుచు (అభ్రకభస్మ నొకపాత్రయందుంచి యది మునుగు
నంత పరిమితిని ఉక్తరసములనుబోసి యెండకో నారసము
లింకిపోవువరకు నుంచుచు) సూర్యపుటములను వేయుచుండ
వలెను ఇటుల జేసిన యుక్తఫలప్రదమగునని పూర్వా
చార్యుల యభిమతము

* అశోధితాభ్రకభస్మజవికారములు—శ్లో॥ పీడాం
విధత్తే వివిధాం నరాణాం కుష్ఠంక్షయం పాండుగదం చ
శోఫం। హృత్పార్శ్వపీడాంచ కరోత్యశుద్ధ మభ్రం హి తత్
జ్జారరవహ్నిహృత్స్యాత్॥ (ఆ-ప్ర) — అభ్రకము ను
యథోక్త విధానమున శుద్ధిజేసియే అనగా ధాన్యాభ్రక
మునుగూడ జేసియే పుటపాకము జేయవలెను గాని యటుల
శోధన ధాన్యాభ్రకములను జేయక త్వరపడి పుటపాకము
జేయగూడదు అటుల జేసినచో నట్టి యభ్రకభస్మ
యొక్క సేవనమువలన ననేకవిధములగు బాధలు జనిం

దర గ్రంథి విషకృమీంశ్చ॥ రోగాన్ హన్తి దృఢయతి
వపు ర్వీర్యవృద్ధిం విధత్తే, తారుణ్యాఢ్యం రమయతి
శతం యోషితాం నిత్య మేవ। దీర్ఘాయుష్కాన్
జనయతి సుతాన్ విక్రమైః సింహతుల్యాన్, మృత్యో
ర్భీతిం హరతి సతతం సేవ్యమానం మృతాభ్రం॥ ఆ-ప్ర

పూర్వోక్త విధానమున సిద్ధము చేయబడిన యభ్రకభస్మ కషాయ మధుర రసములను, శీతవీర్యమును గలిగియుండును ఆయువును వృద్ధి బొందించును రసాది ధాతువులకు ధారణాశక్తిని వృద్ధిజేయును శరీరమునకు దృఢత్వమును గలిగించును వీర్యమును వృద్ధిజేయును యౌవన సంపత్తును గలిగించి సురతేచ్ఛను బుట్టించును శుక్రమునకు బలవంతమగు బీజత్వమును నద్ధింపజేయును మరణభీతిని తగ్గించును త్రిదోషములను శమింపజేయును వ్రణము, కుష్ఠము, ప్లీహవృద్ధి, గ్రంథి, విషము, కృమిరోగము అను నీవ్యాధులను బోగొట్టును

అభ్రకభస్మ సేవనవిధానము *

శ్లో॥ నిశ్చంద్ర మభ్రకం భస్మ ధాత్రీ గోఘ్న విడంగకం।
భృంగాంబునాజలై ర్వాపి ఖల్వేమర్ద్యం ద్వియామకం॥

చును మరియు, కుష్ఠము, క్షయము పాండువు, శోథ, హృచ్ఛూల, పార్శ్వశూల యను నీ వికారములుగూడ జనించును

* సమ్యఙ్మారితాభ్రకలక్షణము — శ్లో॥ మృతం నిశ్చంద్రతాంయాతం అరుణం చామృతోపమం। సచంద్రం విషవత్ జ్ఞేయం మృత్యుకృ ద్వ్యాధ్రిరోమవత్॥ ఆ-ప్ర —

గుటికాం ధారయేత్సర్వాం ఛాయాశుష్కాంసురక్షయేత్।
ఏకైకాం భక్షయేత్ప్రాజ్ఞో వర్షమేకం నిరంతరం॥
ద్వితీయేతు పునర్వర్షే భక్షయేద్గుటికాద్వయం।
ఏవం సంవత్సరేణైవ గుటికైకాం వివర్ధయేత్॥
త్రివర్షస్యప్రయోగోఽయం అభ్రకస్య ప్రకీర్తితః।
అనేన క్రమయోగేన వ్యోమ్నః శతపలం సరః॥

యథావిధిగ మారితమైన యభ్రకము (భస్మ) చంద్రిక లేక, యరుణవర్ణముగలిగి యుండవలెను ఇట్టిది యమృతముతో సమానమైన గుణమును గలిగియుండును చంద్రికతోగూడి యున్నచో నయ్యది సంపూర్ణముగ మారితము గాలేదని దెలియవలెను ఇట్టి యభ్రకభస్మ విషముతో సమానమై వ్యాఘ్రరోమమువలె మరణమును గలిగించును కావున సమ్యగ్మారితా సమ్యగ్మారితమగు అభ్రకభస్మను పై విధముగ బరీక్షించి దెలిసికొనవలెను సమ్యగ్మారితాభ్రకభస్మకు అమృతీకరణ విధానము—శ్లో॥ త్రిఫలోత్థ కషాయస్య పలాన్యాదాయ షోడశ। గోఘృతస్య పలాన్యష్టౌ మృతాభ్రస్య పలాః దశ॥ ఏకీకృత్య లోహపాత్రే పాచయేన్మృదువహ్నినా। ద్రవే జీర్ణే సమాదాయ సర్వరోగేషు యోజయేత్॥ ఆ-ప్ర —త్రిఫలా కషాయము పదియారు పలములు గోఘృతము ఎనిమిది పలములు సమ్యగ్మారితాభ్రకభస్మ పది పలములు వీనినన్నిటిని యొక యినుప బాణలియందుంచి మందాగ్నిచే నందలి ద్రవము జీర్ణమగు

అద్యాద్భవే న్న సందేహో వజ్రకాయో మహాబలః।
మాసత్రయేణ రక్తాఖ్యం క్షయంశ్వాసం సుదారుణం॥
పంచకాసాంశ్చహృచ్ఛూలంగ్రహణ్యర్శోగదాం స్తథా।
ఆమవాతం తథాశోషం పాండురోగం సుదారుణం॥
మృత్యుకల్పం మహావ్యాధిం వాతపిత్తకఫోద్భవం।
హన్త్యష్టాదశకుష్ఠాని నృణాం పథ్యాశినాం ధృవం॥

ఆ-ప్ర

యథోక్త విధానమున సిద్ధముజేయబడిన యభ్రకభస్మ, ఉశిరికకాయలచూర్ణము, త్రికటుక చూర్ణము, వాయువిడంగముల చూర్ణము వీనిని సమభాగములుగ గ్రహించి భృంగరాజ స్వరసముతోగాని, హంసోదకముతోగాని రెండుయామములు మర్దించవలెను ఇప్పుట నా పిష్టము నైదు యవలపరిమితిని గుటికలుగాజేసి, వాటిని ఛాయాశుష్కముజేసి భద్రపరచవలెను ప్రతిదినము ఒక్కొక్కగుటికను సేవింపుచు హితాహార విహారములను అనుసరింపుచుండవలెను ఈ విధముగ నొక సంవత్సరకాలము సేవించి, అటులనే రెండవసంవత్సరము ఉదయమున నొక గుటికయు, సాయంకాల మొక గుటికయు నటుల ప్రతిదినము రెండు

వరకు పాకముజేసిన యది యభ్రకామృతీకరణ సంస్కారమని చెప్పబడును ఇటుల యభ్రకభస్మను సేవించుటకు బూర్వము దానికి సంస్కారము జేయుదగును ఇందువలన నభ్రకమునకు గుణోత్కర్ష యేర్పడును అయితే యిటుల జేయుటవలన ''అరుణాభస్మనస్తు పునరమృతీకరణేన గుణవృద్ధిః, వర్ణహానిశ్చ భవతి॥'' ఆ-ప్ర — వర్ణహాని యేర్పడునని దెలియవలెను

గుటికలు చొప్పున సేవించవలెను మూడవసంవత్సరమున పై విధముగ నే మూగుగుటికలు చొప్పున సేవింపవలెను ఈ విధముగ క్రమయోగమున నూరుపలముల పరిమితిగల యభ్రకభస్మను సేవించవలెను ఇంగువల శరీరమునకు మిక్కిలి దృఢత్వ మేర్పడును మూడు మాసములు పై విధముగ సేవించునప్పటికి రక్తపిత్తము, క్షయము అసాధ్యమగు శ్వాస, పంచవిధములగు కాసలు హృదయశూల, గ్రహణి, అర్శస్సు ఆమవాతము, శోష, పాండురోగము, వాతపిత్త కఫోద్భవములగు నితర కష్టసాధ్యవ్యాధులు, అష్టాదశ కుష్ఠములు ఇవి శమించును

అభ్రకసత్వభస్మ విధానము *

గ॥ త్రిఫలాదిభి ర్లోహవ ద్భావయిత్వా వింశతివారం షష్టివారం, శతవారంవా పుటయిత్వా సత్వభస్మ సంపాద్యాం భక్షణార్థం॥ ఆ-ప్ర.

అభ్రకసత్వమును లోహభస్మమువలెనే త్రిఫలాదుల కషాయముతో మర్దించి, యిరువదిమారులుగాని, అరువదిమారులుగాని, నూరుమారులుగాని పుటపాకము జేసిన యయ్యది సేవించుట కనువగు భస్మయగును

---

* సత్వముగల ద్రవ్యములలో నభ్రకము గూడ జేరియున్నది దీనినుండి సత్వమును గ్రహించు విధానము రసప్రకరణమున చారణావిధానమునందు వివరింపబడియున్నది అటుల నభ్రకమునుండి సత్వమును గ్రహించి పైనిజెప్పిన విధానము ననుసరించి దీనికి మారణసంస్కారము జేయవలెను

అభ్రకసత్వ భస్మ గుణములు *

శ్లో॥ సత్వమభ్రస్య శిశిరం త్రిదోషఘ్నం రసాయనం।
విశేషాత్పుంస్త్వ జననం వయసః స్తంభనం పరం॥
నానేన సదృశం కించి ద్భైషజ్యం పుంస్త్వకృత్పరం।
సత్వసేవీ వయస్తంభం లభతే నాత్ర సంశయః ॥ ఆ-ప్ర

---

* అభ్రకసత్వ భస్మము కేవలాభ్రక భస్మకంటె నుత్తమమైన రసాయనము దీనిని యథోక్తవిధానమున సేవించినచో శరీరమున కమరత్వము సిద్ధించునని దెలియవలెను అనేకవ్యాధులందు దీని సేవన విధానము రసరత్నసముచ్చయమున నిట్లు చెప్పబడియున్నది శ్లో॥ వేల్లవ్యోషసమన్వితం ఘృతయుతం వల్లోన్మితం సేవితం దివ్యాభ్రం క్షయపాండురు గ్గ్రహణికా శూలామకుష్ఠామయం। ఊర్ధ్వశ్వాసగదం ప్రమేహమరుచిం కాసామయందుర్ధరం, మందాగ్నిం జఠరవ్యథాం విజయతే యోగైరశేషామయాన్॥ (ర-ర-స)—అభ్రకసత్వ భస్మను విడంగములు, త్రికటుకములు అనువాని చూర్ణములతో మూడు గురిగింజల పరిమితిని జేర్చి ఘృతముతో గలపి సేవించినయెడల క్షయము పాండువు గ్రహణి శూల, ఆమము, కుష్ఠము, ఊర్ధ్వశ్వాసము, ప్రమేహము అరుచి కాసము, అగ్నిమాంద్యము, అతిసారము అను నీ వ్యాధులను శమింపజేయును అనుపాన విశేషములతో సమస్తవ్యాధులను శమింపజేయును

యథోక్తవిధానమున సిద్ధము జేయబడిన యభ్రకసత్వముయొక్క భస్మము శీతవీర్యమును గలిగియుండును రసాయనము శుక్రమును వృద్ధిజేయును అత్యంత వయస్తంభనము శుక్రమును వృద్ధిజేసి వయస్సును స్తంభింపజేయుటలో దీనితో సమమైనది మరియొకటి లేదు త్రిదోషములను శమింపజేయును

అభ్రకసేవనయందపథ్యములు *

శ్లో॥ క్షారామ్లు విదలం కోలం కర్కటీ కారవేల్లకం।
వృన్తాకంచ కరీరంచ తైలం చాభ్రే వివర్జయేత్॥

ఆ-ప్ర

అభ్రకభస్మనుగాని, యభ్రకభస్మ మిశ్రితములైన యౌషధములనుగాని సేవించునప్పుడు క్షారములను, అమ్లరసవిశిష్టములైన ద్రవ్యములను, పప్పుధాన్యములను, రేగుపండును, దోసకాయను, కాకరకాయను, వంకాయను, వెదురు మొలకలను, తైలమును వర్జింపవలెను

అభ్రకయోగములు †

(1) తారకేశ్వరరసము

శ్లో॥ మృతంసూతం మృతంవంగం మృతం లోహాభ్రకం
సమం। మర్దయేన్మధునా చాహ్ని రసోఽయం తారకే

---

* అభ్రకమును సేవించునప్పుడీ చెప్పబడిన ద్రవ్యములను విడచి మిగిలిన యాహారయోగ్య ద్రవ్యములనెల్ల భుజింపవచ్చునని దెలియవలెను

† అభ్రకభస్మ సామాన్యముగ పాదరసమువలె రసౌషధయోగములందన్నింటిలోను గలియును ఈ

శ్వరః॥ మాషమేకం లిహేత్ క్షౌద్రై ర్బహుమూత్రా
పనుత్తయే। ఉదుంబర ఫలం పక్వం చూర్ణితం కర్ష
మాత్రకం॥ సంలిహే న్మధునాసార్ధ మనుపానం సుఖా
వహం। ముద్గామలకయూషేణ పథ్యం దేయం
సతక్రకం॥ బ-రా

రసభస్మ (రససిందూరము), వంగభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ వీనిని సమాంశములుగ గ్రహించి, తేనెలో చక్కగా నుద్దించవలెను ఇటుల సిద్ధముచేయబడినది తారకేశ్వరరసమని చెప్పబడును ఉప్పకైన యత్తిపండ్లను మెత్తగా చూర్ణించి, యీ చూర్ణము ఒకతులము చొప్పునను, తారకేశ్వరరసమును మాషప్రమాణమునను గ్రహించి, యీ రెండింటి నేకముజేసి తేనెతో గలిపి సేవించుచుండిన బహుమూత్రము శమించును ఇందు ఉశిరికపండ్ల రసముతో సిద్ధముచేయబడిన ముద్గయూషమును పథ్యముగా సేవించుచుండవలెను

(2) సింధూరభూషణరసము

శ్లో॥ అభ్రకం రససిందూరం గంధకం టంకణం సమం।
ధత్తూర రస సమ్మర్ద్యం మాషమాత్రంతు సేవయేత్॥
మధునా భక్షయే న్నిత్యం కుర్వ్యాష్ట దశకామిలాన్।
సిందూరభూషణో నామ హితంసాధ్యం
విధీయతే॥ ర-యో-ర

అభ్రకభస్మ, రససిందూరము, శోధితగంధకము, శోధిత టంకణము ఇటుల వీనిని సమభాగములుగ గ్రహించవలెను తొలుత రస

యభ్రకమిశ్రితయోగము లిట గ్రంథవిస్తరభీతిచే దిఙ్మాత్రముగ నుదహరింపబడును

సింధూరమును గంధకమును బాగుగా కలియనూరి, ఎమ్మట మిగిలినవాని నందుచేర్చి నల్లయుమ్మెత్తాకు రసముతో జక్కగా మూడుదినములునూరి, యెండించి, చూర్ణముజేసి యుంచుకొనవలెను ఇయ్యది ఎంమార భూషణ రసమని చెప్పబడును దీనిని మాషప్రమాణమున తేనెతో సేవించవలెను ఇందువలన సమస్త కుష్ఠువులు, కొమిలు, కఫజ వికారములు పిత్త వికారములు వాతవికారములు, శూల, ప్రమేహము, సన్నిపాతజ్వరము అతిసారము, పాండు, మూత్రకృచ్ఛ్రము ఇయ్యవి శమించును మరియు, శుక్రవృద్ధియై కామోద్దీపన మగును

తాళకము

తాళక నామములు *

శ్లో॥ హరితాలంతు తాలంస్యా దాలం తాలకమిత్యపి॥

ఆ-ప్ర

హరితాలము, తాలము ఆలము, తాలకము అనునవి తాళక నామములు.

---

* తాళకభేదములు — శ్లో॥ హరితాళం ద్విధా ప్రోక్తం పత్రాఖ్యం పిండసంజ్ఞకం। తయోరాద్యంగుణైః శ్రేష్ఠం తతోహీనగుణం పరం॥ స్వర్ణవర్ణం గురుస్నిగ్ధం సపత్రం చాభ్రపత్రవత్। పత్రాఖ్యం తాళకం విద్యాత్ గుణాఢ్యం తద్రసాయనం। నిష్పత్రం పిండసదృశం స్వల్పసత్వం తథాలఘు॥ స్త్రీపుష్పహారకం స్వల్పగుణం తత్పిండ తాళకం॥ ఆ-ప్ర — తాళకము—పత్రతాళకము, పిండ తాళకము అని రెండువిధములుగా నుండును వీనిలో పత్ర

తాళకశోధన విధానము

శ్లో॥ తాళకం కణశః కృత్వా బధ్వాపోటలికాం తతః।
దోలా యంత్రేణ యామైకం సచూర్ణే కాంజికే పచేత్॥
యామైకం దోలయా తద్వత్ కూష్మాండ స్వరసే తతః।
తిలతైలే పచే ద్యామం యామంచ త్రైఫలే జలే॥
దోలాయంత్రే చతుర్యామం పక్వం శుధ్యతి తాలకం॥

తాళకమును చిన్న చిన్న ముక్కలుగాజేసి యొక పరిశుద్ధమైన వస్త్రఖండమునందు మూటగట్టవలెను డోలాయంత్రమునం దుకపరిమితిని కాంజికమునుబోసి యందు తగుమాత్రముగ సున్నమును గలి. యీ ద్రవమున కూర్ధ్వత న నుండునట్లు పైమూటను వ్రేలాడగట్టి యొక యామము పాకముజేయవలెను స్వాంగశీతలమున అందుండి తాళక

తాళకము బంగారువర్ణమును అభ్రకపత్రములవంటి పత్రములను గలిగి గురువుగను, స్నిగ్ధముగను నుండును ఇదియే శ్రేష్ఠమగునట్టిది గుణవంతమై సత్వమును గలిగి రసాయనముగ నుండును రెండవది కాంతిహీనమై పత్రములు లేక ముద్దగానుండి స్వల్పమగు సత్వమును గలిగియుండును స్వల్పమైన గుణములను గలిగి మిగుల తేలికగనుండును స్త్రీల కార్తవమును నశింపజేయును మరియు నీ తాళకమును బహిర్లేపనము జేసినచో రోమము లూడిపోవును దీనికి "నటమండన మని వ్యవహారముగలదు అనగా— నాట్యము జేయువారలు తాళకముతో ముఖమునకు రంగు వేసుకొనుదురు

మును గ్రహించి వేడినీటితో పరిశుద్ధముగ గడిగి యెండబెట్టవలెను పిమ్మట పై విధముగనే కూష్మాండ స్వరసముతోను, తిలతైలముతోను, త్రిఫలా కషాయముతోను ఒక్కొక్కయామము పాకముజేయవలెను ఉష్ణోదకముతో గడుగుటయు, యెండబెట్టుటయు మధ్యమధ్య జేయుచునే యుండవలెను ఈ విధముగ నాలుగు యామములు స్వేదము జేసిన తాళకము శుద్ధమగును

శోధిత తాళక గుణములు *

శ్లో॥ శోధితం హరితాళంతు కాంతివీర్య వివర్ధనం।
కుష్ఠాది పాపరోగఘ్నం జరామృత్యుహరం పరం॥

ఆ-ప్ర

యథోక్తవిధానమున శుద్ధిజేయబడిన తాళకము కాంతిని, వీర్యమును వృద్ధిబొందించును కుష్ఠము మున్నగు పాపరోగములను, ముసలితనమును, మృత్యువును బోగొట్టును అనగా మిక్కిలి రసాయనమని భావము.

---

* అశోధిత తాళకముచే జనించు వికారములు —

శ్లో॥ అశుద్ధతాళ మాయుఘ్నం కఫమారుత మేహకృత్।
తాపస్ఫోటాంగ సంకోచాన్ కురుతే౽తో విశోధయేత్॥

ఆ-ప్ర — తాళకము నుక్తవిధానమున శుద్ధిజేయక యుపయోగించినయెడల నయ్యది యాయువును క్షీణింప జేయును కఫవాతములను ప్రకోపింపజేయును ప్రమేహమును, తాపమును విస్ఫోటమును అంగ సంకోచమును గలిగించును కావున ఉక్త విధానమున శుద్ధిజేసియె యుపయోగించవలెను

తాళకభస్మ విధానము *

శ్లో॥ పత్రాఖ్యం తాళకంశుద్ధం పౌనర్నవరసేనతు।
ఖల్వే విమర్దయే త్దేకం దినంపశ్చాద్విశోషయేత్॥

---

* తాళకము సామాన్యముగా శుద్ధిజేసియే యోగములందు జేర్చబడుచున్నది కాని యిటుల ప్రత్యేకముగ వ్యాధులం దుపయోగింపబడుట లేదు అట్టిప్రయోజనమునకై దీనికి మారణము జేయవలసియేయుండును అయితే యిది యగ్నితో సంయోగము చేయబడినప్పుడు పాదరసము వలె నగ్నిని సహింపలేక యుండును అందుచే దీనికి భస్మ విధానము కష్టసాధ్యమని దెలియవలెను స్వానుభవము నందలి దీని భస్మవిధాన మిట దెలుపబడుచున్నది శోధిత తాళకమును మెత్తగా చూర్ణించి, దీని నొక శరావముపై పలుచగ పరవవలెను పిమ్మట నా శరావమును నిప్పు బొగ్గులపైనుంచి వెదురుగొట్టముతో జాగ్రత్తగా నా నిప్పుబొగ్గుల నూదవలెను ఈ యూదుటవలన నగ్నిజ్వాల తగుమాత్రముగనే యుండవలెను గాని జ్వాల హెచ్చుగా నున్నచో శరావమునందలి తాళకము దగ్ధమైపోవును కావున సన్నని జ్వాలవచ్చునట్లూదుచుండవలెను ఇటుల జేయుటవలన నా తాళకమంతయు ద్రవీభూతమై యెఱ్ఱని వర్ణముగలదియగును సమానముగ ద్రవించి, యంతటను ఎఱ్ఱనివర్ణము-వ్యాపించగనే యా శరావమును సందంశయంత్రము (పట్టుకారు)తో నొకచేత గ్రహించి రెండవచేతితో నా తాళక ద్రవమును పరిశుద్ధముగనున్న పింగాణీ ప్లేటులోనికి యిను

సంశోష్య గోళకంకృత్వా చక్రాకార మథాపివా।
తతఃపునర్నవాక్షారైః స్థాల్యామర్థం ప్రపూరయేత్॥
తత్ర తద్గోలకం కృత్వా పున స్తేనైవ పూరయేత్।
స్థాలీం చూల్యాం సమారోప్య క్రమా ద్వహ్నిం వివర్ధ
యేత్॥ దినాన్యష్ట రశూన్యాని పంచ వహ్నిం ప్రదీప
యేత్। ఏవం తన్మ్రియతే తాలం॥ ఆ-ప్ర

పూర్వోక్త విధానమున శుద్ధిజేయఁబడిన తాళకమును ఖల్వము నందు మెత్తగా చూర్ణించి యందు పునర్నవా స్వరసమునుబోసి యొక దినము మర్దించి యా ఒష్టము నొక గోళకముగ గాని, చక్రికగ గాని జేసి బాగుగా నెండించవలెను అటుల యెండినట్టి యాతాళకపు గోళ మును గాని చక్రమును గాని యొక చిన్న భాండమునందు పునర్నవాక్షార మధ్యమునం దుండునట్లు అమర్చి యనగా పునర్నవాక్షారము † నా

ముతో జేయబడి సమానముగను దీర్ఘముగను పలుచగను నుండు దర్వియొక్క సహాయమున వెంటనే గ్రహించవలెను ఆలస్యము జేసినచో నీ శరావమునందే గడ్డకట్టి దీసికొను టకు కష్టమగును కావున వెంటనే వేరొక పాత్రలోనికి గ్రహించుట యుక్తము ఆ ప్లేటునం దటులనే యుంచినచో కొంచెము కాలమునకు గడ్డకట్టును శీతలమైన పిమ్మట దానిని జాగ్రత్తగా దీసికొని ఖల్వమునందు మెత్తగా చూర్ణించి యుపయోగించుకొనవలెను ఇటుల జేయుట వలన తాళకమునందలి చంద్రికయంతయు నశించిపోవు చున్నది

† పునర్నవాక్షారవిధానము—గలిజేరును సమూల ముగా నెండించి కాల్చి బూడిదజేయవలెను ఈ బూడి

భాండమునందు సగమువరకు పూరించి దీనిపై యీగోళమును లేక, చక్రికను ఉంచి తిరిగి యీ పునర్నవాక్షారముతోనే భాండశేషమును బూరించవలెను పిమ్మట నీ భాండమును పొయ్యిపైనుంచి రెండు దహోరాత్రములు (విరామము లేకుండగ) క్రమముగ నగ్నిని వృద్ధిజేయుచు పాకము జేయవలెను స్వాంగశీతలమున నాక్షారమధ్యమున తెల్లగ భస్మమైన యీ తాళకమును గ్రహించవలెను ఇది సలక్షణముగ ‡ మృతమైనచో వ్యాధులయందు బ్రయోగించవలెను లేనిచో దిరిగి యథోక్త విధానమున దీనికి మర్దనపాకములను గావించవలెనని యిట దెలియవలెను

దను ఉక్తప్రమాణమున జలమునందు గలిపి యొకరాత్రి యటులనే యుంచిన మరునాటికి స్వచ్ఛముగు జలమూర్ధ్వభాగమున తేరును ఈ తేరిన నీటిని వేరొకపాత్రలోనికి వంపుకొని దానిని పొయ్యిపైనుంచి సన్నని మంటతో నిగర గాచవలెను ద్రవమంతయు నిగిరిపోయిన పిమ్మట నాపాత్రయందు చూర్ణరూపమున క్షారము గానుపించును అప్పుడా పాత్రను పొయ్యిమీదనుండి క్రిందకు దింపి యాక్షారమును గ్రహించవలెను దీనినే యీ తాళకభస్మ విధానమున గ్రహింపవలెనని దెలియవలెను

‡ సమ్యఙ్మారితతాళకభస్మలక్షణము—శ్లో॥ తాళం మృతం తదా జ్ఞేయం వహ్నిస్థం ధూమవర్జితం। సధూమం న మృతం ప్రాహుః వృద్ధవైద్యా ఇతి స్థితి ॥ ఆ-ప్ర —తాళకభస్మను కొద్దిగా నిప్పుపై వేసిన ధూమము లేక యున్నచో యథావతుగ నది మారితమైనట్లును, ధూమముగలిగినచో నటుల మారితము గానటులను దెలియవలెను ఈ లక్షణము వృద్ధవైద్యుల సమ్మతమనికూడ దెలియవలెను

తాళకభస్మసేవన విధానము

శ్లో॥ గుడూచ్యాది కషాయేణ గదా నేతా న్వ్యపోహతి।
సోపద్రవం వాతరక్తం కుష్ఠా న్యష్టాదశాపిచ॥
ఫిరంగ దేశజం జంతో ర్హ్రా న్తిరోగం సుదుస్తరం।
విసర్ప మండలం కండూం పామాం విస్ఫోటకంతథా।
వాతరక్త కృతా న్రోగా న్సర్వా నపి వినాశయేత్॥
ఆ-ప్ర

పక్షోక్త విధానమున సిద్ధముజేయబడిన తాళకభస్మను మాత్రా యుక్తముగను*, సపథ్యముగను † గుడూచ్యాది కషాయానుపానములో

---

* తాళకభస్మకు మాత్రాపరిమితి—శ్లో॥ మాత్రా తస్యైకరక్తికా। అనుపానా న్యనేకాని యథారోగం ప్రయోజయేత్॥ ఆ-ప్ర —తాళకభస్మను ఒక గురుగింజప్రమాణమున గ్రహించి తత్తద్రోగములకు హితములైన యనుపాన విశేషములతో ప్రయోగించవలెను

† తాళకభస్మ సేవనయందు పథ్యాపథ్య విధానము—శ్లో॥ ఏతద్భేషజసేవీతు లవణామ్లౌ వివర్జయేత్। తథా కటురసం వహ్ని మాతపం దూరత స్త్యజేత్॥ లవణంయః పరిత్యక్తుం నశక్నోతి కథంచన। సతు సైంధవ మశ్నీయాత్ మధు రోఽరసోహి సః॥ ఆ-ప్ర —తాళకభస్మను సేవించునప్పుడు లవణామ్ల కటురసములను విడువవలెను అగ్నికి సమీపమున నుండగూడదు ఎండలో దిరుగ గూడదు లవణమును త్యజించుటకు కష్టమైనచో మధురరసముగల

సేవించిన యెడల ఉపద్రవములతోగూడిన వాతరక్తమున, అష్టాదశ కుష్ఠములను, అసాధ్యమగు భగంగరోగమున, విసర్పమును, కండువును, పామను, విస్ఫోటకమును, వాతరక్తముచే గలిగిన యితర వ్యాధులను శమింపజేయును

తాళక యోగములు

(1) రసమాణిక్యము

శ్లో॥ తాళకంవంశపత్రాఖ్యం కూష్మాండసలిలే క్షిపేత్।
సప్తధా వా త్రిధా వాపి దధ్నామ్లేవ తథైవచ॥
శోధయిత్వా పునఃశుష్కం చూర్ణయే త్తండులాకృతిం।
తతఃశరావకే యంత్రే స్థాపయేత్ కుశలో భిషక్॥
బదరీ పల్లవోత్థేన లేపనం కారయే త్తతః।
అరుణాభ మధఃపాత్రం త వ జ్వాలాః ప్రదాపయేత్।
స్వాంగశీతం సముద్ధృత్య మాణిక్యాభో భవే ద్రసః।
ఘృతక్షౌద్రేణ సమ్మర్ద్య ఖాదయే ద్రక్తికా ద్వయం॥
సంపూజ్య దేవదేశేశం కుష్ఠరోగా ద్విముచ్యతే।
స్ఫుటితం గలితం కుష్ఠం వాతరక్తం భగందరం॥

సైంధవలవణమును జేర్చుకొనవలెను పథ్యము— శ్లో॥ పథ్యంచ చాఽకస్యోక్తా రోటికా ష్షష్ఠికౌదనం। ఆ-ప్ర — తాళక భస్మను సేవించునప్పుడు శనగలతో జేసిన రొట్టెని, షష్ఠికధాన్యపు అన్నమును భుజింపవలెను

నాడీవ్రణం వ్రణం దుష్ట ముపదంశం విచర్చికాం।
నాసాస్యసంభవాన్ రోగాన్ క్షతాన్ హన్యాత్
సుదారుణాన్॥ పుండరీకంచ చర్మాఖ్యం విస్ఫోటం
మండలం తథా॥ భై-ర

తాళకమును బూడిదగుమ్మడికాయ స్వరసమునందును పులిసిన పెరుగునందును ప్రత్యేకముగ నేడు దినములుగాని, మూడు దినములుగాని యూరబెట్టి కడిగినచో నయ్యది పరిశుద్ధమగును ఇట్టి దాని నెండబెట్టి చిన్నచిన్న ముక్కలుగా నలియగొట్టి శరావసంపుటమునందుంచి బదరీపల్లవ (రేగుచిగుళ్లు) కల్కముతో సంధిలేపనముజేసి యెండించవలెను పిమ్మట నీ శరావసంపుటమును పొయ్యిపైనుంచి సన్నని జ్వాలతో నధశ్శరావముయొక్క అధోభాగము ఎర్రనగువరకు పాకము చేయవలెను స్వాంగశీతలమున నందు మాణిక్యమువలె సింగూరించిన తాళకమును గ్రహించవలెను ఇది రసమాణిక్యమని చెప్పబడును దీనిని రెండు గురుగింజల పరిమితిని మధుఘృతములతో గలిపి పరమేశ్వర పూజయొనర్చి సేవించినయెడల కుష్ఠురోగము శమించును స్ఫుటితము, గలితము అయినట్టి కుష్ఠమును, వాతరక్తమును, భగందరమును, నాడీవ్రణమును, దుష్టవ్రణమును, ఉపదంశమును, విచర్చికను, నాసారోగమును, ముఖరోగమును, దారుణములైన క్షతవ్రణములను, పుండరీక కుష్ఠమును, చర్మదళ కుష్ఠమును, విస్ఫోట కుష్ఠమును, మండల కుష్ఠమును శమింపజేయును

(2) మహా తాళేశ్వరము

శ్లో॥ సమ్మర్ద్య తాళకం శుష్కం వంశపత్రాఖ్యముచ్ఛకైః।
కూష్మాండనీరైః సంభావ్య త్రిదినం శోధయే త్సనః॥
ఘృతకన్యా ద్రవై ర్యాభయో భావయేచ్చ దినత్రయం।

సమ్మర్ద్య కాంజికేనైవ దధ్నామ్లేన విమర్దయేత్॥
సమ్మర్ద్య చూర్ణం సలిలే రసే పౌనర్నవే పునః।
త్రిదినం మర్దయిత్వాతు కారయేత్ ఖటికాకృతిం॥
స్థాల్యాం దృఢతరాయాంతు పలాశక్షారసంచయం।
ఉపర్యధస్తాలకస్య క్షారందత్వా శరావకైః॥
పిథాయ లేపయేత్ యత్నాత్ పూరయేత్ క్షారసం
చయం। పునారుద్ధం శరావేణ లేపయేత్ తత్ దృఢం
తతః॥ ద్వాత్రింశద్యామపర్యంతం వహ్నిజ్వాలా ప్రదా
పయేత్। ఏవంసిద్ధేన తాళేన గంధతుల్యేన మేళయేత్॥
ద్వ యోస్తుల్యం జీర్ణతామ్రం వాలుకాయంత్రగం
పచేత్। అయంతాళేశ్వరో నామ రసః పరమదుర్లభః॥
హ న్త్యష్టాదశకుష్ఠాని వాతశోణితనాశనః।
ర క్తమండల మత్యుగ్రం స్ఫుటితం గళితం తథా॥
బహురూపం సర్వజాతం నాశయే దవికల్పతః।
దుష్టవ్రణంచ వీసర్పం త్వగ్దోషంచ వినాశయేత్॥
దృష్ట్వో వారసహస్రంచ రోగవారణకేసరీ॥ భై-ర

శోధిత తాళకమును ఖల్వమునందు మెత్తగా చూర్ణించి, దీనికి బూడిద గుమ్మడికాయ రసముతోను, కలబందరసముతోను, కాంజికముతోను, పుల్లని పెరుగుతోను, జలముతోను, పునర్నవాస్వరసముతోను ప్రత్యేకముగ మూడు దినములు చొప్పున మర్దన భావనలుజేసి, యావత్తును ఒక గోళముగా జేసి యెండించవలెను ఒక భాండమునందు సగమువరకు పలాశక్షారమును పూరించి దానిపై నా తాళకపు గోళముంచి తిరిగి

పలాశక్షారముచే నాభాండముయొక్క కంఠమువఱకు పూరించి దాని ముఖము నొక శరావముచె గప్పి పలుమార్లు సంధిలేపనముజేసి యెండించవలెను పిమ్మట నీ భాండమును పొయ్యిపైనుంచి పదిరెండు యామములు పాకముసేయవలెను స్వాంగశీతలమున నందుండి యూతాళకము గ్రహించి దీనికి సమముగ శోధితగంధకమును గలిపి మెత్తగానూరి యీ రెండింటికిని సమముగ తామ్రభస్మను జేర్చి వాలుకాయంత్రమున యథోక్తకాలము బాకము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది మహాతాళేశ్వరమని జెప్పబడును ఇది యష్టాదశ కుష్ఠములను, వాతరక్తమును, రక్తమండలమును, స్ఫుటితకుష్ఠమును, గళితకుష్ఠమును, సన్నిపాతజకుష్ఠమును, దుష్టవ్రణమును, విసర్పమును, శ్వద్గోషమును శమింపజేయును

మనశ్శిల

మనశ్శిలా నామములు *

శ్లో॥ మనశ్శిలా మనోగుప్తా మనోహ్వా నాగజిహ్వికా।
నేపాలీ కునటీ గోలా శిలా దివ్యౌషధిః స్మృతా॥ ఆ-ప్ర

మనశ్శిల మనోగుప్త మనోహ్వా, నాగజిహ్వక, నేపాలి, కునటి, గోల, శిల దివ్యౌషధి యనునవి మనశ్శిలా నామములు

---

* మనశ్శిలా భేదములు —శ్లో॥ మనశ్శిలా త్రిధా ప్రోక్తా శ్యామాంగీ కరవీరికా। ద్విఖండాఖ్యా చ తాసాంతు లక్షణాని నిబోధత॥ శ్యామా హింగుళవ ద్రక్తా కించి త్పీతాతిదీప్తికా। కరవీరా రక్తవర్ణా చూర్ణరూపాఽతి భార

యుక్॥ కించిద్రక్తాచ గౌరాచ ద్విఖండా భారవత్తరా। త్రివిధాసుచ శ్రేష్ఠా స్యాత్కరవీర మనశ్శిలా॥ ఆ-ప్ర —శ్యామాంగి, కరవీరిక, ద్విఖండయని మణిశిల మూడు విధములుగ నుండును ఇందు శ్యామాంగియను మణిశిల హింగుళమువంటి రక్తవర్ణమును గలిగి, కొంచెము పసుపుపచ్చని వర్ణముతో మిక్కిలి ప్రకాశమానమై యుండును కరవీరయను మణిశిల ఎఱ్ఱని వర్ణముగలిగి చూర్ణరూపముగ నుండి, మిక్కిలి బరువుగలిగి యుండును ద్విఖండయను మణిశిల కొద్దిగ నెరుపువర్ణముతోఁగూడి గౌరవర్ణముగలిగి యత్యధిక భారమును గలిగియుండును ఈ మూడు విధములగు మణిశిలలలో కరవీరికయను మణిశిల శ్రేష్ఠమైనదిగా దెలియవలెను మరియు, శ్లో॥ తాలక స్యైవభేదోఽస్తి మనోహ్వాచ తదన్తరం। తాలకం త్వతిపీతంస్యా ద్భవేద్రక్తా మనశ్శిలా॥ ఆ-ప్ర —మణిశిల తాళకములో నొక భేదముగా గుర్తింపబడుచున్నది అయితే తాళకము పసుపుపచ్చగా నుండును మణిశిల యెఱ్ఱగానుండును ఇట్టి వర్ణభేదముచే నవి ప్రత్యేకద్రవ్యములుగా జెప్పబడుచున్నవి కాని, మణిశిల వాస్తవముగా తాళకము యొక్క భేదమనియే దెలియవలెను మణిశిలగూడ సత్వముగల ఖనిజములలో నొకటియై యున్నది కాని విశేషముగా నిది శుద్ధిజేయబడియే యోగములం దుపయోగింపదగియున్నది దీనికి భస్మవిధానము గానరాదు

మనశ్శిలాశోధన విధానము *

శ్లో॥ పచేత్త్రిహం మజామూత్రే దోలాయంత్రే మనశ్శిలాం।
భావయేత్ సప్తధా పత్రైః రజాయాః శుద్ధి మృచ్ఛతి॥
ఆ-ప్ర

డోలాయంత్రమునందు మేకమూత్రమును యథోక్త పరిమితిని బోసి మణిశిలను దానిపై వ్రేలాడునట్లు జేసి మూడుదినములు పాకము చేయవలెను పిమ్మట దీనిని మేకయొక్క పత్రద్రవమునందు ఏడు మారులు భావన చేయవలెను అనగా మణిశిల నొక మూతివెడల్పు గల పాత్రయందుంచి యిది మునిగియుండునంత పరిమితిని యజాపత్త్ర ద్రవమును బోసి ఈ ద్రవ మిగిరిపోవువరకును యెండలో నా పాత్రము నుంచవలెను ఇటుల నేడుమారులు జేసినయెడల మణిశిల పరిశుద్ధ మగును

శోధిత మనశ్శిలా గుణములు †

శ్లో॥ మనశ్శిలా గురుర్వర్ణ్యా సరోష్ణా లేఖనీకటుః।
తిక్తా స్నిగ్ధా విషశ్వాస కాసభూత కఫాస్రనుత్ ॥ఆ-ప్ర

---

* స్వానుభవమున మణిశిలకు శోధన మిట్లు జేయబడుచున్నది —యథోక్త విధానమున దీనిని డోలాయంత్రమునం దమర్చి, యందు యథోక్తపరిమితిని సున్నముగలిపిన జలమును బోసి మూడు యామములు పాకముజేసి, యుష్ణోదకముతో గడిగి యెండబెట్టిన పరిశుద్ధమై యోగములందు జేర్చుట కర్హతగలిగి యుండును

† అశోధిత మనశ్శిలా గుణములు —శ్లో॥ మనశ్శిలా మందబలంకరోతి జంతుం ధ్రువం శోధన మన్తరేణ। మలస్య

పూర్వోక్తవిధానమున శుద్ధిచేయబడిన మణిశిల కటు తిక్తరసము లను, గురుస్నిగ్ధ గుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును వర్ణ మును గలిగించును కఫదుష్టమాంసాదులను శోధనము జేయును కఫ మును శమింపజేయును విషమును, శ్వాసను, కాసమును, భూతవికార ములను, రక్తదుష్టిని బోగొట్టును

మనశ్శిలా యోగములు

(1) శీతాంశురసము

శ్లో॥ కునటీ శుద్ధతాళంచ తద్వ్యగ్నం వ్యోమకంభవేత్।
మర్దయే న్నింబనీరేణ గుంజాయుగ్మంతు సేవయేత్॥
అనుపానం మధు పథ్యా వ్యూష్ణవారి తే థార్ద్రికం।
శీతజ్వరం సన్నిపాతం కామిలా పంచగుల్మకే॥
సర్వం శ్వాసంచ కాసంచ హృద్యదరే పూర్వ్వరోగజిత్।
సన్నిపాతం తథా ఛర్ది మశీతే వాతపైత్తికే॥
శూలం శూకా జీర్ణశూలం నాశాకుష్ఠౌ చ విద్రధిం।
ఆధ్మా నానాహ విష్టంభం తాపం సర్వాంగ దాహకం
జంగమ స్థావరవిషం హిక్కాం దీప్తేశ్చ కారణం।

బంధం కిల మూత్రరోధం సశర్కరం కృచ్ఛ్రగదంచ కుర్యాత్॥ ఆ-ప్ర —శుద్ధిజేయుబడని మణిశిలను సేవించి నచో నయ్యది దౌర్బల్యమును గలిగించును మరియు, మలబంధమును, మూత్రరోధమును, మూత్రాశ్మరిని, మూత్రకృచ్ఛ్రమును గలిగించును కావున దీనిని యథోక్త విధానమున శోధించియే యుపయోగించవలెను

శోఫంచ భ్రమమూర్ఛాంచ తిమిరం చాను విధ్యతి॥
మర్దితం నింబతోయేన లేపితం గజచర్మకం।
విసర్పి మండలే చైవ తుషా చర్మవ్యపోహతి॥
సేవితం లేపితంకుర్యా ద్వేధితిం గ్రంధిమర్బుదం।
లేపితం దంతరోగాంశ్చ జిహ్వా నేత్రరుజ స్తథా॥
అర్కపత్ర రసైః కర్ణే కర్ణరోగస్య నాశనం।
నిర్గుండీ మిశ్రితం నస్య మపస్మారం శిరోరుజాం॥
అంజనం సర్షమాత్రంచ నేత్రరోగ వినాశనం।
మాషంచ సన్నిపాతానాం కామిలా జ్వరశీతకే॥
ధనుర్వాతం తథాఘాతం శేషరోగేచ కా కథా।
భాషితం రేవణేనైవ రసం శీతాంశునామకం॥ బ-రా

యథోక్త విధానమున శుద్ధిచేయబడిన మణిశిల యొక్క భాగము, శుద్ధిచేయబడిన తాళక మొకభాగము, త్రికటు చూర్ణము రెండు భాగములు (ప్రత్యేకముగ) ఇటుల గ్రహించి, మొదట తాళకమును ఖల్వము నందుంచి వేపచెక్క కషాయముతో మూడు దినములు మర్దించవలెను పిమ్మట మిగిలిన వానినికూర్చి పై కషాయముతోనే మూడు దినములు మర్దించి రెండు గురుగింజల పరిమితిని మాత్రలుచేసి యెండించవలెను ఇటుల సిద్ధముచేయబడినట్టిది శీతాంశురసమని వ్యవహరింపబడును *

---

* ఈ యౌషధ నిర్మాణమునందు మర్దనకై వేపచెక్క కషాయమునకు బదులు జంబీరస్వరసమును గ్రహించుట సాంప్రదాయమై యున్నది మరియు, నీ స్వరసముతో మూడుదినములేగాక యెంతకాలము హెచ్చుగా మర్దించిన దా యౌషధ మంత హెచ్చు ఫలము నొసగునని కూడ వృద్ధవైద్య వ్యవహారము

దీనిని తేనెతోగాని, కరక్కాయ చూర్ణముతోగాని యుష్ణోదకముతోగాని అల్లపు రసముతోగాని సేవించిన శీతజ్వరము, సన్నిపాతజ్వరము, కామిల గుల్మము, క్షయ, కాస, ఉదరరోగపూర్వరూపములు, ఛర్ది, వాతరోగములు, పిత్తజరోగములు, శూల, మూత్రరోగము, పరిణామశూల నాభియందు కుక్షియందు జనించు విద్రధి, అధ్మానము, ఆనాహము, మలబంధము, తాపము, సర్వాంగదాహము, జంగమ విషము, స్థావర విషము, హిక్క, అగ్నిమాంద్యము, శోథ, భ్రమ, మూర్ఛ తిమిరము ఇవి శమించును వేపచెక్క కషాయముతో నూరి లేపనము జేసిన గజచర్మ కుష్ఠము, విసర్పి, మండలము, చర్మదలము ఇవి శమించును మరియు, శోధనము జేసి లేపనము జేయుచు సేవించినయెడ అర్బుద రోగము శమించును లేపనముజేసిన దన్తరోగము జిహ్వారోగము, నేత్రరోగము ఇవి శమించును జిల్లేడాకుల రసముతో నూరి ద్రవరూపమున కర్ణపూరణముజేసినయెడ కర్ణరోగము శమించును వావిలాకు రసముతో నూరి ద్రవరూపమున నస్యముజేసినయెడ అపస్మారము, శిరశ్శూలయు శమించును దీనిని సర్షప ప్రమాణమున అంజనము వేసినచో నేత్రరోగములును, మాష ప్రమాణమున అంజనము వేసినచో సన్నిపాతజ్వరము, కామిల, శీతజ్వరము ధనుర్వాతమును శమించును

అంజనములు

అంజననామములు *

శ్లో॥ స్రోతోఽంజనంచ సౌవీరమంజనంచ రసాంజనం।
నీలాంజనం త దన్యచ్చ పుష్పాంజనక మేవచ॥ ఆ-ప్ర

---

* అంజన భేదములు—వీని లక్షణములు —శ్లో॥
వల్మీక శిఖరాకారం భిన్న మంజనసన్నిభం। ఘృష్టంతు

స్రోతోంజనము, సౌవీరాంజనము, రసాంజనము, నీలాంజనము, పుష్పాంజనము అని యంజనము లైదువిధములు

గైరిక చ్ఛాయమేతత్ స్రోతోఽంజనం స్మృతం॥ ఆ-ప్ర — స్రోతోఽంజనము పుట్టయొక్క శిఖరమువంటి యాకృతి గలిగియుండును పగులగొట్టినచో లోన కాటుకవలె నల్లని వర్ణము గలిగియుండును మెత్తగా నూరినచో గైరికము వంటి వర్ణము గలిగియుండును ఇట్టి లక్షణముగల స్రోతోంజనమును గ్రహించవలెనని తెలియవలెను శ్లో॥ స్రోతోఽంజనంతు కాపోతం యామునం సరభం తథా। భార్యాఖ్యం నందనవనం యదిచ్ఛాగత సంజ్ఞితం॥ ర-కా-ధే — ఈ స్రోతోంజనము కాపోతము, యామునము సరభము, భార్యాఖ్య నందనవనము, అనెడి యిచ్ఛకు దగినట్టి నామములతో వ్యవహరింపబడును

సౌవీరాంజనము — శ్లో॥ స్రోతోఽంజన సమం జ్ఞేయం సౌవీరం తత్తుపాండురం। ధూమ్రవర్ణాభ మథవా సౌవీరాంజన ముచ్యతే। ఆ-ప్ర — స్రోతోంజనముతో సమమైన యాకృతినే గలిగియుండును కాని యిది పాండువర్ణమునుగాని, ధూమ్రవర్ణమునుగాని గలిగియుండును ఇట్టి లక్షణముగల సౌవీరాంజనమును గ్రహించవలెను శ్లో॥ సౌవీరం కేతువీరః స్యా త్పార్వతేయం నదీభవం। రక్తసంవరణం నాట్యం కృష్ణాఖ్యం నేత్రభూషణం॥ ర-కా-ధే — సౌవీరాంజనము కేతువీరము, పార్వతేయము, నదీభవము, రక్తసంవరణము, నాట్యము, కృష్ణాఖ్యము, నేత్రభూషణము అను నామములచే వ్యవహరింపబడును

రసాంజనము — శ్లో॥ దార్వీక్వాథ మజాక్షీర పాద పక్వం యదాఘనం। తదా రసాంజనం ఖ్యాతం నేత్రయోః పరమం హితం॥ ఆ-ప్ర — మ్రానుపసపు కషాయమున నాల్గవవంతు మేకపాలనుజేర్చి గట్టిపడువరకు గాచిన యయ్యది రసాంజనమని చెప్పబడును ఇది నేత్రములకు చాల హితమైనది [రసాంజనము లోహసంబంధమైనది వేరుగా నున్నది ఆ-ల] శ్లో॥ రసాంజనం తార్క్ష్యశైలం రసగర్భం చ తార్క్ష్యజం॥ ఆ-ప్ర — రసాంజనము తార్క్ష్యశైలము, రసగర్భము, తార్క్ష్యజము అను నామములతో వ్యవహరింపబడును

నీలాంజనము — శ్లో॥ నీలాంజనం నీలవర్ణం స్నిగ్ధం గురుతరం స్మృతం॥ ఆ-ప్ర — నీలవర్ణమును స్నిగ్ధ గుణమును (నిగనిగ లాడుట), అతి భారమును గలిగియుండును ఇట్టి లక్షణముగల నీలాంజనమును గ్రహింపవలెను మరియు, శ్లో॥ నీలాంజనంతు బహుధా సర్వలోహసదృగ్భవేత్। స్వర్ణతారారతీక్ష్ణాది శబ్దపూర్వ ప్రభేదతః॥ ర-కా-ధే — ఈ నీలాంజనము స్వర్ణాది లోహములతో సమానముగ నుండి యనేకవిధములుగా నుండును అందుచే నియ్యది స్వర్ణనీలాంజనము, తారనీలాంజనము ఆర (పిత్తల) నీలాంజనము, తీక్ష్ణలోహ నీలాంజనము అనియిట్లు లోహశబ్ద పూర్వకముగ ననేక విధములుగా వ్యవహరింపబడుచుండును

పుష్పాంజనము — శ్లో॥ పుష్పాంజనం రీతికిట్ట మితి కేచిద్వదంతిహి॥ ఆ-ప్ర — ఇది పిత్తళముయొక్క కిట్టమని

కొందరిచే జెప్పబడుచున్నది శ్లో॥ పుష్పాంజనం పుష్పకేతుః కౌసుమం రీతిపుష్పకం॥ ర-కా-ధే —పుష్పాంజనము పుష్పకేతువు కౌసుమము రీతిపుష్పకము అను నామములచే వ్యవహరింపబడును ఈ యంజనములన్నియు, "ఏతాని నదీశైలభవానిచ" ర-కా-ధే —అని చెప్పబడుటచే నదుల యందును పర్వతములందును లభ్యములగునవియని దెలియ గలదు కాని "దార్వీకాథమజాక్షీర పాదపక్వం యదా ఘనం। తదా రసాంజనంఖ్యాతం" ఆ-ప్ర —అను ప్రమాణమును బట్టి వీనిలో రసాంజనము ఓషధీ సంభూతము అనగా కృత్రిమము అని దెలియగలదు కాని గ్రంథాన్తర నిర్దేశమునుబట్టి దీనిలోగూడ లోహసంబంధమగు మరియొక భేదమున్నట్లు దెలియుచున్నది ఇంతియేగాకుండ రాజనిఘంటువునందు కుళుత్థాంజనమను మరియొక భేద మధికముగా జెప్పబడినది —శ్లో॥ కుళిత్థా దృక్ప్రసాదాచ చక్షుష్యా చ కుళిత్థికా। కుకులాలీ లోకహితా కుంభకారీ మలాపహా॥ రా-ని —కుళుత్థాంజనము కుళిత్థ, దృక్ప్రసాద, చక్షుష్య, కుళిత్థిక, కకులాలి, లోకహిత, కుంభకారి, మలాపహ యను నామములతో వ్యవహరింపబడును ఈ యంజనముగూడ నోషధీ సంభూతమనియే గ్రహించవలెను "నిస్తుషీకృతవన కుళుత్థచూర్ణం పటేన సంశోధ్య శిశూనాం నేత్రరోగేఘ్మోజనీయం॥" అని యాయుర్వేద ప్రకాశికయందు శ్రీ మాధవాచార్యుడు చెప్పియున్నాడు అనగా- అడవి యులవలకు పైని పొట్టుదీసి మెత్తగా

అంజనశోధన విధానము

శ్లో॥ అంజనాని విశుధ్యన్తి భృంగరాజ దలద్రవైః ॥

ర-ర-స

ఈ యంజనము లెల్ల గుంటకలగరాకు రసముచే స్వేదనముజేసిన (లేక) భావనజేసిన పరిశుద్ధములగును అనగా నొక్కొక్క యంజనమునకును డోలాయంత్రమున గుంటకలగరాకు రసము నుక్తపరిమితిని బోసి మూడు యామములు పాకము జేసిన యవి శుద్ధములగును లేక, ఒక్కొక్క యంజనమును బ్రత్యేకముగ శ్లక్ష్ణముజేసి ప్రత్యేకముగ నేవాటిని వేరువేరు పాత్రలయందుంచి యందు గుంటకలగరాకు రసమును అవి మునుగునంత పరిమితిని బోసి యెండలో నారస మిగిరిపోవువరకు నుంచిన యవి శుద్ధములగును ఆయితే యిందలి యోషధీభవ రసాంజనమునకు మాత్ర మట్టి శోధన మవసరములేదని తెలియవలెను ఇటులనే కుళుత్థాంజనమునకు గూడ తెలియవలెను

చూర్ణించి వస్త్రగాళితము జేసిన యయ్యది కుళుత్థాంజనమనబడును దీనిని చంటిపిల్లలకు నేత్రములం దంజనమునకై యుపయోగించవలెను ఈ యంజన భేదములలో రసాంజనము,కుళుత్థాంజనము అను నీయోషధీసంభవాంజనములు గాక మిగిలినవి సత్వము గలవిగా నుండును అంజనము లెల్ల విశేషముగా "సర్వా ణ్యేతా న్యంజనాని నేత్ర్యాణి పరమం తథా। విషఘ్నాని విశేషాచ్చ హిధ్మాధ్మాన హరాణిచ॥" అ-ప్ర —అని చెప్పబడుటచే నేత్రహితములును, విషహరములును హిక్కను, ఆధ్మానమును హరించునవియు నై యుండును

శోధితాంజన గుణములు *

శ్లో॥ స్రోతోంజనం స్మృతంస్వాదు చక్షుష్యం కఫపిత్తనుత్।
కషాయం లేఖనంస్నిగ్ధం గ్రాహిఛర్ది విషాపహం॥
హిధ్మాఘ్నం యాస్రహృచ్ఛీతం, సౌవీరమపితాదృశం।
కింతు ద్వయో రంజనయోః శ్రేష్ఠం స్రోతోంజనం
స్మృతం॥ రసాంజనం కటుశ్లేష్మ విషనేత్రవికారనుత్।
ఉష్ణం రసాయనం తిక్తం ఛేదనం వ్రణదోషహృత్॥

ఆ-ప్ర

నీలాంజనం గురుస్నిగ్ధం నేత్ర్యం దోషత్రయాపహం।
రసాయనం సువర్ణఘ్నం లోహమార్దవ కారకం॥
పుష్పాంజనం సితం స్నిగ్ధం హిమం సర్వాక్షిరోగనుత్॥
అతిదుర్ధర హిధ్మాఘ్నం విషజ్వర గరాపహం॥

ర-ర-స

యథోక్తవిధానమున శుద్ధిచేయబడిన యంజనములలో స్రోతోంజనము మధుర రసమును కషాయాను రసమును, స్నిగ్ధగుణమును, శీత వీర్యమును గలిగియుండును నేత్రములకు హితమైనది లేఖనము మల

---

* కులుత్థాంజనగుణములు — శ్లో॥ కులిత్థికాతు చక్షుష్యా కషాయా కటుకాహిమా। విష విస్ఫోటకండూతి వ్రణదోష నిబర్హణీ॥ రా-ని — కులుత్థాంజనము కషాయ రసమును కటుకాను రసమును, శీతవీర్యమును గలిగి యుండును నేత్రములకు హితమైనది విషమును, విస్ఫోట మును, కండువును వ్రణదోషమును బోగొట్టును

మును నిరోధించును కఫ పిత్తములను శమింపజేయును ఛర్దిని, విష మును, హిక్కను, క్షయమును రక్తదుష్టిని బోగొట్టును సౌవీరాంజ నము గూడ స్రోతోంజన గుణములనే గలిగియుండును కాని ఈ రెండింటిలో స్రోతోంజనమే శ్రేష్ఠమైనదిగా గుర్తించవలెను రసాం జనము కటురసమును, తిక్తాను రసమును, ఉష్ణవీర్యమును గలిగి యుండును రసాయనము దుష్టమాంసాదులను ఛేదించును కఫమును శమింపజేయును విషమును, నేత్ర వికారములను, వ్రణమును బో గొట్టును నీలాంజనము గురు స్నిగ్ధగుణములను గలిగియుండును నేత్రములకు హితమైనది రసాయనము త్రిదోషములను శమింప జేయును మరియు, నిది స్వర్ణముయొక్క స్వరూపమును బోగొట్టును లోహములకు మృగుత్వమును గలిగించును పుష్పాంజనము తెల్లగ నుండును స్నిగ్ధగుణమును, శీతవీర్యమును గలిగియుండును సమస్త నేత్రవ్యాధులను అతి దుర్భరమైన హిక్కను, విషమును, జ్వరమును బోగొట్టును

అంజనయోగము

(1) వాతనాశనరసము

శ్లో॥ సూతం స్వర్ణం తామ్రకం వజ్రమేవ లోహం తాప్యం
తాళకం తుత్థకంచ। అబ్ధేః ఫేనం శుద్ధ సౌవీరకం హి
కృత్వా సమ్యక్ సర్వమేతత్ సమాంశం॥ భాగంచైకం
కారయేద్వై పటూనాం వజ్రీ క్షీరైర్మర్దితం తద్ది
నైకం। రుద్ధ్వాసమ్యక్ భూధరే తం విపాచ్య మాషం
చైకం భక్షయే దార్ద్రకేణ॥
సర్వాన్ వాతాన్ వాతజాన్వై వికారాన్ హన్యా
త్సత్యం భాషితం భైరవేణ॥ ర-ప్ర-సు

రససిందూరము, స్వర్ణభస్మ, తామ్రభస్మ, వజ్రభస్మ, లోహభస్మ, స్వర్ణమాక్షికభస్మ శుద్ధ తాళకము, శుక్తిభస్మ, సముద్రఫేనము, శుద్ధ సౌవీరాంజనము పంచ లవణములు (ప్రత్యేకముగ) వీటిని సమాంశములుగ గ్రహించి, ఖల్వమునందుంచి కేవుదుపాలతో నొక దినము మర్దించి యొక గోళము జేసి బాగుగా యెండించవలెను పిమ్మట నీ గోళమును భూధర యంత్రమునందు బంధించి పాకము జేయవలెను స్వాంగశీతలమున నాగోళమును గ్రహించి ఖల్వమునందు చూర్ణించి యుంచవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది వాతనాశన రసమని చెప్పబడును దీనిని మాషప్రమాణమున అల్లపురసముతో సేవించవలెను దీనివలన సమస్తములైన వాతరోగములను శమించును

టంకణము

టంకణక్షార నామములు *

శ్లో॥ సౌభాగ్యం టంకణక్షారో ధాతుద్రావక ముచ్యతే॥

ఆ-ప్ర

సౌభాగ్యము, టంకణక్షారము, ధాతుద్రావకము అనునవి టంకణక్షార నామములు

---

* టంకణము క్షారములలో నొకటి అయినను ఈ ద్రవ్యమునకు రసకర్మలో హెచ్చు వ్యాపకముండుటను బట్టి యిది యుపరసవర్గమున రసాచార్యులచే గణింపబడి యుండవచ్చునని యూహింపనగును రసౌషధములలో విషముజేరు ప్రతి యౌషధమునందును టంకణప్రయోగము జెప్పబడియున్నది ఈ టంకణ సంయోగముచే విషమునకు

మారణ మేర్పడి దానియొక్క తీక్ష్ణత తగ్గిపోవును కావు ననే యటుల జేర్చబడుచున్నదని తెలియవలెను ఇందుకు "విషదోషహార" మని గూడ దీనిని రసాచార్యులు వ్యవహరించియున్నారు మరియు నిది "స్వర్ణరూప్యయోః శోధనః పరః" అని చెప్పబడుటచే స్వర్ణమును, రజతమును గూడ నిది శోధించును అనగా వాటిలోనుండు మలినమును బోగొట్టి స్వచ్ఛతను గలిగించును కావుననే బంగారు పని చేయువారలు దీనిని విశేషముగా నుపయోగించుచుందురు మరియు, నిది "ధాతుద్రావక"మని చెప్పబడుటచే ప్రతి లోహమును కరగించునప్పుడు దీని నందు కొంచెముగా జేర్చినచో నాలోహము లతిశీఘ్రముగా ద్రవించును ఈ క్షారము నకు వ్రణములందుగూడా ప్రయోగముగలదు "అపరో నీలకంఠాఖ్యః టంకణః పూర్వటంకణాత్। శ్రేష్ఠో నీలచ్ఛవిః కించి చ్ఛోధనం తస్యపూర్వవత్॥" అ-ప్ర — దీనిలో నీలకంఠమను మరియొక భేదముగలదు దీనివర్ణము మిక్కిలి స్వల్పమైన నీలవర్ణముగా నుండును ఇదియే 'మద్దివెలిగార' మని వ్యవహరింపబడుచున్నది పూర్వ టంకణముకంటె నిది శ్రేష్ఠమైనదిగా దెలియవలెను దీనికి శోధనముగూడా పై దానివలెనే యని తెలియనగును టంకణశోధనము — శ్లో॥ వహ్నౌవుత్ఫుల్లితః శుచిః॥ అ-ప్ర — టంకణమును నలియగొట్టి యొక యినుపబాణలిలో వేసి అడుగున సన్నని మంటవేయుచు లోహదర్వితో నాచూర్ణమును భర్జనజేయు చుండినచో కొంచెముకాలమునకు బుసబుస పొంగి మరి

శోధిత టంకణక్షార గుణములు *

శ్లో॥ టంకణోఽగ్నికరో రూక్షః కఫఘ్నో వాతపిత్తకృత్ ॥
ఆ-ప్ర

ఉక్తవిధానమున శోధింపబడిన టంకణక్షారము రూక్షగుణమును గలిగియుండును జఠరాగ్నిని వృద్ధిబొందించును వాతపిత్తములను వృద్ధిజేయును కఫమును శమింపజేయును

కొంతకాలమునకు పుష్పమువలె విడిపోవును అప్పుడు శుద్ధమైనట్లు గుర్తించవలెను వెంటనే నిప్పుమీద నుండి క్రిందకు దింపి చల్లారిన ఎడప నుపయోగించుకొనవలెను ఔషధార్థమై యుపయోగించునప్పుడు దీని నిటుల శోధించియే యుపయోగించవలెను లోహములను ద్రవింపజేయుటకై శుద్ధిజేయకయే యుపయోగింపవచ్చును

* అశోధిత టంకణక్షారముచే గలుగు వికారములు——

శ్లో॥ అశుద్ధష్టంకణో వాంతి భ్రాంతికారీ ప్రయోజితః ॥ఆ-ప్ర

——శుద్ధిజేయక టంకణమును ప్రయోగించినచో వయ్యాది వాంతిని శిరోభ్రమణమును గలిగించును

రాజావర్తము

రాజావర్త నామములు *

శ్లో॥ రాజావర్తో రాజపట్టో చూర్ణగోలాభిధా ద్విధా॥
ర-కా-ధే

రాజావర్తము, రాజపట్టము, చూర్ణగోల యనునవి రాజావర్త నామములు

---

* రాజావర్త భేదములు—శ్లో॥ రాజావర్తో ద్విధా ప్రోక్తః సరక్తో నీలిమాశ్రితః। గురుః శ్రేష్ఠః సకథితః తదన్యో హీనఉచ్యతే॥ ఆ-ప్ర —రాజావర్తము రక్త నీల వర్ణ భేదముచే రెండువిధములుగ నుండును ఇవి మిక్కిలి బరువుగానున్నచో శ్రేష్ఠములైనవిగా దెలియవలెను తేలికగ నున్న హీనములైనవిగా గుర్తింపవలెను అనగా నట్టి వానిని గ్రహింపగూడదని భావము మరియు శ్లో॥ రాజావర్తః స్మృతః కైశ్చిత్ బుధై రుపరసే తథా॥ రత్నజాతౌ స్మృతః కైశ్చి ల్లక్షణం తస్యకథ్యతే॥ ఆ-ప్ర — రాజావర్తపు రాయి కొందరిచే నుపరసవర్గమునందును, మరికొందరిచే రత్నవర్గమునందును గణింపబడినది ఈ విధముగ దీని విషయమై మతభేదములు గానుపించుచున్నవి ఇది భస్మ జేయబడిరే యుపయోగింపదగినట్టి ద్రవ్యము కాని దీనియొక్క ప్రయోగమంతగా గానరాదు దీనినుండి సత్వము గ్రహించి రసకర్మయం దుపయోగింపబడునని దెలియగలదు

రాజావర్త శోధన విధానము

శ్లో॥ నింబూద్రవైః సగోమూత్రైః సక్షారైః స్వేదితాఃఖలు।
ద్విత్రివారేణ శుధ్యంతి రాజావర్తాది ధాతవః॥ ర-ర-స

జంబీరస్వరసమున క్షారమును జేర్చిగాని, గోమూత్రమునందు క్షారమును జేర్చిగాని డోలాయంత్రమున బోయించి యందు రాజావర్తమును వ్రేలాడగట్టి మూడు ఝాముల కాలము స్వేదనము జేయవలెను ఇటుల రెండు మూడు పర్యాయములు జేసిన యయ్యది పరిశుద్ధమగును

రాజావర్త భస్మవిధానము

శ్లో॥ లుంగాంబు గంధకోపేతో రాజావర్తః సుచూర్ణితః।
పుటనాత్సప్తవారేణ రాజావర్తో మృతో భవేత్॥
ర-ర-స

యథోక్తవిధానమున శుద్ధిజేసిన రాజావర్తమును మెత్తగా చూర్ణించి మాదీఫలరసముతో మూడుదినములు చక్కగా నూరి, బిళ్ళజేసి రొండించవలెను ఎప్పుట నీబిళ్లకు ద్విగుణముగానుండునట్లు శోధితగంధకమును గ్రహించి యందొకభాగమును శరావమునందు పరువవలెను దానిపై నా బిళ్లనుంచి తిరిగి దీనిని రెండవగంధకభాగముచే గప్పి యాశరావమును మరియొక శరావముచే సంధానముజేసి, శీలమృత్తికచే లేపనముజేసి రొండించి పుటము జేయవలెను ఈ విధముగా నేడుమారులు పుటము వేసినచో నయ్యది భస్మమగును

రాజావర్తభస్మ గుణములు

శ్లో॥ రాజావర్తః కటుస్తిక్తః శిశిరః పిత్తనాశనః।
ప్రమేహ నాశక ప్రోక్త శ్ఛర్దిహిక్కా నివారణః॥
ఆ-ప్ర

రాజావర్తభస్మము కటుతిక్తరసములను శీతవీర్యమును గలిగి యుండును పిత్తమును శమింపజేయును ప్రమేహమును, ఛర్దిని, హిక్కను బోగొట్టును

చుంబకము

చుంబక నామములు *

శ్లో॥ చుంబకః కాంతపాషాణో ఽయస్కాంతో లోహాకర్షకః॥ ఆ-ప్ర

చుంబకము, కాంతపాషాణము, అయస్కాంతము, లోహాకర్షకము అనునవి చుంబక నామములు

---

* చుంబకము (సూదంటురాయి) "కాంతలోహాశ్మభేదాః స్యుశ్చుంబక భ్రామకాదయః" ఆ-ప్ర—అని చెప్ప బడుటచే చుంబకపురాళ్లు కాంతలోహములో నొక భేదమని దెలియనగును మరియు 'లోహాకర్షక' మని యిది చెప్ప బడుటచే రసకర్మయందు లోహముల నాకర్షించుట కుప యోగింపబడునని దెలియుగలదు అందుచేతనే శ్రీ మాధవాచార్యుడు 'కాంతపాషాణః పార దోషకృత్' అని జెప్పి, దీనికి వేరు ప్రయోజనమును జెప్పక విడిచియున్నట్లు దెలియ గలదు యోగములందు దీని ప్రయోగ మెచ్చటను గాన రాదు కాని గుణములు చెప్పబడియున్నవి

చుంబక శోధన విధానము

శ్లో॥ సౌంభాంజనరసే సామ్లవర్గే దోలాగతే దినం।
పాచితః శుధ్యతే కాంత పాషాణః॥ ఆ-ప్ర

ములగాకు రసమును డోలాయంత్రమున బూరించి అందు అమ్లవర్గద్రవ్యములను జేర్చి చుంబకపురాయిని దానిపై వ్రేలాడునట్లుజేసి యొకదినము స్వేదనముజేసిన యది పరిశుద్ధమగును

శోధిత చుంబక గుణములు

శ్లో॥ చుంబకో లేఖనః శీతః మేదో విష జరాపహః।
కండూ పాం డూదర క్షైణ్య మోహ మూర్ఛాదిరోగహృత్॥ ఆ-ప్ర

శుద్ధిజేయ బడిన చుంబకము శీతవీర్యమును గలిగియుండును లేఖనము, మేదోవృద్ధి, విషము, జర కండు, పాండు, ఉదరము, ధాతు క్షైణ్యము, మోహము, మూర్ఛ యను నీ వ్యాధులను బోగొట్టును

స్ఫటిక

స్ఫటికా నామములు *

శ్లో॥ స్ఫటికాచ స్ఫటీప్రోక్తా ।
దృఢరంగ రంగదృఢా రంగాంగా చాప కథ్యతే॥
ఆ-ప్ర

---

* (1) గ్రాహ్యస్ఫటికా లక్షణము— "స్ఫటికా నిర్మలా శ్వేతా శ్రేష్ఠా॥ ఆ-ప్ర —స్వచ్ఛమైన తెల్లని

స్ఫటిక, స్ఫటి, దృఢరంగ, రంగదృఢ, రంగాంగ యనునవి పటిక నామములు

వర్ణముగలిగినట్టి పటిక శ్రేష్ఠమైనదిగా గుర్తెరిగి యోగములందు జేర్చుకొనవలెను

(2) స్ఫటికా శోధనము — "శోధనం క్వచిత్। నదృష్టం శాస్త్రతో లోకా వహ్నౌ వృత్ఫుల్లయంతిహి॥" ఆ-ప్ర — శాస్త్రమునందు పటికకు శోధనము చెప్పబడి యుండలేదు అనగా నిజద్రవ్యమును యోగములందెట్టి సంస్కారమును జేయకయే చేర్చుకొనవచ్చునని శాస్త్ర సమ్మతము కాని, నిప్పుమీద పొంగించినచో దీనికి శుద్ధి యగునని కొందరీ విధానము ననుసరించుచున్నారు

(3) పటికతో నెఱ్ఱని వర్ణమును తయారుచేయుదురు అందుచేతనే యిది "దృఢరంగ, రంగదృఢ, రంగాంగ" యను నామములచే వ్యవహరింపబడుచున్నది ఈ ద్రవ్యము మిక్కిలి కషాయరసమును గలిగి యుండును వ్రణములందు దీని యుపయోగము దెలియరాదు కాని నోటియందు వ్రణము ఏర్పడినప్పుడు (ఆస్యపాకము) దీనిని నీటిలో కలిపి గండూషము జేసినచో నది శమించును కళ్ల కలకయందు గూడ పటికను చనుబాలలో గలిపి ఆశ్చోతనము జేసిన యయ్యది శమించును మరియు, నిది ఘటికి, ఫుల్లికయని రెండు విధములుగ నుండుననియు అందు ఘటికి యను భేదము కొంచెము పసుపుపచ్చని వర్ణముగలిగి బరువుగా నుండుననియు, ఫుల్లికయను భేదము తేలికగ నుండి

స్ఫటికా గుణములు

శ్లో॥ స్ఫటికాతు కషాయోష్ణా వాతపిత్త కఫవ్రణాన్।
నిహన్తి శ్విత్ర వీసర్పాన్ యోనిసంకోచ కారిణీ॥

అ-ప్ర

పటిక కషాయరసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును వాత పిత్త కఫజ వ్రణములను శమింపజేయును శ్విత్రకుష్ఠమును, విసర్పమును పోగొట్టును యోనిని సంకోచింపజేయును మరియు, నిది నేత్రములకు హితమైనదని గ్రంథాంతరమున జెప్పబడినది

స్ఫటికాయోగము

(1) స్ఫటికాద్యంజనము

శ్లో॥ స్ఫటికః కుంకుమం శంఖో మధుకో మధు నాంజనం॥

అ-హృ-ఉ

పటిక, కుంకుమపువ్వు, శంఖము, యష్టిమధుకను వీటిని మెత్తగా చూర్ణించి తేనెతో గలిపి నేత్రముల కంజనము చేసిన అర్జునము నేత్రరోగము శమించును

తెల్లని వర్ణముతో అమ్లరసమును గలిగియుండుననియు రసరత్న సముచ్చయమున జెప్పబడినది మరియు, పటిక రసజారణమున నుపకరించుననికూడ అందు జెప్పబడినది ఈ యుద్దేశ్యముతోనే గొందరు స్వర్ణవంగమను రసౌషధ యోగమున నవాసారమునకు బదులు పటికను జేర్చుట వ్యవహారమునందు గలదు

శంఖము

శంఖ నామములు *

శ్లో॥ శంఖః సముద్రజః కంబుః క్షుద్రః శంఖనకః స్మృతః॥
ఆ-ప్ర

శంఖము, సముద్రజము, కంబు, క్షుద్రము శంఖనకము అనునవి శంఖ నామములు

---

* (1) శంఖ లక్షణము —''శంఖశ్చ విమలః శ్రేష్ఠః చంద్రకాంతి సమప్రభః॥ ఆ-ప్ర —స్వచ్ఛముగను, చంద్ర కాంతితో సమమైన తెల్లని వర్ణముగలదిగను నుండునట్టి శంఖము శ్రేష్ఠమైనదిగా గ్రహింపనగును

(2) శంఖ భేదములు —''ద్విధా స దక్షిణావర్తో వామావర్తః శుభేతరః।దక్షిణావర్త శంఖస్తు త్రిదోషఘ్నః శుచిర్నిధిః। గ్రహాలక్ష్మీ క్షయ క్ష్వేడ క్షామ తాక్ష్యామయాపహః॥'' ఆ-ప్ర —శంఖము దక్షిణావర్తము, వామావర్తము అని రెండు విధములుగా నుండును అందు దక్షిణావర్త శంఖము శ్రేష్ఠమైనది ఇది పుణ్యవంతులకే లభించును ఇది యేగృహమునం దుండునో యా గృహము లక్ష్మీసంపన్నమై యుండును మరియు, నిది శుచికరమైనదియు, త్రిదోషములను శమింపజేయునదియునై యుండును గ్రహదోషమును బోగొట్టును పాపమును దొలగించును క్షయవ్యాధిని కర్ణనాదమును, కార్శ్యమును, నేత్రరోగమును బోగొట్టును

శంఖ గుణములు *

శ్లో॥ శంఖః క్షారో హిమో గ్రాహీ గ్రహణీ రోగనాశనః।
నేత్ర పుష్పహరో వర్ణ్యః తారుణ్య పిటికా ప్రణుత్ ॥
ఆ-ప్ర

శుద్ధిజేయబడిన శంఖము, క్షారగుణమును, శీతవీర్యమును గలిగి యుండును గ్రాహి వర్ణమును గలిగించును గ్రహణీరోగమును, నేత్రమునందలి పుష్పమును, యౌవానపిటికను శమింపజేయును

---

* (1) శంఖశోధన విధానము —— వెడల్పుగనుండు పాత్రలో శంఖమునుంచి యది మునుగునంత పరిమితిని జంబీర స్వరసము నందు బోసి, యొక గంటకాల మటులనే యుంచవలెను ఈ జంబీరస్వరసమునుబోసిన కొంచెము కాలమునకే అందు పొంగు వచ్చును ఇందువలన ఆశంఖము నంటియున్న మలినమంతయు నా వేగముతో సడలి యా ద్రవమునందు మిళితమగును నియమితకాల మటులనుంచిన పిమ్మట నా శంఖము నందుండితీసికొని జలముతో బాగుగా క్షాళనము జేసి యెండించవలెను

శంఖభస్మ విధానము—శుద్ధిజేయబడిన శంఖము శరావసంపుటమునందుంచి, దృఢముగ సంధిబంధనము లమధ్య నుంచి పుటపాకము జేయ ...మున నా శంఖమును గ్రహించి చూచి ...ట్లు గానుపించును అనగా సూక్ష్మ ...నట్లు గానగును దీనిని తిరిగి ఖల్వము

శంఖ యోగములు

(1) శంఖవటి

శ్లో॥ దగ్ధశంఖస్య చూర్ణం హి తథా లవణ పంచకం।
చించికా క్షారకంచైవ కటుకత్రయ మేవచ॥
తథైవ హింగుళం గ్రాహ్యం విషగంధక పారదం।
అపామార్గస్య వహ్నేశ్చ క్వాథైర్నింబాకజై రసైః॥
భావయేత్ సర్వచూర్ణం త దమ్లవర్గై ర్విశేషతః।
యావ త్తదమ్లతాం యాతి గుడి కామృతరూపిణీ॥
సద్యో వహ్నికరీచైవ భస్మకం చ నియచ్ఛతి।
భుక్తాకంఠం తు తస్యాంతే ఖాదేచ్చ గుడికామిమాం॥
తత్ క్షణా జ్జారయత్యాశు సర్వాజీర్ణ వినాశినీ।
జ్వరం గుల్మం పాండురోగం కుక్షశూలం ప్రమేహకం॥
వాతర క్తం మహాశోథం వాతప త్త కఫానపి।
దుర్నామారి రయం చాశు దృష్టో వార సహస్రశః॥
నిర్మూలం దహ్యతే శీఘ్రం తూలకం వహ్నినాయథా।
లోహవంగయుతా సేయం మహాశంఖవటీ స్మృతా॥

నందు మెత్తగా చూర్ణించి జంబీర స్వరసములో నొక దినము మర్దించి చిన్నచిన్న చక్రికలుగా జేసి యెండించి తిరిగి పై విధముగనే పుటము వేయవలెను ఇటుల జేసి నచో శంఖము స్వచ్ఛమైన తెల్లని వర్ణముతో భస్మ యగును ఇది స్వానుభూత సాంప్రదాయముగ దెలియ నగును

ప్రభాతే కోష్ణతోయానుపాన మేవ ప్రశస్యతే॥
జంబీరం బీజపూరంచ మాతులుంగక చుక్రకం।
చాంగేరీ తిత్తిడీ చైవ బదరీ కరమర్దకం॥
అష్టా వమ్లస్యవర్గోఽయం కథితో మునిసత్తమైః॥

భై-ర

కాల్చిన శంఖముయొక్క చూర్ణము, పంచలవణములు, చింత క్షారము (చింతమ్రానుపై నుండు బెరడును గ్రహించి యెండబెట్టవలెను ఒకచో కొంచెమెత్తుగా ఎడకలను బేర్చి వాటిపై యెండిన చింతబెరడును పలుచగాబరచి, దానిపై శంఖమునుంచి తిరిగి చింతబెరడులో కప్పి యథాపూర్వముగా పైన కొంచెమెత్తుగా ఎడకలను బేర్చవలెను పిమ్మట వందు నిప్పుబొగ్గుల నుంచిన యదియంతయు గొంతకాలమున్నతరు గాలిపోవును స్వాంగశీతలమున పైనున్న కచికలను మెల్లగా తొలగించి, తెల్లగా కాలియున్న చింతబెరడులను, వానిమధ్య నున్న దగ్ధ శంఖమును జాగ్రత్తగా వేరొక పాత్రలోనికి గ్రహించవలెను ఇటుల సిద్ధముజేసి గ్రహింపబడినట్టిదియే చింతక్షారము, దగ్ధశంఖము అని తెలియవలెను) త్రికటుచూర్ణము, భర్జితహింగుచూర్ణము, శోధితవత్సనాభి చూర్ణము, శోధితగంధకము, శోధితపాదరసము వీటినెల్ల సమాంశము లుగ గ్రహించవలెను ఇందు రసగంధకములను ముందుగా ఖల్వము నందుంచి కజ్జలి చేసుకొనవలెను పిమ్మట మిగిలిన చూర్ణములనన్నిటిని జేర్చి యందు అపామార్గకషాయముతో మూడుదినములును, చిత్రమూల కషాయముతో మూడుదినములును, తియ్యనిమ్మ స్వరసముతో మూడు దినములును మర్దించవలెను ఎమ్మట నమ్లవర్గద్రవ్యముల స్వరసములతో (నిమ్మ, నబ్బ, మాదీఫలము, చుక్కకూర, పులిచెంచలి, చింత, రేగు వాకకాయ వీటియొక్క స్వరసములతో ప్రత్యేకముగా మూడు మూడు దినములు చొప్పున మర్దించవలెను) బాగుగా నమ్లత్వముగలుగువరకు

మర్దించి రెండు యవల పరిమితిని మాత్రలుజేసి యెండించవలెను. ఇటుల సిద్ధముచేయబడినట్టిది శంఖవటి యని వ్యవహరింపబడును ఇందు పై ద్రవ్యములలో సమముగా లోహభస్మను, వంగభస్మను జేర్చి పైవిధముగా మర్దించి గుటికలుజేసినచో నయ్యది మహాశంఖవటియని వ్యవహరించబడును ఈ గుటికలను ప్రతిరోజూనను ఉదయకాలమునందే కోష్ణజలానుపానముతో సేవించుచుండిన జ్వరము గుల్మము, పాండురోగము, కుష్ఠము శూలము, ప్రమేహము, వాతరక్తము, సర్వాంగశోఫ, వాతపిత్తకఫవికారములు, అర్శస్సు ఈ వ్యాధులు శమించును మరియు, భోజనాంతముగ సేవించినచో నెంత గురుపదార్థమునైనను అతిశీఘ్రముగా జీర్ణింపజేయును సమస్త అజీర్ణములును శమించును భస్మకవ్యాధి శమించును అగ్నిదీప్తి గలుగును

(2) శంఖద్రావకము *

శ్లో॥ శంఖచూర్ణం యవక్షారం సర్జిక్షారం సటంకణం।
సమంచ పంచలవణం స్ఫటికారి నృసాదరః॥

---

* స్వానుభూత సాంప్రదాయమున శంఖద్రావకమిట్లు సిద్ధముజేయబడుచున్నది — ఈ యోగమునందు జెప్పబడిన ద్రవ్యముల నన్నింటిని తొలుత మెత్తగాచూర్ణించియుంచుకొనవలెను సుమారు రెండడుగుల యెత్తును విశాలమైన యుదరమును, ముఖమును గలిగియున్నట్టి యొక భాండమును గ్రహించి దానిలోపలి యడుగుభాగమున నొక యిటుకరాయి నుంచవలెను ఈ రాతికి చుట్టును పై చూర్ణమును పరచవలెను మధ్యభాగమున లోతుగానుండునట్టి యొక మృణ్మయ శరావము నారాతిపై కదలకుండు న

కాచకుప్యాం తతః క్షిప్త్వా వారుణీ యంత్రముద్ధరేత్॥
యామార్ధం ద్రావయత్యేష శంఖశుక్తి వరాటికాః॥
అర్శాంసి నాశయేత్ షట్ చ మూత్రకృచ్ఛ్రాశ్మరీస్తథా।

ట్లమర్చవలెను పిమ్మట న భాండముయొక్క ముఖముపై వేరొక భాండము నూర్ధ్వముఖముగ నుంచి యీ రెండు భాండములయొక్క సంధిని దృఢముగా మృల్లేపిత వస్త్ర ఖండముచే బంధించి యెండించవలెను సంధిబంధనము దృఢముగా నున్నట్లు తెలిసికొని యీ సంపుటమును జాగ్రత్తగా పొయ్యిపైనుంచి యగ్నిని ప్రజ్వలింపజేయవలెను అటుల అగ్నిని జ్వలింపజేయుటకు ముందుగా నూర్ధ్వభాండమును శీతలోదకముచే పూరించవలెను మరియు, నగ్నితాపముచే నాజలమున కుష్ణత్వమేర్పడినప్పుడు దానిని జాగరూకతతో బయటకు తొలగించి, వెంటనే శీతలజలముచే పూరించుచుండవలెను ఇటుల జేయుటవలన లోపలనున్న యౌషధ ద్రవ్యము అగ్నితాపముచే బాష్పరూపమున నూర్ధ్వముగా ప్రసరించి యచ్చటి శీతలస్పర్శచే ద్రవరూపమును బొంది యూర్ధ్వభాండముయొక్క యధో మధ్యభాగము నుండి బిందురూపమున అందమర్చిన శరావమునందు జారును ఈ పాకకాలమున భాండసంపుటమునుండి వచ్చు చుంయ్ అను శబ్దము తగ్గిపోయినవెంటనే నిప్పును చల్లార్చి, సంధిబంధనమునుగూడ తొలగించి ద్రావకముచే పూరితమైన శరావమును బయటకు జాగ్రత్తగా గ్రహించి, యందలి ద్రావకమును వేరొక పాత్రలోనికి వంపుకొని భద్రపరచవలెను

ఉదరాష్టవిధం హన్తి గుల్మప్లీహోదరాణిచ॥
అజీర్ణం నాశయేచ్ఛీఘ్రం గ్రహణీంచ విషూచికాం।
భుక్తశేషేచ భోక్తవ్యో మాషమాత్రో రసోత్తమః॥
క్షణమాత్రా ద్భవేద్భస్మ పునర్భోజన మిచ్ఛతి।
ప్రత్యహం భోజనాంతేవ సంసేవ్యోఽయం రసోత్తమః॥
నరుజాయాం భయంస్యాం సత్యం సత్యం వదామ్యహం।
నదేయో యస్యకస్యాపి సదాగోప్యః ప్రయత్నతః॥
రసః శంఖద్రవో నామ వైద్యానా ముపకారకః॥

భై-ర

శంఖము, యవక్షారము, సర్జక్షారము, టంకణక్షారము, పంచ లవణములు, పటిక, నవాసారము వీటిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించవలెను పిమ్మట నీ చూర్ణమును కాచకూపికయందు బోసి దానిని వారుణీ యంత్రమునందుంచి నియమితకాలమువరకు పాకముజేసి యందుండి ద్రావకమును గ్రహించవలెను ఇది పై యంత్రమునందు పాకముజేసినచో నర్ధయామములోనే ద్రవీభూతమగును ఇటుల ద్రవించినట్టిదియే శంఖద్రావకమని వ్యవహరించబడును మరియు, నిట్టి ద్రావకములో శంఖము, శుక్తి, వరాటము వీనియొక్క ముక్కల నుంచినచో నవి వెంటనే ద్రవరూపమును దాల్చును ఈ విధముగా శంఖాదులకు ద్రవరూపమును బొందించు శక్తి గలిగియున్నట్టిదియే శ్రేష్ఠమగు శంఖద్రావకమని గుర్తించవలెను దీనికి పది లేక పదిరెండు బిందువులు చొప్పున సేవించినచో నర్శస్సు మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, ఉదరము, గుల్మము, ప్లీహోదరము, అజీర్ణము, గ్రహణి, విషూచిక, రసశేషాజీర్ణము మున్నగునవి యతిశీఘ్రముగా శమించును భోజనాంతమున సేవించినచో తిరిగి తత్క్షణమే యాకలిని బుట్టించును కావున నెట్టి యజీర్ణ వ్యాధియైనను దీనిచే నిశ్చయముగ నది శమించును

(3) విమలావర్తి

శ్లో॥ శంఖప్రియంగు నేపాలీ కటుత్రిక ఫలత్రికైః।
దృగ్వైమల్యాయ విమలావర్తిః ॥

అ-హృ-ఉ-అ 13

శుద్ధిజేసిన శంఖము, ప్రేంఖణము, శుద్ధిజేసిన మణిశిల, త్రికటుకములు, త్రిఫలములు వీటిని సమాంశములుగా గ్రహించి మెత్తగా చూర్ణించి శుద్ధోదకములో ఖల్వమునందు జక్కగా మూడుదినములు మర్దించి చిన్నచిన్న కణికలుగా జేసి ఛాయాశుష్కము జేయవలెను వీటిని శుద్ధజలములో నరుగదీసి నేత్రముల కంజనము జేసిన దృష్టి మాంద్యము శమించును

ఖటిక

ఖటికా నామములు *

శ్లో॥ ఖటికా ఖటినీ చాపి లేఖనీ చ నిగద్యతే॥ ఆ-ప్ర

ఖటక, ఖటిని, లేఖని యనునవి ఖటికా నామములు

---

* ఖటికాభేదములు —— "ఖటీ గౌరఖటీ చేతి ద్వే ధాద్యా మలినా స్మృతా। మృదుపాషాణసదృశీ ఖటీ శుభ్రాధికా గురుః॥ ఆ-ప్ర —సుద్ద 'ఖటి - గౌరఖటి యని రెండు విధములుగా నుండును అందు మొదటిది మలినముగా నుండును రెండవది మృదువైన పాషాణముతో సమమై తెల్లగను, బరువుగను నుండును బజారులో నిది రెండువిధములుగా లభ్యమగును అందు ఒకటి పెద్ద పెద్ద

ఖటికాగుణములు

శ్లో॥ ఖటీ దాహాస్రనుచ్ఛీతా మధురా విషశోథజిత్।
కఫఘ్నీ నేత్రయోః పథ్యా　　॥
తద్వత్పాషాణఖటికా వ్రణ పిత్తాస్రజిద్ధిమా।
లేపాదేతే గుణాః ప్రోక్తా భక్షితా మృత్తికాసమా ॥
ఖటీ గౌరఖటీద్వేచ గుణైస్తుల్యే ప్రకీర్తితే॥　　ఆ-ప్ర

సుద్ద - మధురరసమును, శీతవీర్యమును గలిగియుండును కఫమును శమింపజేయును దాహమును, విషజశోఫను బోగొట్టును నేత్రములకు

గడ్డలవలె లభ్యమగును దానిని స్పృశించినచో మృదువుగ నుండును మర్దించినచో తేలికగా చూర్ణమగును ఇది మిక్కిలి తెల్లగా నుండును బజారులో నమ్మబడు ప్రతి దంతధావన చూర్ణమునందును దీనిని జేర్చుచుందురు మరియు, నిది లేఖన (వ్రాయుట) కర్మ కుపయోగింపబడు చుండును అందుచేతనే "లేఖనే బాలకోచితా॥" ఆ-ప్ర అని చెప్పబడనది రెండవది చిన్నచిన్న ముక్కలవలె లభ్యమగును ఇది నునుపుగను పసపు తెలుపు గలసిన వర్ణముగలదిగను బరువుగను నుండును దీనిని వైష్ణవ భక్తులు విష్ణుచిహ్నధారణమునకై యుపయోగించుదురు ఇది మిక్కిలి శీతలస్పర్శగలిగియుండును మూత్రకృచ్ఛ్రము నందు సుద్దను నీళ్లతో నరుగదీసి పొత్తికడుపుపై లేపనము జేసినచో కొంచెము కాలముననే మూత్రము ధారాళముగా వెడలును అయితే సుద్ద యనునది యొకవిధమగు మన్ను జాతిలో జేరినది యని దెలియనగును

హితమగును పాషాణసంబంధమగు సుద్ద పైగుణములనే గలిగియుండును మరియు, శీతవీర్యమును గలిగి వ్రణమును, రక్తపిత్తమును బోగొట్టును ఈ గుణములన్నియు వీటి బాహ్యోపయోగమువల్లనే గలుగును కాని వీటికి ఆభ్యంతరప్రయోగములేదు దీనిని భక్షించినచో మృత్తికతో సమానముగ నుండును మొత్తముమీద రెండువిధములగు సుద్దలును సమానగుణములనే గలిగియుండునని తెలియవలెను

గైరికము

గైరికనామములు *

శ్లో॥ గైరికం రక్తధాతుశ్చ గైరేయం గిరిజం తథా॥

ఆ-ప్ర

గైరికము, రక్తధాతువు, గైరేయము, గిరిజము అనునవి గైరిక నామములు

---

* గైరికభేదములు —"ద్వివిధం గైరికం ప్రాహుః స్వర్ణం సామాన్యగైరికం। పరై స్త్రితీయ మప్యుక్తం పాషాణాఖ్యం హి గైరికం॥ సువర్ణగైరికం రక్తతరం శిష్టంతు రక్తకం। సువర్ణగైరికం శ్రేష్ఠం గైరిక ద్వితయాత్ పరం॥'

ఆ-ప్ర —స్వర్ణగైరికము సామాన్య గైరికము అని గైరికము రెండు విధములుగా నుండును అందు స్వర్ణగైరికము మిక్కిలి రక్తవర్ణమును గలిగియుండును రెండవది సామాన్య రక్తవర్ణమును గలిగియుండును కొందరు పాషాణ గైరికమను మరొక భేదముగూడా గలదని చెప్పుదురు

గైరిక శోధనవిధానము

శ్లో॥ గైరికం కించిదాజ్యేన భృష్టం శుద్ధం ప్రజాయతే॥
ఆ-ప్ర

కావిరాయిని యొక్క యినుపబాణలిలో నుంచి యందు కొద్దిగా నెయ్యిజేర్చి నిప్పులపై నుంచి భర్జనజేసినచో నయ్యది శుద్ధమగును

గైరిక గుణములు *

శ్లో॥ గైరికద్వితయం స్నిగ్ధం మధురం తువరం హిమం।
చక్షుష్యం దాహంత్తాస్ర కఫ హిక్కా విషాపహం।
అతికండూ హరం చైవ తథా ప్రోక్త ముదర్దనుత్॥
ఆ-ప్ర

పరిశుద్ధములైన రెండువిధములగు కావిరాళ్లను మధురరసమును, కషాయానురసమును, స్నిగ్ధగుణమును, శీతవీర్యమును గలిగియుండును నేత్రమునకు హితమైనవి కఫమును శమింపజేయును దాహమును, రక్తపిత్తమును, హిక్కను, విషమును, అధికకండువును, ఉదర్దమును బోగొట్టును

ఇదియే జేగురురాయి యనబడుచున్నది దీనితో బట్టలకు వర్ణము వేయుదురు వీటి యన్నింటిలో సువర్ణగైరికమే శ్రేష్ఠమైనదిగా గుర్తించవలెను

* పాషాణగైరిక గుణములు——"పాషాణ గైరికం త్వన్యత్ హిక్కాఽలక్ష్మీ విషాపహం॥" ఆ-ప్ర —పాషాణ గైరికము హిక్కను, అలక్ష్మిని, విషమును బోగొట్టును

కాసీసము

కాసీసనామములు *

శ్లో॥ కాసీసం ధాతుకాసీసం పాంశుకాసీస మిత్యపి।
తదేవ కించి త్పీతంతు పుష్పకాసీస ముచ్యతే॥ ఆ-ప్ర

కాసీసము, ధాతుకాసీసము, పాంశుకాసీసము, అనునవి కాసీస నామములు ఈ కాసీసము కొంచెము పసుపుపచ్చని వర్ణముగలిగి యున్నచో నయ్యది పుష్పకాసీసమని వ్యవహరింపబడును

కాసీసశోధనవిధానము *

శ్లో॥ సకృద్భృంగాంబునా స్విన్నం కాసీసం నిర్మలంభవేత్॥
ఆ-ప్ర

కాసీసమును భృంగరాజస్వరసముతో డోలాయంత్రమున పాక విధానము ననుసరించి స్వేదముజేసినచో నయ్యది పరిశుద్ధమగును

---

౧ కాసీస భేదములు—ఇది వాలుకా కాసీసము, పుష్ప కాసీసము అని రెండు విధములుగా నుండును "పుష్పాదికాసీస మతి ప్రశస్తం ॥ ర-ర-స —పై వానిలో పుష్ప కాసీసము చాల శ్రేష్ఠమైనదిగా దెలియవలెను

* స్వానుభూత సాంప్రదాయమున (1) శోధన విధానము—కాసీసమును ఖల్వమునందుంచి, మెత్తగా చూర్ణించి యందు జంబీర స్వరసమునుబోసి మూడు యామములు జక్కగా నూరి యెండలో నెండించిన శుద్ధియగును మరియు, దీనికి శాస్త్రమునందు భస్మవిధానము జెప్పబడియుండలేదు

కాసీసగుణములు *

శ్లో॥ కాసీసద్వయ మమ్లోష్ణం తిక్తంచ తువరం తథా।
వాతశ్లేష్మహరం కేశ్యం నేత్ర్యం కండూ విషవ్రణజిత్॥
మూత్రకృచ్ఛ్రాశ్మరీ శ్విత్రనాశనం పరికీర్తితం॥ ఆ-ప్ర

అయినను భస్మగావించియే యిది ప్రయోగింపబడుచున్నది (2) భస్మవిధానము —పైవిధముగా శుద్ధిజేయబడిన కాసీసమును శరావసంపుటమునందు బంధించి సుమారు ముప్పది పిడకలతో పుటమువేసినయెడల సిందూరమువలె నెఱ్ఱగ భస్మమగును ఇదియ కాసీస భస్మ విధానము

* ఇందు జెప్పబడిన వ్యాధులలో పై విధముగ భస్మజేసియే యుపయోగింపబడుచున్నది మరియు, కొందరు దీనిని కుక్క పొగాకు స్వరసముతో నూరి రెండుమూడు పుటములువేసి జ్వరాది వ్యాధులం దుపయోగించుట కూడ వ్యవహారమునందు గలదు ఇంతియేగాకుండ కాసీసమునకు ద్విగుణముగా సురాక్షారమును జేర్చి జంబీరస్వరసములో మూడు యామములు నూరి యెండించి శరావసంపుటమునందు బంధించి నలుబది (లేక) యేబది పిడకలతో పుటమువేసిన మిక్కిలి యెఱ్ఱని భస్మమగును ఇది మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, ఉదరము, శోఫమున్నగు వ్యాధులలో నుపయోగించిన మిక్కిలి గుణదాయకముగా నుండును ఇదియు స్వానుభూతి సాంప్రదాయికముగనే దెలియవలెను

పరిశుద్ధములైన రెండు విధములగు కాసీసములు అమ్లరసమును, తిక్తకషాయానురసములను, ఉష్ణవీర్యమును గలిగియుండును వాత శ్లేష్మములను శమింపజేయును కేశములకును, నేత్రములకును హితమైనవి కండువును, విషమును, మూత్రకృచ్ఛ్రమును, అశ్మరిని, శ్విత్ర కుష్ఠమును బోగొట్టును

కాసీసప్రయోగవిధానము

శ్లో॥ బలినా హతకాసీసం కాంతం కాసీస మారితం।
ఉభయం సమభాగంహి త్రిఫలా వేల్లసంయుతం॥
విషమాంశ ఘృతక్షౌద్ర ప్లుతం శాణమితం ప్రగే।
సేవితం హన్తి వేగేన శ్విత్రం పాండు క్షయామయం॥
గుల్మప్లీహ గదం శూలం మూలరోగం విశేషతః।
రసాయన విధానేన సేవితం వత్సరావధి॥
ఆమసంశోషణం శ్రేష్ఠం మందాగ్ని పరిదీపనం।
పలితం వలిభిస్సార్ధం వినాశయతి నిశ్చితం॥ ర-ర-స

కాసీసమును గంధకముతో భస్మజేసియు, కాంతలోహమును కాసీసముతో భస్మజేసియు నీ రెంటింటిని అనగా కాసీసభస్మను, కాంత లోహభస్మను సమముగా గ్రహించి అందు త్రిఫలాచూర్ణమును, వాయు విడంగచూర్ణమును గలుపవలెను ఎమ్మట నీ చూర్ణమునంతను హెచ్చు తక్కువలుగా గ్రహించిన మధుఘృతములతో లేహ్యమువలె గలిపి యుంచుకొనవలెను ఎమ్మట నందుండి శాణప్రమాణము అనగా సుమారు ఆరతులము చొప్పున ప్రతినిత్యము సేవించుచుండిన శ్విత్ర కుష్ఠము పాండు, క్షయము, గుల్మము, ప్లీహవృద్ధి శూల, అర్శస్సు ఈ వ్యాధులు శమించును మరియు, రసాయనవిధి ననుసరించి రొుక

సంవత్సరము సేవించినచో ఆమదోషము శోషించును జాఠరాగ్ని వృద్ధి బొందును వలీపలితములు రాకుండును

కాసీసయోగములు

(1) కాసీసాది తైలము

శ్లో। కాసీసం లాంగలీ కుష్ఠం శుంఠీ కృష్ణాంచ సైంధవం।
మనశ్శిలాశ్వమారశ్చ విడంగం చిత్రకోవృషః॥
దన్తీ కోశాతబీజం హేమాహ్వా హరితాలకః।
కల్కైః కర్షమితై రేతైః తైలప్రస్థం విపాచయేత్।
సుధార్క పయసీ దద్యాత్ పృథ గ్ద్వి పలసమ్మితే॥
చతుర్గుణంగవాంమూత్రం దత్వాసమ్యక్ ప్రసాధయేత్।
కథితం ఖరనాదేన తైలమర్శో వినాశనం।
క్షారవత్పాతయత్యేతత్ అర్శాంస్యభ్యంగితో భృశం।
వలింన దూషయ త్యేతత్ క్షారకర్మ కరం స్మృతం॥
శార్ఙ్గ-సం

అన్నభేది, పొత్తిదుంప చంగల్వకోష్ఠు, శుంఠి, ఎప్పళ్లు, సైంధవ లవణము, మణిశిల, గన్నేరువేరు, వాయువిడంగాలు, చిత్రమూలము, అడ్డసరపువేరు, నాగదన్తీమూలము, చేదుబీరగింజలు, ఉమ్మెత్తగింజలు, తాళకము ఈ ద్రవ్యములను ఒక్కొక్క తులము చొప్పున గ్రహించి కల్కమువలె నూరి యందు ఒక ప్రస్థ పరిమితిని తైలమును జేర్చవలెను మరియు జెముడుపాలు ఒకపలమును జిల్లేడుపాలు ఒకపలమును అందు జేర్చవలెను తైలమునకు నాలుగురెట్లు అనగా నాలుగు ప్రస్థముల పరిమితిని గోమూత్రమును జేర్చి తైలపాకవిధి ననుసరించి తైలమును

సిద్ధముజేయవలెను ఈ తైలము వర్ణ్యాంకురములకు అభ్యంగనము జేయుచుండినయెడల క్షారప్రయోగమువలె గుదాన్తర్గతవళుల కెట్టి దుష్టిని గలిగించకయే యర్శ్యాంకురములను ఛేదించును

(2) కాసీసాది ఘృతము

శ్లో॥ కాసీసం ద్వేనిశే ముస్తం హరితా లం మనశ్శిలాం।
కంపిల్లకం గంధకంచ విడంగం గుగ్గులుం తథా॥
సిక్థకం మరిచం కుష్ఠం తుత్థకం గౌర సర్షపాః।
రసాంజనం చ సిందూరం శ్రీవాసం రక్తచందనం॥
ఇరిమేదం నింబపత్రం కరంజం సారిబాం వచాం।
మంజిష్ఠా మధుకం మాంసీ శిరీషం లోధ్రపద్మకం॥
హరీతకీం ప్రపున్నాటం చూర్ణయేత్ కార్షికాః పృథక్।
తతస్త చ్చూర్ణమాలోడ్య త్రింశ త్పలమితే ఘృతే।
స్థాపయే త్తామ్రపాత్రేచ ఘర్మే సప్తదినాని చ।
అస్యాభ్యంగేన కుష్ఠాని దద్రుపామా విచర్చికాః॥
శూకదోషా విసర్పాశ్చ విస్ఫోటా వాతరక్తజాః।
శిరస్స్ఫోటో పదంశాశ్చ నాడీదుష్ట వ్రణానిచ॥
శోఫో భగందరశ్చైవ లూతా శ్శామ్యన్తి దేహినాం।
శోధనం రోపణంచైవ సవర్ణ కరణం ఘృతం॥

శార్ఙ్గ-సం

అన్నభేది పసపు, మ్రానుపసపు, తుంగముస్తలు తాళకము, మణిశిల, కాంపిల్లకము, గంధకము, వాయువిడంగములు, గుగ్గిలము మైనము, మిరియాలు, చెంగల్వకోష్ఠము, మైలతుత్థము, తెల్లావాలు, రసాంజనము, గంగసిందూరము, తెల్లగుగ్గిలము, ఎర్రచందనము, తుమ్మ

చెక్క, వేపాకు, గానుగవిత్తులు, సుగంధిపాల, వస, మంజిష్ఠ, యష్టిమధుకము, జటామాంసి, దిరిశెనగింజలు, లొద్దుగపట్ట, పద్మకాష్ఠము, కరక్కాయ, తగిరిశవిత్తులు ఈ ద్రవ్యములను ఒక్కొక్క తులము చొప్పున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను. ఎమ్మట నొక తామ్రశరావమునందు ముప్పదిపలముల పరిమితిగల ఘృతమును బోసి యందు పై చూర్ణమును కలిపి యీ శరావమును తీవ్రమైన ఎండలో నేడుదినములుంచవలెను. ఇటుల సూర్యతాపముచె పక్వముజేయబడిన ఘృతమును అభ్యంగముజేసినచో కుష్ఠము, దద్రువు, పామ, విచర్చిక, శూకదోషము, విసర్పము, విస్ఫోటము (వాతరక్తజ), అరూంషిక, ఉపదంశము, నాడీవ్రణము, దుష్టవ్రణము, శోఫ, భగందరము, లూతావిషము ఇవి శమించును. వ్రణముల కభ్యంగముజేసినచో శోధనము, రోపణము, సవర్ణీకరణమును అగును.

(3) రజఃప్రవర్తినీవటి

శ్లో॥ టంకణం హింగుకాసీసం కన్యాసారం సమాంశకం।
కుమారీ స్వరసేనైవ చణకప్రమితా వటీ॥
రజోరోధం కష్టరజో వేదనాశ్చ తదుద్భవాః।
రజః ప్రవర్తినీ నామ వటీచూర్ణం వినాశయేత్॥

ఆ–విజ్ఞా

కాసీసభస్మము, శుద్ధిజేసిన వెలిగారము, భర్జితహింగువు, ముసాంబ్రము వీటిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందుంచి కలబంద రసముతో జక్కగా మర్దించి శనగగింజంత ప్రమాణమున మాత్రలు జేసి యెండింపవలెను. వీటిని ఉష్ణోదకముతోగాని, జీలకఱ్ఱ కషాయముతోగాని సేవించినచో స్త్రీలకు ప్రతిమాసమున నేర్పడు ఆర్తవ స్రావమునందు శూల, కృచ్ఛ్రస్రావము, రుద్ధస్రావము మున్నగు వికారములు శమించును

(4) కాసీసాద్యంజనము

శ్లో॥ సంచూర్ణ్య పుష్పకాసీసం భావయే త్సురసారసైః।
తామ్రే దశాహం పరమం పక్ష్మశాతే తదంజనం॥
అ-హృ-ఉ-అ 9

పుష్పకాసీసమును మెత్తగా చూర్ణించి యొక తామ్రపాత్రలో వేసి అందు తులసియాకు స్వరసమును బోసి యొకరాత్రి యూరబెట్టి మరునాడు ఎండలో నెండింపవలెను. తిరిగి తులసియాకు స్వరసము నందు బోసి రాత్రికాల మూరబెట్టుచు పగటివేళ యెండించుచు నిటుల పది దినములు చేసి బాగుగా నెండినపిమ్మట మెత్తగా చూర్ణించి నేత్రముల కంజనము వేసినచో పక్ష్మశాతమను నేత్రవ్యాధి శమించును

రసకము

రసకనామములు *

శ్లో॥ రసకం తుత్థభేదః స్యా త్ఖర్పరంచాపి తత్స్మృతం॥
ఆ-ప్ర

రసకము, తుత్థభేదము, ఖర్పరము అనునవి రసకనామములు

---

* రసకభేదములు—ఇది తుత్థభేదశబ్దముచే తుత్థములో నొకభేదముగా దెలియగలదు ఇదియే పాలతుత్థమని వ్యవహరింపబడుచున్నది ఇది "నాగార్జునేన సందిష్టౌ రసశ్చ రసకావుభౌ। శ్రేష్ఠౌ సిద్ధరసౌ ఖ్యాతౌ దేహలోహకరౌ పరౌ॥" మరియు, "రసశ్చ రసకశ్చోభౌ యేనాగ్ని

సహనా కృతే। దేహలోహమయీ సిద్ధిః దాసీ తస్య న సంశయః॥'' అ-ప్ర —అని చెప్పబడినది అనగా-శరీరమునకు లోహమువలె దృఢత్వమును గలిగించుటయందు పారదరసమును, ఖర్పరమును మిగుల ప్రసిద్ధములైనవని నాగార్జునిచే గనిపెట్టబడినవి అందుచే నుపరసములలో ఖర్పరమొక్కటియే శ్రేష్ఠమైనదిగా రసశాస్త్ర ప్రవర్తకుల యభిమతమైయున్నది మరియు పారదముతో సమానముగ ఖర్పరమును గూడ నగ్నిని సహించునట్లు జేసినచో నీ రెండింటివల్లను దేహమునకు లోహత్వసిద్ధి తప్పక గలుగునని శ్రీ మాధవాచార్యుడు జెప్పియుండెను మరియు ''నరమూత్రే స్థితోమాసం రసకో రంజయేద్ధ్రువం। శుద్ధం తామ్రం రసం తారం శుద్ధం స్వర్ణప్రభంయథా॥' అ-ప్ర — అని చెప్పబడినది అనగా - ఖర్పరమును నరమూత్రములో వేసి యొక మాస మూరబెట్టినచో నయ్యది శుద్ధమైన తామ్రపత్రమును, శుద్ధమైన రజత పత్రమును స్వర్ణమువలె రంజింపజేయును అనగా నీ రెండులోహములను ఖర్పరముతో జేర్చి సంస్కారము జేసినచో నయ్యవి స్వర్ణధాతువువలె పరిణమించునని భావము ఈ ఖర్పరము సత్వము గ్రహింపదగువానిలో నొకటిగా గణింపబడుచున్నది ''ఖర్పరో ద్వివిధోజ్ఞేయః దర్దురః కారవేల్లకః। సదలో దర్దుర ప్రోక్తః నిర్దలః కారవేల్లక ॥ సత్వపాతే దర్దురః స్యాదౌషధే కారవేల్లకః॥'' అ-ప్ర —ఈ ఖర్పరము దర్దురము - కారవేల్లకము అని రెండు విధములుగా నుండును అందు

రసకశోధన విధానము

శ్లో॥ నృమూత్రే వాథ గోమూత్రే జలామ్లే వా ససైంధవే।
సప్తాహం త్రిదినంవాఽ పక్వః శుద్ధ్యతి ఖర్పరః॥

ఆ-ప్ర

పాలతుత్థమును డోలాయంత్రమునం దమర్చి అందు నరమూత్రమునుగాని గోమూత్రమునుగాని, ఆమ్లద్రవమునుగాని సైంధవలవణ సహితముగ బోసి యేడుదినములుగాని మూడుదినములుగాని జాగ్రత్తగా పాకము జేసి శుద్ధోదకముతో కడిగి యెండబెట్టిన నయ్యది పరిశుద్ధమగును

దర్దుర భేదము దళసహితముగను కారవేల్లకము దళ రహితముగను నుండును దర్దురము సత్వపాతనమునకును కారవేల్లకము ఔషధార్థమును నుపయోగించును బజారులో నియ్యది రెండువిధములుగా లభ్యమగుచున్నది అందు కొంచెము హెచ్చుతక్కు వగ జిల్లేడుకాయతో సమానమైన ఆకారము గలిగి, మధ్యను బోలుగానుండి యెఱ్ఱని వర్ణముతో నొకటి లభ్యమగును రెండవది యవక్షారపు బిళ్లల వలె నుండి తెల్లని వర్ణముతో లభ్యమగును ఈ రెండు విధములగు తుత్థములలో నేది పైని జెప్పినట్లుగ సదళమో నెయ్యది నిర్దళమో కనుగొనుట కష్టముగనే యుండును అయినను వైద్యక వ్యవహారమున బజారులో లభించు రెండు విధములగు పాలతుత్థములును గ్రహింపబడుచునే యున్నవి

రసకగుణములు *

శ్లో॥ రసకః సర్వమేహఘ్నః కఫపిత్త వినాశనః।
నేత్రరోగ క్షయఘ్నశ్చ లోహ పారద రంజన ॥

ఆ - ప్ర

యథావతుగ శుద్ధిజేయబడిన పాలతుత్థము కఫపిత్తములను శమింపజేయును సమస్త ప్రమేహములను, నేత్రరోగములను, క్షయరోగమును బోగొట్టును ఇది లోహములను, పాదరసమును రంజింపజేయును మరియు తంత్రాంతరమున పాలతుత్థము కటురసమును కషాయానురసమును, క్షార లఘు గుణములను, శీతవీర్యమును గలిగియుండును వాంతిని

---

* అశోధిత ఖర్పర వికారములు—''అశుద్ధః ఖర్పర కుర్యాత్ వాంతిం భ్రాంతిం విశేషత । తస్మాచ్ఛోధ్యః ప్రయత్నేన యావ ద్వాంతి వివర్జితః॥' ఆ-ప్ర —పాలతుత్థమును శోధింపక నుపయోగించినచో నయ్యది విశేషముగ వాంతిని భ్రాంతిని గలిగించును కావున యీ వికారములు నశించువరకును దీనిని యథావతుగ శోధించవలెను మరియు, పైని జెప్పన గుణములు శోధించిన రసకమువల్లనే యేర్పడునని దెలియవలెను కొందరు గీనికి భస్మవిధానముగూడ జెప్పయున్నారు కాని, దీని భస్మప్రయోగ మెందును గానరాదు ఇందుచేతనే మాధవాచార్యుడు ''రసాదిషు శోధయిత్వైవ దేయం॥'' ఆ-ప్ర —అని నిర్దేశించియున్నాడు అనగా - యోగములందు శోధింపబడినంత మాత్రముననే యియ్యది ప్రయోగార్హత గలిగి యున్నది యని భావము

గలిగించును లేఖనము జేయును మలమును భేదించును నేత్రములకు హితమగును విషమును, అశ్మరిని, కుష్ఠమును, కండూవును బోగొట్టును అని చెప్పబడినది

రసకయోగములు

(1) లఘుమాలినీవసంతము

శ్లో॥ ఖర్పరం మానుషేమూత్రే స్థితం ఘస్రత్రిస ప్తకం।
నిస్త్వక్ తదర్థమరిచం నవనీతేన మర్దయేత్॥
శతధా భావయే న్నింబు రసైస్స్యా ద్రసకేశ్వరః।
పిప్పలీ మధుయు గ్దత్తః ససితో వాస్య భేషజం॥
జ్వరం ధాతుగతం పిత్తం భ్రమం పిత్తాస్రజాన్ గదాన్
రక్తాతిసారం గ్రహణీం దుర్నామాస్రం నివారయేత్॥
అనమ్లం దధివా దుగ్ధం పథ్యంచాస్మిన్ ప్రయోజయేత్॥

యో-ర

పాలతుత్థమును నరమూత్రమున నిరువదియొకదినము లూరబెట్టి, ఎమ్మట దానిని శుద్ధోదకముతో గడిగి యెండబెట్టవలెను ఇటుల సిద్ధము జేయబడిన పాలతుత్థము ఒకభాగము, పైనుండు త్వక్కును తొలగించి గ్రహించిన మిరియాలు అర్థభాగము, ఈ రెండింటిని ఖల్వమునందు మెత్తగా చూర్ణించి యందు తగుమాత్రముగ ఆవువెన్నను జేర్చి చక్కగా మర్దించవలెను ఎమ్మట వేపచెక్క కషాయమును కొద్దికొద్దిగా బోయుచు నూరుమార్లు మర్దించవలెను అనగా మొదట కషాయమును జేర్చి మర్దించగా కొంతకాలమున కయ్యది గట్టిపడును అప్పుడు తిరిగి కొంచెము కషాయమును జేర్చి గట్టిపడువరకును మర్దించవలెను ఇటుల నూరుమార్లు కషాయమును చేర్చి మర్దించవలెనని భావము ఇటుల

సిద్ధముజేయబడిన యౌషధమునుండి రెండు లేక మూడు యవల ప్రమాణము గ్రహించి యందు తగుమాత్రము ఎప్పలిచూర్ణమును జేర్చి తేనెతోగాని, చెక్కెరతోగాని గలిపి సేవించిన ధాతుగతజ్వరము, పిత్తవికారములు, భ్రమ రక్తపిత్తము, రక్తాతిసారము, గ్రహణి, రక్తార్శస్సు ఇవి శమించును ఈ యౌషధమును సేవించునప్పుడు తియ్యని పెరుగును గాని, పాలనుగాని ఆహారమునందు జేర్చుకొనవలెను

(2) స్వర్ణమాలినీవసంతము

శ్లో॥ స్వర్ణం ముక్తా దరదమరిచం భాగవృద్ధ్యా ప్రదేయం
ఖర్పర్యష్టౌ ప్రథమ నవనీతేన నింబ్వాంబునా చ। యావ
త్స్నేహో ప్రజతివిలయం మర్దయే ద్దీయతేఽసౌగుంజా
ద్వంద్వం మధుచపలయా సర్వరోగే వసంతః ॥

యో-ర

స్వర్ణభస్మ ఒకభాగము, ముత్తెకభస్మ రెండుభాగములు, శుద్ధిజేసిన యింగిలీకము మూడుభాగములు, మిరియాల చూర్ణము నాలుగు భాగములు శుద్ధిజేసిన పాలతుత్థము ఎనిమిదిభాగములు ఇటుల గ్రహించి వీనినెల్ల ఖల్వమునందుంచి తొలుత ఆవువెన్నతో జక్కగా నూరవలెను పిమ్మట కొంచెము కొంచెముగా వేపచెక్క కషాయమును బోయుచు అందలి జిడ్డుపోవువరకును మర్దించవలెను ఇటుల సిద్ధము జేయబడిన యౌషధమును రెండు గురిగింజల ప్రమాణమున గ్రహించి యందు తగుమాత్రము ఎప్పలీచూర్ణమును జేర్చి తేనెతో గలిపి సేవించిన సమస్తమైన వ్యాధులును శమించును ఇది విశేషముగ జీర్ణజ్వరము నందును, రాజయక్ష్మయందును, విషమజ్వరమునందును ప్రయోగింపబడు చున్నది

కపర్దిక

కపర్దికానామములు *

శ్లో॥ కపర్దికా కపర్దీచ వరాటీ చ వరాటికా ॥

కపర్దిక కపర్ది, వరాటి, వరాటిక యనునవి కపర్దికానామములు

---

* కపర్దికా భేదములు—"వరాటికా త్రిధాప్రోక్తా శ్వేతాశోణా తథాపరా। పీతా సాచాతి చక్షుష్యా శ్వేతా శోణా హిమాఽవ్రణా। అసితై బిందుభిః శ్వేతై ర్లాంఛితా రేఖయాఽథవా॥ బాలగ్రహహారీ నానాకౌతుకేషుచ పూజితా। పీతా గుల్మయుతా పృష్ఠే రసయోగేషు పూజితా॥ సార్ధ నిష్కప్రమాణా—సాశ్రేష్ఠా యోగేషు యుజ్యతే। నిష్కప్రమాణా మధ్యాస్యాద్ధీనా పాదోన నిష్కకా॥" ఆ-ప్ర

గవ్వలు తెలుపు ఎరుపు పసుపు అను వర్ణభేదముచే మూడు విధములుగా నుండును ఇందు తెల్లని గవ్వలు నేత్రములకు హితమైనవి ఎర్రని గవ్వలు గ్రంథులు లేక యుండి శీతవీర్యమును గలిగియుండును ఇవి పృష్ఠభాగమున నల్లని తెల్లని బిందువులచే గాని యాయావర్ణములుగల రేఖలచేగాని వ్యాప్తమైయుండును బాలగ్రహములను బోగొట్టునవిగా నుండును ఇవి యనేకవిధములగు నుత్సవములలో గ్రహింపబడుచుండును అనగా స్త్రీలును పిల్లలును తమతమ వినోదార్థమై యాడుకొను ఆటలలో పరికరములుగా గ్రహింపబడుచుండునని భావము ఇందు పసుపుపచ్చని గవ్వలు పృష్ఠభాగమున గ్రంథులను గలిగియుండును

కపర్దికాశోధన విధానము *

శ్లో॥ వరాటాః కాంజికే స్విన్నాః యామాచ్ఛుద్ధి మవాప్నుయుః॥ ఆ-ప్ర

గవ్వలను దోలాయంత్రమున నమర్చి అందు కాంజికమునుబోసి యొకఝాము పాకముజేసి శుద్ధోదకములో కడిగి యెండబెట్టిన యవియెల్ల పరిశుద్ధములగును

ఇవియే రసౌషధములందు జేర్చబడును మరియు, నౌషధార్థమై గ్రహింపబడు గవ్వలలో నొక్కొక్కటి సుమారు అరువదియెనిమిది గ్రైనుల బరువుగలిగినట్టివి శ్రేష్ఠమైనవి నలుబదియైదు గ్రైనుల బరువుగలిగినట్టివి మధ్యమములుగా నుండును ముప్పది గ్రైనుల బరువుగలిగినట్టవి హీనమైనవిగా నుండును కావున ఈ ప్రమాణము ననుసరించి శ్రేష్ఠమైనవానినే గ్రహింపవలెను

* స్వానుభూత సాంప్రదాయమున కపర్దికా శోధన విధానము —ఒక శరావమునందు గవ్వలనుంచి యవి మునుగునంత పరిమితిని జంబీర స్వరసమునుబోసి యొక గంట కాల ముంచినచో నందు బాగుగా పొంగువచ్చి చల్లారిపోవును ఎమ్మట వాటిని ఉష్ణోదకముతో గడిగి యెండబెట్టవలెను

కపర్దికాభస్మవిధానము *

శ్లో॥ అంగారాగ్నౌ స్థితాధ్మాతాసమ్యక్ ప్రోత్ఫుల్లితాయదా।
స్వాంగశీతా మృతా సాత పిష్ట్వా సమ్యక్ ప్రయోజ
యేత్॥
ఆ-ప్ర

శుద్ధిజేయబడిన గవ్వలను బొగ్గునిప్పులపైనుంచి బాగుగా నూద వలెను అవి కొంతకాలమునకు పొంగి విడిపోవును అప్పుడు వాటిని జాగ్రత్తగా నిప్పులమీదనుండి దీసి చల్లార్చి మెత్తగా ఖల్వమునందు చూర్ణించి యుపయోగించుకొనవలెను

కపర్దికాభస్మగుణములు

శ్లో॥ కపర్దికా హిమా నేత్రహితా స్ఫోట క్షయాపహా। కర్ణ
స్రావాగ్నిమాంద్యఘ్నీ పిత్తాస్ర కఫనాశినీ॥ ఆ-ప్ర

గవ్వలభస్మము శీతవీర్యమును గలిగియుండును నేత్రములకు హిత మైనది పిత్త రక్త కఫ వికారములను శమింపజేయును విస్ఫోటమును, క్షయను, కర్ణస్రావమును అగ్నిమాంద్యమును బోగొట్టును మరియు

---

* స్వానుభూత సాంప్రదాయమున కపర్దికాభస్మ విధానము—శుద్ధిజేయబడిన గవ్వలను 1 వీశె పరిమితిని గ్రహించి, వీటిని శరావ సంపుటమున బంధించి సుమారు ఏబది పిడుకలతో పుటము వేయవలెను స్వాంగశీతలమున వాటిని గ్రహించి ఖల్వమున మెత్తగా చూర్ణించి, జంబీర స్వరసముతో జక్కగా మర్దించి చక్రికలుజేసి యెండించ వలెను పిమ్మట పైవిధముగనే పుటము వేసిన తెల్లని భస్మ యగును

విది కటురసమును, తిక్తానురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండు దనియు, వాతమును శమింపజేయుననియు, శూల, పరిణామశూల, గ్రహణి వీటిని బోగొట్టుననియు గ్రంథాంతరమున జెప్పబడినది

కపర్దికా యోగములు

(1) శూలగజకేసరీరసము

శ్లో॥ శూరంకపర్దా ద్విషసైంధవౌ చ వ్యోషంచ సమ్మర్ద్య భుజంగవల్ల్యా । రసేన గుంజాప్రమితః ప్రదిష్టః సమీరశూలేభహారిః ప్రచండ ॥ యో-ర

గవ్వలభస్మము, శుద్ధవత్సనాభి, సైంధవలవణము, త్రికటుకములు వీనినెల్ల సమభాగములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, ఖల్వమువం దుంచి తమలపాకులరసములో జక్కగా మర్దించి గురుగింజ ప్రమాణమున మాత్రలను జేయవలెను. వీటిని యుష్ణోదకములో సేవించిన వాతజశూల శమించును

(2) లోకనాథరసము

శ్లో॥ వరాటతుల్యం మంగారం తదర్ధం తీక్ష్ణలోహకం ।
తత్పాదాంశం మృతంసూతం సూత ద్విగుణగంధకం॥
ఖల్వోదరే వినిక్షిప్య మర్దయే ద్దివస త్రయం।
వర్షాభూమూల సారేణ వజ్రవల్లీ రసేనచ॥
వాసా సాతలకే నాపి చిత్రమూలేన మర్దయేత్।
గోళకం చాతపే శోష్యం దినాంతే తు వినిక్షిపేత్॥
శరావేణచ మృద్వగ్నౌ కుక్కుటే పుటవ ద్భవేత్।
సూక్ష్మచూర్ణం తతః కృత్వా తత్సమం మారిచంరజః॥

భావనానంతరం ద్రవ్యం నాగవల్లీ రసార్ద్రికం।
భృంగరాజంచ నిర్గుండీ ముండీ శిగ్రు రసస్తథా॥
త్రిఫలాయా రసేనాథ భావయాంశుష్కంతు కారయేత్।
నిష్కార్ధంమధునా లేహ్యందయామేయామేచ భక్షయేత్॥
క్షయంక్షయకృశంవ్యాధీన్ వాతపిత్త కఫోద్భవాన్।
కాసశ్వాస ప్రతిశ్యాయ శోఫపాండు గదాదికాన్॥
హలీమకం చాస్థిగతం వినిహన్తి చ సత్వరం।
దీపనం వీర్యవృద్ధించ కారయేన్నాత్రసంశయః।
లోకనాథ రసోనామ శంభునా పరికీర్తితః॥ బ-రా

గవ్వలభస్మము ఒకభాగము, మండూరభస్మ మొకభాగము, లోహభస్మ అర్థభాగము, యథోక్తవిధానమున పాకముజేయబడిన రససింధూరము నాలవభాగము, శుద్ధిజేయబడిన గంధక మర్ధభాగము ఇటుల గ్రహించి ఖల్వమునందు నీటిననన్నిటిని కలియచూరి గలిజేరు వేళ్ల రసముతోన, నల్లేరు రసముతోను, అడ్డసరపాకు రసముతోను సబ రేణురసముతోను చిత్రమూలరసముతోను ప్రత్యేకముగ మూడు మూడు దినములు చొప్పున మర్దించవలెను ఎమ్మట దానినొక గోళముగాజేసి యెండించి శరావసంపుటమునందు బంధించి కుక్కుటపుటముచే పాకముజేయవలెను స్వాంగశీతలమున నౌషధమును గ్రహించి మెత్తగా చూర్ణించవలెను ఇందు మిరియాలచూర్ణమును ఈ యౌషధముయొక్క పరిమితికి సమముగా నుండునట్లు జేర్చి తమలపాకురసముతోను, అల్లపురసముతోను, గుంటగలగరాకు రసముతోను, వావిలాకు రసముతోను, బోడతరపు రసముతోను, మునగచెక్క రసముతోను, త్రిఫలాకషాయముతోను ప్రత్యేకముగా మూడు మూడు దినములు చొప్పున మర్దించి భావనాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది లోకనాథరసమని చెప్పబడును దీనిని అర్ధనిష్కప్రమాణమున తేనెతో

గలిపి సేవించినయెడల రాజయక్ష్మ, క్షయముచే గలిగిన కార్శ్యము, వాతపిత్త కఫజనితములైన కాసములు, శ్వాసలు, ప్రతిశ్యాయము, శోఫ, పాండు, హలీమకము మున్నగువ్యాధులు, అస్థిగతజ్వరము ఇయ్యవి శమించును మరియు, జాఠరాగ్నిని వృద్ధిబొందించును వీర్యవృద్ధిని గలుగజేయును

సికత

సికతా నామములు *

శ్లో॥ వాలుకా సికతాప్రోక్తా శర్కరా రేతికాపిచ॥ అ-ప్ర

వాలుక, సికత, శర్కర, రేతిక యనునవి సికతానామములు

---

* ఇసుక సన్నముగను, ముతకగను రెండు విధములుగ లభ్యమగును ఇది గంధకాది జారణక్రియకు ముఖ్యమైన ద్రవ్యముగా గ్రహించబడుచున్నది దీనికి వైద్యకమునందు బాహ్యప్రయోగమేగాని యాభ్యంతర ప్రయోగము గానరాదు అందును స్వేదకర్మకు మాత్రమే గ్రహింపబడుచున్నది "ఖర్పరభ్రష్టపటస్థిత కాంజిక సంసిక్త వాలుకాస్వేదః। శమయతి వాత కఫామయ మస్తకశూలాంగభేదాదీన్॥' యో-ర — ఇసుకను శరావమునందు భర్జనజేసి గుడ్డలో మూటగట్టి, యామూటను కాంజికమునందు ముంచి పిమ్మట దీనితో స్వేదముజేసిన వాతకఫజ జ్వరమునందు గలుగు శిరశ్శూల, అంగభేదము మున్నగునవి శమించును అని యిట్లు దీనికి స్వేదకర్మ

సికతా గుణములు

శ్లో॥ వాలుకా మధురా శీతా సంతాప శ్రమనాశినీ।
స్వేద ప్రయోగతశ్చైవ శాఖా శైత్యానిలాపహా॥
తద్వచ్చ లేఖనీ ప్రోక్తా వ్రణోర క్షత నాశినీ॥ ఆ-ప్ర

ఇసుక మధురరసముగ, శీతవీర్యముగ గలిగియుండును తాపము, శ్రమను పోగొట్టును దీనితో స్వేదకర్మ చేసినయెడల హస్త పాదములం జేర్పడు శైత్యము, వాతవికారములును శమించును మరియు లేఖనమగును వ్రణమును, ఉరఃక్షతమును పోగొట్టును

బోలము

బోల నామములు

శ్లో॥ బోల గంధరస ప్రాణ పిండ గోపరసాః సమాః ॥ ఆ-ప్ర

బోలము, గంధరసము ప్రాణము పిండము గోపరసము అనునవి బోల నామములు

యందు ప్రయోగమును దెలియనగును మరియు, ఇసుక యందు లోహము మిళితమైయుండునని తెలియగలదు "శర్కరాభ్యశ్చుంబకేన కేచి ద్గృహ్ణం త్యయో ర జః। సుకరం ద్విద మాఖ్యాతం తచ్చ సంశోధ్య మారయేత్॥ ఆ-ప్ర —ఇసుకయందు లగ్నమైయున్న లోహమును చుంబక (కాంతలోహ) సహాయమున గ్రహించి శోధన మారణములు జేసి యుపయోగించుకొనవలెను

బోల గుణములు *

శ్లో॥ బోలం రక్తహరం శీతం మేధ్యం దీపన పాచనం।
మధురం కటుకం తిక్తం గ్రహా స్వేద త్రిదోషనుత్।
ఆ-ప్ర

బాలింత బోలు మధురరసమును, కటుతిక్తాను రసములను, శీతవీర్యమును గలిగియుండును మేధాశక్తిని వృద్ధిబొందించును జాఠరాగ్నిని వృద్ధిబొందించును ఆమమును పచింపజేయును త్రిదోషములను శమింపజేయును రక్తమును హరించును (రక్తస్రావమును ఆపును) గ్రహదోషమును, స్వేదమును బోగొట్టును

---

* బోల భేదములు—గుణ భేదములు —"బోలంతు త్రివిధం ప్రోక్తం రక్తం శ్యామం మనుష్యజం॥ ఆ-ప్ర — రక్తబోలము శ్యామబోలము మనుష్యబోలము అని బాలింతబోలు మూడు విధములుగా నుండును రక్త బోల గుణములు— 'జరాపస్మార కుష్ఠఘ్నం గర్భాశయ విశోధనం। చక్షుష్యంచ సరంప్రోక్తం రక్తబోలం భిషగ్వరైః॥ ఆ-ప్ర —ఇది సరిగుణమును గలిగియుండును నేత్రములకు హితమైనది గర్భాశయమును శోధించును ముసలితనమును, అపస్మారమును బోగొట్టును శ్యామబోల గుణములు—"శ్యామబోలం తీక్ష్ణగంధం దద్రుకండూ విషాపహం। కుష్ఠాపస్మార బ్రధ్నార్శో రక్త గ్రంథించ నాశయేత్॥' ఆ-ప్ర —ఇది తీక్ష్ణమైన గంధమును గలిగియుండును (ఘాటుగానుండును) దద్రువును, కండువును, విషమును, కుష్ఠమును అపస్మారమును, బ్రధ్నము (అండ

బోల యోగములు

(1) బోలబద్ధరసము

శ్లో॥ రసభస్మ విషం తుల్యం గంధకం ద్విగుణం మతం।
బోలతాలక బాహ్లీక కర్కోటీ మాక్షికం విషా॥
కంటకారీ యవక్షారం లాంగలీ క్షారసైంధవం।
మధు కసారం సంచూర్ణ్య సప్తాహం చార్ద్రకద్రవైః
గుటికాం బదరాకారాం శ్లేష్మకాసాప నుత్తమాం।
భక్షయే ద్బోలబద్ధోయం రస సర్వాపహాంకుమత్॥

ర-ర-స

వృద్ధిని అర్శస్సును రక్తజ గ్రంథిని పోగొట్టును మానుషబోల గుణములు —'అపరం మానుషం బోలం సద్యో వ్రణ విషాపహం। భగ్నాస్థి సంధి జనకం త్రిదోష శమనం హిమం। ధాతుకాంతి వయస్స్థైర్య బలౌజో వృద్ధికారకం। ప్రమేహ కుష్ఠపిటికా సర్వవ్రణ విషాపహం।' ఆ-ప్ర — ఇది శీతవీర్యమును గలిగియుండును త్రిదోషములను శమింపజేయును రసాది సప్తధాతువులను, కాంతిని వయస్సును, బలమును ఓజస్సును వృద్ధిజేయును విరిగిన ఎముకలకు సంధానము జేయును ప్రమేహ పిటిక కుష్ఠవ్రణము, సామాన్యవ్రణము, విషము వీటిని బోగొట్టును ఇటుల బాలింతబోలు మూడు విధములుగా వర్ణింపబడినది కాని దీని వివరము తెచ్చుటను గానరావు గర్భిణీస్త్రీకి ఆర్తవము కనుపించినచో బాలింతబోలను ప్రయోగించుట వ్యవహారమునందు గానుపించుచున్నది

రంభస్మ (లేక) రససిందూరము ఒకభాగము, శుద్ధిజేసిన వత్సనాభి యొకభాగము శుద్ధిజేసిన గంధకము రెండుభాగములు, బాలింత బోలు శుద్ధిజేసిన తాళకము, కుంకుమపువ్వు, కర్కాటకశృంగి, స్వర్ణమాక్షికభస్మ కుసుపు, వాకుడువేరు యవక్షారము ఘాత్తిగుంపచూరము, సైంధవలవణము ఇప్పసారము ఇవి యొక్కొక్కభాగము ఇటుల వీని నన్ని గ్రహించి ఖల్వమునందుంచి మెత్తగా చూర్ణించి యల్లపురసములో నేడు దినములు చక్కగా నుర్దించి శెనగగింజంత పరిమితిని మాత్రలుజేసి యెండించవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది బోలబద్ధరసమని వ్యవహరింపబడును. దీనిని సేవించినయెడల కఫజకాస శ్వాసము, గండమాల కటించును

(2) బోల పర్పటి

శ్లో॥ సూతగంధకసుకజ్జలికాయాః పర్పటీ సమయుతా సమ
భాగం। బోలచూర్ణ విహితం ప్రతివాప్యం స్యాద్రసోఽ
యు మసృగాయుయహారీ॥ వల్లయుగ్మ యుగలం ప్రతి
దేయం శర్కరా మధుయుతః కిలదత్త॥ రక్తపిత్త
గుదజస్రుతి యోనిస్రావ మాసు వినివారయ తీశః॥

యో-ర

శుద్ధిజేసిన పాదరసము ఒకభాగము, శుద్ధిజేసిన గంధక మొక భాగము ఇటుల వీరిని గ్రహించి ఖల్వమునందుంచి చక్కని కజ్జలి జేయవలెను. పిమ్మట నీకజ్జలిని యొక యినుపగరిటియందుంచి యగ్నిసహాయమున బాగుగా ద్రవించునట్లు జేయవలెను బాలింతబోలును పై కజ్జలితో సమానముగ గ్రహించి మెత్తగా చూర్ణించి దీనిని పైని ద్రవీభూతమైన యౌషధమునందు ప్రతీవాపముజేసి చక్కగా గలియబెట్టి గోమయాచ్ఛాదిత కదళీదళముపై యా ద్రవమును వంపుకొని

తిరిగి కదళీదళమును దానిపై పరచి గోమయముచె గప్పవలెను స్వాంగ శీతలమున పైనుండు గోమయాదులను తొలగించి యందు పర్పటివలె నుండు యౌషధమును గ్రహించుకొనవలెను ఇగి బోలపర్పటి యని చెప్పబడును దీనిని నాలుగు వల్లములయెత్తు చక్కెరతోగాని, తేనెతో గాని సేవించినయెడల రక్తవ్యాధులు శమించును అనగా రక్తపిత్తవ రక్తార్శస్సు, రక్తప్రదరము మున్నగునవి శమించును అని భావము

కంకుష్ఠము

కంకుష్ఠ నామములు *

శ్లో॥ కంకుష్ఠం కాకకుష్ఠంచ వరాంగం కోలవాలుకం॥

ఆ-ప్ర

కంకుష్ఠము, కాకకుష్ఠము, వరాంగము కోలవాలుకము అనునవి కంకుష్ఠనామములు

---

* కంకుష్ఠ భేదములు —"హిమాచలైక దేశే తు కంకుష్ఠ ముపజాయతే। తత్రైకం నలికాఖ్యం స్యా దన్య ద్రేణు* నామకం॥ పీతప్రభం గురుస్నిగ్ధం కంకుష్ఠం శిలయా సమం। మృద్వతీవ శలాకాభం సచ్ఛిద్రం నలికాభిధం॥ రేణుకాఖ్యంతు కంకుష్ఠం శ్యామపీత రజోన్వితం।త్యక్త సత్వం లఘుప్రాయః పూర్వస్మా ద్దీనవీర్యకం॥" ఆ-ప్ర —కంకుష్ఠమను ద్రవ్యము శిలారూపమున హిమవత్పర్వతమున నుత్పన్నమగును ఇయ్యది నలికయని, రేణుకమని రెండు విధములుగ లభ్యమగును అందు పసపుపచ్చని వర్ణము

గలిగి బరువుగను, స్నిగ్ధముగను మిక్కిలి మృదువుగను శలాకతో సమముగను ఛిద్రములతో గూడినదిగను నుండు నట్టిది నలికా కంకుష్ఠము రేణుకమను కంకుష్ఠము శ్యామ వర్ణమును పీతవర్ణమునుగలిగి రజస్సుతో గూడియుండును మరియు నిది సత్వములేనిదై తేలికగానుండును ఇది పై దానికంటె హీనమైన వీర్యముగలిగియుండును ఇందు కొందరి మతములో, "సద్యోజాతస్య కరిణః శకృత్కంకుష్ఠ ముచ్యతే। యద్వా సద్యః ప్రసూతస్య వాజిబాలస్య విట్స్మృతం॥ నాలంవా వాజిబాలస్య॥" ఆ-ప్ర —అని చెప్ప బడుచున్నది అనగ - అప్పుడే పుట్టిన యేనుగుపిల్ల విడిచిన మలమని కొందరును, అప్పుడే పుట్టిన గుఱ్ఱపుపిల్ల విడిచిన మలమని మరికొందరును, అప్పుడేపుట్టిన గుఱ్ఱపుపిల్లయొక్కగ నాభి నాళమని మరికొందరును కంకుష్ఠముగా జెప్పుచున్నారు కాని, మాధవాచార్యుడు "ఇత్యేవం కంకుష్ఠకే భ్రమ॥" ఆ-ప్ర —అని చెప్పియున్నాడు అనగా పైని చెప్పిన మత భేదములన్నియు కంకుష్ఠమునందు భ్రమప్రదములని భావము కావున దీనినిబట్టి కంకుష్ఠమను ద్రవ్యము కేవలము శిలా స్వరూపముననే యుండునుగాని దన్తిబాలాది మలరూపమున నుండదని తెలియనగును మరియు, "సత్వాకర్షోఽస్య నప్రోక్తో యస్మాత్సత్వమయం హితత్"॥ ర-ర-స —అని చెప్పబడుటచే నిది కేవలము సత్వస్వరూపముననే యుండును గాన దీనినుండి తిరిగి సత్వమును గ్రహింపనవసరము లేదని తెలియగలదు మరియు, "భజతేసం విరేకార్థం గ్రాహి

కంకుష్ఠ శోధనవిధానము

శ్లో॥ శుంఠ్యంబుభావితం శుద్ధిం కంకుష్ఠ ముపగచ్ఛతి॥ ఆ-ప్ర

కంకుష్ఠమును శుంఠీకషాయమున పలుమార్లు భావనజేసిన యయ్యది పరిశుద్ధమగును

భిర్యవమాత్రయా। నాశయే దామజాన్ రించ విరేచ్యతుణ మాత్రతః॥'' ర-ర-స —అని చెప్పటంబట్టి యిది కేవలము విరేచనము కొఱకే సేవింపదగినదిగా నుండునని దెలియ గలదు అందును ఇయ్యది మిక్కిలి తీక్ష్ణ విరేచనకారి యగుటచే సంగ్రాహక ద్రవ్యములతో జేర్చి యొక యవ పరిమితినే సేవింపదగియుండును ఇటుల జేసినచో కావలసి నంత పరిమితిని దోషమును శోధించి ఆమా జీర్ణమును బో గొట్టును మరియు ''భక్షితః సహతాంబూలై ర్విరిచ్య అశూన్ వినశయేత్॥'' ర-ర-స —దీనిని విరేచనార్థమై తాంబూలముతో జేర్చి సేవించినచో నియ్యది హెచ్చుగా విరేచనములను జేయించి తద్వారా ప్రాణహానిని గూడా గలిగించునని చెప్పబడినది కావున విరేచనార్థమై సేవించు నప్పుడు సంగ్రాహక ద్రవ్యములతో జేర్చి సేవించుట హిత మగును ఒకవేళ నియ్యది హెచ్చు విరేచనములను గలి గించుచున్నయెడల తద్దోషశాంతికై ''బబ్బూల మూలికా క్వాథం జీర సౌభాగ్యకం సమం। కంకుష్ఠ విషనాశాయభూ యోభూయః ఎబేన్నరః॥ ' ఆ-ప్ర —జీలకర్ర చూర్ణమును, భ్రష్టటంకణ చూర్ణమును సమాంశములుగ గ్రహించి తుమ్మవేరు కషాయముతో పలుమార్లు సేవించవలెను

కంకుష్ఠ గుణములు

శ్లో॥ కంకుష్ఠం భేదనం తిక్తం కటూష్ణం వర్ణకారకం।
కృమిశోథోదరాధ్మాన గుల్మానాహ కఫ పహం॥
ఆ-ప్ర

శుద్ధిజేయబడిన కంకుష్ఠము తిక్తరసమును కటుకానురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును దోషములను శోధించును వర్ణమును గలిగించును కఫమును శమింపజేయును కృమిరోగము, రాజయక్ష్మ, ఉదరము, ఆధ్మానము గుల్మము, ఆనాహము ఈ వ్యాధులను బోగొట్టును

సౌరాష్ట్రి

సౌరాష్ట్రి నామములు

శ్లో॥ సౌరాష్ట్రి తువరీ కాంక్షీ మృత్తాలక సురాష్ట్రజే।
ఆఢకీ సాచసఖ్యాతా మృత్స్నాచ సురమృత్తికా॥
ఆ-ప్ర

సౌరాష్ట్రి, తువరి, కాంక్షి, మృత్తాలకము, సురాష్ట్రజము, ఆఢకి, మృత్స్న, సురమృత్తిక యనునవి సౌరాష్ట్రి నామములు

సౌరాష్ట్రి గుణములు *

శ్లో॥ స్ఫటికాయా గుణాః సర్వే సౌరాష్ట్ర్యామపికీర్తితాః॥
ఆ-ప్ర

---

* సౌరాష్ట్రమృత్తిక పటికయొక్క గుణములనే గలిగి యుండునని చెప్పబడుటవల్ల నీ రెంటింటికిని యభేదత్వ

పటికకు జెప్పబడిన గుణములన్నియు సౌరాష్ట్రిమృత్తికకుగూడ నుండును (కషాయరసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును వాత పిత్త కఫజ వ్రణములను శమింపజేయును శ్విత్రకుష్ఠమును విసర్పమును బోగొట్టును యోనిని సంకోచింపజేయును)

పరిశిష్ట - ఉపరసములు *

సముద్రఫేనము

సముద్రఫేన నామములు

శ్లో॥ అబ్ధిఫేనోఽబ్ధిసారః స్యా దబ్ధిజశ్చ సముద్రజః ఆ-ప్ర

అబ్ధిఫేనము అబ్ధిసారము, అబ్ధిజము, సముద్రజము అనునవి సముద్ర ఫేన నామములు

మున్నట్లు దెలియగలదు అయినను సౌరాష్ట్రిమృత్తిక మృత్తికాశబ్దముచే మృత్స్వరూపమున నుండుననియు, పటిక గడ్డవలె నుండుననియు గ్రహింపవలసియున్నది పైని జెప్పిన యభేదత్వముచేతనే యియ్యది ''తస్మాత్పరస్పరాభావే ప్రయోజ్యాస్యతరాబుధైః ॥' ఆ-ప్ర -అనుటవల్ల స్ఫటికా భావమున సౌరాష్ట్రిమృత్తికయు దీని యభావమున స్ఫటికయు నన్యోన్యప్రయోగార్హతలను గలిగియుండునని స్పష్టము చేయబడినది

* ఇంతవరకు తొలుత నిర్దేశించిన ప్రకారము గంధకాద్యుపరసములెల్ల వివరింపబడినవి సముద్రఫేనము, క్షుద్రశంఖము, శుక్తి, జలశుక్తి, కృష్ణమృత్తిక పంకము కంపిల్లము, గౌరీపాషాణము, నవసారము, అగ్నిజారము,

సముద్రఫేన శోధనవిధానము *

శ్లో॥ సముద్రఫేన సంపిష్టో నింబుతోయేన శుధ్యతి॥ ఆ-ప్ర

సముద్రఫేనమును ఖల్వమునందు మెత్తగా చూర్ణించి జంబీర స్వరసములో జక్కగా మర్దించి యెండించిన యెడల యయ్యది పరిశుద్ధమగును

సముద్రఫేన గుణములు

శ్లో॥ సముద్రఫేన శ్చక్షుష్యో లేఖనః శీతలః సరః।
కర్ణస్రావ రుజాగ్రంథి పరః పాచన దీపనః॥ ఆ-ప్ర

బోదారిశృంగము అను ని ద్రవ్యములుగూడ నుపరసములుగా గ్రహింపబడినట్లు గ్రంథాంతరములందు గానబడుచున్నది కావున నివిగూడ నీ ప్రకరణమునందు పై వానితో బాటు వివరింపబడుచున్నవి

* సముద్రఫేనమును ద్రవ్యము విశేషముగా లేఖన క్రియకై ప్రయోగింపబడుచున్నది శస్త్రచికిత్సా ప్రవర్తకులగు సుశ్రుతాదులు తమతమ యుపకరణ ప్రకరణములందు సముద్రఫేనము నొక యుపశస్త్రముగా చేర్కొని యున్నారు మరియు నిది వారి నేత్రచికిత్సా ప్రకరణమున విశేషముగా బ్రయోగింపబడినది "అశుద్ధః సకరోత్యంగ భంగం తస్మాద్విశోధయేత్॥" ఆ-ప్ర —అని చెప్పబడుటచే సముద్రఫేనమును శుద్ధిజేయక ప్రయోగించినచో నంగభంగము గలిగించును గాన యథావతుగ దీనిని శోధించియే యుపయోగించవలెను

శుద్ధిజేయబడిన సముద్రఫేనము, సరగుణమును, శీతవీర్యమును కలిగియుండును నేత్రములకు హితమైనది లేఖనము జేయును ఆమమును పచింపజేయును జఠరాగ్నిని వృద్ధిబొందించును కర్ణస్రావము, కర్ణశూల, కర్ణగ్రంధి మున్నగు కర్ణవ్యాధులను పోగొట్టును

సముద్రఫేన యోగములు

(1) సముద్రఫేనాదివర్తి

శ్లో॥ సముద్రఫేనః దశాండత్వక్ సైంధవా త్తైః సచూర్ణికైః।
శిగ్రుబీజయుతైర్వర్తిః శుక్రఘ్నీ శిగ్రువారిణా॥

భై-ర

సముద్రఫేనము కోడిగ్రుడ్డుయొక్క కపాలము, సైంధవలవణము స్వర్ణమాక్షికము, మునగవిత్తులు వీనిని సమాంశములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి, ఖల్వమునందుంచి మునగచిగుళ్ల స్వరసముతో జక్కగా మర్దించి సన్నని వర్తులుగాజేసి నీడ నారించవలెను ఎమ్మట నీ వర్తిని జలముతో నరుగదీసి నేత్రముల కంజనము వేసిన శుక్రరోగము శమించును

(2) అర్జునహరాంజనము

శ్లో॥ సిత యార్ణవఫేనోవా పృథ గంజన మర్జునే॥ అ-ప్ర

చక్కెరను, సముద్ర ఫేన చూర్ణమును సమాంశములుగ గ్రహించి, ఖల్వమునందుంచి మెత్తగా రసక్రియవలె నూరి నేత్రముల కంజనము వేసిన అర్జునమను నేత్రవ్యాధి శమించును

(3) సముద్రఫేనాది చూర్ణాంజనము

శ్లో॥ సముద్రఫేనం లవణోత్తమంచ శంఖోఽథ ముద్గో
మరిచం చ శుక్లం। చూర్ణాంజనం జాడ్య మథాంకండూ
మక్లిన్న వర్త్మాన్యుపహన్తి శీఘ్రం॥ సు-ఉ-అ 12

సముద్రఫేనము సైంధవలవణము, శంఖము, పెసలు, తెల్లమిరియాలు వీనిని సమాంశములుగ గ్రహించి ఖల్వమునందుంచి మెత్తని చూర్ణమువలె నూరి నేత్రముల కంజనము చేసిన నేత్రములందు గలుగు జడత్వము, కండు అక్లిన్నవర్త్మ యను వర్త్మరోగములను శీఘ్రముగ శమింపజేయును

క్షుద్రశంఖము

క్షుద్రశంఖ నామములు

శ్లో॥ క్షుద్రశంఖాః శంఖనకాః శంబూకా జలశుక్తయః॥
ఆ-ప్ర

క్షుద్రశంఖము, శంఖనకము, శంబూకము, జలశుక్తి యనునవి క్షుద్రశంఖ నామములు

క్షుద్రశంఖ గుణములు *

శ్లో॥ శంబూకః శీతలో నేత్రరుజాస్ఫోట వినాశనః।

---

* "అస్యశుద్ధిః మహాశంఖ వద్బోధ్యా ఆ-ప్ర — అని చెప్పబడుటచే దీనికి శోధనము మహాశంఖమునకువలెనే చేయవలెను

శీతజ్వరహరః తీక్ష్ణో గ్రాహీ దీపన పాచనః॥
గ్రహణీ రోగహా స్త్రాచ రక్తాతీసార నాశనః॥ ఆ-ప్ర

నత్తగుల్ల తీక్ష్ణగుణమును, శీతవీర్యమును గలిగియుండును మలాదుల నడ్డుపెట్టును జాఠరాగ్నిని వృద్ధిబొందించును ఆమమును పచింపజేయును నేత్రరోగము, విస్ఫోటము, శీతజ్వరము, గ్రహణి, రక్తాతిసారము వీటిని బోగొట్టును

క్షుద్రశంఖ యోగములు

(1) శంబూక తైలము

శ్లో॥ శంబూకస్యతు మాంసేన కటుతైలం విపాచయేత్।
తస్య పూరణమాత్రేణ కర్ణనాడీ ప్రశామ్యతి॥
యో-ర

నత్తగుల్లలోని మాంస మొకభాగము, ఆవనూనె నాలుగుభాగములు, జలము పదహారుభాగములు ఇటుల గ్రహించి, మాంసమును కల్కమువలె నూరి తైలమునందు జేర్చి తైలపాకవిధానమున పాకము జేసి యీ తైలముతో కర్ణపూరణము జేసిన కర్ణనాడీవ్రణము శమించును

(2) శంబూకాది చూర్ణము

శ్లో॥ శంబూకం త్ర్యూషణం పంచలవణాని మృతాయసం।
సమాంశం పేషయేన్మూత్రైః కృష్ణాజస్య దినావధి॥
భక్షయే త్కర్షమాత్రంతు పరిణామాఖ్య శూలజిత్॥
ర-ర-స

శుద్ధిజేసిన నత్తగుల్లలను మహాశంఖములవలెనే పుటము వేసి భస్మము సిద్ధముజేయవలెను ఈ భస్మము ఒకభాగము, శుంఠిచూర్ణ మొకభాగము, ఎప్పలిచూర్ణ మొకభాగము, మిరియాలచూర్ణ మొక

భాగము, బిడాలవణ మొకభాగము, సైంధవలవణ మొకభాగము, సాముద్రలవణ మొకభాగము, కౌచలవణ మొకభాగము, సౌవర్చలవణ మొకభాగము, లోహభస్మ మొకభాగ - ఇటుల గ్రహించి ఖల్వము నందుంచి వల్లమేక మాత్రముతో నొకదినము జక్కగా మర్దించి యుండించవలెను ఇట్టి మెత్తగా చూర్ణమువలె నూరి యొకతులము పరిమితిని వేడనీళ్లతోగాని, ఘృతముతోగాని సేవించిన పరిణామశూల శమించును

శుక్తి

శుక్తి నామములు

శ్లో॥ శుక్తి ర్ముక్తాప్రసూశ్చైవ మహాశుక్తి శ్శుక్తికా।
ముక్తాస్ఫోటో౽బ్ధి మండూకీ మౌక్తికప్రసవా చసా॥
జ్ఞేయా మౌక్తికసూ ర్ముక్తామాతా మౌక్తికమందిరం॥
ఆ-ప్ర

శుక్తి, ముక్తాప్రసు మహాశుక్తి శుక్తిక, ముక్తాస్ఫోటము అబ్ధిమండూకి, మౌక్తికప్రసవ, మౌక్తికసు, ముక్తామాత, మౌక్తికమందిరము అనునవి శుక్తినామములు

జల శుక్తి

జలశుక్తి నామములు

శ్లో॥ జలశుక్తి ర్వారిశుక్తిః కృమిభూః క్షుద్ర శుక్తికా।
శంబూకా నరశుక్తిశ్చ పుటికా తోయశుక్తికా।ఆ-ప్ర

జలశుక్తి వారిశుక్తి, కృమిఘ్న, క్షుద్రశుక్తిక, శంబూక, నరశుక్తి పుటిక, తోయశుక్తి యనునవి జలశుక్తి నామములు.

శుక్తి - జలశుక్తి శోధన మారణ విధానములు

శ్లో॥ శోధనం శంఖవత్తస్య మృతిః ప్రోక్తా కపర్దవత్ ॥
ఆ-ప్ర

ముత్యపుచిప్పను, ఆలుచిప్పను శంఖమునువలె శోధించవలెను గవ్వవలె వీటిని భస్మజేయవలెను

శుక్తిభస్మ గుణములు

శ్లో॥ ముక్తాశుక్తిః కటుఃస్నిగ్ధా శ్వాస హృద్రోగహారిణీ।
శూల ప్రశమనీ రుచ్యా మధురా దీపనీ పరా॥ ఆ-ప్ర

ముత్యపుచిప్ప భస్మము కటురసమును, మధురారసమును, స్నిగ్ధ గుణమును గలిగియుండును రుచిని బుట్టించును జాఠరాగ్నిని వృద్ధి బొందించును శ్వాసను, హృద్రోగమును, శూలను బోగొట్టును

జలశుక్తిభస్మ గుణములు

శ్లో॥ జలశుక్తిః కటుః స్నిగ్ధా దీపనీ గుల్మశూలనుత్।
విషదోష హరా రుచ్యా పాచనీ బలదాయినీ॥ ఆ-ప్ర

ఆలుచిప్పభస్మము కటురసమును, స్నిగ్ధగుణమును గలిగియుండును జాఠరాగ్నిని వృద్ధిబొందించును రుచిని బుట్టించును ఆమమును పచింప జేయును బలమును గలిగించును గుల్మమును, శూలను, విషదోషమును బోగొట్టును

శుక్తి యోగము

(1) మహాగంధక పర్పటి

శ్లో॥ రసగంధకయోః కర్షం గ్రాహ్యామేకం సుశోధితం।
తతః కజ్జలికాం కృత్వా మృదుపాకేన సాధయేత్॥
జాతీఫలం తథా కోశో లవం గారిష్టపత్రకే।
ఏతేషాం కర్షమాత్రేణ కోయేన సహమర్దయేత్॥
ముక్తాగృహే పునః స్థాప్యం పుటపాకేన సాధయేత్।
గుంజాషట్క ప్రమాణేన ప్రత్యహం భక్షయేన్నరః॥
ఏతత్ప్రోక్తం కుమారాణాం రక్షణాయమహౌషధం।
జ్వరఘ్నం దీపనంచైవ బలవర్ణ ప్రసాధనం।
విబ్వారం గ్రహణీరోగం జయత్యేవ ప్రవాహికాం।
సూతికాంచ జయేదేతదు వైద్య వివర్జితాం॥
కాస శ్వాసాతిసారఘ్నం వాజీకరణ ముత్తమం।
బాలరోగం నిహన్త్యాశు సర్వోపద్రవ సంయుతం॥
మహాగంధక మేతద్ధి సర్వవ్యాధి నిషూదనం॥ భై-ర

శుద్ధిజేయబడిన రసము, శుద్ధిజేయబడిన గంధకము వీటి నొక్కొక్క కర్షముచొప్పున గ్రహించి ఖల్వమునందుంచి కజ్జలిగా నూరవలెను పిమ్మట దీనినొక యినుపగరిటెయందుంచి మృద్వగ్నిచే బాగుగా కరగించి గోమయాచ్ఛాదితైరండపత్రమునందు బోసి తిరిగి ఏరండపత్రమును గప్పి దానిపై గోమయము నుంచవలెను స్వాంగ శీతలమున అందలి పర్పటిరూపమునను ఔషధమును గ్రహించి ఖల్వమునందు మృదువుగా చూర్ణించవలెను జాతీఫలము, జాతిపత్రి, లవంగము, వేపాకులు వీనిని ఒక్కొక్కతులము చొప్పున గ్రహించి

మెత్తగా చూర్ణించి పై చూర్ణముతో కలిపి శుద్ధజలములో మూడు దినములు చక్కగా మర్దించవలెను పిమ్మట దీనినొక గోళముగాజేసి ముత్యపుచిప్పల సంపుటమునందుంచి, పైని మృల్లేపితవస్త్రముచే చుట్టి యెండించి సుమారు ఏబది ఎడకలతో పుటము వేయవలెను స్వాంగశీతలమున పైనుండు మృత్తికాలేపమును తొలగించి యందలి యౌషధద్రవ్యమును ముత్యపుచిప్పలతో కూడా గ్రహించి ఖల్వమునందు దాని నెల్ల మృదువుగా చూర్ణించవలెను ఇటుల సిద్ధము చేయబడినట్టిది మహా గంధకపర్పటి యనబడును దీనిని అరు గురుగింజల ప్రమాణమున ప్రతి నిత్యము సేవించుచుండినచో జాఠరాగ్ని వృద్ధిబొందును బలము, వర్ణము గలుగును మిక్కిలి వాజీకరణమగును జ్వరము అసాధ్యమగు గ్రహణి, ప్రవాహిక, మూత్రకావాతము, కాసము, శ్వాసము, అతిసారము వీనిని శమింపజేయును మరియు, దీనిని అల్పమాత్రగ నుపయోగించినచో చిన్నపిల్లలకు గలుగు సమస్తవ్యాధులును శమించును

కృష్ణ మృత్తిక

కృష్ణమృత్తికా నామములు

శ్లో॥ మృన్మృత్తికాతు మృత్స్నాచ మృత్సా సా కృష్ణ
మృత్తికా॥ అ-ప్ర

మృత్తు, మృత్తిక, మృత్స్న మృత్స, కృష్ణమృత్తిక యనునవి కృష్ణమృత్తికా నామములు

కృష్ణమృత్తికా గుణములు

శ్లో॥ కృష్ణమృత్ క్షతదాహాస్ర ప్రదర శ్లేష్మ పిత్తనుత్॥
అ-ప్ర

వల్లమున్ను (బాహ్యోపయోగముచే) కఫపిత్తములను, క్షతమును, దాహమును, రక్తప్రదరమును శమింపజేయును

పంకము

పంక నామములు

శ్లో॥ పంకః కర్దమ ఇత్యుక్తో జంబలః పంకిల స్తథా॥ ఆ-ప్ర

పంకము, కర్దమము, జంబలము. పంకిలము అనునవి పంక నామములు

పంక గుణములు

శ్లో॥ పంకో దాహాస్ర పిత్తార్తి శోఫఘ్నః శీతలః సరః॥
ఆ-ప్ర

బురద సరగుణమును, శీతవీర్యమును గలిగియుండును దాహమును, రక్తపిత్తమును, శోఫను (బాహ్యప్రయోగముచే) పోగొట్టును

కంపిల్లకము

కంపిల్లక నామములు *

శ్లో॥ కంపిల్లకోఽథ రక్తాంగో రేచీ రేచనక స్తథా।
రంజకో లోహితాంగశ్చ కంపిల్లో రక్తచూర్ణకః॥
ఆ-ప్ర

---

* కంపిల్లముయొక్క ఉత్పత్తి స్వరూపలక్షణము — "సౌరాష్ట్రదేశే సంజాతః కంపిల్ల స్తస్య లక్షణం। ఇష్టకా

కంపిల్లకము, రక్తాంగము, రేచి, రేచనకము, రంజకము, లోహితాంగము, కంపిల్లము రక్తచూర్ణకము అనునవి కంపిల్ల నామములు.

కంపిల్ల గుణములు *

శ్లో॥ కంపిల్లకో విరేచీస్యా త్కటూష్ణో వ్రణనాశనః।
కఫకాసార్తి హారీచ జంతు కృమిహారో లఘుః॥
ఆ-ప్ర

కంపిల్లకము కటురసమును, లఘుగుణమును, ఉష్ణవీర్యమును గలిగి యుండును విరేచనములను గలిగించును వ్రణమును, కఫకాసను, కృమిరోగమును బోగొట్టును

కంపిల్ల యోగము

(1) మహా బిందుఘృతము

శ్లో॥ స్నుహీక్షీరపలే కల్కే ప్రస్థార్థంచైవ సర్పిషః।
కంపిల్లకం పలంచైకం పలార్థం సైంధవస్య చ॥
త్రివృతాయాః పలంచైకం కుడవం ధాత్రీకారసాత్।

చూర్ణసంకాశః స విరేకీ హి కథ్యతే॥'' ఆ-ప్ర —కంపిల్లమను ద్రవ్యము ఇటుకరాయిపొడితో సమానమైన స్వరూపమును గలిగి సౌరాష్ట్రదేశమున నుత్పన్నమగును ఇది విరేచనకారిగా నుండును

* కంపిల్ల శోధనము —కంపిల్లమును మాదీఫల రసముతోగాని, అల్లపు రసముతోగాని మూడు రాత్రులు భావనజేసిన యయ్యది పరిశుద్ధ మగును ర-ర-స

కోయ ప్రస్థేన విపచేత్ శనైర్మృద్వగ్నినా భిషక్।
కర్షప్రమాణం దాతవ్యం జఠరే ప్లీహగుల్మయోః॥
తథా కఛ్ఛపరోగేషు యుంజీత మతిమాన్ భిషక్।
ఏతద్గుల్మాన్ సనిచయాన్ సశూలాన్ సపరిగ్రహాన్।
నిహన్త్యేష ప్రయోగోహి వాయు ర్జలధరానివ॥
పంచగుల్మ వధార్థాయ వజ్రోము క్తః స్వయంభువా।
మహాబిందు ఘృతంనామ సిద్ధం సిద్ధైశ్చపూజితం॥

ఖై-ర

జెముడుపాలు రెండుపలములు, ఘృతము ఒకటిన్నరప్రస్థము, కంపిల్ల మొక్కలము, సైంధవలవణము అర్ధపలము, తెగడవేరు మొకపలము, ఉసిరిక పండ్లరసము మొకకుడపము శుద్ధజల మొకప్రస్థము ఇటుల గ్రహించి మృద్వగ్నిలో ఘృతపాకము జేయవలెను దీనినొక కర్షప్రమాణము సేవించినయెడల సమస్త గుల్మవ్యాధులను, ప్లీహవృద్ధిని బోగొట్టును

గౌరీపాషాణము

గౌరీపాషాణ నామములు *

శ్లో॥ గౌరీపాషాణకశ్చాన్యో వికటో హాతచూర్ణకః॥

యో-ర

గౌరీపాషాణకము, వికటము, హాతచూర్ణకము అనునవి గౌరీ పాషాణ నామములు

---

* పాషాణభేదములు— "గౌరీపాషాణకః ప్రోక్తో ద్వివిధః శ్వేతపీతకః। శ్వేతః శంఖనదృక్ పీతో దాడిమాభ

ప్రకీర్తితః శ్వేతః కృత్రిమశ్చ ప్రోక్తః పీత పర్వతసంభవః। విషకృత్యాకరౌ తౌ హి రసకర్మాణి పూజితౌ॥" ఆ-ప్ర — గౌరీపాషాణము తెలుపు పసుపు వర్ణభేదముచే రెండు విధములుగా నుండును తెల్లనివర్ణముగలది శంఖముతోసమానముగ నుండును పసుపువర్ణము గలది పండిన దానిమ్మపండు వలె నుండును ఇందు తెల్లనిపాషాణము కృత్రిమమనియు, పసుపుపచ్చనిది సహజముగా పర్వతములం దుత్పన్నమగు ననియు జెప్పబడినది ఈ రెండునుకూడ విషగుణములను గలిగి విషమువలెనే ప్రాణహానిని గలిగించును పాదరసమునకు జేయు సంస్కారములందు దీని ప్రయోజనము మెండు రసరత్న సముచ్చయమున "స్ఫటిక భశ్చ శంఖాభః హరిద్రాభస్త్రయః స్మృతాః। పూర్వపూర్వో గుణైః శ్రేష్ఠః॥" అని చెప్పబడినది దీనినిబట్టి స్ఫటికమువంటి వర్ణముగలది శంఖమువంటి వర్ణముగలది పసుపువంటి వర్ణముగలది యని పాషాణమున మూడుభేదములున్నట్లు దెలియగలదు అయితే వీనిలో నొకదానికంటె నొకటి పూర్వపూర్వముగ అనగా స్ఫటికాభ పాషాణముకంటె శంఖాభ పాషాణమును, దీనికంటె హరిద్రాభ పాషాణమును శ్రేష్ఠమైనదిగా దెలుపబడినవి ఇంతియేగాకుండ నీపాషాణములలో సౌవీర పాషాణము, ఎలుకపాషాణము ఉల్లిపాషాణము దొడ్డిపాషాణము మున్నగు ననేకపాషాణములు వ్యవహారములో నున్నట్లు దెలియగలదు. మరియు, ని పాషాణ జాతులను సన్నిపాతజ్వరమునందును, శ్వాసకాసలయందును, సూతికా

గౌరీపాషాణ శోధన విధానము *

శ్లో॥ క్షారవల్లీ పలేత్యేపేత్।
స్వేదయేద్దండి కామధ్యే శుద్ధో భవతి మూషక॥
ర-ర-స

వాతములందును వాతరోగములందును విశేషముగా కొక్కరహా వైద్యులు ప్రయోగించుట కూడ వ్యవహారమునందు గలదు కాని రసశాస్త్ర ప్రవర్తకులు తమ చికిత్సావిధానమున నచ్చటను వీటిని ప్రయోగించినట్లు గానరాదు

* ఈ పాషాణ జాతులకు శోధనవిధానము గ్రంథాన్తరమునం దిట్లు చెప్పబడియున్నది

1 గౌరీపాషాణ శోధన విధానము—శ్లో॥ ద్విపలం గౌరిపాషాణం మర్ద్యం జంబీరవారిణా। పిష్టం కృత్వా పటే బధ్వా డోలాయంత్రేణ బుద్ధిమాన్॥ శిలాక్షారోదకే పాచ్యం భవేచ్ఛుద్ధి ర్వినిశ్చయః॥ బ-రా —రెండు పలములు గౌరీ పాషాణమును గ్రహించి, దీనిని ఖల్వమునందుంచి మెత్తగా చూర్ణించి జంబీరస్వరసముతో నూరి యొక గోళముగా జేయవలెను పిమ్మట దీనినొక వస్త్రఖండమునందు బంధించి యీ మూటను డోలాయంత్రమున నమర్చి అందు సున్నపునీళ్లను బోసి రెండుజాములు స్వేదనముజేసిన యయ్యది పరిశుద్ధమగును

2 ఉల్లిపాషాణ శోధన విధానము—శ్లో॥ ఉల్లిపాషాణ సంశుద్ధి ర్లాక్షాతే శాస్త్రవిశ్రుతం। చూర్ణీకృతం

గౌరీపాషాణమును కొళగకాయలో బెట్టి దోలాయంత్రమున స్వేదనము జేసిన శుద్ధియగును

పటేబధ్వా శిలాకాగోదకేన చ॥ దోలాయంత్రే దినైకంతు పాచితం చ విశుధ్యతి॥ బ-రా —ఉల్లి పాషాణమును మెత్తగా చూర్ణించి యొక వస్త్రఖండమునం దా చూర్ణమును మూట గట్టి, దీనిని దోలాయంత్రమునం దమర్చి సున్నపునీటితో నొకదినము స్వేదనము జేసిన యయ్యది శుద్ధమగును

3 దార్ఢిపాషాణ శోధన విధానము—శ్లో॥ గోమూత్రే దార్ఢిపాషాణం దోలాయంత్రే దినత్రయం। పటేబధ్వా తతో పాచ్యం సమ్యక్ శుద్ధి ర్భవిష్యతి॥ బ-రా —దార్ఢిపాషాణ మును మెత్తగ చూర్ణించి యొక వస్త్రఖండమునం దా చూర్ణమును మూటగట్టి, దీనిని దోలాయంత్రమునం దమర్చి గోమూత్రముతో మూడుదినము ల స్వేదనము జేసిన యయ్యది పరిశుద్ధమగును

4 శంఖపాషాణ శోధన విధానము—శంఖపాషాణ మును ఒక వస్త్రఖండమున మూటగట్టి దీనిని దోలాయంత్ర మునం దమర్చి నారికేళ జలముతో మూడుజాములు స్వేద నము జేసిన యయ్యది పరిశుద్ధమగును (అనుభూతము)

5 సౌవీరపాషాణ శోధన విధానము—సౌవీరపాషా ణమును ఒక గాజుపాత్రలోవేసి యది మునుగునంత పరి మితిని అందు స్తన్యమునుబోసి యది యిగిరిపోవువరకు నెండలో నుంచవలెను ఇటుల జేసిన యయ్యది పరిశుద్ధ మగును ఇందు స్తన్యాభావమున గోక్షీరమును ఉపయో గించవలెను (అనుభూతము)

గౌరీపాషాణ గుణములు

॥ రసబంధకరః స్నిగ్ధో దోషఘ్నో రసవీర్యకృత్ ॥
ర-ర-స

గౌరీపాషాణము స్నిగ్ధగుణమును గలిగియుండును రసమునకు బంధనము జేయును పారదము తో జేర్చినప్పుడు దానియొక్క శక్తిని వృద్ధిజేయును

పాషాణ యోగములు

(1) నవగ్రహీ సిందూరము

శ్లో॥ గౌరీం హింగుళ గంధౌచ పత్రతాళక పారదా।
తుత్థం పిండాఖ్యతాళంచ రసకంచ శిలాజతు॥
సమం గృహీత్వా ఖల్వేతు కారవల్లీ ద్రవైః పునః।
పిచుమందరసేనాఽ మర్దయే చ్ఛోషయే త్తథా॥
కాచకుప్యాం వినిక్షిప్య వాలుకాయంత్రతఃపచేత్।
నవగ్రహీతి విఖ్యాతో హ్యనుపాన విశేషతః॥
హ న్తి శీతజ్వరాన్ సర్వాన్ కుష్ఠం వీసర్పమేవచ।
వాతర క్తంచ విస్ఫోటం ఫిరంగ మఖిలవ్రణాన్॥
(అనుభూతం)

శుద్ధిజేసిన గౌరీపాషాణము, శుద్ధిజేసిన ఇంగిలీకము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన పత్రతాళకము, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన మైలుతుత్థము, శుద్ధిజేసిన ఎండతాళకము, గోమూత్ర శిలాజతు, శుద్ధి జేసిన పాలతుత్థము వీటిని సమభాగములుగ గ్రహించి, అందు తొలుత రసగంధకములను ఖల్వమునందు కజ్జలిగా నూరవలెను పిమ్మట మిగిలిన ద్రవ్యములను జేర్చి కాకరాకురసముతో నొకదినమును, వేపచెక్క

కషాయముతో నొకదినము మర్దించి యెండింపవలెను. ఇట్లు మెత్తని చూర్ణముగా నూరి కాచకూపియందు పోసి దీనిని వాలుకాయంత్రమున నమర్చి క్రమాగ్నులతో రెండుదినములు రససింధూర పాకవిధానము ననుసరించి పాకముచేసి స్వాంగశీతలమున కూపికాకంఠలగ్నమగు నౌషధమును గ్రహించి మెత్తగా ఖల్వమునందు చూర్ణించి యుపయోగించవలెను. అనుపానములతో రెండుగురుగింజల యెత్తు సేవించిన విషమజ్వరము పన్నగ విసర్పము వాతరక్తము, విస్ఫోటము ఫిరంగ రోగము వ్రణము మున్నగునవి శమించును

(2) పాషాణ పర్పటి

శ్లో॥ గౌరీ మనశ్శిలే దార్దం తాళకం శంఖకం రసం।
గంధం చేతి సమం తత్ర పర్పటీం కారయే ద్బుధః॥
మాత్రాం వికల్ప్య దాతవ్యా హ్యేషా పాషాణ పర్పటీ।
సన్నిపాతే తథా గోవజ్వరే ఘోరే కఫాత్మకే॥
దధ్యన్నం తత్ర దాతవ్యం పానే కేరజలం పయః।

ర-యో-ర

శుద్ధిచేయబడిన గౌరీపాషాణము శుద్ధిచేయబడిన మణశిల, శుద్ధి చేయబడిన తాళకము, శుద్ధిచేయబడిన శంఖపాషాణ, శుద్ధిచేయబడిన పాదరసము, శుద్ధిచేయబడిన గంధకము. వీనిని సమాంశములుగ గ్రహించి తొలుత రసగంధకములను కజ్జలిగానూరి యందు మిగిలిన ద్రవ్యములను చేర్చి మెత్తగా నూరవలెను. ఇట్లు నూరిన చూర్ణము నొక యినుపగరిటెలో వేసి బొగ్గునిప్పులపై ద్రవింపజేయవలెను. ఇట్టి ద్రవమును పర్పటిని చేయవలెను. ఇయ్యది పాషాణపర్పటి యని వ్యవహరింపబడును. స్వాంగ శీతలమున నా పర్పటిని గ్రహించి మెత్తగా చూర్ణించి గురు గింజ ప్రమాణమున ఆర్ద్రకస్వరసముతో నిచ్చిన కఫోల్బణ సన్నిపాత

జ్వరము, దోషజ్వరము మున్నగు దారుణజ్వరములు శమించును దీనిని ప్రయోగించినప్పుడు రోగికి వెంటనే పెరుగులో నన్నమును బెట్టవలెను నారికేళ జలమును, పాలను పానార్థ మొసంగవలెను

(3) లోహసౌవీరము

శ్లో॥ లోహచూర్ణంచ సౌవీరం సమంకృత్వా సుఖల్వకే।
సమ్యక్ సంచూర్ణ్య మతిమాన్ మర్దయే ద్బ్రహ్మ
బిందునా॥ యావత్పిచ్ఛిలతా తత్ర చక్రికాంకారయే
దథ। సంశోష్య గాఢం యత్నేన బంధయేచ్ఛ శరావకే॥
తీక్ష్ణాగ్నినా పచే ద్యామద్వయంపశ్చా త్సముద్ధరేత్।
సిందూరాభం లోహచూర్ణం గృహీత్వా మృదుచూర్ణ
యేత్। లోహసౌవీరనామాయం దేయః పశుసదా
దికే॥ (గురుసాంప్రదాయం)

శుద్ధిజేయబడిన లోహచూర్ణము, శుద్ధిజేయబడిన సౌవీరపాషాణము వీటిని సమాంశములుగా గ్రహించి తొలుత సౌవీరమును మెత్తగా ఖల్వమునందు నూరి యందు లోహచూర్ణమును జేర్చి తిరిగి నూరవలెను పిమ్మట బ్రహ్మబిందువును కొంచెము కొంచెముగా జేర్చుచు మర్దించు చుండవలెను ఇటుల మర్దించుచుండగా కొంతకాలమున కంగు ఎచ్చి లత్వ మేర్పడును అప్పుడా పిష్టమును దిసి యొక శరావమునందు పలు చని బిళ్లవలె పరచి తీక్ష్ణాతపమున నెండబెట్టవలెను ఎండినపిమ్మట వేరొక శరావముచే గప్పి దృఢముగా సంధిబంధనముజేసి తీక్ష్ణాగ్నితో రెండుజాములు పాకముజేసి నిప్పుమీదనుండి యా శరావసంపుటమును క్రిందకు దింపవలెను స్వాంగశీతలమున సిందూరవర్ణముతో నుండు లోహచూర్ణమును గ్రహించి తిరిగి ఖల్వమునందు మెత్తగా చూర్ణించ వలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది లోహసౌవీరమని చెప్పబడును

దీనిని రెండు రూకల ప్రమాణమున తేనెతో సేవించిన పక్షవాతము అర్దితము మున్నగు వాతవ్యాధులు శమించును

(4) చండమారుతము

శ్లో॥ సౌవీరం రసకర్పూరం హింగుళం రసగంధకౌ।
సమంగృహీత్వా విధినా పర్పటీం కారయేత్సుధీః॥
చండమారుత నామాయం ప్రదేయో వల్లమాత్రకః।
అపతంత్రే పక్షవధ ధనుర్వాతాదికేషు చ॥
ర-యో-ర

శుద్ధిచేయబడిన సౌవీరపాషాణము, శుద్ధిచేయబడిన రసకర్పూరము, శుద్ధిచేయబడిన హింగుళము, శుద్ధిచేయబడిన పాదరసము, శుద్ధిచేయబడిన గంధకము వీనిని సమభాగములుగ గ్రహించి, తొలుత రస గంధకములను ఖల్వమున కజ్జలివేసి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి బాగుగా కలియనూరవలెను. పిమ్మట పూర్వోక్తవిధానమున పర్పటి గావింపవలెను. ఇయ్యది చండమారుతమని వ్యవహరింపబడును. దీనినొక వల్లప్రమాణమున సేవించినయెడల అపతంత్రము, పక్షవధ ధనుర్వాతము మున్నగు వాతరోగము లెల్ల నశించును

(5) మహాపాశుపతాస్త్ర రసము

శ్లో॥ ద్విభాగ శ్వేతపాషాణం రసం నేపాళ స్లేచ్ఛకం।
ప్రత్యేకమేక భాగంతు ఖల్వమధ్యే వినిక్షిపేత్।
కృష్ణధత్తూరతోయేన మర్దితం యామమాత్రకం।
ముద్గప్రమాణ మాత్రేణ త్వార్ద్రకంచానుపానకం॥
ఏకాహికం ద్వ్యాహికం చ త్ర్యాహికం నాశయే
ర-యో-ర
జ్వరం।

శుద్ధిజేయబడిన శంఖపాషాణము రెండుభాగములు, శుద్ధిజేయబడిన పాదరస మొకభాగము, శుద్ధిజేయబడిన దన్తీబీజ మొకభాగము, శుద్ధిజేయబడిన హింగుళ మొకభాగము ఇటుల గ్రహించి, తొలుత వీటి నన్నింటిని ఖల్వమునందు గలియనూరి, ఎమ్మట నల్లయుమ్మెత్త వేళ్లరసముతో నొకజాము చక్కగా నూర్చించి ముద్గప్రమాణమున మాత్రలు జేయవలెను ఇయ్యది మహాపాశుపతాస్త్ర రసమని వ్యవహరింపబడును అల్లపురసముతో దీనిని సేవించినయెడల ఏకాహికజ్వరము, ద్వ్యాహిక జ్వరము, త్ర్యాహిక జ్వరము మున్నగు విషమజ్వరములు శమించును ఈ యౌషధమును సేవించునప్పుడు చప్పిడిగంజిని పానముజేయవలెను

నవాసారము

నవాసార నామములు

శ్లో॥ నవసారః సమాఖ్యాతః చూలికాలవణాభిధః॥ -అ-ప్ర-

నవసారము చూలికాలవణము అనునవి నవాసారనామములు

---

* (1) "ఇష్టికాపాకదహనే జాయతే పాండురప్రభః। మనుష్య సూకరాణాంచ విష్ఠాస్తః కిట్టవద్భవేత్॥ క్షారేషు గణనాతస్య స్వర్ణశోధనకః పరః। శంఖద్రావరసే పూజ్యో ముఖకర్ణాశిపారదే। బిడద్రవ్యోపయోగీచ క్షారస్తద్గుణాః స్మృతాః॥" అ-ప్ర — నవాసారము తెల్లనివర్ణము గలిగి, యిటికిరాళ్లను గాల్చినప్పుడు వాటిమధ్య నుత్పన్నమగును మరియు, మానవులయొక్కయు, పందులయొక్కయు మలమునందు కిటమువలె లభించును ఇది

శోధిత నవసార గుణములు

శ్లో॥ వహ్నించ దీపయత్యాశు గుల్మ ప్లీహానయాపహం।
మాంసాది జారణం సమ్య గ్భుక్తపాకం కరోతితత్॥
ర-ప్ర-సు

శుద్ధిజేయబడిన నవాసారము జఠరాగ్నిని వృద్ధిబొందించును మాంసము మున్నగు గురుపదార్థములను జీర్ణింపజేయును ఎటువంటి యాహారమునైనను భుజించినవెంటనే పాకముజేయును గుల్మము, ప్లీహావృద్ధిని బోగొట్టును

నవసార యోగము

(1) స్వర్ణవంగము

శ్లో॥ ప్రతి పేద్భాజనే వంగం ఆయసేవాం మృణ్మయే।
విద్రుతే వహ్నితా పేన తస్మిన్ తన్మానకం రసం॥

క్షారములందొక్కటిగా గణించబడు ను స్వర్ణమును శోధించును శంఖద్రావ రసమునందు ప్రయోగింపబడును పాదరసమునకు ముఖీకరణమునకై ప్రయోగింపబడును. పాదరసమున స్వర్ణాదిలోహములను జారణముజేయుటకై ప్రయోగింపబడు బిడద్రవ్యములలో నిదియొకటిగా గ్రహింపబడుచున్నది దీనిగుణము లితర క్షారగుణములవలెనే గ్రహింపనగును మరియు, నిది "లోహద్రావణకం" అని చెప్పబడుటచే లోహములను ద్రవింపజేయుటకుగూడా యుపయోగింపబడుచున్నది (2) నవసార శోధనము —దీనిని మాదీఫలరసమున మూడుదినములు భావనజేసిన యది పరిశుద్ధముగును

క్షిప్త్వా సంచూర్ణయే త్తత్ర నరసారంచ గంధకం।
తనువాస మృదా లిప్త కాచ కూప్యాం నిధాయచ॥
తత్సర్వం సికతాయంత్రే పచే ద్యామ చతుష్టయం।
పాకాత్ సంజాయతేచిత్రం కీర్ణ హేమకణై రివ॥
రమణీయతరం స్వర్ణవంగం నామరసాయనం।
బల్యం మేహాహరం కాంతి మేథా వీర్యాగ్నివర్ధనం॥
ఆం-ఆ-ఫా-జౌ-యో

శుద్ధిజేసిన వంగము, శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన నవాసారము శుద్ధిజేసిన గంధకము వీటిని సమభాగములుగ గ్రహించవలెను అందు వంగమును తొలుత నొక మృచ్ఛరావమున నుంచి దీనిని నిప్పులపై బెట్టి కరగించవలెను పాదరసమును వేరొక శరావమున బోసి దీనిలో పైని ద్రవీభూతమైన వంగమును జాగ్రత్తగా జేర్చవలెను (ఈ విధముగ రసవంగసంయోగము జేసిన నెట్టి ప్రమాదమును గలుగనేరదు అటుగాక ద్రవించిన వంగమునందు రసమును జేర్చుటకు ప్రయత్నించినచో వంగము పెద్దశబ్దముతో ప్రేలి చిన్న చిన్న రునుకలుగా నయి, మిక్కిలి వేగముతో నలుప్రక్కలకును వచ్చి దగ్గరనుండువారి శరీరముల కభిఘాతమును గలిగించును కావున రసవంగ సంయోగమును సంప్రదాయము నెరిగి జేయదగియుండును) వాటి నటుల సంయోగపరచిన యెమ్మట నటులనే కొంతకాలముంచినచో నది చల్లబడును అప్పుడు రసమిశ్రితమగు వంగమునందుండి తీసి చూచినచో పర్పటివలె నుండును దీనిని ఖల్వమునందుంచి నూరినయెడల మెత్తని చూర్ణమువలె బరిణమించును ఇట్టి సమయమున అందు గంధకమును జేర్చి దృఢముగా నూరవలెను ఇందువలన నయ్యది కజ్జలిరూపమును దాల్చును ఎమ్మట నందు నవాసారచూర్ణమును జేర్చి బాగుగా నూరవలెను ఈ విధముగ సిద్ధమైన యౌషధద్రవ్యమును కలుబందరసముతో మూడు దినములు

జక్కగా మర్దించి యెండించవలెను. దీనిని తిరిగి చూర్ణముగా నూరి కాచకూపికయందు బోసిగాని శరావసంపుటమునందు బంధించిగాని సికతాయంత్రసహాయమున పాకముజేయవలెను (శరావసంపుటమునం దుంచినచో నూర్ధ్వస్థశరావమునకు మధ్యభాగమున చిటికెనవ్రేలు దూరునంత బెజ్జము గంధకధూమము బయటకు పోవుట కనువుగా జేసికొనవలెను) గంధకధూమము బోయి తెలనిధూమ మందుండి వచ్చుచున్నప్పుడు ఒక యినుప శలాకను ఆ ద్వారముగుండా లోపలకు ప్రవేశపెట్టి బలముగ గ్రుచ్చి పైకితీసి చూచినచో శలాకాగ్రమున బంగారు వంటి వర్ణము గానుపించును అప్పుడు పాకము సమాప్తమైనట్లు దెలిసికొని అగ్నిని చల్లార్పవలెను స్వాంగశీతలమున కూపికనుండిగాని, శరావసంపుటమునుండిగాని బంగారువర్ణమువంటి యౌషధమును గ్రహించుకొనవలెను ఇదియ స్వర్ణవంగమని వ్యవహరించబడును దీని నైదు యవల పరిమితిని అనుపానవిశేషములలో సేవించిన బలమును గలిగించును కాంతిని, మేధాశక్తిని, వీర్యమును జారరాగ్నిని వృద్ధిపొందించును సమస్త ప్రమేహములను బోగొట్టును విశేషముగ శుక్రమేహమును పూయమేహమును బోగొట్టును

అగ్నిజారము

అగ్నిజార నామములు *

శ్లో॥ అగ్నిజారోఽగ్ని నిర్యాసః అగ్నిగర్భోఽగ్నిజఃస్మృతః।
బడబాగ్నిమల శ్చైవ జరాయు శ్చార్ణవోద్భవః॥
ఆ-కం

---

* అగ్నిజారోత్పత్తి—"అబ్ధితీరేఽగ్నినక్రస్య జరాయుః శుష్కతాంగతః। అగ్నిజారస్తు సంప్రోక్తః సహారో

అగ్నిజారము, అగ్నినిర్యాసము, అగ్నిగర్భము, అగ్నిజము, బడబాగ్నిమలము, జరాయువు, అర్ణవోద్భవము అనునవి యగ్నిజార నామములు

అగ్నిజార గుణములు

శ్లో॥ అగ్నిజారస్త్రిదోషఘ్నః ధనుర్వాతాది వాతనుత్॥
ర-ర-స

అగ్నిజారము త్రిదోషములను శమింపజేయును ధనుర్వాతము మున్నగు వాతరోగములను బోగొట్టును

జారణేహితః॥' ఆ-ప్ర —సముద్రముననుండు అగ్నినక్రము (మొసలి) యొక్క జరాయువు ఒడ్డునకు గొట్టుకువచ్చి యచ్చట సూర్యతాపముచే శుష్కించగా నయ్యది యగ్ని జారమని వ్యవహరింపబడుచున్నది మరియు, నిది పాదరస జారణ సంస్కారమునకు గ్రహింపబడు క్షారములలో నొక టిగా గణింపబడుచున్నది మరియు "వర్ధనో గసవీర్యస్య దీపనో జారణస్తథా। త దబ్ధిక్షారసంశుద్ధం తస్మాచ్ఛుద్ధిం నహీష్యతే॥' ర-ర-స —ఇది పాదరసమునకు వీర్యమును, లోహముల భుజించుశక్తిని వృద్ధిజేయును రసమునం దభ్రక సత్వాదులను జీర్ణింపజేయును ఇయ్యది సముద్రమునందలి క్షారజలముచే శుద్ధమైనది గాన తిరిగి దీనికి శోధనముజేయ నవసరము లేదు

మృద్దారు శృంగము

మృద్దారు శృంగనామములు *

శ్లో॥ మృద్దారుశృంగకం ప్రోక్తం శృంగంబోదారపూర్వకం॥
(గురూపదిష్టం)

మృద్దారుశృంగకము, బోదారశృంగము అనునవి మృద్దారుశృంగ నామములు

---

* (1) మృద్దారుశృంగ లక్షణము — "భవేద్గుర్జరకే దేశే సదళం పీతవర్ణకం। అర్బుదస్యగిరేః పార్శ్వే నామ్నా మృద్దారుశృంగకం॥" ర-ప్ర-సు — గుర్జరదేశమున యర్బుదపర్వతమునకు పార్శ్వమున దళముతోఁగూడి పసుపుపచ్చని వర్ణముగలిగి మృద్దారుశృంగమను ద్రవ్యముత్పన్నమగును

(2) మృద్దారుశృంగ భేదములు — "బోదారశృంగకం ప్రోక్తం ద్వివిధం పీతపాండురం। సదలం నిర్దలం తస్య జని ర్గుర్జరమండలే॥" ఆ-ప్ర — మృదారుశృంగి పసపు తెలుపు వర్ణభేదముచే రెండు విధములుగా నుండును అందు పసపుపచ్చగ నుండునది దళములతోఁగూడియుండును తెల్లగనుండునది దళములు లేక యుండును ఇది 'సీససత్వం' అని చెప్పబడుటచే సీసధాతు వుత్పన్నమగు స్థలమున దాని సత్వరూపమున నుత్పన్నమగు నేమో యని యూహింపదగినది ఇందుచేతనే యిద్యది మిగుల భారముగగూడ నుండును దీనికి రసౌషధములలో నెచ్చటను ప్రయోగము

మృద్దారుశృంగ గుణములు

శ్లో॥ నగసత్వం లింగదోషహరం శ్లేష్మవికారనుత్।
విరేచనకరంసమ్య క్కేశరంజనకం పరం॥ ర-ప్ర-సు

మృదారుశృంగి విరేచనములను గలిగించును కేశములను రంజింపజేయును శ్లేష్మవికారములను, లింగదోషము (ఉపదంశము)ను పోగొట్టును

4-వ అధ్యాయము

ధాతు - ఉపధాతువులు

ధాతువులు *

శ్లో॥ సువర్ణం రూప్యకం తామ్రం వంగం జశద సీసకం।
లోహం చైతే మతాః సప్తధాతవో గిరిసంభవాః॥
ఆ-ప్ర

బంగారు, వెండి రాగి, తగరము, సత్తు, సీసము, ఇనుము అను నవి పర్వతములం దుత్పన్నములైన సహజధాతువులుగా వ్యవహరింప బడుచున్నవి

గానరాదు రసబంధనమని చెప్పబడుటచే రసమునకు బంధన సంస్కారముకై యుపయోగింపబడునని దెలియ నగును దీనికి శోధనము రసమునకు వలెనే జేయదగి యుండును

* ధాతుశబ్ద నిరుక్తి—"వలిపలితఖాలిత్య కార్శ్య బల్యజరామయాన్। నివార్య దేహం దధతి నృణాం తద్ధాత

ఉపధాతువులు

శ్లో॥ తాప్యంచ విమలా తుత్థం కాంస్యం పిత్తలకం తథా।
సిందూరం శైల నిర్యాసః స్మృతాః సప్తోపధాతవః॥

ఆ-ప్ర

స్వర్ణమాక్షికము, తారమాక్షికము, మైలతుత్థము కంచు, ఇత్తడి, గంగసిందూరము శిలాజతు అనునవి యుపధాతువులుగా వ్యవహరింపబడుచున్నవి

హోమతాః ॥ ఆ-ప్ర —వలి పలితము, ఖాలిత్యము, కార్శ్యము, దౌర్బల్యము జర, వ్యాధి అనునవి శరీరమునకు గలుగకుండ శరీరధారణము జేయునవి యగుటచే ధాతువులని వ్యవహరింపబడుచున్నవి

పైని పేర్కొనిన ధాతూపధాతువులలో బంగారు వెండి, తామ్రము, లోహము అనునవి శుద్ధలోహములనియు, తగరము, సీసము అనునవి పూతిలోహములనియు, ఇత్తడి, కంచు అనునవి మిశ్రలోహములనియు రసరత్నసముచ్చయమున దెలుపబడినవి మరియు, నీ మిశ్రలోహములలో వర్త లోహమను మరియొక భేదముగూడ గానుపించుచున్నది ఈ లోహమును గురించియు, ఇట్టి లోహభేదమగు చపలమును గురించియు, భూనాగమునుగురించియు పరిశిష్టభాగమున వివరించెదము

స్వర్ణము

సువర్ణ నామములు *

శ్లో॥ స్వర్ణంసువర్ణం కనకం హిరణ్యం హేమహాటకం।
తపనీయం కలధౌతం గాంగేయం భర్మకాంచనం॥

---

* (1) సువర్ణభేదములు —"సువర్ణం పంచధా ఖ్యాతం ప్రాకృతం సహజంపరం। వహ్నిజం ఖనిజం తద్వద్రసేంద్ర వేధసంభవం॥" ఆ-ప్ర —ప్రాకృతము, సహజము, వహ్నిజము, ఖనిజము, రసేంద్రవేధ సంభవము అని బంగారు అయిదు విభేదములను గలిగియుండును అందు "ఏతాని దుర్లభానిహి" అని చెప్పబడుటచే మొదటి మూడు విభేదములు దుర్లభములనియు, మిగిలిన రెండు విభేదములే ప్రకృతమున లభ్యములనియు దెలియనగును అందు, "పర్వతే భూమిదేశేషు ఖన్యమానేషుకుత్రచిత్। దృశ్యతే ఖనిజంప్రాజ్ఞైః తచ్చతుర్దశ వర్ణకం॥ రసజం రసవేధేన జాయతే హేమసుందరం। తచ్చతుర్దశ వర్ణాఢ్యం సర్వకార్య కరంపరం॥" ర-ప్ర-సు — పర్వతములందుగాని, భూమి ప్రదేశములందుగని యెచ్చట త్రవ్వగా బంగారము లభించునో యయ్యది ఖనిజమని చెప్పబడును ఇట్టిది పదునాలుగు వన్నెలు గలిగియుండును తామ్రాది లోహములకు రసముతో వేధజేయగా బరిణమించునట్టిది రసేంద్రవేధ సంభవమనబడును ఇది గూడ పైదానివలెనే పదునాలుగు

చామీకరం శాతకుంభం తథాకార్తస్వరం చ తత్ ।
జాంబూనదం జాతరూపం మహారజత మిత్య ॥ ఆ-ప్ర

స్వర్ణము, సువర్ణము, కనకము, హిరణ్యము, హేమ, హాటకము, తపనీయము, కలధౌతము, గాంగేయము భర్మ, కాంచనము, చామీకరము, శాతకుంభము, కార్తస్వరము, జాంబూనదము, జాతరూపము, మహారజతము అనునవి సువర్ణ నామములు

వన్నెలు గలిగి సర్వకార్యముల కుపయోగకారిగనుండును

(2) సదసత్స్వర్ణలక్షణము — "దాహే రక్తం సితం ఛేదే నికషే కుంకుమప్రభం। తార శుల్బోజ్ఝితంస్నిగ్ధం కోమలం గురు హేమసత్॥ యచ్ఛ్వేతం కరినం రూక్షం వివర్ణం సమలందళం। దాహే ఛేదే సితం శ్వేతం కషే త్యాజ్యం లఘుస్ఫుటం॥" ఆ-ప్ర — నిప్పులయందు గాల్చినప్పు డెఱ్ఱని వర్ణమును, తెగగొట్టినప్పుడు తెల్లనివర్ణమును, ఒరుపుడు రాతిపై నరుగదీసినప్పుడు కుంకుమముతో సమానమైన వర్ణమును గలిగి, వెండి రాగి వీటియొక్క సంబంధము లేక స్నిగ్ధముగను, కోమలముగను, బరువుగను నుండునట్టి స్వర్ణము స్వచ్ఛమైనదిగా గుర్తించవలెను తెల్లగను కరిన ముగను రూక్షముగను, వివర్ణముగను, మలముతో గూడినదిగను, దళములుగ విడిపోవునదిగను తేలికగను పగిలిపోవునదిగను నుండి, కాల్చినప్పుడును, తెగగొట్టినప్పుడును, ఒరుపుడు రాతిపై నరుగదీసినప్పుడును తెల్లనివర్ణముగలిగి యుండునట్టి స్వర్ణము అగ్రాహ్యమైనదిగా దెలియవలెను

(3) స్వర్ణమునకు వర్ణోత్కర్షవిధానము — వల్మీక

సువర్ణ శోధన విధానము *

శ్లో॥ సువర్ణ ముత్తమం వహ్నౌ విద్రుతం నిక్షిపేత్త్రిశః।
కాంచనారరసే శుద్ధం కాంచనం జాయతే భృశం॥
ఆ-ప్ర

మృత్తికా ధూమం గైరికం చేష్టికా పటు। ఇత్యేతాః మృత్తికాః పంచ జంబీరై రరనాళకైః॥ పిష్ట్వా కంటక వేధ్యాని స్వర్ణపత్రాణి లేపయేత్। పుటేత్ పృథు హాసంత్యాంతు వర్ద్వాతే వింశదుత్పలైః॥ అధికై ర్వాఽధికే హే మ్నియావద్వర్ణో వివర్ధతే''॥ ఆ-ప్ర —పుట్టమన్ను కరి దూపము, కావిరాయి, ఇటుకరాయిపొడి, ఉప్పు ఈ యైదును పంచమృత్తిక లనబడును ఈ మృత్తికలను ఖల్వమునందు చూర్ణించి యందు జంబీరస్వరసమును కాంజికమును బోసి చక్కగా నూరి యీ పిష్టముతో మిగుల పలుచగా జేయ బడిన బంగారు రేకులకు బూసి యారించవలెను ఎమ్మట నొక పెద్ద కుంపటిని నివాతప్రదేశమున గ్రహించి యాకతో గూడిన యిరువది పిడకల ముక్కలను నింపి వాటిమధ్య నా బంగారు రేకుల నుంచి యగ్నిని రగుల్పవలెను బంగా రమురొక్క పరిమితి హెచ్చుగానున్నచో పిడకల సంఖ్య గూడ హెచ్చింపవచ్చును స్వాంగశీతలమున దీసి చూచి నచో స్వర్ణమునొక్క వర్ణమధికమై యుండును

* స్వచ్ఛమైన స్వర్ణమునకు శోధన మనావశ్యకము ''మూషాద్ది యోగేన యదామిశ్రం స్వర్ణం హిజాయతే।

ఉత్తమమగు సువర్ణమును మూషయందుంచి కొలిమియందు కరగించి మూడుమారులు కాంచనారపట్టయొక్క స్వరసమున ఆవాపము చేసిన యయ్యది పరిశుద్ధమగును

స్వర్ణభస్మ విధానము *

శ్లో॥ శుద్ధసూత సమం స్వర్ణం ఖల్వే కృత్వాతుగోళకం।
ఊర్ధ్వాధో గంధకం దత్వా సర్వతుల్యం నిరుధ్యచ॥

హేమకార్యం నచేత్తేన తదా శోధ్యం భిషగ్వరైః॥ నతు శుద్ధస్య హేమ్నశ్చ శోధనం కారయేద్భిషక్। అన్యేషామేవలోహానాం శోధనం కారయేద్భిషక్''॥ ర-ప్ర-సు — బంగారము - వెండి మున్నగు లోహములతో మిశ్రమమై యుత్పన్నమైనట్టిది స్వర్ణకార్యము జేయనేరదు గాన యట్టిదానికే శోధనకర్మ యవసరమైయుండును కాని, స్వచ్ఛమైన బంగారమున కెప్పుడును శోధనముజేయుట కావశ్యకతలేదు అయితే యితర లోహములు స్వచ్ఛముగానున్నను వాటికి అవశ్యముగ శోధనముజేసియే తీరవలెను

* (1) లోహములకు పారదసంయోగమున భస్మచేయుటవలన నేర్పడు ఉత్కృష్టత—''రసీభవంతి లోహాని మృతాని సురవందితే। వినిఘ్నంతి జరావ్యాధీన్ రసయుక్తాని కింపునః॥ లోహానాం మారణం శ్రేష్ఠం సర్వేషాం రసభస్మనా। మూలీభిర్మధ్యమం ప్రాహుః కనిష్ఠంగధకాదిభిః। అరిలోహేన లోహస్య మారణం దుర్గుణప్రదం ''॥ ఆ-ప్ర — లోహములన్నియు యథావతుగ మారితములైనప్పుడు రస

త్రింశద్వనోపలైర్దేయాః పుటాస్స్యేవం చతుర్దశ।
నిరుత్థం హేమభస్మస్యా ద్గంధో దేయః పునః పునః॥

ముతో తుల్యములగును అనగా పాదరసమునకు శరీర ధారణయం దెట్టి శక్తి కలదో ఇవికూడ సంతతి శక్తి వంతములగునని భావము కావుననే జరావ్యాధులను బోగొట్ట సమర్థములగుచున్నవి ఇట్టి శక్తివంతములైన ధాతువులు రసమిశ్రితములైనప్పుడు ఎంత శక్తివంతము లగునో వేరుగ జెప్పవలెనా? కావున లోహముల కుత్తమ శక్తి కలిగింపవలెనన్నచో వాటిని రసమిశ్రితములుగనే మారితములు గావింపవలెను ఇదియే శ్రేష్ఠమగు లోహ మారణవిధానము మూలికలతో జేయబడు లోహమారణ విధానము మధ్యమముగా నెంచబడును ఇక గంధకము తాళకము మున్నగువానితో జేయబడు లోహమారణవిధానము అధమముగా జెప్పబడును నాగవంగాది శత్రులోహ సమ్మిశ్రణమున జేయు లోహమారణవిధానము దుర్గుణప్రద మగును మరియు "లోహం సూతయుతం దోషాం స్త్యజే త్సూతశ్చ లోహయుక్। అతః స్వర్ణాది లోహాని వినాసూతం నమారయేత్ "॥ ర-సం-శ — లోహములను పాదరసముతో జేర్చి మారణము గావించినచో లోహములందలి దోషము లన్నియు నశించును ఇటులనే పాదరసమును లోహములతో జేర్చి మారణము గావించినచో పాదరసమునందలి దోషము లన్నియు నశించును కావున స్వర్ణాదిలోహములకు రస సమ్మిశ్రణము లేకుండ వానిని మారితములు గావింప

అ ప్రాణు క్తమపి జ్ఞేయం గోళకీ కరణే బుధైః।
జంబీరద్రవదానం తు సర్వత్రైవం వినిశ్చయః॥ ఆ-ప్ర

గూడదు అనగా సూతసమ్మిశ్రితములై మారితములైన స్వర్ణాదిలోహభస్మలు నిర్దుష్టములైనవి యని యెరుంగవలెను మరియు "చపలేన వినాలోహం యః కరోతి పుమానిహ। ఉదరే తస్య కిట్టాని జాయంతే నాత్రసంశయః॥ రసేన వినా లోహం సరసం చాభ్రకం వినా। ఏకత్వేన శరీరస్య వేధో భవతి దేహినః ॥ పా-సం —రససంయోగము లేకయే లోహములకు మారణముజేసి సేవించినచో నందువలన శరీరములో కిట్టములు (లోహకిట్టము లు) ఉత్పన్నము లగును అందుచే రసమిశ్రితములుగనే వాటికి భస్మలను గావింపవలెను మరియు, లోహములను రసమిశ్రితములుగ మారితములు గావింపకున్నను, ముందుగా నభ్రకమును రసములో జారితముజేయక యట్టి రసమును మారితము గావించినను అట్టివానిని (లోహభస్మములను, రసభస్మను) సేవించినప్పుడు అయ్యవి శారీరక ధాతువులందు లీనములు గాక అనగా ధాత్వైక్యతను బొందకయుండును

(2) స్వర్ణాదిలోహములకు వేయు పుటములందు నియమము—"స్వర్ణరూప్యవధే జ్ఞేయం పుటం కుక్కుటకాదికం। తామ్రే కాష్ఠాదిజోవహ్నిః లోహేగజపుటానిచ"॥ ఆ-ప్ర —బంగారు వెండి మున్నగు మృదులోహములను మారణము జేయునప్పుడు కుక్కుటపుటము లావకపుటము మున్నగు లఘుపుటములతో పాకము జేయవలెను (కుక్కుటపుటము—

శుద్ధిజేసి యడల పాదరసమును పలుచని బంగారు రేకులను సమ భాగములుగా గ్రహించి ఖల్వమునందుంచి బంగారమంతయు రసము

“పుటం భూమి తలే యత్ర ద్వితస్తి ద్వితయోచ్ఛ్రియం। తావచ్చ తలవిస్తీర్ణం తత్స్యాత్ కుక్కుటకం పుటం”॥ ర-ర-స — రెండుజానలు ఆయామవిస్తీర్ణములుగల భూమిపై రెండుజానల యెత్తువరకు పేర్చిన పిడకలయొక్క మధ్య నౌషధద్రవ్యముంచి పుటము చేసినచో నయ్యది కుక్కుటపుట మనబడును లావకపుటము—“ఊర్ధ్వం షోడశికామాత్రే స్తుషైర్గోవరైః పుటం। యత్ర తల్లావకాఖ్యం స్యాత్సుమృదు ద్రవ్యసాధనే”॥ ర-ర-స —భూమిపై పదునారు పిడకల నూకతో గలిసి పేర్చి వాటిమధ్య నౌషధ ద్రవ్యమునుంచి పుటము వేసినచో నయ్యది లావకపుటమన బడును ఇవి రెండును మృదుద్రవ్యములను సాధించుట కను వుగనుండును) ఈ క్రమమునకు మారణము జేయునప్పుడు శాస్త్రముల నభిప్రాయముపయోగించవలెను అనగా దీనికి పుటపాకము లేదా భవము ఇనుము మున్నగు కఠినలోహ ములను మారణము జేయునపుడు గజపుటముతో పాకము చేయవలెను

(౩) సిద్ధానుభూతి సంప్రదాయమున స్వర్ణభస్మ విధా నము—ఒక తులము పరిమితిగల స్వచ్ఛమైన స్వర్ణపత్రము లను గ్రహించి రెండుతులములపరిమితిగల రసకర్పూర ముతో జేర్చి ఖల్వమునందు మృదుచూర్ణమగువరకును నూరవలెను స్వర్ణము కర్పూరముతో గలిసి కొంతకాలము నూరగా మెత్తని చూర్ణమగును అప్పుడు కొంచెము

నందు శీనముగువరకు మెల్లగా మర్దించవలెను పిమ్మట నందు కొంచెము కొంచెముగా జంబీరస్వరసమును జేర్చుచు జాగ్రత్తగా మూడుదినములు

కొంచెముగా ముళ్లతోటకూర యొక్క సమూల స్వరసమును బోయుచు మూడుదినములు జక్కగా మర్దించి యొక చక్రిక జేసి బాగుగా నెండించవలెను పిమ్మట దీనినొక శరావమున నుంచి యూర్ధ్వాధోభాగములందు ద్విగుణముగా శుద్ధగంధకచూర్ణముతో గప్పి పైని రెండవశరావము నుంచి సంధిబంధనము జేసి యెండించవలెను అటుపిమ్మట నీ శరావసంపుటమును పదునైదు పిడకల మధ్యనుంచి పుటము వేయవలెను స్వాంగశీతలమున నా చక్రిక నందుండి దీసి దీనికి సమముగ రసకర్పూరమును జేర్చి ముళ్లతోటకూరయొక్క సమూల స్వరసముతో మూడుదినములు మర్దించి చక్రిక జేసి యెండించవలెను పిమ్మట రెండు తులముల శుద్ధగంధకచూర్ణము నూర్ధ్వాధోభాగములందు గప్పి శరావసంపుటమునందు బంధించి తిరిగి పదునైదు పిడకల మధ్యనుంచి పుటము వేయవలెను ఈ విధముగ పదిరెండు పుటములు వేసిన పిమ్మట మరియొక పుటము పైవిధముగనే యేబది పిడకలతో వేయవలెను పిమ్మట రెండు లేక మూడు పుటములు రసకర్పూరమును గంధకమును జేర్చక కేవలము ముళ్లతోటకూర రసముతో నూరి నూరు లేక నూటయేబది పిడకలతో వేయవలెను అప్పటికి చంద్రికాదులు నశించి నిర్దుష్టమైన భస్మలక్షణములు గలిగి లేత గులాబీపువ్వు వర్ణముగల స్వర్ణభస్మ సిద్ధమగును

మర్దించి, చక్రికగా జేసి గాఢాతపమున నెండించవలెను. ఒక చిన్న శరావసంపుటమును గ్రహించి యందొక దానియందు స్వర్ణపారదముల పరిమితికి సమానముగ గ్రహింపబడిన శుద్ధగంధకములో సగభాగము పరచి దానిపై యీ చక్రికనుంచి తిరిగి దానిపై రెండవ సగము గంధకమును పరచి, రెండవ శరావతో కప్పి దృఢముగా వాటిసంధిని మృల్లేపిత వస్త్రఖండముచే బంధించవలెను. ఇది బాగుగా నెండినపిమ్మట నీ సంపుటమును ముప్పది పిడకలమధ్య నుంచి పుటము వేయవలెను. స్వాంగశీతలమున నందుండి యీ చక్రికను గ్రహించి పై విధముగనే జేయవలెను. అనగా స్వర్ణమునకు సమముగ రసమును జేర్చి నూరుచు చక్రికకు సమపరిమితిని శుద్ధగంధకముచే నూర్ధ్వాధోభాగముల దానిని కప్పుచు పుటము వేయవలెను. ఇటుల పదునాలుగు పుటములు జేసిన స్వర్ణము నిరుత్థమైన భస్మమగును.

సువర్ణభస్మ గుణములు *

శ్లో॥ సువర్ణం శీతలం వృష్యం బల్యంగురు రసాయనం।
స్వాదుతిక్తంచ తువరం పాకేచ స్వాదు పిచ్ఛిలం॥

---

* (1) స్వర్ణమునకు పక్వాపక్వ భేదముచే గలుగు గుణభేదము — "అపక్వమేవ సంశుద్ధం పక్వంతత్తు రసాయనం॥" ఆ-ప్ర — పైని చెప్పబడిన గుణములన్నియు కేవలము శుద్ధమైన స్వర్ణమునకే యుండుననియు, పక్వమైన యనగా యథావతుగ మారితమైన స్వర్ణభస్మ రసాయనము గుననియు శ్రీమాధవాచార్యుడు దెలిపియున్నాడు మరియు, కేవలము స్వర్ణమునకు మాత్రమే యపక్వస్థితి యందు వ్యాధిహారణశక్తి యుంకుటయేగాకుండ తామ్రము

పవిత్రం బృంహణం నేత్ర్యం మేధాస్మృతిమతి ప్రదం।
హృద్యమాయుష్కరం కాంతి వాగ్విశుద్ధి స్థిరత్వకృత్ ॥
విషద్వయ క్షయోన్మాద త్రిదోష జ్వరశోక జిత్ ॥

ఆ—ప్ర

నకుగూడ నట్టిస్థితిలో నట్టిశక్తి యుండునట్లు రసపద్ధతికారు డగు శ్రీ బిందుపండితుడుగూడ దెలియున్నాడు "పక్వం హేమరసాయనం విదుర థాపక్వం తు సద్యో విషప్రధ్వంసి తుయిబృంహణం వమిహరం వర్ణ్యం జ్వరిభ్యో హితం। రూప్యాద్యేషు విమృశ్యవాదిభిరుపక్షిప్తోఽస్య పక్వే గుణా స్తామ్రంచాప విషార్తి వ్యాన్నిగదితం వైద్యై రపక్వం ధ్రువం॥' ర-ప — దీనినిబట్టి స్వర్ణము తామ్రము సంశుద్ధములై నంతమాత్రాన వ్యాధులందు ప్రయోగింప నర్హాము లగుననియు, మారితములైనప్పు డవి రసాయనార్థమై ప్రయోగింపదగినవనియు దెలియగలదు కాని తామ్రము వాంతిభ్రాంత్యాదికరమగుటచే నపక్వస్థితిలో నయ్యది వాంతికరమే యగును గాని వ్యాధిహరము గానేరదని తెలియవలెను మరియు, నపక్వములగు స్వర్ణతామ్రముల ప్రయోగవిధానము వాగ్భటముగ "విషశిరాయ దద్యాచ్చ శుద్ధాంమూర్ధ్వమథస్థా। ఎాక్ష్మం త మ్రరజః కాలే సక్షౌద్రం హృద్విశోధనం॥ శుద్ధే హృది తతః శాణం హేమచూర్ణస్య దాపయేత్। న సజ్జతే హేమపాంగే పద్మపత్రేఽంబువద్విషం॥ అని తెలుపబడినది అనగా—విషభక్షున కూర్ధ్వాధశ్శోధనము జేసి శుద్ధతామ్రముయొక్క సూక్ష్మచూర్ణమును పరి

బంగారము మధురరసమును, తిక్తకషాయానురసములను, గురు పిచ్ఛిల గుణములను, శీతవీర్యమును, మధురవిపాకమును గలిగియుండును వెంటనే శుక్రమును గలిగించును రసాయనము పవిత్రము బృంహ

విధిననుసరించి తేనెతోఁగలిపి యిచ్చిన యయ్యది హృదయ శోధకమగును ఎప్పుట నొక శాణప్రమాణము శుద్ధ స్వర్ణ చూర్ణమును తేనెతోఁగలిపి యొసంగినచో విషమువల్ల నెన్నటికిని యెట్టివికారమును గలుగనేరదు మరియు, నితర వ్యాధులందుగూడ నపక్వ స్వర్ణప్రయోగవిధాన మిట్లు తంత్రాంతరమున జెప్పబడినది "అపక్వం హేమసంఘృష్టం శిలాయాంజలయోగతః। ద్రవరూపంతు తత్పేయం మధునా గుణదాయకం॥" అని అనగా—శుద్ధస్వర్ణమును పరిశుద్ధ మగు శిలపై జలసంయోగమున నరుగదీసి యందు తేనె గలిపి సేవించిన యితరవ్యాధులు శమించును ఇందు రూపాద్యధిధాతువుల కపక్వస్థితిలో ప్రయోగార్హత శాస్త్ర కారులచే నంగీకరింపబడలేదు దీని వివరము రజతప్రసంగ మున దెలుపబడును

(2) అసమ్యగ్మారిత స్వర్ణభస్మచే గలుగు వికార ములు—"అసమ్యగ్మారితం స్వర్ణం బలం వీర్యం చ నాశ యేత్। కరోతి రోగాన్ మృత్యుంచ తద్ధన్యాద్యత్నతః తతః॥" అ-ప్ర—బంగారును యథోక్తవిధి ననుసరించి మారితము గావింపక యుపయోగించినచో నయ్యది బల మును వీర్యమును నశింపజేయుచు అనేకవిధములగు వ్యాధులను బుట్టించి తద్వారా మరణమును గలిగించును

ణము నేత్రములకు హితమైనది మేధాశక్తిని స్మరణశక్తిని బుద్ధిశక్తిని వృద్ధిజేయును హృదయమునకు హితమైనది ఆయుస్సును వృద్ధిజేయును కాంతిని గలిగించును వాక్శుద్ధి నొసంగును ధాతుస్థైర్యము గలిగించును ద్వివిధములగు విషవికారములను, రాజయక్ష్మను, ఉన్మాదమును సన్నిపాతజ్వరమును, శోకమును పోగొట్టును

కావున వైద్యుడు గుర్తెరిగి యట్టి వికారములను వెంటనే శమింపజేయుటకు ప్రయత్నింపవలెను

(3) స్వర్ణాదిలోహ ములకు మాత్రాపరిమితి—"యావ వృద్ధ్యా ప్రయోక్తవ్యం హేమగుంజాష్టకం రవి। తారం తద్ద్విగుణం, లోహమన్యత్తు త్రిగుణాధికం॥ గుంజామేకాం సమారభ్య యావత్స్యుర్నవ రక్తికాః। తావల్లోహం సమశ్నీయా ద్యథాదోష బలం నరః॥" ఆ-ప్ర—స్వర్ణభస్మ మొక యవ మొదలుకొని యెనిమిది గుంజల పర్యంతము ప్రయోగించవలెను తామ్రభస్మను, రజతభస్మను, పైదానికి ద్విగుణముగా ప్రయోగించవలెను ఇతరలోహములను స్వర్ణపరిమితికి త్రిగుణముగా ప్రయోగించవలెను లేక యాయా దోషబలము ననుసరించి యొక గుంజా పరిమితి నారంభించి లోహభస్మను తొమ్మిది రక్తికలవరకు ప్రయోగింపవచ్చును

(4) స్వర్ణమున కనుపానభేదముచే గలుగు గుణభేదము—"శుద్ధ్యామలక చూర్ణంతు సువర్ణం చేతిత త్ర్యయం। ప్రాశ్యారిష్ట గృహీతోఽపి ముచ్యతే ప్రాణసంకటాత్॥ మేధాకామ స్సువచయా శ్రీకామః పద్మకేసరైః। శంఖ

స్వర్ణమునకు రసాయనకల్పనము

శ్లో॥ శిలాజతు ప్రయోగైస్తు తాప్యసూతకయోస్తథా।
అన్యైశ్చ రసాయనైశ్చాపి ప్రయోగో హేమ్న ఉత్తమః॥
ఆ-ప్ర

స్వర్ణభస్మను గోమూత్రశిలాజతుతోగాని, స్వర్ణమాక్షికభస్మతోగాని, పారదభస్మతోగాని, ఇతరములైన రసాయనికభస్మలతోనైనగాని అభ్రకభస్మ వైక్రాంతభస్మ మున్నగువానితోగాని చేర్చి రసాయనార్థమై కల్పించవలెను

స్వర్ణయోగములు

(1) మహామృగాంకరసము

శ్లో॥ నిరుత్థ భస్మసౌవర్ణం ద్విగుణం భస్మసూతకం। త్రిగుణం
భస్మముక్తోత్థం శుకపుచ్ఛం చతుర్గుణం॥ మృతతాప్యం
చ పంచాంశం దద్యాదత్ర భిషక్ సుధీః। సప్తభాగం

పుష్పాన్నవరోఽర్కీచ విదార్యాచ ప్రజార్థకః॥'' ఆ-ప్ర —
ఎటువంటి వ్యాధ్యరిష్టములచే బీడింపబడువాడైనను స్వర్ణభస్మను యథోక్తప్రమాణమున ఆమలకచూర్ణముతో గలిపి తేనెతో సేవించినయెడల అట్టి వికారము వెంటనే శమించును వసచూర్ణముతో సేవించిన మేధాశక్తి వృద్ధియగును పద్మకింజల్కముల చూర్ణముతో సేవించిన లక్ష్మీసంపన్నుడగును దింతెనవేరు చూర్ణముతో సేవించిన పిన్నవయస్కుడును నేలగుమ్మిడి చూర్ణముతో సేవించిన సంతానము కలుగును

ప్రవాళంచ రసతుల్యంచ టంకణం॥ సర్వమేకత్ర
సమ్మర్ద్య త్రిదినం నింబవారిణా। తత్తతో గోళకం
కృత్వా శోషయిత్వా ఖరాతపే॥ లవణైః పాత్రమా
పూర్య తన్మధ్యే గోళకం క్షిపేత్। తన్ముఖం చ మృదా
రుద్ధ్వా పచేద్యామ చతుష్టయం॥ ఆకృష్య చూర్ణితం
శుద్ధం ప్రదేయం పూర్వభాగికం। వజ్రంచ తదభావే తు
వైక్రాంతం తత్సమాంశకం॥ మహామృగాంకః ఖలు
సిద్ధ ఏష శ్రీనందినాథ ప్రకటీకృతోఽయం। వల్లోఽస్య
సేవ్యో మరిచాజ్యయుక్తః సేవ్యోఽథవా పిప్పలికా
సమేతః॥ అత్రోపచారాః కర్తవ్యాః సర్వేతుయగదో
దితె । బల్యం ఘృతం చ భోక్తవ్యం త్యాజ్యంశూర
విరోధియత్॥ యక్ష్మాణం బహురూపిణం జ్వరగణాం
గుల్మం తథావిద్రధిం మందాగ్నిం స్వరభేదకాసమరుచిం
వాంతించ మూర్ఛాం భ్రమం। అష్టావేవ మహా
గదాన్ గదగణాన్ పాండ్వామయం శమలాం
పిత్తారిం సమనగ్రహాన్ బహువిధాన్ నన్యాంస్తథా
నాశయేత్॥ భై-ర

యథోక్తవిధానమున సిద్ధముజేయబడిన స్వర్ణభస్మ మొకభాగము, రసభస్మ రెండుభాగములు, మౌక్తికభస్మ మూడుభాగములు, శుద్ధగంధకము నాలుగుభాగములు, స్వర్ణమాక్షికభస్మ మైదుభాగములు, ప్రవాళభస్మ మారుభాగములు శోధితటంకణము రెండుభాగములు ఇట్టుల గ్రహించి వీటినన్నిటని ఖల్వమునందుంచి వేపచెక్క కషాయముతో మూడుదినములు చక్కగా మర్దించి యొక గోళమునుజేసి దానిని గాఢాతపమున నెండించవలెను ఎమ్మట నొక భాండమును లవణముచే

బూరించి దీని మధ్యభాగమున నీ గోళమునుంచి యీ భాండముఖమును శరావముచే గప్పి వీటి సంధికి మృల్లేపనము జేయవలెను. ఎమ్మట నీ భాండము నగ్నిపై నుంచి నాలుగురుఝాములు పాకము జేయవలెను. స్వాంగశీతలమున నందుండి యీ గోళమును గ్రహించి ఖల్వమునందు చూర్ణించవలెను. ఎమ్మట నందు స్వర్ణమునకు సమానముగ పరిశుద్ధమైన వజ్రభస్మమునుగాని, వైక్రాంతభస్మమునుగాని చేర్చి కలియనూగవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది మహామృగాంకరసమని వ్యవహరింపబడును. దీని నొక వల్లప్రమాణము గ్రహించి మరిచచూర్ణములో గలిపిగాని, పిప్పలిచూర్ణములో గలిపిగాని ఘృతముతో సేవించవలెను. దీనిని సేవించునప్పుడు క్షయరోగివలె బలకరమైన యాహారమును ఘృతముతో జేర్చి భుజించవలెను. సాహసమైన కార్యములను విడువవలెను. ఇయ్యది రాజయక్ష్మను, జ్వరములను గుల్మమును, విద్రధిని, అగ్నిమాంద్యమును, స్వరభేదమును, కాసను, అరుచిని, వాంతిని, మూర్ఛను, భ్రమను, మహారోగములను, పాండువును, కామిలను, ఎత్తవికారములను, మానసికవికారములను, సమస్తమైన వ్యాధులను బోగొట్టును.

(2) బృహత్కాంచనాభ్రరసము

శ్లో॥ కాంచనంరససిందూరం మౌక్తికంతాహి మభ్రకం।
విద్రుమంమ్మృతవైక్రాంతం తారంతామ్రం చ వంగకం॥
కస్తూరికా లవంగం చ జాతీకో శైలవాలుకం। ప్రత్యేకం
బిందుమాత్రం చ సర్వం మర్ద్యం ప్రయత్నతః॥ కన్యా
నీరేణ సమ్మర్ద్య కేశరాజ రసేనచ। అజాక్షీరేణ
సంభావ్యం ప్రత్యేకం దివసత్రయం॥ చతుర్గుంజాప్రమా
ణేన వటికాంకారయేద్భిషక్। అనుపానం ప్రదాతవ్యం
యథాదోషానుసారతః॥ నానారోగప్రశమనం సరోగప

ద్రవసంయుతం। క్షయం హాన్తి తథాకాసం యక్ష్మాణం
శ్వాసమేవచ॥ ప్రమేహాన్ వింశతిం చైవ దోషత్రయ
సముత్థితాన్। సర్వాన్ రోగాన్ నిహన్త్యాశు భాస్కర
స్తిమిరం యథా॥ భై - ర

స్వర్ణభస్మ, రససిందూరము, మౌక్తికభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, విద్రుమభస్మ, వైక్రాంతభస్మ రజతభస్మ తామ్రభస్మ, వంగభస్మ కస్తూరి, లవంగచూర్ణము జాజికాయచూర్ణము, జాపత్రిచూర్ణము, కూరుబుడమచూర్ణము వీటినన్నింటిని సమాంశముగ గ్రహించి యుందలి కస్తూరిని విడచి మిగిలినవాటినన్నింటిని ఖల్వమునందుంచి కలబందరసముతో మూడుదినములును, గుంటకలగరాకు రసముతో మూడుదినములును, మేకపాలతో మూడుదినములును బాగుగా మర్దించవలెను పిమ్మట నందు కస్తూరిని జేర్చి యొకదినము కలియనూరి నాలుగు గురిగింజల ప్రమాణమున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను వీటిని అనుపానభేదములతో సేవించిన సమస్తమైన వ్యాధులును శమించును విశేషముగా రాజయక్ష్మ, కాసము శ్వాసము, వింశతి మేహములు మున్నగువ్యాధులెల్ల శమించును

(3) స్వర్ణఘటిత షడ్గుణబలిజారిత మకరధ్వజ

శ్లో॥ పలమేకం సువర్ణస్య రసేంద్రస్య పలాష్టకం। రసస్య
ద్విగుణం గంధం కజ్జలీకృత్య యత్నతః॥ కుమారికా
రసైర్భావ్యం కాచపాత్రే నిధాపయేత్। వాలుయంత్రే
చ సంస్థాప్య క్రమతస్త్రిదినంపచేత్॥ స్వాంగశీతం
సమాదాయ పుష్పారుణ రజస్సమం। యవమాత్రం
ప్రదాతవ్యం అహివల్లీదళైస్సహ॥ రసస్య షడ్గుణైః

ర్గంధైః పూర్వవత్కజ్జలీకృతే। ఘృతే పాచితే సమ్యక్
మద్గుణో బలిజారితః॥ విధివత్సేవితో హ్యేష ముముర్షు
మపిజీవయేత్। ఏతదభ్యాసతశ్చైవ జరామరణనాశనం॥
అనుపానవిశేషేణ కరోతి వివిధాన్ గుణాన్। జ్వరం
త్రిదోషజం ఘోరం మందాగ్నిత్వముదరం॥
అన్యాంశ్చ వివిధాన్ రోగాన్ నాశయేన్నాత్ర సంశయః।
కరోత్యగ్నిం బలం పుంసాం వలీపలితనాశనః॥
మేధాయుః కాంతిజననః కామోద్దీపనకృన్నృణాం।
భస్మజ్యోతిర్యథా భాతి కాచే నీరదికే శుభే॥ త
థానుపానభేదేన క్రియా నానా కరోత్యదః॥ వై-ర

బంగారు రేకులు ఒకపలము, ద్రావకము ఎనిమిది పలములు, శుద్ధ
గంధకము పదునారు పలములు ఇవి గ్రహించి వీనిలో తొలుత
బంగారు రేకులను పాదరసమును ఖల్వమునందుంచి బంగారము రసములో
కలిసిపోవునంతవరకు మెల్లగా మర్దించవలెను. పిమ్మట పదునారు
పలముల గంధకము నందు చేర్చి కజ్జలివలె వరకు నూరవలెను. అటు
పిమ్మట కలబందరసమును బోసి మూడుదినములు చక్కగా నూరి,
గోళముగా చేసి ఎండించి తిరిగి నూరి కాచకూపికయందు
నింపి, దీనిని వాలుకాయంత్రమునందమర్చవలెను. పిమ్మట నీ యంత్రమును
అగ్నిపై నుంచి మూడుదినములు క్రమాగ్నులతో పాకముచేయవలెను
(దీని పాకవిధానమంతయు రసప్రకరణమునందు తెలిపిన రససింధూర పాక
విధానము ననుసరించి చేయుచుండునని యిట తెలియవలెను) స్వాంగ
శీతలమగునంత వరకు ఉంచి కంఠమునందు లగ్నమైన సింధూరమును,
కూపికాగర్భమున నిలిచియుండు స్వర్ణమును గ్రహించి దీనిని ఖల్వ
మునందు మెత్తగా కలియునట్లు నూరి పిమ్మట పదునారు పలముల
గంధకము నందుచేర్చి బాగుగా కలియనూరి తిరిగి కలబందరసమున

మూడుదినములు మర్దించి యెండించవలెను ఎమ్మట దానిని చూర్ణముగా నూరి పైవిధముగనే పాకముజేయవలెను స్వాంగశీతలమైన నందలి యౌషధమును పైవిధముగనే గ్రహించి దీనితో మిగిలిన రెండుభాగ ములు గంధకమును జేర్చి పైవిధముగనే మర్దనపాకముల గావించి యందలి యౌషధ ద్రవ్యమును గ్రహింపవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది స్వర్ణఘుటిత షడ్గుణబలిజారిత మకరధ్వజమని వ్యవహరించబడును ఈ యౌషధమును ఒక యవ పరిమితిని తమలపాకుల రసముతో సేవిం చినయెడల మరణసన్నద్ధునిగూడా తిరిగి జీవింపజేయును మరియు, నవ పానవిశేషములలో సేవించినయెడల రసాయనమగును ఆ నేకవ్యాధుల అను బోగొట్టును అందు, త్రిదోషజ జ్వరము, అగ్నిమాంద్యము, అరుచి మున్నగువానిని బోగొట్టును జఠరాగ్ని వృద్ధిబొందును బలము వృద్ధి యగును వలీపలితములు నశించును మేధాశక్తి, ఆయువు, కాంతియు వృద్ధియగును కామోద్దీపనమగును ఈ మున్నగు గుణవిశేషములన్నియు నీ యౌషధసేవచే నిశ్చయముగ గలుగును

(4) వసంతకుసుమాకరము

శ్లో॥ పృథగ్ద్వౌ హాటకం చంద్రం త్రయో వంగాహి కాంతజం।
చత్వారః సూతమభ్రంచ ప్రవాళం మౌక్తికం తథా॥
భావనాగవ్యదుగ్ధేక్షు వాసా శ్రీ ద్విజలైర్నిశా। మోచా
కందరసైస్సప్త క్రమాద్భావ్యం పృథక్ పృథక్॥
శతపత్రరసేనైవ మాలత్యాః కుసుమైస్తథా। పశ్చా
న్మృగమదైర్భావ్యః సుసిద్ధో రసరాడ్భవేత్॥ కుసుమా
కరవిఖ్యాతో వసంతపదపూర్వకః। వల్లద్వయమితః
సేవ్యః సితాజ్య మధుసంయుతః॥ వలీపలితహృన్మేధ్యః
కామదః సుఖదః సదా। మేహఘ్నః పుష్టిదః శ్రేష్ఠః

పరంవృష్యో రసాయనం॥ ఆయుర్వృద్ధికరం పుంసాం
ప్రజాజననముత్తమం। క్షయకాస తృషోన్మాద శ్వాస
రక్త విషార్తిజిత్॥ సితాచందన సంయుక్తం అమ్ల
పిత్తాదిరోగజిత్। శుక్లసాం ద్యామయాన్ శూలాన్
మూత్రాఘాతా శ్మరీంహరేత్॥ యోగవాహీ త్విదం
సేవ్యం కాంతి శ్రీబలవర్ధనం। సుసాత్మ్య మిష్టభోజీచ
రమనే త్ప్రిమదాశతం॥ మదనం మదయాన్ మద
ముజ్జ్వలయాన్ ప్రమదానివహానతివిహ్వలయాన్।సురతై
సుఖదైర్గతివిచ్యవనైః భవసార జుషామయ మేవ
సుహృత్॥　యో-ర

స్వర్ణభస్మ రెండుభాగములు, రజతభస్మ రెండుభాగములు, వంగ
భస్మ మూడుభాగములు, నాగభస్మ మూడుభాగములు కాంతలోహ
భస్మ మూడుభాగములు, రసభస్మ నాలుగుభాగములు అభ్రకభస్మ
నాలుగుభాగములు, విద్రుమభస్మ నాలుగుభాగములు, మౌక్తికభస్మ
నాలుగుభాగములు ఇటుల గ్రహించి ఖల్వమునందుంచి ఆవుపాలతో
నేడుదినములును, చెరకురసముతో నేడుదినములును, అడ్డసరము యొక్క
సమూల స్వరసముతో నేడుదినములును చందనకషాయముతో నేడు
దినములును, రక్తచందనకషాయముతో నేడుదినములును కురువేరు
స్వరసముతో నేడుదినములును పసపు స్వరసముతో నేడుదినములును
అరటిదుంప రసముతో నేడుదినములును, తామరపువ్వుల రసముతో
నేడుదినములును, మాలతీపువ్వుల రసముతో నేడుదినములును జక్కగా
భావనచేయవలెను ఎమ్మట స్వర్ణమునకు సమముగ కస్తూరి నందుచేర్చి
యొకదినము జక్కగా కలియనూరవలెను ఇటుల సిద్ధముచేయబడినట్టి
యౌషధరాజము వసంతకుసుమాకరమని వ్యవహరింపబడును దీనిని
రెండు వల్లముల పరిమితిని తేనె చక్కెర నెయ్యి వీటితో గలిపి సేవిం

చినరొండల వలీపలితములు నశించును మేధాశక్తి వృద్ధియగును కామో ద్దీపనమగును శరీరమునకు పుష్టి ఏర్పడును వెండి నే శుక్రమును గలి గించును రసాయనము ఆయువును వృద్ధిజేయును ...ంతానకు గలి గించును ప్రమేహములు, క్షయను, కాసను, తృష్ణను ఉన్మాదమును, శ్వాసను రక్తదోషమును, విషమును బోగొట్టును మంచిగంధపు చూర్ణము చక్కెర నీరితో సేవించినయెడల అమ్లపిత్తము శుక్ర మేహము పాండువు, శూల నగ్రాతాఘాతము, అశ్మరి యివి నశించును ఈ యౌషధము యోగవాహియగును అనగా నే యనుపానములో జేర్చి సేవించినను అట్టి యనపానగుణములో జేరి తదనుకూలముగ వ్యాధిహార ములగు మరియు, నిది కాంతిని, ఐశ్వర్యమును, బలమును వృద్ధిజేయును సాత్వికమై యిష్టమగు నాహారమును భుజించుచు దీనిని సేవించుచుండి నచో మిక్కిలి కామోద్దీపనముగలిగి స్త్రీలను యథేచ్ఛగ ననుభవింప సమర్థుడగును

(5) మహాలక్ష్మీవిలాస రసము

శ్లో॥ స్వర్ణం తారం చ తామ్రం చ కాంతంలోహం చ కిట్టకం॥
అభ్రకం వంగనాగౌ చ మౌక్తికం విద్రుమం తథా॥
క్రమవృద్ధానిమానీ సర్వతుల్యం పారదభస్మ చ।
గృహీత్వానిక్షిపేత్ ఖల్వే జాతిపత్ర రసేనతు॥ కేశు
త్రయ రసేనాప త్రిఫలాయా రసేనచ। చాతుర్జాతకషా
యేణ భావయే త్త్రిదినం పునః। కుంకుమస్య రసే నాథ
దర్పేణ చ విమర్దయేత్। మాషమాత్రాం వటీం
కృత్వా ఖాదేత్ యక్ష్మగదాదిషు॥ మహాలక్ష్మీ విలా
సోఽయం రసో రోగేషు పూజితః। క్షయం క్షయ
కృశం పాండుం మూర్ఛాం శ్వాసం చ కామిలాం॥

కాసం తథా జ్వరం గుల్మం శూలారోచకమాం
ద్యకం। ప్రమేహం కుష్ఠమర్శాంసి నాశయేచ్చ భగం
దరం॥ వీర్యవృద్ధిం ధాతుపుష్టిం కరోత్యోజో వివర్ధక ॥

ర-యో-ర

స్వర్ణభస్మ మొకభాగము, రజితభస్మ రెండుభాగములు, తామ్రభస్మ మూడుభాగములు కాంతిలోహభస్మ నాలుగుభాగములు, లోహభస్మ యైదుభాగములు, మండూరభస్మ యారుభాగములు అభ్రకభస్మ యేడుభాగములు, వంగభస్మ యెనిమిదిభాగములు, నాగభస్మ తొమ్మిదిభాగములు ముత్యపుభస్మ పదిభాగములు, పవడపుభస్మ పదకొండుభాగములు. యథోక్తవిధానమున పాకముజేయబడిన రససిందూరము అరువదిమూరుభాగములు ఇటుల గ్రహించి, యన్నింటిని ఖల్వమునందుంచి జాపత్రి కషాయముతోను, త్రికటుకముల కషాయముతోను, త్రిఫలా కషాయముతోను వాతుర్జాతక కషాయముతోను ప్రత్యేకముగ మూడు మూడు దినములు చొప్పున మర్దించవలెను ఎమ్మట కుంకుమపువ్వు రసముతో నొకదినము మర్దించి యందు కస్తూరినిజేర్చి పై కషాయములతోనే మరిదొకదినము మర్దించి మాషప్రమాణమున మాత్రలుజేసి సేవించవలెను ఇటుల జేయబడినట్టది మహాలక్ష్మీవిలాసరసము (లేక) క్రమవృద్ధ మహాలక్ష్మీవిలాసరసము అని వ్యవహరింపబడును ఇది రాజయక్ష్మ,క్షయముచే గలిగిన కార్శ్యము, పాండువు, మూర్ఛ, శ్వాసము, కాసము కామిల, జ్వరము, గుల్మము శూల, అరుచి, అగ్నిమాంద్యము, ప్రమేహము కుష్ఠము, అర్శస్సు, భగందరము మున్నగువ్యాధులను శమింపజేయును వీర్యవృద్ధిని జేయును ధాతువులను బోషించును ఓజస్సును వృద్ధిపరచును

(6) సువర్ణసూర్యావర్తిరసము

శ్లో॥ ఏకభాగం సువర్ణం చ మృగనాభితదర్ధకం। టంకణం
త్రీణి భాగాని హేమాభం త్రీణి భాగకం॥ లవంగం చ
చతుర్భాగం నాగరం పంచభాగకం। కార్పాసబీజ
చూర్ణం చ పంచభాగం తథైవచ॥ ఏలాచూర్ణంతు
షడ్భాగం గుడూచీ సత్వసప్తకం। దరదం సప్తభాగం చ
సర్వం ఖల్వే వినిక్షిపేత్॥ లవంగాది కషాయేణ ఆర్ద్రి
కస్య రసేనహి। మర్దయేత్సప్త వారాణి మాషమాత్రా
వటీకృతా॥ యోజయేదనుపానేన పిత్తరోగోపశాన్తయే।
సూర్యావర్తి రసోనామ అశ్వినీదేవ నిర్మితః॥

ర-యో-ర

స్వర్ణభస్మ మొకభాగము, కస్తూరి యర్ధభాగము, శుద్ధిజేసిన వెలిగారము మూడుభాగములు, నాగకేసర చూర్ణము మూడుభాగములు, లవంగచూర్ణము నాలుగుభాగములు, శుంఠిచూర్ణ మైదుభాగములు, వేయించిన ప్రత్తిగింజలచూర్ణ మైదుభాగములు, ఏలకులచూర్ణ మారుభాగములు, తిప్పసత్తేడుభాగములు, శుద్ధిజేయబడిన యింగిలీక మేడుభాగములు ఇటుల గ్రహించి, ఖల్వమునందుంచి లవంగాది కషాయములతో నేడుదినములును అల్లపురసముతో నేడుదినములును చక్కగా మర్దించి మినుపగింజంత మాత్రలు జేయవలెను ఇయ్యది సువర్ణసూర్యావర్తి రసమని వ్యవహరింపబడును అనుపానవిశేషములతో దీనిని సేవించినయెడల ఛర్ది, భ్రమ, మూర్ఛ, ఆస్యపాకము, పాండువు, కామిల, పిత్త ప్రదోగము మున్నగు సమస్త పిత్తజ వ్యాధులును శమించును

రజతము

రజతనామములు *

శ్లో॥ రూప్యం తు రజతం తారం చంద్రకాంతి సితప్రభం॥
భా-ప్ర

---

* (1) రజతభేదములు—"రూప్యం త్రిధా స్యాత్సహజం కృత్రిమం ఖనిసంభవం। కైలాసాద్రి స్థితం యద్ధి సహజం రజతం హి తత్॥ రసేంద్రవేధ సంజాతం సంప్రోక్తం కృత్రిమం చ తత్। హిమాచలాది భూమౌ చ జాయతే ఖనిజం చ తత్॥" ఆ-ప్ర —వెండి సహజము కృత్రిమము ఖనిసంభవము అని మూడువిధములుగ నుండును అందు కైలాసాదిపర్వతములందుండునది సహజమనియు పాదరసముచే వేధసంస్కారము జేయబడిన వంగమునుండి యేర్పడినట్టిది కృత్రిమమనియు, హిమవత్పర్వతాదులందు లభ్యమైనట్టిది ఖనిజమనియు దెలియవలెను

(2) సదసద్రజత లక్షణము—"గురుస్నిగ్ధం మృదు శ్వేతం దాహ చ్ఛేద ఘనక్షమం। వర్ణాఢ్యం చంద్రవత్స్వచ్ఛం రూప్యం నవగుణం శుభం॥ కృత్రిమం కఠినం రూక్షం రక్తం పీతం దళం లఘు॥" ఆ-ప్ర —బరువుగ నుండునట్టియు నిగనిగలాడుచుండునట్టియు, మృదువుగ నుండునట్టియు తెల్లగ నుండునట్టియు, నిప్పులో గాల్చినప్పుడును తెగగొట్టినప్పుడును సాగగొట్టినప్పుడును ఎట్టి వికారములను బొందక సహించునట్టిదియు, దాహాదిక్రియలచే వర్ణాధిక్యత గలిగి

రూప్యము రజతము తారము చంద్రకాంతి, సితప్రభ యనున వి రజతనామములు

రజతశోధనవిధానము *

శ్లో॥ సువర్ణరూప్య తామ్రాయః పత్రాణ్యగ్నౌ ప్రతాపయేత్। కృత్వా కంటక వేధీని దృష్ట్వా వహ్నౌ సమానిచ॥

నట్టియు, చంద్రునివలె నిర్మలమైనట్టిదియు యోగ్యమైన లక్షణములు గలిగిన రజతముగా గుర్తించవలెను అనగా నిట్టి లక్షణవిశిష్టమైన రజతము యోగములందు జేర్చతగినదిగా నుండునని భావము కృత్రిమమైనట్టిదియు కఠినముగ నుండునట్టిదియు రూక్షముగ నుండునట్టిదియు (వెలవెలబోవునట్టిది) ఎర్రనివర్ణముగలిగినట్టిదియు (లేక) పసుపుపచ్చని వర్ణము గలిగినట్టిదియు, సాగగొట్టునప్పుడు పగుళ్లు జూపునదియు, తేలికగా నుండునదియు దుష్టలక్షణములు గల రజతముగా గుర్తించవలెను అనగా నిట్టి లక్షణవిశిష్టమైన రజతము యోగములందు జేర్చతగనిదిగా నుండునని భావము

* రజతమునకు విశిష్ట శోధనము—"తామ్రాదిసంసర్గభవం త్వశుద్ధం రూప్యంహి మిశ్రం ఖలుదోషలం చ। తచ్ఛోధయేద్వై ర్విభసితస్యమూష్యాం శీసేనసార్థం రజతంతు ధ్మాపయేత్॥ తారాచ్చ షడ్గుణం నాగంధ్మాపయేద్యత్నత సుధీః। శనైర్విధమ్యమానంహి దోషశూన్యం ప్రజాయతే॥ అనేనైవ ప్రకారేణ శోధయేద్రజతంసదా। సర్వకార్యే

నిషించేత్తప్తతప్తాని తైలే తక్రే గవాంజలే। కాంజికే
చ కులుత్థానాం కషాయే సప్తధా పృథక్॥ ఏవం
స్వర్ణాదిలోహానాం విశుద్ధిః సంప్రజాయతే॥ ఆ-ప్ర

వెండిని మిక్కిలి పలుచగనుండు రేకులవలె సాగగొట్టి ఎర్రని వర్ణము వచ్చువరకు నిప్పులపై వాటిని గాల్చి తిలతైలమునందు ముంచవలెను ఇటులనే యా రేకులను గాల్చుచు తైలమునందు నేడుమారులును, తక్రమునందు నేడుమారులును, గోమూత్రమునందు నేడుమారులును, కులుత్థ కాంజికమునందు నేడుమారులును ముంచి యుష్ణోదకముతో కడిగి యెండబెట్టిన నయ్యది పరిశుద్ధమగును

ప్రయోక్తవ్యం సర్వసిద్ధి విధాయకం॥' ర-ప్ర-సు —వెండి రాగి మున్నగు లోహములతో మిశ్రమమైయుండినచో దీనికి ప్రత్యేక శోధనము జేయవలసియుండును అటుల జేయనేని దోషయుక్తమై యనేక వికారములను గలిగించును వెలిబూడిదను మూవగా జేసి యందుగాని, యొక శరావమునందు వెలిబూడిదతో పాళిగట్టి యాపాళిమధ్యమునందుగాని రజతమునుంచి దీనితో షడ్గుణముండునట్లు సీసమును జేర్చి యా మూషను (లేక) శరావమును కొలిమిలోబెట్టి సీసక్షయమగువరకు జాగ్రత్తగా నూదవలెను ఇటుల జేసినచో రజతము తామ్రాది లోహవిముక్తమై పరిశుద్ధమగును ఇట్టిదియే యోగములందు జేర్చుకొనదగియుండునని తెలియ నగును

రజతభస్మవిధానము *

శ్లో॥ సూతగంధకయోస్తార తుల్యయోః కజ్జలీంభిషక్।
ద్రవీకృత్య కుమార్యద్భిః తారపత్రాణి లేపయేత్॥
శరావ సంపుటే రుద్ధ్వా త్రింశదుత్పలకైః పుటేత్।
ద్వివారం రజతస్యాశు భస్మస్యాత్ ప్రాయశః సితం॥

ఆ-ప్ర

---

* స్వానుభూత సాంప్రదాయమున రజతభస్మ విధానము —శుద్ధిజేసిన వెండిరేకులు (చిన్న చిన్న ముక్కలుగా కత్తిరింపబడినట్టివి) అయిదుతులములు శుద్ధిజేసిన యింగిలీక చూర్ణము పదితులములు ఇటుల గ్రహించి యొక శరావమునందు పై యింగిలీక చూర్ణమును కొద్దిగ పలుచగా నుండునట్లు చల్లి దానపై వెండిరేకులను పలుచగా పరచవలెను పిమ్మట నింగిలీకచూర్ణమును పై విధముగనే యీరేకులపై జల్లి తిరిగి పలుచగా రేకులను దానిపై పరచవలెను ఈ విధముగా వెండిరేకులను ఇంగిలీకమును బూర్తిజేసి వేరొక శరావముచే గప్పి సంధిలేపము జేసి యెండించవలెను పిమ్మట నేబది పిడకల మధ్యనుంచి పుటము వేయవలెను స్వాంగశీతలమున నందుండి యీ రజతమును గ్రహించి ఖల్వమునందు మెత్తగానూరి యందు రజతమునకు సమముగా శుద్ధిజేసిన యింగిలీక చూర్ణమును జేర్చి జంబీరస్వరసములో జక్కగా మూడుదినములు మర్దించి చిన్నచిన్న చక్రికలుగా జేసి యెండించవలెను

శుద్ధిజేసిన పాదరస మొకభాగము, శుద్ధిజేసిన గంధక మొక భాగము, శుద్ధిజేసిన వెండిరేకు నాలుగుభాగము ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిగానూరి ఎమ్మట కలుబందరసముచే నా కజ్జలిని జక్కగానూరి రసపంకము జేయవలెను దీనిచే వెండిరేకులకు లేపనము జేసి యెండించి, వీటిని శరావసంపుటమునందు బంధించి ముప్పది ఎడకలతో పుటము వేయవలెను స్వాంగశీతలమైన యీ రజత మును గ్రహించి ఖల్వమునందు మెత్తగా నూరవలెను ఎమ్మట నందు రజతమునకు సమముగా శుద్ధపారదమును శుద్ధగంధకమును జేర్చి కజ్జలి యగువరకు నూరి యందు కలుబందరసమునుబోసి జక్కగా మర్దించ వలెను తరువాత నా ఎస్టమును చిన్నచిన్న చక్రికలుగాజేసి యెండించి వీనిని శరావసంపుటమునందు బంధించి పైవిధముగనే ముప్పది ఎడకల తో పుటము వేయవలెను ఇటుల జేసినచో రజతము తెల్లని భస్మ మగును

రజతభస్మ గుణములు *

శ్లో॥ రూప్యంశీతం కషాయామ్లం స్వాదుపాకరసం సరం।
వయసః స్థాపనం స్నిగ్ధం లేఖనం వాతపిత్తజిత్॥

ఎమ్మట వీటిని శరావసంపుటమునందు బంధించి పైవిధము గనే పుటము వేయవలెను ఈ విధముగా పదునాలుగు లేక పదునారు పుటములువేసిన వెండి భస్మయగును ఇది కొంచెె మెరుపువర్ణము గలిగియుండును

* (1) శోధనముజేయకయే మారణముగావింప బడిన రజతముయొక్క దోషములు —"తారం శరీరస్య కరోతితాపం విడ్బంధతాం యచ్ఛతి శుక్రనాశం। వీర్యం

ప్రమేహాదిక రోగాంశ్చ నాశయ త్యచిరా ద్ధ్రువం।
గుటి కాస్య ధృతా వక్త్రే తృష్ణా శోషవినాశనీ॥

ఆ-ప్ర

బలంహన్తి తనోశ్చపుష్టిం మహాగదాన్ పోషయతిహ్యశుద్ధం॥" ఆ-ప్ర రజతమును యథావిధిగ శుద్ధిజేయక భస్మజేసి సేవించినచో శరీరతాపమును, విబంధమును శుక్రనాశమును గలిగించును వీర్యమును, బలమును క్షీణింప జేయును శరీరపుష్టిని నశింపజేయును ఇంకను మహారోగములను గలిగించును

(2) అపక్వరజతమునకు ప్రయోగార్హత లేదు — "అపక్వరజతం నైవసంయోజ్యం స్వర్ణవద్గదే। పక్వం భస్మాపి తన్నైవ యోజ్యం తామ్రాది భస్మవత్॥ వ్యవహారాభావతః కించ శ్వేతకుష్ఠకరం హితత్। ఇతిలోక ప్రసిద్ధిస్తు తస్మాద్యోజ్యం రసాదిషు॥" ఆ-ప్ర — బంగారమువలె వెండిని పక్వముగావింపకయే అనగా మారణము పొందించకయే వ్యాధులయందు ప్రయోగింపగూడదు మరియు, పక్వము జేయబడినను గూడ తామ్రాది లోహములవలె ప్రత్యేకముగను వ్యాధులందు ప్రయోగింపగూడదు అటుల ప్రయోగించినచో వ్యాధిహరణమునకు బదులు శ్వేతకుష్ఠమును (బొల్లిని) గలిగించును అందుచే వ్యవహారమునందెచ్చుటను దీనికి ప్రత్యేక ప్రయోగము గానరాదు కావున రసయోగములందు మాత్రము రజతభస్మను జేర్చుకొనవచ్చును

వెండిభస్మ మధురరసమును, కషాయామ్లానురసములను, సరస్నిగ్ధ గుణములను, శీతవీర్యమును, మధుర విపాకమును గలిగియుండును వయస్థాపకమగును లేఖనముజేయును వాత పిత్తములను శమింపజేయును ప్రమేహాది వ్యాధులను శీఘ్రముగ బోగొట్టును రజతభస్మతో జేయబడిన గుటికను వక్త్రమునందు ధరించిన గో తృష్ణయు, ముఖశోషయు శమించును

రజతరసాయన విధానము

శ్లో॥ భస్మీభూతం రజతమమలం తత్సమా వ్యోమభానూ।
సర్వైస్తుల్యం త్రికటుకవరం సారఘాజ్యేనయుక్తం।
లీఢం ప్రాతః క్షపయతితరాం యక్ష్మపాండూదరార్శః
శ్వాసం కాసం నయనజరుజః పిత్తరోగా నశేషాః॥
ర - ర - స

యథావిధిగ మారణముజేయబడిన రజతభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ వీటిని సమాంశములుగ గ్రహించి వీటియన్నింటికిని సముముగా త్రికటు చూర్ణమును గలిపి మధు ఘృతములతో ప్రతి యుదయమునను సేవించుచుండినచో రాజయక్ష్మ, పాండువు, ఉదరము, అర్శస్సు, శ్వాసము, కాసము, నేత్రరోగములు, పిత్తవికారములు ఇవి యన్నియు శమించును

రజత యోగములు

(1) రజతలోహరసాయనము

శ్లో॥ హింగులోత్థరసం భాగం ద్విభాగం శుద్ధగంధకం।
త్రిభాగం తీక్ష్ణలోహంచ రజతం చైకభాగకం॥

ఖల్వమధ్యే వినిక్షిప్య కుమారీ రసమర్దితం।
పునర్నవా వజ్రవల్లీ శ్లేష్మాగ్నిః శృంగిబేరకం॥
పాతలా రససమ్మర్ద్యం భృంగనీరేణ మర్దయేత్।
బదరీ ఫలమాత్రంచ కాచకూప్యాం వినిక్షిపేత్॥
వాలుకాయంత్ర మార్గేణ ద్వియామం మందవహ్నినా।
స్వాంగశీతల ముద్ధృత్య పూర్వాది రసకై క్రమాత్॥
చతుర్గుంజా ప్రమాణేన అనుపాన విశేషతః।
సేవితం సప్తరాత్రంతు సర్వరోగ వికృంతనం॥
ఉదరం పాండురోగంచ కామిలా కుంభజం తథా।
సర్వాతీసారా నిహన్త్యాశు సర్వపాండూన్ వినాశయేత్।
పథ్యం శాల్యోదనంచైవ గోక్షీరం గోధుమప్రియం।
రౌప్య లోహ రసో నామ అశ్వినీ దేవ నిర్మితం॥

ర–యో–ర

ఇంగిలీకమునండి తీసిన రస మొకభాగము, శుద్ధిజేసిన గంధకము రెండు భాగములు, లోహభస్మ మూడుభాగములు. రజితభస్మ మొక భాగము * ఇటుల గ్రహించి తొంత ఖల్వమునందు రసగంధకముల

---

* ఈ యోగమునందు భస్మలకు బదులు జీవలోహములనే శుద్ధిజేసి చేర్చుట యొక సాంప్రదాయముగలదు లోహములకు రసగంధకములతో సమ్మేళన మేర్పడి యగ్నితాపముచే మారణ మగుననియు, నందుచే జీవలోహములను జేర్చినచో నయ్యవి రసగంధకములతో గలిసియున్నప్పు డెట్టి దోషములను గలిగించక సుఖముగ జీర్ణమగునని వీరి మతమునందలి యభిప్రాయమైయున్నది

నుంచి కజ్జలిజేసి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి కలబందరసముతో మూడు దినములును, గర్జేరు వేళ్ల రసముతో మూడుదినములును, నల్లేరు రసముతో మూడుదినములును, చిత్రమూలరసముతో మూడుదినములును, అల్లపురసముతో మూడుదినములును, సంబరేణు రసముతో మూడుదినములును, గుంటకలగరాకు రసముతో మూడుదినములును జక్కగా మర్దించి రేగుకాయంత పరిమితిని గుటికలుజేసి యెండించవలెను ఎమ్మటి మీటిని కాచకూపికయందుంచి, సికతాయంత్రమున నమర్చి రెండు యామములు పాకము జేయవలెను గంధక గంధము నిలిచిపోవువరకు పాకముజేయవలెనని యిట దెలియవలెను స్వాంగశీతలమున నందుండి యాగుటికలను గ్రహించి ఖల్వమునందు మెత్తగా చూర్ణించి పై రసములతో క్రమముగ పై విధముగనే తిరిగి మర్దించవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది రజతలోహరసాయన మనబడును నాలుగు గురిగింజల పరిమితిని అనుపానభేదములతో సేవించిన యెడల రేడుదినములలోనే సమస్త వ్యాధులును శమించును అందు ఉదరము, సమస్తపాండువులు, కామిల, కుంభకామిల, క్షయము మున్నగునవి శమించును ఈ యౌషధమును సేవించునప్పుడు శాల్యోదనము, గోధుమలు, ఆవుపాలు వీనిని పథ్యముగా సేవింపవలెను

(2) రజత చంద్రోదయము

శ్లో॥ రజతం చైకభాగంతు రసేంద్రం చాష్టభాగకం।
సూతా ద్విగుణగంధంచ ఖల్వేదత్వా విమర్దయేత్॥
కన్యారసేన త్రిదినం శోషయే చ్చూర్ణయే త్తతః।
కాచకుంభే నిధాయైతత్ వాలుకాయంత్రగం పచేత్॥
క్రమాగ్ని భిస్సథా త్రీణి దినాని కుశలోభిషక్।
స్వాంగశీతల ముద్ధృత్య సిందూర మరుణప్రభం॥

లవంగం మరిచం జాతీఫలం కర్పూరమేవచ।
పృథక్ తార సమందత్వా శాణం మృగమదం తథా॥
నాగవల్లీ దలరసైః సర్వం సమ్మర్ద్య కారయేత్।
గుంజాప్రమాణాః గుటికాః ఏషసిద్ధో రసాయనః॥
రౌప్య చంద్రోదయోనామ పరం శుక్రస్య వర్ధనః।
అనుపాన విశేషైస్తు సర్వరోగ వినాశనః॥
ప్రమేహం పాండురోగంచ కాసం చాజీర్ణమేవచ।
జీర్ణజ్వరం క్షయంచాపి నాశయే దితికీర్తితః॥
(అనుభూతము)

శుద్ధిజేసిన వెండిరజను ఒకభాగము, శుద్ధిజేసిన పాదరసము మెని మిదిభాగములు, శుద్ధిజేసిన గంధకము పదియారు భాగములు ఇటుల గ్రహించి వీటిని ఖల్వమునందు కజ్జలిజేసి కలుబందరసములో జక్కాగా మూడుదినములు మర్దించి యెండించవలెను ఎవ్వటి మెత్తగ చూర్ణించి కాచకూపికయందుంచి వాలుకాయంత్ర సహాయమున క్రమాగ్నులతో మూడు దినములు పాకము జేయవలెను స్వాంగశీతలమున నందలి సిందూరమును, పక్వమైన వెండిని గ్రహించి అందు లవంగచూర్ణము, మిరియాల చూర్ణము, జాజికాయ చూర్ణము, పచ్చకర్పూరము వీనిని ప్రత్యేకముగ రజతములో సమానముగ నుండునట్లు జేర్చి తమలపాకుల రసములో బాగుగా మర్దించి గురుగింజ ప్రమాణమున మాత్రలు జేసి సేవించవలెను ఈ విధముగ సిద్ధమైన రసాయనము రజత చంద్రోదయమని వ్యవహరింపబడును అనుపాన విశేషములతో సేవించిన సమస్తవ్యాధులను శమింపజేయును మిగుల శుక్రవర్ధకము ప్రమేహము పాండువు, కాసము, అజీర్ణము, జీర్ణజ్వరము, క్షయము ఇవి శమించును

తామ్రము

తామ్ర నామములు *

శ్లో॥ తామ్రమహాదుంబరం శుల్బముదుంబర మితిస్మృతం।
రవిప్రియం మ్లేచ్ఛముఖం సూర్యపర్యాయనామకం॥
ఆ-ప్ర.

---

* (1) తామ్రభేదములు —"తామ్రంతు ద్వివిధం ప్రోక్తం నేపాలం మ్లేచ్ఛనామకం। అతిశోణంమృదుః, కృష్ణం కఠినం క్రమశః స్మృతం॥" ఆ-ప్ర —రాగి నేపాలము, మ్లేచ్ఛము అని రెండువిధములుగ నుండును అందు నేపాల తామ్రము మిక్కిలి ఎఱ్ఱగను, మృదువుగను నుండును మ్లేచ్ఛ తామ్రము నల్లనివర్ణముగలిగి కఠినముగ నుండును

(2) సదసత్తామ్ర లక్షణములు —"జపా కుసుమ సంకాశం స్నిగ్ధం మృదుఘనక్షమం। లోహనాగోజ్ఝితం తామ్రం నేపాలం మృత్యవేశుభం॥ కృష్ణం రూక్షమతిస్తబ్ధం శ్వేతంచాపి ఘనాసహం। లోహనాగయుతం శుల్బం మ్లేచ్ఛందుష్టం మృతౌత్యజేత్॥" ఆ-ప్ర —మందారపువ్వుతో సమానమైన వర్ణముగలిగి స్నిగ్ధముగను, మృదువుగను సాగగొట్టినప్పుడు సహించునదిగను, లోహ నాగములతో సంబంధములేనిదిగను నుండునట్టి నేపాళతామ్రము భస్మ జేయుటకై గ్రహింపదగియుండును నల్లని వర్ణముగలిగి

తామ్రము, ఔదుంబరము, సల్బము, ఉదుంబరము, రవిప్రియము, మ్లేచ్ఛముఖము, సూర్యనామకము అనునవి తామ్ర నామములు.

రూక్షముగను ముద్దుగను తెల్లగను సాగగొట్టినప్పుడు సహింపక పగుళ్లుచూపునదిగను లోహనాగములతో గలిసి యున్నదిగను నుండునట్టి మ్లేచ్ఛతామ్రము భస్మజేయుటకు గ్రహింపదగనిదిగ నుండును

(3) తామ్రస్వభావము — "నవిషం విషమిత్యాహుః తామ్రంతు విషముచ్యతే। ఏకోదోషో విషే తామ్రే త్వష్టౌదోషాః ప్రకీర్తితాః। భ్రమో మూర్ఛా విదాహశ్చ స్వేదక్లేదన వాంతయః। అరుచి శ్చిత్తసంతాప ఏతేదోషా విషోపమాః "॥ ఆ-ప్ర తామ్రము పాషాణాది విషముల కంటె యధికమైన విషస్వభావమును గలిగియుండుటను బట్టి యిది యుత్తమ విషముగా జెప్పబడుచున్నది ఎటులనగా- విషమునందు మరణమును గలిగించు స్వభావ మొక్కటియే యున్నది కాని తామ్రమునందు మృత్యువుకంటెను హెచ్చు బాధాకరములగు నెనిమిది దోషములుగలవు అయ్యవి భ్రమ మూర్ఛ, దాహము, స్వేదము, క్లేదము, వాంతి, అరుచి, చిత్తసంతాపము అనునవియే ఇట్టి దోషములతో గూడి యుండుటయే తామ్రమునకు స్వభావమైయున్నది అనగా తామ్రమును యథావతుగ శోధింపక పోయినచో నీ పైని జెప్పిన వికారములను గలిగించునని భావము

తామ్ర శోధనవిధానము *

శ్లో॥ సువర్ణరూప్య తామ్రాయః పత్రాణ్యగ్నౌ ప్రతాపయేత్। కృత్వాకంటకవేధీని దృష్ట్వా వహ్నిసమానిచ॥ నిషించేత్తప్తతప్తాని తైలే తక్రే గవాంజలే। కాంజికేచ కులుత్థానాం కషాయే సప్తథా పృథక్॥ ఏవం స్వర్ణాది లోహానాం విశుద్ధిః సంప్రజాయతే॥ అ-ప్ర

---

* తామ్రమునకు విశేషశోధనము — "స్నుహ్యార్క క్షీరలవణై స్తామ్రపత్రాణి లేపయేత్। అగ్నౌప్రతాప్య నిర్గుండీ రసే సంసేచయే త్త్రిశః॥ స్నుహ్యర్క క్షీరసిక్తై ర్వా శుల్బశుద్ధిః ప్రజాయతే॥' అ-ప్ర —జెముడుపాలు, జిల్లేడుపాలు, సైంధవలవణము వీనిని ముద్దవలె నూరి రాగి రేకులకు (పై విధముగా శుద్ధిజేసి యుంచినట్టి రేకులకు) లేపనము జేసి రొంగించి నిప్పులయందు ఎఱ్ఱనివర్ణము వచ్చువరకు ఆ రేకులను గాల్చి వావిలాకు రసమునందు ముంచవలెను ఇదేవిధముగ లేపనము జేయుటయు, కాల్చి వావిలాకు రసమున ముంచుటయు మువ్మారు జేసిన తామ్రమునకు విశేష శోధనమగును అటుగాదేని తామ్రపత్రములను నిప్పులపై నెఱ్రగగాల్చి యట్టివానిపై స్నుహ్యర్కక్షీరములను సేచనము జేయవలెను ఈ విధానముగూడ మువ్మారు జేయదగియుండును ఈ విశేష శోధనముచే తామ్రమునకుండు విష సదృశస్వభావము నశించును తామ్రమును భస్మచేయుటకు ముందు ఈ చెప్పబడిన విశిష్ట శోధన విధానముతో దానిని శోధింపవలెనని యిట దెలియవలెను

రాగిని మిగుల పలుచగనుండు రేకులవలె సాగగొట్టి ఎఱ్ఱ వర్ణమువచ్చువరకు నిప్పులపై వాటినిగాల్చి తిలతైలమునందు వ్రవలెను ఇటులనే యారేకులను గాల్చుచు తిలతైలమునందు ఏడుసారులును, తక్రమునం దేడుమారులను, గోమూత్రమునం దేడుమారులను, ఆరుకుత్త కాంజికమునం దేడుమారులను ముంచి యుష్ణోదకముతో యొండబెట్టిన నయ్యది పరిశుద్ధమగును

తామ్రభస్మ విధానము *

శ్లో॥ సూక్ష్మాణి తామ్రపత్రాణి కృత్వా సంస్వేదయేద్బుధః
వాసరత్రయ మమ్లేన తతః ఖల్వే వినిక్షిపేత్।
పాదాంశం సూతకందత్వాయామ మమ్లేన మర్దయేత్
తతఉద్ధృత్య పత్రాణి లేపయే ద్ద్విగుణేనచ॥

---

* స్వానుభూత సాంప్రదాయమున తామ్ర విధానము—శుద్ధిజేసిన తామ్రపత్రములను చిన్న ముక్కలుగా కత్తిరించి వెడల్పుగనుండు శరావమున గుళచూర్ణమును జల్లి దానిపై నాముక్కలను పలు పరవవలెను వీటిపై తిరిగి హింగుళచూర్ణమును దానిపై వెనుకటివలెనే యా ముక్కలను పలుచగా వలెను ఈ విధముగ నైదుతులముల తామ్రపత్రము పదితులముల హింగుళమును ఆశరావమునసింపి, వేరొక శరావముచే గప్పి దృఢముగ సంధిబంధనను నూటయేబది ఎడకలతో పుటము చేయవలెను ఎని స్వాంగశీతలమున నందలి తామ్రమును గ్రహించి ఖల

గంధకే నామ్లఘృష్టేన తస్యకుర్యాచ్చ గోళకం।
తతః పిష్ట్వాచ మీనాక్షీం చాంగేరీం వా పునర్నవాం॥
తత్కల్కేన బహిర్గోలం లేపయేద్ద్వ్యంగులోన్మితం।
ధృత్వా తద్గోళకం భాండే శరావేణచ రోధయేత్॥
వాలుకాభిః ప్రపూర్యాథ విభూతి లవణాంబుభిః।
దత్వాభాండముఖేముద్రాం తతశ్చుల్యాంవిపాచయేత్॥
క్రమవృద్ధాగ్నినా సమ్యగ్యావద్యామ చతుష్టయం।
స్వాంగశీతం సముద్ధృత్య మర్దయేత్పూరణద్రవైః॥
యామైకం గోళకం తచ్చ నిక్షిపేత్పూరణోదరే।

నందు మెత్తగ చూర్ణించి పొన్నగంటియాకు రసముతో మూడుదినములు మర్దించి చిన్నచిన్న చక్రికలుగాజేసి యేబది పిడకలతో పుటము వేయవలెను ఇదే విధముగ నేబదిపిడకలతో మూడు పుటములును నూరుపిడకలతో మూడు పుటములును నూటయేబది పిడకలతో మూడు పుటములును, రెండువందల పిడకలతో మూడు పుటములును ముగించవలెను అటుపిమ్మట అడవికంద రసముతో మూడు దినములు నూరి యొకబిళ్లగా జేసి యెండించి యడవికంద కల్కము నాబిళ్లకు నలుప్రక్కలను దళసరిగా కప్పి యొక గోళముగాజేసి దానికి మన్నుబూసిన గుడ్డను చుట్టి యెండబెట్టవలెను దీనిని రెండువందల పిడకలమధ్య నుంచి పుటము వేయవలెను ఈ విధముగ మూడుపుటములు పూర్తిజేయవలెను వాంతి భ్రాంత్యాది దోష రహితమై కపోతవర్ణముగల తామ్రభస్మ సిద్ధమగును

మృదా లేపస్తు కర్తవ్యః సర్వతో౽oగులమాత్రకః॥
పాచ్యం గజపుటేక్షిప్తం మృతంభవతి నిశ్చితం।
వమనంచ విరేకంచ భ్రమం క్లమమథారుచిం॥
విదాహం స్వేదముత్క్లేదం నకరోతి కదాచన॥ ఆ-ప్ర

యథోక్తవిధానమున శుద్ధిజేయబడిన తామ్రపత్రములను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి డోలాయంత్ర సహాయమున కాంజికములో మూడుదినములు స్వేదనము జేయవలెను ఎమ్మట వీటిని ఖల్వమునందుంచి యందు ఈ ముక్కలపరిమితిలో నాల్గవభాగముండునట్లు శోధిత పాదరసమునుంచి జంబీర రసమును కొంచెము కొంచెముగా బోయుచు నొకఝాము ఈ రెండింటిని కలియ నూరవలెను. అనగా పాదరసమంతయు తామ్రపత్రముల కంటుకొనునంతవరకు నూరవలెనని భావము వేరొక ఖల్వమున తామ్రమునకు ద్విగుణముగ నుండునట్లు శోధిత గంధకమును గ్రహించి దీనిని జంబీరరసముతో జక్కగా నూరి దీనిలో నా సూతసహిత తామ్రపత్రములకు లేపనము జేసి ఎమ్మట వాటి నన్నింటిని కలిపి యొక గోళముగ జేయవలెను పొన్నగంటియాకును, పులిచెంచలియాకును, గరిజేరువేరును కలిపి మెత్తగానూరి యీకల్కముతో పై గోళమునకు రెండంగుళముల దళసరిని లేపనముజేయవలెను ఈ గోళమును ఇసుకచే పూరింపబడిన భాండమునందుంచి (అనగా ఇసుక మధ్యనుంచి) పైని శరావముచే గప్పి విభూతి లవణ ఒప్పటముచే దృఢముగా సంధిబంధనము జేయవలెను ఎమ్మట నీ భాండమును పొయ్యి మీద నుంచి క్రమాగ్నులతో నాలుగు యామములు * పాకముజేయ

---

* ఇచ్చట "తామ్రేకాష్ఠాదిజోవహ్నిః" ఆ-ప్ర - అని చెప్పబడుటచే కాష్ఠాగ్నిచేతనే తామ్రమునకు మారణము గావింపదగియున్నట్లు తెలియదగినది

వలెను. స్వాంగశీతలమున తామ్రగోళమును జాగ్రత్తగా గ్రహించి యడవికంద రసములో నొక యామము మర్దించి, తిరిగి దీని నొక గోళముగా జేసి, యడవికంద కల్కముతో దానికి లేపనము జేయవలెను. ఎమ్మట నొక యంగుళము దళసరిని మృల్లేపిత వస్త్రము నా గోళమునకు జుట్టి యొక గజపుటముచే పాకముజేయవలెను. ఇటుల పాకము జేయుటచే తామ్రము నిర్దుష్టముగను వాంతి భ్రాంత్యాది వికారరహితముగను భస్మయగును †

తామ్రభస్మ గుణములు *

శ్లో॥ తామ్రం కషాయం మధురంచతిక్తమమ్లంచ పాకే కటుసారకంచ। పిత్తాపహం శ్లేష్మహారంచశీతం తద్రోపణం

---

† తామ్రభస్మ లక్షణము — "బర్హికంఠ ప్రభం తామ్రం మృతంభవతి కేవలం। పిష్టం చూర్ణత్వమాయాతి సరసంచే త్సచంద్రికం॥" ఆ-గ్ర — తామ్రము నిర్దుష్టముగ మృతమైనట్టిది నెమలికంఠములో సమమైన వర్ణముగలిగి నూరినచో మెత్తని చూర్ణమువలె నగును పాదరసముతో గలిపి మారితమైనప్పుడు చంద్రికతో గూడియుండును అనగా తళతళమనుచుండును ఇది స్వచ్ఛమైన తామ్రభస్మ లక్షణముగా గుర్తింపవలెను

* అశుద్ధమారిత తామ్రభస్మ వికారములు "దాహః స్వేకోఽరుచిర్మూర్ఛా క్లేదో రేకో వమిర్భ్రమః। అసమ్యగ్శుద్ధితే దోషాః తామ్రేఽసమ్యక్చ మారితే॥" ఆ-గ్ర — తామ్రమును యథోక్తవిధానమున శోధింపకయే

స్యాల్లఘు లేఖనంచ॥ పాండూదరార్శోగర కుష్ఠ కాస
శ్వాసక్షయాః పీనసమమ్లపిత్తం। శోఫం కృమిం శూల
మపాకరోతి ప్రాహుః పరే బృంహణమల్పమేతత్॥

ఆ-ప్ర

తామ్రభస్మ కషాయరసమును, మధురతిక్తామ్లానురసములను, లఘుగుణమును, శీతవీర్యమును, కటువిపాకమును గలిగియుండును దోషములను శోధించును వ్రణరోపణమును జేయును దుష్టమాంసమును లేఖనము జేయును పిత్తశ్లేష్మములను శమింపజేయును పాండు, ఉదరము, అర్శస్సు, గరవిషము, కుష్ఠము, కాసము, శ్వాసము, క్షయము, పీనసము, అమ్లపిత్తము, శోఫ కృమి, శూలము వీనిని బోగొట్టును తామ్రభస్మ స్వల్పముగ బృంహణమగునని కొందరి మతము

తామ్రయోగములు

(1) తామ్రపర్పటి

శ్లో॥ మృతం తామ్రం త్రిభాగం చ రసం గంధం చ తత్సమం।
భాగమేకం వత్సనాభం కజ్జలీ ఖల్వమధ్యగం॥ గోఘృతే
సకృతం కల్కం లోహపాత్రే విపాచయేత్। జాలయే
దర్కపత్రస్థాం పర్పటీం రససిద్ధయే॥ గుంజాద్వయం
త్రయంచైవ పిప్పలీ మధుసంయుతం। త్రిసప్తరాత్ర

మారితము గావించి సేవించినచో దాహము, స్వేదము, అరుచి, మూర్ఛ క్లేదము, విరేకము వాంతి, భ్రమ, అను నీ వికారములు గలుగును కావున ఉక్త విధానమున తామ్రమును శోధించి మారితము గావింపవలెను

యోగేన రోగరాజం చ నాశయేత్॥ ఆర్ద్రకస్య రసే
నైవ సన్నిపాతం నియచ్ఛతి। త్రిఫలారస సంయుక్తా
సర్వపాండుం వినాశయేత్॥ వాతారి తైలసంయుక్తా
సర్వశూలనివారిణీ। కుమారీ రసయోగేన వాతపిత్తోప
శాన్తికృత్॥ వాకుచీ రససంయుక్తా సర్వదద్రు వినాశినీ।
త్రిఫలా మధుసంయుక్తా సర్వమేహ నివారిణీ॥ ఖదిర
క్వాథపానేన కుష్ఠ ష్టాదశ నాశినీ। మంథాన భైరవే
ణోక్తా లోకానాం హితకామ్యయా॥ యో-ర

తామ్రభస్మము మూడుభాగములు శుద్ధరసము మూడుభాగములు, శుద్ధగంధకము మూడుభాగములు, శుద్ధవత్సనాభి యొకభాగము ఇటుల గ్రహించి వీటిని ఖల్వమునందుంచి చక్కగా కజ్జలి జేయవలెను ఎమ్మట తలమాత్రముగా నంధు గోఘృతమును జేర్చి ముద్దయగువరకు నూర వలెను ఆ ముద్దను లోహపాత్రమునందుంచి సన్నని యగ్నిజ్వాలచే ద్రవీభూతముజేసి గోమయస్థార్క పత్రములపై దానిని జాగ్రత్తగా వంపి దానిపై తిరిగి యర్కపత్రములను పరచి తిరిగి గోమయముచే గప్ప వలెను స్వాంగశీతలమున దీనను నయ్యది పర్పటివలె సిద్ధనుగును ఇటుల సిద్ధము జేయబడినట్టిది తామ్రపర్పటి యనబడును దీనిని రెండు లేక మూడు గురిగింజల ప్రమాణమున గ్రహించి ఎప్పలిచూర్ణమునందు గలిపి తేనెతో నిరువదియొక్కదినములు సేవించినచో రాజయక్ష్మ శమించును అల్లపురసముతో సేవించిన సన్నిపాతజ్వరము పోవును త్రిఫలాకషాయముతో సేవించిన సమస్త పాండువులును, గంధతైల ముతో సేవించిన సర్వశూలలును శమించును కలబందరసముతో సేవించిన వాతపిత్తములు శమించును బావంచాల కషాయముతో సేవించిన సమస్త దద్రువులును, త్రిఫలాచూర్ణమునందు గలిపి తేనెతో సేవించిన

సమస్త ప్రమేహములును, చంద్రకషాయముతో సేవించిన సమస్త కుష్ఠములును శమించును

(2) పంచామృతపర్పటి

శ్లో॥ శుల్బమేకం ద్విధా తాలం చతుర్గుణ మయస్తథా। సూత
మష్టగుణంచైవ గంధం షోడశకం తతః॥ లోహపాత్రే
ద్రవీకృత్య పర్పటీం కారయేత్సుధీః। సైషా పంచా
మృతానామ్నా పర్పటీతి నిగద్యతే॥ గ్రహణీం రాజ
యక్ష్మాణ మతీసారం జ్వరంతథా। స్త్రీరోగం పాండు
రోగం చ గరమర్శోఽమ్లపిత్తకం॥ అరుచిం చాగ్ని
మాంద్యం చ నాశయే దవిశంకితా॥ ర-యో-ర

తామ్రభస్మ మొకభాగము, శుద్ధతాళకము రెండుభాగములు లోహభస్మ నాలుగుభాగములు, శుద్ధపారదము ఎనిమిదిభాగములు, శుద్ధగంధకము పదియారుభాగములు ఇటుల గ్రహించి, వీటిని ఖల్వమునందుంచి కజ్జలిజేయవలెను ఎమ్మట లోహపాత్రయందుంచి యగ్నిసంయోగమున ద్రవీభూతముగావించి పర్పటీవిధానము ననుసరించి సిద్ధముజేయవలెను ఇయ్యది పంచామృతపర్పటి యనబడును దీనిని మాత్రాపరిమితి ననుసరించి సేవించినయెడల సమస్త గ్రహణులు, రాజయక్ష్మ అతీసారము, జ్వరము, స్త్రీల గర్భాశయవ్యాధులు, పాండువు, గరవిషము, అర్శస్సు, అమ్లపిత్తము, అరుచి, అగ్నిమాంద్యము ఇవియెల్ల శమించును

(3) ప్రళయాగ్నిరుద్రరసము

శ్లో॥ తామ్రాయసీ మృతేశుద్ధం నేపాలం పారదం తథా।
ఖల్వే నిధాపయేత్తేషా మేకైకం భాగికం పృథక్॥
గంధం విషం చ సౌభాగ్యం హింగుళం ద్వాచభాగికా।

తాలస్య పంచభాగాః స్యుః షడ్భాగం రసకస్య చ॥
త్రిభాగాం కునటీం తత్ర దత్వా సర్వం విమర్దయేత్।
జంభనిర్గుండికాగ్నీనాం రసైశ్చైకైకవాసరం॥ తథా
చార్కస్య పయసా సౌరసేన రసేనచ। కారవల్లీ రసై
శ్చాపి గుటికాః కారయేద్బుధః॥ తామ్రపాత్రే నిధా
యైతాః వాలుకాయంత్రగాః పచేత్। ద్వియామం
తత ఉద్ధృత్య శీతలాః ఖల్వసంస్థితాః॥ పూర్వోక్త
స్వరసైరేవ మర్దయేత్త్రిమతః పునః। ప్రలయాగ్ని
రుద్రపూర్వో రసోఖ్యాతో మహీతలే॥ గుంజాద్వయ
మితాం మాత్రా మస్యఖాదేత్ యథానుపాం। జ్వర
మష్టవిధంచైవ గ్రహణీం సర్వదోషజాం॥ జీర్ణజ్వరం చ
యక్ష్మాణం నాశయేద్రసఉత్తమః। స్నానం తథేష్ట
భక్తం చ తాంబూలం చాత్రభక్షయేత్॥

ర-యో-ర

తామ్రభస్మ మొకభాగము, లోహభస్మ మొకభాగము, శుద్ధ
నేపాళబీజ మొకభాగము, శుద్ధపాదరస మొకభాగము, శుద్ధగంధకము
రెండుభాగములు, శుద్ధవత్సనాభి రెండుభాగములు, శుద్ధటంకణము
రెండుభాగములు, శుద్ధహింగుళము రెండుభాగములు, శుద్ధతాళకము
అయిదుభాగములు, శుద్ధఖర్పరము ఆరుభాగములు, శుద్ధమనశ్శిల మూడు
భాగములు ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను ఖల్వమునం
దుంచి కజ్జలిజేసి, అందు మిగిలిన ద్రవ్యములను జేర్చి జంబీరస్వరసముతో
నొకదినమును, వావిలాకు రసముతో నొకదినమును, చిత్రమూలరస
ముతో నొకదినమును, జిల్లేడుపాలతో నొకదినమును, తులసీ స్వరస
ముతో నొకదినమును కాకరాకురసముతో నొకదినమును మర్దించ

వలెను. ఎమ్మట దీనిని చిన్న చిన్న గుళికలుగా జేసి యెండించి, రాగి డబ్బీలో నుంచి, యిసుకచే పూరింపబడిన యొక భాండమధ్యమున నా డబ్బీనుంచి రెండు యామములు పాకముజేయవలెను. స్వాంగశీతలమున నా గుళికలను గ్రహించి ఖల్వమున దుమెత్తగా చూర్ణించి తిరిగి పూర్వోక్త స్వరసములచే క్రమముగా మర్దించవలెను. ఇట్లు సిద్ధము జేయబడినట్టిగి ప్రళయాగ్నిరుద్రరసమని వ్యవహరింపబడును. దీనిని రెండు గురుగింజల ప్రమాణమున అనుపానవిశేషములతో సేవించిన యెడల వాతపిత్త కఫజ గ్రహణులను, జీర్ణజ్వరమును, రాజయక్ష్మయు శమించును. దీనిని సేవించునప్పుడు శీతలజలస్నానము, ఇష్టాన్నభోజనము, తాంబూలభక్షణమును హితములైనవి.

(4) తామ్రాంజనము

శ్లో॥ ఆలం చ సౌవీరకమంజనం చ తాభ్యాం సమం తామ్ర
రజశ్చ సూక్ష్మం। విల్లేషు రోమాణి నిషేవితోఽసౌ
చూర్ణః కరోత్యేకశలాకయాపి॥ అ-హృ-ఉ 16

శుద్ధతాలక మొకభాగము, శుద్ధసౌవీరాంజన మొకభాగము శుద్ధ తామ్రచూర్ణము రెండుభాగములు ఇట్లు గ్రహించి వీటిని ఖల్వమునందుంచి మెత్తగా చూర్ణించవలెను. ఈ చూర్ణమును శలాకతో నేత్రముల కంజనము వేసినచో ఎల్లీభూతములైన నేత్రవ్యాధులు శమించి రెప్పలయందు తిరిగి రోమములు జనించును.

వంగము

వంగ నామములు *

శ్లో॥ వంగం రంగం త్రపుప్రోక్తం తథాఽచ్చటమిత్యపి॥

ఆ-ప్ర

వంగము, రంగము, త్రపు ఎచ్చటము అనునవి వంగనామములు

---

* వంగభేదములు—"ఖురకం మిశ్రకంచేతి ద్వివిధం వంగముచ్యతే। ఖురకం శ్రేష్ఠ ముద్దిష్టం మిశ్రకం చావరం స్మృతం॥ ఖురకం చంద్రరూపాభ్యాభం ఖురాకారం చ కీర్త్యతే। ఏతల్లక్షణభిన్నంతు వంగం మిశ్రకనామకం॥" ఆ ప్ర "నాగాద్యైర్మిశ్రితం శ్యామం దుర్గంధి మలినంగురు। రసే రసాయనే నైవ యోజనీయం కదాచన॥" ర-ప్ర-ను — తగరము, 'ఖురకము, మిశ్రకము' అని రెండువిధములుగా నుండును వీనిలో ఖురవంగము శ్రేష్ఠమైనదిగను, మిశ్ర వంగము నీచమైనదిగను గుర్తించవలెను అందు చంద్రుని వలెను, వెండివలెను కాంతిగలదియు జంతువుయొక్క డెక్కవలె ఆకారముగలదియు శ్రేష్ఠమైనదిగా దెలియ వలెను ఈ లక్షణమునకు భిన్నమైనది మిశ్రవంగమని నెరుంగవలెను మరియు, నీ మిశ్రజాతివంగము సీసము మున్నగు లోహములతో మిశ్రితమై నల్లగను, దుర్గంధ ముతో గూడినదిగను మలినముగను, మిక్కిలి బరువుగను నుండును దీనిని రసయోగములందుగాని, రసాయనార్థము గాని ప్రయోగింపగూడదు

వంగశోధనము *

శ్లో॥ ద్రావయిత్వా నిశాయుక్తే క్షిప్తం నిర్గుండికారసే।
విశుధ్యతి త్రివారేణ ఖురవంగం నసంశయః।

ర–ర–స

తగరమును కరగించి పసుపు చూర్ణము కలిపిన వావిలాకురసము నందు మూడుమారులు డాళనముజేసినచో నయ్యది పరిశుద్ధమగును

---

* వంగమును శోధించునప్పుడు గమనింపవలసిన నియమములు— వంగము సీసము జసదము మున్నగు మృదుద్రవ్యములు ద్రవీభూతములై యితరద్రవ ద్రవ్యములతో సంయోగమేర్పడినప్పుడు అట్టి సంయోగమును సహింపనేరక గొప్పశబ్దముతో చిన్న చిన్న తునుకలుగా విడిపోయి యట్టి ద్రవ ద్రవ్యముల స్పర్శవలన నయ్యవి వేగవంతములై నలుదెసలకు వ్యాపించును ఇట్టి వ్యాప్తి మిక్కిలి వేగముతో గూడియుండుటచే సమీపమునందువారికి బలమగు అభిఘాతము గలిగించును ఇది మిక్కిలి ప్రమాదభూయిష్ఠమైనదిగా గుర్తింపవలెను ఈ ప్రమాదమునుండి తప్పించుకొనుటకై యొక బలమగు ఇనుపపాత్రను (ఇనుపరోలువంటిది) గ్రహించి దానిలో నౌషధద్రవ్యముల స్వరసాదులను నింపి, మధ్యభాగము సన్నని రంధ్రము గలిగినట్టిదియు, దళసరిగను బరువుగను ఆ యినుపపాత్రయొక్క ముఖమును గప్పునంతటి చుట్టుకొలత గలదిగను నుండు ఒక రాతిపలకను దానిపై మూసియుంచవలెను దీర్ఘమగు నాళముగలిగిన యొక యినుపదర్వియందు వంగమును కరిగించి నాళముయొక్క

వంగభస్మవిధానము *

శ్లో॥ శుద్ధం వంగం క్షిపే ద్భాణ్డ్యాం చుల్లిస్థాయాం శనైః
శనైః। తదధో జ్వాలయే దగ్నిం ద్రుతే వంగే క్షిపే
త్పునః॥ అపామార్గం చతుర్థాంశం చూర్ణం సంచాలయే

చివరభాగమున దృఢముగా నా దర్విని పట్టుకుని యా శిలాఫలకముయొక్క రంధ్రముగుండా మెల్ల మెల్లగా లోపలనుండు ద్రవమునం దా వంగము నావాపము జేయవలెను ఇటుల జేయుటవలన పైని దెలిపిన ప్రమాదము సంభవింపనేరదు ఈ క్రియలో వైద్యుడు మిక్కిలి జాగరూకుడై యుండవలెను

* స్వానుభూత సాంప్రదాయమున వంగభస్మ విధానము — శుద్ధిజేయబడిన వంగమును ఆకురాయితో సన్నని రజనుగా గోయవలెను ఈ వంగరజను ఎనిమిదితులములును పసపు చూర్ణము పదియారుతులములును గ్రహించి చదరముగానుండు వస్త్రఖండమునుగాని గోనెగుడ్డనుగాని యొక బల్లపై పరచి నాలుగువైపుల నొక్కొక్క యంగుళముచొప్పున విడచి, మధ్యభాగమున నా గుడ్డపై పసపు చూర్ణమును పరచి పిదప నా వంగచూర్ణము నా పసపుపై నంతటను జల్లి కడపట నిది నిశాచూర్ణములో కలియునట్లు నాలుగు వ్రేళ్లతో నలుప్రక్కలకు కలియరాయవలెను పిమ్మట నొకవైపునుండి యా వస్త్రఖండమును వత్తిగా చుట్టి దారముతో బిగువుగా పైని చుట్టబెట్టి, దీని రెండుకొనలకును నిప్పుముట్టించి గాలిలేని ప్రదేశమున నొక

దిదం। స్థూలాగ్రయా లోహదర్వ్యా యావ త్తద్భస్మ
జాయతే॥ చూర్ణప్రక్షేపణం కార్యం స్వల్పం స్వల్పం
ముహుర్ముహుః। యావద్భస్మ భవేద్వంగం తావ
చ్చూర్ణం సమాపయేత్॥ తతః శరావపిహితం స్థాపయే
త్తత్ర తద్భిషక్। రజః సర్వం తతోఽధస్తా త్కుర్యా
దగ్నిం తు తీవ్రకం॥ యావదఙ్గారవర్ణం తద్రజః సము
పజాయతే। స్వాంగశీతం తతో గ్రాహ్యం మారణాయ
రజః శుభం॥ అథైనం వంగజం భస్మ శుద్ధతాలేన
మేలయేత్। సమేన వాంఛ్రీణాంశేన హ్యష్టమాంశేన
వా తతః॥ మర్దయేన్నింబుకద్రావైః అథవా కన్యకా
ద్రవైః। యామైకం వా ద్వియామం వా దృఢం మర్ద్యాథ
చక్రికాం॥ కృత్వా ఘర్మ విశుష్కాంతాం పిప్పలస్య

రాతిపలకపై నుంచవలెను ఈ వర్తి మరునాటికంతయు కాలియుండును ఈ బూడిదను జాగ్రత్తగా వెడల్పుగనుండు ఒకపాత్రలోనికి యెత్తి శుద్ధజలముచే కడిగిచూచినచో వంగశకలములు తెల్లని పేలాలవలె గానుపించును వీటిని బాగుగా నెండించి ఖల్వమునందుంచి నూరినచో మెత్తని చూర్ణమువలె నగును కలబందరసముతో నా చూర్ణమును మూడుదినములు మర్దించి చిన్న చిన్న చక్రికలుగాం జేసి యెండించవలెను పిమ్మట వీటిని శరావసంపుటమున బంధించి ముప్పది పిడకలతో పుటము వేయవలెను ఇటుల నైదారు పుటములు వేసిన వంగము స్వచ్ఛమైన భస్మ మగును

త్వగంతరే। సంస్థాప్య పశ్చాదేవం తత్సర్తథా విపచే
ద్భిషక్॥ సర్వోత్తమం వంగభస్మ నిరుత్థం ఖటికా
ప్రభం। సర్వకార్య కరంచైవ జాయతే వైద్యజీవనం॥
ద్వితీయాది పుటే తాలం నదేయం కింతు ఘర్షణైః।
ప్రోక్త ద్రవ్యేణ చక్రాభం కృత్వా శుష్కం పుటే
న్మహాః॥　　ఆ-ప్ర

ఒక యినుపబాణలిని పొయ్యిమీదబెట్టి దానిలో శుద్ధవంగము నుంచి, క్రింద మంటబెట్టుచుండవలెను అగ్నితాపముచే నావంగ మందు ద్రవీభూతమగును అప్పుడు సమూలముగా గ్రహించిన యుత్తరేణును వంగమునకు నాల్గవవంతు గ్రహించి దీనిని ఖరచూర్ణముగా దంచి యందుండి కొంచెము కొంచెముగా పైవంగమునందు వేయుచు స్థూలమైన యగ్రభాగముగల లోహదర్వితో బలముగ నావంగద్రవమును రుద్దుచుండవలెను ఈ విధముగ వంగము చూర్ణరూపము బొందువరకు అగ్నిని జ్వలింపజేయుచు, అపామార్గచూర్ణమును వేయుచు, లోహదర్వితో రుద్దుచునుండవలెను వంగము సంపూర్ణముగా చూర్ణరూపమును బొందినట్లు దెలిసికొని యధోభాగమున నగ్నిని తీవ్రముగా ప్రజ్వలింపజేయవలెను ఇటుల జేయుటకు ముందుగా నాబాణలిపై నొక శరావమును కప్పియుంచవలెను అటుల వంగచూర్ణము అగ్నితో సమాన మైన వర్ణము బొందువరకు గాఢముగా నగ్నిని ప్రజ్వలింపజేయుచునే యుండవలెను ఎత్కటు అగ్నిని చల్లార్చి స్వాంగశీతలమున నావంగిచూర్ణమును గ్రహించి దీనిని ఖల్వమునందు జేర్చవలెను అందు శోధిత తాళకచూర్ణమును వంగమునకు సమానముగగాని, నాల్గవభాగముగాని, యెనిమిదవభాగముగాని జేర్చి, జంబీరస్వరసముతోగాని, కలబందరసముతోగాని యొకఝామము లేక రెండుఝాములు దృఢముగా నూర్దించి యొక చక్రికగజేసి యెండించవలెను శాలిపట్టచూర్ణము ౧ శ

శరావమున సగమువరకు నింపి యా చూర్ణముపై పై వంగచక్రికనుంచి తిరిగి యా శరావముయొక్క ముఖమువరకు పై చూర్ణముతోనే నింపవలెను పిమ్మట వేరొక శరావముతో కప్పి వాటిసంధికి దృఢముగ లేపనముజేసి యెండించవలెను. పిమ్మట గజపుటముచే పాకముజేయవలెను ఈ విధముగా నేడు గజపుటములు వేసినచో వంగము తెల్లని భస్మమగును ఇందు మొదటిపుటమునకే గాని తరువాతిపుటములకు కాళకమును చేర్చ నవసరములేదని తెలియవలెను పై విధముగ సిద్ధము చేయబడినట్టి వంగభస్మ నిరత్థమై సర్వకౌర్యకరణ సామర్థ్యము గలిగియుండును

వంగభస్మ గుణములు *

శ్లో॥ వంగం తిక్తోష్ణరూక్షం కఫకృమిజి స్మేహమేదోఽ
నిలఘ్నం కాసశ్వాస క్షయఘ్నం ప్రశమితహుత
భుగ్మాంద్య మాధ్మానదారి। బల్యం వృష్యం ప్రభాకృ

---

* (1) అసమ్యగ్శోధిత - మారిత వంగజ వికారములు. —"అశుద్ధ మమృతం వగం ప్రమేహాది గణప్రదం। గుల్మ హృద్రోగ శూలార్శః కాసశ్వాస వమిప్రదం॥" ఆ-ప్ర. —యథోక్త విధానమున వంగమును శుద్ధిజేయకయు, మారితము గావింపకయు సేవించినచో ప్రమేహామున్నగు దారుణ వ్యాధులను గలిగించును మరియు, గుల్మము, హృద్రోగము, శూల, అర్శస్సు, కాసము, శ్వాస, వాంతి వీటిని గలిగించును

(2) వ్యాధి విశేషమున వంగభస్మకు అనుపానవిశేషములు —"వంగం శిలాజతుయుతంతు మతం ప్రమేహో

స్మనసిజజనకం సర్వమేహ ప్రణాశి ప్రజ్ఞాకృద్వర్ణ్య
ముచ్చై రలఘురతిరస స్యాస్పదం బృంహణంచ॥

ఆ-ప్ర.

వంగభస్మ తీక్ష్ణ రూక్షగుణములను, ఉష్ణవీర్యమును గలిగి యుండును బలమును గలిగించును. వెంటనే శుక్రధాతువును బోషించును కాంతిని గలిగించును. కామము నద్దీపింపజేయును మైధునమునం దధికశక్తిని గలిగించును బృంహణము బుద్ధిని వికసింపజేయును. వర్ణమును గలిగించును కఫవాతములను శమింపజేయును. కృమిరోగము, వాంతి, ప్రమేహము, కాస, శ్వాస, క్షయము, అగ్నిమాంద్యము, ఆధ్మానము వీటిని బోగొట్టును. విశేషముగా సమస్త ప్రమేహములను బోగొట్టును

ధాతుక్షయే దుర్బల నష్ట శుక్రయోః। అభ్రేణయుక్తంతు సుతప్రదంస్యా జ్జాతీఫలార్క కరహాట లవంగయుక్తం॥ శాల్మలీత్వగ్రసోపేతం సక్షౌద్రరజనీరజః। వంగభస్మహరేత్ మేహాన్ పంచానన ఇవద్విపాన్॥" యో-ర.—ప్రమేహము, ధాతుక్షయము, దుర్బల శుక్రము, నష్టశుక్రము అను నీవ్యాధులందు వంగభస్మము గోమూత్ర శిలాజతుతో గలిపి సేవించవలెను. సంతానప్రాప్తికై వంగభస్మను అభ్రకభస్మతోను, జాజికాయ, జిల్లేడుపువ్వు, ప్రంగ చెక్క, లవంగములు వీటి చూర్ణముతోను జేర్చి సేవించవలెను మరియు, సమస్త ప్రమేహములందును వంగభస్మను పసపు చూర్ణముతో జేర్చి తేనెతో సేవించి బూరుగపట్ట రసమును పానము జేయవలెను

వంగయోగములు

(1) మహావంగేశ్వరరసము

శ్లో॥ వంగం కాంతంచ గగనం హేమపుష్పం సమం సమం।
కుమారీ రసతో భావ్యం సప్తవారం భిషగ్వరైః॥
ఏషవంగేశ్వరో నామ ప్రమేహాన్ వింశతిం జయేత్॥
మూత్రకృచ్ఛ్రం సోమరోగం పాండురోగం మహాశ్మరీం।
రసాయనమిదం శ్రేష్ఠం నాగార్జున వినిర్మితం॥

యో-ర

వంగభస్మ, కాంతలోహభస్మ, అభ్రకభస్మ, తంగేడుపువ్వుల చూర్ణము వీనిని సమభాగములుగ గ్రహించి, ఖల్వమునందుంచి కలుబంద రసముతో నేడుదినములు మర్దించవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది మహావంగేశ్వరరసమని జెప్పబడును దీనిని యుక్తప్రమాణమున సేవించినయెడల ఇరువది ప్రమేహములు శమించును మరియు మూత్రకృచ్ఛ్రము, సోమరోగము, పాండువు, అశ్మరి యీ వ్యాధులుగూడ శమించును మిగుల రసాయనమగును

(2) మేహకులాంతక రసము

శ్లో॥ మృతం వంగం మృతంచాభ్రం శుద్ధపారద గంధకం।
భూనింబం పిప్పలీమూలం త్రికటు త్రిఫలాత్రివృత్॥
రసాంజనం విడంగాబ్ద బిల్వగోక్షుర దాడిమం।
ప్రత్యేకం తోలకం గ్రాహ్యం శుద్ధమశ్మజతోః పలం॥
గోపాల కర్కటీమూల స్వరసైర్వటికాం కురు।
ప్రమేహాన్ వింశతింహన్తి మూత్రకృచ్ఛ్రంహలీమకం॥
అశ్మరీం కామలాం పాండుం మూత్రాఘాతమరోచకం।

అనుపానం ప్రయోక్తవ్యం ఛాగీదుగ్ధంపయోఽథవా॥
ధాత్రీఫలస్య నిర్యాసం క్వాథం కౌలుత్థజంపిబేత్॥

భై - ర

వంగభస్మ మొకతులము, అభ్రకభస్మ మొకతులము, శుద్ధపారద మొకతులము, శుద్ధగంధక మొకతులము, నేలవేముచూర్ణ మొకతులము, మోడిచూర్ణ మొకతులము, త్రికటుకచూర్ణ మొకతులము, త్రిఫలాచూర్ణ మొకతులము, రసాంజన మొకతులము, విడంగచూర్ణ మొకతులము, తుంగముస్తలచూర్ణ మొకతులము, మారేడువేళ్లచూర్ణ మొకతులము, పల్లేరుకాయలచూర్ణ మొకతులము, దాడిమత్వక్చూర్ణ మొకతులము, పరిశుద్ధమైన గోమూత్రశిలాజతు నాలుగుతులములు ఇటుల వీటిని గ్రహించి, తొలుత రసగంధకిములను గలిపి కజ్జలిజేసి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి చేదుపుచ్చవేళ్ల కషాయముతో జక్కగా మూడుదినములు నూరి గుంజాప్రమాణమున మాత్రలను జేయవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది మేహకులాంతకరసమనబడును దీనిని మేక పాలతోగాని, శుద్ధజలముతోగాని, ఉశిరికకాయల రసముతోగాని, ఉలవలకషాయముతోగాని సేవించినయెడల సమస్త ప్రమేహములు, మూత్రకృచ్ఛ్రము, హలీమకము, అశ్మరి, కామిల, పాండు, మూత్రాఘాతము, అరుచి యనునవి శమించును

(3) వంగాష్టకము

శ్లో॥ రసంగంధం మృతంలోహం మృతరూప్యంచ ఖర్పరం।
మృతాభ్రకం మృతంతామ్రం సర్వతుల్యంచ వంగకం॥
పుటే ద్గజపుటే విద్వాన్ స్వాంగశీతం సముద్ధరేత్।
రక్తిద్వయ ప్రమాణేన మధునా లేహయే న్నరం॥
నిశాచూర్ణ క్షౌద్రయుతం పిబేద్ధాత్రీ రసంహ్యాను।

వంగాష్టకమిదంఖ్యాతం మహాదేవ ప్రకాశితం॥
ప్రమేహాన్ వింశతిం హన్తి చామదోషం విషూచికాం।
విషమాజ్వర గుల్మార్శో మూత్రాతీసార పిత్తజిత్॥
వీర్యవృద్ధిం కరోత్యాశు సోమరోగ నిబర్హణం॥ భై-ర

శుద్ధరస మొకభాగము, శుద్ధగంధక మొంగభాగము, లోహభస్మ యొకభాగము, రజతభస్మ యొకభాగము, శుద్ధఖర్పర మొకభాగము, అభ్రకభస్మ యొకభాగము, తామ్రభస్మ యొకభాగము, వంగభస్మ యేడుభాగములు ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను గలిపి కజ్జలిగావించి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి కలబందరసముతో మూడుదినములు జక్కగా మర్దించవలెను పిమ్మట నా పిష్టమును చిన్న చిన్న చక్రికలుగాజేసి యెండించి, వాటిని శరావసంపుటమునందు బంధించి యొక గజపుటమునే పాకముజేయవలెను స్వాంగశీతలమున దానిని ఖల్వమునందు మెత్తగానూరి భద్రపరచవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది వంగాష్టకమని వ్యవహరింపబడును దీనిని రెండు రక్తికల ప్రమాణమున తేనెతో సేవింపవలెను. లేక, పదియవల ప్రమాణమున నిశాచూర్ణమును గ్రహించి యందు రెండు రక్తికల ప్రమాణమున నీ యౌషధమును గలిపి తేనెతో సేవించి వెంటనే యుసిరికకాయల రసమును పానముచేయవలెను ఇరువది విధములగు ప్రమేహములు, ఆమదోషము, విషూచిక, విషమజ్వరము, గుల్మము, అర్శస్సు, మూత్రాతి సారము, పిత్తవికారములు, సోమరోగము వీటి నిది శమింపజేయును విశేషముగా వీర్యమును వృద్ధిజేయును

(4) వంగరాజీయరసము

శ్లో॥ రసమేకం త్రయోవంగం వంగసామ్యంతు గంధకం।
మర్దయే ద్దిన మేకంతు కుమారీ రసమర్దితం॥

తత్పిష్టం గోళకంకృత్వా శోషయే ద్ధాతుకజ్జలిం।
కాచకుప్యాం వినిక్షిప్య వాలుకాయంత్ర పాచితం॥
ద్వాదశం యామమాత్రాణి పాచయేద్దృఢవహ్నినా।
స్వాంగశీతలముద్ధృత్య పూజయే చ్ఛినద్రైనతః॥
వంగరాజ మితిఖ్యాతం సేవయే త్కర్షమాత్రకం'
అనుపాన విశేషేణ అసృగ్దర వినాశనం॥
ప్రదరాస్థి స్రవౌ గుల్మం సర్వమేహ కులంజయేత్।
మధు శుక్లేక్షు మేహానాం తలపోటక సంయుతం॥
రక్తమేహశ్చ గోక్షీరైః నవనీతేన వా తథా।
తదన్యేచ ప్రమేహా స్త థాదుంబర రసేనచ॥
అథవా ప్రవినశ్యంతి శిలపష్ట రసాన్వితం।
అశ్మరీ శర్కరాంచైవం హంసపాదీ రసేనచ॥
శ్వదంష్ట్రి రసపానేన సర్వమూత్ర వికారజిత్।
ఇష్టభుక్తాన్నపానేన సర్వరోగా న్వినాశయేత్॥

ర-యో-ర.

శుద్ధరస మొకభాగము, వంగభస్మ మాడుభాగములు, శుద్ధగంధకము మూడుభాగములు ఇటుల గ్రహించి తొలుత రసగంధకములను కజ్జలిజేసి యందు వంగభస్మను జేర్చి యొకదినము కలబందరసముతో జక్కగా మర్దించవలెను పిమ్మట నా పిష్టమును ఒక గోళముగాజేసి యొండించి దీనిని కాచకూపికయందుంచి వాలుకాయంత్రమున పదిరెండు జాములు పాకముజేయవలెను. స్వాంగశీతలమున గ్రహించి మెత్తగా నూరవలెను ఇయ్యది వంగరాజీయారసమనబడును. దీనిని మొత్తె మొక తులము పరిమితిని ప్రతినిత్యము యుక్తప్రమాణమున అనుపానవిశేషములతో సేవించినయెడల ప్రదరము, అస్థిస్రావము, గుల్మము, సమస్త

ప్రమేహములను శమించును మధుమేహము, శుక్లమేహము, ఇక్షుమేహము ఇవి తంగేడుపువ్వుల రసముతో సేవించిన శమించును రక్తమేహము గోక్షీరముతో గాని, నవనీతముతో గాని సేవించిన శమించును. ఇతర మేహములన్నియు మేడిపండ్ల రసముతోగాని, తెలకపిండి రసముతోగాని సేవించిన శమించును హంసపాదిరసముతో సేవించిన అశ్మరి, శర్కర యివి శమించును పల్లేరుకాయల రసముతో సేవించిన సమస్త మూత్రరోగములను బోవును దీనిని సేవించునప్పుడు ఇచ్ఛాపథ్యము ననుసరింపవలెను

జశదము

జశదనామములు

శ్లో॥ జశదం రంగసదృశం రీతిహేతుశ్చ తన్మతం॥ ఆ-ప్ర

జశదము, రంగసదృశము, రీతిహేతు వనునవి జశదనామములు

జశదశోధన - మారణవిధానములు

శ్లో॥ జశదం గిరిజం తస్య దోషాం, శోధన మారణే।
వంగస్యేవ హి బోద్ధవ్యా, గుణాంస్తు ప్రవదామ్యహం॥
ఆ-ప్ర

సత్తు పర్వతములనుండి యుత్పన్నమగును. అందుచే నితర లోహము లందువలె దీనియందుగూడ దోషములుండును కావున దీనికిగూడ శోధనమారణములు జేసియే యుపయోగింపవలెను సత్తునకు శోధన మారణములు వంగమునకువలెనే జేయదగునని తెలియవలెను.

జశదభస్మ గుణములు

శ్లో॥ జశదం తువరం తిక్తం శీతలం కఫపిత్తహృత్।
చక్షుష్యం పరమం మేహా౯ పాండుం శ్వాసంచ
నాశయేత్॥ ఆ-ప్ర

జత్తుభస్మ కషాయరసమును, తిక్తానురసమును, శీతవీర్యమును గలిగియుండును. నేత్రములకు హితమైనది కఫపిత్తములను శమింపజేయును. ప్రమేహమును, పాండువును, శ్వాసను బోగొట్టును.

నాగము

నాగనామములు *

శ్లో॥ సీసకంతు జడం సీసం యవనేష్టం భుజంగమం।
యోగేష్టం నాగ మురగం కువంగం పరివిష్టకం॥
ఆ-శం.

---

* గ్రాహ్యనాగలక్షణము.—"శ్లో॥ ఛేదేకృష్ణం గురు స్నిగ్ధం ద్రుతద్రావ మథోజ్వలం। కృష్ణవర్ణం బహిః శుద్ధం నాగం హిత మతోఽన్యథా॥" ర-ప్ర-సు — తెగగొట్టినప్పుడు నల్లనివర్ణము గలిగియున్నట్టిదియు, మిక్కిలి బరువుగా నుండునట్టిదియు, స్నిగ్ధగుణముగలిగియున్నట్టియు, కరగించినప్పుడు శీఘ్రముగా ద్రవీభూతమై ప్రకాశవంతమైనట్టియు నాగము ఔషధార్థము గ్రహింపదగియున్నది ఇందుకు విరుద్ధమైన లక్షణములుగలది యగ్రాహ్యమని గుర్తింపవలెను

సీసకము, జడము, సీసము, యవనేష్టము, భుజంగమము, యోగేష్టము, నాగము, ఉరగము కువంగము, పరివిష్టకము అనునవి నాగనామములు

నాగశోధనము

శ్లో॥ నిర్గుండికా రజన్యోశ్చ రసే నాగం ప్రవాపయేత్।
ఏవంనాగో విశుద్ధస్స్యాత్ మూర్ఛాస్ఫోటాది నాచరేత్॥
ర-ప్ర-సు

సీసమును కరగించి నిశాచూర్ణయుక్తమగు వావిలాకురసమున వంగమునువలె ఆవాపముజేసిన నయ్యది పరిశుద్ధమగును (ఇట మిగిలిన విశేషములన్నియు వంగశోధన ప్రసంగమున దెలిపిన విషయములను బట్టి గ్రహింపదగియుండును)

నాగభస్మ విధానము *

శ్లో॥ అశ్వత్థ చించా త్వక్చూర్ణం చతుర్థాంశేన నిక్షిపేత్।
మృత్పాత్రే విద్రుతే నాగే లోహదర్వ్యా ప్రచాలయేత్॥
యామైకేన భవే ద్భస్మ తత్తుల్యాతు మనశ్శిలా॥
కాంజికేన ద్వయం పిష్ట్వా పుటే ద్గజపు టేనచ॥

---

* స్వానుభూత సాంప్రదాయమున నాగభస్మ విధానము —నాగమును శుద్ధిజేసిన పమ్మట వంగమునువలె రజనుగాఁగోసి యటులనే నిశాచూర్ణముతోఁగలిపి వర్తిజేసి కాల్చవలెను పిమ్మట శుద్ధోదకముతో క్షాళనముజేసి యెండబెట్టవలెను. పిమ్మట ఖల్వమునందుంచి దీనికి నాల్గవ వంతు శుద్ధమణిశిల చూర్ణమునుజేర్చి కలబందరసముతో

స్వాంగశీతం పునఃపిష్ట్వా శిలయా కాంజికేనచ।
పునఃపచేత్ శరావాభ్యాం ఏవం షష్ఠిః పుటైర్మృతిః॥

ఆ-ప్ర.

శుద్ధిజేసిన నాగమును ఒక శరావమునందుంచి దానిని నిప్పులపై బెట్టి కరగించి యందు నాల్గవవంతు రావిపట్టయొక్కయు, చింతపట్ట యొక్కయు చూర్ణములను కొద్దికొద్దిగా వేయుచు లోహదర్విలో రుద్దు చుండవలెను ఇటుల నొకజాము జేసినచో నాగము చూర్ణరూపమున బరిణమించును పిమ్మట స్వాంగశీతలమున నా చూర్ణమును ఖల్వము నందుంచి యందు దీనికి సమముగా శోధితమణిశిలను జేర్చి కాంజికముతో జక్కగా మర్దించి, చిన్నచిన్న చక్రికలుగా జేసి, శరావసంపుటము నందు వీటిని బంధించి, గజపుటముచే బాకముజేయవలెను స్వాంగశీతల

మూడుదినములు నూరి చక్రికలుజేసి యెండించవలెను. వీటిని శరావసంపుటమునందు బంధించి యేబది పిడకలతో పుటము వేయవలెను స్వాంగశీతలమున నాగమును గ్రహించి వెనుకటివలెనే శుద్ధమణిశిల చూర్ణమును జేర్చి మర్దన పుటపాకములను గావించవలెను ఇటుల సుమారు పదునాలుగు పుటములు వేసినచో బూడిదవర్ణముగల నాగ భస్మ సిద్ధమగును.

రెండవపద్ధతి.—పై విధముగా నిశాచూర్ణసంయోగ మున గాల్చి శోధనముజేసి, వంగమునువలె కేవలము కల బందరసముతో నూరి చక్రికలుగాజేసి యెండించి శరావ సంపుటమున బంధించి ముప్పది పిడకలతో పుటము వేయ వలెను. ఈ విధముగా నైదారుపుటములు వేసినచో సీతవర్ణ ముగల నాగభస్మ సిద్ధమగును.

మున నాగభస్మమును గ్రహించి తిరిగి సమాంశముగ శోధితమణిశిలను గలిపి పైవిధముగనే మర్దన పుటపాకములను గావింపవలెను ఇట్లుల నరువది పుటపాకములు గావించినచో నాగము చక్కని భస్మ యగును

నాగభస్మ గుణములు *

శ్లో॥ నాగః సమీర కఫపిత్త వికారహన్తా సర్వప్రమేహ వన రాజ కృపీటయోనిః। ఉష్ణః సరోరజత రంజనకృద్ద్రవ ణార్శో గుల్మగ్రహణ్యతిస్రుతి క్షుణదాంశుమాలీ॥ నా గస్తు నాగశతతుల్య బలందదాతి వ్యాధింవినాశయతి జీవనమాతనోతి వహ్నిం ప్రదీపయతి కామబలం కరోతి మృత్యుంచ నాశయతి సంతతసేవితఃస.॥ ఆ-ప్ర

---

* అసమ్యగ్శోధిత-మారిత నాగభస్మజ వికారములు —''అశుద్ధః కురుతేనాగ ప్రమేహః క్షయకామలాం। తస్మాత్ సంశుద్ధపవాయం మార్యణీయో భిషగ్వరై ॥ పాకేనహీనౌ కిలనాగవంగౌ కుష్ఠాని గుల్మాంశ్చ తథాతి కష్టాన్। పాండుప్రమే హానలసాద శోథ భగందరాదీన్ కురుతః ప్రభుక్తౌ॥'' ఆ-ప్ర —నాగమును యథోక్తవిధానమున శోధింపకయు, మారితేము గావింపకయు సేవించినచో ప్రమేహము, క్షయము, కామిల, మిక్కిలి దారుణమైన కుష్ఠము, పాండువు, అగ్నిమాంద్యము, శోఫ, భగందరము మున్నగు వ్యాధులు జనించును. కావున నాగవంగములను యథోక్త విధానమున శోధన మారణములను గావించియే సేవింపవలెనని దెలియదగినది.

నాగభస్మ సరగుణమును ఉష్ణవీర్యమును గలిగియుండును. త్రిదోష
ములను శమింపజేయును సమస్త ప్రమేహములను, వ్రణమును, అర్శ
స్సును, గుల్మమును, గ్రహణిని, అతిసారమును బోగొట్టును. ఇది రజ
స్సును రంజింపజేయును మరియు, నాగభస్మను ప్రతినిత్యము సేవించు
చుండినచో నూరుగజములతో తుల్యమైన బలమును గలిగించును. రసా
యనమగును జాఠరాగ్నిని వృద్ధిజేయును కామోద్దీపనము జేయును.

నాగయోగములు

(1) నాగేశ్వర రసము

గద్య॥ పలప్రమితం నాగం తిలతైలే సప్తవారం విశోధ్య,
పశ్చా ద్విస్తీర్ణహండికాయాం ద్రవీకృత్య వర్తుల
పాషాణేన మర్దనపూర్వకం కాసీసస్యోత్తమస్య చూర్ణం
నాగపరిమితం స్వల్పం స్వల్పం దత్వామారయేత్।
మృతం నాగం ఘటీద్వయం వహ్నావేవస్థాప్యం। పశ్చా
ద్భాజనేతచ్చూర్ణందత్వా, ఉష్ణోదకేన సప్తవారంసుధౌతం
ఘర్మ సంశుష్కంచ విధాయ, అర్కదుగ్ధేన ప్రహార
ద్వయం మర్దయేత్। పశ్చాత్త చ్చక్రికాం కృత్వా,
సంశోష్య, శరావసంపుటేధృత్వా, పంచపట్క పరిమితై
ర్వనోపలైః పుటేత్। స్వాంగశీతం గృహీత్వా అనయైవ
రీత్యా రసేన ప్రహారద్వయం మర్దయిత్వా పుటేత్।
పశ్చాత్ పారదః పలమితః, గంధకః అమలసారాఖ్యః
పలప్రమితః, ద్వయోః కజ్జలింకృత్వా పూర్వసిద్ధ మృత
నాగే విమిశ్ర్య మర్దయిత్వా, సహదేవ్యారసేన మర్దయే
త్ప్రహారద్వయం, తతశ్చక్రికాంకృత్వా విశోష్య శరావ

సంపుటేధృత్వా పూర్ణం గజపుటందద్యాత్। తతః స్వాంగశీతం గృహీత్వా, కుమారీరసేనమర్దయేత్, తదుపరి అర్కదుగ్ధేన మర్దయేత్ ప్రహరైకం, పశ్చాత్తచ్చక్రికాంకృత్వా, సంశోష్య శరావసంపుటే ధృత్వాపంచషట్క పరిమితైర్వనోపలై పుటేత్ తదుత్తరంతస్య సహదేవ్యారసేన పుటైకం దద్యాత్, తతః సిద్ధోభాతః॥ అధప్రయోగ.—రక్తికా ద్వయమస్య వాకుచీ చూర్ణేన సహ దేయందినాని చత్వారింశత్, పథ్యంగోధూమ తిలతైలం, ఔషధం భక్షయిత్వా ఘుర్మే ప్రహరైకం స్థేయం, తతోఽల్పదినైర్మండల పాకాజ్జల స్రావోత్తరం క్రమేణ సవర్ణతా। దేవదారు దారుచినీ వాకుచీయుక్తం గళత్కుష్ఠే త్రికటు దేవదారుయుక్తం వాతరక్తే, మూత్రకృచ్ఛ్రే వాకుచీయుక్తం, దుగ్ధోదనం సర్వత్రపథ్యం। ఇతి నాగేశ్వరోరసః॥ ఆ-ప్ర

నాగము నొకపల పరిమితిని గ్రహించి, కరగించి తిలతైలమునం దావాపము జేయవలెను ఇటుల నేడుమారులు జేసిన యయ్యది పరిశుద్ధమగును దీనిని తిరిగి విశాలమైన శరావమునందుంచి కరగించి దీనికి సమముగా నుత్తమజాతి కాసీసమును గ్రహించి దీని నందు కొంచెము కొంచెముగా జేర్చుచు గుండ్రముగనుండు ఒక పాషాణములో రుద్దుచుండవలెను. ఇటుల నాగమును అగ్నిపైననే యుంచి కాసీసముయొక్క పరిమితియంతయు నైపోవువరకు పాషాణముతో రుద్దుచునే యుండవలెను ఇందువలన నాగము చూర్ణరూపమున మారితమగును. పిమ్మట నా నాగము నగ్నిపై రెండుఘడియలకాల మటులనే యుంచవలెను తరువాత నా శరావము నగ్నిపైనుండి తొలగించి స్వాంగశీతలమున

నందుండి నాగచూర్ణమును గ్రహించి, వేరొకపాత్రలోనుంచి పరిశుద్ధమైన జలము నందు బోయుచు నేడుమారులు క్షాళనము జేసి యెండలో నెండించవలెను శుష్కమైన యీ నాగచూర్ణమును ఖల్వమునందుంచి జిల్లేడుపాలతో రెండుజాములు మర్దించి, చక్రికజేసి, ఎండించి శరావసంపుటమున బంధించి యైదారు పిడకలతో పుటము వేయవలెను. స్వాంగశీతలమున దానిని గ్రహించి పైవిధముగ మర్దన పుటపాకములను గావింపవలెను పిమ్మట శుద్ధపారదము నొకపలమును, శుద్ధగంధకము నొకపలమును గ్రహించి కజ్జలిజేసి యందు పై నాగభస్మను జేర్చి కలియనూరి సహదేవీమూలరసముతో రెండుజాములు మర్దించి, చక్రికజేసి యెండించవలెను పిమ్మట దీనిని శరావసంపుటమున బంధించి యొక గజపుటమున పాకముజేయవలెను స్వాంగశీతలమున గ్రహించి కలబంద రసముతో నొకజామును, జిల్లేడుపాలతో నొకజామును మర్దించి చక్రికజేసి యెండించి, శరావసంపుటమున బంధించి యైదారు పిడకలతో పుటము వేయవలెను స్వాంగశీతలమున దానిని గ్రహించి సహదేవీమూలరసముతో మర్దించి పైవిధముగనే పుటము వేయవలెను. స్వాంగశీతలమున గ్రహించి మెత్తగా చూర్ణించవలెను ఇటుల సిద్ధముజేయబడి నట్టిది నాగేశ్వరరసమనబడును దీనిని రెండు రక్తికల ప్రమాణమున వాకుచీ చూర్ణముతో జేర్చి నలుబదిదినములు సేవించవలెను గోధూమము, తిలతైలము పథ్యమునందు జేర్చుకొనవలెను ఈ యౌషధము నిటుల సేవింపుచు ప్రతినిత్యము ఒకజాము ఎండలో గూర్చుండవలెను. ఇటుల జేయుటవలన కొలదిదినములలో మండల కుష్ఠరోగికి మండలములందు పాకమేర్పడి అందుండి దుష్టజలము బయటకు స్రవించిపోయి, యచ్చటి శుష్కత్వమేర్పడి క్రమముగా శరీరముతో సమమైన వర్ణమేర్పడును ఇటులనే గళత్కుష్ఠమున దేవదారు, దాల్చినిచెక్క, బావంచాలు వీని చూర్ణముతో గలిపి పైవిధముగనే సేవించవలెను. వాతరక్తమున త్రికటుకములు, దేవదారు వీని చూర్ణముతోను, మూత్రకృచ్ఛ్రమున

పాతంచాల చూర్ణముతోను సేవించవలెను ఈ యౌషధమును సేవించు నప్పుడు దుగ్ధోదనమును భుజించవలెను

(2) నాగరసాయనము

శ్లో॥ ఏవం నాగోద్భవం భస్మతాప్య భస్మార్ధభాగికం॥
పాదంపాదం క్షి పేద్భస్మ శుల్బస్య విమలస్యచ॥
కాంతాభ్ర సత్వయోశ్చాపి స్ఫటికస్య పృథక్ పృథక్।
సర్వ మేకత్ర సంమూర్ఛ్య పుటే త్రిఫలవారిణా॥
త్రింశ ద్వనగిరిండైశ్చ త్రింశద్వారం విచూర్ణ్యచ।
వ్యోషవేల్లక చూర్ణైశ్చ సమాంశైః సహమేళయేత్॥
మధ్వాజ్యసహితం హన్తి ప్రలీఢం వల్లమాత్రయా।
అశీతివాతిజాన్ రోగాన్ ధనుర్వాతం విశేషతః॥
కఫరోగా నశేషాంశ్చ మూత్రరోగాంశ్చ సర్వశః।
శ్వాసంకాసం క్షయంపాండుం శ్వయథుం శీతకజ్వరం॥
గ్రహణీ మామదోషంచ వహ్నిమాంద్యం సుదుర్జయం।
సర్వా నుదకదోషాంశ్చ తత్తద్రోగానుపానతః॥

ర-ర-స.

నాగభస్మ ఒకభాగము, స్వర్ణమాక్షికభస్మ అర్ధభాగము, తామ్రభస్మ నాల్గవభాగము, విమలభస్మ నాల్గవభాగము, కాంతలోహ భస్మ నాల్గవభాగము, అభ్రకసత్వభస్మ నాల్గవభాగము పొంగించిన స్ఫటికచూర్ణము నాల్గవభాగము ఇటుల గ్రహించి త్రిఫలాకషాయముతో మూడుదినములు బాగుగా మర్దించి చక్రికలుజేసి యెండించవలెను పిమ్మట వీనిని శరావసంపుటమునందు బంధించి ముప్పదిపిడకలతో పుటముచేయవలెను స్వాంగశీతలమున గ్రహించి తిరిగి త్రిఫలాకషాయ

ముతో మర్దనచేసి, ముప్పదిపిడకలలో పుటపాకమును గావింపవలెను ఈ విధముగ ముప్పది పుటములను వేయవలెను పిమ్మట మెత్తగా చూర్ణించి యీ యౌషధమునకు సమముగా త్రికటుచూర్ణమును, విడంగ చూర్ణమును గలిపి యొక వల్లప్రమాణమున మధుఘృతములతో జేర్చి సేవింపవలెను ఇందువలన నెనుబది వాతవ్యాధులును, విశేషముగా ధనుర్వాతమును సమస్తకఫరోగములను, మూత్రజవ్యాధులును, శ్వాస, కాస, క్షయము, పాండువు, శోథ, శీతజ్వరము, గ్రహణి, ఆమదోషము, అగ్నిమాంద్యము నున్నగువ్యాధులు శమించును

లోహము

లోహనామములు *

శ్లో॥ లోహోఽస్త్రీశస్త్రకం తీక్ష్ణం పిండం కాలాయసాయసీ॥
ఆ-ప్ర.

లోహము, శస్త్రకము, తీక్ష్ణము, పిండము, కాలాయసము, అయము అనునవి లోహనామములు.

---

* లోహభేదములు —"ముండంతీక్ష్ణం తథాకాంతం ఇతిలోహం త్రిధామతం। ముండంతు త్రివిధంతత్ర మృదు కుంఠం కడారకం। తీక్ష్ణకంషడ్విధం ప్రాహుః ఖరాఖ్యం సారసంజ్ఞకం॥ హృన్నాల మపరంతారావట్టం వాజిరకాలకం। కాంతం పంచవిధం జ్ఞేయం భ్రామకం చుంబకం తథా। కర్షకం ద్రావకం తద్వత్ రోమకాంతంచ పంచమం॥ ఏకాస్యం ద్విముఖం త్ర్యాస్యం వేదాస్యం శరవక్త్రకం। సర్వతో

లోహ శోధనము *

శ్లో॥ సువర్ణరూప్యతామ్రాయః పత్రాణ్యగ్నౌ ప్రతాపయేత్ ।
కృత్వాకంటక వేధీని దృష్ట్వా వహ్నౌ సమానిచ॥

ముఖమిత్యేవ ముత్తమాధమ కాంతకం॥" అ-ప్ర, "కనిష్ఠంస్యా దేకముఖం మధ్యం ద్వి త్రిముఖం భవేత్ ॥ చతుః పంచముఖం శ్రేష్ఠం ఉత్తమం సర్వతోముఖం॥ ర-ర-స ——ముండలోహము తీక్ష్ణలోహము, కాంతలోహము అని లోహము మూడువిధములుగా నుండును అందు ముండలోహము - మృదు, కుఠరము, కడారకము అని మూడు విధములుగ నుండును తీక్ష్ణలోహము - ఖరము, సారము, హృన్నాలము, తారావట్టము, వాజిరము, కాలకము అని యారు విధములుగా నుండును. కాంతలోహము- భ్రామకము, చుంబకము, కర్షకము, ద్రావకము, రోమకము అని యైదు విధములుగా నుండును వీనిలో కాంతలోహము ఏకముఖము, ద్విముఖము త్రిముఖము, చతుర్ముఖము, పంచముఖము, సర్వతోముఖము అని తిరిగి యారువిధములుగా నుండును ఈ యేకముఖాది కాంతలోహములలో నేకముఖము గలది కనిష్ఠమైనదిగను, ద్విముఖ త్రిముఖములుగలది మధ్యమముగను, చతుర్ముఖ పంచముఖములుగలది శ్రేష్ఠమైనదిగను, సర్వతో ముఖములు గలదియు త్తమమైనదిగను గణింపబడును.

* (1) శోధనాదికర్మలకు గ్రాహ్యములగు లోహ భేదములు——"ముండాచ్ఛతగుణంతీక్ష్ణం తీక్ష్ణాత్ కాంతం

నిషించే త్రిప్తత్రాని త్రైలే తక్రే గవాంజలే।
కాంజికేచ కుళుత్థానాం కషాయేస్తథా పృథక్॥
ఏవం స్వర్ణాదిలోహానాం విశుద్ధిః సంప్రజాయతే॥

ఆ-ప్ర

శతాధికం। తస్మాత్ ముండం పరిత్యజ్య తీక్ష్ణం వా కాంత ముత్తమం॥'' ఆ-ప్ర.—ఈ లోహభేదములలో ముండ లోహముకంటె తీక్ష్ణలోహము శతగుణములుగను, తీక్ష్ణలోహముకంటె కాంతలోహము శతాధికగుణములుగను శ్రేష్ఠమైనవిగనుండును కావున శోధనాదిక్రియలకు తీక్ష్ణలోహమునుగాని, కాంతలోహమునుగాని గ్రహింపవలెను

(2) తీక్ష్ణకాంతలోహ లక్షణములు —''కాసీసామల కల్కాక్తే లోహేఽంగం దృశ్యతే స్ఫుటం। తీక్ష్ణలోహంతదుద్దిష్టం మారణాయోత్తమం విదుః॥'' ఆ-ప్ర —అన్నబేదిని అమ్లద్రవముతో నూరి లోహఖండమునకు లేపనముజేసి చూచినచో నందు ఎచ్చటెచ్చట బొబ్బలు గానుపించునో యా లోహఖండముపై నచ్చటచ్చట తీక్ష్ణలోహాంశములున్నట్లు తెలిసికొని వాటినిమాత్రమే మారణకర్మకు గ్రహించవలెను ''జీర్ణ శస్త్రాదిఖండావా పురాణాయంత్రఖండకాః। తీక్ష్ణజాస్తేహి గృహ్ణంతి మారణార్థం భిషగ్వరాః॥'' ఆ-ప్ర —పైనిజెప్పిన లక్షణములనుబట్టి తీక్ష్ణలోహాంశములను గ్రహించి తయారుచేయబడిన ప్రాత శస్త్రఖండములనుగాని, ప్రాత యంత్రఖండములను (కంసాలులవద్ద బంగారు వెండి మున్నగు లోహములనుండి తీగెలు దీయు

లోహ సామాన్యమునంతను మిక్కిలి పలుచగానుండు రేకుల వలె సాగగొట్టి, కొలిమిలో నెఱ్ఱగ గాల్చి, తిలతైలమునందు, తక్రము నందు, గోమూత్రమునందు, కులుత్థ కాంజికమునందును, కులుత్థ కషాయమునందును ప్రత్యేక ప్రత్యేకముగా నేడుమారులు ముంచిన యయ్యవి పరిశుద్ధములగును

టకు సన్నని రంధ్రములుగలిగి రెండుఁవ్రేళ్ల వెడల్పైన దీర్ఘముగానుండు "కమ్మెచ్చు" అను పనిముట్టు) గాని మారణ కర్మకు గ్రహించవలెను. "యత్పాత్రే న ప్రసరతిజలే తైలబిందుః ప్రతప్తే హింగుర్గంధం త్యజతిచనిజం తిక్తతాం నింబకల్కః। తప్తం దుగ్ధం భవతి శిఖరాకారకం నైతి భూమిం కృష్ణాంగః స్యాత్సజలచణకః కాంతలోహం తదుక్తం॥" ఆ-ప్ర —ఏ లోహపాత్రయందు జలమును బోసి బాగుగా కాచి యందు తైలబిందువును విడిచినచో నయ్యది చుట్టు ప్రక్కలకు ప్రసరించక యటులనే స్థిరముగనుండునో, యే లోహపాత్రయందు హింగు కల్కముగాని వేపాకుల కల్కము గాని పూసినచో నయ్యవి నిజగుణమును విడచునో అనగా హింగు తన గంధమును, వేపాకు తన చేదుగుణమును విడచునో, ఏ లోహపాత్రయందు పాలుపోసి కాచినప్పుడు అయ్యవి పైకి మెత్తుగా పొంగియు బయట పడిపోకుండ నందేయుండునో, యే లోహపాత్రయందు నీళ్లుపోసి యందు సెనగలను వేసియుంచినచో నయ్యవి నల్లబడిపోవునో యట్టి లోహము ఉత్తమమైన కాంతలోహముగా గుర్తించి శోధనాదికర్మలకు గ్రాహ్యమైనట్లు దెలియవలెను.

తీక్ష్ణలోహమునకు విశేష శోధనము

శ్లో॥ తైలతక్రాది సంశుద్ధం లోహం శోధ్యం విశేషతః।
ప్రోక్తదోష వినాశాయ త దిదానీ మిహోచ్యతే॥
త్రిఫలాష్ట గుణేతోయే త్రిఫలా షోడశం పలం।
తత్క్వాథే పాదశేషేతు లోహస్య పలపంచకం॥
కృత్వా పత్రాణి తప్తాని సప్తవారం నిషేచయేత్।
ఏవం ప్రలీయతే దోషో గిరిజో లోహసంభవః॥

ఆ-ప్ర

పై విధముగ తీక్ష్ణలోహపత్రములను తైలతక్రాదులందు శోధించిన పిమ్మట అందుండి యైదుపలముల పరిమితిని యా పత్రములను గ్రహించి, పదియారు పలముల త్రిఫలాచూర్ణమును నూట యిరువది యెనిమిది పలముల జలములో వేసి నాల్గవభాగము మిగులునట్లు కషాయము గాచి, వడియగట్టి యందు పై లోహపత్రముల చెఱ్ఱగా గాల్చి యేడు మారులు ముంచవలెను ఇటుల జేసినచో లోహము నంటియున్న గిరి దోషము తొలగును ఇట్టి విశేష శోధనము గావించినపిమ్మటనే లోహమునకు మారణసంస్కారము గావించవలెను.

కాంతలోహమునకు విశేష శోధనము

శ్లో॥ శశరక్తేన సంలిప్తం కిం వార్కా పయసాయసం।
దలంధహుతాశనే ధ్మాతం సిక్తం త్రైఫలవారిణా॥
త్రిశః కాంతస్య సంశుద్ధి రిత్యేవం పరమం భవేత్॥

ఆ-ప్ర

కాంతలోహమును తైలతక్రాదులతో శుద్ధిజేసిన పిమ్మట నా దళ్ళములకు చెవుల పిల్లి రక్తమును బూసి యారబెట్టిన పిమ్మట జిల్లేడుపాలను

నూడా బూడి కొలిమియందు వాటి నెఱ్ఱగా గాల్చి త్రిఫలాకషాయమున మూడుమారులు ముంచవలెను ఇటుల జేసినయెడల కాంతలోహము త్తమ శోధనసంస్కారమును బొంది మారణార్థ ముపయోగింపదగి యుండును

తీక్ష్ణలోహ - కాంతలోహభస్మ విధానము *

శ్లో॥ శాణాకృష్టమయోరజస్త్రిదివసం పిష్టం వరావారిణా
యద్వా రక్త పునర్నవాదళరసైర్యద్వాద్రి కర్ణీరసైః।
చాంగేరీ సలిలై స్తథైవ సలిలై ర్వాసీరవాసీరజైః
త్రింశద్భస్తి పుటైః పరైర్జలతరంస్యాద్భస్మ జంబూ
ప్రభం॥ అ-ప్ర.

---

* (1) లోహములకు పారదసహితముగ మారణము జేయుటయందు గల ఆవశ్యకత.—''పారదేన వినాలోహం యః కరోతి పుమానిహ। ఉదరేతస్య కిట్టాని జాయంతే నాత్రసంశయః॥'' అ-ప్ర —లోహములను పాదరసముతో సమ్మిశ్రము జేయక యే కేవలము మూలికాదులతో మారితములు గావించి యుపయోగించినచో నందువల్ల శరీరము నందు కిట్టములు సంభవించును. కావున లోహములనన్నిటిని పారదసహితముగనే మారితములు గావించి సేవించవలెను

(2) స్వానుభూత సాంప్రదాయమున లోహ - కాంతముల మారణవిధానము.—రెండువీశెల పరిమితిగల లోహములను గ్రహించి కోష్ఠియంత్రమున నెఱ్ఱగ గాల్చి త్రిఫలాకషాయమున నేడుమారులు ముంచవలెను. పిమ్మట

యథావిధిగ శుద్ధిజేయబడిన తీక్ష్ణలోహదళములనుగాని, కాంత లోహదళములనుగాని ఆకురాయితో సన్నని రజనుగా గోసి, యీ చూర్ణమును ఖల్వమునంచుంచి త్రిఫలాకషాయముతోగాని, యెర్రగన్నేరాకుల రసముతోగాని, విష్ణుక్రాంతరసముతోగాని, పులిచెంచలియాకు రసముతోగాని నీటిబ్రబ్బలి రసముతోగాని మూడుదినములు జక్కగా మర్దించవలెను పిమ్మట చిన్నచిన్న చక్రికలుగాజేసి యెండించి, వీటిని శరావసంపుటమున బంధించి యొక గజపుటమున పాకముజేయవలెను ఇటుల ముప్పది పుటములుగాని, అంతకు హెచ్చుగాగాని వేసినచో నయ్యది నేరేడు చిగుళ్లవంటి వర్ణముగల భస్మలగును

తీక్ష్ణలోహభస్మ గుణములు :

శ్లో॥ లోహం శీతం సరం తిక్తం మధురం తువరంగురు।
రూక్షం వయస్యం చక్షుష్యం లేఖనం వాతలం జయేత్ ॥

త్రిఫలాకషాయముతో మూడుదినములు మర్దించి చిన్న చిన్న చక్రికలుగాజేసి యెండించి శరావసంపుటమున బంధించి మూడువందల పిడకలతో పుటము వేయవలెను స్వాంగశీతలమున దీసి తిరిగి పైవిధముగ మర్దన పుటములతో పది పుటములు ముగించవలెను పిమ్మట జంబూత్వగ్రసముతో మర్దించుచు నాలుగుపుటములు వేయవలెను జంబూ పల్లవముతో సమానమైన వర్ణములుగలిగి చక్కని భస్మలగును

: (1) లోహభస్మ కమృతీకరణ విధానము.—— "ద్విగుణే త్రిఫలాక్వాథే ఖల్వే పిష్ట్వాప్యయోరజః। విపచే న్మధ్యపాకేన సర్వవ్యాధి జరాపహం॥" ఆ. ప్ర.—యథోక్త

కఫం పిత్తం గరం శూలం శోఫార్శః ప్లీహపాండుతాః।
మేదో మేహ కృమిశ్రాకుష్ఠం ॥ ఆ-ప్ర

విధానమున మారితమైన లోహభస్మను ఖల్వమునందుంచి యందు ద్విగుణముగా త్రిఫలా కషాయమును జేర్చి కలియ నూరి, యాపిష్టము నొక యినుపబాణలిలోనికి గ్రహించి యగ్నిపైనుంచి కొంచెము ద్రవశేషముండునట్లు పాకము జేయవలెను ఈవిధముగ సిద్ధము జేయబడినట్టి లోహభస్మ సమస్తవ్యాధులను బోగొట్టి ముసలితనము రాకుండ కాపాడును

(2) అసమ్యక్ శోధిత-మారిత లోహభస్మ వికారములు.—"షండత్వ కుష్ఠామయ మృత్యుదంభవేత్ హృద్రోగశూలౌ కురుతేఽశ్మరీంచ। నానారుజానాంచ తథా ప్రకోపం కరోతి హృల్లాసమశుద్ధలోహం॥ జీవహారి మదకారి చాయసం దేహశూల కృదసంస్కృతంధ్రువం। పాటవం వతనుతే శరీరకే దారుణాం హృదిరుజాంచ యచ్ఛతి॥" ఆ-ప్ర —లోహములు యథోక్తవిధానమున శోధన మారణ సంస్కారములను బొందించకున్నచో షండత్వము, కుష్ఠము, హృద్రోగము, శూల, అశ్మరి, హృల్లాసము మున్నగు వికారములను గలిగించును. మత్తును గలిగించును. శరీరపాటవమును బోగొట్టును దారుణమైన హృదయశూలను బుట్టించి క్రమముగా మరణమును గలిగించును.

(3) లోహభస్మ సేవనయందపథ్యములు.—కూష్మాండం తిలతైలంచ మాషాన్నం రాజికాం తథా।

తీక్ష్ణలోహభస్మ తిక్తరసమును, మధురకషాయానురసములను, సరగురు రూక్షగుణములను, శీతవీర్యమును గలిగియుండును వయస్సును బెంచును నేత్రములకు హితమైనది లేఖనము వాతమును వృద్ధిజేయును కఫపిత్తములను శమింపజేయును గరవిషము, శూలలను, శోఫను, అర్శస్సును, ప్లీహవృద్ధిని, పాండురోగమును, మేదస్సును, ప్రమేహమును, కృములను, కుష్ఠమును బోగొట్టును

కాంతలోహభస్మ గుణములు

శ్లో॥ కాంతాయః కామలాశోఫ కుష్ఠాని క్షయగుల్మకౌ।
శూలోదరార్శః ప్లీహాన మామవాతం భగందరం॥
అమ్లపిత్తం యకృచ్చాపి శిరోరోగం హరేద్ధ్రువం।
బలంవీర్యం వపుఃపుష్టిం కురుతేఽగ్నిం వివర్ధయేత్॥
సర్వాన్ గదాన్ విజయతే కాంతలోహం నసంశయః॥
ఆ-ప్ర.

కాంతలోహభస్మ బలమును, వీర్యమును, శరీరమునకు పుష్టిని గలిగించును జాఠరాగ్నిని వృద్ధిపొందించును కామిల, శోఫ, కుష్ఠము, క్షయము, గుల్మము, శూల, ఉదరము, అర్శస్సు, ప్లీహావృద్ధి, ఆమవాతము, భగందరము, అమ్లపిత్తము, యకృద్వృద్ధి, శిరోరోగము మున్నగు సమస్తవ్యాధులను బోగొట్టును

మద్య మమ్లం మసూరాంశ్చ త్యజే ల్లోహస్య సేవకః।''
ఆ-ప్ర.—లోహభస్మను సేవించునప్పుడు గుమ్మిడికాయను, నువ్వులనూనెను, మినుమును, ఆవాలను, మద్యమును, అమ్లరసమును, చిరుసెనగలను వర్జింపవలెను.

తీక్ష్ణలోహ - కాంతలోహ యోగములు

(1) నవాయసలోహము

శ్లో॥ త్ర్యూషణం త్రిఫలాముస్తం విడంగం చిత్రకం సమం।
నవాయో రజసో భాగా స్తచ్చూర్ణం మధుసర్పిషా॥
భక్షయే త్పాండుహృద్రోగ కుష్ఠార్శః కామలాపహం॥

భై - ర

త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు, వాయువిడంగములు, చిత్రమూలము వీటి నొక్కొక్క భాగముచొప్పున గ్రహించి మృదువుగా చూర్ణించవలెను లోహభస్మము తొమ్మిదిభాగములు అనగా పైవాని మొత్తమునకు సమముగా గ్రహించి యీ రెండింటిని గలియ నూరిన యది నవాయసలోహమని చెప్పబడును దీనిని మధుఘృతములతో జేర్చి సేవించినచో పాండు, హృద్రోగము, కుష్ఠము, అర్శస్సు, కామిల యివి శమించును.

(2) లోహపర్పటి

శ్లో॥ సమాంగంధరసౌ కృత్వా కజ్జలీకృత్య యత్నతః।
శుద్ధలోహస్య చూర్ణంతు రసతుల్యం ప్రదాపయేత్॥
ఏకీకృత్య తతో యత్నా ల్లోహపాత్రే ప్రమర్దితం।
ఘృతప్రలిప్త దర్వ్యాంతు స్వేదయే న్మృదునాగ్నినా॥
ద్రవీభూతం సమాహృత్య ఢాలయేత్ కదలీదలే।
చూర్ణీకృత్య సుఖార్థాయ పథ్యభుగ్భిః ప్రసేవ్యతే॥
శీతోదకానుపానంవా క్వాథంవా ధాన్యజీరయోః।
లోహేన పర్పటీహ్యేషా భక్ష్యాలోకస్య సిద్ధిదా॥

రక్తికైకాం సమారభ్య వర్ధయేద్రక్తికాం క్రమాత్।
సప్తాహంవా ద్వయంవాపి యావదారోగ్య దర్శనం॥
సూతికాంచ జ్వరంచైవ గ్రహణీ నుతి దుస్తరాం।
ఆమశూలార్తినారాంశ్చ పాండురోగం సకామలం॥
ప్లీహాంచ మగ్నిమాంద్యంచ భస్మకంచ తథైవచ।
ఆమవాత ముదావర్తం కుష్ఠాన్యష్టాదశైవతు।
ఏవమాదీం స్తథారోగా న్గరాంశ్చ వివిధానిచ।
హన్త్యనేన ప్రయోగేణ వపుస్స్యా న్నిర్మలః సుఖీ॥
జీవేద్వర్షశతంపూర్ణం వలీ పలితవర్జిత।
భోజనం రక్తశాలీనాం త్యక్త్వాశాకం విదాహిచ॥
ఆమ వాత ప్రకోపంచ చింతనం మైథునంతథా।
ప్రాతరుత్థాయ సంసేవ్యా విధి నాయుః ప్రవర్థిని॥

భై-ర.

యథోక్తవిధానమున శుద్ధిజేసిన గంధకమును, పాదరసమును సమభాగములుగ గ్రహించి కజ్జలిగా ఖల్వమునందు నూరవలెను. పిమ్మట శుద్ధిజేయబడిన లోహచూర్ణమును పాదరసమునకు సమముగా గ్రహించి, పై కజ్జలిలో జేర్చి వేరొక లోహపాత్రయందు వేసిన చక్కని కలియ నూరవలెను. పిమ్మట నొక లోహపాత్రయందు ఘృతమును వేసి యందు నీ చూర్ణమును జేర్చి యా పాత్రని మృద్వగ్నిపైనుంచి ప్రకాశపజేయవలెను. ఆది బాగుగా ప్రవహించినట్లు తెలిసికొని గోమయముపై శలత యరటి యాకునుంచి దానిపై యా ద్రవీభూతమైన యౌషధద్రవ్యమును జాగ్రత్తగా బోసి దానిపై తిరిగి రెండవ యరటియాకును గప్పి దానిపై గోమయము నుంచవలెను. స్వాంగశీతలమున నర్పటి యాకృతి గోల్పునట్టి యౌషధమును గ్రహించి ఖల్వమునందు మెత్తగా నూరి యుంచుకొనవలెను.

ఇటుల సిద్ధముచేయబడినట్టిది లోహపర్పటి యని వ్యవహరింపబడును. దీనిని శీతోదకానుపానములోగాని, ధనియాలు జీలకర్ర వీని కషాయముతోగాని సేవించుచు పథ్యమైన యాహారమును భుజించుచుండవలెను ఒకరక్తికా ప్రమాణమున ఆరంభించి ప్రతిదిన మొక్కొక్క రక్తికచొప్పున మాత్రను హెచ్చించుచు నేగదినములుగాని, పదునాలుగు దినములుగాని సేవించవలెను లేక, ఆరోగ్యము కలుగువరకును సేవింపవచ్చును ఇందువలన సూతికావాతము, జ్వరము, అతిదుస్తరమగు గ్రహణి, ఆమశూల, అతిసారము, పాండువు, కామిల, ప్లీహవృద్ధి, అగ్నిమాంద్యము, భస్మకము, అనువాతము, ఉదావర్తము, అష్టాదశకుష్ఠువులు, గరవిషవికారములు మున్నగువ్యాధులు శమించును మరియు నీ యౌషధసేవనవలన వలీపలితములు నశించి సుఖముగ నూరువర్షములు జీవింపగలుగును దీనిని సేవించునప్పుడు విదాహికరములగు శాకములను, ఎర్రధాన్యపు అన్నము, ఆమవర్ధకములగువానిని, వాతప్రకోపకరములగు వానిని, చింతించుటను, మైథునమును విడిచిపెట్టవలెను

(3) ధాత్రీలోహము

శ్లో॥ ధాత్రీచూర్ణాన్యష్టౌపలాని చత్వారి లోహచూర్ణస్య।
యష్టీ మధుకరజశ్చ ద్విపలం దద్యాత్ పటుఘృష్టం॥
అమృతా క్వాథేన తచ్చూర్ణం భావ్యంచ సప్తసప్తాహం।
చండాతపేషు శుష్కంభూయః పిష్ట్వాన వేషు కేస్థాప్యం॥
ఘృతమధునా సంయుక్తం భక్తాదౌమధ్యతస్తథాన్తేచ।
త్రీనపివారాన్ఖాదేత్ పథ్యందోషాను బంధేన॥

N. B.—(3) ఈ యోగమునందలి చూర్ణములను వస్త్రఖాళితము చేసినవానినే గ్రహించవలెనని దెలియవలెను.

భక్తస్యాదౌ శమయతి రోగాన్ పిత్తానిలోద్భూతాన్।
మధ్యేఽన్నే విష్టంభం జయతి నృణాం విదగ్ధతే చాన్నం॥
పానాన్నకృతాన్ దోషాన్ భక్తాన్తే శీలితం జయతి।
ఏవం జీర్యతి చాన్నం శూలం నృణాం సుకష్టమపి॥
హరతి చ సహసా యుక్తో యోగశ్చాయం జరత్పిత్తం।
చక్షుష్యః పలితఘ్నః కఫపిత్త సముద్భవాన్ జయతి॥

భై-ర.

ఉసిరికకాయలచూర్ణ మెనిమిదిపలములు, లోహభస్మ నాలుగు పలములు, మధుయష్టిచూర్ణము రెండు పలములు ఇటుల గ్రహించి, ఖల్వమునందుంచి యందు తిప్పతీగె కషాయమును బోసి మూడుదినములు చక్కగా మర్దించవలెను, పిమ్మట తీక్ష్ణముగ నెండలో నెండించవలెను. ఈ చూర్ణమును తిరిగి తిప్పతీగె కషాయముతో గాఢముగా నారిపోవువరకు నూరి వేరొకపాత్రలో భద్రపరచవలెను ఇటుల సిద్ధము చేయబడినట్టిది ధాత్రీలోహ మనబడును దీనిని మాత్రాపరిమితి ననుసరించి మధుఘృతములతో జేర్చి భోజనమున కాదిమధ్యావసానకాలములందు సేవించినచో వాతాదిదోషజములగు వ్యాధుల శమించును అందు భోజనమున కాదియందు సేవించినచో పిత్తవాతదోష సంబంధములగు వికారములు శమించును. భోజనమధ్యమున సేవించినచో విష్టంభము నశించి ఆహారము చక్కగా జర్ణమగును భోజనాంతమున సేవించినచో అన్నపానముల వలన నేర్పడు దోషవికృతి శమించును ఇటుల దోషవికృతులెల్ల శమించి యాహారము జీర్ణమై యతికష్టసాధ్యమగు శూలగూడా బోవును మరియు, నేత్రములకు హితమైనది పలితమును బోగొట్టును కఫపిత్తజ వికారములు శమించును.

(4) కాంతవల్లభరసము

శ్లో॥ కాంతం షోడశభాగంచ చతుర్దశ త్వయోరజః।
కిట్టం ద్వాదశకంచైవ దశభాగంతు టంకణం॥
మనశ్శిలాష్టభాగాని షడ్భాగంచ శిలాజతు।
సర్వత్ర చ సమంసూతం గంధకంచాపి తత్సమం॥
హంసపాదీ రసేనైతత్సర్వం సమ్మర్దయే ద్భిషక్।
శుష్కం కాచఘటేక్షిప్త్వా వాలుకాయంత్రగంపచేత్॥
సప్తరాత్రంతు తత్పక్త్వా స్వాంగశీతల ముద్ధరేత్।
భూయః పిష్ట్వాతు పూర్వోక్తరసేన పరిశోషితం॥
చూర్ణితం మధునాయోగ్యం నిష్కార్ధంచ సుసేవితం।
పాండురోగం క్షయంగుల్మం గ్రహణీరోగనాశనం।
కాసం శ్వాసం జ్వరంఛర్ది ప్లీహోదర మరోచకం॥
మందాగ్నిం కుష్ఠరోగంచ మూలరోగం భగందరం।
దృష్టిపుష్టికరం కాంతివర్ధనం బలవర్ధనం॥
సర్వపాండు క్షయంచైవ లోకస్యారోగ్యదాయకం।
కాంతవల్లభనామోఽయం విష్ణుదేవేన నిర్మితం॥

ర-యో-ర

కాంతలోహభస్మ * పదియారుభాగములు, లోహభస్మ పదునాలుగుభాగములు, మండూరభస్మ పదిరెండుభాగములు, శోధితటంక

---

* ఈ యోగము రసాయనార్థమై కల్పింపబడినట్టిది ఇందు కొందరు కాంతలోహము, లోహము, మండూరము అను వాటిని శుద్ధిజేసి, మృదుచూర్ణములుగాజేసి చేర్చు

ణము సదిభాగములు, శోధితమణిశిల యెనిమిదిభాగములు, గోమూత్ర శిలాజతు ఆరుభాగములు, ఈ పైవాటి మొత్తమునకు సమము శోధిత పాదరసము, అంతియేభాగము శోధితగంధకము ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిజేసి యందు మిగిలిన ద్రవ్యములను జేర్చి హంసపాదియాకు స్వరసములో మూడుదినములు చక్కగా నూరి గుండ లెట్టవలెను. పిమ్మట మెత్తగా చూర్ణించి కాచకూపికయందు నింపి, దానిని వాలుకాయంత్రమున నిలిపి రెండుదినములు క్రమాగ్నులతో పాకము చేయవలెను. స్వాంగశీతలమగున నందుండే దూపధమును గ్రహించి, మెత్తగా నూరి తిరిగి హంసపాదియాకు స్వరసములో మర్దించి యుపయోగింపవలెను. ఇటుల సిద్ధమై యుండినట్టిది కాంతవల్లభరసమని వ్యవహరింపబడును. అర్ధనిష్కప్రమాణమున తేనెతో సేవించిన పాండు రోగము, క్షయము, గుల్మము గ్రహణి, కాసము, శ్వాసు, జ్వరము, ఛర్ది, ప్లీహావృద్ధి అరుచి, అగ్నిమాంద్యము, కుష్ఠురోగము, అర్శస్సు, భగందరము మున్నగువ్యాధులు శమించును. మరియు, దీని సేవనవలన దృష్టిబలమును, ధాతుబలమును, కాంతియు చేర్పడును విశేషముగ పాండురోగములను బోగొట్టి ఆరోగ్యమును గలిగించును.

కొందరు, మరికొందరు ఈ కాంతాదిలోహముల భస్మలను జేర్చుకొందురు ఇటుల రెండు సాంప్రదాయములు ప్రచారమునందున్నవి. ఈ యౌషధము రసాయనమగుటచే లోహములను గంధకాది ద్రవ్యముల సహాయమున పాదరసమునందు జారణము జేయవలసియున్నది అటుల లోహజారితమగు రసమునకే రసాయనత్వము సిద్ధించును. అందుచే నిజలోహముల చూర్ణములనే యీ యోగమున జేర్చుకొనవలెనని తెలియనగును

(5) లోహరసాయనము

శ్లో॥ సూతమేకం ద్విభాగంధం లోహభస్మ త్రయో౽ సమం।
సర్వం సమ్మర్ద్య ఖల్వేషు కజ్జలీం కారయేద్బుధః॥
కుమారీ స్వరసేనైతత్ మర్దయేత్త్రిదినం తతః।
గుళికాంతు విధాయాథ తామ్రసంపుటగాం న్యసేత్॥
త్రిదినం ధాన్యరాశౌతు తత ఉద్ధృత్య మర్దయేత్।
సురసా త్రికటువాసానాం గుడూచీ చిత్రమూలయోః।
పృథగ్విమర్దయేత్సమ్యగ్వాసరాణ త్రీణ్ ప్రయత్నతః॥
తత్సర్వం లోహపాత్రస్థం భూయోభావ్యం ఖరాతపే।
త్రిఫలాబిస నిర్గుండీ దాడిమత్వగ్రసైః పృథక్॥
భృంగరాజస్యతథా కురంటక పలాశయోః।
మోచాకందస్య చరసైః త్రివారం పరిశోషయేత్॥
యుక్తానుపాన సహిత సేవ్యోమాష ప్రమాణతః।
ఏషలోహరసాయన స్సర్వరోగనికృంతనః॥
ఆయుస్తేజోబలంచైవ వర్ధయే న్నాత్ర సంశయః।
సర్వవ్రణా నండవృద్ధిం నాశయే దితికీర్తితః॥

ర-యో-ర.

శుద్ధిజేయబడిన పాదరస మొక భాగము, శుద్ధిజేయబడిన గంధకము రెండుభాగములు, లోహభస్మ మూడుభాగములు ఇటుల గ్రహించి, ఖల్వమునం దన్నింటిని కలిపి కజ్జలిగా నూరవలెను. పిమ్మట నందు కలబందరసమును జేర్చి మూడుదినములు జక్కగానూరి యొక గోళమును జేసి యెండించవలెను. ఈ గోళము నొక రాగిడబ్బియందుంచి యా డబ్బిని ధాన్యరాశియందు మూడుదినములు కప్పియుంచవలెను పిమ్మట నా గోళమును తిరిగి ఖల్వమునందు చూర్ణించి యందు తులసి యాకు స్వరసముతో మూడుదినములు మర్దించవలెను. ఇటులనే త్రికటు

కషాయముతోను, అడ్డసరపాకు రసముతోను, తిప్పతీగ రసముతోను, చిత్రమూలకషాయముతోను ప్రత్యేకముగ మూడుదినములు చొప్పున మర్దించవలెను. పిమ్మట నీ యౌషధపిష్టము నొక యినుపపాత్రయం దుంచి యది మునుగునంత పరిమితి నంగు త్రిఫలాకషాయమును బోసి యా పాత్ర నెండలో నుంచవలెను ఆ ద్రవము అంగు ఇనికిపోయినపిమ్మట తిరిగి యా కషాయమునే బోసి యెండలో నుంచవలెను మూడవపర్యాయముగూడ పై కషాయముతో పై విధముగనే భావనచేయవలెను. ఈ విధముగా తామరతూండ్ల రసముతోను, వావిలాకు రసముతోను, దానిమ్మపండుపై నుండు బెరడుయొక్క కషాయముతోను, గుంటకలగరాకురసముతోను, గోరింటవేళ్ల కషాయముతోను, మోదుగచెక్క కషాయముతోను, అరటిగుంప రసముతోను ప్రత్యేకముగ మూడుపర్యాయములు పై విధముగా భావనచేయవలెను పిమ్మట నెండించి, మృగు చూర్ణముగా నూరి యుపయోగించవలెను ఇటుల సిద్ధముచేయబడినట్టిది లోహరసాయనమని వ్యవహరింపబడును దీనిని మాత్రప్రమాణమున యుక్తానుపానముతో సేవించినచో సమస్తవ్యాధులును శమించును, ఆయువు, వీర్యము, బలము ఇవి వృద్ధిబొందును. మరియు, సమస్తవ్రణములును, అండవృద్ధియు శమించును

మండూరము

మండూర నామములు *

శ్లో॥ ధ్మాయమానస్య లోహస్య మలం మండూరముచ్యతే।
లోహసింహానికా కిట్టీ సింహానంచ నిగద్యతే॥ ఆ-ప్ర

---

* (1) మండూరలక్షణము —"ఈషచ్ఛోణం గురు స్నిగ్ధం ముండకిట్టం జగు ర్బుధాః। భిన్నాంజన ప్రభం కిట్టం

లోహమును కొలిమిలో గాల్చునప్పుడు అందుండి బయటకు వచ్చు రూపమున వచ్చునట్టిది మండూరమని వ్యవహరింపబడును. లోహసింహా నిక, కిట్టి, సింహానకము అనునవి మండూరనామములు

విశేషాద్గుణ నిర్వృతిః ॥ నిష్కోటరంచ విజ్ఞేయం తీక్ష్ణ కిట్టం మణీషిభిః। పింగళం కూతుం గురుతమం నుందకీర్ణ మకోటరం। భిన్నంతు రజతచ్ఛాయం స్యాత్తత్కిట్టంతు కాంతజం।"
ఆ-ప్ర —ముండలోహముయొక్క కిట్టము కొద్దిగ నెఱ్ఱని వర్ణముగలిగి బరువుగను, స్నిగ్ధముగను నుండును తీక్ష్ణలోహ కిట్టము నల్లనివర్ణముగలిగి ఎక్కువ బరువుగను, గొడుపులు తొర్రలు లేక యుండును కాంతలోహ కిట్టము-పింగళ వర్ణముగలిగి దూతముగను, మిక్కిలి బరువుగను, పలచగను, పొడవుగను, తొర్రలులేనిదిగను, పగులగొట్టినప్పుడు వెండివంటి వర్ణముగలదిగను నుండును

(2) గ్రాహ్యమండూర లక్షణము — "అకోటరం గురుస్నిగ్ధం దృఢం శతసమాధికం। చిరోజ్ఝిత జనస్థాన సంస్థితం కిట్టమాహరేత్॥ శతోత్థ ముత్తమం కిట్టం మధ్యం చాశీతివార్షికం। అధమం షష్టివర్షీయం తతోహీనం విషోపమం॥ ఆ-ప్ర —మధ్యమధ్య తొఱ్ఱలులేక సమముగా నున్నట్టియు, బరువుగను స్నిగ్ధముగను, దృఢముగను నున్నట్టియు, నూరు సంవత్సరములనుండి జనులులేని స్థలమున భూమిలో కప్పబడియున్నట్టియు మండూరమును ఔషధార్థమై గ్రహించవలెను మరియు, నీ మండూరమును నూరు సంవత్సరముల నాటిదైనచో నుత్తమమైనదిగను,

మండూర శోధనవిధానము

శ్లో॥ తీక్ష్ణాది లోహకిట్టంతు సంశోధ్యం లోహవచ్ఛుద్ధైః॥
ఆ-ప్ర.

మండూరమును లోహమునకువలెనే శోధించవలెను అనగా— మండూరపురాళ్లను కొలిమిలో యెఱ్ఱగా గాల్చి తైలతక్రాది ద్రవ్యము లందు ప్రత్యేకముగా యేడుమార్లుచొప్పున ముంచినచో నయ్యది పరిశుద్ధ మగును

మండూరభస్మ విధానము *

శ్లో॥ 'గోమూత్రైస్త్రిఫలాక్వాథై స్సేచయేచ్చ పునః పునః।
లోహకిట్టం సుతప్తం స ద్యావచ్ఛీర్యతి తత్స్వయం॥

ఎనుబది సంవత్సరములనాటిదైనచో మధ్యమముగను, అరువది సంవత్సరముల నాటిదైనచో నీచమైనదిగను, అంతకు తక్కువకాలము నాటిదైనచో విషతుల్యముగను తెలియనగును. దీనినిబట్టి మండూర మెంత పురాతనమైన నంత శ్రేష్ఠమైనదిగా తెలియదగినది

* స్వానుభూత సాంప్రదాయమున మండూరభస్మ విధానము —దీనిని లోహమునకువలెనే తొలుత త్రిఫలా కషాయముతో మర్దించుచు పదిపుటములు పూర్తిజేయ

Note —మండూరమునకు శాస్త్రమునందు పుటపాకము చెప్పబడి యుండలేదు. అయినను వృద్ధవైద్య సాంప్రదాయమున నీ విధముగా పుటములు వేయుట ప్రచారమున గలదు.

తచ్చూర్ణం గ్రాహయేత్ పేష్యం మండూరోఽయం
ప్రయుజ్యతే॥ ఆ-80

మండూరమును శుద్ధిచేసినపిమ్మట తిరిగి కొలిమిలో గాల్చుచు పలుమార్లు అది స్వచ్ఛముగా చూర్ణరూపమును బొందువరకు గోమూత్రముతోను, త్రిఫలాకషాయముతోను తడుపుచుండవలెను. అటుల చూర్ణరూపమును బొందిన మండూరమును శిల్ప్యమునంగు మెత్తగా నూరి వ్యాధులందుపయోగించవలెను

మండూరభస్మ గుణములు

శ్లో॥ కిట్టం కషాయం శిశిరంపాండు శ్వయథు శోఫజిత్।
హలీమకం కామలాంచ హరతే కుంభకామలాం॥

ఆ-ప్ర

మండూరభస్మ కషాయరసమును, శీతవీర్యమును గలిగియుండును. పాండు, శోఫ, సర్వాంగశోఫ, హలీమకము, కామిల, కుంభకామిల వీనిని బోగొట్టును.

మండూర యోగములు

(1) పునర్నవాది మండూరము

శ్లో॥ పునర్నవా త్రివృచ్ఛుంఠీ పిప్పలీ మరిచానిచ।
విడంగం దేవకాష్ఠంచ చిత్రకం పుష్కరాహ్వయం॥

వలెను పిమ్మట నాలుగుపుటములు గోమూత్రముతో మర్దించుచు పూర్తిచేయవలెను ఇట్లు జేసినచో నలుపుతో జేరిన యెఱ్ఱనివర్ణముగల భస్మయగును.

త్రిఫలాద్వే హరిద్రేచ దన్తీచ చివికాతథా।
కుటజస్య ఫలం తిక్తా పిప్పలీమూల ముస్తకం॥
ఏతాని సమభాగాని మండూరం ద్విగుణం తతః।
గోమూత్రేఽష్టగుణే పక్త్వా స్థాపయేత్ స్నిగ్ధభాజనే॥
పాండుశోథోదరానాహ శూలార్శః క్రిమిగుల్మనుత్॥

భై-ర.

తెల్లగలిజేరువేరు, తెగడవేరు, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, వాయువిడంగములు, దేవదారు, చిత్రమూలము, పుష్కరమూలము, త్రిఫలములు, పసపు, మ్రానుపసపు, దన్తీమూలము, చవ్యము, కొడిశపాలగింజలు, కటుకరోహిణి, మోడి, తుంగముస్తలు ఈ ద్రవ్యములను సమభాగములుగా గ్రహించి, వీనిమొత్తమునకు ద్విగుణముగా శోధితమండూరమును గ్రహించవలెను తొలుత గలిజేరువేరు మున్నగు ద్రవ్యములను మెత్తగా చూర్ణించి అందు మండూరచూర్ణమును కలుపవలెను పిమ్మట నీ చూర్ణమునంతను ఒక యినుపభాణలియందుంచి అందు పైచూర్ణముయొక్క మొత్తమునకు ఎనిమిదిరెట్లుండునట్లు గోమూత్రమును బోసి ఇనుపగరిటితో కలుపుచు సన్నని మంటపైనుంచి యందలి ద్రవమంతయు నిగిరిపోవువరకును పాకముజేయవలెను పిమ్మట నది చల్లబడినప్పుడు ఎండలోబెట్టి యెండించవలెను. తిరిగి మెత్తగా చూర్ణించి యుపయోగించవలెను ఇట్లు సిద్ధముజేయబడినట్టిది పునర్నవామండూరమని వ్యవహరింపబడును. దీనిని యుక్తప్రమాణమున సేవించినచో పాండురోగము, శోఫ, ఉదరము, ఆనాహము, శూల, అర్శస్సు, కృమిరోగము, గుల్మము ఇవి శమించును.

(2) శోథారిమండూరము

శ్లో॥ గోమూత్ర శుద్ధమండూరం నిర్గుండీ రసభావితం।
మాణకార్ద్రక కందానాం రసైరపిచ భావయేత్॥
త్రిఫలావ్యోషచవ్యానాం చూర్ణంకర్షద్వయం పృథక్।
చూర్ణాద్ద్విగుణమండూరం గోమూత్రేఽష్టగుణేపచేత్॥
సిద్ధే చూర్ణం క్షిపేత్ శీతే మధునశ్చ పలద్వయం।
నిహన్తి సర్వజంశోథం సర్వాంగోత్థం నసంశయః॥

భై-ర

మండూరమును గోమూత్రమునందు శోధించి వావిలాకురసము తోను, మానకందరసముతోను, అల్లపురసముతోను భావనచేయవలెను త్రిఫలములు, త్రికటుకములు, చవ్యము వీని చూర్ణములను ప్రత్యేకముగా రెండు రెండు తులములచొప్పున గ్రహించవలెను పైవిధముగ శోధన భావనలు చేయబడిన మండూరచూర్ణము పై చూర్ణముల మొత్తమునకు ద్విగుణముగా నుండునట్లు గ్రహించవలెను ఒక యినపపాత్రయందు తొలుత మండూరచూర్ణము నుంచి యందు ఎనిమిదిభాగములు గోమూత్రమును బోసి సన్నని మంటపై నంతయు ఘనీభవించువరకు పాకము చేయవలెను అది యటుల ఘనీభవించినప్పుడు ఆ త్రిఫలాదిచూర్ణము నందు వేసి యొక దర్వితో చక్కగా కలియగలిపి నిప్పుపైనుండి క్రిందకు పాత్రను దింపవలెను పిమ్మట నా పాత్ర చల్లబడినట్లు తెలిసికొని యందు రెండుపలముల పరిమితిని తేనెను చేర్చి బాగుగా కలియబెట్టవలెను, పిమ్మట నైదురువల పరిమితిని గుటికలుగా జేసి యుపయోగించవలెను. ఈటుల సిద్ధము చేయబడినట్టిది శోథారి మండూరమనబడును, దీనిని సేవించుటవల్ల సమస్త శోథలును శమించును

ఉప ధాతువులు

స్వర్ణమాక్షికము

స్వర్ణమాక్షిక నామములు *

శ్లో॥ స్వర్ణమాక్షిక మాఖ్యాతం తాపీజం మధుమాక్షికం।
తాప్యం మాక్షిక ధాతుశ్చ మాక్షికంచైవ తన్మతం॥
ఆ-ప్ర.

---

* (1) స్వర్ణమాక్షికలక్షణము —"కించిత్సువర్ణసాహిత్యాత్ స్వర్ణమాక్షిక మీరితం। ఉపధాతుః సువర్ణస్య కించిత్స్వర్ణగుణైః సమం॥ న కేవలం స్వర్ణగుణాః వర్తన్తే స్వర్ణమాక్షికే। ద్రవ్యాన్తరస్య సంసర్గాత్ సన్త్యన్యేఽపి గుణా యతః॥ కింతు తస్యాను కల్పత్వాత్ కించిదూనాగుణాస్తతః। తథాఽపి కాంచనాభావే దీయతే స్వర్ణమాక్షికం॥" ఆ-ప్ర —బంగారముతో సాంగత్యము గలిగియుండుటంబట్టి స్వర్ణమాక్షికమని యిది వ్యవహరింపబడుచున్నది మరియు, నిది బంగారముయొక్క గుణములను కొంచెము తక్కువగా గలిగియుండుటంబట్టి స్వర్ణమున కుపధాతువుగా గ్రహింపబడుచున్నది. అందుచే కేవలము దీనియందు స్వర్ణగుణములే గాక యితర గుణములుగూడా ఉండును. కావున నితర గుణములయొక్క సంబంధముచే స్వర్ణగుణము లిందు తక్కువగా నున్నట్లు తెలియవలెను అయినను స్వర్ణాభావమున ఔషధయోగములందు స్వర్ణమాక్షికమును ధారాళముగా

(2) శోథారిమండూరము

శ్లో॥ గోమూత్ర శుద్ధమండూరం నిర్గుండీ రసభావితం।
మాణకార్ద్రక కందానాం రసైరపిచ భావయేత్॥
త్రిఫలావ్యోషచవ్యానాం చూర్ణం కర్షద్వయం పృథక్।
చూర్ణాద్ద్విగుణమండూరం గోమూత్రేఽష్టగుణేపచేత్॥
సిద్ధే చూర్ణం క్షిపేత్ శీతే మధునశ్చ పలద్వయం।
నిహన్తి సర్వజంశోథం సర్వాంగోత్థం నసంశయః॥

భై-ర

మండూరమును గోమూత్రములో శోధించి వావిలాకురసము తోను, మానకందరసములోను, అల్లపురసములోను భావన చేయవలెను. త్రిఫలము, త్రికటుకములు, చవ్యము వీని చూర్ణములను ప్రత్యేకముగా రెండు రెండు తులముల చొప్పున గ్రహించవలెను పైవిధముగ శోధన భావనలు చేయబడిన మండూరచూర్ణము పై చూర్ణముల మొత్తమునకు ద్విగుణముగా నుండునట్లు గ్రహించవలెను ఒక యినుపపాత్రయందు తొలుత మండూరచూర్ణము నుంచి యందు ఎనిమిదిభాగములు గోమూత్రమును బోసి సన్నని మంటపై నంతయు ఘనీభవించువరకు పాకము చేయవలెను. అది యాటుల ఘనీభవించినప్పుడు ఆ త్రిఫలాదిచూర్ణము నందు వేసి యొక దర్వితో చక్కగా కలియగలిపి నిప్పుపైనుండి క్రిందకా పాత్రను దింపవలెను పిమ్మట నా పాత్ర చల్లబడినట్లు తెలిసికొని యందు రెండుపలముల పరిమితిని తేనెను జేర్చి బాగుగా కలియబెట్టవలెను. పిమ్మట నైదుయవల పరిమితిని గుటికలుగా జేసి యుపయోగించవలెను ఇటుల సిద్ధము చేయబడినట్టిది శోథారి మండూరమనబడును. దీనిని సేవించుటవల్ల సమస్త శోథలును శమించును

ఉపధాతువులు

స్వర్ణమాక్షికము

స్వర్ణమాక్షిక నామములు *

శ్లో॥ స్వర్ణమాక్షిక మాఖ్యాతం తాపీజం మధుమాక్షికం।
తాప్యం మాక్షిక ధాతుశ్చ మాక్షికంచైవ తన్మతం॥
ఆ-ప్ర.

---

*(1) స్వర్ణమాక్షికలక్షణము.—"కించిత్సువర్ణసాహిత్యాత్ స్వర్ణమాక్షిక మీరితం। ఉపధాతుః సువర్ణస్య కించిత్స్వర్ణగుణైః సమం॥ న కేవలం స్వర్ణగుణాః వర్తన్తే స్వర్ణమాక్షికే। ద్రవ్యాన్తరస్య సంసర్గాత్ సన్త్యన్యేఽపి గుణాయతః॥ కింతు తస్యాను కల్పత్వాత్ కించిదూనాగుణాస్తతః। తథాఽపి కాంచనాభావే దీయతే స్వర్ణమాక్షికం॥" ఆ-ప్ర —బంగారముతో సాంగత్యము గలిగియుండుటంబట్టి స్వర్ణమాక్షికమని యిది వ్యవహరింపబడుచున్నది మరియు, నిది బంగారముయొక్క గుణములను కొంచెము తక్కువగా గలిగియుండుటంబట్టి స్వర్ణమున కుపధాతువుగా గ్రహింపబడుచున్నది. అందుచే కేవలము దీనియందు స్వర్ణగుణములే గాక యితర గుణములుగూడా ఉండును. కావున నితర గుణములయొక్క సంబంధముచే స్వర్ణగుణము లిందు తక్కువగా నున్నట్లు తెలియవలెను. అయినను స్వర్ణాభావమున నౌషధయోగములందు స్వర్ణమాక్షికమును ధారాళముగా

స్వర్ణమాక్షికము, తాపిజము, మధుమాక్షికము, తాప్యము, మాక్షికధాతువు, మాక్షికము అనునవి స్వర్ణమాక్షిక నామములు

చేర్చుకొనవచ్చును. మరియు, "కన్యాకుబ్జాఖ్య విషయే జాయతే స్వర్ణమాక్షికం। తపతీ తీరతోఽపి స్యాదిత్యేవం తద్ద్వయోనికం॥ కన్యాకుబ్జోద్భవం తాప్యం విజ్ఞేయం స్వర్ణ వర్ణకం। తపతీతీరగం తత్తు పంచవర్ణ ముదాహృతం॥" ఆ-ప్ర —స్వర్ణమాక్షికము కన్యాకుబ్జ ప్రాంతమున నుత్పత్తి గలిగినట్టిది స్వర్ణముతో సమానమైన వర్ణమునుగలిగి యుండును ఇది తపతీనదియొక్క తీరమునందుగూడ నుత్పత్తియగును. ఇట్టిది బంగారములో నైదువర్ణములనే గలిగియుండును. ఇటుల స్వర్ణమాక్షికము రెండు విధము లగు ప్రదేశములం దుత్పన్నమై రెండువిధములుగా లభ్య మగును.

(2) గ్రాహ్య స్వర్ణమాక్షిక లక్షణము —"స్వర్ణ వర్ణం గురుస్నిగ్ధం ఈషన్నీలచ్ఛవి స్ఫుటం। కషేకనక వద్ఘృష్టం తద్వరం హేమమాక్షికం॥" ఆ-ప్ర.—బంగారు వర్ణముగలిగినట్టిదియు, బరువుగ నుండునట్టిదియు, నిగనిగ లాడుచుండు నట్టిదియు, కొంచెము నీలవర్ణము గలిగియుండు నట్టిదియు, కోణములేక యుండునట్టిదియు, రాతిపై గీసి నప్పుడు బంగారువర్ణమును చూపునట్టిదియు స్వర్ణమాక్షికము ఔషధార్థమై గ్రహింపదగియుండును.

స్వర్ణమాక్షిక శోధనవిధానము *

శ్లో॥ మాక్షికస్య త్రయోభాగాః భాగైకం సైంధవస్యచ।
మాతులుంగ ద్రవైర్వాఽథ జంబీరస్య ద్రవైఃపచేత్॥
చాలయేల్లోహజేపాత్రే యావత్పాత్రం సులోహితం।
భవేత్తతస్తు సంశుద్ధం స్వర్ణమాక్షిక మత్రతు॥

ఆ-ప్ర.

స్వర్ణమాక్షిక చూర్ణము మూడుభాగములు, సైంధవలవణ చూర్ణము ఒకభాగము ఇటుల ఖల్వమునందు జేర్చి కలియనూరి పిమ్మట నా చూర్ణమును ఒక శరావమునందుంచి, అందు కొంచెము కొంచెముగా మాదీఫలరసమునుగాని, జంబీరస్వరసమునుగాని బోయుచు లోహదర్వితో కదుపుచు సన్నని మంటపై పాకము జేయవలెను. ఇటుల పాకముజేయు కాలములో నా పాత్రకు లోహితవర్ణము గలిగిన వెంటనే దానిని మంటపైనుండి క్రిందకు దింపవలెను ఇటుల పాకముజేయుట వలన స్వర్ణమాక్షికము పరిశుద్ధమగును

స్వర్ణమాక్షిక భస్మ విధానము †

శ్లో॥ మాక్షికస్య చతుర్థాంశందత్వా గంధం విమర్దయేత్।
ఉరూబకస్య తైలేన తతః కార్యాస్య చక్రికా॥

---

* స్వానుభూత సాంప్రదాయమున స్వర్ణమాక్షిక శోధనవిధానము.—స్వర్ణమాక్షికమును కొలిమిలో నెర్రగ గాల్చి త్రిఫలా కషాయమున నేడుమారులు ముంచిన యయ్యది పరిశుద్ధమగును

† స్వానుభూత సాంప్రదాయమున స్వర్ణమాక్షిక

శరావసంపుటే ధృత్వా పుటే ద్గజపుటేన చ।
ధాన్యస్య తుష మూర్ధ్వాఽధో దత్వాశీతం సముద్ధరేత్॥
సిందూరాభం భవే ద్భస్మ మాక్షికస్య నసంశయః॥

ఆ-ప్ర.

శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము ఒకభాగము, శుద్ధిజేసిన గంధకము నాల్గవభాగము ఇటుల ఖల్వమునందుంచి అందు కొద్దిగ నేరండతైలము బోసి చక్కగా మర్దించి చక్రికజేసి యెండించవలెను. దీనిని శరావసంపుటమునందు బంధించి యొక గజపుటమున (పిడకలమధ్య శరావసంపుటము నుంచునప్పుడు దాని కూర్ధ్వాధోభాగములు ఊకచే గప్పవలెను) పాకము జేయవలెను. స్వాంగశీతలమున నందు సిందూరము వలె నుండు స్వర్ణమాక్షికభస్మను గ్రహించవలెను

భస్మ విధానము.—శుద్ధిజేసిన స్వర్ణమాక్షికమును మెత్తగా చూర్ణించి యొక యినుప బాణలియందుంచి దీనిని కొలిమిపై బెట్టి యూదుచు నా బాణలియందు కొంచెము కొంచెముగా సైంధవలవణము గలిపిన జలమును జల్లుచు నొక యినుప దర్వితో కదుపుచుండవలెను అటుల స్వర్ణమాక్షిక చూర్ణమంతయు నెర్రనివర్ణమును బొందువరకును జేయుచుండవలెను పిమ్మట దానిని జల్లార్చి త్రిఫలాకషాయముతో మూడుదినములు చక్కగానూరి చిన్నచిన్న చక్రికలుజేసి యెండించవలెను. వీటిని శరావ సంపుటమున బంధించి యిరువది ముప్పది పిడకలతో పుటము వేయవలెను ఇటుల మూడు పుటములువేసినచో నయ్యది సిందూరవర్ణమున భస్మమగును.

స్వర్ణమాక్షిక భస్మ గుణములు *

శ్లో॥ సువర్ణమాక్షికం స్వాదుతిక్తం వృష్యం రసాయనం।
చక్షుష్యం వస్తిహృత్కంఠ పాండుమేహ విషోదరం॥
అర్శః శోఫం విషంకండూం త్రిదోషమపి నాశయేత్।
అనుపానం వరావ్యోషం వేల్లం సాజ్యంహి మాక్షికే॥
ఆ-ప్ర

స్వర్ణమాక్షికభస్మ మధురరసమును, తిక్తానురసమును గలిగియుండును సవ్యశ్శుక్రమును గలిగించును. రసాయనము నేత్రములకు హితమైనది. త్రిదోషములను శమింపజేయును వస్తిరోగము, హృద్రోగము, గళరోగము, పాండువు, ప్రమేహము, గరవిషముచే బుట్టిన ఉదరము, అర్శస్సు, శోఫ, విషము, కండు వీటిని బోగొట్టును ఈ భస్మకు త్రిఫలములను, త్రికటుకములను, వాయువిడంగములను, నెయ్యిని అనుపానములుగా జేర్చవలెను

---

* అసమ్యక్శోధిత మారిత స్వర్ణమాక్షిక వికారములు — ''మందానలత్వం బలహానిముగ్రాం విష్టంభితాం నేత్రగదాన్ సకుష్ఠాన్। మాలాం విధత్తేఽపిచ గండపూర్వాం శుద్ధ్యాదిహీనం ఖలుమాక్షికంతు॥'' ఆ-ప్ర — స్వర్ణమాక్షికమును యథోక్త విధానమున శోధింపకయు మారణము గావింపకయు సేవించినచో అగ్నిమాంద్యము, బలక్షైణ్యము, మిక్కిలి దారుణమైన మలబంధము, నేత్రవ్యాధులు, కుష్ఠము, గండమాల అను నీ వికారములను గలిగించును. కావున యథావిధిగ దీనికి శోధనమును, మారణమును గావింపవలెను.

స్వర్ణమాక్షిక యోగములు

(1) తాప్యాది మండూర వటకము

శ్లో॥ తాప్యందార్వ్యగ్నిస్త్వచంచవ్యం గ్రంథికం దేవదారుచ। వ్యోషాది నవకంచైత చూర్ణయేత్ ద్విగుణం తతః॥ మండూరంచాంజననిభం సర్వతోఽష్టగుణంతతః। పృథగ్విపక్వే గోమూత్రే వటకీ కరణక్షమే॥ ప్రక్షిప్య వటకాన్ కుర్యాత్ తాన్ఖాదేత్ తక్రభోజనః। కుష్ఠాన్యజరకంశోఫం ఊరుస్తంభం అరోచకం॥ అర్శాంసి కామలాం మేహాన్ ప్లీహానం శమయన్తిచ॥

అ-హృ-చి 16

స్వర్ణమాక్షికభస్మ, మ్రానుపసపు, చవ్యము, మోడి, దేవదారు త్రికటుకములు, చిత్రమూలము, వాయువిడంగములు, త్రిఫలములు, తుంగముస్తలు వీటని సమభాగములుగ గ్రహించి మెత్తగా చూర్ణించి యుంచవలెను ఈ చూర్ణముయొక్క మొత్తమునకు ద్విగుణముగా శోధితమండూరమును గ్రహించి మెత్తగా చూర్ణించి యొక యినుప బాణలియం దుంచవలెను. పిమ్మట నందు పై వాటికన్నింటికిని అష్టగుణ ముండునట్లు గోమూత్రమునుబోసి మృద్వగ్నితో పాకముజేయవలెను. అందలి ద్రవమంతయు నిగిరిపోయి యడి ఘనీభవించునప్పుడు అందు స్వర్ణమాక్షికాదిచూర్ణమును జేర్చి బాగుగా గలియబెట్టి యగ్నిపైనుండి పాత్రను క్రిందకు దించవలెను. తరువాత కొంచెము వేడిగా నున్నప్పుడు అయిదు గ్రెయినుల పరిమితి చొప్పున గుటికలను జేయవలెను వీటిని సేవించుచు తక్రముతో జేర్చి యాహారమును భుజించుచుండవలెను. ఇందువలన కుష్ఠము, శోఫ, ఊరుస్తంభము, అరుచి, అర్శస్సు, కామిల, ప్రమేహము, ప్లీహావృద్ధి ఇవి శమించును.

(2) తాప్యాది చూర్ణము

శ్లో॥ తాప్యాద్రిజతురౌప్యాయో మలాః పంచపలాఃపృథక్।
చిత్రక త్రిఫలావ్యోష విడంగైః పాలికైః సహ॥
శర్కరాష్టపలోన్మిశ్రా శ్చూర్ణితా మధునాద్రుతాః।
పాండురోగం విషంకాసం యక్ష్మాణం విషమం జ్వరం॥
కుష్ఠా న్యజరకంమేహం శోఫంశ్వాస మరోచకం।
విశేషా ద్ధ స్త్యపస్మారం కామలాం గుదజానిచ॥
అ-హృ-చి 16.

స్వర్ణమాక్షికభస్మ, గోమూత్రశిలాజతు, రౌప్యభస్మ, మండూర భస్మ వీటి నైదైదు పలముల చొప్పనను, చిత్రమూలము, త్రిఫలములు, త్రికటుకములు, వాయువిడంగములు వీటి నొక్కొక్క పలము చొప్పనను గ్రహించవలెను ఇందలి చిత్రమూలము మున్నగు ద్రవ్యములను మెత్తగా చూర్ణించి యుంచవలెను. చక్కెరను ఎనిమిది పలముల ప్రమాణమున గ్రహించి మెత్తగా చూర్ణించి అందు పైమాక్షికాది ద్రవ్యములను, చిత్రమూలాదిద్రవ్య చూర్ణమును జేర్చి బాగుగా కలియు గలిపి యుంచుకొనవలెను ఇందుండి యుక్తప్రమాణమున గ్రహించి తేనెలో గలిపి సేవించిన పాండురోగము, విషము, కాసము, రాజయక్ష్మ, విషమజ్వరము, కుష్ఠములు, దారుణమేహము, శోఫ, శ్వాస, అరుచి మువి శమింపును విశేషముగా అపస్మారము, కామిల, అర్శస్సు ఇవి శమించును.

తారమాక్షికము

తారమాక్షిక నామములు *

శ్లో॥ విమలం మాక్షికశ్రేష్ఠం శ్వేతాక్షం తారమాక్షికం॥
శా-ని.

విమలము, మాక్షికశ్రేష్ఠము, శ్వేతాక్షము, తారమాక్షికము అనునవి తారమాక్షిక నామములు

---

* తారమాక్షిక స్వరూపలక్షణాదులు.—"తారమాక్షిక మన్యత్తు తద్భవేద్రజతోపమం। కించిద్రజత సాహిత్యా త్తారమాక్షిక మీరితం॥ అనుకల్పతయా తస్య తతో హీనగుణాస్స్మృతాః। న కేవలం రౌప్యగుణాః వర్తంతే తారమాక్షికే॥ ద్రవ్యాన్తరస్య సంసర్గాత్ సన్త్యన్యేఽపి గుణాయుతః॥" "కాంస్యవచ్చాక చక్యాఢ్యం కషేఘృష్టేతు రూప్యవత్। గురుస్నిగ్ధం సితంయత్తచ్ఛ్రేష్ఠంస్యాత్తార మాక్షికం॥" ఆ-ప్ర.—మాక్షికములో తారమాక్షికమను మరియొక భేదముగలదు అది వెండితో సమానముగ నుండును ఇది వెండితో సంబంధము గలిగియుండుటనుబట్టి యటుల తారమాక్షికమను పేర జెప్పబడుచున్నది. మరియు నిది వెండిని యనుకరించుటచే వెండికి యుపధాతువుగా నుండి వెండియొక్క గుణములను స్వల్పముగా గలిగియుండును. ఇంతియేగాకుండ అందు ద్రవ్యాన్తర సంయోగ ముండుటనుబట్టి యితరగుణములుగూడ గలవు. కంచువలె తళతళలాడుచు, రాతిపై గీసినప్పుడును, అరుగదీసినప్పుడును వెండివంటి వర్ణమును జూపునట్టిదియు, బరువుగను, స్నిగ్ధము

తారమాక్షిక శోధనవిధానము

శ్లో॥ కర్కోటకీ మేషశృంగ్యుత్థై ర్ద్రవై ర్జంబీరజై ర్దినం।
భావయే దాతపే తీవ్రే విమలా శుద్ధ్యతిధ్రువం॥

ఆ-ప్ర.

తారమాక్షికమును ఒక శరావమునందుంచి అందు ఆగాకరవేళ్ల రసమును, దుష్టపాకురసమును, జంబీరస్వరసమును క్రమముగ నాకొక్కొకదినము చొప్పున బోసి తీవ్రమగు యెండలో బెట్టి భావన జేసిన యయ్యది పరిశుద్ధమగును

తారమాక్షికభస్మ విధానము

శ్లో॥ స్వర్ణమాక్షిక వజ్జ్ఞేయం తారమాక్షిక మారణం॥

ఆ-ప్ర

స్వర్ణమాక్షికమునకు జెప్పిన విధానము ననుసరించి మర్దన పుటములను గావించినచో నయ్యది భస్మయగును

తారమాక్షికభస్మ గుణములు

శ్లో॥ విమలాయాః గుణాః కించిన్న్యూనాః కనకమాక్షికాత్॥

ఆ-ప్ర.

తారమాక్షికభస్మ స్వర్ణమాక్షికభస్మకు జెప్పిన గుణములను స్వల్పముగ గలిగియుండును

గను, తెల్లగను నుండునట్టియు తారమాక్షికమును మారణాది కర్మలకు గ్రహించవలెను.

విమలము

విమల నామములు *

శ్లో॥ విమలం నిర్మలం స్వచ్ఛమమలం స్వచ్ఛ ధాతుకం॥
ధ-ని

విమలము, నిర్మలము, స్వచ్ఛము, అమలము, స్వచ్ఛధాతుకము అనునవి విమల నామములు.

---

* (1) విమల భేదములు — "త్రేధాస్యా ద్విమలః స్వర్ణపూర్వకో రూప్యపూర్వకః। కాంస్య పూర్వశ్చవిఖ్యాత స్తత్తత్కాంత్యా సలక్ష్యతే॥ విమల స్తపతీతీర వర్తిన్యద్రివిభాగకే। ఉత్పద్యతే, పరైః కాంస్య మాక్షికోఽయ మితి స్మృతః॥ ఆద్యో హేమక్రియాసూక్తః చరమః శ్వేతకర్మసు। మధ్యో రజతనామాయః సంప్రోక్తో వై రసాదిషు॥" ఆ-ప్ర.— విమలమను (మాక్షికభేదము) ద్రవ్యము స్వర్ణవిమల, రూప్య విమల, కాంస్య విమల యని మూడు విధములుగా నుండి యయ్యవి యాయా ధాతువుల వర్ణములను గలిగియుండును. ఈ విమలము తపతీనది యొడ్డుననుండు పర్వతప్రాంతమున నుత్పన్నమగును. ఇందలి స్వర్ణవిమల హేమక్రియకు (ఇతర లోహములను స్వర్ణముగా బరిణమింప జేయుటకై వలయు రస సంస్కారమునకు) ను, ఇటులనే కాంస్యవిమల శ్వేత కర్మకు (ఇతర లోహములను వెండిగా బరిణమింపజేయుటకై వలయు రససంస్కారమునకు)ను, రజత విమల రసౌషధ నిర్మాణమునకును నుపయోగింపబడుచుండును. కొందరి

విమల శోధనవిధానము

శ్లో॥ వాసారసే మర్దితోఽపి శుద్ధోఽతి విమలో భవేత్ ॥
ర-ప్ర-సు

విమలమును ఖల్వమునందు మెత్తగా చూర్ణించి యందు అడ్డసరపాకు రసమును పోసి మూడు జాములు మర్దించిన యడ్యది పరిశుద్ధమగును

మతమున నీ విమలమను మాక్షికభేదము కాంస్యమాక్షికమని చెప్పబడుచున్నది.

(2) విమల లక్షణము.—"వర్తులః కోణసంయుక్తః స్నిగ్ధశ్చ ఫలకాన్వితః॥" ఆ-ప్ర —విమలమనునది గుండ్రముగను, కోణములు గలదిగను, పలకలు తేరినదిగను, స్నిగ్ధముగను నుండును. ఇచ్చట కోణములు గలది యనుటచే "షట్కోణః" అను రసప్రకాశ సుధాకరకారుని వచనమునుబట్టి యారు కోణములుగలిగి యుండును అని తెలియుచున్నది.

(3) మాక్షిక - విమలములకు గల పారస్పరిక విభేదము.—మాక్షికమను ఖనిజము తపతీ తీరమున నుత్పన్నమగును కోణములులేక యుండును మిక్కిలి బరువుగా నుండును. విమలమను ఖనిజము తపతీనదికి సమీపమున నుండు పర్వతములలో నుత్పన్నమగును. కోణములుగలిగి యుండును. పలకలుదేరి గుండ్రముగ నుండును. కావున ద్రవ్యగ్రహణమునం దీ విభేదమును గుర్తించవలెను.

విమలభస్మ విధానము

శ్లో॥ గంధ నింబుద్రవై ర్మర్ద్యః పుటితశ్చ మృతింవ్రజేత్॥

ర-ప్ర-సు.

శోధితవిమలచూర్ణమును ఖల్వమునందుంచి అంగు శోధితగంధక చూర్ణమును నాల్గవభాగముండునట్లు గలిపి జంబీర రసముతో మర్దించి పుటము వేసిన యయ్యది భస్మయగును

విమలభస్మ గుణములు

శ్లో॥ వృష్యః పిత్తానిల హారోరసాయన వరః ఖలు॥

ర-ప్ర-సు.

విమలభస్మము సద్యశ్శుక్రమును గలిగించును ఉత్తమమైన రసాయనము, వాతమును, పిత్తమును శమింపజేయును.

మయూరతుత్థము

మయూరతుత్థ నామములు *

శ్లో॥ తుత్థం వితున్నకంచాపి శిఖగ్రీవం మయూరకం॥

ఆ-ప్ర.

---

* (1) తుత్థము తామ్రమున కుపధాతువు —"తుత్థం తామ్రోపధాతుఃస్యా త్కించిత్తామ్రేణ తద్భవేత్। కించి త్తామ్రగుణం తస్మాద్వక్ష్యమాణ గుణంచతత్॥"ఆ-ప్ర.— తుత్థమను ద్రవ్యము కొద్దిగా తామ్రముతో గూడి యుత్పన్న మగును, అందుచే నయ్యది కొద్దిగా తామ్రమునకు జెప్పిన

తుత్థము, వితున్నకము, శిఖిగ్రీవము, మయూరకము అనునవి మయూరతుత్థనామములు

గుణములనుగూడా గలిగియుండును. అందుచే నియ్యది తామ్రమున కుపధాతువుగా జెప్పబడుచున్నది. కేవల మియ్యది తామ్రగుణములను స్వల్పముగా గలిగియుండు టయే గాకుండ నిజగుణములను గూడా గలిగియుండునని యిట దెలియనగును.

(2) తుత్థలక్షణము.—"శిఖికంఠ సదృశాచ్ఛాయం భారాఢ్యం తుత్థకం చయత్। గుణవత్తత్పరిజ్ఞేయం అన్యద్దీన గుణంమతం॥" ఆ-ప్ర.—ప్రశస్తమైన తుత్థము నెమలి కంఠముతో సమమైన వర్ణమునుగలిగి మిక్కిలి బరువుగా నుండును. ఇందుకు విపరీతమైనట్టిది అగ్రాహ్యమని తెలియ వలెను. మైలుతుత్థము తామ్రమువలెనే విషసదృశమైనది దీని సేవనవలన గూడా తామ్రమునకువలె వాంతి భ్రాంత్యాది వికారములు కలుగును. దీనికి బాహ్యప్రయోగ ములేగాని సాధారణముగా నాభ్యంతర ప్రయోగములు గానరావు. అందు విశేషముగా లేఖనార్థమై వ్రణాదులం దుపయోగింపబడుచున్నది మరియు, నేత్రవ్యాధులలో విశేషప్రయోగములను గలిగియున్నది దీనియందు సత్వ రూపమున తామ్రమున్నది దానిని గ్రహించి, ముద్రికగా జేసి, యా ముద్రికను జలమునందు ముంచి, యాజలమును పానముజేసినచో విష వికారములు శమించునని శాస్త్రము నందు జెప్పబడినది.

మయూరతుత్థ శోధనవిధానము

శ్లో॥ స్వేదితం మహిషాజాభ్యాం గవాంమూత్రైర్నరస్యవా।
డోలాయంత్రేణ యామాద్వా శుద్ధ్యత్యేవహిసస్యకం॥
ర-ప్ర-సు,

డోలాయంత్రమున మయూరతుత్థము నచుర్చి యందు మహిష మూత్రమునుగాని, మేక మూత్రమునుగాని, గోమూత్రమునుగాని బోసి రెండు జాములు పాకముజేసి, యెండబెట్టిన యయ్యది పరిశుద్ధమగును.

మయూరతుత్థ గుణములు *

శ్లో॥ తుత్థంతు కటుకంక్షారం కషాయం వామకం లఘు।
లేఖనం భేదనంశీతం చక్షుష్యం కఫపిత్తహృత్॥
విషాప స్మారకంఘ్నం॥ ఆ-ప్ర.

శుద్ధిజేసిన మయూరతుత్థము కటురసమును, కషాయరసమును, క్షారగుణమును, లఘుగుణమును, శీతవీర్యమును గలిగియుండును. వాంతి

---

* మయూరతుత్థమునకు భస్మవిధానములేదు. అయినను కొన్ని గ్రంథములందు మారణము జెప్పబడినది. "గంధాశ్మ టంకణయుతం లకుచద్రావమర్దితం। అంధమూషాగతం ద్విత్రి కుక్కుటైర్భస్మతిమాప్నుయాత్॥" ఆ-ప్ర —శోధిత తుత్థమును ఖల్వమునంనుంచి అందు నాల్గవభాగము గంధకమును, టంకణమునుజేర్చి జంబీర స్వరసముతో మర్దించి చక్రికలుజేసి యెండించి శరావ సంపుటమునందు బంధించి రెండుమూడు కుక్కుట పుటములు వేసినచో భస్మయగును.

గలిగించును, లేఖనము జేయును, మలభేదనము జేయును నేత్రములకు హితమైనది కఫపిత్తములను శమింపజేయును విషము, అపస్మారము, కండు వీటిని బోగొట్టును.

మయూరతుత్థ యోగములు

(1) భాస్కరాంజనము

శ్లో॥ నిర్దగ్ధం బాదరాంగారైః తుత్థం చేత్థం నిషేచితం।
క్రమాదజాపయఃసర్పిః క్షౌద్రే తస్మాత్ పలద్వయం॥
శార్ఙికైః తాప్యమరిచ స్రోతోజ కటుకానతైః।
పటురోధ్ర శిలాపథ్యా కణైలాం జనఫేనకైః॥
యుక్తంపలేన యష్ట్యాశ్చ మూషాంతర్ధ్మాత చూర్ణితం।
హన్తి కా చార్మనక్తాంధ్య రక్తరాజీః సుశీలితః॥
మూర్ఘ్నో విశేషాత్తిమిరం భాస్కరో భాస్కరోయథా॥
అ-హృ-ఉ-అ 13.

రేగుకట్టెల బొగ్గునిప్పులలో మయూరతుత్థమును గాల్చి క్రమముగా మేకపాలతోను, మేక నెయ్యితోను, తేనెతోను పలుమార్లు తడపవలెను. ఇటుల సిద్ధముజేయబడిన తుత్థము రెండుపలములు, శుద్ధిజేసిన స్వర్ణమాక్షికము ఒకతులము, శ్వేతమరిచము ఒకతులము, స్రోతోంజన మొకతులము, కటుకరోహిణి యొకతులము, గ్రంథితగర మొకతులము, సైంధవలవణ మొకతులము, లొద్దుగపట్ట యొకతులము, శోధితమణశిల యొకతులము, కరక్కాయ యొకతులము, పిప్పళ్లు ఒకతులము, ఏలకులు ఒకతులము, రసాంజన మొకతులము, సముద్రఫేన మొకతులము, మధుయష్టి యొకపలము ఇటుల గ్రహించి వీటినన్నిటిని మెత్తగా చూర్ణించి, యొక మూషయందు బంధించి కొలిమియందు నల్లని మసియగునరకు

గాల్చి తిరిగి మెత్తగా నూరవలెను ఇట్టుల సిద్ధముజేయబడినట్టిది భాస్కరాంజన మనబడును దీనిని నేత్రముల కంజనము వేసినచో కాచము, అర్మ, నక్తాంధ్యము, రక్తరాజి, తిమిరము అను నీ నేత్రరోగములు శమించును. విశేషముగ తిమిరరోగము శమించును.

(2) శీతభంజన రసము

శ్లో॥ ద్వితుత్థం మరిచం సూత ముల్లిపాషాణ నాగరం।
కారవల్లీ రసేమర్ద్యం కుక్కుటే పుటపాచితం॥
మత్స్యపిత్తే తతోభావ్యం గుంజామాత్రంప్రయత్నతః
శర్కరస్యానుపానేన దేయం శీతజ్వరం హరేత్।
రసః ప్రకటితః పూర్వం నామాయం శీతభంజనః॥

వై-చిం

శుద్ధిజేయబడిన మైలతుత్థము, శుద్ధిజేయబడిన పాలతుత్థము, మిరియాలచూర్ణము, శుద్ధిజేయబడిన పాదరసము, శుద్ధిజేయబడిన యుల్లిపాషాణము, శొంఠిచూర్ణము వీటిని సమాంశములుగా గ్రహించి, ఖల్వమునందుంచి కాకరాకురసముతో మూడుదినములు మర్దించవలెను పిమ్మట నొక గోళమును జేసి యెండించి శరావసంపుటమున బంధించి కుక్కుటపుటముచే పాకముజేయవలెను స్వాంగశీతలమున నీయౌషధము నందుండి గ్రహించి యందు మత్స్యపిత్తమును జేర్చి చక్కగా నా రెండింటిని కలిపి యొకజాము మర్దించి గుంజాప్రమాణమున మాత్రలు జేయవలెను ఇయ్యది శీతభంజనరసమని వ్యవహరింపబడును. దీనిని చక్కెరతో గలిపి సేవించినయెడల శీతజ్వరమును శమింపజేయును.

కాంస్యము

కాంస్య నామములు *

శ్లో॥ తామ్రజం త్రపుజం ఖ్యాతం కాంస్యం ఘోషంచ కంసకం॥ ఆ-ప్ర.

---

* (1) కాంస్యోత్పత్తి.—"అష్టభాగేన తామ్రేణ ద్విభాగం కుటిలం యుతం। ఏకత్రద్రావితం తత్స్యా త్కాంస్యం సౌరాష్ట్రిజం శుభం॥" ఆ-ప్ర —ఎనిమిదిభాగములు తామ్రము, రెండుభాగములు తగరము ఇటుల గ్రహించి, రెండింటిని కలిపి కరగించి పోసినచో కంచు అను లోహము సిద్ధమగును ఇది సౌరాష్ట్రిదేశమునందు సిద్ధము జేయబడి నట్టిది ప్రశస్తమైనదిగా నెంచబడును.

(2) కాంస్యభేదములు —"కాంస్యంతు ద్వివిధం ప్రోక్తం పుష్పతైలిక భేదతః। పుష్పం శ్వేతతమం తత్ర తైలికం కపిశప్రభం॥ ఏతయోః ప్రథమం శ్రేష్ఠం సంసేవ్యం రోగశాంతయే॥" ఆ-ప్ర.—ఈ కాంస్యమను లోహము పుష్పకాంస్యము, తైలికకాంస్యము అని రెండు విధములుగా సిద్ధము జేయబడుచున్నది. ఇందు రెండవరకము హీనమైన దనియు, మొదటిరకమే యౌషధములందు జేర్చుకొనదగి యుండు ననియు దెలియవలెను

(3) కాంస్యమున కుపధాతుత్వ నిరూపణము.— 'ఉపధాతుర్భవే త్కాంస్యం ద్వయో స్తరణి రంగయోః"॥

తామ్రజము, త్రపుజము, కాంస్యము, ఘోషము, కంసకము అను నవి కాంస్యనామములు

కాంస్యశోధన విధానము

శ్లో॥ తప్తంకాంస్యం గవాంమూత్రే సప్తవారై ర్విశుద్ధ్యతి॥
ర-ప్ర-సు.

కంచు సెగ్రగా గాల్చి గోమూత్రమున నేడుమారులు ముంచిన యయ్యది పరిశుద్ధమగును.

కాంస్యభస్మ విధానము

శ్లో॥ హరితాళకగంధాభ్యాం మ్రియతే పంచభిః పుటైః॥
ర-ప్ర-సు.

ఆ-ప్ర —కంచు తామ్ర వంగములనుండి తయారు జేయ బడినదగుటచే నా రెండు లోహములకు నుపధాతువుగా పరిగణింపబడు చున్నది

(4) గ్రాహ్యకాంస్య లక్షణము.—"శ్వేతం దీప్తం మృదుజ్యోతిః శబ్దాఢ్యం స్నిగ్ధనిర్మలం। ఘనాగ్ని సహ శుభ్రాంగం కాంస్య ముత్తమమీరితం॥" ఆ-ప్ర — తెల్లని వర్ణముగలిగి ప్రకాశవంతముగనున్నట్టియు, మృదువుగ నుండునట్టియు, తళతళలాడునట్టియు, అధికమైన శబ్దముగలిగి నట్టియు, స్నిగ్ధముగను, నిర్మలముగను, దళసరిగను నుండు నట్టియు, అగ్నిని సహించునట్టియు, పరిశుభ్రముగ నుండు నట్టియు కంచును గ్రహించవలెను.

శుద్ధిజేసిన కాంస్యమును రజనుగా గోసి, అందు నాల్గవభాగ ముండునట్లు శుద్ధిజేసిన తాళకమును, గంధకమును జేర్చి జంబీరస్వరస ముతో మూడుదినములు మర్దించి చక్రికలుజేసి యెండించవలెను పిమ్మట వాటిని శరావసంపుటమునందు బంధించి గజపుటమున పాకముజేయ వలెను ఇటుల నైదుపుటములు వేసినచో నయ్యది భస్మమగును.

కాంస్యభస్మ గుణములు

శ్లో॥ కాంస్యస్యతుగుణాః జ్ఞేయాః స్వయోని సదృశా బుధైః ।
సంయోగజప్రభావేణ తస్యాఽన్యేఽపిగుణాః స్మృతాః॥
కాంస్యం కషాయంతిక్తోష్ణం లేఖనం విశదంసరం।
గురు నేత్రహితం రూక్షం కఫపిత్తహరంపరం ॥

ఆ-ప్ర.

కంచు తన యుత్పత్తికి కారణములైన ద్రవ్యముల (తామ్రవంగ ముల) యొక్క గుణములను గలిగియుండును అయితే లోహద్వయ సంయోగ విశేషముచేగూడ మరికొన్ని గుణములుగూడా (ఈ చెప్ప బోవునవి) యిందు గలవని తెలియవలెను

కాంస్యభస్మము కషాయరసమును, తిక్తానురసమును, విశదసర గురురూక్ష గుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును లేఖనము, నేత్రములకు హితమైనది. కఫపిత్తములను శమింపజేయును

పిత్తళము

పిత్తళ నామములు *

శ్లో॥ పిత్తళం త్వారకూటంస్యా దారో రీతిశ్చ కథ్యతే।
రాజరీతిర్బ్రహ్మరీతిః కపిలా పింగళాపిచ॥ ఆ-ప్ర.

---

* (1) పిత్తళ-ఉత్పత్తి — "రీతిర ప్యుపధాతుః స్యాత్తామ్రస్య యశదస్యచ। పిత్తలస్య గుణాః జ్ఞేయాః స్వయోని సదృశాః బుధైః॥ సంయోగజ ప్రభావేణ తస్యాన్యేఽపి గుణాస్స్మృతాః॥" ఆ-ప్ర — రాగి, సత్తు అను నీ రెండు లోహములయొక్క సమ్మేళనమువల్ల తయారైనట్టిది యిత్తడి యను లోహము. అందుచే నిది యీరెండులోహములకును ఉపధాతువుగా నేర్పడుచున్నది మరియు, పై కారణముచేతనే యిలయ్యది యీ రెండులోహములయొక్క గుణములను గలిగియుండును లోహద్వయ సంయోగజ ప్రభావముచే మరికొన్ని యితరగుణములు గూడా యిందుండునని తెలియనగును

(2) పిత్తళభేదములు — "రీతికా ద్వివిధా ప్రోక్తా తత్రాద్యా రాజరీతికా। కాకతుండీ ద్వితీయాస్యాత్తయో రాద్యా గుణాధికా॥ సంతప్తా కాంజికేక్షిప్తా తామ్రాస్యా ద్రాజరీతికా। కాకతుండీతు కృష్ణాస్యా న్నాసా సేవ్యా విజానతా॥" ఆ-ప్ర.—పిత్తళము రాజరితిక, కాకతుండి యని రెండువిధములుగ నుండును. అందు మొదటిది

పిత్తళము, ఆరకూటము, ఆరము, రీతి, రాజరీతి, బ్రహ్మరీతి, కపిల, పింగల యనునవి పిత్తళ నామములు

ఉత్తమగుణములను గలిగియుండును రాజరీతిక యను భేదము నిప్పులోగాల్చి కాంజికమున ముంచినప్పు డయ్యది తామ్రవర్ణమును బొందినచో రాజరీతికయనియు, కృష్ణ వర్ణమును బొందినచో నయ్యది కాకతుండియనియు గుర్తించ వలెను. ఈ రెండవది సేవించుట కనర్హమైనదిగా దెలియ వలెను

(3) గ్రాహ్యపిత్తళ లక్షణము — "శుద్ధాస్నిగ్ధా మృదుః శీతాసురంగా స్వర్ణరూపిణీ। హిమోపమాశుభా స్వచ్ఛా రాజరీతిః ప్రకీర్తితా॥" ఆ-ప్ర — పరిశుద్ధముగను, మృదువుగను, స్నిగ్ధముగను, స్పృశించినప్పుడు మంచువలె మిక్కిలి శీతలముగను, స్వర్ణమువలె మంచి వర్ణము గలది గను నుండునట్టి రాజరీతిక నిర్దోషమై గ్రాహ్యముగ నుండును

(4) హీనపిత్తళ లక్షణము —"దుర్గంధా పూతిగంధాచ ఖరస్పర్శాచ పాండురా। ఘనఘాతాక్షమాహీనా రీతిర్నేష్టా రసాయనే॥" ర-ప్ర-సు — దుర్గంధముగలది గను, కుళ్లినవాసనగలదిగను, స్పృశించినప్పుడు కఠినముగ నుండునదిగను, తెల్లని వర్ణముగలదిగను, సాగగొట్టినప్పుడు విరుగునట్టి స్వభావముగలదిగను, గరగర లాడునదిగను నుండు పిత్తళము హీనమైనదై యగ్రాహ్యముగ నుండునని దెలియవలెను

పిత్తళము

పిత్తళ నామములు *

శ్లో॥ పిత్తళం త్వారకూటంస్యా దారో రీతిశ్చ కథ్యతే।
రాజరీతిర్బ్రహ్మరీతిః కపిలా పింగళాపిచ॥ ఆ-ప్ర.

---

* (1) పిత్తళ-ఉత్పత్తి — "రీతిర ప్యుపధాతుః స్యాత్తామ్రస్య యశదస్యచ। పిత్తలస్య గుణాః జ్ఞేయాః స్వయోని సదృశాః బుధైః॥ సంయోగజ ప్రభావేణ తస్యాన్యేఽపి గుణాస్స్మృతాః॥" ఆ-ప్ర —రాగి, సత్తు అను నీ రెండు లోహములయొక్క సమ్మేళనమువల్ల తయారైనట్టిది యిత్తడి యను లోహము. అందుచే నిది యీరెండులోహములకును ఉపధాతువుగా నేర్పడుచున్నది మరియు, పై కారణముచేతనే యియ్యది యీ రెండులోహములయొక్క గుణములను గలిగియుండును లోహద్వయ సంయోగజ ప్రభావముచే మరికొన్ని యితరగుణములు గూడా యిం దుండునని తెలియనగును

(2) పిత్తళభేదములు —"రీతికా ద్వివిధా ప్రోక్తా తత్రాద్యా రాజరీతికా। కాకతుండీ ద్వితీయాస్యాత్తయో రాద్యా గుణాధికా॥ సంతప్తా కాంజికేక్షిప్తా తామ్రాస్యాద్రాజరీతికా। కాకతుండీతు కృష్ణాస్యా న్నాసా సేవ్యా విజానతా॥" ఆ-ప్ర.—పిత్తళము రాజరీతిక, కాకతుండి యని రెండువిధములుగ నుండును అందు మొదటిది

పిత్తళము, ఆరకూటము, ఆరము, రీతి, రాజరీతి, బ్రహ్మరీతి, కపిల, పింగల యనునవి పిత్తళ నామములు.

ఉత్తమగుణములను గలిగియుండును రాజరీతిక యను భేదము నిప్పులోఁగాల్చి కాంజికమున ముంచినప్పు డయ్యది తామ్రవర్ణమును బొందినచో రాజరీతికయనియు, కృష్ణ వర్ణమును బొందినచో నయ్యది కాకతుండియనియు గుర్తించ వలెను. ఈ రెండవది సేవించుట కనర్హమైనదిగా దెలియ వలెను

(3) గ్రాహ్యపిత్తళ లక్షణము — "శుద్ధాస్నిగ్ధా మృదుః శీతాసురంగా స్వర్ణరూపిణీ। హిమోపమాశుభా స్వచ్ఛా రాజరీతి ప్రకీర్తితా॥" ఆ-ప్ర — పరిశుద్ధముగను, మృదువుగను, స్నిగ్ధముగను, స్పృశించినప్పుడు మంచువలె మిక్కిలి శీతలముగను, స్వర్ణమువలె మంచి వర్ణము గలది గను నుండునట్టి రాజరీతిక నిర్దోషమై గ్రాహ్యముగ నుండును

(4) హీనపిత్తళ లక్షణము —"దుర్గంధా పూతిగం ధాచ ఖరస్పర్శాచ పాండురా। ఘనఘాతాక్షమారూక్షా రీతిర్నేష్టా రసాయనే॥" ర-ప్ర-సు.— దుర్గంధముగలది గను, కుళ్లినవాసనగలదిగను, స్పృశించినప్పుడు కఠినముగ నుండునదిగను, తెల్లని వర్ణముగలదిగను, నాగగొట్టినప్పుడు విరుగునట్టి స్వభావముగలదిగను, గరగర లాడునదిగను నుండు పిత్తళము హీనమైనదై యగ్రాహ్యముగ నుండునని దెలియవలెను.

పిత్తళ శోధనవిధానము

శ్లో॥ తాపితాచ్చైవ నిర్గుండీ రసేక్షిప్తా ప్రయత్నతః।
పంచవారాన్ సమాయాతి శుద్ధిం రీతిస్తు తత్‌క్షణాత్॥
ర-ప్ర-సు.

ఇత్తడిరేకులను గాల్చి యైదుమారులు వావిలాకురసమున ముంచినచో నయ్యవి పరిశుద్ధములగును

పిత్తళభస్మ విధానము

శ్లో॥ శిలాగంధక సింధూత్థరసైశ్చాతి ప్రమర్దితైః।
రీతిపత్రాణి లేప్యాని పుటితా న్యష్టధా పునః॥
సద్యోభస్మత్వ మాయాతి తతోయోజ్యా రసాయనే॥
ర-ప్ర-సు.

ఇత్తడిరేకులకు నాల్గవభాగముండునట్లు శోధితమణిశిలను, శోధిత గంధకమును, సైంధవలవణమును గ్రహించి, ఖల్వమునందు వీటిని జంబీర రసముతో మర్దించి శోధిత పిత్తళ పత్రములకు లేపనముజేసి యెండించవలెను పిమ్మట వాటిని శరావసంపుటమునందు బంధించి గజపుటమున పాకముజేయవలెను ఇటుల నెనిమిది పుటములు వేసినచో రసౌషధములందు జేర్చుకొనుట కర్హమైన భస్మమగును

పిత్తళభస్మ గుణములు

శ్లో॥ రీతికాయుగళం రూక్షం తిక్తంచ లవణంరసే।
శోధనం పాండురోగఘ్నం క్రిమిఘ్నం నేత్రలేఖనం॥
ఆ-ప్ర

రెండువిధములగు పిత్తళముల భస్మలును, తిక్తరసమును, లవణానురసమును, రూక్షగుణమును గలిగియుండును దోషమును శోధించును. కొద్దిగ లేఖనము జేయును. పాండురోగమును, క్రిమిరోగమును బోగొట్టును

భర్తలోహము

భర్తలోహ నామములు *

శ్లో॥ పంచలోహం పంచరసం వర్తులం భర్త మిత్యపి॥
ఆ-ప్ర.

పంచలోహము, పంచరసము, వర్తులము, భర్తము అనునవి భర్త (లేక) వర్తలోహ నామములు.

---

* (1) వర్తలోహోత్పత్తి — "కాంస్యంరీతి స్తథాతామ్రం నాగోవంగశ్చ పంచమః। ఏకత్ర ద్రావితైరేతైః పంచలోహం ప్రజాయతే॥" ఆ-ప్ర — కంచు, ఇత్తడి రాగి, సీసము, తగరము అను నీ యైదులోహములను ఒకచో కరిగిపోసిన యయ్యది భర్తలోహమని వ్యవహరింపబడును. ఇయ్యది పై కారణముచే నా యైదు లోహములకు నుపధాతువుగా నుండునని దెలియనగును.

(2) భర్తలోహోపయోగము — "వ్యంజనం సూపమన్యచ్చ తద్భాండే సాధితం శుభం॥" ఆ-ప్ర — ఈ జర్మని సిల్వరును పాత్రగా తయారుజేసి యందు కూరలను

భర్తలోహశోధన విధానము

శ్లో॥ ఆదౌ తైలాదికే శోధ్యంపశ్చాత్తప్తోఽజ మూత్రకే।
నిషిక్తం శుద్ధిమాయాతి పంచలోహం న సంశయః॥

ఆ-ప్ర.

వర్తలోహము (జర్మని సిల్వరు) ను కరగించి తైలమునందు, తక్రమునందు, గోమూత్రమునందు, ఉలవకాంజికమునందు ప్రత్యేకముగ నేడుమారులు ఆవాపముజేసి, పిమ్మట నా రేకును గాల్చి మేకమూత్రమున నేడుమారులు ముంచినచో నయ్యది పరిశుద్ధమగును

భర్తలోహ భస్మవిధానము

శ్లో॥ అర్కక్షీరేణసంపిష్ట గంధతాళక లేపనాత్।
పంచకుంభి పుటైర్భర్తం మ్రియతే యోగవాహకం॥

ఆ-ప్ర.

పాకము జేసినను, పప్పు పదార్థములను పాకము జేసినను, ఇంకను ఆహారమునకు వలయు నితరపదార్థములను పాకము జేసినను అయ్యవి మిగుల ప్రశస్తములుగ నుండును అయితే "క్షారేణామ్లేనచవినా" అను రసప్రకాశ సుధాకర వచనమునుబట్టి యీ పాత్రలందు క్షారమును (లేక) లవణమును జేర్చకూడదని దెలియుచున్నది. అనుభవమునందుగూడ నీ పాత్రలయం దుప్పును, పులుసును విశేషకాలము ముంచినచో వాటికి బెజ్జములు పడి యుపయోగమున కనర్హములగుచుండుట సర్వజన విదితమే గదా!

భర్తలోహమునకు నాల్గవభాగముంతున్నట్లు శోధితగంధక తాళకములను గ్రహించి జిల్లేడుపాలతో నూరి, యీ పిష్టముచే శుద్ధిజేసిన భర్తలోహపత్రములకు లేపనముజేసి యెండింపవలెను. పిమ్మట వాటిని శరావసంపుటమునందు బంధించి గజపుటముచే పాకముజేయవలెను. ఇటుల నైదు గజపుటములచే పాకముజేసిన యాదృది భస్మమగును

భర్తలోహ భస్మగుణములు

శ్లో॥ శ్లేష్మపిత్తహరం చామ్లం రుచ్యం కృమిహారం తథా।
నేత్రరోగ ప్రశమనం గలరోగ నిబర్హణం॥ ర-ప్ర-సు.

భర్తలోహభస్మము ఆమ్లరసమును గలిగియుండును రుచిని బుట్టించును. కఫపిత్తములను శమింపజేయును. కృమిరోగమును, నేత్రరోగములను, కంఠరోగములను బోగొట్టును

సిందూరము

సిందూర నామములు *

శ్లో॥ సిందూరం రక్తరేణుశ్చ నాగగర్భంచ సీసకం॥

ఆ-ప్ర.

సిందూరము, రక్తరేణువు, నాగగర్భము, సీసకము అనునవి సిందూరనామములు.

---

* (1) సిందూరోత్పత్తి —"మహాగిరౌ శిలాన్తస్థో రక్తవర్ణశ్చ్యుతో రసః। సూర్యాతపేన సంశుష్కో గిరిసిందూర సంజ్ఞకః॥" ర-ప్ర-సు.—పెద్దపెద్ద పర్వతములపై రాళ్లమధ్యనుండి యెర్రని వర్ణముగలిగి యొక విధమగు

సిందూరశోధన విధానము

శ్లో॥ సిందూరం నింబుకద్రావైః పిష్ట్వా ఘర్మేవిశోషయేత్।
తత స్తండుల తోయేన తథాభూతం విశుధ్యతి॥

ఆ-ప్ర.

ద్రవము జారును. అయ్యది సూర్యతాపముచే శుష్కమై గిరి సిందూరమను నామమున వ్యవహరింపబడుచుండును

(2) సిందూరమున కుపధాతుత్వ నిరూపణము.— ''సీసోపధాతు స్సిందూరం గుణై స్తత్సీసవత్స్మృతం। సంయోగజ ప్రభావేణ తస్యాప్యన్యే గుణాః స్మృతాః॥'' ఆ-ప్ర.— గంగసిందూరము సీసమున కుపధాతువుగా నుండును. అందుచే దీని గుణములు సీసముయొక్క గుణములతో సమానముగ నుండును మరియు, దీనిలోనుండు ఇతర ద్రవ్యముల సంయోగ విశేషమున మరికొన్ని గుణములు గూడ నిండుండునని దెలియవలెను

(3) ప్రశస్త సిందూరలక్షణము.—''సురంగోఽగ్నిసహః స్నిగ్ధః సూక్ష్మః స్వచ్ఛో గురుర్మృదుః। సువర్ణాకరజః శుద్ధః సిందూరోమంగలప్రద॥'' ఆ-ప్ర —మంచి వర్ణము గలిగినదియు, నిప్పుపై వేసిన చలించకుండునదియు, స్నిగ్ధముగ నుండునదియు, సూక్ష్మముగను, స్వచ్ఛముగను, బరువుగను, మృదువుగను నుండునదియు, బంగారుగనియం దుత్పన్నమైనదియు పరిశుద్ధమై ప్రశస్తమైనదిగ నుండును ఇట్టి సిందూరము మంగళప్రదమైనదని దెలియనగును.

గిరిసిందూరమును జంబీరస్వరసముతో నూరి రెండెలో బాగుగా నెండించవలెను పిమ్మట బియ్యపు కడుగుతో నూరి పైవిధముగనే యెండించవలెను ఇటుల జేసినచో నయ్యది పరిశుద్ధమగును

సిందూర గుణములు *

శ్లో॥ సిందూర ముష్ణం వీసర్పకుష్ఠ కండూః విషాపహం।
భగ్నసంధాన జననం వ్రణశోధన రోపణం॥

ఆ–ప్ర.

గంగసిందూరము ఉష్ణవీర్యమును గలిగియుండును విరిగిన యెముకలకు సంధానము జేయును వ్రణమును శోధించును. వ్రణమును మాన్పును విసర్పము, కుష్ఠము, కండు, విషము వీటిని బోగొట్టును.

సిందూర యోగములు

(1) సిందూరాది విపరీత మల్లతైలము

శ్లో॥ సిందూర కుష్ఠవిష హింగురసోన చిత్ర బాణాంఘ్రి
లాంగలిక కల్క విపక్వతైలం। ప్రాసాదమండన యుత

---

* సిందూరమునకు ప్రత్యేక ప్రయోగము లేదు.— “సిందూరస్య హి ప్రయోగోహి నదృష్టః కుత్రచిత్ పృథక్। తస్మాదు త్తస్థలేయోజ్య ముపదేశో గురోరితి॥” ఆ–ప్ర — గంగసిందూరమునకు ప్రత్యేక ప్రయోగము అనగా నితర ద్రవ్యముల సంయోగము లేకుండ ప్రయోగించుట ఎచ్చటను గానరాదు. కావున చెప్పబడ్డ స్థలమునందు గురూపదేశము ననుసరించి యుపయోగించవలెను.

ర్క్ష్మ సముత్థ మేనం క్షిప్ర వ్రణా ప్రశమనే విపరీతమల్లః॥
ఖడ్గాభిఘాత గురుగండ మహోపదంశ నాడీవ్రణ వ్రణ
విచర్చిక కుష్ఠ పామాః। ఏతాన్నిహన్తి విపరీతకమల్ల
నామతైలం యథేష్టశయనాసన భోజనస్య॥ యో-ర

గంగసిందూరము, చెంగల్వకోష్టు, వత్సనాభి, ఇంగువ, వెల్లుల్లి, చిత్రమూలము, గోరింటవేళ్లు, పొత్తిదుంప, తాళకము, మైలుతుత్థము, సముద్రఫేనము వీటిని సమభాగములుగ గ్రహించి మెత్తని కల్కము వలె నూరి, యీ ముద్దకు చతుర్గుణముండునట్లు తిలతైలమును గ్రహించి యందు పై కల్కమును, తైలమునకు చతుర్గుణముండునట్లు జలమును జేర్చి తైలపాకము చేయవలెను ఇట్టుల సిద్ధము చేయబడినట్టిది సిందూరాది విపరీతమల్ల తైలమని వ్యవహరింపబడును దీనిని అభ్యంగము జేసినచో దుష్టవ్రణము, శస్త్రాభిఘాతవ్రణము, గలగండము, ఉపదంశము, నాడీ వ్రణము, విచర్చిక, కుష్ఠము, పామ మున్నగు వ్యాధులు శీఘ్రముగా శమించును. ఈ తైలముయొక్క ప్రయోగమునందు యథేష్టముగ ఆహార విహారములను సేవింపవచ్చును అనగా వాటియందెట్టి నియమమును అనుసరింప నవసరము లేదని భావము

(2) సూర్యపక్వసిందూరాద్య తైలము

శ్లో॥ సిందూర శంఖచూర్ణక హరితాళ మనశ్శిలాయవక్షారైః।
కాసీసకచ్ఛసంభవ గంధాహ్వాయ సంయుతై స్తైలం॥
దినకరతప్తం పామావిచర్చికా దద్రుకుష్ఠకిటిభాదీన్।
నాశయతి లేపమాత్రాత్ భూయోభూయః కపాలకుష్ఠ
మపి॥
గ-ని

గంగసిందూరము, శంఖచూర్ణము, తాళకము, మణిశిల, యవ క్షారము, అన్నభేది, సైంధవలవణము, గంధకము వీటిని సమభాగము

లుగ గ్రహించి మెత్తగా చూర్ణించి యీ మొత్తమునకు చతుర్గుణముండునట్లు తిలతైలమునుగాని, ఆవనూనెనుగాని యొక శరావమునందు బోసి, అందు పై చూర్ణమును గలిపి తీక్ష్ణమగు యెండలో నా పాత్ర నుంచవలెను అందలి జలభాగమంతయును నిగిరిపోవువరకు యెండలో నటులనే యుంచవలెను. ఈ విధముగ సిద్ధముజేయబడినట్టిది సూర్యపక్వసిందూరాద్య తైలమని చెప్పబడును. దీనిని పలుమార్లు అభ్యంగముచేసిన పామ, విచర్చిక, దద్రుకుష్ఠము, కిటిభకుష్ఠము కపాలకుష్ఠము మున్నగునవి శమించును.

(3) సిందూరాది లేపము

శ్లో॥ సిందూరైకం మధూచ్ఛిష్ట స్యేషుభాగాన్ ప్రకల్ప
యేత్। నారికేళోత్థ తైలస్య తథాపంచదశస్మృతాః
సర్వమేకీకృతం వహ్నౌ దర్వ్యాతమవ ఘట్టయేత్।
లేపస్సిద్ధోయ మాఖ్యాత స్సిందూరాది స్తురోపణః।
వ్రణేతు పూజితశ్చాయం దోషతుత సముద్భవే॥
(అనుభూతము.)

గంగసిందూర మొకభాగము, మైన మైదు భాగములు, కొబ్బరినూనె పదిరైదు భాగములు ఇటుల గ్రహించి, యొక పాత్రలో మైనమును కొబ్బరినూనెను వేసి దానిని యగ్నిపై నుంచగా కొంతకాలమునకు మైనము కరిగి కొబ్బరినూనెలో కలిసిపోవును పిమ్మట గంగసిందూరము నందు వేసి యొక యినుపగరిటితో బాగుగా కలియబెట్టవలెను. చల్లబడిన పిమ్మట నిదియంతయును వెన్నవలె ముద్దయగును. ఇది సిందూరాదిలేపమని చెప్పబడును దోషజవ్రణములకును, సద్యోవ్రణములకును రోపణము జేయును

శిలాజతు

శిలాజతు నామములు *

శ్లో॥ శిలాజ త్వద్రిజతు చ శైల నిర్యాస ఇత్యపి।
గైరేయ మశ్మజంచాపి గిరిజం శైలధాతుజం॥ ఆ-ప్ర

---

* (1) శిలాజతు భేదములు — "శిలాజతు ద్విధా ప్రోక్తం తత్రాద్యం గిరిసంభవం। ద్వితీయంస్యాత్ క్షార భూమ్యాం మృత్తికా జలయోగత॥" ఆ-ప్ర — "తత్రాద్యం ద్వివిధం చైవ ససత్వం సత్వహీనకం। గుణాధికం తయోర్మధ్యే యత్పూర్వం సర్వదోషహృత్॥" ర-ప్ర-సు —పర్వతములం దుత్పన్నమగునది, చవిటి భూమిలో మృత్తికాజల సంయోగమున నుత్పన్నమగునది యని శిలాజతు రెండువిధములుగా నుండును అందు పర్వతము లందుత్పన్నమగునది ససత్వము, నిస్సత్వము అని తిరిగి రెండు విధములుగా నుండును వీనిలో ససత్వమగు శిలాజతు త్రిదోషహరమై గుణాధిక్యతతోగూడి యుండును

(2) శిలాజతూత్పత్తి విధానము — "నిదాఘేఘుర్మ సంతప్తా ధాతుసారం ధరాధరా.। నిర్యాస వత్ప్రిముంచంతి తచ్ఛిలాజతు కీర్తితం॥ సౌవర్ణం రాజతం తామ్ర మాయ సంచ చతుర్విధం। శిలాజతు హివిజ్ఞేయం తత్తల్లక్షణ లక్షితం॥" ఆ-ప్ర —గ్రీష్మర్తువునందు సువర్ణాది లోహము లుండు పర్వతములందలి రాళ్లమధ్యనుండి యాయా లోహ లక్షణములు గలిగి శిలానిర్యాసము బయటకు వచ్చును.

ఇదియే శిలాజతు వను నామమున వ్యవహరింపబడుచున్నది. ఇది స్వర్ణశిలాజతు, రౌప్యశిలాజతు, తామ్ర శిలాజతు, లోహ శిలాజతు అని నాలుగు విధములుగా నుండును. "త్రప్వాదీనాంతు లోహానాం షణ్ణామన్యతమాన్వయం। జ్ఞేయం స్వగంధతశ్చాపి షడ్యోని ప్రథితం క్షితౌ॥ లోహాద్భవతి తద్యస్మా చ్ఛిలాజతు జతుప్రభం। తస్యలోహస్య తద్వీర్యం రసంచాపి బిభర్తితత్॥ (సు-సం-చి, అ 13).— అని సుశ్రుతవచనమునుబట్టి వంగసీసము లుండు పర్వతము లందు గూడా శిలాజతు ఉత్పన్నమగుననియు, మొత్తము మీద శిలాజతు ఆరు విధములుగానుండుననియు దెలియ గలదు. మరియు నీ శిలాజతువు లాయా లోహముల యొక్క రసవీర్యములనే గలిగియుండుననిగూడ పై వాక్యమునుబట్టి దెలియుచున్నది.

(3) వివిధ శిలాజతువుల లక్షణములు —"సౌవర్ణంతు జపాపుష్పవర్ణం భవతి శైలజం। రాజతం పాండురం । తామ్రం మయూరకంఠాభం ॥ లౌహం జటాయుపక్షాభం ॥ గోమూత్రగంధి యత్కృష్ణం స్నిగ్ధం మృదుతథాగురు। తిక్తం కషాయం శీతంచ సర్వశ్రేష్ఠంతదాయసం॥" ఆ-ప్ర —బంగారముండు పర్వతమునుండి యుత్పన్నమైనది మందారపువ్వు (ఎరుపువర్ణము) వర్ణమును గలిగియుండును. వెండిగల పర్వతమునుండి యుత్పన్నమగు శిలాజతు తెల్లనివర్ణముగలిగియుండును. తామ్రము బుట్టు

శిలాజతు శోధనవిధానము

శ్లో॥ ఉష్ణోదకాలే రవితాపయుక్తే వ్యభ్రే వివాతే సమ
భూమిభాగే। చత్వారిపాత్రాణ్యసితాయసాని న్యస్యా

పర్వతమునుండి యుత్పన్నమగునది నెమలికంఠముతో సమమైన వర్ణమును గలిగియుండును ఇనుముబుట్టు పర్వతమునుండి యుత్పన్నమగునది నల్లనివర్ణము గలిగియుండును వీనిలో నీ కడపటిది గోమూత్ర గంధమును, తిక్తకషాయ రసములను, స్నిగ్ధమృదు గురు గుణములను, శీతవీర్యమును గలిగి యితర శిలాజతువులకంటె మిగుల శ్రేష్ఠమైనదిగా జెప్పబడుచున్నది

(4) కర్పూర శిలాజతు లక్షణము — "ద్వితీయం సౌరకాఖ్యంస్యా చ్ఛ్వేతవర్ణం శిలాజతు। అగ్నిబాణోపయుక్తం తద్ధితం మూత్రామయేషుచ॥" ఆ-ప్ర.—కర్పూర సదృశం శ్వేతం కర్పూరాఖ్యం శిలాజతు॥" ర-ర-సు.— రెండవ శిలాజతు భేదము సౌరకమను పేరుతో వ్యవహరింపబడుచు తెల్లనివర్ణముతోగూడి యగ్నిబాణమును నిర్మించుట కుపయుక్తమై యుండును వైద్యకమునందు మూత్రజ వ్యాధులలో నుపయుక్తమైయుండును ఈ శిలాజతు కర్పూరమువలె తెల్లగ నుండుటనుబట్టి కర్పూర శిలాజతువని వ్యవహరింపబడుచున్నది దీనిని కొందరు గోదన్తశాళికమనియు, మరికొందరు శ్వేతగంధకమనియు జెప్పుదురు. కాల్చినప్పు డిందుండి గంధకగంధము వచ్చుట సర్వ విదితమే గదా!

తప్తే తత్రకృతావధాన॥ శిలాజతు శ్రేష్ఠ మహాప్య పాత్రే ప్రక్షిప్యతస్మా ద్ద్విగుణం చతోయం। ఉష్ణంత దర్ధం క్వథితంచ దత్వా విశోధయే త్తస్మృదితంయథా వత్॥ సువస్త్రపూతం ప్రవిధాయతత్తు సంస్థాపనీయం పునరేవతత్ర॥ తతస్తు యత్కృష్ణముపైతి చోర్ధ్వం సంతానికావద్ర విరశ్మితప్తం॥ పాత్రే త దన్యత్రతతో విదధ్యా త్తస్యా న్తరే కోష్ణజలం నిధాయ। తతశ్చ తస్మా దపరత్రపాత్రే తస్మాచ్చ పాత్రా దపరత్ర భూయః॥ పునస్తతో౽న్యత్ర నిధాయకృష్ణం యత్సంహృతం తత్పునరాహ రేచ్చ। యదావిశుద్ధం జలమచ్ఛమూర్ధ్వం ప్రసన్నభావా న్మలమేత్యధస్తాత్॥ తదా త్యజే త్తత్సలిలం మలంచ శిలాజతుస్యా జ్జలశుద్ధమేవం। చతుర్థ పాదా ద్గలితంహి సర్వం పరీక్షణం తస్య వదామి భూయః॥ ఆ-ప్ర.

గ్రీష్మకాలమునందు బాగుగా సూర్యతాపముచే తపింపబడిన భూమిపై నాలుగు ఇనుప కడాయిల నుంచవలెను గోమూత్రశిలాజతును వేరొకపాత్రలో నుంచి అందులో ద్విగుణముగా జలమును బోయవలెను బాగుగా సల సల కాగిన నీళ్లను సగభాగము పోయవలెను, పిమ్మట నా శిలాజతును ఆ నీళ్ల సహాయమున చేతులతో బాగుగా రుద్ది యొక యినుప కడాయిలోని కీనీళ్లను గుడ్డతో వడియగట్టవలెను కొంతకాల మటులనే యా పాత్ర యెండలో నుంచగా నందలి నీళ్లపైకి నల్లని ద్రవ్యము సూర్యతాపముచే పాలమీగడ తొరకవలె కనబడును అప్పుడీ నల్లని భాగమును రెండవ యినప కడాయిలోనికి జాగ్రత్తగా వంపి యందు తిరిగి గోరువెచ్చని జలమును బోయవలెను పై విధముగానే చేతిలో రుద్ది కొంచెముకాల మటులనే యుంచినచో తిరిగి పై విధము

గానే నీళ్ల పైకి నల్లని భాగము తేరును. దానిని తిరిగి మూడవ యినుప కడాయిలోనికి జాగ్రత్తగ వంపి యందు గోరువెచ్చని నీళ్లను బోసి చేతితో గిలగొట్టి కొంచెముకాల ముంచినచో తిరిగి పై విధముగనే నీళ్ల పైకి నల్లని పదార్థము తేరును దీనిని నాల్గవ యినుప కడాయి లోనికి వంపి యందు తిరిగి గోరువెచ్చని నీళ్లను బోసి పై విధముగా జేసియుంచినచో కొంతకాలమునకు నీటిపైకి నల్లని పదార్థము తేరును. ఇటుల నాల్గవసారి తేరినట్టిది శుద్ధమైన శిలాజతువుగా దెలిసికొని జాగ్రత్తగా వేరొక పాత్రలోనికి గ్రహించి భద్రపరచవలెను ఇటుల జేయబడినట్టిది జలశుద్ధ శిలాజతువని తెలియవలెను

శిలాజతు భావనావిధానము

శ్లో॥ త్రిఫలావారిగోదుగ్ధ మూత్రైర్భావ్యం శిలాజతు।
స్వల్పంస్వల్పం విధానేన స్థాపయేత్కాచపాత్రకే॥

ఆ-ప్ర

పైవిధముగ జలశోధితమైన శిలాజతును లక్షణపరీక్ష * గావించి యది నిర్దుష్టమైనచో అట్టిదానిని మూతి వెడల్పుగానుండు ఒక గాజు పాత్రలోనుంచి కొంచెముగా త్రిఫలాకషాయమునుబోసి యెండలో నా పాత్రనుంచవలెను. అందలి ద్రవమింకిపోయినప్పుడు తిరిగి కొంచెముగా త్రిఫలాకషాయమునుబోసి పైవిధముగనే యుంచవలెను ఇటుల త్రిఫలా కషాయముతోను, ఆవు పాలతోను, ఆవు పంచితముతోను పలు మార్లు భావనజేయవలెను

---

* శిలాజతు లక్షణము — "వహ్నౌక్షిప్తంతు నిర్ధూమం పక్త్వా లింగోపమం భవేత్। తృణాగ్రేణాం భసి క్షిప్త మధోగలతి తన్తువత్॥ గోమూత్ర గంధియచ్ఛుద్ధం తజ్ఞేయంహి శిలాజతు॥" ఆ-ప్ర.— అగ్నియందునుంచి

శిలాజతు గుణములు *

శ్లో॥ శిలాహ్వం కటుతిక్తోష్ణం కటుపాకం రసాయనం।
ఛేది యోగావహం హన్తి కఫమేహాశ్మ శర్కరాః॥
మూత్రకృచ్ఛ్రం క్షయం శ్వాసం వాతాస్రార్శాంసి
పాండుతాం। అపస్మారం తథోన్మాదం శోథకుష్ఠోదర
కృమీన్॥ ఆ-ప్ర.

గోమూత్ర శిలాజతువు ధావతుగ శుద్ధి జేయబడినట్టిదియు భావన జేయబడినట్టిదియు కటురసమును, తిక్తానురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును మిగుల రసాయనము దోషములను భేదించును యోగవాహి కఫమును శమింపజేయును ప్రమేహము, అశ్మరి, శర్కర, మూత్రకృచ్ఛ్రము, శ్వాస, వాతరక్తము, అర్శస్సు, పాండువు, అపస్మా

నప్పుడు పొగ లేకుండ లింగాకృతిని పైకి యుబుకునట్టియు, తృణాగ్రమున కొద్దిగ దీసి జలమునందుంచినచో తంతువు వలె నధోభాగమునకు జారునట్టిదియు, గోమూత్రమువంటి గంధము గలిగినట్టిదియు పరిశుద్ధమైన శిలాజతుగా దెలిసి గ్రహింపవలెను.

* అశోధిత శిలాజతుజ వికారములు —"అశుద్ధం దాహ మూర్ఛాయ భ్రమ పిత్తాస్ర శోషకృత్। శిలాజతు ప్రకురుతే మాంద్య మగ్నేశ్చ విడ్గ్రహం॥" ఆ-ప్ర.—శుద్ధి జేయని శిలాజతును సేవించినచో దాహము, మూర్ఛ, భ్రమ, రక్తపిత్తము, శోష, అగ్నిమాంద్యము, మలబంధము అను నీ వికారములు జనించును. కావున యథోక్త విధానమున దీనిని పరిశోధించి సేవించవలెను.

క్షయము, ఉన్మాదము, శోథ, కుష్ఠము, ఉదరము, కృమి అను నీవ్యాధు లను బోగొట్టును.

శిలాజతు ప్రయోగవిధానము *

శ్లో॥ మాత్రయాశిలయే త్ప శ్చాత్ స్నిగ్ధశుద్ధోయధావిధి।
ఏక త్రిస ప్త సప్తాహం కర్ష మర్ధపలం పలం॥
హీనమధ్యో త్తమో యోగః శిలాజస్య క్రమాన్మతః।
క్షీరే ణాలోడితం కుర్యా చ్ఛీఘ్రం రాసాయనం ఫలం॥
హన్యాద్రోగా నశేషాంశ్చ జీర్ణేహిత మితాశన ।
నసోఽ స్తిరోగో భువిసాధ్యరూపో జత్వశ్మజంయం నజ
యేత్ప్రసహ్య। తత్కాలయోగై ర్విధివత్ప్రయు క్తం
స్వస్థస్య చోర్జాం విపులాం దధాతి॥ సర్వానుపానైః
సర్వేషు రోగేషు వినియోజితం। జయత్యభ్యాసతో
నూనం తాంస్తాన్ రోగా న్నసంశయః॥ అ-।ప.

---

* శిలాజతు సేవనయందు అపథ్యము—పథ్యము — "వ్యాయా మాతప మారుత చేతస్సంతాప గురువిదా హ్యాది। ఉపయోగాదపి పరతో ద్విగుణం పరివర్జయే త్కాలం॥ కులుత్థాన్ కాకమాచీంచ కపోతాంశ్చ సదా త్యజేత్। పిబే న్మాహేంద్రముదకం కౌపం ప్రాస్రవణాం బువా॥" ఆ-ప్ర —గోమూత్ర శిలాజతును సేవించు కాల మునను, పిమ్మట ద్విగుణితకాలమునను వ్యాయామము, ఆ తపసేవ, మారుతసేవ, మనస్సునకు సంతాపము గలిగించు నవి, గురుగుణముగలవి, విదాహికరములు, ఉలవలు, కామంచికూర, పావురపుపిట్ట మాంసము వీటిని విడిచిపెట్ట

యథోక్తవిధానమున శోధనభావనలు జేయబడిన గోమూత్ర శిలాజతును స్నేహశోధన కర్మలను జేసికొని, యథోక్త పరిమితి ననుసరించి అనగా ఒక తులము పరిమితిగల శిలాజతునుగాని, రెండు తులముల పరిమితిగల శిలాజతునుగాని, నాలుగు తులముల పరిమితిగల శిలాజతునుగాని * పాలలోగలిపి, యేడుదినములు, లేక, యిరువదియొక దినములు, లేక, నలభైతొమ్మిది దినములు సేవించవలెను. అనగా- ఉక్తకాలమున నా పరిమితిని ముగించవలెనని దెలియవలెను. ప్రతి దినమునను అయ్యది జీర్ణమైన పిమ్మట హితమైన యాహారమును మితముగా భుజించుచుండవలెను ఇందువలన మిగుల రసాయన గుణమేర్పడును. అనగా జరాత్వము నశించును మరియు, అనుపానభేదములలో దీనిని సేవించిన సమస్తమైన వ్యాధులను శమించును మరియు శరీరమునందు మిగుల బలము వృద్ధియగును ‡

వలెను పర్వతములపైనుండు జలమునుగాని, పర్వతముల నుండి ధారగా క్రిందకుజారు జలమునుగాని, కూపోదకమును గాని పానము జేయవలెను

* ఇచ్చట చెప్పబడిన శిలాజతుయొక్క పరిమితులు అనగా - ఒకతులము, రెండు తులములు, నాలుగు తులములు అనునట్టివి హీన - మధ్య - ఉత్తమ మాత్రలుగా దెలియవలెను రోగియొక్క శరీర ప్రకృత్యాదుల ననుసరించి హీనమాత్రనుగాని, మధ్యమ మాత్రనుగాని, ఉత్తమ మాత్రనుగాని నిర్దిష్టమైన కాలములో సేవించదగును

‡ రసోప రసాదులలో శిలాజతునకు మిగుల రసాయనత్వ నిరూపణము —"రసోపరసనూతేంద్ర రత్నలోహేషు యేగుణాః। విశంతి తే శిలాధాతౌ జరామృత్యు జిగీషయా॥"

కర్పూర శిలాజతు శోధనవిధానము *

శ్లో॥ ఏలాతోయేన సంస్విన్నం శుష్కం శుద్ధిముపైతి తత్॥

ఆ-ప్ర.

కర్పూర శిలాజతురాళ్లను గుడ్డలో మూటగట్టి దోలాయంత్రమున నమర్చి యందు ఏలకులకషాయమును బోసి మృద్వగ్నితో మూడుజాములు స్వేదనముజేసి యెండించినచో నయ్యది పరిశుద్ధమగును.

ఆ-ప్ర.—శిలాజతువునందు రసోపరస సూతరత్న లోహములయొక్క గుణములన్నియు నుండుటంబట్టి ఖనిజద్రవ్యములలో నిది మిగుల రసాయనశక్తి గలిగియుండును.

* స్వానుభూతి సాంప్రదాయమున కర్పూర శిలాజతువుకు శోధన - మారణ విధానములు —"నైతస్యమారణం సత్వ పాతనం విహితం బుధైః." ఆ-ప్ర —రసశాస్త్రమునం దెచ్చటను కర్పూరశిలాజతు అను ద్రవ్యమునకు భస్మ విధానముగాని, సత్వపాతన విధానముగాని చెప్పబడలేదు అయినను వైద్యకసాంప్రదాయమున నీ ద్రవ్యమునకు భస్మత్వము పొందించి యుపయోగించుట కలదు. అందు శోధనము —ఒక శరావమున కర్పూర శిలాజతు రాళ్లనుంచి యవి మునుగునంత పరిమితిని బియ్యపు కడుగునుబోసి యొకరాత్రి యూరబెట్టవలెను. మరునాడు శుద్ధోదకముతో వాటిని బాగుగా కడిగి యెండబెట్టవలెను భస్మ విధానము —పై విధముగా శోధితమైన శిలాజతు రాళ్లను శరావమునందుంచి యవి మునుగునంత పరిమితిని కలబంద స్వరసమునుబోసి వేరొక శరావముచే గప్పి సంధి

కర్పూర శిలాజతు గుణములు

శ్లో॥ పాండురం సికతాకారం కర్పూరాభం శిలాజతు।
మూత్రకృచ్ఛ్రా శ్మరీమేహ కామలా పాండునాశనం॥
ఆ-ప్ర.

యథోక్త విధానమున శుద్ధిజేసిన కర్పూరశిలాజతు మూత్రకచ్ఛ్రమును, అశ్మరిని, ప్రమేహమును, కామిలను, పాండురోగమునుబోగొట్టును.

లేపము జేసి యేబది పిడకలతో పుటము వేయవలెను। స్వాంగ శీతలమున తీసిచూచిన మిక్కిలి తెల్లనివర్ణముగలిగి మృదువుగా విడిపోయి యున్నట్లు గానవగును దానిని మెత్తగా చూర్ణించి మూతివెడల్పుగల పాత్రలో వేసి యందు శుద్ధ జలమునుబోసి ద్రవప్రాయముగా కలియ గలుపవలెను పిమ్మట వేరొక మూతి వెడల్పుగల పాత్రలోనికి యాద్రవమును వస్త్రగాళితము జేయవలెను మొదటిపాత్రలో నింకను శిలాజతు పిష్టము శేషించినచో తిరిగి శుద్ధజలమునుబోసి పైవిధముగనే వస్త్రగాళితము జేయవలెను ఇటుల జేయుట వలన నం దిమిడియున్న వాలుకాది ద్రవ్యములను శిలాజతు నుండి వేరుపరచినట్లగును మరియు నిర్దుష్టమైన శిలాజతు సిద్ధమగును రెండవపాత్రను ఎండలోనుంచినచో నందలి శిలాజతు భాగము క్రిందకు దిగిపోవును. జలము పైకి తేరును క్రమముగా నాజలమునంతను పైకివంచి యటులనే యుంచినచో శిలాజతు ఎండిపోవును దానిని తిరిగి కలబంద రసముచే నూరి, చక్రికలుజేసి యెండించి పైవిధముగా పుటము వేసినచో స్వచ్ఛమైన భస్మ సిద్ధమగును.

శిలాజతు యోగములు

(1) శిలాజత్వాదివటి

శ్లో॥ శిలాజ త్వభ్ర హేమాని లోహం గుగ్గులు టంకణం।
కేశరాజస్య తోయేన మర్దయే ద్దివసద్వయం॥
వల్లమానాం వటీంకృత్వా శైవాల సలిలేనచ।
ప్రాతః ప్రాతః ప్రయుంజీత శుక్రమేహ నివృత్తయే॥
భై-ర.

శుద్ధిజేయబడిన గోమూత్ర శిలాజతు, అభ్రకభస్మ, స్వర్ణభస్మ, లోహభస్మ, శోధితగుగ్గులు, శోధితటంకణము వీటిని సమభాగములుగ గ్రహించి, ఖల్వమునందుంచి గుంటకలగరాకు రసముతో రెండుదినములు చక్కగా మర్దించి వల్లప్రమాణమున (రెండుగుంజల పరిమితిని) మాత్రలు జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది శిలాజత్వాదివటి యని వ్యవహరింప బడును. వీటిని ప్రతియుదయమునను ఒక రాత్రి నాచుతోను రబెట్టిన జలముతో సేవించిన శుక్రమేహము శమించును.

(2) చంద్రప్రభావటి

శ్లో॥ చంద్రప్రభావచా ముస్తా భూనింబ సురదారవః।
హరిద్రాతివిషా దార్వీ పిప్పలీమూల చిత్రకం॥
త్రివృద్ధన్తీ పత్రకంచ త్వగేలావంశ లోచనా।
ప్రత్యేకం కర్షమాత్రాణి కుర్యాదేతాని బుద్ధిమాన్॥
ధాన్యకం త్రిఫలాచవ్యం విడంగం గజపిప్పలీ।
సువర్ణమాక్షికం వ్యోషం ద్వ్యౌక్షారౌ లవణత్రయం॥
ఏతాని కర్షమాత్రాణి సంగృహ్ణీయాత్ పృథక్ పృథక్।

ద్వికర్షం హతలోహంస్యా చ్చతుష్కర్షాసితాభవేత్।
శిలాజత్వష్టకర్షంస్యా దష్టౌకర్షాశ్చ గుగ్గులోః।
విధినా యోజితై రేతైః కర్తవ్యా గుటికా శుభా॥
చంద్రప్రభేతి విఖ్యాతా సర్వరోగ ప్రణాశినీ।
నిహన్తి వింశతిం మేహాన్ కృచ్ఛ్రిమష్టవిధం తథా॥
చతస్ర శ్చాశ్మరీ స్తద్వ న్మూత్రాఘాతా స్త్రయోదశ।
అండవృద్ధిం పాండురోగం కామలాంచ హలీమకం॥
కాసంశ్వాసం తథాకుష్ఠ మగ్నిమాంద్య మరోచకం।
వాతపిత్త కఫవ్యాధీన్ బల్యావృష్యా రసాయనీ॥
సమారాధ్య శివంతస్మాత్ ప్రయత్నా ద్గుటికామిమాం।
ప్రాప్తవాం శ్చంద్రమాయస్మాత్ తస్మాచ్చంద్ర ప్రభా
స్మృతా॥ భై-ర.

బావంచాలు, వస, తుంగముస్తలు, నేలవేము, దేవదారు, పసుపు, అతివస, మ్రానుపసుపు, మోడి, చిత్రమూలము, తెగడ, దన్తీమూలము, పత్రము, లవంగపట్ట, ఏలకులు, వెదురుప్పు వీటిని ప్రత్యేకముగ నొక్కొక్క తులము చొప్పునను, ధనియాలు, త్రిఫలములు, చవ్యము, వాయువిడంగాలు, గజపిప్పలి, స్వర్ణమాక్షీకభస్మ త్రికటుకములు, సర్జక్షారము, యవక్షారము, బిడాలవణము, సైంధవలవణము, సౌవర్చ లవణము వీటిని ప్రత్యేకముగా నొక్కొక్క తులము చొప్పునను గ్రహించవలెను వీటి నన్నిటిని మృదువుగా చూర్ణించి ఖల్వమునం దుంచవలెను అందు లోహభస్మ రెండు తులములు, చక్కెర నాలుగు తులములు, శోధిత భావిత గోమూత్ర శిలాజతు ఎనిమిది తులములు, శోధిత గుగ్గులు ఎనిమిది తులములు ఇటుల జేర్చి త్రిఫలాకషాయము తోను, నేరేడు గింజల కషాయముతోను చక్కగా మూడు మూడు

దినములు మర్దించి రైదు యవల పరిమితిని మాత్రలుజేసి యుంచవలెను. ఇటుల సిద్ధముచేయబడినట్టిది చంద్రప్రభావటి యని వ్యవహరింపబడును దీనిని విధిప్రకారము సేవించినచో నిరువది విధములగు ప్రమేహము లును, సమస్త మూత్రకృచ్ఛ్రములును, సమస్త అశ్మరులును, సమస్త మూత్రాఘాతములును, అండవృద్ధి, పాండువు, కామిల, హలీమకము, కాసము, శ్వాస, కుష్ఠము, అగ్నిమాంద్యము, అరుచి, వాతపిత్తకఫ వికారములును శమించును మరియు, బలము వృద్ధియగును వెంటనే శుక్రధాతువు వృద్ధియగును రసాయనము

పరిశిష్ట - ఉపధాతువులు

చపలము

చపలనామములు *

శ్లో॥ వంగవద్ద్రవతే వహ్నౌ చపలస్తేన కీర్తితః॥ ఆ-ప్ర.

చపలము ఉపధాతువు వంగమువలె అగ్నిసంయోగమున ద్రవించును గాన యయ్యది చపల నామముతో వ్యవహరింప బడుచున్నది

---

* (1) చపలభేదములు — "చత్వారశ్చపలాః సితాసిత హరిచ్ఛోణ ప్రభేదైః. పునః॥ మోఘాః శోణిత శోణ కజ్జలనిభా లాక్షావ దాశుద్రవాచ్ఛేషాతు ద్రవతశ్చిరేణ సుభగాతౌ ॥" ర-ప — చపల మనునట్టిది తెలుపు, నలుపు, ఆకుపచ్చ, ఎరుపు అను వర్ణభేదముచే నాలుగు విధములుగా నుండును అందు ఎర్రగనుండునట్టిదియు, నల్లగ నుండునట్టిదియు నగ్ని సంయోగముచే నతి శీఘ్రముగ

లక్కవలె ద్రవించు స్వభావముగల వంగముచే నయ్యవి హీనమైనవిగా దెలియనగును. బిగిలినవి యగ్నిసంయోగమున దీర్ఘకాలమునకు ద్రవించునవియై మంచి గుణములను గలిగి యుండునుగాన యియ్యవి శ్రేష్ఠములైనవిగా దెలియవలెను.

(2) చపల లక్షణము.—"చపల స్ఫటికచ్ఛాయ షట్కోణా స్నిగ్ధకో గురుః॥" ఆ-ప్ర.—చపలమను రాయి స్ఫటికమువంటి కాంతిగలిగి యారు కోణములతో స్నిగ్ధముగను, బరువుగను నుండిన యయ్యది శ్రేష్ఠమైనదిగ గుర్తింపదగియుండును.

(3) చపలముయొక్క ఉత్పత్తిస్థల నిరూపణము — "మాక్షికభూమ్యుద్భవా॥" ఆ-ప్ర.— చపలపురాళ్లు స్వర్ణమాక్షికము జనించు భూమియందే అనగా తపతీ తీరపరిసర ప్రాంతమునందే యుద్భవించును. ఇది యిటుల సహజముగ ఖని సంభవమని దెలియుచున్నను ఇందులో కృత్రిమము గూడ నున్నట్లు దెలియగలదు. "త్రింశత్పలమితం నాగం భానుదుగ్ధేన మర్దితం। విమర్ద్య పుటయేత్తావద్యావ త్కార్షావశేషితం॥ న తత్పుట సహస్రేణ క్షయమాయాతి సర్వథా। చపలోఽయం సమాఖ్యాతో వార్తికై ర్నాగసంభవః॥ ఇత్థంహి చపలః కార్యః వంగస్యాపి ససంశయ।" పా-సం —ముప్పదిపలముల సీసమును జిల్లేడుపాలతో జక్కగా మర్దించి చక్రికలుజేసి యెండించి యథోక్తవిధానమున పుటపాకము జేయవలెను. ఇటులనే యాసీసమొక తులము పరిమితివరకు తగ్గునట్లు జిల్లేడుపాలతో మర్దించుచు పుటములు

చపల శోధన విధానము

శ్లో॥ కర్కోటాద్ర్యార్ద్రికజంభకస్య సలిలే సంస్వేదితో వా ప్లుతః॥
ర-ప

గొడ్డుగాకరదుంప, అల్లము, జంబీరము వీనిరసములందు చపలపు రాళ్లను మూడుజాములు స్వేదనము జేసినను, లేక యీరసములందు భావన జేసినను అద్యది శుద్ధంబగును ఇట స్వేదనముగాని, భావనగాని యేడుమార్లు జేయవలెనని తెలియనగును.

చపలగుణములు

శ్లో॥ త్రిదోషఘ్నోఽతి వృష్యశ్చ రసబంధ విధాయకః॥
ఆ-ప్ర.

శుద్ధిజేయబడిన చపలము మిగుల వృష్యము త్రిదోషములను శమింపజేయును ఇది పారదమునకు బంధన సంస్కారమునకై మిగుల ఉపకరించును

వేయుచు నుండవలెను అది యొకతులము ప్రమాణము నకు వచ్చినపిమ్మట నిక వెయ్యిపుటములు వేసినను ఆ ప్రమాణమునుండి తగ్గకుండును కావున అటుల నా ప్రమాణమునకు తగ్గువరకు పాకము జేయబడినట్టి నాగ మప్పుడు చపలమను పేరతో వ్యవహరింపబడును ఇదేవిధముగ వంగమునుగూడ పాకముజేసిన యయ్యదిగూడ చపలమనియే జెప్పబడును ఇటుల చపలము నాగవంగముల కుపధాతువుగాను కృత్రిమముగను నుండునని తెలియవలెను కొందరు చపలమును మహారస గణములలో పరించి యున్నారు. అట్టిది సహజమైనదిగా దెలియగలదు.

భూనాగము

భూనాగనామములు *

శ్లో॥ భూనాగః క్షితినాగశ్చ భుజంగో రక్తజంతుకః।
క్షితిజః క్షితిజంతుశ్చ భూమిజో రక్తతుండకః॥

ఆ-ప్ర.

భూనాగము, క్షితినాగము, భుజంగము, రక్తజంతుకము, క్షితిజము, క్షితిజంతు, భూమిజము, రక్తతుండకము అనునవి భూనాగ నామములు

---

* భూనాగ భేదములు —"చతుర్విధాస్తు భూనాగాః స్వర్ణాది ఖనిసంభవాః। స్వర్ణభూమి భవాః పీతా రూప్య భూమి భవాః సితాః। తామ్రభూమి భవాస్తామ్రాః కృష్ణా లోహ మయీభవాః॥ రసేంద్ర ప్రాణరూపాస్తే భూనాగాః సిద్ధసంమతాః। స్వర్ణాదిభూమి సంభూతా దుర్లభాస్తే ప్రకీర్తితాః॥ తామ్రభూమిభవాః ప్రాయః సులభా గుణవత్తరాః॥" ఆ-ప్ర —వానపాములు వర్షాకాలమున వర్ష జలముచే క్లిన్నమైన భూగర్భమునుండి యుత్పన్నములగు క్రిమి విశేషములు ఇవి స్వర్ణాది లోహములుండు భూముల నుండి యుత్పన్నములగుటచే నాలుగు లోహములకు సంబంధించినవిగా నుండును అందుచే నియ్యవి నాలుగువిధము లని దెలియవలెను. అందు స్వర్ణభూమిజములు పసపు పచ్చగను, రూప్యభూమిజములు తెల్లగను, తామ్రభూమి జములు ఎఱ్ఱగను, లోహభూమిజములు నల్లగను నుండును.

భూనాగ సత్వగుణములు *

శ్లో॥ భూనాగసత్వం శిశిరం సర్వకుష్ఠ వ్రణప్రణుత్।
తద్యుక్త జలపానేన స్థావరంచాపి జంగమం॥
విషం నశ్యతి, తత్పాత్ర గతః సూతో౽గ్నితో దృఢం॥
ఆ-ప్ర

ఇవి యన్నియు పాదరసమునకు శక్తి నొసంగునవిగా నుండును అయితే వీనిలో తామ్రభూమిజములు తప్ప మిగిలినవి దుర్లభములుగా నుండును అందుచే తామ్రభూమిజములు సులభముగా లభ్యములగుచుండును. ఇవియే యన్నింటిలోను గుణవత్తరములుగా నుండును

* భూనాగములనుండి సత్వమును ఆకర్షించు విధానము —"తామ్రభూ భవ భూనాగా న్నిశా పిష్టాక సమేనతాన్। గుడగుగ్గులు లాక్షోర్ణా మత్స్య పిణ్యాక టంకణైః। దృఢమేతైశ్చ సంయోజ్య మర్దయిత్వా ధమేత్సుఖం॥ ముంచంతి తామ్రవత్సత్వం తే ॥" ఆ-ప్ర —తామ్రభూమియం దుత్పన్నములైన భూనాగములను గ్రహించి వీనికి సమముగా పసపు చూర్ణమును జేర్చి ఖల్వమునందు తొలుత నా రెండింటిని మర్దించవలెను పిమ్మట భూనాగములకు పదియారవ భాగముండునట్లు ప్రత్యేక ప్రత్యేకముగా బెల్లమును, గుగ్గిలమును, లక్కను, గొర్రె బొచ్చును, చిన్న చేపలను (వత్తలు), తెలకపిండిని, వెలిగారమును అందు చేర్చి బాగుగా కలియనూరి యా కల్కమునంత నొక గోళముగా జేసి దాని నొక

వానపాములనుండి గ్రహించిన సత్వము శీతవీర్యమును గలిగి యుండును సమస్తమైన శోఫ్ఘములను, వ్రణములను శమింపజేయును. ఈ సత్వముతో జేయబడిన పాత్రయందు జలమును బోసియుంచి దానిని త్రాగుచుండినచో స్థావరజంగమ విషవికారములన్నియు శమించును. మరియు నట్టిపాత్రయందు పాదరసమునుబోసి యగ్నిపై నుంచినచో పారసమున కెట్టిచలనము నుండనేరదు అనగా పాదరసమున కట్టి పాత్రసంయోగమున నగ్నిసహనత్వ మేర్పడునని భావము.

మూసయందుంచి కొలిమిలో బలముగా నూదవలెను అట్టుల నూదగా కొంతకాలమునకు ఔషధ కల్కమంతయు నగ్నితో సమానమైన వర్ణము గలది యగును అప్పుడా మూసను పైకి దీసి శీతల జలమునందు మూసలోని ద్రవ్యము నావాపము జేయవలెను పిమ్మట జలమునందలి ద్రవ్యమును చూర్ణరూపమున హస్తముతో విడదీసి వేరొక పాత్రలోనికి ఆ ద్రవ్యమంతయు పైకి పోవునట్లు క్షాళనము జేయవలెను. ఇటుల పలు తడవు లా ద్రవ్యమంతయు బోవునట్లు జలమును బోయుచు క్షాళనము జేయవలెను పిమ్మట నా జలమున కడుగు భాగమున మిక్కిలి సూక్ష్మములైన రవ్వల రూపమున నుండు తామ్రమును గ్రహించవలెను ఇటుల గ్రహింపబడి నట్టిదియే (తామ్రము) భూనాగసత్వ మనబడును ఈ విధానము ననుసరించియే నేను పది యవల పరిమితి గల భూనాగ సత్వమును గ్రహించియున్నాను

5-వ అధ్యాయము

రత్న - ఉపరత్నములు

రత్నములు *

శ్లో॥ వజ్రం విద్రుమ మౌక్తికే మరకతం వైడూర్య గోమేదకే,
మాణిక్యం హరినీలపుష్య దృషదా రత్నాని నామ్నా
నవ। యాన్యన్యా న్యపిస న్తికాని చిదిహ త్రైలోక్యసీమ్ని
స్ఫుటం, నామ్నా తా న్యుపరత్నతా న్యుపగతా
న్యాహుః పరీక్షా కృత.॥ ర-ప.

వజ్రము, విద్రుమము, మౌక్తికము, మరకతము, వైడూర్యము, గోమేదము, మాణిక్యము, ఇంద్రనీలము, పుష్పరాగము అనునవి తొమ్మిది మహారత్నములుగా వ్యవహరింపబడును వీనికి భిన్నమైన రత్నజాతు లన్నియు నుపరత్నములుగా రత్నపరీక్షకులచె గణింపబడుచున్నవి

---

* (1) రత్నముల ప్రయోజనము.—"మణయోఽపి చ విజ్ఞేయాః సూత బంధస్య కారకాః। దేహస్య ధారకా నౄణాం జరావ్యాధి వినాశకాః॥" ఆ-ప్ర —పాదరసము యొక్క బంధన సంస్కారమునకు మణులు మిక్కిలి ప్రయోజనవంతములుగా నుండును మరియు, జరావ్యాధులను శమింపజేసి శరీర ధారణము జేయునవిగా నుండును.

(2) రత్నశబ్ద నిరుక్తి.—"ధనార్థినో జనాః సర్వే రమన్తేఽస్మి న్నతీవయత్। అతోరత్న మితి ప్రోక్తం శబ్ద శాస్త్ర విశారదై.॥" ఆ-ప్ర.—ధనార్థులగు జనులు దీనిని

ఉపరత్నములు *

శ్లో॥ వై[క్రాంతః సూర్యకాంతశ్చ చం[ద్రకాంత స్తథైవచ॥
రాజావర్త మణిశ్చాధ ఫేరోజాఖ్య స్తథాపరః॥
ఉపరత్నేషు గణితా మణయో లోకవి[శ్రుతాః॥
ఆ-[ప.

మిక్కిలి [ప్రేమించుదురు గాన శబ్ద శాస్త్ర విశారదులచే నియ్యది రత్నమని చెప్పబడుచున్నది

(3) రత్నాభరణ ధారణ గుణము.—"ధన్యం మాంగల్య మాయుష్యం శ్రీమద్వ్యసన సూదనం। హర్షణం కామ్యమోజస్యం రత్నాభరణ ధారణం॥" రా-ని.—రత్నములను ధరించుటవలన బుణ్యము గలుగును. మంగళకరము ఆయువు వృద్ధి యగును. లక్ష్మి గలుగును. దుఃఖములు నశించును సంతోషమేర్పడును కామశక్తి కలుగును. ఓజో వృద్ధియగును.

(4) ఇందు వర్ణింపబడు రత్నోపరత్నములకు సామాన్య శుభాశుభ లక్షణములును, శుద్ధి భస్మ[ప్రకారములును, గుణవిశేషములును మా[త్రము [వ్రాయబడును. మిగిలిన విశేషములు అనగా భేదములు, పరీక్షావిధానము మున్నగునవి తత్తద్గ్రంథములనుండి దెలిసికొనదగియుండును.

* విశేష సూచన.—ఈ యుపరత్నములలో పరింపబడిన వై[క్రాంతము కొందరిచే మహారసవర్గమున జేర్చ్బడినది ఇట మే ముపరత్నములలో రత్నసదృశముగ నుండుటం బట్టి జేర్చియున్నాము. మరియు, రాజావర్త మను

వైక్రాంతము, సూర్యకాంతము, చంద్రకాంతము, రాజావర్తము, ఫిరోజమున్నగునవి యుపరత్నములుగా జెప్పబడును

వజ్రము

వజ్రనామములు *

శ్లో॥ హీరకః పుంసి వజ్రోఽస్త్రీ చంద్రోమణివరశ్చసః॥
ఆ-ప్ర.

హీరకము, వజ్రము, చంద్ర, మణివర అనునవి వజ్ర నామములు

నదిగూడ రత్నేతరవర్గమునందు గొందరిచే పఠింపబడినది కొందరిచే నుపరత్న వర్గమునందు పఠింపబడినది. ఈ రెండింటికిని స్వరూపమునందు కొంచెము భేదము గాన్పించుచుండుటచే మేము దీనిని ఉపరసవర్గమునందును, ఉపరత్న వర్గమునందును గూడ జేర్చియున్నాము ఈ యుపరత్నములలో ముక్తాశుక్తి, శంఖము, కర్పూర శిలాజతు, నీలపీతాది కాచములు మున్నగునవిగూడ పఠింపబడినవి వీని వివరము లుపరస ప్రకరణమునందు వర్ణింపబడుటచే నిం దవి విడువబడినవని దెలియనగును.

* (1) గ్రాహ్యవజ్రలక్షణము—"అచ్ఛత్వం లఘుతా తథాష్టఫలతా షట్కోణతా తీక్ష్ణతా। హ్యేతాః పంచ గుణాః గృణన్తి గుణినో దేవోప భోగ్యేపవా॥" ఆ-ప్ర.— మిక్కిలి స్వచ్ఛముగాను, తేలికగాను, ఎనిమిది పలకలు

వజ్ర శోధన విధానము

శ్లో॥ వ్యాఘ్రీ కందగతం వజ్రం డోలాయంత్రేణ పాచయేత్।
సప్తాహం కోద్రవ క్వాథే కులిశం విమలం భవేత్॥

ఆ—ప్ర.

వాకుడు వేళ్లను మెత్తగానూరి యాకల్కముయొక్క మధ్యభాగమున వజ్రమునుంచి పిమ్మట దాని నొక గోళముగాజేసి గడ్డలో మూటగట్టి దీనిని డోలాయంత్రమున యథోక్తవిధానమున వ్రేలాడగట్టి యందు కొర్రలకషాయమును బూరించి, యగ్నిపైనుంచి యేడుదినములు పాకము జేసిన యయ్యది పరిశుద్ధమగును.

గలదిగను, ఆరు కోణములు గలదిగను, తీక్ష్ణముగను (వాడిగను) నుండునట్టిది శ్రేష్ఠమైన వజ్రముగా గ్రహింపదగియుండును.

(2) నిషిద్ధ వజ్రలక్షణము—"భస్మాంకం కాకపాదం చ రేఖాక్రాంతంతువర్తులం। అధారం మలినం బిందు సంత్రాసి స్ఫుటితం తథా॥ నీలాభం చిపిటం హూణం తద్వజ్రం దోషలం త్యజేత్॥" ఆ—ప్ర —భస్మతో సమమైన మచ్చలు గలిగినట్టియు, కాకి పాదమువంటి మచ్చలు గలిగినట్టియు, రేఖలతో గూడినట్టియు, గుండ్రముగ నుండునట్టియు, అంచులు లేనట్టియు, మలినముగ నుండునట్టియు, బిందువులతో గూడియున్నట్టియు, వంకరగ నుండునట్టియు, పగుళ్లతోగూడి యుండునట్టియు వజ్రమును త్యజించవలెను.

వజ్రభస్మ విధానము *

శ్లో॥ త్రివర్షారూఢ కార్పాస మూల మాదాయ పేషయేత్।
త్రివర్ష నాగవల్ల్యా వా నిజద్రావైః ప్రపేషయేత్॥
తద్గోలకే క్షిపేద్వజ్రం రుద్ధ్వా గజపుటే పచేత్।
ఏవం సప్త పుటైర్మ్నానం కులిశం మృతిమాప్నుయాత్॥
ఆ-ప్ర

మూడుసంవత్సరముల ప్రాయముగలిగిన ప్రత్తివేరునుగాని, మూడు వర్షముల ప్రాయము గలిగిన తమలపాకు తీగవేరునుగాని గ్రహించి మెత్తగా కల్కమువలె నిజద్రవములతో నూరి, యా కల్క మధ్యమున శోధితవజ్రమునుంచి దానికి చుట్టున మన్నుగుడ్డచే దళసరిగగప్పి యెండించి గజపుటముచే పాకము జేయవలెను. ఈ విధముగ నేడుపుట పాకములు కాసినచో వజ్రము వారితరమగు భస్మమగును

---

* రత్నములకు నిజస్వరూపమున భస్మ గావించుట యందు నిషేధము —"సహాన్యాద్ధీరకాదీని నవరత్నాని బుద్ధిమాన్। మహామూల్యాని తేషాం తు వధే రౌరవమృచ్ఛతి॥ వజ్రాదీనాం తు సంస్కారే క్రియమాణే పతంతి యే। గాత్రేభ్యః ఖండకాః స్వల్పాస్తాన్ హన్యాద్బుద్ధిమాన్ భిషక్॥ యద్వా తత్ ఖనిజాతా యే తజ్జాతీయాః సులక్షణాః। స్వల్పమూల్యాస్తు తేషాం హి వధే నాస్తీహ పాతకం॥" ఆ-ప్ర — గొప్ప వెలగలిగినట్టివి గాన రత్నములను మారితేములు గావింపగూడదు అటుల జేసినచో మహాపాతకము సంభవించునని రత్నశాస్త్రవిదులు దెలిపియున్నారు అయితే వాటిని సంస్కరించునప్పుడు వాటినుండి క్రిందకు రాలిన

వజ్రభస్మ గుణములు *

శ్లో॥ ఆయుః పుష్టిం బలం వీర్యం వర్ణం సౌఖ్యం కరోతి చ।
సేవితం సర్వ రోగఘ్నం మృతం వజ్రం నసంశయః॥

ఆ–ప్ర.

యథోక్తవిధానమున శోధనమారణములు గావింపబడిన వజ్రము (భస్మ) ఆయువును వృద్ధిపరచును. ధాతుపుష్టిని జేయును బలవీర్యములను గలిగించును వర్ణమును సౌఖ్యమును గలిగించును. సమస్త వ్యాధులను శమింపజేయును.

చిన్న చిన్న రత్న ఖండములను సేకరించిగాని, రత్నము లుత్పన్నములగు భూములందు రెండవ రకముగా లభించిన వానినిగాని మారితములు గావింపవచ్చును. ఇటుల జేసినచో నెట్టి పాతకమును గలుగనేరదు ఇందుచేతనే "రత్నముల చూరు" అని వ్యవహరింపబడునదియే శోధన మారణములకు గ్రహింపబడుచుండుట వైద్యక వ్యవహారమున గలదు

* అశోధిత వజ్ర వికారములు —"అశుద్ధం కురుతే వజ్రం కుష్ఠం పార్శ్వ వ్యథాం తథా। పాండుం తాపం గురుత్వం చ తస్మాత్సంశోధ్య మారయేత్॥" ఆ–ప్ర — వజ్రమును యథోక్త విధానమున శోధింపక మారితము గావించి సేవించినచో కుష్ఠము, పార్శ్వశూల, పాండు, తాపము, గురుత్వము మున్నగు వికారములను గలిగించును అందుచే దీనిని బాగుగా శోధించి భస్మ గావించి యుపయోగించవలెనని తెలియనగును

విద్రుమము

విద్రుమ నామములు *

శ్లో॥ పుంసిక్లీబే ప్రవాలస్స్యాత్ పుమానేవతువిద్రుమః॥

ఆ-ప్ర

ప్రవాళము, విద్రుమము అనునవి విద్రుమనామములు

---

* (1) గ్రాహ్య విద్రుమ లక్షణము —"పక్వ బింబీ ఫల చ్ఛాయం వృత్తాయత మవక్రకం। స్నిగ్ధమవ్రణకం స్థూలం ప్రవాలం సప్తధా శుభం॥" ఆ-ప్ర —బాగుగా పండిన దొండపండుతో సమమైన వర్ణము గలిగినట్టియు, గుండ్రముగను కొంచెము నిడివిగను నున్నట్టియు, వంకర లేకుండునట్టియు, నిగనిగలాడుచుండునట్టియు మధ్య మధ్య మచ్చలు లేనట్టిదియు, లావుగ నుండునట్టిదియు విద్రుమము శోధన మారణములకు గ్రహింపదగియుండును

(2) అగ్రాహ్యమగు విద్రుమ లక్షణము —"ఆగార ధంజనా క్రాంతం వక్రం సూక్ష్మం సకోటరం। రూక్షం కృష్ణం లఘు శ్వేతం ప్రవాళ మశుభం త్యజేత్॥" ఆ-ప్ర —పొగ మూరినట్లుండునట్టియు, వంకరగ నుండునట్టియు, సూక్ష్మముగ (చిన్నదిగ) నుండునట్టియు, మధ్య మధ్య తొర్రలతో గూడి యుండునట్టియు, గరకుగా నుండునట్టియు, నల్లగ నుండునట్టియు, తేలికగ నుండునట్టియు, తెల్లగా నుండునట్టియు విద్రుమము శోధన మారణములకు గ్రహింపతగనిది యని దెలియసగును.

విద్రుమ శోధన విధానము

శ్లో॥ జంబీర నీరాంతరేణ భావితం యామ మాత్రకం।
ఉష్ణోదకే క్షాళయిత్వా శుద్ధం భవతి విద్రుమం॥

వై-చిం.

పగడమును జంబీరస్వరసమునందు ఒక జా మూరబెట్టి వేడినీళ్లతో గడిగిన నయ్యది పరిశుద్ధమగును

విద్రుమ భస్మవిధానము *

శ్లో॥ తద్విద్రుమం రవి క్షీరై ర్భావితం దినసత్రయం।
ఏవం గజపుటే పాచ్యం భస్మీ భవతి తత్ క్షణాత్॥

వై-చిం.

---

* స్వానుభూత సాంప్రదాయమున విద్రుమ భస్మ విధానము.—జంబీర స్వరసమునందు ఒక తులము పరిమితి గల పగడముల నొకదిన మూరబెట్టి వేడినీళ్లతో గడిగి యెండబెట్టవలెను పిమ్మట వీటిని మెత్తగా చూర్ణించి కలుబందరసము జేర్చి మూడుదినములు చక్కగా మర్దించి, చిన్న చిన్న చక్రికలు జేసి, యెండించి, శరావసంపుటమున బంధించి పది లేక పదిరెండు పిడకల మధ్య నుంచి పుటము వేయవలెను. స్వాంగశీతలమున ఆ యౌషధమును గ్రహించి తిరిగి వెనుకటివలెనే మర్దన పుటములను గావింపవలెను ఇటుల మూడు పుటములు వేసినచో పగడము తెల్లని భస్మమగును.

పగడమును యథోక్తవిధానమున శుద్ధిజేసినపిమ్మట మెత్తగా చూర్ణించి జిల్లేడుపాలతో మూడు దినములు చక్కగా మర్దించి చక్రికలు జేసి శరావసంపుటమున గంధించి యొక గజపుటముచే పాకముజేసిన యయ్యది భస్మమగును

విద్రుమ భస్మగుణములు

శ్లో॥ క్షయపిత్తాస్రకాసఘ్నం దీపనం పాచనం లఘు।
విషభూతాది శమనం విద్రుమం నేత్రరోగహృత్॥

ఆ-ప్ర.

పగడపు భస్మ లఘుగుణమును గలిగియుండును జాఠరాగ్నిని వృద్ధిబొందించును ఆమమును పచింపజేయును, క్షయమును, రక్తపిత్తమును, కాసమును, విషమును, భూతాదిగ్రహ వికారములను, నేత్రరోగములను శమింపజేయును.

విద్రుమలత ః

శ్లో॥ బాలార్క కిరణారక్తా సాగర సలిలోద్భవా లతా
యాఽస్తి। న త్యజతి నిజరుచిం నికషే ఘృష్టాఽపి
సాస్మృతా జాత్యా॥ ఆ-ప్ర

---

*(1) పగడపు తీగె బజారులో విశేషముగా తక్కువ ధరకు లభించును పై విద్రుమమునకు ప్రతినిధిగా నీ తీగెను గ్రహించి శోధన మారణములు గావించి యథోక్త వ్యాధులం దుపయోగించుట వైద్యక వ్యవహారమున గలదు అందుచే నీలత రత్నవర్గమున పఠింపబడకున్నను ప్రసంగవశమున నిట జేర్చబడి, దీనికి అనుభూత సాంప్రదాయమున

ఉదయించుచున్న సూర్యునియొక్క కిరణములవలె మిక్కిలి యెఱ్ఱని వర్ణముగలిగి సముద్రజలమునం దుద్భవించునట్టి పగడపు లవి పగడపు జాతిలోనే చేరియుండును ఇది రాతిపై నరుగదీసినను నిజ వర్ణమును విడువకుండును

శోధన మారణ విధానములు వ్రాయబడినవి పగడపు భస్మ మేయే వ్యాధులం దుపయోగించుదురో యీ లత యొక్క భస్మముగూడ నాయావ్యాధులందే యుపయోగింప నగును

(2) విద్రుమ లతకు శోధన మారణ విధానములు.—ఒకవీశె పరిమితిగల ప్రవాల లతను గ్రహించి యొక పాత్ర యందుంచి, అందది మునుగునంత పరిమితిగల జంబీర స్వరసమును బోసి యొక జాము ఊరబెట్టవలెను పిమ్మట నుష్ణోదకముతో కడిగి యార బెట్టవలెను బాగుగా నెండిన ప్రవాళమును శరావసంపుటమునందు బంధించి రెండు వందల పిడకలతో పుటము వేయవలెను, ఇటుల జేయుట వలన తెల్లని వర్ణమును, సున్నమువలె విడిపోవుటయు గలుగును ఇట్టి ప్రవాళభస్మను ఖల్వమునందుంచి వాసా పత్ర స్వరసముతో మూడుదినములు మర్దించి చిన్న చిన్న చక్రికలు జేసి యెండించి, శరావసంపుటమునందు బంధించు పై విధముగనే మూడు పుటములు వేసిన యయ్యది స్వచ్ఛ మైన భస్మ మగును దీనిని పై విధముగ నుపయోగించు కొనవలెను

మౌక్తికము

మౌక్తికనామములు *

శ్లో॥ మౌక్తికం శౌక్తికం ముక్తా తథా ముక్తాఫలం చ తత్ ॥
ఆ-ప్ర.

మౌక్తికము, శౌక్తికము, ముక్త, ముక్తాఫలము అనునవి మౌక్తిక నామములు.

---

* (1) మౌక్తికముల యుత్పత్తి భూమి వివరణము —
"యేఽష్టౌ మౌక్తిక భూమయః కరి కిరిత్వక్సారమత్స్యాంబుముక్కంబూరోగతి శుక్తయోఽత్ర చరమోత్పన్నం పునర్విశ్రుతం॥" ఆ-ప్ర — ఏనుగుయొక్క కుంభస్థలము, అడవి పంది శిరము, వెదురు, చేప, మేఘము, శంఖము, సర్పముయొక్క శిరము, ముత్యపు చిప్ప అను నీ యెనిమిది స్థలములందు మౌక్తికము జనించును వీనిలో ముత్యపుచిప్పయందలి ముత్యము తప్ప మిగిలినవి లభ్యములు గానని తెలియవలెను పైవాని లక్షణముల నాయా గ్రంథముల నుండి గ్రహించవలెను

(2) గ్రాహ్య-అగ్రాహ్య మౌక్తిక లక్షణములు —
"హ్లాది శ్వేతం రశ్మిమన్నిర్మలం చ వృత్తం ఖ్యాతం మౌక్తికం తోయభాసం। స్నిగ్ధం తౌల్యే భారవద్వ్యస్మహాచ్ఛలింగైః శ్రేష్ఠైర్లక్షితం తచ్చ శుద్ధం॥ రూక్షాంగం చేన్నిర్జలం శ్యావ తామ్రం చార్ధం శుభ్రం గ్రంథిలం మౌక్తికం చ। క్షారాభాసం వైకటం యుగ్మకం చ దోషైర్యుక్తం సర్వథా త్యాజ్య

మౌక్తిక శోధన విధానము

శ్లో॥ మౌక్తికం శోధయే దమ్లైః కాంజకై ర్నింబుక ద్రవైః।
గోమూత్రే శోధయేత్పశ్చా చ్ఛోధయే త్పయసాతథా॥
వై-చిం

పూర్వోక్తలక్షణముగల ముత్యములను గ్రహించి అమ్లవర్గ ద్రవము నందు మూడుదినములును, కాంజికమునందు మూడు దినములును, జంబీర స్వరసమున మూడుదినములున, గోమూత్రమునందు మూడుదినములును పాలయందు మూడుదినములును భావనజేసి యుష్ణోదకముతో గడిగి యెండబెట్టిన యయ్యవి పరిశుద్ధములగును

మేభిః॥ ' ర-ప్ర-మ —— మనోహరిముగను, తెల్లగను, కిరణమువలె నిర్మలముగను గుండ్రముగను, లోభాగమున జలమువలె ప్రకాశవంతిముగను, స్నిగ్ధముగను, తూచిన బరువుగను, పెద్దదిగను నుండునట్టి ముత్యములు గ్రహింప దగినవిగా నుండును గరగరలాడునదిగను, లోన జలము వంటి ప్రకాశము లేనిదిగను, శ్యావ వర్ణమును, తామ్రవర్ణ మును గలదిగను, సగభాగము తెల్లని వర్ణము కలదిగను, గ్రంథులు కలదిగను, క్షారముతో సమమైన కాంతి గలది గను, వంకరగను జంటగా గలసియుండునదిగను నుండు మౌక్తికమును గ్రహింపగూడదు

(3) విశేష సూచన.—పైని చెప్పిన గ్రాహ్య మౌక్తిక లక్షణములు గల ముత్యములను శరీరముపై ధరించుటకే గ్రహించవలెను గాని శోధన మారణ కర్మలకు గాదని తెలియవలెను. అట్టి కర్మలకు ముత్యపు చూరని వ్యవహా

మౌక్తికభస్మ విధానము *

శ్లో॥ శుద్ధ ముక్తా ఫలం శ్వేత బృహతీ ఫలజై ర్ద్రవైః।
భావితం భూపుటే † పాచ్యం భస్మ శుద్ధం భవిష్యతి॥
వై-చిం

రింపబడునట్టి చిన్న చిన్న ముత్యములను ప్రశస్తమైనవాటిని గ్రహించవలెను.

* అనుభూత సాంప్రదాయమున మౌక్తికభస్మ విధానము.—ప్రశస్తమైన ముత్యపు చూరును గ్రహించి ఖల్వము నందు మెత్తగా చూర్ణించి అందు కొద్దిగా పన్నీరును బోసి యొకదినము చక్కగా నూరి రెండవదిన మా ఖల్వమును ఒక మెత్తగు బల్లపై నుంచి అందు మన్ను ధూళి పడకుండు నట్లు జాగ్రత్తగా ఎండలో నుంచవలెను ఆ మరునాడు పై విధముగనే మర్దించి తిరిగి యెండలో బెట్టవలెను ఇటుల నిరువదియొక దినములు పన్నీరుతో మర్దించి యిరువది యొకమారులు సూర్యపుటము వేసిన యయ్యది యుపయోగార్హ మగు భస్మ యగును

† భూధరపుట లక్షణము.—"వహ్నిమిత్రాంక్షితౌ సమ్యక్ నిఖన్యా ద్వ్యంగులాదధః। ఉపరిష్టా త్పుటం యత్ర పుటం తద్భూధరాహ్వయం॥" ర-ర-స.—మూసనుగాని, శరావసంపుటమునుగాని భూమిలో పాతి దానిపై రెండంగుళముల యెత్తున మన్నుండునట్లు మన్నుచే గప్పి దానిపై పిడకలను పరచి పుటము వేసిన యయ్యది భూధరపుటము లేక భూపుటము అని వ్యవహరింపబడును.

శుద్ధిజేయబడిన ముత్యములను మెత్తగా చూర్ణించి, మూలకకాయల రసములో మూడుదినములు చక్కగా మర్దించి చిన్న చిన్న చక్రికలు జేసి యెండించి శరావసంపుటమున బంధించి భూధరపుటమున పాకము జేసిన స్వచ్ఛమైన భస్మమగును.

మౌక్తికభస్మ గుణములు

శ్లో॥ కఫ పిత్త క్షయ ధ్వంసి కాస శ్వాసాగ్నిమాంద్యనుత్ ।
పుష్టిదం వృష్య మాయుష్యం దాహఘ్నం మౌక్తికం
మతం॥　ఆ-ప్ర.

మౌక్తికభస్మ ధాతువులను బోషించును సద్యశ్శుక్రకరము ఆయువును వృద్ధిబొందించును కఫపిత్తములను శమింపజేయును. రాజయక్ష్మ, కాసము, శ్వాస, అగ్నిమాంద్యము, దాహము వీటిని బోగొట్టును

మరకతము

మరకత నామములు *

శ్లో॥ గారుత్మతం మరకత మశ్మగర్భో హరిన్మణిః॥　ఆ-ప్ర.

గారుత్మతము, మరకతము, అశ్మగర్భము, హరిన్మణి యనునవి మరకత నామములు

---

* గ్రాహ్య - అగ్రాహ్య మరకత లక్షణములు.—
"శార్ఙ్గ్యం స్నిగ్ధం భాసురం శష్పవర్ణం గాత్రే శుద్ధం భారవ ద్రశ్మియుక్తం। శ్లక్ష్ణం చైతే సప్తసంఖ్యా గుణాస్యై దానేశ స్తం

మరకత శోధన విధానము

శ్లో॥ క్షిప్త్వా విదారి కందాన్తః పుటే కౌక్కుట సంజ్ఞకే।
పాచితం చాథ తం నీత్వా భవే న్మరకతం శుచి॥
వై-చిం.

ముక్తోక్త లక్షణములు గల మరకతమణిని గ్రహించి, నేలగుమ్మడి గడ్డయొక్క లోభాగమున దాని నుంచి పైని మన్నుగుడ్డను దళసరిగా చుట్టబెట్టి, ఎండించి కుక్కుటపుటమున * పాకము జేసిన యయ్యది పరిశుద్ధమగును

భక్షణే ధారణే చ॥ నీలం శ్వేతం కర్కశం శ్యావరూక్షం వక్రం కృష్ణం చిప్పటం భారహీనం। దుష్టం తార్క్ష్యం చౌషధేనోపయోజ్యం॥'' ర-ప్ర-సు —స్నిగ్ధముగను, ప్రకాశవంతముగను, పచ్చగరికెవంటి వర్ణము (ఆకుపచ్చని వర్ణము) గలదిగను, స్వచ్ఛముగను, బరువుగను, కిరణప్రసారము గలదిగను, నునుపుగను నుండునట్టి మరకతమణిదానమునకు, భక్షించుటకు, ధరించుటకును శ్రేష్ఠమైనదిగా నుండును నీలవర్ణము గలదిగను, శ్వేతవర్ణము గలదిగను, కఠినము గను, శ్యావ వర్ణము గలదిగను, రూక్షముగను (గర గర లాడునదిగను), వంకరగను, నల్లని వర్ణము గలదిగను, మధ్య పల్లము గలదిగను, తేలికగను నుండునట్టి పచ్చను ఔషధార్థమై గ్రహింపగూడదు.

* కుక్కుటపుట లక్షణము —ఈ పుటవిధానము రస ప్రకరణమునుండి తెలియవలెను.

మరకత భస్మ విధానము

శ్లో॥ తతో మరకతం క్షుద్రా రసేన పరికల్పయేత్।
పాషాణభేదీ ద్రావేణ మర్దితం చ శరావకే॥
పుటమేకం తతి పాచ్యం భస్మీ భవతి తద్ధ్రువం॥

వై-చిం

యథోక్తవిధానమున శుద్ధిజేయబడిన పచ్చను ఖల్వమున మెత్తగా మార్దించి, వాకుడు (సమూలము) రసమును బోసి మూడుదినములును, కొండపిండి (సమూలము) రసమును బోసి మూడుదినములును జక్కగా మర్దించి చిన్న చిన్న చక్రికలు జేసి యెండించి, శరావసంపుటమున బంధించి యొక గజపుటమున బాకముజేసిన యయ్యది భస్మమగును

మరకతభస్మ గుణములు

శ్లో॥ మరకతం హి విషఘ్నం శీతలం మధురం రసే।
అమ్లపిత్త హరం రుచ్యం పుష్టిదం భూతనాశనం॥

ఆ-ప్ర

కాసం శ్వాసం సన్నిపాతాగ్ని మాంద్యం। శోఫం శూలం జ్వరరోగం విషం చ దుర్నామానం పాండురోగం నిహన్యాత్॥

ర-ప్ర-సు.

పచ్చమణియొక్క భస్మము మధురరసమును, శీతవీర్యమును గలిగి యుండును రుచిని బుట్టించును ధాతువులను బోషించును విషమును, అమ్లపిత్తమును, భూతవికారములను బోగొట్టను మరియు, కాసను, శ్వాసను, సన్నిపాతమును, అగ్నిమాంద్యమును, శోఫను, శూలను, జ్వరమును, (విషమును), అర్శస్సును, పాండురోగమును బోగొట్టును

వైడూర్యము

వైడూర్య నామములు *

శ్లో॥ వైడూర్యం దూరజం రత్నం స్యాత్కేతు గ్రహవల్లభః॥
ఆ-ప్ర

వైడూర్యము, దూరజరత్నము, కేతుగ్రహవల్లభము అనునవి వైడూర్య నామములు

వైడూర్య శోధనవిధానము

శ్లో॥ వైడూర్యం వాజి మూత్రేణ కూష్మాండ స్వరసేన వ।
భావితం ద్విదినం చాధశుద్ధి ర్భవతి నిశ్చయ ॥ వై-చిం

---

* గ్రాహ్య-అగ్రాహ్య వైడూర్య లక్షణములు.—"వైడూర్యం శ్యామ శుభ్రాభం సమం స్వచ్ఛం గురుస్ఫుటం। అభ్రతోయోత్తరీయేణ గర్భితం శుభమీరితం॥ శ్యామ తోయసమ చ్ఛాయం చిపిటం లఘు, కర్కశం। రక్త గర్భో త్తరీయం చ వైడూర్యం నైవ శస్యతే॥" ర-ర-స —నలుపు తెలుపు గలసిన వర్ణము గలిగినట్టియు, సమానముగ నున్నట్టియు, స్వచ్ఛముగ నుండునట్టియు, బరువుగ నుండు నట్టియు, స్ఫుటముగ నుండునట్టియు, లోభాగమున మేఘోదకమువంటి తెల్లని పొరతో గూడియుండునట్టియు వైడూర్యము గ్రహింపదగినదిగా నుండును నల్లగను, కేవలము తెల్లగను, మధ్య పల్లముగను, తేలికగను, కఠిన ముగను, ఎఱ్ఱని వర్ణముగల పొరను లోభాగమున గలది గను నుండు వైడూర్యమును గ్రహింపంజనదు.

వైడూర్యమణిని, గుల్లపు మూత్రమున నొకదినమును, బూడిదగుమ్మడికాయ రసమున నొకదినమును భావనజేసిన యయ్యది పరిశుద్ధ మగును

వైడూర్య భస్మవిధానము

శ్లో॥ తద్వైడూర్యం శిలాభేది రసేన పరిభావితం।
విశ్వకర్మపుటే దగ్ధ్వా తీవ్రాగ్నౌ వజ్రమూషయా॥
తతో గజపుటే పాచ్యం భస్మీ భవతి నిశ్చయం॥

వై-చిం.

యథోక్త విధానమున శుద్ధిజేయబడిన వైడూర్యమణిని ఖల్వమున మెత్తగా చూర్ణించి, కొండపిండి (సపలాలము) రసముతో మూడుదినములు మర్దించి యెండగట్టవలెను పిమ్మట నీ చూర్ణము నొక మూషలో నుంచి దానిని కొలిమిలో బెట్టి గాఢముగా నొక జాము ఊదవలెను పిమ్మట నా చూర్ణమును తిరిగి కొండపిండి రసముతో జక్కగా మర్దించి, బిళ్లజేసి యెండించి, శరావసంపుటమున బంధించి గజపుటమున పాకము జేసిన యయ్యది భస్మ మగును

వైడూర్య భస్మ గుణములు

శ్లో॥ వైడూర్యం రక్తపిత్తఘ్నం ప్రజ్ఞాయుర్బలవర్ధనం।
పిత్తప్రధాన రోగఘ్నం దీపనం మలమోచనం॥

ర-ర-స.

వైడూర్యభస్మ బుద్ధిని వికసింపజేయును ఆయువును వృద్ధి బొందించును. బలమును గలిగించును. జాఠరాగ్నిని వృద్ధిబొందించును మలమును శోధించును రక్తపిత్తమును, పిత్తజ వ్యాధులను బోగొట్టును.

గోమేదము

గోమేద నామములు *

శ్లో॥ గోమేదః పీతరక్తకం॥ ఆ-ప్ర.

గోమేదము, పీతరక్తకము అనునవి గోమేద నామములు

గోమేదశోధన విధానము

శ్లో॥ తతో గోమేదకం వాజిమూత్రే భావ్యం దినత్రయం।
తతోవిదారీస్వరసే భావ్యం శుద్ధం భవిష్యతి॥
వై-చిం

---

* గ్రాహ్య-అగ్రాహ్య గోమేద లక్షణములు.— "సుస్వచ్ఛ గోజలచ్ఛాయం స్నిగ్ధం స్వచ్ఛం సమం గురు। నిర్దలం మసృణం దీప్తం గోమేదం శుభమష్టథా॥ విచ్ఛాయం లఘు రూక్షాంగం చిపిటం పటలాచితం। నిష్ప్రభం పీతకాచాభం గోమేదం న శుభావహం॥" ఆ-ప్ర —స్వచ్ఛమైన గోమూత్రవర్ణము గలిగినట్టియు, స్నిగ్ధముగను, సమముగను, బరువుగను నుండునట్టియు, దళము లేనట్టియు, నునుపుగ నుండునట్టియు, ప్రకాశించునట్టియు గోమేదమణి గ్రహింపదగినదిగా నుండును కాంతిలేనట్టియు, తేలికగ నుండునట్టియు, గరగరలాడునట్టియు, మధ్యపల్లముగ నుండునట్టియు, పొరలచే వ్యాప్తమైనట్టియు, వెలవెలబోవునట్టియు, పసుపు పచ్చని గాజుపెంకుతో సమానముగ నుండునట్టియు గోమేదమణిని గ్రహింపం జనదు

గోమేదమణిని గుజ్జుపుమాత్రమున మూడుదినములును, వేలగుమ్మిడి గడ్డ స్వరసమున మూడుదినములును భావనజేసిన యయ్యది పరిశుద్ధ మగును.

గోమేద భస్మవిధానము

శ్లో॥ శుద్ధం గోమేదకం కృష్ణధత్తూ రద్రావభావితం।
విశ్వకర్మ పుటేదగ్ధ్వా త్రివారం భస్మ చాప్నుయాత్॥

వై-చిం

యథోక్తవిధానమున శుద్ధిజేయబడిన గోమేదమణిని ఖల్వమునందు మెత్తగా చూర్ణించి నల్లయుమ్మెత్త (సమూలము) రసమున మూడుదినములు చక్కగా మర్దించి యెండించవలెను. పిమ్మట నా చూర్ణము నొక మూషలో నుంచి, దానిని కొలిమిలో బెట్టి గాఢముగా నొక జాము ఊదవలెను పిమ్మట నా చూర్ణమును పై స్వరసముతో తిరిగి మర్దించి బిళ్ళ జేసి యెండించి, శరావసంపుటమున బంధించి గజపుటముచే పాకముజేయవలెను స్వాంగశీతలమున దానిని గ్రహించి తిరిగి పై విధముగనే మర్దనపుటములను గావింపవలెను ఇటుల మూడు పుటములు వేసిన యయ్యది భస్మయగును.

గోమేద భస్మ గుణములు

శ్లో॥ గోమేదకోఽమ్ల ఉష్ణశ్చ వాతకోప వికారజిత్।
దీపన పాచనశ్చైవ, ధృతోఽయం పాపనాశనః॥

ఆ-ప్ర

గోమేదమణిభస్మము ఆమ్లరసమున, ఉష్ణవీర్యమును గలిగియుండును జాఠరాగ్నిని వృద్ధి బొందించును ఆకుముకు పచింపజేయును వాత వికారములను పోగొట్టును ఈ మణిని ధరించిన పాపములు శమించును

మాణిక్యము

మాణిక్య నామములు *

శ్లో॥ మాణిక్యం పద్మరాగంస్యా చ్ఛోణరత్నంచ లోహితం॥
ఆ-ప్ర.

మాణిక్యము, పద్మరాగము, శోణరత్నము, లోహితము అనునవి మాణిక్యనామములు

---

* గ్రాహ్య—అగ్రాహ్య మాణిక్య లక్షణములు — "స్నిగ్ధం సుగాత్రరచితం దీప్తం స్వచ్ఛం సురంగంచ॥ తజ్జాత్యం మాణిక్యం కల్యాణం ధారణాత్కురుతే॥ యద్వి చ్ఛాయం శర్కరిలం కర్కశ ధూమ్రం స్వరాగ వికలంచ। విరూప లఘుమాణిక్యం నధార్యం దోషావహం త్యాజ్యం॥" ఆ-ప్ర —స్నిగ్ధముగను, మంచి స్వరూపముగలదిగను, ప్రకాశించునదిగను, స్వచ్ఛముగను, మంచి యెఱ్ఱని వర్ణముగలదిగను నుండు మాణిక్యము కళ్యాణకరమగును గాన యట్టిది గ్రాహ్యమని తెలియనగును. కాంతి హీనమైనదియు, ముక్కలు ముక్కలుగా విరిగిపోయినదిగను, కఠినముగను, ధూమ్రవర్ణముగలదిగను, వర్ణము తక్కువైనదిగను, వికృతమైన రూపముగలదిగను, తేలికగను నుండునట్టి మాణిక్యము దోషకరమైనదిగాన యట్టి దానిని గ్రహింపంజనదు.

మాణిక్య శోధనవిధానము

శ్లో॥ అశ్వమూత్రాంతరే భావ్యం త్రిదినంచ ఖరాతపే।
తధోష్ణ వారిణాక్షాళ్యం రత్నశుద్ధి ర్భవిష్యతి॥
వై-చిం.

మాణిక్యము నొకపాత్రలో వైచి యందు గుఱ్ఱపుమూత్రమును బోసి మూడుదినములు తీవ్రమైన యెండలో దాని నుంచి భావనజేసి యుష్ణోదకములో గడిగిన యయ్యది పరిశుద్ధమగును.

మాణిక్య భస్మవిధానము

శ్లో॥ తన్మాణిక్యం రవిక్షీరే దివసత్రయ భావితం।
శరావే త్రిపుటం పాచ్యం భస్మీభవతి తత్ క్షణాత్॥
వై-చిం.

శుద్ధిజేయబడిన మాణిక్యము నొక పాత్రయందుంచి యందు జిల్లేడుపాలను బోసి మూడుదినములు భావనజేసి శరావసంపుటమున బంధించి మూడు గజపుటములు వేసిన యయ్యది భస్మయగును.

మాణిక్యభస్మ గుణములు

శ్లో॥ మాణిక్యం దీపనం వృష్యం కఫవాత క్షయార్తినుత్।
భూతవేతాల పాపఘ్నం కర్మజ వ్యాధినాశనం॥
ఆ-ప్ర.

మాణిక్యభస్మ జాఠరాగ్నిని వృద్ధిబొందించును. సద్యశ్శుక్రకరము. కఫవాతములను శమింపజేయును. క్షయమును, భూతగ్రహబాధాకారములను, కర్మజవ్యాధులను, పాపమును బోగొట్టును

ఇంద్రనీలము

ఇంద్రనీల నామములు *

శ్లో॥ ఇంద్రనీలంచ నీలంచ॥ ఆ-ప్ర.

ఇంద్రనీలము, నీలము. అనునవి యింద్రనీలమణి నామములు.

---

* గ్రాహ్యా—అగ్రాహ్యేంద్రనీల మణి లక్షణములు —"ఏకచ్ఛాయం స్నిగ్ధవర్ణం గురుస్యా త్స్వచ్ఛం మధ్యే చోల్లసత్కాంతియుక్తం। నీలం ప్రోక్తం పిండితం సప్తసంఖ్యైః క్షేత్రైర్లింగైర్లక్షితం చోత్తమంహి॥ నిర్భారంచేత్కోమలం చాస్రగంధి రూక్షం సూక్ష్మం చిప్పిటం వైహతంచ। ప్రోక్తంవై తద్వారినీలం భిషగ్భిః క్షేత్రైర్లింగైః సప్తభిః క్షేపణీయం॥" ఆ-ప్ర.—ఒకే వర్ణముగలిగినట్టియు, స్నిగ్ధముగ నుండునట్టియు, బరువుగనుండునట్టియు స్వచ్ఛముగ నుండునట్టియు, మధ్యభాగమున ప్రకాశవంతమైనట్టియు నింద్రనీలమణి శ్రేష్ఠమైనదిగా నెంచబడును బరువులేనట్టిదియు, మృదువుగ నుండునట్టియు, రక్తగంధము గలిగినట్టియు, రూక్షముగ నుండునట్టియు, మిక్కిలి చిన్నదిగా నుండునట్టియు, మధ్య పల్లముగా నుండునట్టియు, పగుళ్లు గలిగినట్టియు నింద్రనీలమణి త్యాజ్యమైనదిగా గ్రహించవలెను.

ఇంద్రనీల శోధనవిధానము

శ్లో॥ ఖరమూత్రాంతరే క్షిప్త్వా నీలం తీవ్రా తపేక్షిపేత్ ।
భావితం దినమేకంచ నీలం శుద్ధం భవిష్యతి॥ వై-చిం.

ఇంద్రనీలమణి నొకపాత్రలో నుంచి యందు గాడిదమూత్రమును బోసి దానిని తీవ్రమైన యెండలో నొకదినముంచి భావనజేసిన యయ్యది పరిశుద్ధమగును.

ఇంద్రనీలభస్మ విధానము

శ్లో॥ తన్నీలం లక్షితం జీవాద్రివేభావ్యం త్రియామకం।
విశ్వకర్మపుటేదగ్ధ్వా భస్మీభవతి తత్‌క్షణాత్॥
వై-చిం.

శుద్ధిజేయబడిన యింద్రనీలమణిని మూడుదినములు పాలకూర రసమున భావనజేసి, దాని నొక మూసయందుంచి, కొలిమిలో గాఢముగా నూదినచో భస్మయగును.

ఇంద్రనీలభస్మ గుణములు

శ్లో॥ శ్వాసకాసహరంవృష్యం త్రిదోషఘ్నం సుదీపనం।
విషమజ్వర దుర్నామ పాపఘ్నం నీలమీరితం॥
ఆ-ప్ర.

ఇంద్రనీలభస్మము సప్తశుక్రకరము. జారరాగ్నిని వృద్ధిబొందించును. త్రిదోషములను శమింపజేయును శ్వాసను, కాసను, విషమజ్వరమును, అర్శోరోగమును, పాపమును బోగొట్టును

పుష్పరాగము

పుష్పరాగ నామములు *

శ్లో॥ పుష్పరాగో మంజుమణిః స్యా ద్వాచస్పతి వల్లభః॥
ఆ-ప్ర

పుష్పరాగము, మంజుమణి, వాచస్పతివల్లభము అనునవి పుష్పరాగ నామములు

---

* గ్రాహ్య—అగ్రాహ్య పుష్పరాగ లక్షణములు. —''స్వచ్ఛం స్థూలం పుష్పరాగం గురుస్యాత్స్నిగ్ధం వర్ణే కర్ణికార ప్రసూనం। యచ్చావక్రం మస్నృణం కోమలంచ లింగై రేతైః శోభనం పుష్పరాగం॥ రూక్షం పీతం కర్కశం శ్యామలంచ పాండు స్యాద్వై కాపిలం తోయహీనం। వక్రం యత్స్యాన్నిష్ప్రభం పుష్పరాగం నోసేవ్యం తన్నైవ దేయం ద్విజేభ్యః॥'' ర-ప్ర-సు —స్వచ్ఛముగను, స్థూలముగను, బరువుగను, స్నిగ్ధముగను, మంకెనపువ్వుతో సమమైన వర్ణముగలదిగను, వంకరలేనిదిగను, నునుపుగను, మృదువుగను నుండునట్టి పుష్పరాగమణి శ్రేష్ఠమైనదిగా దెలియవలెను. గరగర లాడునదిగను, పసపు పచ్చగను, కఠినముగను, నల్లగను, తెల్లగను, కపిలవర్ణముగలదిగను, లోన జలమువంటి ఛాయలేనిదిగను, వంకరగను, కాంతిహీనముగను నుండునట్టి పుష్పరాగము త్యాజ్యమైనదిగా గుర్తించవలెను

పుష్పరాగశోధన విధానము

శ్లో॥ పుష్పరాగం ఖాగమూత్రైర్భావ్యం శుద్ధం భవిష్యతి॥

వై-చిం.

పుష్పరాగమణిని మేకమూత్రముతో మూడుదినములు భావన జేసిన యయ్యది పరిశుద్ధమగును

పుష్పరాగ భస్మ విధానము

శ్లో॥ తత్పుష్పరాగం పాషాణభేదీ ద్రావేణభావితం।
విశ్వాకర్మపుటేదగ్ధ్వా భస్మీభవతి తత్‌క్షణాత్॥

వై-చిం.

శుద్ధిజేయబడిన పుష్పరాగమణిని కొండపిండి (సమూలము) రసమున మూడుదినములు భావనజేసి, దాని నొక మూసయందుంచి కొలిమిలో గాఢముగా నూదినచో నయ్యది భస్మమగును

పుష్పరాగభస్మ గుణములు

శ్లో॥ పుష్పరాగం విషచ్ఛర్ది కఫవాతాగ్ని మాంద్యనుత్।
కుష్ఠార్శో దాహశమనం దీపనం లఘుపాచనం॥

ఆ-ప్ర

పుష్పరాగభస్మము లఘుగుణమును గలిగియుండును. జఠరాగ్నిని వృద్ధిబొందించును. ఆమమును పచింపజేయును కఫవాతములను శమింపజేయును. విషమును, ఛర్దిని, అగ్నిమాంద్యమును, కుష్ఠమును, అర్శస్సును, దాహమును బోగొట్టును

ఉప రత్నములు

వైక్రాంతము

వైక్రాంత నామములు *

శ్లో॥ వైక్రాంతంచైవ విక్రాంతం నీలవజ్రం కువజ్రకం।
గోనాగం క్షుద్రకలశం వర్ణవజ్రంచ గోనసం॥

ఆ–కం

---

* (1) వైక్రాంతి భేదములు —''శ్వేతో రక్తశ్చ పీతశ్చ నీల పారావతచ్ఛవిః। శ్యామల కృష్ణవర్ణశ్చ కర్బురశ్చాష్ట ధాహిస॥'' ర-ర-స — తెల్లగను, ఎర్రగను, పసపుపచ్చగను, నీలముగను, పావురపుపిట్ట వర్ణముగను, శ్యామవర్ణముగను నల్లగను, కబ్బూర వర్ణముగను వైక్రాంతమణి వర్ణభేదముచే నెనిమిది విధములుగనుండును. అయితే ఈ వర్ణభేదములలో సాధారణముగ తెల్లగ నుండునదియే లభ్యమగుచుండును. దీనినే భస్మరూపమును బొందించి యుపయోగించుట వైద్యక వ్యవహారమున గానుపించుచున్నది. కాని రసతంత్రకారులు కృష్ణవర్ణముగల వైక్రాంతము సర్వశ్రేష్ఠమైనదిగా జెప్పియున్నారు ''వైక్రాంతః కృష్ణవర్ణోయః షట్కోణో వసుకోణకః। మసృణో గురుతాయుక్తో నిర్మలః సర్వసిద్ధిదః॥'' ఆ-ప్ర.— నల్లని వర్ణము గలిగినట్టియు, ఆరు కోణములుగాని, యెనిమిది కోణములుగాని గలిగినట్టియు, నునుపుగను, బరువు

వైక్రాంతము, విక్రాంతము, నీలవజ్రము, కువజ్రకము, గోనాగము, క్షుద్రకులిశము, వర్ణవజ్రము, గోనసము అనునవి వైక్రాంత నామములు

వైక్రాంత శోధనవిధానము

శ్లో॥ కులుత్థ క్వాథసంస్విన్నో వైక్రాంతః పరిశుధ్యతి॥

ఆ-ప్ర.

గను, నిర్మలముగను నున్నట్టియు వైక్రాంతమణి సర్వసిద్ధుల నొసంగునదిగా నుండును మరియు, వైక్రాంతము — "వికృతా వజ్రఖండాయే వైక్రాంతాఖ్యాం భజంతితే। జాతయ శోధనం హింసా (మారణం) గుణాస్తేషాంతు వజ్రవత్॥" ఆ-ప్ర —అనియు, "వజ్రస్థానే ప్రయోజయేత్॥" ఆ-ప్ర అనియు చెప్పబడియుండుటచే వజ్రముతో సమానముగ నుండుననియు, అందుచే వజ్రమునకు బదులు దీని నుపయోగింపవచ్చుననియు రస తంత్రకారుల మతమై యున్నది

(2) యోగ్య వైక్రాంత లక్షణము.— "అష్టాస్రశ్చాష్టఫలకః షట్కోణో మసృణో గురుః। శుద్ధ మిశ్రిత వర్ణైశ్చయుక్తో వైక్రాంత ఉచ్యతే।" ర-ర-స —ఎనిమిది యంచులు గలిగినట్టియు, ఎనిమిది పలకలు గలిగినట్టియు, నారు కోణములు గలిగినట్టియు, నునుపుగ నున్నట్టియు, బరువుగనున్నట్టియు, స్వచ్ఛమై యనేకవర్ణములు గలసిన వర్ణముతోఁగూడినట్టియు వైక్రాంతము యోగ్యమైనదిగా నెఱుంగవలెను.

వైక్రాంతమణిని మూటగట్టి డోలాయంత్రమున ఉలవకషాయముతో మూడుజాములు స్వేదనము జేసినచో నయ్యది పరిశుద్ధమగును

వైక్రాంతభస్మ విధానము

శ్లో॥ మ్రియతేఽష్ట పుటైర్గంధ నింబూకద్రవ సంయుతః॥

ఆ-ప్ర.

శుద్ధిజేయబడిన వైక్రాంతమును ఖల్వమున మెత్తగా చూర్ణించి అందు పదియారవభాగము శుద్ధ గంధకమును జేర్చి జంబీరస్వరసముతో మూడుదినములు చక్కగా మర్దించి చిన్న చిన్న చక్రికలు జేసి యెండించి, వానిని శరావసంపుటమున బంధించి గజపుటముచే పాకము జేయవలెను. ఇటులనే గంధకమును జేర్చుచు, జంబీరస్వరసముచే మర్దించుచు నెనిమిది పుటములు వేసిన యయ్యది భస్మమగును

వైక్రాంతభస్మ గుణములు *

శ్లో॥ వైక్రాంతస్తు త్రిదోషఘ్నః షడ్రసో దేహదార్ఢ్యకృత్।
పాండూదర జ్వర శ్వాసకాసయక్ష్మ ప్రమేహనుత్।

ఆ-ప్ర

---

* అశోధిత వైక్రాంతమువలన గలుగు వికారములు.—"అశుద్ధౌ వజ్రవైక్రాంతౌ కిలాసం దాహసంతతిం। పాండురోగం పార్శ్వపీడాం కురుతౌ తౌవిశోధయేత్॥" ఆ-ప్ర —వైక్రాంతమును శోధింపకయే మారితముగావించి యుపయోగించిన అందువలన శ్విత్రకుష్ఠము, శరీర తాపము, పాండురోగము, పార్శ్వశూల అను నీ వికారములు గలుగును. దీనివలెనే వజ్రముగూడా అశోధితమైనచో పై

వైక్రాంతభస్మము మధురాదిషడ్రసములను గలిగియుండును. శరీరమునకు దృఢత్వమును గలిగించును. త్రిదోషములను శమింపజేయును పాండు, ఉదరము, జ్వరము, శ్వాస, కాస, రాజయక్ష్మ, ప్రమేహము వీనిని బోగొట్టును మరియు, నిది వజ్రముతో సమానమైన గుణములను గలిగియుండును. జ్వరమును, కుష్ఠమును బోగొట్టును, పాదరసముయొక్క విషదోషమును బోగొట్టును అనగా పాదరసమునకు దీనితో సంస్కారము జేయుటవల్ల అందలి విషదోషము నశించునని భావము

సూర్యకాంతము

సూర్యకాంత నామములు *

శ్లో॥ అథభవతి సూర్యకాంత స్త పనమణిస్తపనశ్చరవికాంత ।
దీప్తోపలో ఽగ్నిగర్భో జ్వాలనాశ్మాఽర్కోపలశ్చ వసు
నామా॥ ఆ-ప్ర.

వికారములనే బుట్టించును కావున వీనిని యథోక్తవిధానమున శోధింపవలెనని భావము

* (1) గ్రాహ్యసూర్యకాంతమణి లక్షణము — "శుద్ధః స్నిగ్ధో నిర్వ్రణో నిస్తుషోఽన్తర్యో నిర్ఘృష్టోఽత్యన్తనైర్మల్య మేతి। యం సూర్యాంశు స్పర్శనిస్యూతవహ్నిజ్వాల్యః సోఽయం కథ్యతే సూర్యకాంతః॥" ఆ-ప్ర — పరిశుద్ధముగను, స్నిగ్ధముగను, మచ్చలు లేనిదిగను, లోభాగమున తుషవంటి పొరలులేనిదిగను, బాగుగా సానబట్టి

సూర్యకాంతము, తపనమణి, తపనము, రవికాంతము, దీప్తోపలము, అగ్నిగర్భ, జ్వలనాశ్మ, అర్కోపలము అనునవి సూర్యకాంతమణి నామములు.

సూర్యకాంతభస్మ గుణములు

శ్లో॥ రవికాంతో భవేదుష్ణో నిర్మలశ్చ రసాయన ।
వాతశ్లేష్మ హరో మేధ్యః పూజనా ద్రవితుష్టిదః॥
ఆ-ప్ర.

నప్పుడు అత్యంతము నిర్మలముగను, సూర్యకిరణ స్పర్శచే మిక్కిలి యుష్ణమును వెలిగ్రక్కునదిగను నుండు సూర్యకాంతమణి శ్రేష్ఠమైనదిగా దెలియవలెను

(2) విశేషసూచన — "సర్వేషా ముపరత్నానాం శోధనం మారణం తథా। వజ్రవద్వైద్యరాట్ కుర్యా ద్యుక్తిపూర్వం ప్రయత్నతః॥" ర-భా.—ఇటుల జెప్పబడియుండుటచే నీ యుపరత్నముల కన్నింటికిని శోధన మారణ ప్రక్రియలను వజ్రమునకువలెనే చేయదగియుండునని దెలియుచున్నది. కావున అటుల చేసుకొనవలసియుండును. వజ్రమున కిందు శోధనమారణ ప్రక్రియా విధానములను ప్రత్యేకముగా దెలిపియుండుటచే వీనికి తిరిగి అవే ప్రక్రియల నిట నుదహరించుట చర్వితచర్వణమగును. అందుచే నయ్యవి విడువబడి, యిట కేవలము గుణములు మాత్రము వర్ణింపబడినవి.

సూర్యకాంతమణియొక్క భస్మ ముష్ణవీర్యమును గలిగియుండును. రసాయనము. బుద్ధిని వికసింపజేయును వాత శ్లేష్మములను శమింపజేయును. ఈ మణిని పూజించుటవలన సూర్యభగవానుడు ప్రీతి జెందును.

చంద్రకాంతము

చంద్రకాంత నామములు *

శ్లో॥ ఇందు కాంతశ్చంద్రకాంతశ్చంద్రాశ్మా చంద్రజోపలః।
శీతాశ్మా చంద్రికాద్రావ. శశికాంతశ్చ స తథా॥
ఆ-ప్ర

ఇందు కాంతము, చంద్రకాంతము, చంద్రాశ్మ, చంద్రజోపలము, శీతాశ్మ, చంద్రికా ద్రావము, శశికాంతము అనునవి చంద్రకాంతమణి నామములు

---

* యోగ్య చంద్రకాంతమణి లక్షణములు —"స్నిగ్ధం శీతం పీతమత్రా సమున్నర్ధత్తే చిత్తే స్వచ్ఛతాం యన్మనీనాం। యశ్చే స్రావమాపాతి చంద్రాంశు సంగాజ్జాత్యం రత్నం చంద్రకాంతాఖ్య మేతత్॥" ఆ-ప్ర —స్నిగ్ధముగను, శీతలముగను, పసుపుపచ్చగను, గోస పగుళ్లులేనిదిగను, దీనిని ధరించుటవల్ల మునీశ్వరుల చిత్తమునకు నిర్మలత్వమును గలిగించునదిగను, చంద్రుని కిరణముల స్పర్శచే ద్రవమును స్రవించునదిగను నుండు చంద్రకాంతమణి శ్రేష్ఠమైనదిగా తెలియనగును.

చంద్రకాంత భస్మ గుణములు

శ్లో॥ చంద్రకాంతస్తు శిశిరః స్నిగ్ధ పిత్తాస్రతాపనుత్।
శివప్రీతికరం స్వచ్ఛో గ్రహాలక్ష్మీ వినాశనః॥ ఆ-ప్ర.

చంద్రకాంతమణిభస్మము స్నిగ్ధగుణమును, శీతవీర్యమును గలిగి యుండును రక్తపిత్తమును, తాపమును బోగొట్టును ఈ మణిని ధరించుటవలన గ్రహబాధలు, అలక్ష్మి యున్నగునవి తొలగిపోవును మరియు నిది శివునకు ప్రీతి గలిగించునదిగ నుండును.

రాజావర్తము

రాజావర్త నామములు *

శ్లో॥ రాజావర్తో నృపావర్తో రాజన్యా వర్తకస్తథా।
ఆవర్తమణి రావర్తం స్యాదిత్యేవ శరాహ్వయః॥
ఆ-ప్ర.

---

* యోగ్య రాజావర్తమణి లక్షణములు —"నిర్మలంచ గురుస్నిగ్ధం బహుచ్ఛాయంచ నీలభం। శిఖి కంఠ సమం సౌమ్యం రాజావర్తం తదుచ్యతే॥" ర-భా —నిర్మలముగను, బరువుగను, స్నిగ్ధముగను, అధికమైన ఛాయ గలదిగను, నీలవర్ణముగలదిగను, నెమలి కంఠముతో సమమైన వర్ణముగలదిగను, సౌమ్యముగను నుండు రాజావర్తమణి శ్రేష్ఠమైనదిగా దెలియవలెను.

రాజావర్తము, నృపావర్తము, రాజన్యావర్తకము, ఆవర్తమణి, ఆవర్తము అనునవి రాజావర్తమణి నామములు

రాజావర్త భస్మ గుణములు

శ్లో॥ రాజావర్తం కటుం స్నిగ్ధం శిశిరం పిత్తనాశనః।
సౌభాగ్యం కురుతేనృణాం భూషణేషు ప్రయోజితః॥

ఆ-ప్ర.

రాజావర్తమణిభస్మము కటురసమును, స్నిగ్ధగుణమును, శీతవీర్యమును గలిగియుండును. పిత్తమును శమింపజేయును ఈ మణిని భూషణములందు ధరించుటచే సౌభాగ్యమును గలిగించును.

ఫేరోజము

ఫేరోజ నామములు

శ్లో॥ ఫేరోజం హరితాశ్మాచ భస్మాంగం హరితం ద్విధా॥

ఆ-ప్ర.

ఫేరోజము, హరితాశ్మ యనునవి ఫేరోజమణి నామములు. ఈ మణి భస్మాంగము (వాడిదవర్ణము), హరితము (ఆకుపచ్చని వర్ణము) అని వర్ణభేదముచే రెండువిధములుగా నుండును.

ఫేరోజ భస్మ గుణములు

శ్లో॥ ఫేరోజం సుకషాయంస్యా న్మధురం దీపనం సరం।
స్థావరం జంగమంచైవ సంయోగాచ్చాపి యద్విషం॥
తత్సర్వం నాశయేచ్ఛీఘ్రం మూలభూతాది దోషజం॥

ఆ-ప్ర.

ఫిరోజమణిభస్మ కషాయరసమును, మధురానురసమును, సరగుణమును గలిగియుండును జారరాగ్నిని వృద్ధిబొందించును స్థావరజంగమ విషములను, కృత్రిమవిషమును మూలికలవలనను, భూతాదులవలనను, దోషములవలనను గలుగు వికారములను బోగొట్టును

రత్న యోగములు

(1) త్రైలోక్య చింతామణి రసము

శ్లో॥ సూతాభ్ర స్వర్ణతారారుణ భిదుర శిలాతాప్య గంధ
ప్రవాలాయో ముక్తా శంఖ తాళం పరమిద మనల
క్వాథ తస్సప్తభావ్యం। నిర్గుండీ సూరణాంభః పవి
రవి పయసాత్రిః పృథగ్భావయిత్వా చాపూర్వైస్త్రై
ర్వరాటా నధమిహీర పయస్టంకణా లిప్తవక్త్రాన్॥
కృత్వాభాండే చతుర్థ్యా గజపుట జరకే యుక్తి తస్త
త్తుపక్త్వోద్ధృత్య తన్మర్దయిత్వా తిదఖిల తులితం
సూతభస్మ ప్రదద్యాత్। వైక్రాంతం సూతతుర్యాం
శకమథ మిళితం సప్తశ శ్విగ్రుమూల త్వగ్భావ్యం తేన
తుల్యం వి.మనలవరం టంకణం చోషణంచ। పథ్యా
జాతీఫలం చాతురకుసుమకణా నాగరం వత్సనాభా
త్తుర్యాంశం మేళయిత్వా పృథగపదివసం మర్దయే
ల్లుంగతోయైః। ఏషత్రైలోక్య చింతామణి రఖిలగద
ధ్వాన్త విధ్వంసహంస, స్తత్తద్రోగానుపానై రుషసి
కబళితస్నార్థ వల్ల ప్రమాణః॥ వాతవ్యాధ్యామవాత
జ్వర జరర కృమిశ్వాస శూలాస్రవాతా సృక్పిత్త
త్తైణ్య కాసక్షయః కఫజగ దోరక్షతా జీర్ణమేహా॥

క్షుధాతీసార పాండుగ్రహణీషు తమకేషు వ్రణార్శః
ప్రకృష్టే ఖాంజే ఖంజాఢ్యవాతే కృమిభగజగదే సర్వ
శైష ప్రశస్తః॥ వై-చిం

శుద్ధిజేయబడిన పాదరసము, అభ్రకభస్మ, స్వర్ణభస్మ, రజతభస్మ, మాణిక్యభస్మ, వజ్రభస్మ, శుద్ధిజేయబడిన మణిశిల, స్వర్ణమాక్షికభస్మ, శుద్ధిజేయబడిన గంధకము, విద్రుమభస్మ, లోహభస్మ, ముక్తాభస్మ, శంఖభస్మ, శుద్ధిజేయబడిన తాళకము ఇటుల వీనిని సమాంశముగ గ్రహించి, అందు రసగంధకములను దొలుత ఖల్వమునందు కజ్జలిగా నూరి, అందు పై ద్రవ్యముల నన్నింటిని జేర్చి చిత్రమూల కషాయముతో నేడుదినములు జక్కగా మర్దించవలెను పిమ్మట వావిలాకు రసముతోను, అడవికంద రసముతోను, నల్లేరు రసముతోను, జిల్లేడు పాలతోను ప్రత్యేకముగ మూడుమూడురోజులు చొప్పున మర్దించి శుద్ధిజేయవలెను పిమ్మట ప్రశస్తమైన పసుపుపచ్చని గవ్వలను గ్రహించి వానిని యథోక్తవిధానమున శోధించి యెండబెట్టి, వీటి లోభాగమున పై యౌషధపిష్టము నొక్కొక్క గవ్వలోను పట్టునంత భాగము పూరించవలెను (ఇట పై యౌషధపిష్ట పరిమితిని లోన పూరించుటకెన్ని గవ్వలు కావలెనో యన్నింటిని మాత్రమే గ్రహించి వానియందు క్రమముగా బూరించవలెనని తెలియునది) తరువాత శోధితటంకణమును వేరొక ఖల్వమునందుంచి జిల్లేడుపాలతో బాగుగా జిగటవచ్చువరకు మర్దించి పిష్టము జేయవలెను ఈ టంకణపిష్టముతో పై విధముగా పూరింపబడిన గవ్వలయొక్క ముఖభాగములకు దళసరిగా బూయగా నెండించవలెను. ఇటుల సిద్ధముజేయబడిన గవ్వలను ఒక భాండమునందుంచి దాని ముఖము నొక శరావముతో గప్పి వాని సంధికి దృఢముగా సంధిలేపముజేసి యెండించవలెను పిమ్మట నీ భాండమును గజపుటమునందుంచి పాకముజేయవలెను స్వాంగశీతలమైన నా భాండము

నుండి యీ గవ్వలను గ్రహించి, ఖల్వమున మెత్తగా చూర్ణించవలెను. ఈ చూర్ణముయొక్క మొత్తమునకు సమముగా నందు రసభస్మము*, రసభస్మలో నాల్గవభాగము వైక్రాంతభస్మను జేర్చి మునగవేరుపై నుండు పట్టయొక్క స్వరసముతో నేడుదినములు మర్దించి, శుద్ధిజేయ బడిన వత్సనాభి, చిత్రమూలము, శుద్ధిజేయబడిన టంకణము, మిరియాలు వీనిని ప్రత్యేకముగ వైక్రాంతమునకు సమముగను, కరక్కాయ బెరడు, జాజికాయ, లవంగాలు, పిప్పళ్లు, శుంఠి వీనిని ప్రత్యేకముగా వత్సనాభిలో నాల్గవభాగముండునట్లును గ్రహించి, మెత్తగా చూర్ణించి పై యౌషధమున జేర్చి, మాదీఫలరసముచే నొకదినము మర్దించవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిగి త్రైలోక్యచింతామణి రసమని వ్యవహరింపబడును దీనిని ప్రతిదినము ఒకటిన్నర వల్లప్రమాణమున నాయా రోగాను పానభేదములతో సేవించుచుండిన సమస్త వ్యాధులను శమించును. అందు వాతవ్యాధులు, ఆమవాతము, జ్వరము, ఉదరము, కృమి రోగము, శ్వాస, శూల, వాతరక్తము, రక్తపిత్తము, కార్శ్యము, కాసము, రాజయక్ష్మ, కఫజవ్యాధులు, ఉరఃక్షతము, అజీర్ణము, ప్రమేహము, కుష్ఠము, అతీసారము, పాండు, గ్రహణి, తమకశ్వాస, వ్రణము, అర్శస్సు, ఖంజవాతము, ఊరుస్తంభము, కర్ణరోగము, యోనివ్యాపత్తులు ఇవియెల్ల నీ యౌషధసేవనవలన శమించును

(2) నవరత్న రాజమృగాంకరసము

శ్లో॥ సూతం గంధక హేమతార రసకం వైక్రాంత కాంతా
యసం। వంగం నాగ పవిప్రవాళ విమలా మాణిక్య

---

* రసభస్మయనగా నిట రససిందూరమని తెలియవలెను. అటుల రసభస్మస్థానమున రససిందూరమును జేర్చుట వృద్ధవైద్యసాంప్రదాయము

గారుత్మతం। తాప్యం మౌక్తిక పుష్పరాగ జలజం
వైడూర్యకం శుల్బకం। శుక్తి స్తాలక మభ్ర హింగుల
శిలా గోమేద నీలం సమం॥ గోక్షూరైః ఘనవల్లి సింహ
వదనా ముండీకణాచిత్రకైః। ఇక్షు చ్ఛిన్నరుహాహార
ప్రియ జయాద్రావై వరీజద్రవైః। కంకోలై ర్మద నాగ
కేసరజలై ర్భావ్యం పృథక్స్తథా। భాండే సింధు
భృతే మృగాంకవదయం పాచ్యః క్రమాగ్నా దినం।
భూయః ప్రాక్ సముదాహృతై ర్ద్రివవర్గైః తంభావయే
త్పూర్వవత్। పశ్చాత్తుల్య విభాగ శీతల రజః కస్తూ
రికాభావనా। గోప్యాద్గోప్యతరం రసాయనమిదం
శ్రీశంకరేణోదితం। గుంజా సింధు యుతః కణా మధు
యుతః శోఫేన పాండ్వామయే॥ వాతవ్యాధి ముసద్ర
వైశ్చ సహితం మేహే స్తథావింశతిం। సంయోజ్యాస్తు
హరీతకీ గుడయుతో వాతాస్రకేదుర్జయే। గంభీరేచ
గుడూచిసత్వ చపలాక్షౌద్రై స్తు సంయోజితః। చాధ్మా
నారుచిశూలమాంద్యకసనా పస్మార వాతోదరాన్॥
శ్వాసాన్ సంగ్రహణీ హలీమక మధో సర్వజ్వరాన్
నాశయేత్। ధాతూన్ పోషయతి క్షయం క్షపయతి
శ్యామాశతం యావనం। ప్రౌఢాటోపయుతం కరోతి
సహసా తారుణ్య గర్వోద్ధతం। సిద్ధో రాజమృగాంక
ఏష జయతి స్వస్వానుపానై ర్గదాన్॥ వై-చిం

శుద్ధిజేయబడిన పాదరసము, శుద్ధిజేయబడిన గంధకము, స్వర్ణభస్మ, రజతభస్మ, శుద్ధిజేయబడిన కపరి, వైక్రాంతభస్మ, కాంతభస్మ, లోహభస్మ, వంగభస్మ, నాగభస్మ, వజ్రభస్మ, విద్రుమభస్మ, తార

మాక్షికభస్మ, మాణిక్యభస్మ, గారుత్మత (గరుడపచ్చ) మణిభస్మ, స్వర్ణ మాక్షికభస్మ, ముక్తికభస్మ, పుష్యరాగభస్మ, శంఖభస్మ, వైడూర్య భస్మ, తామ్రభస్మ, శుక్తిభస్మ, శుద్ధిజేయబడిన తాళకము, అభ్రకభస్మ, శుద్ధిజేయబడిన హింగుళము, శుద్ధిజేయబడిన మణిశిల, గోమేదమణిభస్మ, ఇంద్రనీలభస్మ వీనినెల్ల సమాంశములుగ గ్రహించవలెను తొలుత రసగంధకములను కజ్జలిగా నూరి యందు మిగిలినవానినెల్ల జేర్చి పల్లేరు కషాయముతోను, తమలపాకుల రసముతోను, అడ్డసరపాకు రసము తోను, బోడతరపు రసముతోను, పిప్పళ్ల కషాయముతోను, చిత్రమూలపు కషాయముతోను, చెఱకు రసముతోను, అప్పతీగ రసముతోను, ఉమ్మెత్తాకు రసముతోను, సోమెంతాకు రసముతోను, ద్రాక్షపండ్ల కషాయముతోను, పిల్లిపీచర (పిల్లితేగల) స్వరసముతోను, గలిజేరు స్వరసము తోను, సదాపాకు రసముతోను, అతిమధుర కషాయముతోను, బూరుగ వేళ్ల కషాయముతోను, ఆరెపువ్వు కషాయముతోను జాజికాయ కషాయముతోను, బలా కషాయముతోను, అతిబలా కషాయముతోను, నాగ బలా కషాయముతోను, మహాబలా కషాయముతోను, ఉరువేరు వేరు కషాయముతోను, లవంగపట్ట కషాయముతోను, లవంగాల కషాయము తోను, తక్కోలముల కషాయముతోను, కస్తూరీ జలముతోను, నాగ కేసరముల కషాయముతోను ప్రత్యేకముగ నేడుదినములు చొప్పున మర్దించి, యొక గోళము జేసి యెండించవలెను. ఈ గోళము నొక గిడ్డ యందు మూటగట్టి, దీనిని లవణ మధ్యమున నుండునట్లొక భాండమునం దమర్చి క్రమాగ్నులతో రాజమృగాంకమునువలె నొకదినము పాకము జేయవలెను పిమ్మట స్వాంగశీతలమున నందుండి జాగ్రత్తగా నా యౌషధమును మాత్రము గ్రహించి, తిరిగి పూర్వోక్త కషాయములతో ప్రత్యేకముగా నేడేసి దినములు చొప్పున మర్దించి, కడపట అందు పచ్చకర్పూరమును, కస్తూరిని సమభాగములుగ జేర్చి చక్కగా గలియ నూరవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది నవరత్న రాజమృగాంక రస

ముసబడును ఈ యౌషధమును నాలుగు గురిగింజల యెత్తు గ్రహించి పిప్పలి చూర్ణముతోను తేనెతోను గలిపి సేవించిన శోఫతోగూడిన పాండువు శమించును మరియు, సుప్రద్రవములతోగూడిన వాతవ్యాధులును, ఎనుబది ప్రమేహములును శమించును. కరక్కాయ చూర్ణము, బెల్లము ఈ యనుపానములతో సేవించిన వాతరక్తము శమించును తిప్పసత్తు, పిప్పలిచూర్ణము తేనె వీనితో గలిపి సేవించిన గంభీరమగు వాతరక్తము శమించును మరియు ననుపానవిశేషములతో సేవించిన ఆధ్మానము, అరుచి, శూల, అగ్నిమాంద్యము, కాస, అపస్మారము, వాతోదరము, శ్వాస, గ్రహణి, హలీమకము, సమస్త జ్వరములు, క్షయము వీనినెల్ల శమింపజేయును ధాతువులను బోషించును అధికమైన వీర్యశక్తిని గలిగించును

(3) రత్నగర్భ పోటలీ రసము

శ్లో॥ రసం వజ్రం హేమతారం నాగం లోహం తథాభ్రకం।
తుల్యాంశం మారితం యోజ్యం ముక్తా మౌక్తిక
విద్రుమం॥ రాజావర్తం చ వైక్రాంతం గోమేదం పుష్ప
రాగకం। శంఖం చ తుల్య తుల్యాంశం సప్తాహం చిత్ర
కద్రవైః॥ మర్దయిత్వా విచూర్ణ్యాథ తేనాఽఽపూర్య
వరాటకాః। టంకణం రవిదుగ్ధేన పిష్ట్వా తన్ముద్రణం
చరేత్॥ మృద్భాండే తాః సుసంయంత్ర్య సమ్యక్
గజపుటే పచేత్। ఆదాయ చూర్ణయే త్సమ్యక్
నిర్గుండ్యాః సప్తభావనాః॥ ఆర్ద్రికస్య రసైః సప్త చిత్ర
కస్యైకవింశతిః। ద్రవైర్భావ్యం తతః శుష్కం
దేయం గుంజా చతుష్టయం। క్షయరోగం నిహన్త్యాశు
సత్యం శివ ఇవాన్ధకం॥ యోజయే త్పిప్పలీ క్షౌద్రై

స్వభ్యస్తై ర్మరిచైశ్చవా। పోటలీ రత్నగర్భేయం సర్వ
రోగహరామతా॥ యో-ర

రససిందూరము, వజ్రభస్మ, స్వర్ణభస్మ, రజతభస్మ, నాగభస్మ, లోహభస్మ, అభ్రకభస్మ, మౌక్తికభస్మ, స్వర్ణమాక్షికభస్మ, విద్రుమభస్మ, రాజావర్తభస్మ, వైక్రాంతభస్మ, గోమేదభస్మ, పుష్యరాగభస్మ, శంఖభస్మ వీనిని సమాంశములుగ గ్రహించి ఖల్వమునందుంచి చిత్రమూల కషాయముతో నేడుదినములు చక్కగా మర్దించి, యెండించి మెత్తగా చూర్ణించవలెను. ఈ చూర్ణమును శుద్ధిజేయబడిన గవ్వల యందు పూరించి వాని ముఖములకు జిల్లేడు పాలతో నూరబడిన టంకణపిష్టముచే బూసి యెండించవలెను. పిమ్మట నీ గవ్వల నొక చిన్న భాండమున నుంచి శరావముచే గప్పి దృఢముగా సంధిలేపనము జేసి యొక గజపుట మధ్యమున దాని నుంచి పాకము జేయవలెను. స్వాంగశీతలమున నా భాండమునుండి యా గవ్వలను గ్రహించి మెత్తగా చూర్ణించి, వావిలాకు రసముతో నేడుదినములును, అల్లపురసముతో నేడుదినములును, చిత్రమూల కషాయముతో నిరువదియొకదినములును మర్దించి యెండించవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది రత్నగర్భ పోటలీరసమనబడును దీనిని నాలుగు గురిగింజల ప్రమాణమున పిప్పలి చూర్ణము తేనెయను అనుపానములతో జేర్చి గాని, మిరియాల చూర్ణము నెయ్యి అను అనుపానములతో జేర్చి గాని సేవించిన రాజయక్ష్మ శమించును మరియు నిది సమస్త వ్యాధులను బోగొట్టును.

6–వ అధ్యాయము

పరిశిష్టము *

మహాపుటము

శ్లో॥ నిమ్నే విస్తరతః కుండే ద్విహస్తే చతురస్రకే।
వనోత్పల సహస్రేణ పూరితే పుటనౌషధం॥
క్రౌంచ్యాం రుద్ధం ప్రయత్నేన పిష్టికోపరినిక్షిపేత్।
వనోత్పల సహస్రార్ధం క్రౌంచికోపరివిన్యసేత్।
వహ్నిం ప్రజ్వాలయే త్తత్ర మహాపుట మిదం స్మృతం॥
ర–ర–శ.

రెండుమూరల లోతును, రెండుమూరల వెడల్పును గలిగి చతురస్రము గ నుండు గోతిలో వేయి పిడకలను పరచి, వాటిపై నౌషధ సహితమైన శరావసంపుటమును (లేక) మూషాసంపుటము నుంచి, దీనిపై నైదువందల పిడకలను జేర్చి యగ్నిని జ్వలింపజేసిన యయ్యది మహాపుటమని వ్యవహరింపబడును

---

* రసోపరసాదుల శోధన మారణాది విధానములకు అవసరములగు యంత్రపుటాదుల వివరణము లాయా ప్రసంగములందు జేయబడినవి ఇంకను అవసరములని దోచిన మరికొన్ని పుటములయొక్కయు, యంత్రముల యొక్కయు, మాన పరిభాషయొక్కయు వివరణ మీపరిశిష్ట భాగమున జేయబడుచున్నది

వరాహపుటము

శ్లో॥ ఇత్థంచారత్నికే కుండే పుటం వారాహముచ్యతే॥
ర-ర-స.

ఒక జానెడు లోతును, వెడల్పును గలిగి చతురస్రముగ నుండు గోతిలో పిడకలను భూమి మట్టముపరకు పేర్చి, వాటిపై శరావసంపుటము నుంచి, దానిపై నడుగుభాగమున జేర్చినవానిలో సగము పిడకలను పేర్చి యగ్నిని జ్వలింపజేసిన యయ్యది వరాహపుటమని చెప్పబడును

కపోతపుటము

శ్లో॥ యత్పుటం దీయతే భూమావష్ట సంఖ్యైర్వనోత్పలైః।
బద్ధ్వా సూతక భస్మార్థం కపోతపుటముచ్యతే॥
ర-ర-స.

ఔషధసహితమైన శరావసంపుటమును భూమిమీదనే పేర్చబడిన యెనిమిది పిడకల మధ్య నుంచి యగ్నిని జ్వలింపజేసిన యయ్యది కపోతపుటమని వ్యవహరింపబడును.

విద్యాధర యంత్రము

శ్లో॥ యంత్రం విద్యాధరం జ్ఞేయం స్థాలీ ద్వితయసంపుటాత్।
చుల్లీం చతుర్ముఖం కృత్వా యంత్రభాండం నివేశయేత్॥ తత్రౌషధం వినిక్షిప్య నిరుంధ్యాద్భాండకావనం। యంత్రం విద్యాధరం నామతంత్రజ్ఞైః పరికీర్తితం॥
ర-ర-స.

సమానముగనుండు రెండు భాండములను గ్రహించి, యందొక భాండములో నౌషధద్రవ్యము నుంచి దానిపై రెండవ భాండమును బోర్లించి, వీని ముఖసంధికి దృఢముగా సీలమన్నుబూసి యెండించవలెను నాలుగుముఖములు గల పొయ్యిమీద నౌషధద్రవ్యము గల

భాండము నుంచి యడుగుభాగమున వగ్నిని జ్వలింపజేయవలెను. ఇయ్యది విద్యాధరయంత్రమనబడను పాదరసమున కూర్ధ్వపాతనసంస్కారము జేయుటకీ యంత్ర ముపకరించును

రెండవ విద్యాధర యంత్రము

శ్లో॥ స్థాలికోపరివిన్యస్య స్థాలీం సమ్యక్ నిరుంధ్య చ।
ఊర్ధ్వస్థాల్యాం జలం క్షిప్త్వా వహ్నిం ప్రజ్వాలయేదధః॥
ఏతద్విద్యాధరం యంత్రం హింగుళాకృష్టహేతవే॥
ర-ర-స

సమానములగునట్టి రెండు భాండములను గ్రహించి యందొక భాండములోపల హింగుళచూర్ణము నుంచి, యీ భాండముయొక్క ముఖమును రెండవ భాండముయొక్క యధోభాగముచే గప్పవలెను. పిమ్మట వీటి సంధిక దృఢముగా సీలమున్ను బూసి, యెండించి యౌషధద్రవ్యముంచిన భాండమును పొయ్యిమీద నుంచి, యూర్ధ్వస్థ భాండములో శీతల జలమును బూరించి యధోభాగమున నగ్నిని జ్వలింపజేయవలెను ఇయ్యది శుద్ధహింగుళమునుండి పాదరసమును ఆకర్షించుట కుపకరించు విద్యాధరయంత్రమని చెప్పబడును

మానపరిభాష

శ్లో॥ త్రుటిః స్యాదణుభిః షడ్భిః త్రైర్లిక్షా షడ్భిరీరితా।
తాభిః షడ్భిర్భవేద్యూకా షడ్యూకా స్త్రద్రజః స్మృతం॥
షడ్రజః సర్షపః ప్రోక్తస్తైః షడ్భిర్యవ ఈరితః।
ఏకాగుంజాయవైః షడ్భిర్నిష్పావ స్తు ద్విగుంజకః॥
స్యాద్గుంజాత్రితయం వల్లో ద్వావల్లౌ మాష ఉచ్యతే।
ద్వౌమాషౌ ధరణం తే ద్వే శాణ నిష్కకలాః స్మృతాః॥
నిష్కద్వయంతు వటకః సచకోల ఇతీరితః।

స్యాత్కోలం ద్వితయంతోలం కర్షో నిష్క చతుష్టయం॥
ఉదుంబరం పాణితలం సువర్ణం కవలగ్రహః।
అక్షం బిడాలపదకం శుక్తిః పాణితలద్వయం॥
శుక్తి ద్వయం పలం కేచి దన్యే శుక్తిత్రయం విదుః॥
(చతుస్తోలైః పలంభవే దితి కేచన) ర-ర-స.

6 అణువులు	—	1 త్రుటి
6 త్రుటులు	—	1 లిక్ష
6 లిక్షలు	—	1 యూక
6 యూకలు	—	1 రజస్సు
6 రజస్సులు	—	1 సర్షపము
6 సర్షపములు	—	1 యవ
6 యవలు	—	1 గుంజ
2 గుంజలు	—	1 నిష్పావము
3 గుంజలు	—	1 వల్లము
2 వల్లములు	—	1 మాషము = 6 గుంజలు
2 మాషములు	—	1 ధరణము
2 ధరణములు	—	1 శాణము, నిష్కము, కల, టంకము
2 నిష్కములు	—	1 వటకము, కోలము
2 కోలములు (లేక) 4 నిష్కములు	—	1 తులము (లేక) 1 కర్షము, ఉదుంబరము, పాణితలము, సువర్ణము, కవలగ్రహము, అక్షము, బిడాలపదకము, శుక్తి
4 తులములు	—	1 పలము (కొందరి మతమున)
2 శుక్తులు	—	1 పలము (మరికొందరి మతమున)
3 శుక్తులు	—	1 పలము

7-వ అధ్యాయము

విషవర్గము

విష - ఉపవిషములు

విషములు సహజ-కృత్రిమభేదముచే రెండువిధములుగా నుండును. అందు తీక్ష్ణ-ఉష్ణ-రూక్ష-విశద-వ్యవాయి-ఆశుకర-లఘు-వికాశి-సూక్ష్మ-అవ్యక్తరస-అపాకి యను లక్షణములను బుట్టుకతోనే గలిగియున్నట్టిది సహజవిషమనియు, గొన్ని విరుద్ధ ద్రవ్యముల సంయోగముచే నై లక్షణములను గలిగియుండునట్లు సిద్ధము జేయబడినట్టిది కృత్రిమ విషమనియు దెలియనగును. "ఏతైర్విమర్దితః సూతః ఛిన్నపక్షః ప్రజాయతే। ముఖం చ జాయతే తస్య ధాతూంశ్చ గ్రసతేతరాం॥" ఆ-ప్ర.—అని చెప్పబడుటచే నిట విషములుగూడ పాదరసమునకు జారణ-బంధనాది సంస్కారములకై యుపకరించునవి యగుటచే విశేషముగ నందలి సహజవిషములే వర్ణింపబడుచున్నవి. అందును, "విషం ప్రాణ హరం ప్రోక్తం వ్యవాయి చ వికాశి చ। ఆగ్నేయం వాత కఫహృ ద్యోగవాహి మదావహం॥ తదేవ యుక్తి యుక్తంతు ప్రాణదాయి రసాయనం। పథ్యాశినాం త్రిదోషఘ్నం బృంహణం వీర్యవర్ధనం॥" ఆ-ప్ర.—అని చెప్పబడుటచే విషము సహజముగా ప్రాణహారియైనను యుక్తి యుక్తముగా ప్రయోగింపబడినచో శరీరమున కుపకారము జేయునదియే యగునని దెలియుచుండుటచే వాని ప్రయోగ విధానములే యిట వర్ణింపబడును మిగిలిన విషయముల

గురించి పారికమహాశయుల నగదతంత్రమునుజూడగోరెదము.

ఈ సహజవిషములు తిరిగి స్థావరములు, జంగమములు అని రెండువిధములుగా నుండును అందు మూలము, పత్రము, ఫలము, పుష్పము, త్వక్కు, క్షీరము, సారము, నిర్యాసము, ధాతువులు (ఖనిజములు), కందము అను నీ పదింటిని యాశ్రయించి యుండునట్టిది స్థావరవిషమనబడును దృష్టి, నిశ్వాసము, దంష్ట్రము, నఖము, మూత్రము, పురీషము, శుక్రము, లాల, ఆర్తవము, ముఖసందంశము, విశర్ధితము, తుండము, అస్థి, పిత్తము, శూకము, శవము అను నీ పదియారింటిని యాశ్రయించియుండునట్టిది జంగమవిషమని చెప్పబడును. ఈ రెండువిధములగు సహజవిషములలో స్థావరవిషములకు సంబంధించినట్టి "వత్సనాభి, అర్కము, స్నుహీ, లాంగలి, గుంజ, కరవీరము, విషముష్టి, అహిఫేనము, ధత్తూరము, నేపాళము, భల్లాతకము, విజయ అనెడి ద్రవ్యములును, జంగమవిషమునకు సంబంధించినట్టి సర్పవిషము, పిత్తములు అనెడి ద్రవ్యములును ఈ ప్రకరణమున వివరింపబడుచున్నవి

స్థావరవిషములు

వత్సనాభిః - వస(త్స)నాభి

N Order—Ranunculaceae

హిందీ – వసనాగ, మరాఠీ – వసనాగ, గుజరాతీ – వఛనాగ, మలయాళం – వసనాభి, కర్ణాటకం – వసనాభి, ద్రావిడం – వసనాభి, లాటిన్ – Aconitum Ferox, ఇంగ్లీషు – Aconite

శ్లో॥ సిందువార సదృక్పత్రో వత్సనాభ్యా కృతి స్తథా।
యత్పార్శ్వేనతరోర్వృద్ధిః వత్సనాభః సభాషితః॥
భా-ప్ర

వత్సనాభిచెట్టుయొక్క ఆకులు వావిలాకులవలె నుండును దూడ యొక్క బొడ్డువంటి యాకృతిగల కందముండును ఈ వృక్షముయొక్క పార్శ్వములం దెట్టి వృక్షమును ఉత్పత్తిగా నేరగు

వత్సనాభిగుణములు

శ్లో॥ విషం రసాయనం బల్యం వాతశ్లేష్మ వికారనుత్।
కటుతిక్త కషాయంచ మదకారి సుఖప్రదం॥
వ్యవాయి శీతనుద్గ్రాహి కుష్ఠవాతాస్ర నాశనం।
అగ్నిమాంద్యం శ్వాసకాసం ప్లీహోదర భగందరాన్॥
గుల్మపాండు వ్రణార్శాంసి నాశయే ద్విధిసేవితం॥ ఆ-ప్ర.

వత్సనాభి కటురసమును, తిక్తకషాయానురసములను గలిగి యుండును విధిపూర్వముగ సేవించినచో రసాయనమగును బలమును గలిగించును మత్తును గలిగించును సుఖప్రదమగును వ్యవాయిగుణము గలది. మలాదులను నిరోధించును వాత కఫజ వికారములను బోగొట్టును. శైత్యమును తగ్గించును కుష్ఠము, వాతరక్తము, అగ్నిమాంద్యము, శ్వాస, కాస, ప్లీహవృద్ధి, భగంధరము, గుల్మము, పాండువు, వ్రణము, అర్శస్సు అను నీ వ్యాధులను బోగొట్టును

విశేషాంశములు

(1) భేదములు

వత్సనాభి మహావిషములలో నొకటిగా పఠింపబడి నది "యః కందోగోస్తనాకారో నదీర్ఘః పంచమాంగు

లాత్। నస్థూలోగో స్తనాదూర్ధ్వం ద్వివిధో వత్సనాభకః॥
ఆశుకారీ లఘుస్త్యాగీ శుక్లః కృష్ణోఽన్యధాభవేత్॥''
ఆ-ప్ర — అని చెప్పబడుటంబట్టి వత్సనాభి యను కంద విషము శ్వేత-కృష్ణవర్ణభేదముచే రెండువిధములుగా నుండు నని దెలియుచున్నది ఈ కందము గోస్తనముయొక్క ఆకృతిగలిగి యైదంగుళములకు హెచ్చుగాని దైర్ఘ్యమును, గోస్తనముయొక్క స్థూలత్వమునకు మించనట్టి స్థౌల్యమును గలిగియుండును వీనిలో శుక్లకందము ఆశుకారి యగుట చేతను, లఘువుగ నుండునది యగుటచేతను పరిత్యజింపదగి యుండుననియు, కృష్ణకందము పైదానికి విరుద్ధముగ నుండు నది యగుటచే ''ప్రయోజ్యోరోగహరణే జారణాయాం రసాయనే॥'' ఆ-ప్ర — అని చెప్పటంబట్టి వ్యాధులందు బ్రయోగించుటకును, రసాయన ప్రయోగమునకును, పాదరస జారణ సంస్కారమునకును యోగ్యముగ నుండుననియు దెలియుచున్నది. ఇట్టుల బ్రమాణము గానుపించుచున్నను వైద్యక వ్యవహారమున కృష్ణవర్ణముగల కందమున కంతగా ప్రయోగమున్నట్లు గానరాదు ఇట్టి వ్యత్యాసమునకు గారణ మూహింపదగియుండును. వత్సనాభి యథోక్తవిధాన మున శుద్ధము గావించియే యౌషధయోగములందు జేర్చ కొనదగియున్నది ఇది యగ్నిమాంద్యాది వ్యాధిహరమైనను విశేషముగ జ్వరహరౌషధములలో సంయోగమును గలిగి యున్నది. కేవలము దీనికి శోధనమేగాకుండ మారణము గూడ జెప్పబడియున్నది సమటంకణ సంయోగముచే విషము మారితమగునని ఆయుర్వేదప్రకాశమను గ్రంథమున

తెలుపబడినది ఈ శోధనమారణములచే వత్సనాభి వ్యాధులందు విరసాయముగ పనిచేయగలదని తెలియుచున్నది. వత్సనాభి చేరిన యౌషధములలో టంకణముగూడ చేర్చబడుచుండుట సర్వవిదితమేగదా! రసౌషధములలో వత్సనాభియొక్క ప్రయోగము విశేషముగా గలదు "విషపానం దంశానాం విషపీతే దంశనం చాస్త్రే॥" చ-చి-అ-23-50 ——అని చరకమున చెప్పబడియున్నది దీనినిబట్టి స్థావరవిషమును, జంగమవిషమును అన్యోన్య విరుద్ధములని తెలియుచుండుటచే వత్సనాభి జంగమ విషహరమగునని జెప్పవచ్చును. ఇందుకు దగినట్లుగా వాగ్భటుడు వృశ్చిక విషమున నాభిప్రయోగమును తెలిపియున్నాడు చరకవచనమునుబట్టి విషపానము యుక్తమని తెలియుచున్నను వాగ్భటుడు కేవలము బహిఃప్రయోగమును మాత్రమే యేల తెలిపియుండెనో తెలియకున్నది అయినను వ్యవహారమున వృశ్చిక విషమున వత్సనాభిని కల్కముగా నూరి లేపనము జేయుట గానబడుచున్నది

(2) వత్సనాభి శోధనవిధానము

శ్లో॥ విషభాగాన్ చణకవత్ స్థూలాన్ కృత్వాతుభాజనే।
తత్రగోమూత్రకం క్షిప్త్వాప్రత్యహం నిత్యనూతనం॥
శోషయే త్త్రిదినాదూర్ధ్వంధృత్వాతీవ్రాతపేతతః।
ప్రయోగేషు ప్రయుంజీత భాగమానేన తద్విషం॥

ఆ-ప్ర.

వత్సనాభికందమును చిన్న చిన్న ముక్కలుగా గోసి యొక పాత్రయందుంచి, అందు ఆ ముక్కలు మునుగునంతి గోమూత్రమును బోసి యొక రాత్రి యూరబెట్టవలెను మరునాడా ముక్కలను వేరొక పాత్రలోనికి గ్రహించి యెండబెట్టవలెను. పిమ్మట పూర్వరాత్రియందు వలెనే యా ముక్కలను క్రొత్తదగు గోమూత్రమునందుంచి యూరబెట్టవలెను ఇట్టుల మూడురాత్రులు గోమూత్రమునం దూరబెట్టి నాల్గవ దినమునుండి తీక్ష్ణమగు యెండలో నుంచి బాగుగా యెండించవలెను ఇట్టుల జేసినచో వత్సనాభి పరిశుద్ధమై యోగములందు ప్రయోగింప నర్హమగును

(3) వత్సనాభికి మారణవిధానము

శ్లో॥ సనుటంకణ సంపిష్టం తద్విషం మృతముచ్యతే।
యోజయే త్సర్వరోగేషు నవికారం కరోతిచ॥

ఆ-ప్ర.

శుద్ధిజేయబడిన వత్సనాభిని ఖల్వమునందుంచి, అందుకు సమముగా శుద్ధటంకణమార్ణమును జేర్చి యా రెండింటిని కలిపి మూడుదినములు జక్కగా మర్దించినచో విషము మారితమై అనగా స్వల్పశక్తివంతమై యోగములందు జేర్చబడినను ఎట్టి వికారములను గలిగింపక రోగహారియగును

(4) వత్సనాభికి మాత్రానిరూపణము

శ్లో॥ యవాష్టకం భవేద్యావ దభ్యస్తం తిలమాత్రయా।
సర్వరోగహరం నౄణాం జాయతే శోధితం విషం॥

ఆ-ప్ర

శోధిత మారితమైన వత్సనాభిని విధిపూర్వకముగ నొక తిల ప్రమాణమున నారంభించి యెనిమిది యవల ప్రమాణమగువరకు సేవిం

చుట కభ్యసించినచో సమస్తవ్యాధులును శమించును ఇట, ''ఏవం యవాష్ట పర్యంతం వశామాత్రాధికౌనహి'' అని చెప్పబడుటచే హీన మాత్ర యొక తిలమనియు, అధికమాత్ర యెనిమిది యవలనియు తెలియ నగును.

(5) వత్సనాభి సేవనయందు పథ్యము

శ్లో॥ ఘృతంక్షీరం సితాంక్షౌద్రం గోధూమాం స్తండులాఞ్ యవాఞ్। మరిచం సైంధవం ద్రాక్షాం మధురం పానకం హితం॥ బ్రహ్మచర్యం హితం దేశం హితం కాలం హితం జలం। విషస్య సేవకోమర్త్యో భజేదతి విచక్షణః॥ ఆ-ప్ర.

నెయ్యి, పాలు, చక్కెర, తేనె, గోధుమలు, శాలిధాన్యపు బియ్యము, యవలబియ్యము, మిరియములు, సైంధవలవణము, ద్రాక్ష పండ్లు, తియ్యగను శీతలముగను నుండు పానకములు, బ్రహ్మచర్యము, శీతలప్రదేశమున నుండుట, శీతలమైన కాలము, శీతలజలపానము ఇవి యన్నియు విషమును సేవించువానికి హితములని తెలియవలెను.

(6) వత్సనాభిని అధికమాత్రగా సేవించుటవలన గలుగు వికారములు

శ్లో॥ మాత్రాధికం యదామర్త్యః ప్రమాదా ద్భక్షయే ద్విషం। అష్టౌవేగా స్తదాతేన జాయన్తే తస్యదేహినః॥ ఉద్వేగ ప్రథమే వేగే ద్వితీయే వేపథుర్భవేత్। వేగే తృతీయే దాహఃస్యా చ్చతుర్థే పతనం భువి॥ ఫేనంవమే త్పంచమేతు షష్ఠే వైకల్యమేవ చ। జడతా సప్తమే

వేగే మరణం చాష్టమే భవేత్॥ విషవేగా నితిజ్ఞాత్వా
మంత్రద్రవ్యై ర్వినాశయేత్। యావన్నాష్టమ వేగంతు
సంప్రాప్నోతి హిమానవ॥ ఆ-ప్ర.

వత్సనాభిని ప్రమాదవశమున నతిమాత్రగా భుజించినచో నట్టి మనుజున కెనిమిది వేగములు సంభవించును. అందు మొదటివేగమున ఉద్వేగమును, రెండవ వేగమున శరీరకంపమును, మూడవ వేగమున దాహమును, నాల్గవ వేగమున భూపతనమును, అయిదవ వేగమున ఫేనవమనము (నురుగు గ్రక్కుట)ను, ఆరవ వేగమున సంగవైకల్యమును, ఏడవ వేగమున జడత్వమును, ఎనిమిదవ వేగమున మరణమును సంభవించును ఇట్టి వేగాంతరములను దెలిసి యెనిమిదవ వేగము సంభవించుటకు ముందుగనే అట్టి వికారములను మంత్రౌషధములచే శమింపజేయుటకు ప్రయత్నింపవలెను

(7) విషవికారశమనోపాయములు

శ్లో॥ అతిమాత్రం యదాభుక్తం వమనం తస్యకారయేత్।
అజాదుగ్ధం దదేత్తావద్యావద్వాన్తి ర్నజాయతే॥ అజా
దుగ్ధం యదాకోష్ఠే స్థిరీభవతి దేహినః। విషవేగం తదో
త్తీర్ణం జానీయాత్కుశలో భిషక్॥ ఆ-ప్ర.

వత్సనాభి నతిమాత్రగా భుజించుటవలన గలుగు వికారమునందు వెంటనే వమనము జేయించవలెను మేకపాలను వాంతులు నిలిచిపోవు వరకు నిచ్చుచుండవలెను ఎప్పుడు వాంతులు నిలిచిపోయి పానము జేసిన మేకపాలు కోష్ఠమునందు స్థిరీభూతమగునో అప్పుడు విషవేగము అడ్డిపోయినట్లుగా దెలియవలెను. అనగా విషవికారములు శమించినట్లు దెలియవలెనని భావము

(8) ప్రయోగములు

1. వృశ్చిక - ఉచ్చిటింగవిషమున వత్సనాభి ప్రయోగము

"అస్తే వృశ్చిక దష్టానాం సముదీర్ణే భృశంవిషే।
విషే గాలేపయేద్దంశం ఉచ్చిటింగేఽప్యయంవిధిః॥"

హా-ఉ అ 37.

తీవ్రమైన తేలువిషమునందు చేయదగిన క్రియలనన్నిటిని చేసినను అయ్యది శమింపకపోయినచో వత్సనాభిని మెత్తగా నూరి దంశమునకు లేపనము జేసిన యయ్యది శమించును ఇటులనే ఉచ్చిటింగ (పురికోస) విషమునందుగూడ లేపనముశేసిన యయ్యది శమించును

2. తిమిరమునందు వత్సనాభి ప్రయోగము

"విషంచైక మజాక్షీరే కల్పితం ఘృతధూపితం।
విషంసర్పిః సితాక్షౌద్రం తిమిరాపహమంజనం॥"

ర-భా.

వత్సనాభిని మేకపాలతో మెత్తగా నూరి, యాకల్కము నొక రాగిపళ్లెమునకు బూసి ఘృతముతో ధూపముశేసి అనగా గాలిలేని ప్రదేశమున మూడు ఇటికెరాళ్లను పొయ్యివలె పరచి వాటిపై నా రాగి పళ్లెమును విషకల్కము బూసినవైపు క్రిందుగా నుండునట్లుంచవలెను. పిమ్మట నా రాళ్లమధ్య నొక శరావమునుంచి అందు నెయ్యిబోసి, వత్తి వేసి వెలిగించవలెను ఆ దీపమునుండి వచ్చు పొగయంతయు నా విష కల్కమున కంటుకొనును అటుల బాగుగా ధూపితమైన పిదప నది యంతయు కాటుకవలె సిద్ధమగును. దానిని జాగ్రత్తగా గ్రహించి నేత్రముల కంజనమువేసిన తిమిరరోగము శమించును. మరియు, వత్స నాభిని మెత్తగానూరి, యందు ఘృతమును, చక్కెరను, తేనెను జేర్చి

బాగుగా కలియనూరి దీనితో కళ్ల కంజనము వేసినను తిమిరరోగము శమించును

3. రసాయనమునకు వత్సనాభి కల్పము

''ప్రథమే సర్షపీమాత్రా ద్వితీయే సర్షపద్వయం।
తృతీయేచ చతుర్థేచ పంచమే దివసే తథా॥
షష్ఠేచ సప్తమేచైవ క్రమవృద్ధ్యా వివర్ధయేత్।
సప్తసర్షపమాత్రేణ ప్రథమం సప్తకం నయేత్॥
క్రమహాన్యా తథా దేయం ద్వితీయే సప్తకే విషం।
యవమాత్రం విషం దేయం తృతీయే సప్తకే క్రమాత్॥
వృద్ధ్యా హాన్యా ప్రదాతవ్యం చతుర్థే సప్తకే తథా।
ఏవం సాత్మ్యే సమాయాతే పరాం మాత్రాం భిషగ్వరః॥
స్థిరీకుర్యాద్వ్యథేచ్ఛంతు తతస్త్యా గంతు కారయేత్।
సేవనా క్రమహాన్యాఽయం విషకల్ప ఇతీరితః॥
త్రిరాశిని ప్రయోక్తవ్యం రసాయనరతే నరే।
పథ్యైః స్వస్థమనాభూత్వా తదాసిద్ధిర్నసంశయః॥''

ఆ-ప్ర.

యథోక్తవిధానమున శుద్ధిజేసిన వత్సనాభిని మొదటిరోజున నొక సర్షప ప్రమాణమున నారంభించి రెండవదినమునుండి యేడవదినము వరకు నొక్కొక్క సర్షపము చొప్పున మాత్రను వృద్ధిపరచుచు సేవించవలెను. ఇటుల జేయుటవలన నేడవదినమున నేడు సర్షపముల ప్రమాణములో వత్సనాభిని సేవించినట్లగును. ఎనిమిదోవదినమునగూడ నేడు సర్షపముల ప్రమాణముననే సేవించవలెను తొమ్మిదవదినము నుండి యొక్కొక్క సర్షపము చొప్పున తగ్గించుకొనుచు పదునాలగవ దినమువరకు సేవించవలెను. ఇటుల జేయుటవలన పదునాలగవదినమున

తిరిగి యొక సర్షప ప్రమాణములోనే విషమును సేవించినట్లగును. పదియైదవదినమున నొక యవప్రమాణమున నారంభించి యిరువదియొకటవ దినమువరకు నొక్కొక్క యవ చొప్పుననే మాత్రను వృద్ధిపరచుచు విషమును సేవింపవలెను ఇట్టుల జేయుటవలన నిరువదియొకటవదినమున నేడు యవల పరిమితిలో విషమును సేవించినట్లగును. ఇరువదిరెండవ దినమునగూడ నేడు యవల పరిమితిలోనే విషమును సేవింపవలెను. ఇరువదిమూడవదినమునుండి యిరువదితొమ్మిదవదినమువరకు నొక్కొక్క యవ చొప్పున మాత్రను తగ్గించుకొనుచు విషమును సేవింపవలెను. ఇట్టుల జేయుటవలన నిరువదితొమ్మిదవదినమున తిరిగి యొక యవ ప్రమాణముననే విషమును సేవించినట్లగును ఇట్టుల విషము శరీరమునకు సాత్మ్యమగునట్లు క్రమవృద్ధి - హానిప్రమాణములలో దానిని సేవించుటయే విషకల్పమనబడును ఇట్టుల విషము శరీరమునకు సాత్మ్యమైన పిమ్మట "యవమాత్రం గ్రసేత్ స్వచ్ఛః" అని చెప్పబడినట్లు ఒక యవ ప్రమాణమును మాత్రమే గ్రహించి రసాయనార్థియగు మనుజుడు ప్రతి నిత్యము విషమును సేవింపుచు క్షీరమును పానముజేయుచుండవలెను. మరియు స్వచ్ఛమనస్కుడై బ్రహ్మచర్యాది నియమముల ననుసరించుచుండవలెను ఇట్టుల జేసిన నిశ్చయముగ రసాయనసిద్ధి యేర్పడును.

(9) యోగములు *

1 కాలకూటరసము

శ్లో॥ రుద్రసంఖ్యా మృతంచైవ త్రిభాగం సూతమేవచ।
గంధకం పంచభాగంచ శిలాయా ఋతుభాగకం॥

---

* రసౌషధ సామాన్యమున వత్సనాభికి హెచ్చు ప్రయోగమేగలదు ఆయోగముల నన్నింటినిట నుదహరించుట గ్రంథబాహుళ్యమగునని విడచిపెట్టి, ఉదాహరణా

తామ్రభస్మ చతుర్భాగం ఋషి భాగంచ టంకణం।
హరితాళం రత్నసంఖ్యా వహ్నిమూలం తథైవచ॥
త్రికటు త్రిఫలంచైవ దశద్వాదశకం తథా।
హింగుభాగైక సంఖ్యాచ ఉగ్రగంధాతథైవచ॥
ఏవం ఖల్వేచ సంస్థాప్య ఆర్ద్రికం వహ్నిమూలకం।
జంబీరలశునం చైవ శార్ఙ్గిశి గ్వార్కమూలకం॥
లాంగలీ హంసపాదేన సింధు ర్నాగదళేనచ॥
అంకోల శిగ్రుమూలాని ప్రత్యేకం యామ మాత్రకం।
పంచకోల కషాయేణ పంచమూలేన మర్దయేత్॥
గుంజామాత్ర ప్రమాణేన వటకాః కారయేత్తతః।
వటమేకం ప్రయుంజీత ఆర్ద్రికస్యాను పానతః॥
సర్వజ్వరహరంరోగాః సన్నిపాతకులాంతకం।
సప్తదోష వినాశంచ సన్నిపాతకులం హరేత్॥
స్నానంకుర్యా త్ప్రయత్నేన శ్రీగంధం లేపమాచరేత్॥
కాలకూట రసోనామ ఈశ్వరేణైవ భాషితం॥

ర-యో-ర.

శుద్ధిచేయబడిన వత్సనాభి పదకొండుభాగములు, శుద్ధిజేయబడిన పాదరసము మూడుభాగములు, శుద్ధిజేయబడిన గంధకము అయిదుభాగములు, శుద్ధిజేయబడిన మణిశిల ఆఱుభాగములు, తామ్రభస్మ నాలుగుభాగములు, శుద్ధిచేయబడిన టంకణము ఏడుభాగములు, శుద్ధిజేయబడిన తాళకము తొమ్మిదిభాగములు చిత్రమూలము తొమ్మిదిభాగములు,

---

ర్థము ముఖ్యమగు కొన్ని యోగములను మాత్రమే యిట దెలుపుచున్నాము.

త్రికటుకములు పదిభాగములు, త్రిఫలములు పండ్రెండుభాగములు, పొంగించిన ఇంగువ ఒకభాగము, వస ఒకభాగము ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను ఖల్వమునందు కజ్జలిజేయవలెను పిమ్మట నందు మిగిలిన ద్రవ్యముల చూర్ణములను జేర్చి అల్లపురసము, చిత్రమూల రసము, జంబీరస్వరసము, వెల్లుల్లిరసము, గురివెంద వేరురసము, మునగ చెక్కరసము, జిల్లేడువేళ్ల రసము, పాత్తిగుంపరసము, హంసపాది రసము, వావిలాకురసము, తమలపాకులరసము, ఊడుగువేళ్ల రసము, మునగవేళ్ల రసము, పంచకోల కషాయము, పంచమూల కషాయము (చిత్రమూలము, జిల్లేడువేరు, మునగవేరు, వరగోగువేరు, దుష్టపువేరు అనునవి పంచమూలములు) వీనితో ప్రత్యేకముగ ఒక్కొక్క జాము చొప్పున మర్దించి గురిగింజ ప్రమాణమున మాత్రలుజేసి నాయాకుప్పము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది కాలకూటరసమనబడును దీనిని అల్లపురసముతో సేవించిన సన్నిపాతజ్వరము, సప్తవిధ దోష జ్వరములు, సమస్త సన్నిపాతములును శమించును ఈ యౌషధమును సేవించునప్పుడు శీతలజలస్నానము, శ్రీగంధలేపనము, దధ్యన్నభోజనము, ఖర్జూరాగి ఫలముల స్వరసపానము, తాంబూలభక్షణము అనునవి పథ్యములు

2. సూచికాభరణరసము

శ్లో॥ విషం పలమితం సూతశ్శాణికశ్చూర్ణయేద్వయం।
తచ్చూర్ణం సంపుటేక్షిప్త్వా కాచలిప్త శరావయో.
ముద్రాందత్వాచ సంశోష్య తతశ్చుల్ల్యాం నివేశయేత్।
వహ్నింశనైఃశనైః కుర్యాత్ ప్రహరద్వయసంఖ్యయా॥
తతఉద్ఘాట్య తన్ముద్రా ముపరిస్థ శరావకే।
సంలగ్నో యోభవేత్సూతః తత్ గృహ్ణీయాత్ శనైః

శనైః॥ వాయుస్స్పర్శో యథా న స్యాత్ తథా కుప్యాం నివేశయేత్ ॥ యావత్సూచ్యాముఖే లగ్నం కుప్యా నిర్యాతి భేషజం॥ తావన్మాత్రో రసో దేయః మూర్ఛితే సన్నిపాతినే। క్షీరేణ ప్రక్షిపేన్మూర్ధ్ని తత్రాంగుళ్యాచ ఘర్షయేత్॥ రక్తభేషజ సంపర్కా న్మూర్ఛితోఽపి హి జీవతి। తథైవ సర్పదష్టస్తు మృతావస్థోఽపి జీవతి॥ యదా తాపో భవేత్తస్య మధురం తత్రదీయతే॥

ర-యో-ర.

శుద్ధిజేయబడిన వత్సనాభి ఒకపలము, శుద్ధిజేయబడిన పాదరసము ¼ తులము ఇటుల గ్రహించి, ఖల్వమున నీ రెండింటిని జక్కగా కలియ నూరియుంచవలెను. పిమ్మట రెండు శరావములను గ్రహించి వాని లోభాగమున మెత్తగా జలముతో నూరిన గాజుపిష్టమును లేపనముజేసి యెండించవలెను. తరువాత నీ శరావసంపుట మధ్యమున పై పారద వత్సనాభుల పిష్టమునుంచి, తిరిగి పై గాజుపిష్టముతోనే సంధిలేపనము జేసి యెండించవలెను. ఇటుల సిద్ధముజేయబడిన శరావసంపుటమును పొయ్యిపై నుంచి మందాగ్నిచే రెండుజాములు పాకముజేయువలెను. స్వాంగశీతలమున సంధిలేపమును దొలగించి యూర్ధ్వశరావముయొక్క లోపలిభాగమున చూర్ణరూపమున నంటియున్న రసమును గాలి తగలకుండునట్లు జాగ్రత్తగ గ్రహించి గాజు సీసాలో భద్రపరచవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది సూచికాభరణరసమనబడును. సన్నిపాత జ్వరమున మూర్ఛనొందిన రోగికి నడినెత్తిపై కేశములను తొలగించి పై యౌషధమును సూది మొనతో గ్రహించి, యా ప్రదేశమున సూక్ష్మముగా గ్రుచ్చి రక్తములో గలియునట్లు లోన ప్రవేశపెట్టవలెను. పిమ్మట క్షీరబిందువు నచ్చట నుంచి బొటనవ్రేలితో నదిమి రుద్దవలెను. ఇటుల జేయుటచే రక్తము బయటకు రాకుండుటయు, నౌషధము రక్త

ములో గలియుటయూ నగును ఇందువలన రోగికి వెంటనే తెలివి గలుగును. ఇటులనే సర్పదష్టునికిగూడ జేసిన విషవికారము శమించును. ఇట్టి ప్రయోగముచే దాహము గలిగినప్పుడు రోగికి మధురరస ఫలముల స్వరసమును పానముజేయించవలెను

స్వానుభవము

[ఆయుర్వేద శాస్త్రమునను సరించి శుద్ధిజేసిన వత్సనాభిగుణములు వేరుగా నుండును. శుద్ధిజేయని నాభిగుణములు వేరు శుద్ధిజేయనిది విషము శుద్ధిజేసినది అమృతము. శుద్ధిజేయని నాభి హృదయముయొక్క బలమును తగ్గించును. శుద్ధిజేసిన నాభి హృదయవేగమును తగ్గించి, హృదయమునకు ఎక్కువ శాన్తి నిచ్చును. ఈ విషయమును నవీన పరిశోధకులు విమర్శించి కనుగొనెదరుగాక !

అర్కః - జిల్లేడుచెట్టు

N. O. Asclepiadeae

హింది - ఆఖడా, మరాఠి - రుయీ, గుజరాతి - ఆకడో, మలయాళం - ఎరుక్క, కర్ణాటకం - ఎక్క, ద్రావిడం - ఎరుక్కు, లాటిన్ - Calotropis gigantea, Eng C. Procera.

శ్వేతార్కః - తెల్లజిల్లేడుచెట్టు (క)

శ్లో॥ శ్వేతార్కో గణరూపః స్యా న్మందారో వసుకోఽపిచ।
శ్వేతపుష్పః సదాపుష్పః సబాలార్కః ప్రతాపసః॥

శ్వేతార్కము, గణరూపము, మందారము, వసుకము, శ్వేత పుష్పము, సదాపుష్పము, బాలార్కము, ప్రతాపసము అనునవి శ్వేతార్క నామములు.

రక్తార్కః - ఎఱ్ఱజిల్లేడుచెట్టు (కు)

శ్లో॥ రక్తాపరోఽర్క నామాస్యా దర్కపర్ణో వికీరణః।
రక్తపుష్పః శుక్లఫలః తథా స్ఫోటః ప్రకీర్తితః॥

రక్తార్కము, అర్కపర్ణము, వికీరణము, రక్తపుష్పము, శుక్ల ఫలము, ఆస్ఫోటము అనునవి రక్తార్క నామములు

అర్క ద్వయగుణములు

శ్లో॥ అర్కద్వయం సరం వాత కుష్ఠకండూవిషవ్రణాన్।
నిహన్తి ప్లీహగుల్మార్శ శ్లేష్మోదరశకృత్ కృమీన్॥

తెల్లజిల్లేడును, ఎఱ్ఱజిల్లేడును సరగుణమును గలిగియుండును వాతశ్లేష్మములను శమింపజేయును కుష్ఠము, కండు, విషము, వ్రణము, ప్లీహము, గుల్మము, అర్శస్సు, ఉదరము, పురీషజక్రిములు అను నీ వ్యాధులను పోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయ బోధకములు

(శ్వేత) - శ్వేతార్కము. శ్వేతపుష్పము సదాపుష్పము. (దీర్ఘపుష్పము. వృత్తమల్లిక శుక్లఫల) (రక్త) -

రక్తార్కము అర్కపర్ణము. రక్తపుష్పము శుక్లఫలము.
(క్షీరదల, శుకఫల, తూలఫల, క్షీరకాండక, సదాపుష్ప)

(ఖ) గుణబోధకములు

(శ్వేత)-(వేధ) (రక్త)- (కచ్ఛూఘ్న శీతపుష్పక.)

(2) శబ్దార్థములు

శ్వేతార్కము-తెల్లగ నుండునట్టిది శ్వేతపుష్పము-తెల్లని పుష్పములు గలది సదాపుష్పము - ఎల్లప్పుడును పుష్పములతో గూడియుండునది. దీర్ఘపుష్పము - పొడవుగ నుండు పుష్పములను గలది వృత్తమల్లిక-గుండ్రముగనుండు మల్లిపుష్పములవంటి పుష్పములను గలది. శుక్లఫల-తెల్లని ఫలములను గలది. రక్తార్కము-ఎర్రగ నుండునట్టిది అర్కపర్ణము-సూర్యునివలె నెర్రనగు పత్రములను గలది రక్త పుష్పము - ఎర్రని పుష్పములను గలది క్షీరదల-పాలతో గూడిన పత్రములను గలది శుకఫల - చిలుకవలె నుండు ఫలములను గలది తూలఫల-లోన దూదెతో గూడిన ఫలములను గలది. క్షీరకాండక - పాలతోగూడిన కొమ్మలను గలది వేధ - వేధించునది (వ్రణముచేయునది) (లేక) రస వేధకై యుపయోగించునది కచ్ఛూఘ్న - కచ్ఛువును బోగొట్టునది శీతపుష్పక- శీతవీర్యముగల పుష్పములను (లేక) శీత స్పర్శగల పుష్పములను గలది

(3) భేదములు

ఇది తెలుపు - ఎరుపు భేదముచే రెండువిధములుగా నుండి కొంచెము ఎత్తుగా పెరుగు క్షుపజాతులలో నుత్పత్తి

గలిగి యుపవిషాంతర్గతమై కఫహర కచ్ఛ్వాహర జంగమ విషహరాది ద్రవ్యములలో గణింపబడుచున్నది ఇవి ప్రతి చోట్లను బెరుగుచుండును వీని పుష్పములను దేవతార్చనకై యుపయోగించుదురు పత్రములుగూడ సూర్యప్రీతికరము లగుటచే సూర్యార్చనకై యుపయోగింపబడుచుండును వీని యొక్క పండిన పత్రములు కర్ణశూలయందు ధారాళముగా ప్రయోగింప బడుచున్నవి అర్కక్షీరము విషగుణము గల దగుటచే మిగుల తీక్ష్ణముగనుండును ఇది విరేచనకర్మలకై గుల్మోదరాది మహావ్యాధులందు ప్రయోగింపబడుచున్నది. మరియు నీ క్షీరము గర్భపాతనకరమగుటచే నట్టి కర్మకు గొందఱుపయోగించుదురని జెప్పుదురు ఇంతియేగాక యీ పై కర్మకు దీని మూలమును గూడ నుపయోగించుదు రని తెలియ గలదు మరియు నీక్షీరము కుష్ఠాది క్షుద్రవ్యాధు లందు ప్రయోగింపబడుచున్నది ప్రవాళాది ఖనిజద్రవ్య ముల భస్మీకరణముకై రసవైద్యులచే నుపయోగింప బడు చున్నది వేధ యను నామమునుబట్టి రసమున కర్కక్షీర ముతో వేధసంస్కారమును జేయువట్లుగా దెలియుగలదు. పుష్పములు శ్వాస కాసలయందు ప్రయోగింపబడుచున్నవి మూలముపైనుండు త్వక్కుగూడ విశేషముగా శ్వాస కాస జ్వరాకులందుపయోగింపబడుచున్నది మరియు నిది వృశ్చిక సర్పాది జంగమ విషములందు గూడ ధారాళముగా ప్రయో గింపబడుచున్నది మూలస్వరసమును పిచ్చికుక్క విషము నందు బ్రయోగించెదరు ఇట్టుల వైద్యమునందును వ్యవ హారమునందును అనేకవిధములుగా నీ క్షుపములకు ప్రయో

గము గాన నగును. వీనిని సమూలముగా గ్రహించి యుం దుండి క్షారము దీయబడి యయ్యది పైవ్యాధులందే ప్రయో గింపబడుచున్నది. మరియు వీని కాండములను గాల్చి బొగ్గు లుగాజేసి తుపాకి మందులో నుపయోగించుదురు. అయితే వీనిలో శ్వేతార్కము వైద్యమునందు మిగుల శ్రేష్ఠమై నదిగా జెప్పుదురు

(4) విశేషగుణములు

(క) శ్వేతార్కము

కటురసమును, తిక్తానురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. వాతమును శమింపజేయును. మేహోవృద్ధిని, విషమును, కుష్ఠమును, వ్రణమును, శోఫను, కండువును, విసర్పమును బోగొట్టును. ధ-ని., మలశోధనము జేయును మూత్ర కృచ్ఛ్రిమును, రక్తదోషమును బోగొట్టును. రా-ని, సరతీక్ష్ణ గుణములను గలిగియుండును. కఫమును శమింపజేయును. క్రిమిని, అర్శస్సును బోగొట్టును. రా-వ.

(ఖ) శ్వేతార్క పుష్పము

లఘుగుణమును గలిగియుండును. వెంటనే శుక్ర మును గలిగించును. జాఠరాగ్నిని వృద్ధిబొందించును. ఆమ మును పాకము జేయును. అరుచిని, ప్రసేకమును, అర్శస్సును, శ్వాసను, కాసమును బోగొట్టును భా-ప్ర, క్రిములను, శూలలను, ఉదరమును బోగొట్టును. ధ-ని.

(గ) రక్తార్కము

కటురసమును, సరగుణమును, ఉష్ణవీర్యమును గలిగి యుండును. జఠరాగ్నిని వృద్ధిబొందించును. వాతమును శమింపజేయును. శోఫను, వ్రణమును, కండువును, కుష్ఠమును, ప్లీహను, క్రిములను బోగొట్టును. ధ-ని.

(ఘ) రక్తార్క పుష్పము

మధురరసమును, తిక్తానురసమును గలిగియుండును. మలాదులను నిరోధించును కఫమును శమింపజేయును. కుష్ఠమును, క్రిములను, అర్శస్సును, రక్తపిత్తమును, గుల్మమును, శోఫను బోగొట్టును భా-ప్ర, ఆఖువిషమును బోగొట్టును శా-ని.

(చ) అర్కక్షీరము

తిక్తరసమును, లవణానురసమును, స్నిగ్ధలఘుగుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును. విరేచనకర్మకు శ్రేష్ఠమైనదిగ నుండును. కుష్ఠమును, గుల్మమును, ఉదరమును బోగొట్టును. భా-ప్ర., క్రిములనుబోగొట్టును రా-వ.

(ఛ) అర్కమూలము

ఉష్ణవీర్యమును గలిగియుండును. స్వేదమును బుట్టించును. వమనమును గలిగించును. శ్వాసను, ఫిరంగరోగమును బోగొట్టును. ని-అ.

(5) అర్కక్షీర శోధనము

శ్లో॥ అర్కాసే హుండయోర్దుగ్ధం తత్స్వయం శుద్ధముచ్యతే॥

యో-ర.

జిల్లేడుపాలు స్వయముగనే పరిశుద్ధముగ నుండును గాన వీనికి శోధనము లేదు

(6) అర్కక్షీరాతియోగ వికారములు

శ్లో॥ అర్కక్షీరాతి యోగేన రేచనం వమనం భవేత్।
మూత్రప్రవృత్తి రధికా జిహ్వాత పశ్చ సంభవేత్॥

అ-మం.

జిల్లేడుపాలను మాత్రాధికముగా సేవించినచో విశేషముగ వమనములును, విరేచనములును జనించును. అధికముగ మూత్రము ప్రవర్తించును నాలుకయందు తాపము బుట్టును

(7) అర్కక్షీర వికారశాన్తి

శ్లో॥ శీతవారి సితాయుక్తం పానం వజ్రీ విషాపహం। వస్త్ర
వాయుస్తథాకార్య శ్శీతచ్ఛాయాం చ సేవయేత్॥

అ-మం.

శీతలజలమునందు శక్కెర గలిపి పానము జేయవలెను వస్త్రముచే విసరవలెను చల్లని నీడయందుండవలెను ఇటుల జేసినచో నర్కక్షీరాతి యోగముచే గలిగిన వికారములు శమించును

(8) ప్రయోగములు

1. వమనవిరేచనముల కర్కప్రయోగము.

"క్షీరమర్కస్య విజ్ఞేయం వమనే సవిరేచనే॥"

అర్కక్షీరము వమనవిరేచనకర్మలకు శ్రేష్ఠమైనదిగ నుండును.

చ-సూ-అ 1.

2. అర్శోరోగమునం దర్క ప్రయోగము

"అర్కమూలం శమీపత్రం అర్శోభ్యో ధూపనం హితం॥"

జిల్లేడువేరు, జమ్మియాకులు వీనిని చూర్ణముజేసి ధూపమువేసిన అర్శస్సు శమించును
చ-చి-అ 9.

3. వ్రణములం దర్క ప్రయోగము

"వ్రణప్రచ్ఛాదనే విద్వాన్ పత్రాణ్యర్కస్యచా దిశేత్॥"

జిల్లేడాకులు వ్రణములందు కప్పుటకు హితములుగా నుండును.
చ-చి-అ 13.

4. ఊరుస్తంభమునం దర్క ప్రయోగము.

"శాకైర లవణై రద్భ్యాజ్జలతైలోపసాధితైః। సునిష ణ్ణకనింబార్క పల్లవైః॥"

జిల్లేడు చిగుళ్లను లవణవర్జితములుగా జలతైలములతో శాకముగా జేసి సేవించిన ఊరుస్తంభము శమించును
చ-చి-అ 27.

"కుర్యాదు త్సాదనం భృశం।
మూలై రర్కస్యవాభిషక్॥"

జిల్లేడువేళ్ల చూర్ణముతో పలుమార్లు నలుగుపెట్టిన ఊరుస్తంభము శమించును.
చ-చి-అ 27.

5. క్రిమికుష్ఠమునందు అర్క ప్రయోగము.

"క్వాథం వార్కా లర్క సప్తచ్ఛదానాం జాతి సత్వః పిబేత్॥"

జిల్లేడువేళ్ల కషాయమును సేవించిన క్రిమికుష్ఠము శమించును.
సు-చి-అ 9.

6. శ్వాసయందు అర్కప్రయోగము

''పిబే త్సంచూర్ణ్యధానాశ్చాప్యథభక్షయేత్।
అర్కాంకురై ర్భావితానాం యవానాం సాధ్వనేకశః॥''

జిల్లేడు మొలకల రసమునందు యవల అటుకులను పలుమార్లు భావనజేసి చూర్ణించి తేనెతో సేవించిన శ్వాస శమించును

సు-ఉ-అ 52

7. అలర్క విషమునందు అర్క ప్రయోగము

''పలలం తిలతైలంచ రూపికాయాః పయోగుడః।
నిహంతి విషమాలర్కం మేఘబృంద మివానిలః॥
అర్కక్షీరయుతం హ్యస్య దద్యాచ్చాపి విశోధనం॥''

జిల్లేడుపాలు, మాంసము, తిలతైలము, బెల్లము వీని నేకముగా కలిపి యిచ్చుచు, జిల్లేడుపాలను శోధనార్థమై యిచ్చిన పిచ్చికుక్క విషము శమించును. సు-క-అ 7.

8 క్రిమిదంతమునం దర్క ప్రయోగము

''సప్తచ్ఛ దార్కక్షీరాభ్యాం పూరణం క్రిమిశూల జిత్॥''

ఏడాకులపొన్న, జల్లేడు వీని క్షీరముతో పూరణముజేసిన క్రిమి దంతమునందు గలుగు శూల శమించును వా-ఉ-అ 22

9 ప్లీహవృద్ధియందు అర్క ప్రయోగము.

''అర్కపత్రంసలవణం అంతర్ధూమం విదాహయేత్।
మస్తునావా పిబేత్ క్షారం ప్లీహరోగం వ్యపోహతి॥''

జిల్లేడాకులను, సైంధవలవణమును అంతర్ధూమ విపాచితముజేసి

గ్రహించినట్టి క్షారమును పెరుగుమీది తేటతో సేవించిన ప్లీహావృద్ధి శమించును. బృందం.

10. మేఢ్రపాకమునందు అర్క ప్రయోగము

"జపాజాత్యశ్వ మారార్క శమ్యా కానాం దలైః
పృథక్। కృతంప్రక్షాలనేక్వాథం మేఢ్రపాకే ప్రయో
జయేత్॥"

జిల్లేడాకుల కషాయముతో క్షాళనము జేసిన మేఢ్రపాకము (ఉపదంశము) శమించును. బృంద.

11. కచ్ఛ్వాపామాదులందు అర్క ప్రయోగము

"అర్కపత్ర రసేపక్వం రజనీ కల్కసంయుతం।
కటుతైలం నిహన్త్యేతత్ కచ్ఛ్వాపామావిచర్చికాః"

జిల్లేడాకుల రసము, పసుపు కల్కము, ఆవనూనె వీనిని తైలకము జేసి అభ్యంజనము జేసిన కచ్ఛు, పామ, విచర్చిక యివి శమించును. బృంద.

1. వృద్ధియందు అర్క ప్రయోగము

"నిష్పిష్ట మారనాలేన రూపికా మూలవల్కలం
లేపోవృద్ధ్యామయంహన్తి బద్ధమూల మపిదృఢం॥"

జిల్లేడువేరు పట్టను ఆరనాళముతో నూరి లేపనముజేసిన వృద్ధిరోగము శమించును. చ-ద.

13. శ్లీపదమునందు అర్క ప్రయోగము

"నిష్పిష్టమారనాలేన రూపికామూలవల్కలం।
ప్రలేపాత్ శ్లీపదంహంతి బద్ధమూలమపి దృఢం॥"

జిల్లేడువేళ్ల పట్టను ఆరనాళముతో నూరి లేపనముచేసిన శ్లీపదము శమించును. చ-ద.

14 వృశ్చిక విషమునందు అర్కప్రయోగము

"అర్కక్షీరం దృఢంపుంసాం ప్రచ్ఛన్నాగతశోణితం।
న్యస్తందంశే క్షణాదేవ వృశ్చికస్య విషంహరేత్॥"

తేలుకుట్టినచోట కొద్దిగా రక్తము వచ్చునట్లు గీరి అందు జిల్లేడు పాలసంచినచో వెంటనే వృశ్చికవిషము శమించును గ-ని.

15 కామిలయం దర్కప్రయోగము.

"అథ వార్కజటాపిష్టా। స్వచ్ఛేన తండులజలేనను
సంప్రయత్నాత్। స్యాత్కామలామయహారీ కృత
నావనానాం ఆఘ్రాంతమాత్రమపి జాలినికా ఫ
లంవా॥"

జిల్లేడువేరును బియ్యపు కడుగుతో నూరి స్వరసమును గ్రహించి నస్యముజేసిన కామిల శమించును గ-ని

16. కర్ణరోగమునం దర్కప్రయోగము.

"తైలందుగ్ధం సంస్కృతం శ్రవణేక్షిపేత్।
సపూయపూతీన్ జంత్వాదీన్ జయేద్వార్కమథా
పివా॥"

తైలమునుగాని, క్షీరమునుగాని జిల్లేడురసముతో పాకముజేసి కర్ణపూరణముజేసిన పూతిపూయము, క్రిములు మొదలగునవి శమించును తై-మ.

17. కర్ణశూలయందు అర్కప్రయోగము

పండిన జిల్లేడాకుల స్వరసమును, సంధీరసమును గలిపి కొద్దిగ వెచ్చజేసి కర్ణపూరణము జేసిన వెంటనే కర్ణశూల శమించును.

(అనుభూతము)

(9) యోగములు

1 అర్కక్షీరాది బిందుఘృతము

శ్లో॥ అర్కక్షీరపలేద్వేచ స్నుహీ క్షీరపలానిషట్।
పథ్యా కంపిల్లకం శ్యామా శంపాకం గిరికర్ణికా॥
నీలినీ త్రివృతాదన్తీ శంఖిని చిత్రకం తథా।
ఏతేషాం పలికై ర్భాగైః ఘృతప్రస్థం విపాచయేత్॥
అథాస్య మలినే కోష్ఠే బిందుమాత్రం ప్రదాపయేత్।
యావతోఽస్య పిబే ద్బిందూ౯ తావద్వారా౯ విరి
చ్యతే॥ కుష్ఠగుల్మ ముదావర్తం శ్వయథుం సభగందరం।
శమయ త్యుదరాణ్యష్టౌ వృక్షమింద్రాశని ర్యథా॥
ఏతద్బిందు ఘృతంనామ యేనాభ్యక్తో విరిచ్యతే।
జలం చతుర్గుణందేయం పాకార్థం బిందుసర్పిషః॥

భై-ర.

జిల్లేడుపాలు రెండుపలములు, జెముడుపాలు ఆఱుపలములు, కరక్కాయలు ఒకపలము, కంపిల్లకము ఒకపలము, తెగడ వేరు ఒకపలము, రేలగుజ్జు ఒకపలము, తెల్లవిష్ణుక్రాంత ఒకపలము, నీలివేళ్లు ఒకపలము, తెల్ల తెగడవేరు ఒకపలము, నాగదన్తీమూలము ఒకపలము, శంఖినీ మూలము ఒకపలము, చిత్రమూలము ఒకపలము ఇటుల గ్రహించి, యిందలి కరక్కాయలు మున్నగు ద్రవ్యములను మెత్తగా చూర్ణించి,

దీనిని జిల్లేడుపాలతోను, జెముడుపాలతోను తడిపి మెత్తగా నూరి కల్కమును సిద్ధముజేయవలెను. పిమ్మట నొకపాత్రలో నీకల్కమును, ఒక ప్రస్థము ఘృతమును, నాలుగుప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది బిందుఘృతమనబడును. దీనిని ఒక బిందు ప్రమాణమున యుక్తిగా సేవించవలెను. ఇందువలన విరేచనములగును. ఎన్నిబిందువుల ఘృతమును సేవించిన అన్ని విరేచనములగును. మరియు, కుష్ఠము, గుల్మము, ఉదావర్తము, శోఫ, భగందరము, ఉదరము ఇయ్యవి శమించును.

2. అర్కాది తైలము

శ్లో॥ అర్కక్షీర మజాక్షీరం నిర్గుండీ తింత్రిణీరసం।
తిలతైల సమాయుక్తం వాతా శీతినాశనం॥ బ-రా.

జిల్లేడుపాలు, మేకపాలు, వావిలాకు స్వరసము, చింతాకు రసము, తిలతైలము వీనిని సమాంశములుగ గ్రహించి, మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది యర్కాదితైలమనబడును. దీనిని అభ్యంగముజేసిన సమస్త వాతవ్యాధులను శమించును.

3. అర్కాది గణక్వాథము

అర్కాదిగణమున * జెప్పబడిన ద్రవ్యములను సమాంశములుగ గ్రహించి, మెత్తగా నలియగొట్టి కషాయవిధిననుసరించి కషాయమును పాకముజేయవలెను. దీనిని ఒకపలము మోతాదు చొప్పున సేవించిన కఫము, మేదస్సు, విషము, కృమి, కుష్ఠము ఇయ్యవి శమించును. వ్రణశోధనమగును.

---

* అర్కాదిగణము — ఔషధవిజ్ఞానమునందలి 5-వ అధ్యాయమున వాగ్భటోక్త గణములను జూడనగును.

4 అర్కాదివటి

జిల్లేడుపువ్వులు, మిరియాలు, వెల్లుల్లిపాయలు వీనిని సమాంశములుగ గ్రహించి ఖల్వమునందుంచి మెత్తగా నూరి అయిదు యవల పరిమితిని మాత్రలు జేయవలెను దీనిని ఒక్కొక్కమాత్ర చొప్పున సేవించిన కఫానుబంధముగల విషమజ్వరము శమించును

(వారు సూరికలు)

(10) Actions and uses —The powdered root bark and inspissated juice are used extensively for their diaphoretic, emetic, alterative and purgative properties which have been known to the Indian Practitioners for many centuries and regarded in some parts as 'vegetable mercury'

Doses Alterative 3 to 10 gr emetic 30 to 60 gr The author has lately found that a fluid extract of the leaves given in the doses of 1 to 5 drops in intermittent fevers during intermission, generally cuts of the paroxysms more effectually than quinine Poisonous in large doses The fresh flowers are also used medicinally In the dried bark of the root, we have an adequate substitute for ipecacuanah, and when combined with opium, a good representative of the officinal Dover's Powder is prepared In dysentery in doses of 5 to 10 gr, it may be safely substituted for ipecac, though double the quantity is generally required

- *Indigenous Drugs of India By K Dey*

Modern physiological research has shown that the juice applied to the skin acts as an irritant, the practice of applying it with salt to bruises and sprains to remove pain is therefore rational, also the application of the fresh bark in chronic rheumatism, given internally in small doses, the drug stimulates the capillaries and acts powerfully upon the skin It is therefore likely to be useful in elephantiasis and leprosy

—*Pharmocographia Indica II, p 434*

స్వానుభవము

[జిల్లేడుపాలను వాతనొప్పులకు నొప్పిగల స్థలమున బూసి పైని పసపు చూర్ణము జల్లుదురు గట్టిగా బిగబట్టుట వల్ల నొప్పులు తగ్గును మరియు, జిల్లేడాకులను కట్టగా గట్టి, కట్టుకు క్రిందుభాగమున ఆకులను కోసి, కుంచెగా జేసి దీనిని కాగుచున్న నూనెలో ముంచి, నూనెను వాడనిచ్చి పిమ్మట నా కుంచెతో వెచ్చ వెచ్చగా నొప్పిగల భాగమున కాచినచో నొప్పులు తగ్గును ఇందువల్ల గ్రంథులుగూడ శమించును జిల్లేడుపాలను ఖల్వములో నూరి చిన్న చిన్న మాత్రలుగా జేసి ఒక్కొక్క మాత్రను తమలపాకు మధ్య నుంచి ప్రతి యర్ధగంటకు పామువిషములో నియ్యవలెను. ఇటుల వాంతివచ్చువరకు ఇచ్చుచుండవలెను లేక, జిల్లేడుపాలను పై మోతాదు చొప్పున నీళ్లలో గలిపి త్రాగించవలెను మరియు, రెండు మూడు జిల్లేడాకులను నమిలించవలెను జిల్లేడువేరును నీళ్లతో అరుగదీసి, ఆ గంధమును పాము కాటుపై పూయవలెను

నేను అర్కపిప్పలిని (పిప్పళ్లను జిల్లేడుపాలలో భావన జేసి అనగా 6 దినములు చక్కగా మర్దించి యెండబెట్ట బడినది) తీవ్రమగు ఆస్థ్మలో ½ మొదలు 2 గ్రైనుల మోతాదు వరకు నుపయోగించియున్నాను మరియు అట్టిదివటిని కఫజ విషమజ్వరములో ధారాళముగా నుపయోగించి యున్నాను. ఆ-ల]

స్నుహీ - జెముడుచెట్టు (క)

N O Euphorbiaceæ

మలయాళం - కళ్ళి, కర్ణాటకం - కళ్ళి, ద్రావిడం - కళ్ళి, లాటిన్ - Euphorbia nivulia

శ్లో॥ సేహుండః సింహతుండస్స్యాత్ వజ్రీవజ్రద్రుమోఽపిచ। సుధా సమంతదుగ్ధాచ స్నుక్స్త్రియాంస్యాత్స్నుహీ గుడా॥

సేహుండము, సింహతుండము, వజ్రి, వజ్రద్రుమము, సుధ, సమంతదుగ్ధ, స్నుక్కు, స్నుహి, గుడ యనునవి స్నుహీనామములు.

స్నుహీ గుణములు

శ్లో॥ సేహుండో రేచన స్తీక్ష్ణో దీపనః కటుకోగురుః।
శూలమష్ఠీలికాధ్మాన కఫగుల్మోదరానిలాన్।
ఉన్మాద మేహకుష్ఠార్శః శోధమేదోఽశ్మపాండుతాః।
వ్రణశోధ జ్వరప్లీహ విషదూషీ విషంహరేత్॥

జెముడుచెట్టు కటురసమును, తీక్ష్ణగురుగుణములను గలిగియుండును మలరేచనము జేయును అగ్నిని వృద్ధిపొందించును కఫవాతములను శమింపజేయును. శూల, అష్ఠీలిక, ఆధ్మానము, గుల్మము, ఉదరము, ఉన్మాదము, ప్రమేహము, కుష్ఠము, అర్శస్సు, శోఫ, మేదోవృద్ధి, అశ్మరి, పాండు, వ్రణశోఫ, జ్వరము, ప్లీహావృద్ధి, విషము, దూషీవిషము అను నీ వ్యాధులను బోగొట్టును.

సాతలా - సంబరేణు ? (స్నుహీభేదము) (ఖ)

శ్లో॥ సాతలా సప్తలా సారవిమలా విదలాచసా।
తధా నిగదితా భూరిఫేనా చర్మకషేత్యపి॥

సాతల, సప్తల, సారవిమల, విదల, భూరిఫేన, చర్మకష యనున వి సాతలా నామములు.

సాతలా గుణములు

శ్లో॥ సాతలా కటుకాపాకే వాతలా శీతలాలఘుః।
తిక్తా శోధకఫా నాహ పిత్తోదావర్తరక్తజిత్॥

సంబరేణు వను స్నుహీభేదము తిక్తరసమును, లఘుగుణమును, శీతవీర్యమును, కటువిపాకమును గలిగియుండును, వాతమును వృద్ధి బొందించును కఫ పిత్తములను శమింపజేయును శోఫ, ఆనాహము, ఉదావర్తము, రక్తదోషము అను నీ వ్యాధులను బోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు.

(సుహీ) – సింహాతుండము, స్నుహి, వజ్రి, సమంత దుగ్ధ (మహావృక్షము, వజ్రకంటకము, కాండశాఖ, కాండ రోహకము, బహుశాఖ) (సాతలా) – భూరిఫేన, సారవిమల, విదల. (స్వర్ణపుష్పి. పత్రఘన.)

(ఖ) గుణబోధకములు

(స్నుహీ) – వజ్రద్రుమము గుడ. (నేత్రారి). (సాతలా) – సాతల. చర్మకష.

(2) శబ్దార్థములు

సింహాతుండము – సింహాముఖమునందలి దంతముల వంటి ముండ్లతోగూడియుండునది. స్నుహి – పాలను స్రవిం

చునది. వజ్రి - వజ్రకంటకము - వజ్రమువంటి (బలమైన) ముండ్లనుగలది. సమంతదుగ్ధ - అంతటను పాలతో నిండి యుండునది. మహావృక్షము - గుణములచే నెత్తుగాబెరుగు వృక్షజాతులలో గణింపబడునది కాండశాఖ - బహుశాఖ-కాండములవంటి యనేక కొమ్మలతోగూడియుండునది కాండరోహకము - కాండమును బాతినచో తిరిగి యనేక శాఖలతోగూడి వృద్ధిబొందునది. భూరిఫేన - హెచ్చుగ నురుగునుగలిగి యుండునది సారవిమల - సారముచే మలినమును తొలగించునది విదల - పత్రహీన - అనేక పత్రములతోగూడియుండునది స్వర్ణపుష్పి - పసపుపచ్చని పుష్పములను గలది వజ్రద్రుమము - వజ్రమువలె రోగము లను బొగొట్టునది గుడ - మహారోగములనుండి సౌఖ్య మును గలిగించునది నేత్రారి - నేత్రములకు చెరుపు చేయునది సాతల - వ్యాధులనుండి సుఖమును గలిగించు నది. చర్మకష - చర్మమును హింసించునది.

(3) భేదములు

ఇది కాండస్నుహి (కాడజెముడు), పత్రస్నుహి (ఆకుజెముడు), ధారాస్నుహి (మూడు లేక నాలుగు అంచులు గల జెముడు), నాగస్నుహి (నాగజెముడు లేక బొమ్మజెముడు), సాతల యను మొదలగు భేదములతోగూడి (యిందు గొన్ని పాలతో గూడినవై) ఉపవిషాంతర్గతమై తీక్ష్ణరేచనకరద్రవ్యములలోను, ప్లీహోదర గుల్మాది మహా వ్యాధులను బోగొట్టు ద్రవ్యములలోను శ్రేష్ఠమైనదిగా

గణింపబడుచున్నది ఈ జాతులెల్ల ప్రతిచోటను బెరుగు స్వభావము గలిగియుండును. వీని యంగములను కత్తితో నరకి భూమిలో బాతినచో తిరిగి మొలకలెత్తు స్వభావమును గలిగియుండును వీటిని వ్యవసాయదారులు తమ చేలకు లేక, తోటలకు చుట్టును కంచెలగా నాటుదురు అంను నాగజెముడు పెద్ద పెద్ది తుప్పలవలె నెత్తుగా బెరిగి అందు సర్పములు మొదలగు విషజాతిక్రిములకు నిలయముగా నేర్పడును ఇది పుంతల కిరుపార్శ్వములందు బెరుగుచుండును దీని పుష్పములు పసపు పచ్చగా నుండును కాయలు కోలగను గుండ్రముగను నుండి పండినప్పుడు ఎరుపువర్ణము గలిగియుండును లోన రసముగూడ నెఱ్ఱగా నుండును ఈ రసమును ప్లీహా యకృద్వ్యాధులలో నుపయోగించుటయు గొంత ప్రచారములో నున్నది దీని డిప్పలు (దళములు) అరచేతివలె విశాలముగ నుండి విశేషముగ దీర్ఘముగను తీక్ష్ణముగను నుండు ముండ్లచే వ్యాప్తమైయుండును ఇవి మిక్కిలి పెళుసుదనము గలిగియుండుటచే పెద్ద గాలి తాకుడుచేగాని మరి యే యితర కఠినమైన తాకుడుచేగాని విరిగి క్రింద పడిపోవును ఇటుల, నివి దారులలో బడుటచే మార్గస్థులకు అందు విశేషముగా రాత్రి సంచరించువారికి, వ్యవసాయదారులకును తమ తీక్ష్ణ కంటకములచే నొకింత బాధ తరుచు కలిగించుచునే యుండును ఈ బొమ్మజెముడు ముండ్లు శరీరమునం దేభాగమున గ్రుచ్చుకొని బయటకు రాక యటులనే విరిగి లోన బాధించుచుండునో యా ప్రదేశమునందు కొద్దిగా సున్నమును లేపనముజేసినచో గొన్ని

ఘంటల కవి శరీరముయొక్క పై భాగమునకు వచ్చును. అటుల వచ్చినవానిని జాగ్రత్తగా పట్టి వెడలించుకొందురు. ఇట్టి వైద్యము ప్రతి కర్షకునకును దెలిసిన విషయమే గాన వారంతగా వీటివల్ల గలుగు బాధను లెక్కజేయరు. మరియు, బొమ్మజెముడు డిప్పలు సర్పఫణములవలె ముందుకు వంగినచో దానినిబట్టి కర్షకులు వర్షములు గురియునను సూచనగా దెలిసికొని తమ పనిముట్లను సిద్ధము జేసుకొనుచుందురు కాడజెముడు అనునది యడుగు ప్రమాణుతో గూడి యెత్తుగా చిన్న చిన్న సన్నని కాండరూపమున నుండు పత్రములతోను శాఖలతోను వృక్షరూపముననే బెరుగునదిగా నుండును ఈ వృక్షమునం దే భాగమున కత్తితో నాటుబెట్టినను ధారారూపమున దెల్లని పాలు స్రవించుచుండును. ఈ పాలనే యౌషధయోగములందు గ్రహించి చేర్చుచుందురు. ఈ పాలు విషతుల్యమగుటచే నుపవిషములలో నివి యొకటిగా గణింపబడుచున్నవి దీని కత్యంత తీక్ష్ణాదిగుణము లుండుటచే తీక్ష్ణరేచనకరముగా గ్రహింపబడుచున్నది దీని పాలు గుల్మోదర కుష్ఠాది కరినవ్యాధులలో రేచనముగా చరకాదులచే ప్రయోగింపబడినది స్నుహీక్షీరమనగా నీ కాండ స్నుహీవృక్షమునుండి గ్రహింపబడిన క్షీరమనియే వైద్యుల యభిమతము. ఈ వృక్షములు బెంచిన విశేషముగా బెరుగును గాని నాగజెముడు వలె తమంతట నవి బెరుగునవి గాక అచ్చటచ్చట బెరుగునవిగా నుండును. మిగిలిన ధారాస్నుహీజాతులుగూడ పై దానివలె నచ్చటచ్చట బెరుగునవిగా నుండును. ఇవి

మూడు లేక నాలుగు పలకలను (అంచులను) గలిగిన దీర్ఘములైన కాండరూపమున బెరుగుచుండును ఈ కాండములు గూడ బొమ్మజెముడు డిప్పలవలె మిక్కిలి పెళుసుగా నుండుటచే పెద్ద గాలి తాకుడువల్ల విరిగి పడిపోవుచుండును వీని యంచులం దచ్చటచ్చట చిన్న చిన్న తీక్ష్ణములైన ముండ్లుండును కాండస్నుహికివలె వీనిలో పాలుండవు కత్తిచే నాటుబెట్టిన అందుండి సొనరూపమున స్రవించు ద్రవముండును వీనికి వైద్యమునందంతగా ప్రయోగమున్నట్లు గానరాదు పత్రస్నుహి యనునది కొంచెము ఎత్తుగా బెరుగు వృక్షమువలె నుండును దీని యాకులు కోలగను కొంచెము విశాలముగను అగ్రభాగమున గుండ్రముగను నుండును ఈ యాకులను తుంపినచో కాండస్నుహినుండివలె తెల్లని పాలు స్రవించును. అయితే ఈ పాలు స్నుహీక్షీరముగా గ్రహింపబడుటలేదు. కేవలము పత్రములు మాత్రమే వీని నుండి గ్రహింపబడి యౌషధములందు జేర్చబడుచున్నవి. ఈ యాకులను వెచ్చజేసి యందుండి రసమును గ్రహించి తగుమాత్రమున కేవలము లేక, ఏరండతైలములో గలిపి గాని పిల్లలకు వచ్చు శ్వాసకాసలం దుపయోగించిన నూర్ధ్వముగ వమనరూపముునను క్రిందుగ విరేచనరూపముునను దోషములు వెడలి వెంటనే సౌఖ్యమేర్పడును ఈ వైద్యము గూడ గ్రామస్థులకు దెలిసిన విషయమే. ఈ వృక్షముల యొక్క శాఖలకు చిన్న చిన్న తీక్ష్ణములైన ముండ్లుండును కాండస్నుహియొక్క మూలముగూడ గ్రహింపబడి యందుండి క్షారమును దీసి యోగములందు జేర్చబడుచున్నది.

ఈ స్నుహీజాతులు అందు విశేషముగా కాండస్నుహీ పారదసంస్కారముకై రసశాస్త్రమునందుగూడ గ్రహింప బడినవి ఇటులనే వీని ప్రయోగములు విశేషముగా గాన బడుచున్నవి, అయితే సాతల యను స్నుహీభేదము ఎటు లుండునో పై పదములనుండి స్పష్టపడుటలేదు దీని స్వరూ పమును బోధించు నితర విషయములుగూడ నెచ్చటను గానబడకున్నవి దీనికి తెనుగు పదము "నంబరేణు" అను నదిగూడ యంత సమంజసముగా నున్నట్లును దోపకున్నది విమర్శపై దీనిని గురించిన విశేషములు దెలిసికొనవలసి యున్నవి.

(4) విశేషగుణములు

(క) స్నుహి—

తిక్తరసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. దుష్టవ్రణమును బోగొట్టును ధ-ని.

(ఖ) స్నుహీక్షీరము—

కటురసమును, స్నిగ్ధ లఘుగుణములను, ఉష్ణవీర్య మును గలిగియుండును. గుల్మము, కుష్ఠము, ఉదరము, ఇతర దీర్ఘరోగములు వీనియందు రేచనార్థము హితమైనది. భా-ప్ర, గురుగుణమును గలిగియుండును కఫవాతములను శమింపజేయును. విషమును, ఆధ్మానమును, గుల్మమును, ఉదరమును బోగొట్టును ధ-ని.

(గ) స్నుహీపత్రము—

తీక్ష్ణగుణమును గలిగియుండును. జాఠరాగ్నిని వృద్ధి బొందించును మలరేచనము జేయును. ఆధ్మానమును, అష్ఠీలికను, గుల్మమును, శూలను, శోఫను, ఉదరమును బోగొట్టును. భా-ప్ర

(ఘ) ధారాస్నుహీ—

కాండస్నుహీ గుణములను గలిగియుండును విశేషముగా రససంస్కారమునకు బనికివచ్చును. రా-ని

(చ) పాతలా—

విసర్పమును, కుష్ఠమును, విస్ఫోటమును, వ్రణశోఫను బోగొట్టును. ధ-ని, మలరేచనము జేయును. రా-ని, సరగుణమును గలిగియుండును ముఖపాకమును, ఉదరమును బోగొట్టును శో-ని, తీక్ష్ణగుణమును గలిగియుండును. అర్శస్సును, గుల్మమును, హృద్రోగమును, క్రిములను, ఆమదోషమును, శ్విత్రమును బోగొట్టును. ని-ర.

(5) స్నుహీక్షీర శోధనము

"అర్క సేహుండయోర్దుగ్ధం తత్స్వయం శుద్ధముచ్యతే॥" యో-ర.

జెముడుపాలు సహజముగా పరిశుద్ధములైనవి యగుటచే వీనిని శోధింప నవసరములేదు

(6) స్నుహీ క్షీరాతియోగముచే గలుగు వికారములు

"స్నుహీ క్షీరాతి యోగేన కుక్షౌ తాపో భవే
ద్భృశం। విరేక వమనే స్యాతాం తత్రదీప్తా శ్శ్మవ
త్క్రియా॥" అ-మం.

జెముడుపాలను మాత్రాధికముగ సేవించినచో కుక్షియందు అధికమైన తాపమును, విశేషముగ విరేచనములు, వాంతులును గలుగును ఇందు వెంటనే చికిత్సింపవలెను.

(7) స్నుహీ క్షీర వికారశాన్తి

"ద్రాక్షారసం తు పానీయం స్నుహీ క్షీర విషే
భృశం। శీతవారి తథాగవ్యం క్షీరం శర్కరయా
యుతం॥" అ-మం.

జెముడుపాలయొక్క అతియోగముచే గలిగిన వికారములందు ద్రాక్షపండ్లరసమును, శీతలజలమును, ఆవుపాలను చక్కెరజేర్చి విశేషముగా పానముజేసిన నవ్యాధి శమించును.

(8) ప్రయోగములు

1 గుల్మమునందు స్నుహీ ప్రయోగము.

"సుధాక్షీర ద్రవే చూర్ణం త్రివృతాయాః సుభా
వితం। కార్షికం మధు సర్పిర్భ్యాం లీఢ్వా సాధు
విరిచ్యతే॥"

జెముడుపాలలో తెగడచూర్ణమును భావనజేసి అందొక తులము ప్రమాణము మధుఘృతములతో గలిపి సేవించిన గుల్మరోగికి బాగుగా విరేచనములగును. చ-చి-అ 5.

2. ఉదరరోగమునందు స్నుహీ ప్రయోగము

"స్నుక్పల్లవైః। శాకం గాఢ పురీషాయ ప్రాగ్భక్తం
దాపయేద్భిషక్॥"

ఉదరరోగికి పురీషము కఠినముగా వెళ్లుచున్నప్పుడు జెముడు చిగుళ్లను శాకముగాజేసి భోజనములో తొలుత దినిపించినచో హితమగును చ-చి-అ 18.

3. కర్ణశూలయందు స్నుహీ ప్రయోగము

"వజ్రీకాండాత్త్వ చాహీనా దగ్ని తాపనపీడనాత్।
యజ్జలం తద్ధృతే కర్ణే శూలంశా మ్యతిదేహినాం॥"

జెముడుకర్రపై తోలును వెలిబరచి, యగ్నితప్తముజేసి పీడించగా వచ్చిన రసమును కర్ణపూరణముజేసిన కర్ణశూల శమించును. గ-ని.

4 మూఢగర్భమునందు స్నుహీ ప్రయోగము

"న్యస్తేన మూర్ధని సుధాపయ సాల్పకేన స్త్రీణా
ముపైతి సహసైవహి గర్భశల్యం॥"

జెముడుపాలను కొద్దిగా గర్భిణి శిరస్సున నుంచినచో వెంటనే మూఢగర్భము బయటకు వచ్చును గ-ని

5. కృమిదన్తమునందు స్నుహీ ప్రయోగము.

"సీలీధాత్రీ స్నుహీ। ఆసామన్యత మానూ్మలం ధార
ణాత్ కృమిదన్తజిత్॥"

జెముడువేరును దన్తములతో నమిలిన కృమిదన్తము శమించును గ-ని.

6. అర్శోరోగమునందు స్నుహీ ప్రయోగము

"స్విన్నం నిష్పీడితం స్నుహ్యాః పత్రం పాయౌ నిధా

పయేత్। దుర్నామా కృమి కండూతి శోఫరుక్
శాంతి కృత్పరం॥''

జెముడాకులను వెచ్చజేసి నలిపి గుదభాగమున నుంచినచో అర్శస్సు, కృమికలన గలిగిన దురద, శోఫ, శూల ఇవి శమించును.

వై-మ

7. దూష్యోదరమునందు సాతలా ప్రయోగము.

''దూష్యోదరిణాం తు ప్రత్యాఖ్యాయ సప్తలా శంఖినీ
స్వరస సిద్ధేన సర్పిషా విరేచయేత్॥''

సప్తల, శంఖిని వీని స్వరసముతో ఘృతమును గలిపి పాకముజేసి దీనితో విరేచనము జేయించిన దూష్యోదరికు నందు హితమగును

సు- చి-అ 14

8. వాతరోగమునందు సాతలా ప్రయోగము

''ఘృతం తిల్వకసిద్ధం వాసాతలాసిద్ధ మేవవా। పయ
సైరండతైలం వా పిబేద్దోష హరం శివం॥''

సప్తలారసముతో ఘృతపాకముజేసి పానముజేసిన వాతరోగమునందు దోష శోధనమగును

చ-చి-అ 28.

(9) యోగములు

1 సుధాకాండాది గుటిక

శ్లో॥ చతుః పలం సుధాకాండాత్ త్రిపలం లవణత్రయాత్।
వార్తాక కుడవంచార్కా- దష్టౌ ద్వే చిత్రకాత్పలే॥
దగ్ధ్వా రసేన వార్తాకా ద్గుటికా భోజనోత్తరా।
భుక్త మన్నం పచంత్యాశు కాస శ్వాసార్శసాంహితాః॥
విషూచికా ప్రతిశ్యాయ హృద్రోగ శమనాశ్చతా.॥

వా-గ్రహణి.

జెముడుకాడలం నాలుగుపలములు, బిడాలవణము ఒకపలము, సైంధవలవణము ఒకపలము, సౌవర్చలవణము ఒకపలము, పెద్దములక కాయలు నాలుగుపలములు, జిల్లేడువేళ్లు ఎనిమిదిపలములు, చిత్రమూలము రెండుపలములు ఇటుల గ్రహించి అంతర్ధూమపాకము జేయవలెను. అటుల దగ్ధమైన యీ ద్రవ్యముల భస్మను గ్రహించి పెద్దములక కాయల రసములో ఖల్వమున జక్కగా మర్దించి 5 యవల పరిమితిని గుటికలను జేయవలెను ఒక్కొక్క గుటికను భోజనమైన పిమ్మట సేవించుచుండిన భుజించిన ఆహారము వెంటనే జీర్ణమగును కాసము, శ్వాస, అర్శస్సు, విషూచిక, ప్రతిశ్యాయము, హృద్రోగము ఇయ్యవి శమించును.

2. స్నుహీ క్షీర ఘృతము.

శ్లో॥ క్షీర ద్రోణం సుధా క్షీర ప్రస్థార్ధేన యుతం దధి।
జాతం మథిత్వా తత్సర్పిః త్రివృత్సిద్ధం చ తద్గుణం॥

ఆవుపాలు పదునారు ప్రస్థములు, జెముడుపాలు అర్ధ ప్రస్థము ఇటుల రెండింటిని ఏకముగా కలిపి దధిభావమును బొందించవలెను. పిమ్మట నీ దధిని బాగుగా చిలికి అందుండి ఘృతమును సిద్ధపరచి, దీని యందు సామాన్యపరిభాషానుసారముగ తెగడవేరు కల్కమును, జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది స్నుహీక్షీరఘృతమనబడును. దీనిని ½ తులము మోతాదు చొప్పున సేవించిన ఉదరము, గుల్మము శమించును.

స్వానుభవము

[ఈ స్నుహిజాతులలో లతాస్నుహియను మరి యొక భేదము గలదు. దీని కొనను తుంచిన కొంచెము చిక్కని సానరూపముగు నీరు కారును దీనిని కీర్తిశేషు

లగు పండిత డి. గోపాలాచార్యులుగారు ఒకసారి తెప్పించి తోటలో పాతివేయించినారు ఇదియే సోమలతయని వాడుదురనియు, ఇందుండి ఆసవమును తయారుచేయ వచ్చుననియు, సోమపాన మిదియే అయియుండవచ్చుననియు వారు జెప్పియున్నారు దీని కణుపులలో చిన్న చిన్న ఆకులు గలవు కాని పౌర్ణమినాటికి 15 ఆకులు పుట్టి తిరిగి అమావాస్యనాటికి ఒక్కొక్కటిగా నూడిపోవుట నిజమైన సోమ లతకు లక్షణముగా వర్ణింపబడినది ఆ లక్షణము ఈ తీగ జెముడునందు స్పష్టముగా జూపట్టుటలేదు ముదురుకాడకు కొన్ని ఆకు లూడిపోవును. కాని పైని చెప్పినట్లు దినమునకు ఒక యాకు క్రమముగా వృద్ధియగుటయు, క్షీణించుటయు పరీక్షించలేదు. ప్రస్తుతము యజ్ఞములలో పూతిక యనుమూలిక ను ఉపయోగించుచున్నట్లు తెలియుచున్నది ఈతీగజెముడును సోమలత యనుటనుగూర్చి పరిశోధింపవలసియున్నది.

జిల్లేడుపాలవలెనే జెముడుపాలను వెన్నెముక పొడుగునా బూసి దానిపైని పసపు చల్లి ఆరబెట్టినయెడల గట్టిగా అంటుకొనును దీనిని వాతపు నొప్పులయందు హెచ్చుగా వాడుదురు. పసుపు చల్లకపోయినను ఆరిపోవును ఇంగిలీకమునకు జెముడుపాలతో చురుకు ఇచ్చుట గలదు అనగా జెముడుపాలను కొద్ది కొద్దిగా బోయుచు ఇంగిలీకము నొక శరావములో నుంచి దానిని పొయ్యిమీద బెట్టి జెముడు పాలతో సహా ఉడికించుట. ఈ యింగిలీకపు కట్టును తేనెతో అరగదీసి అనేకవ్యాధులలో సిద్ధవైద్యు లుపయోగించుచున్నారు దీనినిగూర్చి పరిశోధింపవలసియున్నది.

నేను ఆకుజెముడు స్వరసమును కఫశోధనముగా బాగా ఉపయోగించియున్నాను ఆ-ల.]

లాంగలీ - పొత్తిదుంప

N. O Lilliaceae.

హిందీ – కలియారీ, కలిహారీ, మలయాళం – మేన్‌తోన్ని, కర్ణాటకం – లాంగలి, ద్రావిడం – కలప్పైకిళంగు, లాటిన్ – Gloriosa superba Eng The Glory lily.

శ్లో॥ కలిహారీతు హాలినీ లాంగలీ శక్రపుష్ప్యపి।
విశల్యాగ్నిశిఖానంతా వహ్నివక్త్రా చ గర్భనుత్॥

కలిహారి, హాలిని, లాంగలి, శక్రపుష్పి, విశల్య, అగ్నిశిఖ, అనంత, వహ్నివక్త్రి, గర్భనుతు అనునవి లాంగలీనామములు.

లాంగలీ గుణములు

శ్లో॥ కలిహారీ సరాకుష్ఠ శోఫార్శో వ్రణ శూలజిత్।
సక్షారా శ్లేష్మ జిత్తిక్తా కటుకా తువరాపి చ॥
తీక్ష్ణోష్ణ కృమి హృల్లఘ్వీ పిత్తలా గర్భపాతినీ॥

పొత్తిదుంప తిక్తరసమును, కటుకషాయానురసములను, సరతీక్ష్ణ లఘుగుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును క్షారముతో గూడియుండును గర్భపాతనము జేయును పిత్తమును వృద్ధిబొందించును. శ్లేష్మమును శమింపజేయును కుష్ఠము, శోఫ, అర్శస్సు, వ్రణము, శూల, కృమి అను నీ వ్యాధులను బోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

లాంగలి, అగ్నిశిఖ, పుష్పసౌరభ

(ఖ) గుణబోధకములు

విశల్య గర్భనుతు, వ్రణహృతు

(2) శబ్దార్థములు

లాంగలి - నాగలియొక్క ఆకారమును బోలిన కందమును గలది అగ్నిశిఖ - అగ్నిజ్వాలలవంటి రేకులతో గూడిన పుష్పములను గలది పుష్పసౌరభ - పరిమళము గల పుష్పములను గలది (లేక) పుష్పములచే ప్రకాశించునది విశల్య - శరీరమునందు గ్రుచ్చుకొనిన శల్యములను వెలిబరచునది (లేక) శల్యరూపమున నుండు మూఢగర్భమును బయటకు వెలిబరచునది. గర్భనుతు - గర్భస్రావమును (లేక) గర్భపాతమును గలిగించునది. వ్రణహృతు - వ్రణమును బోగొట్టునది

(3) పరిచయబోధక లక్షణము

"లాంగలీతి లతా వన్యా రక్త పీతాయుతా శుభా।
ఆర్ద్రికాను దలాచ్చైవ విషకందినికా చసా॥"

లాంగలియొక్క ఆకులు అల్లపాకులతో సమానమైన యాకృతి గలిగియుండును ఇది తీగరూపమున వృద్ధిబొందును. ఎర్రని వర్ణమును

పసపు పచ్చని వర్ణమును గల పుష్పములను గలిగియుండును కందము విష గుణములను గలిగియుండును ఇట్టిది అడవులం దుత్పన్నమగుచుండును

శా-ద

N B —ఇది కందముతో గూడిన లతాజాతులం దుత్పత్తి గలిగి ఉపవిషాంతర్గతమై కుష్ఠ దుష్ట వ్రణహారములలో నొకటిగా జెప్పబడుచున్నది పై లక్షణమునుబట్టి దీని యాకులు అల్లపాకులవలె నుండునని తెలియుచున్నను కొంచెము విశాలముగా నుండునని గ్రహింపవలెను. ఇది గ్రామములకు బహిఃప్రదేశములందలి కంచెలలో నుత్పత్తియగుచుండును వర్షాకాలమునందు విరివిగా లభ్యమగును. దీని పుష్పములు మిక్కిలి అందముగా నుండును ఎరుపు పసపు వర్ణము గల రేకులను గలిగి మధ్యను సన్నని దీర్ఘములగు కేసరములతో నొప్పియుండును అయితే దీని కందము విషగుణములు గలదగుటచే నుపవిషములలో జేర్చబడినది కావున దీనిని యోగములందు చేర్చుకొనునప్పుడు ఇతర విషములకు వలెనే శోధనము జేసి యుపయోగించవలెను, దీనికి శోధనము వత్సనాభికివలెనే జేయదగినది వైద్యమునందు దీని ప్రయోగములనుబట్టి చూడగా దీనికి బాహ్యోపయోగమే గాని అభ్యంతరోపయోగమున్నట్లు గానరాదు. అందు కుష్ఠాది వ్యాధులలో లేపనము రూపముగా నుపయోగింపబడినది. రసశాస్త్రములో పాదరసమునకు మూర్ఛీకరణముకై యిది యుపయోగింపబడినది

(4) విశేషగుణములు

గర్భశల్యమును (మూఢగర్భమును) వెలిపరచును.

ధ-ని , వాత కఫములను శమింపజేయును రా-ని , దుష్ట వ్రణమును బోగొట్టును సు-సూ-అ 26

(5) లాంగలీ శోధనవిధానము

''లాంగలీ శుద్ధిమాయాతి దినం గోమూత్రసంస్థితా॥''

ఆ-ప్ర.

పొత్తిదుంప నొకదినము గోమూత్రమునం దూరబెట్టి మరునాడు ఎండలో నెండించిన నయ్యది పరిశుద్ధమగును

(6) లాంగల్యతియోగమున గలుగు వికారములు, వానికి శాన్తి

''కలిహారి విషే సర్వం వత్సనాభా వివస్మృతం॥''

అ-మం.

పొత్తిదుంపయొక్క మాత్రాధిక్యతచే గలుగు వికారములు వత్సనాభియందువలెనే జనించును వీనికి శాన్తిగూడ వత్సనాభివిషమునందు వలెనే జేయవలెను

(7) ప్రయోగములు

1. అపరాపాతనముకై లాంగలీ ప్రయోగము.

''లాంగలీ మూల కల్కేన వాఽస్యాః పాణిపాద తలమాలింపేత్॥''

పొత్తిదుంప కల్కమును ప్రసవించిన స్త్రీ పాణిపాదములకు లేపనము చేసిన అపరశీఘ్రముగా బయటకు వెడలును సు-శా-అ 10.

2. ఉన్మంధ మను కర్ణరోగమున లాంగలీ ప్రయోగము.

''సరలా లాంగలీభ్యాం చ హితమున్మంథనాశనం॥''

దేవదారు, పొత్తిదుంప వీని రసములను కర్ణపూరణముల జేసిన యున్మంథ మను కర్ణరోగము శమించును సు-చి-అ 25

3. ఇంద్రలుప్తమునందు లాంగలీ ప్రయోగము.

"ప్రలేపయేత్। తథా లాంగలికామూలై॥"

పొత్తిదుంప కల్కమును లేపనముజేసిన ఇంద్రలుప్తము (బట్టతల) శమించున వా-ఉ-అ 24

4. అపచియందు లాంగలీ ప్రయోగము

"తైలం లాంగలికీ కంద కల్కపాదే చతుర్గుణే।
నిర్గుండీస్వరసే పక్వం నస్యాద్యైః అపచీప్రణుత్॥"

పొత్తిదుంప కల్కము నాల్గవభాగము, వావిలిరసము నాల్గుభాగములు, తైలమొకభాగము వీని నేకముగాజేసి తైలపాకముజేసి నస్యాది రూపమున నుపయోగించిన అపచి శమించును వా-ఉ-అ 30.

5 శల్యమునందు లాంగలీ ప్రయోగము.

"శల్య నిర్గమనార్థం వ్రణముఖే లాంగలీ కందలేపః।
సగ్యోనిర్యాతి తు తాచ్ఛల్యం చిరకాలనష్టమపి॥"

పొత్తిదుంప కల్కమును శల్యము గ్రుచ్చుకొని వ్రణమైన భాగమున లేపనము జేసినచో నది చిరకాలగతమైనను శీఘ్రముగా శల్యము బయటకు వచ్చును రా-మా

6. కృమికర్ణమునందు లాంగలీ ప్రయోగము

"లాంగలీ మూలక రసం త్ర్యూషణే నావచూర్ణితే।
పూరయే కృమి కర్ణేతు జంతూనాం నాశనం పరం॥"

కృమికర్ణమునందు త్రికటుచూర్ణమును వేసి పొత్తిదుంపరసమును పూరణముచేసినచో కృములు బయటకువచ్చును. గ-ని.

(8) యోగములు

1 లాంగల్యాది గుటిక.

శ్లో॥ లాంగలీ త్రిఫలా లోహ పల పంచాశతీకృతం। మార్కవ
స్వరసే పిష్ట్వా గుటికానాం శతత్రయం॥ ఛాయావి
శుష్కం గుటికార్ధ మద్యాత్పూర్వం సమస్త మపితాం
క్రమేణ। భజేద్విరిక్తః క్రమశశ్చ మండం పేయాం
విలేపీం రసకౌదనం చ॥ సర్పిస్స్నిగ్ధం మాసమేకం
యతాత్మా మాసాదూర్ధ్వం సర్వథా స్వైరవృత్తిః।
వర్జ్యం యత్నాత్సర్వకాలం త్వజీర్ణం వర్షే నైవం
యోగమేవోపయుంజ్యాత్॥ భవతి విగతరోగో
యోఽప్యసాధ్యామయార్తః ప్రబలపురుషకార శోభ
తేయోఽపివృద్ధః। ఉపచిత పృథుగాత్ర శ్రోత్ర నేత్రా
దియుక్త స్తరుణ ఇవ సమానాం పంచజీవేచ్ఛతాని॥
వా-ఉ-రసాయన

శుద్ధిజేయబడిన పొత్తిదుంప పది పలములు, కరక్కాయలు పది పలములు, తానికాయలు పది పలములు, ఉసిరికకాయలు పది పలములు, లోహభస్మ పది పలములు ఇటుల గ్రహించి, మెత్తగ చూర్ణించి గుంటకలగరాకు రసముతో జక్కగా మర్దించి 360 మాత్రలను జేసి ఛాయాశుష్కము జేయవలెను తొలుత స్నేహస్వేదపూర్వకముగ విరేచనకర్మ జేసుకుని, పిమ్మట మండపేయాదిక్రమము ననుసరించి, యొక మాసము యథేష్టాహారమును ఘృతమిశ్రితముగ భుజించవలెను అటు పిమ్మట ఉదయమున అర్ధగుటికయు, సాయంకాలమున అర్ధగుటికయు

చెప్పిన ఒకసంవత్సరకాలము ఈ గుళికల నన్నింటిని సేవించవలెను. వీనిని సేవించునప్పుడు అజీర్ణముజేయు ఆహారమును వర్జింపవలెను. ఇందువలన అసాధ్యములగు సమస్త వ్యాధులను శమించి, పునర్యౌవనము గలిగి బలపుష్ట్యాదులతో నైదువందల సంవత్సరములు జీవింపగలుగును

2 లాంగల్యాది లేపము.

శ్లో॥ లాంగలీ కృష్ణధుత్తూర విషముష్టిం చ లేపయేత్।
అపక్వో జీర్యతే గ్రంధీ ర్రక్త మోక్షే కృతేఽపివా॥
బ-రా-భగందర.

పొత్తిదుంప, నల్లయుమ్మెత్తగింజలు, విషముష్టిగింజలు వీనిని సమాంశములుగ గ్రహించి జలముతో మెత్తగా నూరి ముద్దజేయవలెను దీనిని భగందరపిటికకు తొలుత రక్తమోక్షణనుజేసిగాని, చేయకగాని లేపనముజేసిన యవ్యాధి శమించును

3 లాంగల్యాది చూర్ణము.

శ్లో॥ లాంగల్యాః కంద చూర్ణం త్రికటుక లవణో యోగ
రాజోఽభి మిశ్రం గవ్యేనాలిహ్యా చూర్ణం మధుఘృత
సహితం చాతుమాత్రం హితాశీ। నానారుక్ పాదదోష
స్ఫుటన విమథనై ర్మర్మజం తత్ప్రికృప్తైః దుస్సాధ్యం
వాతరక్తం జయతి సనియతం కుష్ఠ మత్యుగ్రరూపం॥
వై-చిం-వాతరక్త.

శుద్ధిజేసిన పొత్తిదుంప చూర్ణమును, త్రికటుచూర్ణమును, సైంధవలవణ చూర్ణమును సమాంశములుగ గ్రహించి వీటినన్నింటి నేకముగ గలిపియుంచవలెన ఇయ్యది లాంగల్యాదిచూర్ణ మనబడును. దీనిని ¼ తులము మొదలు ఒకతులము వరకు మోతాదు చొప్పున ఆవునేతితో

గాని, తేనెతోగాని సేవించినయెడల పాదదోషము, పాదస్ఫుటనము, మర్మలయందలి శూల, అసాధ్యమగు వాతరక్తము, శిష్ఠము ఇయ్యవి శమించును

స్వానుభవము

[ఆంధ్రదేశమునందు పొత్తిదుంపను హెచ్చుగా నుపయోగించు సాంప్రదాయము ఉండినట్లు ఆంధ్రవైద్యచింతామణి మొదలగు పద్యకావ్యములనుండి కనబడుచున్నది. నాభికి బదులు పొత్తిదుంప నుపయోగింపవచ్చునని వారి యభిప్రాయమైనట్లు తోచుచున్నది మూవిపడనప్పుడు మనుష్యులకు బొడ్డుచుట్టు పట్టువేయుదురు పశువులకు లోపలికిత్తురు. ఆ-ల]

గుంజా (శ్వేత) - తెల్లగురివెంద (క)

N O Leguminosæ

హింది – గుంజా, ఘూంఘచీ, చిరమిటీ, చౌంటలీ, రత్తీ, మరాఠి – గుంజా (జ), గుజరాతి – చణోఠీ, మలయాళం – కున్నె, కర్ణాటకం – గురుగింజ, ద్రావిడం – కుండుమణి, లాటిన్ – Abrus precatorius, Eng Bead Tree

శ్లో॥ శ్వేతాగుంజోచ్చటా ప్రోక్తా కృష్ణలా చాపిసాస్మృతా॥
ఉచ్చట, కృష్ణల అనునవి శ్వేతగుంజా నామములు.

రక్తగుంజా - ఎర్రగురివెంద (ఖ)

శ్లో॥ రక్తా సా కాకచించీస్యా త్కాకణంతీ చ రక్తికా।
కాకాదనీ కాకపీలుః సాస్మృతాంగార వల్లరీ॥

కాకచించి, కాకణంతి, రక్తిక, కాకాదని, కాకపీలు, అంగార వల్లరి అనునవి రక్తగుంజానామములు

గుంజాద్వయ గుణములు

శ్లో॥ గుంజాద్వయం తు కేశ్యంస్యాత్ వాత పిత్త జ్వరా
పహం। ముఖ శోష భ్రమ శ్వాస తృష్ణా మదవినాశినీ॥
నేత్రామయహరం వృష్యం బల్యం కండూ వ్రణా
పహం। కృమీంద్ర లుప్త కుష్ఠాని, రక్తవ ద్ధవలాపి చ
(రక్తా చ ధవలాపి చ)॥

తెల్లగురివెందయు, ఎర్రగురివెందయు కేశములను వృద్ధిబొందించును వెంటనే శుక్రమును గలిగించును, బలమును గలుగజేయును, వాత పిత్తములను శమింపజేయును జ్వరము, ముఖశోష, భ్రమ, శ్వాస తృష్ణ, మదము, నేత్రరోగములు, కండు, వ్రణము, క్రిములు, ఇంద్రలుప్తము, కుష్ఠము వీనిని బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధ నామములు

(క) పరిచయబోధకములు

ఉచ్చట, కృష్ణల, కాకచించి రక్తిక, కాకాదని, అంగారవల్లరి (గుంజ, కాకతుండిక, చూడామణి, కృష్ణచూడిక, భిల్లభూషణ, ధ్వాంతుడనఖ కాకశింబి,)

(ఖ) ఉత్పత్తిబోధకములు,

(కాంబోజి (భో), వన్య)

(గ) గుణబోధకములు

(కాకతిక్త చటకి. సౌమ్య.)

(2) శబ్దార్థములు

ఉచ్చట - పైకి ఎత్తుగా ప్రాకునది కృష్ణల - నల్లని మచ్చను గలిగియుండు బీజములను గలది. కాకచించి - కాకవర్ణముగల చింత (లేక) కాకులచే నివసింపబడు చింతవలె నుండునది (లేక) నల్లని వర్ణము గలిగి చింతాకులవంటి యాకులతో నొప్పునది రక్తిక - రక్తిక యను తూకము (బరువు)ను గలిగియుండు బీజములను గలది కాకాదని - కాకులచే దినబడు ఫలములను గలది. అంగారవల్లరి - అగ్నికణములవంటి బీజములతో గూడిన పండ్లు గల తీగె. గుంజ-శబ్దమును జేయు గింజలతో గూడిన కాయలనుగలది. కాకతుండిక - కాకి నోరువలె నెర్రని బీజములను గలది. చూడామణి - శిఖయందు మణివలె ప్రకాశించు బీజములను గలది (లేక) శిరోరత్నమువలె శిరస్సునందు ధరింపబడు మణివంటి బీజములను గలది. కృష్ణచూడిక - వెనుకప్రక్క శిఖవలె నల్లని వర్ణముగల బీజములను గలది. భిల్లభూషణ - అడవియందు దిరుగువార్ల (చెంచులు) చే భూషణముగా ధరింపబడు బీజములను గలది. ధ్వాంక్షనఖ - కాకిగోళ్లవలె కొనలందు వంగియుండు కాయలతో నొప్పునది కాకశింబి - కాకులచే దినబడు పై పొట్టుతో గూడిన బీజములను గలది. కాంబోజి - కాంబోజదేశమునం దుత్పత్తియగునది. వన్య - అడవులం దుత్పన్నమగునది. కాకతిక్త - కాకులచే దినబడు

తిక్త (చేదు) రసమును గలది చటకి - భేదనము జేయునది సౌమ్య - సౌమ్యగుణము (స్పర్శ)ను గలది.

(3) పరిచయబోధక లక్షణము

"గుంజావల్లీ తు మధురా చించాపత్రీ సశింబికా।
బీజం కృష్ణారుణం తస్యాః జాయతే సర్వభూమిషు॥"

గురివెందతీగె చింతాకులవంటి యాకులను గలిగి మధురముగా నుండును పైని పొట్టుతో గూడిన బీజములను గలిగియుండును ఈ బీజములు గుండ్రముగనుండి యొకవైపున మండలాకారముగ నల్లని మచ్చను గలిగి మిగిలిన భాగమున సెర్రని వర్ణమును గలిగియుండును ఈ లతయెల్లచోటుల నుత్పత్తియగుచుండును శ—ద [దీని ఆకులను నమిలి ఉమ్మివేసిన పిదప వేపాకు నమిలిన చేదు తెలియదు తియ్యగానే ఉండును అ—ల]

(4) భేదములు

ఇది శ్వేత - రక్త భేదముచే రెండువిధములుగా నుండి లతాజాతులలో నుత్పత్తియై యుపవిషాంతర్గత బీజవిషద్రవ్యములలో నొకటిగా గణింపబడుచున్నది. అనగా వీని బీజ ముపవిషములలో నొకటి యని భావము పై వర్ణనమునుబట్టి యివి లతారూపమున నుత్పత్తియగుచుండును, నేయొక వృక్షముసైన నాశ్రయించి దాని చివరవరకు ప్రాకు స్వభావముగలవనియు దెలియగలదు వీని కాయలు గుత్తులు గుత్తులుగ నుత్పత్తియై బటాణీ కాయలవలె నుండి కాకిగోళ్లవలె కొనయందు వంపుదిరిగి చిన్నవిగ నుండును. ఇవి తిక్తరసమును గలిగియుండును ఈ తీగెలపై కాకులు

వాలి వీని పండ్లను విశేషముగా దినుచుండును. ఇవి బాగుగా బండిన బిమ్మట దమంతట నవియే బగులుచుండును ఇటుల బగిలినప్పుడు లోన బీజము లొక వరుస దేరి యెఱ్ఱగను, తెల్లగను గానవించుచుండును అందు ఎఱ్ఱనివి మణులవలె ప్రకాశించుచు చూచుట కందముగా నుండును కాయలు పూర్తిగా నెండిపోయిన పిమ్మట నందుండి పట్టు వదలి బీజములు భూమిపై రాలిపోవుచుండును ఇటుల రాలిన గింజలనే గ్రహించుచుందురు ఇవి విశేషముగా నడవులలో నుత్పత్తియగుచుండుటచే నీ బీజములను కోయవాండ్రు (భిల్లులు) అలంకారవస్తువులుగా తయారుచేసి తలలందు ధరించుచుందురు వీని యాకులు చింతాకులవలె నుండును ఈ ద్వివిధ గుంజాలత లుత్పత్త్యాదులందు సమముగనే యుండును గాని బీజములలో నొకటి యెఱ్ఱగను, నొకటి తెల్లగను నుండును ఇవి తూనిక ద్రవ్యములలో నొకటిగా వ్యవహరింపబడుచున్నవి. 1 గుంజ రమారమి 2 గ్రెయిను లుండును ఇందుచేతనే వీనిని బంగారు పనివాండ్రు విశేషముగా సేకరించుచుందురు ఇవి చూచుట కందముగా నున్నను వీని కొకవైపున నల్లని మచ్చ యుండుటచే నట్టి యంద మొకింత మరుగుపడుచుండును ఇందుచేతనే లోకములో నొకనిపై లోపము నెన్నునపు డట్టివాని నీబీజములతో బోల్చుచుందురు ఈ బీజములు తీవ్రమైన విషముగా నెంచబడుచున్నవి. దీని వేరు అతిమధురమును బోలి తియ్యగా నుండును.

ఇటుల గురివెంద రెండువిధములుగ నున్నట్లు దెలియు

చున్నను వీనిలో బెద్దజాతి మరియొకభేదమున్నట్లు లోక వ్యవహారమునుబట్టి దెలియగలదు ఇది 'బండి గురివెంద' యని చెప్పబడుచున్నది ఇది వృక్షజాతులలో నుత్పత్తి యగును దీని కాయలు పైవానికంటె బెద్దవిగ నుండును, బీజములు గుండ్రముగను, విశాలముగను, బెద్దవిగను నుండును ఇవి పై వర్ణములనే గలిగియుండును గాని యట్టి నల్లని మచ్చను లేక యుండును ఇది పైవాని ప్రసంగములో నిఘంటుకారులచే నేల చెప్పబడలేదో దెలియకున్నది

(5) విశేష గుణములు

(క) గుంజాద్వయము - తిక్తరసమును, రూక్షగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును విషమును, క్రిమి రోగము మొదలగువానిని బోగొట్టును. ధ-ని., కషాయాను రసమును, తీక్ష్ణగుణమును, కొద్దిగ నుష్ణవీర్యమును గలిగి యుండును విషముతో గూడియుండును చర్మమునకు హితమైనది. రుచిని బుట్టించును మత్తును, మూర్ఛను గలిగించును. గ్రహాదోషమును బోగొట్టును. కఫ పిత్తములను శమింపజేయును. ని-ర

(ఖ) బీజ - వాంతిని గలుగజేయును ధ-రా-ని.

(గ) మూల - శూలను బోగొట్టును ధ-రా-ని.

(ఘ) పత్ర - విషమును బోగొట్టును, ధ-రా-ని.

(చ) శ్వేత - ఇది వశీకరణమునకు యోగ్యమైనది. మరియు పై గుణములను విశేషముగ గలిగియుండుటచే నిదియే వీనిలో శ్రేష్ఠమైనది. ధ-రా-ని

(6) గుంజా శోధనవిధానము

"గుంజా చ కాంజికే స్విన్నా ప్రహరం శుధ్యతి ధృవం॥" ఆ-ప్ర.

గురివెందగింజలను ఒక జాము కాంజికములో డోలాయంత్రమున స్వేదనముజేసిన శుద్ధియగును

(7) గుంజాతి యోగముచే గలుగు వికారములు

"గుంజావిషేణ దౌర్బల్యం ఖేభ్యోరక్త స్రుతిర్భవేత్।
తంద్రా మోహాశ్చ గాత్రేషు సంభవేయు ర్వ్రణా భృశం॥" అ-మం

గుంజావిషాతి యోగమున శరీరదౌర్బల్యమును, స్రోతస్సులనుండి రక్తము బయటకు ప్రవించుటయు, తంద్ర, మోహము, శరీరమునందంతటను వ్రణములును సంభవించును

(8) గుంజావిషమునకు శాన్తి

"మేఘనాదరసోగ్రాహ్యః శర్కరాయుక్తపానతః।
ఉచ్చటాయా వికారస్య శాంతిః స్యాత్॥"

చిర్రికూర రసమునందు చక్కెర గలిపి సేవించిన గుంజావిష సేవనవలన గలుగు వికారములు శమించును. ర-భా

(9) ప్రయోగములు

1. ఇంద్రలుప్తమునందు గుంజాప్రయోగము.

"ప్రచ్ఛయిత్వావగాఢం వా గుంజా కల్కైర్ముహు ర్ముహుః। లేపయే దుపశాన్త్యర్థం॥"

బట్టతల యున్నచోట శిరస్సుపై గాఢముగ లేఖనముజేసి గురివెంద కల్కముతో పలుమార్లు లేపనముజేసిన వ్యాధి శమించును. అనగా తిరిగి కేశము లుత్పత్తియగునని భావము సు–చి–అ 20

2 కర్ణపాలీవర్ధనముకై గుంజాప్రయోగము.

> "గుంజాచూర్ణ యుతే జాతే స్మాహిషే క్షీరఉద్గతం।
> నవనీతం తదభ్యంగాత్ కర్ణపాలీ వివర్ధనం॥"

గురివెందచూర్ణమును గేదెపాలలోవేసి పాకముజేసి, యది దధిభావమును బొందినపిమ్మట నందుండి వెన్నను గ్రహించి దీనితో కర్ణపాళులకు (చెవితమ్మెలకు) అభ్యంగముజేసిన కట్లు శీఘ్రముగ వృద్ధిబొందును చ–ద.

3. దారుణ మను శిరోరోగమున గుంజాప్రయోగము.

> "గుంజా ఫలైః శృతం తైలం భృంగరాజ రసేన చ।
> కంహూ దారుణహృత్ కుష్ఠ కపాల వ్యాధినాశనం॥"

గుంటకలగరాకు రసము, గురివెందకాయల కల్కము, తిలతైలము వీనిని తైలపాకముజేసి దీనితో శిరస్సుకు అభ్యంగముజేసిన కండువుతో గూడిన దారుణ మను (క్షుద్రరోగాంతర్గత) వ్యాధియు, కపాల కుష్ఠము ను శమించును భా–ప్ర.

4. గండమాలయందు గుంజాప్రయోగము.

> "గుంజా ఫలమూలై. తైలం తోయే ద్విగుణేప చేత్। నస్యాభ్యంగేన శమయేత్ గండమాలాం సుదారుణాం॥"

గురివెందఫల మూలముల కల్కమును, తిలతైలమును, దీనికి

రెండు రెట్లు జలమును ఒకటిగా గలిపి తైలపాకముజేసి దీనిని నస్యమును, అభ్యంగమును జేసిన దారుణమగు గండమాల శమించును

వం—సే.

5. గృధ్రసీవాతమునందు గుంజాప్రయోగము

"ద్విత్రిస్థానేషు గృధ్రస్యాం సిరాప్రచ్ఛన్నవేధితా।
గుంజా కల్కేన లిప్తాచ సద్యస్త్యజతి వేదనాం॥"

గృధ్రసీవాతరోగమునందు ఊరుగతసిరను రెండు మూడు చోట్ల వేధించి అందు గురివెంద కల్కముతో లేపనముజేసిన వేదన శీఘ్రముగ శమించును.

వం—సే.

6 పిత్తవిసర్పమునందు గుంజాప్రయోగము.

"పిత్తవిసర్పేవా గుంజాపత్రైస్తు లేపనం॥"

గురివెందాకుల కల్కముతో లేపనముజేసిన పిత్తవిసర్పము శమించును.

హా—సం.

7 కుష్ఠమునందు గుంజాప్రయోగము,

"అపగత తుష గుంజాచూర్ణ హైయంగవీన ప్రముదిత ముపశాంతిం కుష్ఠిరోగ్యాతికుష్ఠం। యదితు భవతి లిప్తం సర్వతస్తామ్రపాత్రే గ్రథితమథిత కిట్టైస్తన్న భూయో భవేత్తు॥"

గురివెంద గింజలకు పైపొట్టు వలచి మెత్తగా చూర్ణించి అప్పుడే కాచిన యావునేతితో గలిపి కుష్ఠవ్రణములకు లేపనముజేసిన శమించును. మరియు పై విధముగ తయారుజేసిన లేపమును రాగిపాత్రయందు దూరబెట్టి బాగుగా చేతితో రుద్ది రాగికిలముతోగూడ నీ లేపమును కుష్ఠ

వ్రణాదులకు పూసిన తిరిగి యెప్పటికిని కుష్ఠురోగము పుట్టకుండునట్లు శమించును గ-ని.

8 తిమిరమునందు గుంజాప్రయోగము

''గుంజామూలం బస్తమూత్రేణ పిష్టం। ఆంధ్యం సద్యస్తైమిరంహన్తి పుంసాం అత్యుద్గాఢం నేత్రయో రంజనేన॥''

గురువెంద వేరును మేకమూత్రముతో మెత్తగా నూరి నేత్రములకు అంజనము వేసిన వెంటనే ఆంధ్యము (గ్రుడ్డితనము)ను, తిమిరమును శమించును గ-ని.

9. శిరోరోగమునందు గుంజాప్రయోగము.

''సర్వస్మిన్ శిరో రోగే గుంజా మూలస్య నావనం॥''

గురివెంద వేరు రసమును నస్యముజేసిన శిరోరోగములెల్ల శమించును. గ-ని.

10. కృమిదన్తమునందు గుంజాప్రయోగము

''గుంజా వరాహకర్ణ్యోః అన్యతరస్యాః సముద్ధృతం మూలం। దన్తైశ్చర్వితమార్తిం దశనఘుణోత్థాం నివారయతి॥''

గురివెంద మూలమును పళ్ల (దన్తముల)తో నమిలిన యెడల కృమిదన్తమునందు గలుగు శూల శమించును గ-ని.

11. వాజీకరణమునకు గుంజాప్రయోగము.

''భుక్త్వా చ్ఛటాం క్షీరయుతాం విలాసీభుంక్తే శతం సుందరి సుందరీణాం॥''

గురివెంద కల్కమునుగాని, చూర్ణమునుగాని పాలతో సేవించిన స్త్రీశతముతో భోగింప శక్తిగలుగును వై-జీ.

(10) రోగములు

1 గుంజాభద్ర రసము.

శ్లో॥ నిష్కత్రయం శుద్ధసూతం నిష్కద్వాదశ గంధకం।
గుంజా బీజస్య షణ్ణిష్కం నిష్కం జైపాలబీజకం॥
జయా జంబీర ధత్తూర కాకమాచీద్రవైర్దినం। భావ
యిత్వా వటీం కుర్యాత్ ఘృతైర్గుంజా చతుష్టయీం॥
గుంజా భద్రో రసోనామ్నా హింగు సైంధవసంయుతః।
శమయత్యేవనోచిత్రం ఊరు స్తంభం సుదుర్జయం॥

వై-ర. ఊరు స్తంభ.

శుద్ధిజేయబడిన పాదరసము 3 తులను, శుద్ధిజేయబడిన గంధకము మూడుతులములు, గురివింద గింజలు $1\frac{1}{2}$ తులము, శుద్ధిజేయుబడిన నేపాళ గింజలు $\frac{1}{4}$ తులము ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిగా నూరి, అందు మిగిలిన ద్రవ్యములను జేర్చి నోమెంతాకు రసములో నొకదినమును, జంబీరస్వరసములో నొకదినమును, ఉమ్మెత్తాకురసములో నొకదినమును, కామంచియాకు రసముతో నొకదినమును మర్దించి, 4 గుంజల పరిమితిని ఘృతసహాయమున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది గుంజాభద్రరసమనబగను దీనిని భర్జితహింగుచూర్ణ సైంధవలవణ చూర్ణములతో జేర్చి సేవించిన ఊరుస్తంభవాతము శమించును

2 గుంజాది తైలము

శ్లో॥ గుంజా హయారి శ్యామార్క సర్షపై ర్మూత్రసాధితం।
తైలంతు దశధాపశ్చాత్ కణాలవణపంచకైః॥
మరిచై శ్చూర్ణితై ర్యుక్తం సర్వావస్థాగతాంజయేత్।
అభ్యంగా దపచీం నాడీం వల్మీకార్శో౽ర్బుదవ్రణాన్॥
భై-ర. గలగండాది.

గురివెందవేరు, గన్నేరువేరు, తెగడవేరు, జిల్లేడువేరు, తెల్లావాలు వీనిని ప్రత్యేకముగ ఒకపలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధముచేయవలెను. పిమ్మట నీ కల్కమును, ఒకప్రస్థము తిలతైలమును, నాలుగుప్రస్థములు గోమూత్రమును ఒక పాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడి నది గుంజాదితైల మనబడును. పిమ్మట నీ తైలమునుండి పదిభాగములు గ్రహించి అందు పిప్పలిచూర్ణము ఒకభాగమును, పంచలవణచూర్ణము ఐదుభాగములను, మిరియాలచూర్ణము ఒకభాగమును జేర్చి బాగుగా కలియ గలిపి పైన అభ్యంగము జేసిన అపచియు, నాడీవ్రణమును వల్మీకమును, అర్శస్సును, అర్బుదమును శమించును

(11) Actions and uses —The seeds are harmless when eaten, but poisonous when a paste of them is applied to the open wound Applied to the eyes they set up inflammation, oedima of the lids and ulceration of the cornea The face and neck becomes swollen and the maxillary glands enlarged Internally the seeds are demulcent, expectorant like liquorice, used in cough and gonorrhoea The fresh leaves are chewed with cubebs and sugar to relieve hoarseness of voice as in sore throat and phthoe in the mouth In spermotorrhoea with bloody

discharges, the white Abrus leaves and herma leaves triturated with the powder of the root of holostemma rheedi with cumin seed and sugar are given internally. With chitrak moola the paste of the leaves is applied in skin diseases such as leucoderma, and also recommended as a cure for baldness over the scalp. The infusion of the seed should be used fresh, as in a short time it decomposes and swarms with bacteria. Boric acid may be added to prevent decomposition. It is used as an application for the eyes for the cure of pannus and old granular lid. Its use should be followed by weak solution of alum or Borax. When applied to the inner surface it produces artificial purulent opthalmia, varying in intensity with the frequency of applications. It is also used for the cure of lupus and unhealthy ulcers. The paste of the seeds (1 in 4) is used as a remedy in sciatica, stiff shoulders and paralysis. The dried roots are made use of in the same manner as liquorice root. — *R N Khory II, p 181*

స్వానుభవము

[గురుగింజ గంధము రక్తములో చేరినచో త్రాచుపాము విషమువలె పశువులను చంపుననియు, ఈ గంధమును ముల్లు కర్రల ముల్లుకు పట్టించి ఆ ముల్లుతో ఆవును గాని, ఎద్దునుగాని పొడిచినంతమాత్రమున ఆ విషము రక్త ప్రవాహములో చేరి రక్తమును గడ్డ కట్టించి త్రాచుపాము విషమువలె చంపునని చెప్పుదురు. ఈ విధముగా గ్రామములలో పశుఘాతకులు రహస్యముగా చేయుదురని ఆంధ్రదేశమున వాడుక గలదు. పైని యింగ్లీషులో వ్రాసియున్నది కూడ చూడనగును

గురుగింజ వేరు నిరపాయమైనది అతిమధురమువలె వృష్యము గురుగింజ మిక్కిలి హెచ్చుగ వృష్యమగు ననియు, 3–4 గింజలకంటె ఎక్కువగా తీసికొనినయెడల విషముగా పరిణమించి మృత్యుప్రాయమగుననియు తెలియుచున్నది. గింజల చూర్ణమును పాలతో నుడికించి చక్కెర జేర్చి తీసుకొనవలెను ఈ మధ్య హెచ్చు మోతాదు తీసుకొని ఒకడు మరణించగా ఎగ్మూరు మేజస్ట్రేటు కోర్టులో కేసు జరిగినది ఈ చికిత్సను సిఫార్సుచేసినది ఒక గోసాయి సాధువు తాను చెప్పిన మోతాదుకంటె అత్యాశచేత హెచ్చు మోతాదును తీసుకొనుటచే మరణము కలిగెననియు, తగు మోతాదులో తీసుకొనుటచేత అపాయము లేదనియు రుజువుజేసినప్పుటు అతడు నిర్దోషి యని విడుదల చేయబడెను కాబట్టి వృష్యముగను, విషముగను దీని గుణము లేయల పరిణమించుచున్నవో పరిశోధనలు జేయవలెను. ఆ–ల]

కరవీరః (శ్వేత) - తెల్లగన్నేరు (క)

N O Apocynaceæ,

హిందీ - కనేర, మరాఠి - కణ్హెర, గుజరాతీ - కరేణ, కనేర, మలయాళం - అరళి, కర్ణాటకం - కరవీర, ద్రావిడం - అరళి, లాటిన్ - Nerium Odorum, Eng. Sweet scented Oleander

శ్లో॥ కరవీర శ్వేతపుష్ప శాతకుంభోఽశ్వమారకః॥

కరవీరము, శ్వేతపుష్పము, శాతకుంభము అశ్వమారకము అనునవి శ్వేతకరవీర నామములు.

రక్త కరవీరః - ఎఱ్ఱ గన్నేరు (ఱ)

శ్లో॥ ద్వితీయో రక్తపుష్పశ్చ చండాత లగుడ స్తథా॥

రక్తపుష్పము, చండాతము, లగుడము అనునవి రక్తకరవీర నామములు.

కరవీరద్వయగుణములు

శ్లో॥ కరవీరద్వయం తిక్తం కషాయం కటుకం చ తత్।
వ్రణలాఘవకృన్నేత్ర కోపకుష్ఠ వ్రణాపహం॥
వీర్యోష్ణం కృమికండూఘ్నం భక్షితం విషవన్మతం॥

రెండువిధములగు గన్నేరులు తిక్తరసమును, కషాయకటుకౌను రసములను, ఉష్ణవీర్యమును గలిగియుండును వ్రణమునకు లఘుత్వమును గలిగించును నేత్రకోపము, కుష్ఠవ్రణము, కృమి, కండు అను నీ వ్యాధులను బోగొట్టును. భక్షించినయెడల విషమువలె చంపును అనగా నీ ద్రవ్యమును లేపనాది బాహ్యప్రయోగములం దుపయోగింపదగును అని భావము

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

(శ్వేత) - శ్వేతపుష్పము - అశ్వమారకము. (హరిప్రియము. గౌరీపుష్పము). (రక్త) - రక్తపుష్పము. (గణేశకుసుమము. రవిప్రియ).

(ఖ) గుణబోధకములు

(రక్త) - (భూతద్రావి)

(2) శబ్దార్థములు

శ్వేతపుష్పము - తెల్లని పుష్పములను గలది. అశ్వమారకము - గుఱ్ఱములను చంపునది. హరిప్రియ - విష్ణుమూర్తికి ఇష్టమైనది. గౌరీపుష్పము - పార్వతీదేవికి ప్రియమైనది. రక్తపుష్పము - ఎఱ్ఱని పుష్పములను గలది. గణేశకుసుమము - విఘ్నేశ్వరునకు ప్రియమైనది. రవిప్రియ - సూర్యునకు ఇష్టమైనది. భూతద్రావి - భూతములను బోగొట్టునది.

(3) పరిచయబోధకలక్షణము

''కరవీరోఽంగులిపత్రః శ్వేతో రక్తశ్చ పీతకః।
తథా పాటలపుష్పశ్చ గుణైస్తుల్య శ్చతుర్విధః॥''

గన్నేరుచెట్టుయొక్క ఆకులు చేతివ్రేళ్లతో సమానముగ అనగా పొడవుగను సన్నముగను నుండును. పుష్పములు తెల్లగను, ఎఱ్ఱగను, పసుపుపచ్చగను, పాటలవర్ణముగను నుండును. ఈ వర్ణభేదముచే గన్నేరు నాలుగు విధములుగా నుండును. గుణములందన్నియును సమముగనే యుండును. శి-ద,

(4) భేదములు

పైని వివరించిన శివదత్త నిరూపణమునుబట్టి గన్నేరు తెలుపు, ఎరుపు, పసుపు, పాటలము (కొద్దిగ నెరుపు) అను

వర్ణభేదముచే నాలుగువిధములుగా నుండునని దెలియగలదు. రాజనిఘంటుకారుడు శ్వేత, రక్త, పీత, కృష్ణవర్ణములచే నాలుగువిధములుగా నుండునని నిరూపించియున్నాడు ఈ రెండు నిఘంటువులలో మొదటి మూడు వర్ణములు సమము గనే యున్నవి కాని శివదత్తనిరూపితమగు పాటల వర్ణకర వీరమునకు బదులుగా రాజనిఘంటువునందు కృష్ణవర్ణకర వీరము జెప్పబడినది. ఈ మతభేదమునకు దగినట్లుగ నీ జాతులు వ్యవహారమునందు గానుపించుచున్నవో లేవో వివరింప వీలుగాకున్నది మరియు భావమిశ్రునిచేతను, ధన్వంతరి నిఘంటుకారునిచేతను ఇందు శ్వేతరక్తభేదములు రెండే చేర్కొనబడినవి అయితే పైని జెప్పినట్లుగ తెలుపు-ఎరుపు-పసపు భేదములు గన్నేరులో విశేషముగా గాను పించుచుండును. ఇంతియేగాకుండ వాడగన్నేరు, బిళ్లగన్నేరు మొదలగు నింకను గొన్ని జాతులు గన్నేరులో గానుపించు చున్నవి ఇవి పైవానిలో జేరునో లేక ప్రత్యేకభేదములో నిరూపించుట కాధారములు గానుపించకున్నవి. మతభేద మెట్లున్నను గన్నేరు వర్ణభేదముచే ననేకవిధములుగానుండి వృక్షజాతులలో నుత్పత్తిగలిగి క్షీరముతోగూడి ఉపవిషాం తర్గతమై బాహ్యోపయోగముచే కుష్ఠాది వ్రణములను బోగొట్టు ద్రవ్యములలో చేర్కొనబడుచున్నది. ఈ వృక్షములు అంతఎత్తుగాబెరుగు వృక్షములవలెగాక సన్నము గను దీర్ఘముగను నుండు రెమ్మలతో కొద్దిపాటి ఎత్తుగ బెరుగునవిగనుండును ఆకులు వ్రేళ్లవలె సన్నముగను పొడవుగను నుండును. కాయలు సన్నముగను పొడవుగను

నుండును పుష్పములు గుండ్రముగనుండి దీర్ఘచు తు వృత్త ముతోఁగూడి యుండును. వీనిలో గొన్ని ముద్దగన్నేరు, గొన్ని రేకగన్నేరు అని వ్యవహరింపబడుచున్నవి అందు రేక గన్నేరుపువ్వులు మూడు రేకలతోఁగూడి పైనిచెప్పి నట్లు గుండ్రముగనుండి దీర్ఘవృత్తముతోఁ గూడియుండును. ముద్దగన్నేరుపువ్వుల వృత్తము పొట్టిగా నుండును. ఇవి యనేక రేకలతోఁ గూడి గుండ్రముగా నుండును. పసపు పచ్చగనుండు గన్నేరుపువ్వులును, కాయలును, పైవానికి భిన్నములుగా నుండును వీని కాయలు గుండ్రముగా నుండును. పువ్వులు ఘంటాకృతిని గలిగియుండును ఆకులు పైవానివలె సన్నముగను, పొడవుగను నుండును గాని పల చగ నుండును. పసిరిక వర్ణమును గలిగియుండును. పైవాని యాకులు దళసరిగను పెళుసుగను నుండి యొక విధముగు నీలివర్ణమును గలిగియుండును గన్నేరు బీజము మిగుల విషము వంటిది ఇందుచేతనే ''భక్షితం విషవన్మృతం॥'' అని నిఘంటుకారులచే నిరూపింపబడినది అనగా భక్షించి నచో విషమువలె చంపును అని భావము అయితే చరకు నిచే కుష్ఠచికిత్సయందు ''స్నానే పానే చ మతాః తథాష్టమ శ్చాశ్వమారస్య॥'' అని నిరూపింపబడుటవలన కుష్ఠమును బోలు మహావ్యాధులందు దిది ఆభ్యంతరోపయోగమునకు గూడ యుక్తమైనట్లు దెలియుగలదు. విశేషముగ దీనిని బాహ్యోపయోగమునకే గ్రహించుట వ్యవహారమునందు గలదు. వీని పుష్పములు దేవపూజకై విశేషముగ నుప యోగింపబడుచున్నవి

(5) విశేషగుణములు

(క) శ్వేతకరవీర - కటురసమును, తిక్తానురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును నేత్రములకు హితమైనది. లేపనము జేసిన జ్వరమును, కుష్ఠమును, కండువును బోగొట్టును. ధ-ని., తీక్ష్ణగుణమును గలిగియుండును. విషమును, విస్ఫోటమును బోగొట్టును రా-ని , లఘుగుణమును గలిగియుండును. కఫమును శమింపజేయును. ప్రమేహమును బోగొట్టును ని-ర.

(ఖ) రక్తకరవీర - కటురసమును, తీక్ష్ణగుణమును గలిగియుండును దోషములను శోధించును త్వగ్దోషమును, వ్రణమును, కండూతిని, కుష్ఠమును, విషమును బోగొట్టును. రా-ని , తిక్తరసమును, కటువిపాకమును గలిగియుండును. ని-ర.

(గ) పాటలకరవీర - శీర్షపీడను, కంపవాతమును బోగొట్టును. ని-ర.

(ఘ) పీత - కృష్ణ కరవీర - ఇవి పైవాని గుణములనే గలిగియుండును రా-ని.

(6) కరవీర బీజ శోధనవిధానము

''హయారిర్విషవచ్ఛోధ్యో గోదుగ్ధదోలకేనతు॥''

యో-ర.

గన్నేరు బీజములను డోలాయంత్రమున నావుపాలలో నాళ జాము స్వేదనము జేసిన యవ్వివి పరిశుద్ధములగును.

(7) కరవీర విషాతియోగమున గలుగు వికారములు

"కరవీర విషే తాపో కోష్ఠే భవతిదారుణః।
సశూలౌ వాంతిరేకౌచ భవేదాక్షేపకోగదః॥"

అ-మం.

గన్నేరుపప్పు నతిమాత్రగా భుజించినచో కోష్ఠమునందు దారుణమైన తాపమును, శూలతోగూడిన వమనవిరేచనములును, ఆక్షేపకవాతమును సంభవించును

(8) కరవీర విషశాన్తి

"సితాయుక్తం సదాదేయం దధివా మాహిషం పయః। తథాచార్కత్వచాపీతం కరవీర విషాపహం॥" అ-మం.

గేదపెరుగునందుగాని, పాలయందుగాని చక్కెర చేర్చి పలుమార్లు పానముజేసినను పైవానియందు జిల్లేడువేరుపట్ట చూర్ణమును జేర్చి పానముజేసినను గన్నేరు విషవికారములు శమించును

(9) ప్రయోగములు

1. కుష్ఠమునందు కరవీర ప్రయోగము.

"స్నానే పానే చ మతాః తథాష్టమశ్చాశ్వమారస్య॥"

గన్నేరు కషాయమును స్నానపానములకై ఉపయోగించిన కుష్ఠము శమించును. చ-చి-అ 7.

2. పలితమునందు కరవీరప్రయోగము

"క్షీరపిష్టా వా దుగ్ధికా కరవీరకా।
ఉత్పాట్య పలితం దేయా తావృభాపలితాపహా॥"

పాలకూర వేళ్లను, గన్నేరువేళ్లను పాలతో నూరి శిరస్సునకు లేపనముజేసిన పలితము శమించును చ-చి-అ 26

3. అశ్మరియందు కరవీరప్రయోగము

"కరవీరస్య క్షారం పేయోఽవిమూత్రేణ శర్కరా
నాశన పరం॥"

గన్నేరు క్షారమును గొర్రెమూత్రముతో గలిపి సేవించిన అశ్మరి శర్కర శమించును సు-చి-అ 7

4 ఉపదంశమునందు కరవీరప్రయోగము

"కరవీరస్య పత్రాణి ప్రక్షాలనే ప్రయోజ్యాని॥"

గన్నేరాకుల కషాయముతో ప్రక్షాళనముజేసిన ఉపదంశ వ్రణము శమించును. సు-చి-అ 15.

5 గర్భిణీ కిక్కిస కండ్వాదులందు కరవీరప్రయోగము

"అశ్వఘ్న పత్రసిద్ధేన తైలేనాభ్యజ్యమర్దయేత్॥"

గన్నేరాకుల కల్క కషాయములతో సిద్ధముచేయబడిన తైలమును అభ్యంగముజేసి మర్దించినయెడల గర్భిణికి కలుగు కండు, కిక్కిసము మొదలగునవి శమించును వా-శా-అ 1.

6. ఇంద్రలుప్తమునందు కరవీరప్రయోగము

"ప్రలేపయేత్ కరవీరరసేనవా॥"

గన్నేరు రసముతో లేపనముజేసిన ఇంద్రలుప్తము శమించును

వా-ఉ-అ 24.

7. వ్రణమునందు కరవీరప్రయోగము

"చిత్రకోహయమారకః   దారణం॥"

చిత్రమూలము, గన్నేరు వీని కల్కమును లేపనముజేసిన వ్రణశోథ పగులును

చ-ద

8. పామయందు కరవీరప్రయోగము

"లేపాద్వినిహంతి పామాం తైలం కరవీరసిద్ధం వా॥"

గన్నేరువేళ్ల కల్క కషాయములతో సిద్ధముచేసిన తైలమును లేపనముజేసిన పామ (గజ్జి) శమించును

చ-ద

9. నేత్రకోపమునందు కరవీరప్రయోగము

"కరవీర తరుణ కిసలయచ్ఛేదోద్భవో బహుల సలిల
సంపూర్ణం। నయన యుగంభవతి దృఢం సహసైవ
తత్ క్షణాత్ కుపితం॥"

మిగుల కలకబారి కుపితమైనట్టి నేత్రమునందు తెల్లగన్నేరాకుల రసమును పూరణముజేసినయెడల వెంటనే నేత్రకోపము శమించును

చ-ద.

(10) యోగములు

1. కరవీరతైలము

శ్లో॥ శ్వేతకరవీరమూలం విషాంశకంసాధితం గోమూత్రే।
చర్మదళసిధ్మపామా విస్ఫోట క్రిమికిటిమజి తైలం॥

భై-ర కుష్ఠ

తెల్లగన్నేరు వేరు 1 పలము, వత్సనాభి 1 పలము ఇటుల గ్రహించి, మెత్తగా దంచి కల్కమును సిద్ధముజేసి దీనితో 8 పలముల తైలమును, 32 పలముల గోమూత్రమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను దీనిని అభ్యంగముజేసిన చర్మదళము, సిధ్మ, పామ, విస్ఫోటము, క్రిమి, కిటిభము అను కుష్ఠరోగములెల్ల శమించును

2 కరవీరాది తైలము

శ్లో॥ కరవీర నిశాదన్తీ లాంగలీ లవణాగ్నిభి ।
మాతులుంగార్క వత్సాహ్వై పచేత్తైలం భగందరే॥

భై–ర భగందర

గన్నేరు వేరు, పసుపు, దన్తిమూలము, పొత్తిదుంప, సైంధవలవణము, చిత్రమూలము మాదీఫలము, జిల్లేడు వేరు, కొడిశపాలపట్ట వీనిని ప్రత్యేకముగ ½ పలము చొప్పున గ్రహించి మెత్తగా దంచి, కల్కమును సిద్ధము జేయవలెను. పిమ్మట ఈ కల్కములో 1 ప్రస్థము తైలమును, 4 ప్రస్థముల జలమును జేర్చి మందాగ్నిచే తైలపాకము జేసి వడియగట్టవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది కరవీరాది తైలమనబడును దీనిని అభ్యంగము జేసిన భగందర వ్రణము శమించును

3. హయమారాది తైలము

శ్లో॥ హయమారామృతావ్యోష సింధూత్థై సరసాంజనై ః।
త్రివృద్దన్తీ నిశాభిశ్చ పథ్యాకట్ఫలముస్తకై ః॥
ఇంద్రవారుణికాపాఠా నాగకేసరచిత్రకై ః।
సిద్ధం తైలం నిహన్త్యాశు యోనికండూం సుదారుణాం॥

భగాంకురస్య సంవృద్ధిం స్మరోన్మాదంచ యోషితాం।
యోనివ్రణంచ తత్క్లేదం తదర్శాంసిచ సర్వథా॥
భై-ర. స్త్రీరోగ.

గన్నేరువేరు, తిప్పతీగ, త్రికటుకములు, సైంధవలవణము, రసాంజనము, తెగడ, దన్తీమూలము, పసపు, కరక్కాయలు, కౌయ ఫలచెక్క, తుంగముస్తలు, చేదుపుచ్చవేరు, చిరుబొద్ది, నాగకేసరాలు, చిత్రమూలము వీనిని ప్రత్యేకముగ 1 తులముచొప్పున గ్రహించి, మెత్తగాదంచి కల్కమును సిద్ధముజేసి, దీనితో 1 ప్రస్థము తైలమును, 4 ప్రస్థములు జలమునుజేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్ట వలెను దీనిని అభ్యంగను జేసిన యోనికండు, స్మరోన్మాదము, యోనివ్రణము, యోనిక్లేదము, యోన్యర్శస్సు ఇవి శమించును

(11) Actions and uses —Oleandriv (leaves contain an alkaloid oleandriv), if hypodermically injected, causes the heart beats to fall from 75 or 80 to 10 or 12, if continued for some time the heart ceases to beat and with it the respiration Both the root and root-bark are powerful diuretic, and cardiac tonic like strophanthine and digitalin An infusion is given in cardiac systole as well as in dropsy The root is often used to procure abortion and for the purpose of self destruction Villagers use the powder of the dried leaves as a remedy for colic, and as an errhine The paste is applied to chancres and ulcers on the genitals and on ring worm

—*R N Khory, II, p 389*

Constituents of Thevetia Nerifolia (పీతకరవీర) The bark contains 'Thevetin'

Actions and uses —Two grains of this bark is equal to 10 grains of cinchona bark The bark is bitter, anti-

periodic, it is given with benefit in remittent and intermittent fevers In large doses it acts as an emetic and purgative and in poisonous doses as ansacrid poison The oil is emetic and purgative, like olive oil it is used externally

—*R N Khory, II, p 392*.

The antiperiodic properties of the bark have been conformed by Dr G Bidie and Dr J Shortt Their trials with it in various forms of remittent fever proved highly satisfactory and leave little doubt that it is a remedy of considerable power It is employed in the form of tincture (one ounce of the freshly dried bark macerated for 8 days in 5 oz of rectified spirit) in doses of from 10 to 15 drops thrice daily

—*Dymock II, p 406-7*

కారస్కరః - విషముష్టి చెట్టు

N O Loganiaceae

మలయాలం - కారస్కరం, కర్ణాటకం - కాసరకా, ద్రావిడం - ఎట్టి, లాటన్ - Strychnos Nux vomica; Eng Poison nut

శ్లో॥ కారస్కరస్తు కింపాకం విషతిందు ర్విషద్రుమః।
కుపీలుః కాలకూటశ్చ గరద్రుమ ఇతిస్మృత॥

కారస్కరము, కింపాకము, విషతిందువు, విషద్రుమము, కుపీలు, కాలకూటము, గరద్రుమము అనునవి కారస్కర నామములు.

కారస్కర గుణములు

శ్లో॥ కారస్కరస్తు తిక్త స్యాత్ కటూష్ణః కుష్ఠనాశనః।
వాతామయాస్ర కండూతి కఫా మార్శో వ్రణాపహః॥

విషముష్టి గింజలు తిక్తరసమును, కటుకొనురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. కఫమును శమింపజేయును. కుష్ఠము, వాతరోగము, రక్తదుష్టి, కుండ, ఆమము, అర్శస్సు, వ్రణము అను నీ వ్యాధులను బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

పరిచయబోధకములు

విషద్రుమము, (రమ్యఫలము, వర్తులము, చిపిటము).

(2) శబ్దార్థములు

విషద్రుమము – విషబీజములు గల కాయలను గల చెట్టు. రమ్యఫలము – చూచుటకు అందముగానుండు ఫలములతో గూడియుండినది. వర్తులము – గుండ్రముగానుండు బీజములను గలది. చిపిటము – మధ్యభాగమున సొట్ట (లోతు (లేక) నొక్కుడు) గలిగిన బీజములను గలది.

(3) పరిచయబోధక లక్షణము

"పాదపో విషతిందూఖ్యో నాగవల్లీదలః కటుః।
తద్బీజం చిపిటం తిక్తం శాణికం పాండురోమశం॥"

విషముష్టిచెట్టు తమలపాకులవంటి యాకులను గలిగి కటురసముతో గూడియుండును దీని బీజము మధ్యభాగమున సొట్టతో గూడియుండి యంతటను తెల్లని నూగును గలిగి యొప్పుచుండును. ఇది శాణ

ప్రమాణ మెత్తున గలిగియుండును మరియు నిది తిక్తరసమును గలిగియుండును. శి-ద.

(4) విశేషగుణములు

(క) హెచ్చుగ తిక్తరసమును గలిగియుండును కఫవాతములను శమింపజేయును విషమును బోగొట్టును. శో-ని, కషాయరసమును, కటుతిక్తానురసములను, లఘుగుణమును గలిగియుండును మత్తును గలిగించును మలాదులను నిరోధించును జ్వరమును బోగొట్టును. ని-ర

N B.—ఈ వృక్షము ఎత్తుగా బెరుగు వృక్షజాతులలో నుత్పత్తిగలిగి యుపవిషాంతర్గతమై వాతహర ద్రవ్యములలో శ్రేష్ఠమైనదిగ గణింపబడుచున్నది. ఈ వృక్షములు విశేషముగా కొండలమీదను, అడవులలోను వృద్ధిబొందును వీని కాయలు పండినప్పుడు గుండ్రముగాను ఎర్రగాను నుండి చూచుటకు రమ్యముగా నుండును. లోపలి బీజములు తప్పటగను, గుండ్రముగను, మధ్యను పల్లముగను ఉండి పైని యొకవిధమగు తెల్లని పొరచే కప్పబడియుండును ఇవి విషముతో గూడియుండును వీనిని సాంప్రదాయానుసారముగ శోధించి యోగములందు జేర్చదగియుండును మరియు వీనిని శుద్ధిజేసిన పిమ్మట మెత్తగా చూర్ణించి ప్రత్యేకముగ రసాయనరూపమున ప్రయోగించుటయు వాడుకలో గలదు.

(ఖ) ఆమఫల - కషాయరసమును, లఘుగుణమును, శీతవీర్యమును గలిగియుండును మలాదులను నిరోధించును వాతమును వృద్ధిబొందించును ని-ర

(గ) పక్వఫల - విశదగురుగుణములను, మధురవిపాకమును గలిగియుండును త్రిదోషములను శమింపజేయును. ప్రమేహమును, రక్తవికారమును బోగొట్టును ని-ర

(5) విషముష్టి శోధనవిధానము

(క) "త్రిదినం కాంజికే క్షిప్తం శుద్ధం స్యాద్విషతిందుకం॥"

విషముష్టిగింజలను మూడుదినములు కాంజికమునం దూరబెట్టి వేడినీళ్లతో గడిగిన శుద్ధియగును వై-ని

(ఖ) "కించిదాజ్యేన భృష్టోవై విషముష్టి ర్విశుధ్యతి॥"

నేతితో కొద్దిగ వేయించిన విషముష్టి గింజలు శుద్ధములగును బృ-యో-తరంగిణి,

---

N. B—విషముష్టి గింజలను ఆవుపాలతో దోలాయంత్రమున మూడుజాములు పాకముజేయవలెను పిమ్మట వేడినీళ్లతో కడిగి పైనుండు తోలును తడిగనున్నప్పుడే కత్తితో తొలగించవలెను. పిమ్మట రాతిపై మెత్తగా కల్కమువలె నూరి యీ పిష్టమును ఇనుపశాణలియందుంచి అందు కొద్దిగ నేయి జేర్చి దోరవేపుగా వేయించవలెను ఇటుల జేసినచో శుద్ధియగును. ఈ సాంప్రదాయము హెచ్చుగ వ్యవహారములో గలదు

(6) విషముష్టియొక్క అతియోగముచే గలుగు వికారములు

''భ్రమో హృదివ్యథా సర్వగాత్ర భంగోఽతిస్వేదతా।
ధనుర్వాత పరీతశ్చ విషతిందోర్విషే భవేత్॥''

అ-మం.

భ్రమ, హృదయమునందు పీడ, సర్వగాత్రభంగము, అతిస్వేదము ను విషముష్టి బీజాతియోగమున గలుగును మరియు ధనుర్వాతము గూడ సంభవించును

(7) విషముష్టి విషశాన్తి

''ఘృతం మధుసితాయుక్తం సదా పిబతియోనరః।
విషముష్టి వికారస్య శాన్తిస్తస్యప్రజాయతే॥''

అ-మం.

ఘృతమును, తేనెను, చక్కెరను ఏకముజేసి సేవించినచో విషముష్టి విషవికారముం శమించును

(8) యోగములు

1 విషతిందుక తైలము

శ్లో॥ విషతరుఫలమజ్జా ప్రస్థయుగ్మంచ శిగ్రుస్వరసలకుచ
వారి ప్రస్థమేకైకశంచ। కనకవరుణ చిత్రాపూగనిర్గుం
డికాస్నుక్ స్వరసతురగగంథా వైజయస్తిరసశ్చ॥
పృథగితి పరికల్ప్య ప్రస్థయుగ్మేన యుక్తం విషతరుఫల
మజ్జాతుల్యతైలం విపక్వం। లశున సరళయష్టీ కుష్ఠ
సింధూత్థయుగ్మం దహనతిమిర కృష్ణాకల్కయుక్తంసు

సిద్ధం॥ హరతి సకలవాతాన్ ఘోరరూపానసాధ్యాన్
ప్రతిదినమనులేపాత్ సుప్తవాతస్య జన్తోః॥ కుష్ఠ మష్టా
దశవిధం ద్వివిధంవాతశోణితం। వైవర్ణ్యం త్వగ్గతాన్
దోషాన్ నాశయత్యాశు మర్దనాత్॥

భై-ర. వాతరక్త.

విషముష్టి పండ్లరసము 1 ప్రస్థము, మునగచెక్కరసము 1 ప్రస్థము, జంబీర స్వరసము 1 ప్రస్థము, ఉమ్మెత్తాకుల స్వరసము 2 ప్రస్థములు, ఉలిమిరిచెక్క రసము 2 ప్రస్థములు, చిత్రమూల రసము 2 ప్రస్థములు, పొకకాయల రసము 2 ప్రస్థములు, వావిలాకురసము 2 ప్రస్థములు, జెముడుకొడల రసము 2 ప్రస్థములు, పెన్నేరుగడ్డల కషాయము 2 ప్రస్థములు, సోమంతాకు రసము 2 ప్రస్థములు ఇటులనొక పాత్రలో బోసి అందు 1 ప్రస్థము తిలతైలమును, వెల్లుల్లి, సరళదారు, అతిమధురము, చంగల్వకోష్ఠు, సైంధవలవణము, బిడాలవణము, చిత్రమూలము, చీకటిమ్రాను, పిప్పళ్లు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగాదంచి కల్కమును సిద్ధముజేసి, యీ కల్కమునుగూడ జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధము జేయబడినట్టిది విషతిందుకతైలమనబడును దీనిని అభ్యంగముజేసిన సమస్త వాతవ్యాధులును, కుష్ఠమును, వాతరక్తమును, త్వగ్దోషమును శమించును

(9) Actions and uses —The seeds are nervine, stomachic, tonic and aphrodisiac Externally the paste is antiseptic, the solution is highly irritant to the tissues If injected subcutaneously it is poisonous The action of nux vomica is that of strychnine In small doses it stimulates the stomach and intestines, increases the gastric, the pancreatic, the intestinal and the biliary secretions, strychnine promotes digestion, sharpens appe-

tite, increases peristalysis and acts as a purgative It stimulates the uterus and the genito urinary organs, promotes menstruation and increases virile powers It increases the flow of urine and is often found in the urine, saliva and sweats It is a cumilative poison, it contracts renel arteries and thus hinders its own excretion by the kidneys In large doses it produces tetanic spasms As a general stimulant it is given in acute or chronic fevers, anaemia, chlorosis, wasting and other exhausting diseases, also in hysteria, chorea, epilepsy, infra-orbital neuralgia of the viscera etc In local paralytic affections it should be given only after the acute stage has passed away In prolapsus ani, in incontinence of urine, due to atony of the bladder and sometimes in impotence and spermatorrhoea it may be given with benefit

R N Khory Vol II, p 407 8

ఖసబీజాని - గసగసాలు (క)

హింది - ఖసఖస, ఖసఖసకాఫల, మరాఠి - ఖసఖస, ఖస్ఫల, గుజరాతి - ఖసఖస, అఫీణనాడోడవ, మలయాలం - కసకస, ఖస, ఖసబీజం, కన్నడం - గసగసె (తగతే), ద్రావిడం - గసగస

శ్లో॥ ఉచ్యంతే ఖసబీజాని తే ఖాఖసతిలా అపి॥

ఖసబీజములు, ఖాఖసతిలలు అనునవి ఖసబీజనామములు.

ఖసబీజగుణములు

శ్లో॥ ఖసబీజాని బల్యాని వృష్యాణి సుగురూణి చ।
జనయంతి కఫంతాని శమయంతి సమీరణం॥

గసగసాలు గురుగుణమును గలిగియుండును బలమును గలుగ జేయును. శుక్రమును వృద్ధిబొందించును కఫమును వృద్ధిజేయును. వాతమును శమింపజేయును.

ఖసతిలః - గసగసాలకాయపైని బెరడు (ఖ)

శ్లో॥ తిలభేద ఖసతిలః ఖాఖసశ్చాపి స స్మృతః॥

తిలభేదము, ఖసతిలము, ఖాఖసము అనునవి ఖసతిల నామములు,

ఖసతిలగుణములు

శ్లో॥ స్యాత్ ఖాఖసఫలోద్భూతం వల్కలం శీతలం లఘు।
గ్రాహితిక్తం కషాయం చ వాతకృత్కఫకాసహృత్॥
ధాతూనాం శోషకం రూక్షం మదకృద్వాగ్వివర్ధనం।
ముహుర్మోహాకరం రుచ్యం సేవనాత్ పుంస్త్వనాశనం॥

గసగసాలకాయపైని బెరడు తిక్తరసమును, కషాయానురసమును, లఘురూక్షగుణములను, శీతవీర్యమును గలిగియుండును మలమును నిరోధించును రుచిని బుట్టించును ధాతువులను శోషింపజేయును మత్తును గలిగించును వాక్కును వృద్ధిబొందించును తరచు మూర్ఛను గలిగించును. హెచ్చుగ సేవించిన పుంస్త్వమును బోగొట్టును వాతమును వృద్ధిజేయును కఫమును శమింపజేయును. కాసమును బోగొట్టును

అహిఫేనం - నల్లమందు (గ)

N O Papaveraceae

హింది - అఫీమ్, పోస్తకోడోఢే, మరాఠి - అఫూ, గుజరాతి - అఫీణ, అఫీణనా, డోడవా, మలయాళం - కరుప్పు, కన్నడం - అఫీమ్, ద్రావిడం - అబిని, లాటిన్ - Papaver Somniferum, Eng Opium,

శ్లో॥ ఉక్తం ఖసఫలక్షీరం అఫూకమహిఫేనకం॥

ఖసఫలక్షీరము, అఫూకము, అహిఫేనకము అనునవి యహిఫేన నామములు.

అహిఫేనగుణములు

శ్లో॥ అఫూకం శోషణం గ్రాహి శ్లేష్మఘ్నం వాతపిత్తలం।
తథాఖసఫలోద్భూత వల్కలప్రాయ మిత్యపి॥

నల్లమందు ధాతువులను శోషింపజేయును. మలమును నిరోధించును. వాతపిత్తములను వృద్ధిజేయును. శ్లేష్మమును శమింపజేయును. మరియు గసగసాలకాయపైని బెరడునకు జెప్పిన గుణములనుగూడ గలిగియుండును

విశేషాంశములు (గ)

(1) ప్రసిద్ధనామములు

పరిచయబోధకములు ఖసఫలక్షీరము, అహిఫేనకము.

(2) శబ్దార్థములు

ఖసఫలక్షీరము - గసగసాల పండ్లనుండి పాలవలె స్రవించునది. అహిఫేనకము - పాముయొక్క నోటినుండి గ్రక్కబడు నురుగువంటి చొంగవలె నుండునది.

(3) భేదములు

"జారణో మారణశ్చైవ ధారణ స్సారణస్తథా।
అహిఫేన శ్చతుర్థోక్తో గుణాం స్తస్యబ్రవీమితే॥ శ్వేత

వర్ణో జారణః స్యాత్ భుక్తమన్నం చ జారయేత్।
మృతిప్రదః కృష్ణవర్ణో మారణస్తు ప్రకీర్తితః॥ జరా
నాశకరః పీతోధారణః సంప్రకీర్తితః। చిత్రవర్ణః
సారణః స్యాన్మలసారణకార్యతః॥''

నల్లమందు వ్యవాయి ద్రవ్యములందును, ఉపవిషము లందును పరిగణింపబడుచున్నది ఇది ''జారణము, మారణము, ధారణము, సారణము'' అని నాలుగు విధములుగా నుండును. అందు జారణమనునది తెల్లగనుండును. ఇది భుజించిన యాహారమును జీర్ణింపజేయును మారణమను నది నల్లగనుండును ఇది మరణమును గలిగించును. ధారణ మనునది పసుపుపచ్చగ నుండును ఇది ముసలితనమును బోగొట్టును సారణమనునది అనేకవర్ణములను గలిగియుం డును ఇది మలమును బయటకు వెడలింపజేయును ని-ర.

(4) విశేషగుణములు

వెంటనే శుక్రమును గలిగించును. సన్నిపాతమును బోగొట్టును. రా-ని., మధురానురసమును గలిగియుండును. సంతోషమును గలిగించును. నేత్రములకు మత్తును (దృష్టి మాంద్యమును) గలిగించును. శుక్రమును స్తంభింప జేయును. క్రిములు, పాండువు, ప్రమేహము, శ్వాసము, కాసము, ప్లీహాభివృద్ధి, ధాతుక్షయము వీనిని బోగొట్టును. ని-ర.

(5) అహిఫేన శోధన విధానము

''అహిఫేనం శృంగబేర రసైర్భావ్యం త్రిసప్తధా।
శుధ్యత్యుక్తేషు రోగేషు యోజయేత్తు విధానతః॥''

నల్లమందును శుంఠిరసముతో నిరువదియొక్క మార్లు భావనజేసిన శుద్ధియగును. ఈ విధముగ శుద్ధిజేసిన పిమ్మట నల్లమందును ఔషధ యోగములందు జేర్చుకొనవలెను (విరుగుడు శుంఠి) ఆ-ప్ర.

(6) అహిఫేనాతియోగముచే గలుగు వికారములు

''అహిఫేనే మూర్ధ గురుతా భ్రమ ఆధ్మానమేవ చ।
కృచ్ఛ్రశ్వాసో భవేదోష్ఠ ముఖ నేత్రేషు కృష్ణతా॥
అతిస్వేదోఽంగశైథిల్యం శైత్యం స్యాద్ధస్త
పాదయోః॥'' అ-మం.

నల్లమందు నతిగా సేవించినప్పుడు తల బరువెక్కుట, భ్రమ, కడుపుబ్బరింపు, కష్టమైన శ్వాస, ఓష్ఠములందు ముఖమునందు, నేత్రములందు నల్లని వర్ణమేర్పడుట, అధిక స్వేదము, అంగశైథిల్యము, హస్త పాదములు చల్లగానుండుట అను వికారములు సంభవించును.

(7) అహిఫేన విషశాన్తి

''బృహత్ క్షుద్రా రసం దుగ్ధం పలమాత్రం నిషే
వణాత్। నాగఫేన విషం యాతి సజీవతి చిరం
పుమాన్॥'' అ-మం

పెద్దవాకుడుకాయల రసమొక పలము చొప్పున ఆవుపాలతో గలిపి ప్రతినిత్యము సేవించినచో నల్లమందు విషమువల్ల నేర్పడిన వికారములు శమించును.

(8) ప్రయోగములు

1. రక్తపీనసమందు అహిఫేన ప్రయోగము

''రక్తపీనసకును యుక్తంబు కర్పూరమును శుద్ధి
గావించి మోదమలర। పాత నల్లమందును నివి పంగ
నొకటి పటికెఁ పొంగించి యది రెండుపాళ్లు నావు।
వెన్నతోడుత కంచానవేసి నూరి కన్నులకు బెట్ట
రక్తంపు కాసమానును॥''

శుద్ధిజేసిన కర్పూరము ఒకభాగము, పాతనల్లమందు ఒకభాగము, పొంగించిన పటికారము రెండుభాగములు ఇటుల గ్రహించి, మెత్తగ చూర్ణించి, కంచు కించమునందు బెట్టి యావు వెన్నతో మెత్తగా కలియువరకు చేతితో రుద్ది కన్నులకు అంజనము జేసిన రక్తపీనసము బోవును ఆం-వై-చిం పుట 97

2 ప్రవాహిక - అతిసారములందు అహిఫేన ప్రయోగము.

చింతపండులోని మెత్తని గుజ్జు, రాతిసున్నము, నల్లమందు వీనిని తగుమాత్రము గ్రహించి చేతితో మెత్తగా నలిపి కుంకుడుగింజలంత మాత్రలుజేసి దినమునకు మూడుపూటల మూడుమాత్రలు చొప్పున ఇచ్చిన ప్రవాహిక, అతిసారమును శీఘ్రముగ శమించును

(అనుభూతము)

3. అభిష్యందము (కండ్లకలక)నందు అహిఫేన ప్రయోగము.

నల్లమందును చనుబాలతో నరుగదీసి కనురెప్పలచుట్టును బట్టు వేసిన కండ్లకలకయందు కలుగు పోటు, స్రావము, కండ్లయందలి యెరుపు ఇవి శమించును. (అనుభూతము),

(9) యోగములు

1. క్షీరవటిక

శ్లో॥ గృహీత్వాదరదాత్కర్షం తదర్ధం దేవపుష్పకం। ఫణి
ఫేనం విషం జాతీ ఫలం ధుస్తూర బీజకం॥ సమ్మర్ద్య
విజయాద్రావైః ముద్గమాత్రాం వటీం చరేత్। అను
పానం ప్రదాతవ్యం శోథే క్షీరం భిషగ్వరైః॥ గ్రహ
ణ్యాం విజయాక్వాథః పథ్యం దుగ్ధాన్నమేవ చ। జలం చ
లవణం చాపి వర్జనీయం విశేషతః॥ ప్రబలాయాముద
న్యాయాం సలిలం నారికేళజం। పాతవ్యం వటికాహ్యైషా
శోథం హన్తి న సంశయః॥ గ్రహణీ మతిసారం చ
జ్వరం జీర్ణం నిహన్తి చ॥ భై-ర-శోథ.

శుద్ధిజేసిన హింగుళము 1 తులము, లవంగములు ½ తులము, నల్లమందు ½ తులము, శుద్ధిజేసిన వత్సనాభి ½ తులము, జాజికాయలు ½ తులము, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలు ½ తులము ఇటుల గ్రహించి, తొలుత హింగుళమును ఖల్వమునందు మెత్తగా నూరి అందు నల్లమందును, మిగిలిన ద్రవ్యముల చూర్ణములను జేర్చి గంజాయాకు కషాయముతో జక్కగా మూడుదినములు మర్దించి పెసరగింజ ప్రమాణమున మాత్రలు జేయవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది క్షీరవటిక యనబడును. దీనిని ఒక్కొక్క మాత్రచొప్పున శోథయందు క్షీరానుపానముతో సేవించవలెను. గ్రహణీరోగమున గంజాయాకు కషాయముయొక్క అనుపానముతో సేవించవలెను. పాలు అన్నమును పథ్యముగా దీసుకొనవలెను. జలపానమును, లవణసేవయు వర్జింపవలెను. తృష్ణ హెచ్చుగానున్నచో నారికేళోదకమును సేవించవలెను. ఇయ్యది గ్రహణీరోగమును, అతిసారమును, జీర్ణజ్వరమును బోగొట్టును.

2. శశిప్రభావటిక

శ్లో॥ భుజంగఫేనం మధుకంఘనంచ కోలాస్థి శస్యం సమ
భాగమేవ। ఆజాయతోయేన విమర్ద్యఖల్వే ద్విరక్త
మానావటికా విరచ్యా తమాంసి నైశాని శశిప్రభైవ
హన్యాద్ధి కాసాదిక మామవాతం॥ భై-ర కాస

నల్లమందు, అతిమధురము, తుంగముస్తలు, రేగుగింజలలోని పప్పు వీనిని సమాంశములుగ గ్రహించి, తొలుత నల్లమందును జలముతో ఖల్వమున మెత్తిగా నూరి, పిమ్మట మిగిలిన ద్రవ్యముల చూర్ణమును అందు జేర్చి చక్కగా మర్దించి రెండు రత్తికల పరిమితిని మాత్రలు జేయవలెను ఇయ్యది శశిప్రభావటిక యనబడును. దీనిని ఒక్కొక్క మాత్ర చొప్పున సేవించిన కాసము, ఆమవాతము, శూల, గళ రోగ మును శమించును

3 అహిఫేనాసవము

శ్లో॥ తులాం మధూకమద్యస్య శుభేభాండే పరిక్షిపేత్।
ఫణిఫేనస్యకుడవం ముస్తకం ఫల సమ్మితం॥
జాతీఫలంచేంద్రయవం తథైలాంతత్రదాపయేత్।
రుద్ధ్వాభాండం మాసమాత్రంయత్నత పరిరక్షయేత్॥
హన్త్యతీసార మత్యుగ్రం విషూచీ మపిదారుణాం॥
భై-ర అతీసార.

ఇప్పకల్లు 100 పలములు గ్రహించి, యొక భాండమునందు జేర్చి అందు 4 పలములు నల్లమందును, 1 పలము తుంగముస్తల చూర్ణ మును, 1 పలము జాజికాయల చూర్ణమును, 1 పలము కొడిశ పాల గింజల చూర్ణమును, 1 పలము ఏలకుల చూర్ణమును కలిపి ఆసవవిధాన

మున బంధించి యొకమాసము అటులనే యుంచవలెను. పిమ్మట వేరొకపాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను ఇటుల సిద్ధముజేయ బడినట్టిది అహిఫేనాసవ మనబడును దీనిని 2 బిందువుల పరిమితిని సేవించిన అతీసారము, విషూచికయు శమించును

(10) **Physiological action** —Opium in medicinal doses at first stimulates the brain, heart and respiration, this effect is soon followed by general depression Generally opium is analgesic, hypnotic, anti spasmodic, diphoretic, narcotic and cerebral depressant Its chief action is on the cerebro spinal system and through the nerves, it acts upon all the organs of the body It affects the ganglia at the base of the brain, giving rise to contracted pupils, vomitting and slow respiration, under its use the grey matter of the cord is first stimulated and there are increased reflexes This is soon followed by depression as evidenced by the lowering of perception and sensation, the cutaneous vessels are dilated at first, as shown by a sense of heat felt on the external ear, itching and rose coloured eruptions This is followed by pallor and coldness of the limbs and fingers The generative organs are stimulated In medicinal doses taken for sometime, it effects all the secretions except milk and sweat which are increased It causes dryness of the mouth and throat, lessens the secretion of the stomach and thus in pairs appetite The secretions of the stomach and thus impairs appetite The secretion of the bile is also diminished and constipation results The action of the heart is increased and there is increased arterial tension The cerebral functions are at first exhilerated, the ideas flow rapidly and there is a sort of wild intoxication This is soon followed by dreams and often followed by drowsiness and sound sleep, often disturbed by dreams and often followed on waking by

headache, constipation, indigestion and depression of spirits If any pain is present it is relieved but a larger dose will be necessary on subsequent occasions In full doses the cerebral symptoms are accentuated, but the stimulation is of short duration The after-effects become more marked The mouth becomes very dry, digestion is impaired, there is nausea, vomitting and profuse sweat The oxidation is interfered with, and there is loss of body heat The pupils are contracted, there is intense itching of the nose with retention of urine The cerebral depression is soon followed by headache vertigo, slow and laborious respiration In poisonous doses sterterous breathing and coma supervene, followed by feeble pulse, cold clammy perspiration, contracted pupils followed by dilation as the end approaches, cyanosis of the face and fingers followed by abolished reflexes, deep coma paralysis of the respiratory centres and death

Therapeutic uses —Opium is given to relieve severe pain from any cause, except in cerebritis and to allay any irritation As an antispasmodic it is extensively used It allays irritation and produces sleep in insomnia, sciatica, neuralgia, lumbago, cancer, intestinal, renal or hepatic colic calculi etc, also in tetanus in morbid states of the abdominal viscera, as gastritis, gastrodynia, hernia and in diseases of the urino genital system To check excessive secretion it is largely used in diarrhoea, dysentery, nervous and sympathetic vomitting and in excessive expectoration, also in diabetis, ptyalism and leucorrhoea

—R N Khory II p 49

ధత్తూరః - ఉన్మత్త

N. O. Sonalaceae.

హిందీ - ధతూరా, మరాఠీ - ధోత్రా, గుజరాతీ - ధంతురా, మలయాళం - ఉమ్మత్తు, కర్ణాటకం - ఉమ్మత్తి, ద్రావిడం - ఉమ్మత్త, లాటిన్ - Datura alba, Eng Stramonium

శ్లో॥ ధత్తూరోధూర్తధుస్తూరా ఉన్మత్తః కనకాహ్వయః।
దేవతా కితవస్తూరీ మహామోహీశివప్రియః॥
మాతులో మదనశ్చ ॥

ధత్తూరము, ధూర్తము, ధుస్తూరము, ఉన్మత్తము, కనకము, దేవత, కితవము, తూరి, మహామోహి, శివప్రియము అనునవి ధత్తూర నామములు.

ధత్తూర గుణములు

శ్లో॥ ధత్తూరోమదవర్ణాగ్ని వాతకృజ్జ్వర కుష్ఠనుత్।
కషాయో మధుర స్తిక్తోయూకాలిక్షా వినాశనః॥
ఉష్ణోగురుర్వ్రణశ్లేష్మ కండూకృమి విషాపహః॥

ఉన్మత్త కషాయరసమును, మధురతిక్తానురసములను, గురుగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును మత్తును, వర్ణమును, అగ్నిదీపనమును గలిగించును వాతమును వృద్ధిబొందించును కఫమును శమింపజేయును. జ్వరము, కుష్ఠము, యూకాలిక్షాదికృములు, వ్రణము, కండు, కృమిరోగము, విషము అను నీ వ్యాధులను బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

శివప్రియము. (కంటఫల ఘంటాపుష్ప)

(గ) గుణబోధకములు

ఉన్మత్తము మహామోహము (పురీమోహ హ. కర్చూఘ్న. సవిష.)

(2) శబ్దార్థములు

శివప్రియము - ఈశ్వరునికి ప్రియమగునది. కంటఫల - ముండ్లతో కూడిన ఫలములనుగలది. ఘంటాపుష్ప- గంటవంటి యాకృతిగల పుష్పములతో కూడియుండునది ఉన్మత్త-మత్తును గలిగించునది మహామోహము - విశేషముగా మూర్ఛను గలిగించునది. పురీమోహము-పురమును మోహింపజేయునది. కర్చూఘ్న - కచ్చువును బోగొట్టునది. సవిష - విషముతో కూడి యుండునది

(3) భేదములు

ఇది శ్వేతము, నీలము, కృష్ణము, లోహితము, పీతము "సితనీల కృష్ణలోహితపీత ప్రసవాశ్చసంతిధత్తూరాః। సామాన్యగుణోపేతాః తేషుగుణాఢ్యస్తు కృష్ణకుసుమః స్యాత్॥" (శా-ని) యని పుష్పములయొక్క వర్ణభేదముచే

నైదువిధములుగానుండి కొంచెము ఎత్తుగా బెరుగు క్షుప జాతిలో నుత్పత్తిగలిగి యుపవిషాంతర్గతమై శ్వాసకాసహర-మాదకర ద్రవ్యములలో గణింపబడుచున్నది. ఈ పైనిరూపణమునుబట్టి వీనిలో కృష్ణపుష్పధత్తూరము శ్రేష్ఠమైనదిగా తెలియగలదు మరియు వీనిలో తెల్లనిది విశేషముగా నెల్ల చోటులను, నల్లనిది యరుదుగా నచ్చటచ్చటను ఉత్పత్తి యగుచుండును. వీనిలో నీ రెండు భేదములే గానబడుచున్నవి గాని మిగిలినవానికి ఉత్పత్త్యాదులు తెలియకున్నవి దీని పువ్వులు గంటవలె పొడవుగనుండును కాయలు గుండ్రముగను చుట్టును ముండ్లతోఁగూడినవిగను నుండును. ఆకులు కొంచెము విశాలముగనుండును. పుష్పములను శివార్చనకై యుపయోగించుదురు వైద్యమునందు దీని ప్రతియంగమును విశేషముగా శ్వాసకాసలయం దుపయోగింపబడుచున్నను, సామాన్యముగా జ్వరాది వ్యాధులందుగూడ నుపయోగింపబడుచున్నవి. ఇది సమూలముగ విషగుణము గలిగియున్నట్లు తెలియుచున్నను దీని బీజములు విశేషముగా నట్టి గుణమును గలిగియుండును. ఇందుచేతనే వీనిని ఔషధ యోగములందు జేర్చుకొనుటకుముందుగా శుద్ధిజేయుదురు ఇవి విశేషముగా మత్తును గలిగించును పుష్పములను, పత్రములను శ్వాసరోగమునందు ధూమపానముకై యుపయోగించుదురు. ఇందువలన తత్కాలోపశమనముగలుగును. ఇది స్వయముగా విషద్రవ్యమైనను అలర్కాది విషములలో విషహరౌషధముగా ప్రయోగింపబడుచున్నది మరియు నీ ద్రవ్యము బాహ్యముగ శోఫ, యూకలిక్షాది

కృమి, శూల మొదలగువానియందు లేపరూపమున నుప యోగింపబడుచున్నది ఇది గర్భస్రావమును గలిగించునని గొందరు జెప్పుదురు దీని ప్రయోగముచే గలిగిన మదము నందు చక్కెరనుజేర్చిన పాలను సేవించిన మదశాంతి గలుగునని నిఘంటు ఆదర్శమునందు జెప్పబడినది

(4) విశేషగుణములు

(క) కటురసమును గలిగియుండును లేపనముచే కుష్ఠమును, ప్రభావముచే జ్వరమును బోగొట్టును ధ-ని, పిత్తమును వృద్ధిబొందించును, దుష్టరక్తమును బోగొట్టును శో-ని, కామిలను, అర్శస్సును బోగొట్టును గ-ని, జార రాగ్నిని వృద్ధిబొందించును ని-ర

(ఖ) కృష్ణధుత్తూర - విశేషముగ కటురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును కాంతిని, శ్రమను గలిగిం చును వ్రణమును, కుష్ఠమును, కచ్ఛువును, కండువును, జ్వరమును బోగొట్టును రా-ని.

(5) ధత్తూరబీజ శోధన విధానము

"ధత్తూరాదేశ్చయద్బీజం అన్యచ్చోపవిషం చ యత్। క్షీరేణ పాచయేత్ డోలాయంత్రేణ శుద్ధి మాప్నుయాత్॥"

ఉమ్మెత్త మొదలగు నుపవిషముల బీజములను డోలాయంత్రమున పాలతో వండిన శుద్ధియగును   సా-కా

(6) ధత్తూర విషాతియోగమున గలుగు వికారములు

''ధూర్తబీజేఽతి తృష్ణాస్యాద్భ్రమః స్వేదః ప్రలాపకః। మూర్ఛాతికృచ్ఛ్రశ్వాసశ్చ మోహ ఆక్షేపకస్తథా''॥ అ-మం.

అధికమైన దప్పి, భ్రమ, స్వేదము, ప్రలాపము, మూర్ఛ, కష్టమైన శ్వాస, మోహము, ఆక్షేపకము అనునవి ధత్తూరవిషాతియోగమున గలుగును

(7) ధత్తూర విషశాన్తి

''గోదుగ్ధం ప్రస్థమేకంతు శర్కరాయా పలద్వయం। తస్యపానాద్విషంయాతి ధత్తూరస్యచ నిశ్చితం॥'' అ-మం

ఒకప్రస్థ పరిమితిగల ఆవుపాలయందు రెండుపలముల చక్కెరను గలిపి పానముజేయుచుండినచో ధత్తూర విషవికారములు శమించును

(8) ప్రయోగములు

1 అలర్క విషమునందు ధత్తూరప్రయోగము.

''శ్వేతాం పునర్నవాంచాస్య దద్యాద్ధత్తూరకాయుతాం॥''

తెల్లగలిజేరు వేరును, ఉమ్మెత్తవేరును మెత్తగా నూరి కల్కము జేసి యిచ్చిన అలర్కవిషము శమించును సు-క-అ 6

2 ఇంద్రలుప్తమునందు ధత్తూర ప్రయోగము.

''రసేనవా ధత్తూరకస్య పత్రాణాం॥''

ఉమ్మెత్తాకుల రసమును లేపనముచేసిన ఇంద్రలుప్తము శమించును వా-ఉ.

3 వాతజనేత్ర రోగమునందు ధత్తూరప్రయోగము

''మూలంధుస్తూరకస్యవా। అంజనంచ హితంతేషాం
వాతినేత్రా మయాపహం॥''

ఉమ్మెత్తవేరు కల్కముతో అంజనము వేసిన వాతజనేత్రరోగము శమించును హా-సం

4 స్తనపీడయందు ధత్తూరప్రయోగము.

''నిశా కనకకల్కాభ్యాం లేపంప్రోక్తః స్తనార్తిహా॥''

పసపు, ఉమ్మెత్తయాకులు మెత్తగా నూరి లేపనముజేసిన స్తనపీడ శమించును భా-ప్ర

5 క్రిములయందు ధత్తూరప్రయోగము.

''ధత్తూర పత్రజంవాపి కృమినాశన ముత్తమం॥''

ఉమ్మెత్తాకుల రసమును లేపనముజేసిన వ్రణాదులందలి కృమి నశించును. బా-ప్ర

6 కర్ణనాడియందు ధత్తూరప్రయోగము.

''నిశాగంధ పలేపక్వం కటుతైలం పలాష్టకం।
దుస్తూరజపత్రరసే కర్ణనాడీ ప్రశామ్యతి॥''

పసపు, గంధకము ఒక్కొక్కపలము చొప్పున గ్రహించి కల్కముజేసి యెనిమిదిపలముల కటుతైలమునందు జేర్చి అందు ఉమ్మెత్తాకుల రసమును బోసి తైలపాకముజేసి కర్ణపూరణము జేసిన కర్ణనాడి శమించును. చ-ద.

7. శ్లీపదమునందు ధత్తూరప్రయోగము

"ధత్తూరకస్య బీజాని పిప్పలీ వర్ధమానవత్।
శీతోదకేన పీతాని శ్లీపదం శాంతిదారుణం॥"

ఉమ్మెత్తగింజలను వర్ధమానపిప్పలివలె శీతలోదకముతో సేవించిన దారుణమగు శ్లీపదముగూడ శమించును వం-సే

8. పిటికయందు ధత్తూర ప్రయోగము

"ధుస్తూరకశిఫాక్షుణ్ణా బద్ధాచ సంప్రణాశయేత్॥"

ఉమ్మెత్తవేరును మెత్తగానూరి పైని వేసి కట్టుగట్టిన పిటిక శమించును. గ-ని

(9) యోగములు

1. కనకాసవము

శ్లో॥ సంక్షుద్య కనకంశాఖా మూలపత్రఫలైః సహ।
తతఃచతుఃపలంగ్రాహ్యం వృషమూలత్వచ స్తథా॥
మధుకంమాగధీ వ్యాఘ్రీ కేసరం విశ్వభేషజం।
భార్గీతాలీస పత్రంచ సంచూర్ణ్యైషాం పలద్వయం॥
సంగృహ్యధాతకీప్రస్థం ద్రాక్షాయాః పలవింశతిం।
జలద్రోణ ద్వయందత్వా శర్కరాయాస్తులాంతథా॥
క్షౌద్రస్యార్ధ తులాంచాపి సర్వం సమ్మిశ్ర్యయత్నతః।
భాండే నిక్షిప్యచావృత్య నిదధ్యాన్మాసమాత్రకం॥
నిహన్తి నిఖిలాన్ శ్వాసాన్ కాసం యక్ష్మాణమేవచ।
క్షతక్షీణం జ్వరంజీర్ణం రక్తపిత్త మురఃక్షతం॥
భై-ర హిక్కా-శ్వాస.

నల్లయుమ్మెత్త (సమూలపత్రశాఖాఫల) 4 పలములు, ఆడ్డసరపు వేరుపై నుండు త్వక్కు 4 పలములు, అతిమధురము 2 పలములు, పిప్పళ్లు 2 పలములు, వాకుడు (సమూలము) 2 పలములు, నాగకేసరాలు 2 పలములు, శుంఠి 2 పలములు, గంటుభారంగి 2 పలములు, తాలీస పత్రి 2 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించవలెను ఒక భాండమునందు 32 ప్రస్థములు జలమును బోసి అందు 100 పలముల చక్కెరను కలిపి, పిమ్మట పై చూర్ణమును, 20 పలములు గింజలుదీసి శుభ్రపరచిన ద్రాక్షపండ్లను, 50 పలములు తేనెను, 1 ప్రస్థము ఆరె పువ్వును జేర్చి, వీనినన్నింటిని బాగుగా కలియగలిపి ఆసవ విధానమున బంధించి యొకమాస మటులనే యుంచవలెను పిమ్మట వేరొక పాత్ర లోనికి వడియగట్టవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది కనకాసవమన బడును దీనిని 1 ఔన్సు మోతాదు చొప్పున సేవించిన శ్వాస, కాస, రాజయక్ష్మ, క్షతక్షైణ్యము, జీర్ణజ్వరము, రక్తపిత్తము, ఉరఃక్షతము ఇయ్యవి శమించును

2 ధత్తూర తైలము

శ్లో॥ ధుస్తూరపత్రకల్కేన తద్రసేనచ సాధితం ।
తైల మభ్యంగమాత్రేణ యూకాంనాశయతి ధ్రువం॥

ఉమ్మెత్తాకుల కల్కము ¼ భాగము, ఉమ్మెత్తాకుల రసము 4 భాగములు, తిలతైలము 1 భాగము ఇటుల నొకపాత్రలో జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను దీనిని శిరస్సున కభ్యంగముజేసిన పేను నశించును

3. మహాకనక తైలము

శ్లో॥ కనకస్య రసప్రస్థం ప్రస్థంవర్షాభువ స్తథా।
నిర్గుండీ స్వరసప్రస్థం దశమూలరసస్యచ॥

పారిభద్ర రసప్రస్థం ప్రస్థం వరుణకస్యచ।
తైలప్రస్థంసమాదాయ భిషక్ యత్నాత్ విపాచయేత్।
కల్కైర్ద్ధపలై రేతైః శుంఠీమరిచసైంధవైః।
పునర్న్నవా కర్కటక శేలుత్వక్ పిప్పలీయుగైః॥
తత్సాధుసిద్ధం విజ్ఞాయ శుభేపాత్రే నిధాపయేత్।
వాతశ్లేష్మకృతంసర్వం ఆమవాతం భగందరం॥
సన్నిపాతిభవం రోగం శోధమాశు వినాశయేత్।
యేకేచిద్వ్యాధయస్సన్తి శ్లైష్మికాః సాన్నిపాతికాః॥
తాన్ సర్వాన్నాశయత్యాశు సూర్యస్తమ ఇవోదితః॥
భై-ర. శిరోరోగ

ఈ మ్మెత్తాకులరసము 1 ప్రస్థము గజ్జేరువేళ్ల రసము 1 ప్రస్థము, వావిలాకు రసము 1 ప్రస్థము, దశమూల కషాయము 1 ప్రస్థము, బాడిద చెక్క రసము 1 ప్రస్థము, ఉలిమిరిచెక్క రసము 1 ప్రస్థము, తిల తైలము 1 ప్రస్థము ఇటుల నొకపాత్రలో జేర్చి, అందు శుంఠి ½ పలము, మిరియాలు ½ పలము, సైంధవలవణము ½ పలము, గజ్జేరువేరు ½ పలము, కర్కాటకశృంగి ½ పలము, నక్కెరపట్ట ½ పలము, పిప్పళ్లు ½ పలము, గజపిప్పలి ½ పలము వీనిని మెత్తగా దంచి సిద్ధముజేసిన కల్కమును గూడ జేర్చి మందాగ్నిచె తైలపాకముజేసి వడియగట్టవలెను ఇటుల సిద్ధముచేయబడినట్టిది మహాశనక తైలమనబడును దీనిని అభ్యంగముజేసిన ఆమవాతము, భగందరము, శోధ, శిరశ్శూల, కర్ణశూల మున్నగునవి శమించును

(10) Actions and uses —Narcotic and anodyne, other properties are similar to those of belladonna, but stronger It affects sympathetic nervous system, but not the motor or sensory nerves In full doses the heart's actions become irregular and there is a furious delirium.

Like atropin and by oscyamin and duboisive it acts as a mydriatic As an antispasmodic, it is given in hepatic, colic, laryngeal cough, chorea stammering etc In dysmenorrhoea, neuralgiatic douloureux and sciatica it is very useful In nymphomania and in purpural mania with a tendency to suicide it is given with benefit Pulvis stramonii compositus is burned on the plate and the fumes inhaled, cigarettes of dhatura tatula are used in nervous attacks of asthma Externally a paste of the seeds is used in urticaria and other skin diseases due to the pressure of lice or other animal parasites It is also applied in decayed teeth and to relieve tooth ache Dhatura seeds are frequently used in India for criminal purposes The natives apply a medicated oil to the head in headache, to enlarged testicles and boils, and to the skin in skin diseases as pediculi, lice and psoriasis Datura juice with the root of boerhavia, diffusa (satodi) and opium is used as an application for the relief of rheumatic pains and swelling over the hand and feet In haemorrhoides fissures and other painful diseases of the rectum, leading to tenusmus, its application as a local anodyne ointment gives relief

—*R N Khory II, p 442*

దన్తీ (లఘ్వీ) - నేపాళపుచెట్టు (చిన్నది) (క)

N O Euphorbiaceae.

హిందీ - తిరీఫల, దన్తీ, మరాఠీ - లఘుదంతీ, గుజరాతీ- నేపాళా నామూళ, మలయాళం - నేర్వాళం, కర్ణాటకం - నేపాల, ద్రావిడం - వాళం, లాటిన్ - Croton Triglium

శ్లో॥ లఘ్వీదన్తీ విశల్యాచ స్యాదుదుంబరపర్ణ్యపి ।
తథైరండఫలా శీఘ్రా శ్యేనఘంటాఘుణప్రియా॥

వారాహాంగీచ కధితా నికుంభశ్చ మకూలకః॥

విశల్య, ఉదుంబరపర్ణి, ఏరండఫల, శీఘ్ర, శ్యేనఘంట, ఘుణ ప్రియ, వారాహాంగి, నికుంభ, మకూలకము అనునవి లఘుదన్తీ నామములు.

బృహద్దన్తీ - పెద్దనేపాళము (ఖ)

శ్లో॥ ద్రవన్తీ శంబరాచిత్రా ప్రత్యక్పర్ణ్యాఖుపర్ణ్యపి।
చిత్రోపచిత్రా న్యగ్రోధీ సుతశ్రేణీతథావృషా॥

ద్రవన్తి, శంబర, చిత్ర, ప్రత్యక్పర్ణి, ఆఖుపర్ణి, చిత్రోపచిత్ర, న్యగ్రోధి, సుతశ్రేణి, వృష యనునవి బృహద్దన్తీ నామములు

దన్తిద్వయ గుణములు

శ్లో॥ దన్తీద్వయం సరంపాకే రసేచ కటుదీపనం।
గుదాంకురాశ్మ శూలార్శః కండుకుష్ఠ విదాహనుత్॥
తీక్ష్ణోష్ణం హన్తిపిత్తాస్ర కఫశోథోదర క్రిమీన్॥

రెండువిధములగు నేపాళపు చెట్లును కటురసమును, సరతీక్ష్ణగుణములను, ఉష్ణవీర్యమును, కటువిపాకమును గలిగియుండును జాఠరాగ్నిని వృద్ధిబొందించును కఫమును శమింపజేయును అర్శస్సు, అశ్మరి, శూల, కండు, కుష్ఠము, విదాహము, రక్తపిత్తము, ఉదరము, క్రిమి యను నీ వ్యాధులను బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయ బోధకములు

(లఘు) ఉదుంబరపర్ణి. ఏరండఫల. వారాహాంగి. నికుంభ. (ప్రత్యక్పర్ణి.) (బృహత్) - ద్రవన్తి. ప్రత్యక్పర్ణి,

ఆఖుపర్ణి. చిత్రోపచిత్ర. సుతశ్రేణి. (గుచ్ఛఫల. దుగ్ధగర్భ)

(ఖ) గుణబోధకములు

(లఘు) - విశల్య (రూక్ష. రేచని. మధుపుష్ప)
(బృహత్) - (రేచని విషభద్ర.)

(2) శబ్దార్థములు

ఉదుంబరపర్ణి - మేడి (అత్తి) యాకులవంటి యాకులనుగలది ఏరండఫల - ఆముదపు కాయలవంటి కాయలనుగలది వారాహాంగి - పందిరోమములవంటి రోమములతోగూడిన కాయలనుగలది నికుంభ - కడవను పూరింపదగినంత పాలతోగూడియుండునది అనగా హెచ్చుగ పాలనుగలది ప్రత్యక్పర్ణి - క్రిందుగా వాలియుండునట్టి పత్రములనుగలది ద్రవన్తి - పాలను స్రవించునది ఆఖుపర్ణి - ఎలుకచెవినిబోలిన ఆకులను గలది చిత్రోపచిత్ర - అనేకవర్ణములతోగూడిన పత్రములను (లేక) పుష్పములనుగలది సుతశ్రేణి - ఒక వరుసగనుండునట్టి బీజములతో గూడిన కాయలను గలది గుచ్ఛఫల - గుత్తులు గుత్తులుగ నుండునట్టి కాయలతోగూడియుండునది దుగ్ధగర్భ - లోపలిభాగమున పాలతో నిండియుండునది విశల్య - శల్యమువలె బాధించునట్టి దోషములను బయటకు శోధనరూపమున తొలగించునది రూక్ష - రూక్షగుణముగలది రేచని - మలరేచనము జేయునది మధుపుష్ప - మధురరసముగల పుష్పములనుగలది. విషభద్ర - బీజమునకు లోపలిభాగము విషముతో గూడి యుండునది

(3) భేదములు

ఇది హ్రస్వ - దీర్ఘభేదముచే రెండు విధములుగా నుండి కొంచెము ఎత్తుగ బెరుగు వృక్షజాతులలో నుత్పత్తి గలిగి యుప విషాన్తర్గతమై తీక్ష్ణవిరేచనకర ద్రవ్యములలో నొకటిగా గణింపబడుచున్నది పై శబ్దములనుబట్టి చిన్న జాతి నేపాళపుచెట్టు మేడియాకులవంటి యాకులను గలిగి యుండుననియు, ఆ యాకులుగూడ క్రిందకు వ్రాలియుండు ననియు, దీనికాయలు ఆముదపు కాయలవలె నుండి పై భాగమున గరకుగానుండు రోమములను గలిగియుండు ననియు దెలియుచున్నది మరియు నందు పెద్దజాతి నేపాళపుచెట్టు ఎలుకచెవి యాకారమును బోలిన యాకులను గలిగియుండుననియు ఆయాకులపై ననేకరంగులతో గూడిన మచ్చలుండుననియు, ఇవిగూడ చిన్నజాతి యాకులవలెనే క్రిందికి వ్రాలియుండుననియు, దీని కాయలు గుత్తులు గుత్తులుగా నుత్పత్తియై ఒక వరుసదేరిన బీజములను లోనగలిగి యుండుననియు దెలియుచున్నది ఈ రెండు వృక్షములు పాలను స్రవించునవిగనే వర్ణింపబడినవి అయితే వైద్యక శబ్దసింధువునందు చిన్నజాతిచెట్టు ఉదుంబరదలయనియు, పెద్దజాతిచెట్టు ఏరండదలయనియు చెప్పబడినవి ఇట్టులనే యితర నిదర్శనములను బట్టి జూడ వీటికి నిజమైన స్వరూప మెట్లుండునదియు స్పష్టముగ దెలియకున్నది మరియు నీ జాతి వృక్షములు గ్రామములందు బెరుగు నితర వృక్షముల వలెగాక కేవలము అరణ్యములందు బెరుగునవిగా దెలియ గలదు. ఇదియునుగాక వీని బీజములుమాత్రమే వైద్య

మునందు విశేష ప్రయోగమును గలిగియున్నవిగాని యితరాంగముల కంతగా ప్రయోగములు గానరాకుండుటను బట్టిగూడ వీటి స్వరూపమును దెలుసుకొనుటకు వీలుగానున్నది అయితే గ్రామపు పొలిమేరలలో మనకు సామాన్యముగ గానిపించు చిన్ననేపాళము లేక, సీమ నేపాళము, పెద్ద నేపాళము అను వృక్షములు ఈ పై జాతిలో చేరనట్లుగా దెలియగలదు అందు చిన్ననేపాళపు మొక్కలు ఒకటి లేక ఒకటిన్నరగజమెత్తు గలిగి గుబురుగా బెరుగును. దీని యాకులు కొంచెము పొడవుగనుండు నాళముతోగూడి కొంచెము వెడల్పుగను గుండ్రముగను నుండును ఆకులకు చుట్టును చిన్న చిన్న కోతలుండును. నాళమంతయు నెర్రని నూగు గలిగియుండును ఈ నాళమును విరచినచో తెల్లనిపాలు కారును. ఈ పాలను గ్రామస్థులు కడుపునొప్పి వచ్చినప్పుడు నాభికి చుట్టును లేపనముచేయుదురు కాయలు జిల్లేడుపూ మొగ్గల యాకృతిని గలిగియుండును ఈ చెట్ల యొక్క ప్రయోగ మింతకంటె హెచ్చుగ గానరాదు పెద్ద నేపాళము అనునది చిన్నదానికంటె హెచ్చుగ నెత్తుగనే బెరుగును. దీని యాకులు గంగరావి యాకులను బోలియుండును కాయలు గుండ్రముగా గచ్చకాయలకంటె కొంచెము పెద్దవిగా నుండును దీని ప్రయోగమెట్టిదో గానరాదు. కావున పై శబ్దములందలి వర్ణనమునుబట్టి చూచినచో అసలు నేపాళపు చెట్లకును, గ్రామములందు గానుపించునట్టి సీమనేపాళము, పెద్దనేపాళము అను చెట్లకును భేదమున్నట్లు దెలియగలదు అందుచే నివి గ్రామములందు

గాక కేవలము అరణ్యములందు బెరుగు వృక్షములుగా దెలియగలదు. వీని బీజములు విషముతో సమానమైనవిగా "న విషం విషమిత్యాహు ర్జైపాలో విషముచ్యతే। శోధితశ్చ వికారేషు చమత్కృతికరః పరం॥" ని-ర —ఇట్లు వర్ణింపబడినవి. కావున వీటిని మందులలో నుపయోగించుటకు ముందుగా శుద్ధిజేసినచో నివి మిగుల నుపయోగకరములుగా నుండును. ఈ రెండు వృక్షములే గాకుండ "నాగదన్తి" యను మరియొక వృక్షము ఈ జాతిలోనే జేరినట్లుగా నిఘంటువులనుబట్టి దెలియుచున్నది ఇది మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతములందు మిగుల నెత్తుగానుండు వృక్షరూపమున బెరుగునదిగా వైద్యకశబ్దసింధువునందు వర్ణింపబడినది మరియు నిదిగూడ "విషౌషధి, విశోధిని" యను నామములనుబట్టి విషగుణములను గలిగియుండుననియు, దోషములను శోధించుననియు దెలియగలదు. దీని పుష్పములు తెల్లగ నుండుననియు, అందలి కేసరములు పాముదంతములవలె నుండుననియు ఇతర పర్యాయ నామములనుబట్టి దెలియుచున్నది ఇంతకంటె పరిచయమును గలిగించునట్టి యంశములు వేరుగా గానుపింపవు. దీని మూలమే గ్రాహ్యాంశముగా నిరూపింపబడినట్లు ప్రయోగములనుబట్టి దెలియగలదు. ఇక, దన్తి - బృహద్దన్తి యను వానియొక్క ప్రయోగములు రెండువిధములుగా గానుపించును ఇవి బీజరూపముగను, మూలరూపముగను గ్రహింపబడి ప్రయోగింపబడుచున్నవి. అందు దోషశోధనార్హములగు వ్యాధులందు బీజములును, తదితరవ్యాధులందు మూల

మును ప్రయోగింపబడుచున్నవి బీజములను ప్రయోగించునప్పుడు యథావతుగ శోధించియే వాడుకొనవలెను లేనిచో నివి విషసదృశములగుటచే ప్రాణమున కపాయమును గలిగించును. వ్యవహారమునందు వీటి కెట్టి ప్రయోగము నున్నట్లు గానరాదు వీనిలో భద్రదన్తి యను మరియొక భేదమున్నట్లుగా రాజనిఘంటుకారునిచే జెప్పబడినది. దీని పరిచయము గలిగించు విషయములు గానరాకుండుటచే నిది యెట్లుండునదియు వివరింప వీలుగాకున్నది. అయితే నిది బృహద్దన్తిలో నొకభేదమని వైద్యశబ్దసింధువునందు జెప్పబడియున్నది.

(4) విశేషగుణములు

(క) సామాన్య - ఆమదోషమును బోగొట్టును. రా-ని, కండువును, పామను బోగొట్టును గ-ని.

(ఖ) నాగదన్తి - కటురసమును, తిక్తానురసమును, రూక్షగుణమును గలిగియుండును మేధాశక్తిని వృద్ధి జేయును. ఆమమును పచింపజేయును. వాతకఫములను శమింపజేయును. విషమును, గుల్మమును, శూలను, ఉదరమును బోగొట్టును రా-ని.

(గ) భద్రదన్తి - కటురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. దోషములను శోధించును. క్రిములను, శూలను, కుష్ఠమును, ఆమమును ఉదరమును బోగొట్టును. ని-ర.

(ఘ) లఘుదన్తీబీజ - మధురరసమును, శీతవీర్యమును, మధురవిపాకమును గలిగియుండును మలమూత్రములను శోధించును. కఫమును శమింపజేయును. గరవిషమును, శోఫను బోగొట్టును భా-ప్ర

(చ) జయపాల (బృహద్దన్తీబీజ) - గురుస్నిగ్ధగుణములను గలిగియుండును దోషములను శోధించును. పిత్తకఫములను శమింపజేయును. భా-ప్ర, కటురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును జారరాగ్నిని వృద్ధిజేయును కఫవాతములను శమింపజేయును క్రిములను, ఉదరమును బోగొట్టును. ధ-ని, తీక్ష్ణగుణమును గలిగియుండును. ఉత్క్లేశమును గలిగించును రా-ని.

(ఛ) బీజతైల - ఇది మిగుల తీక్ష్ణమైన రేచన ద్రవ్యము ఆనాహము, ఉదరము, సన్న్యాసము, శిరోవ్యాధి, హనుస్తంభము, జ్వరము, ఉన్మాదము, ఏకాంగవాతము, ఆమవాతము, శోఫ, కాస అను నీ వ్యాధులను బోగొట్టును.
వై-శ-సిం.

(5) జేపాల (దన్తీబీజ) శోధన విధానము

"జేపాలం రహితం త్వగంకురరసజ్ఞాభిర్మలే
మాహిషే నిక్షిప్తం త్ర్యహముష్ణతోయ విమలం
ఖల్వే సవాసోఽర్దితం। లిప్తం నూతన ఖర్పరేషు
విగతస్నేహం రజః సంనిభం నింబూకాంబు విభా
వితం చ బహుశః శుద్ధం గుణాఢ్యం భవేత్॥"
ఆ-ప్ర.

నేపాళపుగింజలపైనుండు తోలును, మధ్యనుండు విత్తళములను తొలగించి, యా బీజములను గేదెపేడగలిపిన నీళ్లలో వేసి మూడు దినము లుంచవలెను పిమ్మట వాటి నుష్ణోదకముతో కడిగి యొక గుడ్డ యందు మూటగట్టి ఖల్వమునందుంచి మెత్తగా చితుకగొట్టవలెను. ఇటుల జేసన అందలి తైలము కొంత వస్త్రమునందు లగ్నమగును. పిమ్మట నా పిష్టమును ఒక క్రొత్త కుండకు లోపలిభాగమున బూసి యొకగోజుంచినచో అంగుండు తైలాంశమునంతను కుండ హరింప జేయును. తైలమును కుండ పీల్చుకొనగానే ఈ కల్కము పొడి పొడిగా రాలిపోవును ఈ విధముగా జేసినపిమ్మట నా చూర్ణమును ఖల్వమునం దుంచి జంబీరస్వరసముతో పలుమార్లు మర్దించవలెను ఇటుల జేసిన నేపాళపుగింజలు పరిశుద్ధములై యోగములందు జేర్చుకొన నర్హములగును.

(6) దన్తీ విషాతియోగముచే గలుగు వికారములు

"దన్తీ విషాతి యోగేతు వాన్తి ర్భ్రాన్తిశ్చ రేచనం॥
శూలాటోపౌ భృశం స్వేదః భవేద్దౌర్బల్య మేవ
చ॥"

అ-మం

అధికమైన వాన్తి, భ్రాన్తి, అధికవిరేచనములు, కడుపునొప్పి, ఉబ్బరింపు, అధికస్వేదము, దౌర్బల్యము అనునవి దన్తీ విషాతియోగ మున సంభవించును.

(7) దన్తీ విషశాన్తి

"ధాన్యకం సితయాయుక్తం దధినాసహాయః పిబేత్।
దన్తీబీజ వికారస్య నివృత్తి స్తస్యజాయతే॥"

అ-మం.

ధనియాల కల్కమును చక్కెరను గలిపి పెరుగుతో జేర్చి పానము జేసిన దన్తీ విషజవికారములు శమించును.

(8) ప్రయోగములు

1. అర్శోరోగమునందు దన్తిప్రయోగము.

> "త్రివృద్దన్తీ పలాశానాం । సుభృష్టం యమకేద
> ద్యాత్ శాకం దధిసరాయుతం॥"

తెగడ, నేపాళము, మోదుగ వీని పత్రములను తైలఘృతములతో భర్జనజేసి పెరుగుమీగడ నీళ్లతో గలిపి సేవించిన అర్శోరోగము శమించును చ-చి-అ 9.

2. దూష్యోదరమునందు దన్తిప్రయోగము.

> "దన్తీ ద్రవన్తీ ఫలజం తైలం దూష్యోదరేహితం॥"

నేపాళపు విత్తులు, ద్రవన్తి విత్తులు వీనినుండి గ్రహించిన తైలమును పానము చేయించిన దూష్యోదరము శమించును చ-చి-అ. 18

3. పాండురోగమునందు దన్తిప్రయోగము.

> "దన్త్యా శ్చతుష్పల రసైః పిష్టైః దన్తీ శలాటుభిః।
> తద్వత్ప్రస్థో ఘృతాత్సిద్ధః ప్లీహపాండ్వర్తిశోఫజిత్॥"

నాలుగు పలముల నేపాళపు కాయలను నేపాళపువేళ్ల రసముతో కల్కముగా నూరి, ఒకప్రస్థ పరిమితిగల ఘృతమునందు జేర్చి ఘృతపాక విధిననుసరించి పాకముజేసి సేవించిన ప్లీహావృద్ధి, పాండు, శోఫ శమించును చ-చి-అ 20.

4 కామిలయందు దన్తిప్రయోగము.

> "దన్త్యర్ధ పలకల్కం ద్విగుడం శీతవారిణా।
> కామిలీపిబేత్ ॥"

నేపాళపువేరు కల్కము అర్ధపలము, బెల్లము రెండుపలములు కలిపి శీతలజలముతో సేవించిన కామిల శమించును. చ-చి-అ 20.

5 గుల్మోదరములందు దన్తీప్రయోగము

"తయోః (దన్తీ ద్రవన్త్యోః) మూలాని సంగృహ్య
స్థిరాణి బహలాని చ। హస్తిదన్త ప్రకారాణి శ్యావ
తామ్రాణి బుద్ధిమాన్। పిప్పలీ మధులిప్తాని స్వేద
యేత్ మృత్కుశాంతరే। శోషయేదాతపేఽర్కా
గ్నౌ హతో హ్యేషాం వికాశితాం। దధితక్ర సురా
మండైః పిండమక్షసమం తయోః। పిబేత్ పీలు కోల
బదర పీలు శీధుభిరేవ చ। పిబే ద్గుల్మోదరీ దోషైః
అభిఖిన్నశ్చ యోనరః॥"

దన్తి, ద్రవన్తి యనువాని మూలములలో లావుగను, స్థిరముగను, ఏనుగుదంతపాకృతి గలవిగను, నల్లగను, తామ్రవర్ణముగను నుండువానిని గ్రహించి, పిప్పళ్లచూర్ణమును తేనెతో గలిపి యా వేళ్లకు బూసి, పిమ్మట దర్భలతో చుట్టబెట్టి పైని దళసరిగ మన్నుపూసి పుటపాకవిధి ననుసరించి స్వేదముజేయవలెను. తరువాత వాటిని గ్రహించి నిప్పుదగ్గర గాని, ఎండలోగాని యార్చబెట్టవలెను ఇట్లుల జేసినచో నీ ద్రవ్యముల కుండు వికాశి యను గుణము నశించిపోవును పిమ్మట పెరుగు, తక్రము, సురామండము అనువానిని తగుమాత్రము జేర్చి యా మూలములను కల్కమువలె మెత్తగా నూరవలెను ఇందుండి ఒకతులము ప్రమాణము తీసికొని చారపప్పు, రేగుపండ్లు, పెద్దరేగుపండ్లు, వరగోగుపండ్లు వీనితో జేసిన మద్యముతో సేవించిన గుల్మోదరములు శమించును చ-క-అ 12.

6. విరేచనార్థము దన్తీ ప్రయోగము.

"పాటయిత్వేక్షు కాండం వా కల్కేనా లిప్యచాం

తరా। స్వేదయిత్వా తత ఖాదేత్ సుఖం తేన విరిచ్యతే॥''

చెరకుముక్కలు రెండుగా చీల్చి అందు లోపలిభాగమున దన్తీ కల్కమును బూసి తిరిగి చెరకుబద్దలను ఒకటిగా కలిపి దీనిని పుటపాకము జేసి పిమ్మట భుజించినచో సుఖముగా విరేచనమగును.

(9) యోగములు

1 దన్త్యరిష్టము

శ్లో॥ దన్తీ చిత్రకమూలానా ముభయోః పంచమూలయోః।
భాగాన్ పలాంశా నాపోథ్యజలద్రోణే విపా చ యేత్॥
త్రిపలం త్రిఫలాయాశ్చ దళానాం తత్రదాపయేత్।
రసే చతుర్థశేషేతు పూతే శీతే సమావపేత్॥
తులాం గుడస్య తత్తిష్ఠే న్మాసార్థం ఘృతభాజనే।
తన్మాత్రయా పిబేన్నిత్యం అర్శోభ్యో విప్రముచ్యతే॥
గ్రహణీ పాండురోగఘ్నం వాతవర్చోఽనులోమనం।
దీపనంచారుచిఘ్నం చ దన్త్యరిష్ట మిమం విదుః॥

చ-అర్శ.

దన్తీమూలము 1 పలము, చిత్రమూలము 1 పలము, దశమూలములు 1 పలము, త్రిఫలములు 3 పలములు ఇటుల గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి యొక భాండములోనికి వడియగట్టవలెను పిమ్మట నిందు 100 పలములు బెల్లమును గలిపి, అరిష్టవిధానమున బంధించి 15 దినము లటులనే యుంచవలెను పిమ్మట వేరొకపాత్రలోనికి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది దన్త్యరిష్టమనబడును దీనిని 1 ఔన్సు

మోతాదు చొప్పున ప్రతినిత్యము సేవించుచుండిన అర్శస్సు, గ్రహణి, పాండువు ఇయ్యవి శమించును జాఠరాగ్ని వృద్ధిబొందును అరుచి పోవును. వాతమునకు, మలమునకు అనులోమనము గలుగును

2 దన్తీ హరీతకీ

శ్లో॥ ద్రోణేఽభసః పచేద్దన్త్యాః పలానాం పంచవింశతిం।
చిత్రకస్యతథా పథ్యా స్తావతీ స్తద్రసేస్రుతే॥
ద్విప్రస్థే సాధయేత్పూతే తేషీపేద్దన్తీ సమంగుడం।
తైలాత్పలాని చత్వారి త్రివృతాయాశ్చ చూర్ణతః॥
కణాకర్షౌ తథా శుంఠ్యాః సిద్ధే లేహేతు శీతలే।
మధుతైలసమందద్యాత్ చతుర్జాతాత్ చతుర్థికాం॥
అతో హరీతకీ మేకాం సావలేహం పలామదన్।
సుఖం విరిచ్యతే స్నిగ్ధో దోషప్రస్థ మనామయః॥
గుల్మ హృద్రోగ దుర్నామ శోథా నాహ గరోదరాన్।
కుష్ఠోత్క్లేశారుచిప్లీహ గ్రహణీ విషమజ్వరాన్॥
ఘ్నంతిదన్తి హరీతక్యః పాండుతాం చ సకామలాం॥

వా-గుల్మ.

దన్తీమూలము 25 పలములు, చిత్రమూలము 25 పలములు, ప్రశస్తమైన కరక్కాయలు 25 పలములు ఇటుల గ్రహించి ఇందలి కరక్కాయల నొక గుడ్డలో వదులుగా మూటగట్టి 16 ప్రస్థముల జలమునందు వేయవలెను. పిమ్మట మిగిలినవానిని మెత్తగా నలియగొట్టి ఆ జలమునందు జేర్చి 2 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్ట వలెను తరువాత నీ కషాయమున 25 పలములు బెల్లమును, ఉడికిన కరక్కాయలను, 4 పలములు తిలతైలమును, 4 పలములు తెగడచూర్ణ

మును, 2 తులములు పిప్పళ్ల చూర్ణమును, 2 తులములు సొంఠి చూర్ణమును జేర్చి మందాగ్నిచే లేహ్యపాకముజేసి దింపవలెను చల్లబడిన పిమ్మట నందు 4 పలములు తేనెను, 1 పలము చాతుర్జాతక చూర్ణమును జేర్చి బాగుగా కలియగలిపి భద్రపరచవలెను ఇటుల సిద్ధము చేయబడినట్టిది దన్తీహరీతకి యనబడును దీనినుండి 1 కరక్కాయను, 1 పలము లేహ్యమును కలిపి సేవించుచుండవలెను ఇందువలన సుఖవిరేచనమగును. గుల్మము, హృద్రోగము, అర్శస్సు, శోఫ, ఆనాహము, గరోదరము, కుష్ఠము, అరుచి, ప్లీహావృద్ధి, గ్రహణి, విషమజ్వరము, పాండువు, కామిల ఇత్యాది శమించును

3 బృహద్దన్తీ ఘృతము

శ్లో॥ జలద్రోణేపచే త్సమ్యక్ దన్త్యా పలశతం భిషక్।
పాదశిష్టం గృహీత్వేమం క్వాథం సర్పిః పయ స్తథా॥
దన్తీమూలం బలాం ద్రాక్షాం సహదేవం శతావరీం।
సరళం శారిబాం శ్యామాం ప్రత్యేకం కుడవోన్మితం॥
విదార్యాస్తాలమూల్యాశ్చ శాల్మల్యాః కుటజస్య చ।
రసాథకం పరిక్షిప్య సాధయే న్మృదునాగ్నినా॥
అన్త్రవృద్ధి మన్త్రరోధ మన్త్రదాహం సుదారుణం।
ముష్కవృద్ధిం తథాబ్రధ్నం వ్రణశోథం భగందరం॥
ఆమవాతం వాతరక్తం ముఖనాసా శిరోరుజః।
రేతశ్శోణిత దోషాంశ్చ హన్తి దన్తీ ఘృతం బృహత్॥

భై-ర-వృద్ధి.

దన్తీమూలము 100 పలములు గ్రహించి, మెత్తగా నలియగొట్టి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను పిమ్మట నీకషాయము నొకపాత్రలో బోసి అందు

4 ప్రస్థములు ఘృతమును, 4 ప్రస్థములు పాలును, 4 ప్రస్థములు నేల గుమ్మిడి స్వరసమును, 4 ప్రస్థములు నేలతాటిగడ్డల రసమును, 4 ప్రస్థములు బూరుగుచెక్క రసమును 4 ప్రస్థములు కొడిశపాలపట్ట రసమును, దన్తీమూలము, చిట్టాముట్టి, ద్రాక్ష, సహదేవి, పిల్లిపీచరగడ్డలు, సరళదారు, సుగంధిపాల, తెగడవేరు వీనిని ప్రత్యేకముగ 4 పలములు చొప్పున గ్రహించి, మెత్తగా చూర్ణించి, సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది బృహద్దన్తీఘృతమనబడును దీనిని 1 తులము మోతాదు చొప్పున సేవించవలెను ఇంగువలన అన్త్రవృద్ధి, అండవృద్ధి, వ్రణశోఫ, భగందరము, ఆమవాతము, వాతరక్తము, ముఖరోగము, నాసారోగము, శిరశ్శూల, శుక్రదోషము, ఆర్తవదోషము ఇత్యాది శమించును

(10) Actions and uses —The seeds and fruits are purgative "The Goanese and inhabitants of southern Concan administer the bark in chronic enlargements of the liver and in remittent fever In the former disease, it is both taken internally and applied locally As an application to sprains, bruises, rheumatic swellings etc, it is in great request" —*Dymock*

"In the southern Concan, it has a reputation as a remedy in snake bites"

—(*Pharmacoepia, Ind V III, p 287.*

The Santals use the bark and the root as a purgative and as an alterative in dysentery

—(*Campbell*)

భల్లాతకం - నల్లజీడిచెట్టు (క)

N O Anacardiaceae.

హింది - భిలావా(మా), మరాటి - బిబ్వా, గుజరాతి - భిలామా, మలయాలం - చేరకుక్కురు, కన్నడం - భల్లాతక, ద్రావిడం - శేరాం గొట్టైయ్, లాటిన్ - Semicarpus anacardium, Eng Marking nut or Dhobis nut

శ్లో॥ భల్లాతకం త్రిషు ప్రోక్త మరుష్కోఽరుష్కరోఽగ్నికః।
తథైవాగ్నిముఖీభల్లీ వీరవృక్షశ్చ శోఫకృత్॥

భల్లాతకము, అరుష్కము, అరుష్కరము, అగ్నికము, అగ్నిముఖి, భల్లి, వీరవృక్షము, శోఫకృతు అనునవి భల్లాతక నామములు

భల్లాతకఫల గుణములు

శ్లో॥ భల్లాతకఫలం పక్వం స్వాదుపాకరసం లఘు।
కషాయం పాచనం స్నిగ్ధం తీక్ష్ణోష్ణం ఛేదిభేదనం॥
మేధ్యం వహ్నికరం హంతి కఫవాత వ్రణోదరం।
కుష్ఠార్శో గ్రహణీ గుల్మ శోథానాహజ్వర కృమీన్॥

నల్లజీడిపండు మధురరసమును, కషాయానురసమును, లఘుస్నిగ్ధ తీక్ష్ణగుణములను, ఉష్ణవీర్యమును, మధురవిపాకమును గలిగియుండును ఆమమును పాకముజేయును, ఛేదనము, భేదనము, మేధాశక్తిని గలిగించును, జఠరాగ్నిని వృద్ధిబొందించును కఫవాతములను శమింపజేయును, వ్రణము, ఉదరము, కుష్ఠము, అర్శస్సు, గ్రహణి, గుల్మము, శోఫ, ఆనాహము, జ్వరము, కృములు అను నీ వ్యాధులను బోగొట్టును.

భల్లాతకమజ్జా గుణములు

శ్లో॥ తన్మజ్జా మధురో వృష్యో బృంహణో వాతపిత్తహా॥

నల్లజీడిగింజలోని పప్పు మధురరసముచు గలిగియుండును. శుక్రమును వృద్ధిజేయును బృంహణము వాతపిత్తములను శమింపజేయును

భల్లాతకఫలవృంత గుణములు

శ్లో॥ వృంతమారుష్కరం స్వాదు పిత్తఘ్నం కేశ్యమగ్నికృత్॥

నల్లజీడిపండుయొక్క తొడిమి మధురరసమును గలిగియుండును కేశములను వృద్ధిజేయును జాఠరాగ్నిని ప్రజ్వలింపజేయును పిత్తమును శమింపజేయును

భల్లాతకబీజ గుణములు

శ్లో॥ భల్లాతక కషాయోష్ణం శుక్రలో మధురో లఘుః॥
వాతశ్లేష్మోదరానాహ కుష్ఠార్శో గ్రహణీ గదాన్।
హంతి గుల్మ జ్వర శ్విత్ర వహ్నిమాంద్య కృమివ్రణాన్॥

నల్లజీడిగింజ కషాయరసమును, మధురానురసమును, లఘుగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును శుక్రమును వృద్ధిజేయును. వాతశ్లేష్మములను శమింపజేయును ఉదరము, ఆనాహము, కుష్ఠము, అర్శస్సు, గ్రహణి, గుల్మము, జ్వరము, శ్విత్రము, అగ్నిమాంద్యము, కృములు, వ్రణము అను నీ వ్యాధులను బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధ నామములు

(క) పరిచయబోధకములు

అగ్నిముఖి, వీరవృక్షము.

(ఖ) గుణబోధకములు

అరుష్కరము, అగ్నికము, శోఫకృతు.

(2) శబ్దార్థములు

అగ్నిముఖి - అగ్నిముఖమునందు గలది. అనగా— అగ్నిస్పర్శ కలిగినమాత్రాన వెంటనే మండునని యర్థము

వీరవృక్షము - వీరునివలె సమీపమునకుబోవ శక్యముగానిది. అరుష్కరము - వ్రణమును గలుగజేయునది. అగ్నికము - జారరాగ్నిని వృద్ధిబొందించునది శోఫకృతు - వాపును గలిగించునది.

(3) భేదములు

భల్లాతక ముపవిషాన్తర్గతమై కుష్ఠ మష్టవ్రణాహరములును రసాయనములు నగు ద్రవ్యములలో గణింపబడి వృక్షజాతిలో నుత్పత్తిగలిగియున్నది ఈ జీడిచెట్టు "నల్లజీడి, మొక్కజీడి" యని రెండువిధములుగా నుండును అందు మొక్కజీడి "వృత్తారుష్కర" మని వ్యవహారింపబడును ఇది నల్లజీడి యంత తీక్ష్ణమైనది గాదు. మరియు దీని గింజలోని పప్పును విశేషముగా భక్ష్యములం దుపయోగించెదరు దీని పరిచయబోధక లక్షణము లిట్లు వర్ణింపబడినవి —

"కాజూతకో వృత్తపత్రో గుచ్ఛ పుష్పశ్చ పార్వతి।
స్నిగ్ధపీత ఫలశ్చైవ పృథగ్బీజోహ్యరుష్కర ॥"

మొక్కజడిచెట్టు పర్వత (పార్వతీ) ప్రదేశములం దుత్పన్నమగును దీని యాకులు గుండ్రముగా నుండును. పుష్పములు గుత్తులవలె నుండును పండు జిడ్డుగను పసపు పచ్చగను నుండును బీజము విడిగా బయట నంటుకొని యుండును ఇది "కాజూతము, అరుష్కరము" అను నామాంతరములచే వ్యవహరింపబడును శి-ద.

(4) విశేషగుణములు

(క) బీజము - కటురసమును, తిక్తమధురానురసములను గలిగియుండును ధ-ని.

N B ——ఇందు 'పార్వతీ' యను శబ్దముచే బర్వత ప్రదేశములందు మాత్ర ముత్పన్నమగునని దెలియుచున్నను అట విరివిగాను, ఇతరములగు నిసుకప్రదేశములందుగూడ సామాన్యముగను నుత్పత్తియగుచుండుననియు, 'అరుష్కర' శబ్దముచే నిదిగూడ వ్రణమును గలుగ జేయుననియు దెలియుచున్నను ఇది భల్లాతకమంత తీక్ష్ణమైనది గాదని దెలియదగినది మరియు బ్రయోగములలో నల్లజీడికివలె దీనికంత వ్యవహారము గానుపించదు.

మరియు నీ భల్లాతకములందు 'నదీభల్లాతక' మను మరియొక భేదము గలదు. ఇది నదుల యొద్దున విశేషముగ నుత్పన్నమగునని దోచుచున్నది. "వృషాంకః స్యాద్గోజనకో నదీ భల్లాతకః స్మృతః॥" వృషాంకము, గోజనకము అనునవి నదీభల్లాతకనామములు. ని-ర., దీనికిగూడ వ్యవహారమునం దంతగా బ్రయోగములు గానరావు.

(ఖ) నల్లజీడిపండు – కషాయరసమును, మధురాను రసమును, కొద్దిగ నుష్ణవీర్యమును గలిగియుండును శ్వాస, శూల, ఆధ్మానము, శ్రమ వీనిని బోగొట్టును రా–ని

(గ) మజ్జ – శోష, దాహము, అరోచకము వీనిని బోగొట్టును. రా–ని

(ఘ) వృంతము – కషాయానురసమును, శీతవీర్యమును గలిగియుండును కష్టముగ జీర్ణమగును మలబంధమును గలిగించును వాతమును ప్రకోపింపజేయును రక్త పిత్తములను దూషింపజేయును రా–వ

(చ) గింజ – తీక్ష్ణగుణమును గలిగి, యగ్నితో సమముగ పాకముజేయునదిగ నుండును. యథావిధిగ నుపయోగించిన యమృతముతో దుల్యముగ శరీరమున కుపకరించును. మరియు, మేధాశక్తిని, జాఠరాగ్నిని వృద్ధిబొందించును. విబంధమును, కఫజవ్యాధులను బోగొట్టును చ–చి–అ 1

(ఛ) భల్లాతకఫలత్వగ్గుణములు – నల్లజీడిపండుమీది త్వక్కు మధురరసమును, కషాయకటుకానురసములను, స్నిగ్ధలఘుతీక్ష్ణగుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును. ఆమమును పాకముజేయును మలమును భేదించును. దుష్టములగు కఫాదులను ఛేదించును జాఠరాగ్నిని వృద్ధిబొందించును మేధాశక్తిని గలిగించును కఫవాతములను శమింపజేయును. కుష్ఠము, వ్రణము, ఉదరము, అర్శస్సు, గ్రహణి, గుల్మము, శోఫ, ఆనాహము, జ్వరము, కృములు అను నీ వ్యాధులను బోగొట్టును. ని–ర.

(జ) భల్లాతక తైల - నల్లజీడిగింజలనుండి తీసిన తైలము మధురకషాయరసములను, తిక్తానురసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును దోషములను వమనవిరేచన రూపమున బయటకు శోధించును వాతకఫములను శమింపజేయును కుష్ఠమును, మేదోవృద్ధిని ప్రమేహమును, క్రిములను బోగొట్టును   సు-సూ-అ 45

(ఝ) వృత్తారుష్కర గుణములు - ముక్కజీడి కషాయరసమును మధురానురసమును, లఘుగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును ధాతువృద్ధిని గలిగించును వాతకఫములను శమింపజేయును. గుల్మము, ఉదరము, జ్వరము, కృములు, వ్రణము అగ్నిమాంద్యము, కుష్ఠము, శ్విత్రకుష్ఠము, గ్రహణి, అర్శస్సు, ఆనాహము అను నీ వ్యాధులను బోగొట్టును   ని-ర

(ట) నదీభల్లాతక గుణములు - నదీభల్లాతకము తిక్తరసమును, కషాయమధురానురసములను, శీతవీర్యమును గలిగియుండును మలాదులను నిరోధించును వాతమును వృద్ధిబొందించును కఫమును శమింపజేయును, రక్తపిత్తమును, వ్రణమును బోగొట్టును.   ని-ర.

(5) భల్లాతక సేవనయందహితములు

''వాతాతపిక విధానేఽపి విశేషేణవివర్జయేత్।
కులుత్థదధిసూక్తాని తైలాభ్యంగాగ్ని సేవనం॥''

నప్పుడుగూడ ఉలవలు, పెరుగు, నూనె మన సమ్మదివము, తైలాభ్యంగము
వీనిని విశేషముగ వర్జించవలెను. వా-ఉ-అ 29.

(6) భల్లాతకపరీక్ష

''భల్లాతకాని పక్వాని సమాని ప్రక్షిపేజ్జలే ।
మజ్జంతియానితాన్యేవ శుద్ధ్యర్థం తాని యోజయేత్ ॥''

బాగుగా పండిన జీడిపండ్లనుండి గింజలను గ్రహించి అందు సమానముగ నుండువానిని నీటిలో వేసిన యెడల అందు నీటమునిగినట్టి గింజలను మాత్రమే గ్రహించి వానిని శుద్ధ్యాది ప్రయోగముల కుపయోగించవలెను అ-సం.

(7) భల్లాతకశోధనవిధానము

''ఇష్టకా చూర్ణనిచయైః ఘర్షణాన్నిర్విషం భవేత్ ॥''
అ-సం.

జీడిగింజలను ఇటుకరాయి పొడిలో నుంచి బాగుగా రుద్ది నీళ్లలో కడిగిన నవ్యవి పరిశుద్ధములగును. ఇట్టి పై విధముగ రుద్దుటకు ముందుగా గింజల నొక కడ్డలో మూటగట్టి తడిగల భూమిలో మూడుదినములు పాతియుంచుట కొందరి సాంప్రదాయముగా తెలియనగును.

(8) భల్లాతకవిషవికారములు

''భల్లాతకవిషేతాపో కోష్ఠేభవతి సవ్రణః।
త్వచిస్ఫోటో భవేద్భిన్నే స్రావః కుర్యాద్ద్విరిణంపునః''
అ-సం.

భల్లాతకము నధికముగా భుజించినప్పుడు కోష్ఠమునందు వ్రణములోగూడి తాపము జనించును. దాని రసము చర్మముపై తగిలినచో

నచ్చట బొబ్బ పుట్టును. ఆ బొబ్బ పగిలి యందుండి స్రావమేర్పడి యది యెచ్చట తగిలిన నచ్చట తిరిగి వ్రణమేర్పడును

(9) భల్లాతకవిషశాన్తి

"సితయాసహ యామాచ్చ మేఘనాద రసస్యచ।
తస్మాద్భల్లం విషంహాన్తి యథాలింగ ప్రసేవనాత్॥"

అ-మం.

చిర్రికూర రసములో చక్కెర కేర్చి పానము జేసిన ఒకజాములో భల్లాతకి విషవికారము లెల్ల శమించును చర్మముపైని బొబ్బలకు నారికేళ తైలమును బూసిన యయ్యవి శమించును

(10) ప్రయోగములు

1. రసాయనమునకు భల్లాతకప్రయోగము

"భల్లాతకాని అనుపహతాని అనామయాని ఆపూర్ణ రసప్రమాణవీర్యాణి పక్వజాంబవ ప్రకాశానిశుచౌ శుక్రేమాసే వా సంగృహ్యాయవపల్లే మాషపల్లేవా నిధాపయేత్। తాని చతుర్మాసస్థితాని సహసి సహస్యేవామాసి ప్రయోక్తుమారభేత। శీతస్నిగ్ధమధురోపస్నిగ్ధశరీరం పూర్వ్వందశభల్లాతకాన్యాపోధ్యఅష్ట గుణేనాంభసా నాధుసాధయేత్। తేషాంరసమష్ట భాగావశిష్టం పూతంసపయస్కంపిబేత్సర్పిషాన్తర్ముఖ మభ్యజ్య॥"

నల్లగనుండునట్టియు, వ్యాధిగ్రస్తములు గాకుండునట్టియు, అనగా బొత్తలు తూంట్లు మున్నగునవి లేనట్టియు, పరిపూర్ణమగు రస

మును, ప్రమాణమును (Size), వీర్యమును గల్గినట్టియు, పండిన నేరేడు పండు వర్ణమును గలిగినట్టియు భల్లాతకములను జ్యేష్ఠమాసమునందుగాని, ఆషాఢమాసమునందుగాని గ్రహించి, ధాన్యరాశియందుగాని, మాష (మినుములు) రాశియందుగాని నాలుగుమాసములు కప్పియుంచవలెను పిమ్మట వానిని దీసికొని మార్గశిరమాసమునందుగాని, పుష్యమాసమునందుగాని రసాయనముగ సేవించుట కారంభింపవలెను శీతవీర్యమును, స్నిగ్ధగుణమును, మధురరసమును గల ద్రవ్యములచే దొలుత సంస్కరింపబడిన శరీరముగలవాడై, పది భల్లాతకములను నలియగొట్టి యెనిమిది రెట్ల జలమునందు జేర్చి యెనిమిదవ భాగము మిగులువరకు గాచి వడియకట్టిన కషాయమును పాలతో జేర్చి ముఖమునందు నేయి బూసుకొని పానముజేయవలెను ఈ విధముగ ఉత్కర్షాపకర్షణ (హెచ్చించుట - తగ్గించుట) విధిననుసరించి వేయి (1000) భల్లాతకములను పాలు, అన్నము మొదలగు నియమిత పథ్యాహారముతో సేవించిన ఆయుర్వృద్ధియు, వలీపలితనాశమును గలుగును మరియు, భల్లాతకక్షీరము, భల్లాతకసర్పి, భల్లాతకక్షౌద్రము, గుడభల్లాతకము, భల్లాతకయూషము, భల్లాతకతైలము, భల్లాతకపలలము, భల్లాతకసక్తువు, భల్లాతకలవణము, భల్లాతకతర్పణము అను నీ భల్లాతక విధానములను ఆచరించిన రసాయనమును, సర్వవ్యాధినాశనమును నగును చ-చి-అ]

2 అర్శస్సునందు భల్లాతకప్రయోగము

"భల్లాతకాని పరిపక్వాని అనుపహతాని ఆహృత్య ఏకమాదాయ ద్విధా త్రిధా చతుర్ధా వా ఛేదయిత్వా కషాయకల్పేన విపాచ్య కషాయస్య శుక్తిమనుష్ణాం ఘృతాభ్యక్తతాలుజిహ్వోష్ఠః ప్రాతః ప్రాతః ఉపసేవేత। తతో అపరాహ్ణే క్షీరంసర్పిరోదన ఇత్యాహార౹ ఏవమేకైకం వర్ధయేత్ యావత్పంచేతి ॥"

బాగుగ బండినవియూ, నలగనివియు నగు భల్లాతకములను సంపాదించి యందొకదానిని రెండుగా గాని, మూడుగా గాని, నాలుగుగా గాని నరకి కషాయవిధి ననుసరించి పాకముచేసి వడియగట్టి, కొద్దిగ వెచ్చగ నుండునప్పుడు శక్తి ప్రమాణమును తాలువు, జిహ్వ, ఓష్ఠము వీటికి నేయిబూసుకొని ప్రతిదినము ప్రాతఃకాలమున పానముచేయవలెను పిమ్మట నిది జీర్ణమైనట్లు తెలిసికొని మధ్యాహ్నకాలమున పాలు, నేయి, అన్నము వీనిని ఆహారముగా సేవించవలెను ఇటుల ప్రతిదినమున నొక్కొక్కటి చొప్పున అయిదింటివరకును హెచ్చించి, పిమ్మట ఉత్కర్షాపకర్షణ విధిననుసరింపుచు వేయి భల్లాతకములను సేవించిన ఆరోగ్యవ్యాధి నిశ్శేషముగ శమించును సు-చి-అ 6.

3 సర్వకుష్ఠములందును భల్లాతక ప్రయోగము

''భల్లాతకాభయావిడంగ సిద్ధంవా సర్వేషాం।
భల్లాతక తైలం వేతి॥''

సర్వకుష్ఠవ్యాధులందును నల్లజీడిగింజలు, కరక్కాయలు, వాయువిడంగములు వీనితో సిద్ధముచేసిన తైలమునుగాని, కేవల భల్లాతక తైలమునుగాని సేవించిన హితము. సు-చి-అ 9.

4 అంజనము విషసంస్పృష్టమైనప్పుడు భల్లాతకప్రయోగము

'' పుష్పం భల్లాతకస్యవా॥''

కంటియందు వేసిన యంజనము విషసంస్పృష్టమైనయెడల భల్లాతక పుష్పములను నూరి కంటియందు అంజనమువేసిన విషదోషము శమించును. సు-క-అ 1.

5 జ్వరాగమనవాసరమున భల్లాతకప్రయోగము

''సగుడైః భల్లాతకమధాపివా॥''

జ్వరము (విషమ) వచ్చురోజున ముందుగా భల్లాతకమును బెల్లముతో జేర్చి సేవించిన జ్వరము రాకుండగ నిలిచిపోవును

వా-చి-అ 1

6 శుష్కార్శస్సునందు భల్లాతకప్రయోగము

"శుష్కేషు భల్లాతక మగ్ర్యముక్తం॥"

శుష్కార్శస్సులందు భల్లాతక కల్పనా విశేషములు మిగుల శ్రేష్ఠములు.

వా-చి-అ 8.

7. ఇంద్రలుప్తమునందు భల్లాతకప్రయోగము

"ఇంద్రలుప్తాపహోలేపో మధునా భల్లాతకరసోద్భవా॥"

ఇంద్రలుప్తము (బట్టతల) నందు నల్లజీడిగింజల రసమును తేనెతో గలిపి లేపనముజేసిన హితము

గ-ని-శిరోరోగ

8. క్రిమిరోగమునందు భల్లాతక ప్రయోగము

"భల్లాతకాస్థిస్వరసం విడంగార్ధేన సంయుతం।
సూర్యతప్తం లిహేద్వ్యక్త్వా సిద్ధం క్రిమివినాశనం॥"

నల్లజీడిగింజల రసము ఒకభాగము, వాయువిడంగముల రసము అర్ధభాగము ఇటుల గ్రహించి యేకముగజేసి కొద్దిగ యెండలో తపింపజేసి సేవించిన క్రిమిరోగము శమించును

గ-ని-క్రిమిరోగ

9 ఊరుస్తంభవాతమునందు భల్లాతకప్రయోగము

"భల్లాతకఫలంపిష్ట్వా పిప్పలీ మూలసంయుతం।
ఊరుస్తంభవినాశాయ పిబేన్మధుసమన్వితం॥"

నల్లజీడిపండ్ల రసమును పిప్పలకట్టె చూర్ణముతోను, తేనెతోను జేర్చి సేవించిన ఊరుస్తంభ వాతరోగము శమించును. గ-ని-వాతరోగ

10 వాజీకరణార్థము భల్లాతకప్రయోగము

"భల్లాతకై శ్చతుర్భిశ్చ గోదుగ్ధశ్చాఢకంశ్రృతం।
పీతంకరోతి వృషతాం సుజీర్ణస్యాపి దేహిన ॥"

నాలుగు నల్లజీడిగింజలను గ్రహించి ముక్కలుగా గోసి యొక ఆఢక ప్రమాణముగల ఆవుపాలలో వేసి క్షీరపాకవిధిననుసరించి, పాకముజేసి వడియగట్టి సేవించిన వృద్ధునకుగూడ సుక్రవృద్ధి గలుగును.

గ-ని-వాజీకరణ.

11. రసాయనమునకు భల్లాతక తైలప్రయోగము

"తైలంభల్లాతకానాంతు పిబేన్మాసం యథాబలం।
సర్వోపద్రవ నిర్ముక్తో జీవేద్వర్షశతంధృఢ ॥"

నల్లజీడిగింజల తైలమును ప్రయోగవిధానము ననుసరించి యొక మాసము సేవించిన వ్యాధివిముక్తుడై నూరుసంవత్సరములు జీవించును

బృం-మా-రసాయన

12. కఫగుల్మమునందు భల్లాతకప్రయోగము

"భల్లాతకా త్కల్క కషాయపక్వం సర్పింపిబేత్
శర్కరయావిమిశ్రం। తద్రక్తపిత్తం వినిహంతిపితం
బలాసగుల్మం మధునాసమేతం॥"

నల్లజీడిగింజల కల్కకషాయములతో పక్వముజేసిన ఘృతమును తేనెతోజేర్చి సేవించిన కఫజ గుల్మమును, చక్కెరతోజేర్చి సేవించిన రక్తపిత్తమును శమించును

చ-ద-గుల్మ

13. ప్లీహోదరమునందు భల్లాతకప్రయోగము

"భల్లాతకాభయాజాజీ గుడేన సహమోదకః।
సప్తరాత్రాన్నిహన్త్యాశు ప్లీహానమతిదారుణం॥"

నల్లజీడిగింజలు, కరక్కాయలు, ఓమము వీనిని మెత్తగా చూర్ణించి బెల్లముతో కేర్చి మాత్రలుగాజేసి సేవించిన నేడురోజులలో ప్లీహోదరము శమించును వం-సే

(11) యోగములు

1. భల్లాతకఘృతము

శ్లో॥ భల్లాతకానాం ద్విపలం పంచమూలం పలోన్మితం।
అల్పంతోయాఢకే సాధ్యం పాదశేషేణ తేనచ॥
తుల్యంఘృతం తుల్యపయోవిపచేదక్షసమ్మితైః।
విడంగ హింగుసింధూత్థ యావశూక శఠీబిడైః॥
సద్వీపిరాస్నాయష్ట్యాహ్వ షడ్గ్రంథాకణానాగరైః।
ఏతద్భల్లాతకఘృతం కఫగుల్మహరం పరం॥
ప్లీహపాండ్వామయశ్వాస గ్రహణీరోగ కాసనుత్॥

వా-గుల్మ.

శుద్ధిజేసిన నల్లజీడిగింజలు 2 పలములు, లఘుపంచమూలములు 1 పలము ఇటుల గ్రహించి, జీడిగింజలను రెండు రెండు ముక్కలుగా నరికి, మిగిలినద్రవ్యములను మెత్తగా నలియగొట్టి వీనినన్నింటిని 4 ప్రస్థముల జలమునందు జేర్చి 1 ప్రస్థము మిగులువరకు గాచి వడియగట్ట వలెను. పిమ్మట నీ కషాయము నొకపాత్రలో బోసి, అందు 1 ప్రస్థము ఘృతమును, 1 ప్రస్థము పాలును, వాయువిడంగాలు 1 తులము, వేయిం

చిన ఇంగువ 1 తులము, సైంధవలవణము 1 తులము, యవక్షారము 1 తులము, కచూరాలు 1 తులము, బిడాలవణము 1 తులము, పిల్లిపీచర 1 తులము, సన్నరాష్ట్రము 1 తులము, అతిమధురము 1 తులము, క్రౌనుగవేరు 1 తులము, పిప్పళ్లు 1 తులము, శుంఠి 1 తులము వీనిని మెత్తగా చూర్ణించి సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృత పాకముజేసి వడియగట్టవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది భల్లాతక ఘృతమనబడును దీనిని ½ తులము మోతాదు చొప్పున సేవించిన కఫజ గుల్మము, ప్లీహోదరము, పాండువు, శ్వాస, గ్రహణి, కాస యియ్యవి శమించును.

2. అమృతభల్లాతకము

శ్లో॥ భల్లాతకానాం పవనోద్ధతానాం వృన్తచ్యుతానాంచ
యదాఢకంస్యాత్। తచ్చేష్టకా చూర్ణకణైర్విఘృష్య
ప్రక్షాళయిత్వా విసృజేత్ప్రవాతే॥ శుష్కంపునస్తత్
విదలీకృతంచ తత పచే దప్సు చతుర్గుణాసు। తత్పాద
శేషం పరిపూతశీతం క్షీరేణ తుల్యేన పునః పచేత్తు॥
తత్పాదశేషం పునరేవశీతం ఘృతేనతుల్యేన పునః
పచేత్తు। తదర్ధయా శర్కరయావికీర్ణంతతః ఖజేనో
న్మథితం విధాయ॥ తత్సప్తరాత్రాదుపజాతవీర్యం సుధా
రసాదప్యధికత్వమేతి। ప్రాతర్విబుద్ధ కృతదేవకార్యో
మాత్రాంచఖాదే త్స్వశరీరయోగ్యాం॥
త్వచోవివర్ణాః పునరేవదివ్యాః విశీర్ణకర్ణాంగుళినాసి
కోఽపి। క్రిమ్యర్దితో భిన్నపలోఽపికుష్ఠీ సోఽపిక్రమా
దంకురితాగ్రశాఖ స్తరుర్యథాభాతి సభోఽంబుసిక్తః॥

రాజాహ్వాయం సర్వ
రసాయనానాం చకార యోగం భగవానగస్త్యః॥
భై -ర కుష్ఠ

ప్రశస్తమైన నల్లజీడిగింజలు 4 ప్రస్థములు గ్రహించి యిటుక రాయిపొడితో రుద్ది, జలముతో కడిగి ఆరబెట్టవలెను పిమ్మట వీనిని రెండు రెండు ముక్కలు చొప్పున నరికి 16 ప్రస్థముల జలమునందు వేసి 4 ప్రస్థములు మిగులువరకు గాచి వడియగట్టవలెను పిమ్మట నీ కషాయమును వేరొకపాత్రలో బోసి అందు 4 ప్రస్థములు పాలను జేర్చి 2 ప్రస్థములు మిగులువరకు గాచవలెను అటుపిమ్మట నందు 2 ప్రస్థములు ఘృతమునుజేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను ఇది చల్లబడినపిమ్మట నందు 1 ప్రస్థము చక్కెర చూర్ణమును జేర్చి బాగుగా కలియునట్లు కవ్వములో చిలికి భద్రపరచవలెను ఇటుల నేడుదినములు మూసియుంచుటవలన నియ్యది అమృతముకంటెను హెచ్చైన వీర్యముగలది యగును ఈ విధముగ సిద్ధము జేయబడినట్టిది యమృతభల్లాతకమనబడును దీనిని ½ తులము మోతాదు చొప్పున సేవించవలెను సమస్త కుష్ఠములను శమించును మిగుల రసాయనము

(12) Medicinal uses —The oil from the kernal is nutritious and emolient Internally used as a demulcent in the form of emulsion It may be used in pharmacy like olive oil The acrid oil possesses rubefacient and vesicant properties The active principle is Anacardiac acid It has been used as a local stimulant in leprosy
—(*Indiginous drugs of India*)

విజయా - గంజాయిచెట్టు

N. O. Urticaceae.

హింది - భంగ, భాంగ, గాంజా, మరాఠి - అభంగ, భాంగ, గుజరాతి - కలాయీ, భాంగ, గాంజా, చరస్, మలయాళం - కంజావు, కర్ణాటకం - భంగా, ద్రావిడం - గంజా, లాటిన్ - Cannabis Sativa

శ్లో॥ భంగా గంజామాతులానీ మాదినీ విజయాజయా॥

భంగ, గంజ, మాతులాని, మాదిని, విజయ, జయ అనునవి విజయా నామములు.

విజయాగుణములు

శ్లో॥ భంగా కఫహరీతిక్తా గ్రాహిణీ పాచనీలఘుః।
తీక్ష్ణోష్ణా పిత్తలా మోహమదవాగ్వహ్నివర్ధనీ॥

గంజాయి తిక్తరసమును, లఘుతీక్ష్ణగుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును మలాదులను నిరోధించును, ఆమమును పాకముజేయును మోహమును, మత్తును గలిగించును పిత్తమును, వాక్కును, జఠరాగ్నిని వృద్ధిబొందించును కఫమును శమింపజేయును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

విజయ, జయ, (మత్కుణారి, యోగిని, వీరపత్ర).

(ఖ) గుణబోధకములు

మాదిని, (ఆనంద, హర్షిణి, ఉన్మత్తిని)

(2) శబ్దార్థములు

విజయ, జయ - కార్యములందు జయమును గలిగించునది. మత్కుణారి - నల్లులనుజంపునది. యోగిని - యోగాభ్యాసమునుజేయువార్లచే నుపయోగింపబడునది వీరపత్ర - వీరులచే యుద్ధము జేయుటకు ముందుగా నుపయోగింపబడునది మాదిని - మత్తునుగలిగించునది. ఆనంద—హర్షిణి - మనస్సునకు వికాసమును గలిగించునది ఉన్మత్తిని - ఉన్మాదమును (పిచ్చిని) గలిగించునది

(3) విశేషగుణములు

(క) విజయ — నిద్రనుగలిగించును. వాతమును శమింపజేయును. గ–ని. బుద్ధిభ్రంశమును గలుగజేయును. రా–ని

(ఖ) పత్ర —తీక్ష్ణగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును మోహమును గలిగించును. రసాయనము బలమును, మేధాశక్తిని, జఠరాగ్నిని వృద్ధిబొందించును. శ్లేష్మమును శమింపజేయును. కుష్ఠమునుబోగొట్టును రా–ని. నిద్రనుగలిగించును. కామమును వృద్ధిజేయును పిత్తమును వృద్ధిబొందించును వాతమును శమింపజేయును శా–ని.

N B—ఇది యుపవిషాన్తర్గతమై మత్తునుగలిగించునట్టియు, వాజీకరమగునట్టియు ద్రవ్యములలోనొకటిగాగణింపబడుచున్నది దీనిని యోగములందు యథావతుగా శోధనముగావించియే జేర్చుకొనవలెను

(౩) స్త్రీజాతి పుష్పముయొక్క తొడిమె గుణములు —ఆమమును పాకముజేయును తృష్ణను గలిగించును బలమును, మన్మథోద్దీపనము (అధికకామము)ను గలిగించును. చిత్తమును చలింపజేయును నిద్రను, గర్భపాతమును గలిగించును స్రోతస్సులను వికసింపజేయును. మత్తును గలిగించును వేదనను, ఆక్షేపమును బోగొట్టును.

ఆ–సం

(4) విజయా శోధన విధానము

శ్లో॥ బబ్బూలత్వ క్కషాయేణ భంగాం సంస్వేద్య శోషయేత్। గోదుగ్ధ భావనాం దత్వా శుష్కాం సర్వత్ర యోజయేత్॥

ఆ–ప్ర.

గంజాయి యాకును గుడ్డలో మూటగట్టి దోలాయంత్రమున తుమ్మపట్టకషాయముతో నొకజాము స్వేదనముజేసి యెండబెట్టవలెను. పిమ్మట నావుపాలలో నాపత్రమును వేసి యెండలో పాలిగిరిపోవువరకు నుంచి బాగుగా నెండించినచో నయ్యది పరిశుద్ధమగును

(5) విజయాతియోగమున గలుగు వికారములు

శ్లో॥ విజయాయాం తు తైమిర్యం మనోవిభ్రమ ఏవ చ।
అపస్మృతిః ప్రలాపశ్చ వాన్తిః కంఠేవిశుష్కతా॥

అ–మం.

కండ్లు చీకట్లు గమ్ముట, చిత్తవిభ్రమము, మరపు, ప్రలాపము, వాన్తి, కంఠ మెండిపోవుట అను వికారములు విజయాతిపానయోగమున గలుగును.

(6) విజయా విషశాన్తి

శ్లో॥ శిరస్స్నానం తు కర్తవ్య మతిశీతలవారిణా।
పయః పానం చ సితయా విజయా విషశాన్తికృత్॥
అ-మం.

మిక్కిలి శీతలముగానుండు జలముతో శిరస్స్నానము నతిగా నాచరించి, పాలలో చక్కెర జేర్చి పానము జేసినచో విజయావిషవికారములు శమించును

(7) యోగము

1 విజయావలేహము.

శ్లో॥ త్రైలోక్య విజయా జాతీ ఫలే తుల్యే కలింగకం।
గృహీత్వా ద్విగుణం శ్రేష్ఠో లేహ సర్వాతిసారనుత్॥
భా-ప్ర-అతీసార.

శుద్ధిజేసిన గంజాయి యాకు 1 భాగము, జాజికాయలు 1 భాగము, కొడిశపాలవిత్తులు 2 భాగములు ఇటుల గ్రహించి, మెత్తగా చూర్ణించి, ఇందుకు తగినంత తేనెను జేర్చి అవలేహముగా సిద్ధముజేసి భద్రపరచవలెను దీనిని $\frac{1}{4}$ తులము మోతాదు చొప్పున సేవించిన సమస్త అతిసారియములను శమించును

(8) Actions and uses —' They use Bhang in gonorrhoea and dyspepsia Locally a decoction of the leaves is applied to erysipelas and neuralgic painful parts Its application to the anus is used to relieve the pain of hoemorrhoides A paste applied to the head relieves dandruff and vermin "

—*R N Khory II, p 570*

"The medicinal properties of cannabis have now been investigated by many European physicians in India O'shanghnesy tried it with more or less success in various diseases, especially in tetanus, hydrophobia, rheumatism, the convulsions of children and cholera Subsequent experience has confirmed the value of the drug as a remedy in tetanus and cholera In the former disease we have obtained most satisfactory results, large doses are required and the patient must be kept under the influence of the drug for some days In cholera its action may be compared with that of opium it is most likely to be successful when resorted too early in the disease"

—*Dymock V, III, p, 325*

జంగమ విషములు

సర్పవిషం - పామువిషము (గరళము).

శ్లో॥ విశేషు జంగమాఖ్యేషు గ్రాహ్యం నాగోద్భవం విషం।
శస్తం బలవతో యూన కృష్ణసర్పా ద్విషం నవం॥

ర-జ.

జంగమవిషములలో సర్పవిషము ఔషధార్థమై గ్రహింపదగినది. ఇది బలముగలిగి వయస్సులోనుండు సర్పమునుండి గ్రహింపబడినదిగా నుండవలెను

సర్ప విషశోధన విధానము

శ్లో॥ నాగోద్భవం యథాప్రాప్తం విషం గోమూత్ర సంయుతం।
అతపే త్రిదినం శుష్కం నిహితం వీర్యధృగ్భవేత్॥

ర-జ.

పాము విషమును యథాప్రాప్తముగ గోమూత్రమున గలిపి యెండలో మూడుదినము లెండించిన యది పరిశుద్ధమై గుణవంతమగును.

శోధితసర్ప విషగుణములు

శ్లో॥ ఏతచ్చైవాగదశ్రేష్ఠం త్రిదోషక్షపణంక్రమాత్।
దీపనం కురుతే సద్యో బడబాగ్ని సమం హితత్॥
సన్నిపాత ప్రతీకార ప్రభావ ప్రచురుచ్యతే॥
యథావిధిప్రయుక్తం తద్విషమప్యమృతాయతే।
మృతసంజీవనం తద్ధి విషూచిషు జ్వరేషుచ॥ ర-జ.

సర్వవిషము సహజముగా మరణహేతుకమయ్యు నది శోధింపబడి యుక్తియుక్తముగ సేవింపబడినయెడల నమృతముతో తుల్యమై త్రిదోషములను శమింపజేయును. బడబాగ్నితో సమానముగ జాఠరాగ్నిని వృద్ధిబొందించును సమస్త సన్నిపాతజ్వరములను బోగొట్టును విషూచియందును, జ్వరసామాన్యమునందును మృతిసంజీవనివలె మేలు జేయును

సర్పవిషప్రయోగమున పథ్యవిధానము

శ్లో॥ దధ్యోదనం తు దాతవ్యం పథ్యమత్ర విజానతా।
ఆరక్తాక్షం రక్తనక్త్రం తీవ్రతాప సమన్వితం॥
విజ్ఞాయ రోగిణం వైద్యః స్నపయేచ్ఛీతలాంబునా।
శీతాంబు సిక్త వస్త్రేణ భూయో భూయః ప్రయత్నతః॥
ఆచ్ఛాదయేన్మస్తకంతు వ్యథా దాహ ప్రశాంతయే॥
ర-త

సర్వవిషమును రోగి కుపయోగించినప్పుడు శాలిధాన్యపు అన్నమును ఆవుపెరుగుతో జేర్చి యాహారముగా నియ్యవలెను రోగియొక్క నేత్రములందును, ముఖమునందును ఏర్పడిన రక్తిమను దెలిసికొని యావిషజతాపమును శమింపజేయుటకు వెంటనే శీతలోదకముతో రోగిని స్నానము జేయించవలెను మరియు, నట్టి తాపాదులను శమింపజేయుటకై రోగియొక్క శిరమును శీతలజలమునందు తడిపిన వస్త్రముతో పలుమార్లు కప్పుచుండవలెను

సర్వవిషప్రయోగానర్హులు

శ్లో॥ న బాలేషు న వృద్ధేషు న తథా రాజయక్ష్మిషు।
న సన్యాసే న మూర్ఛాయాం న జీర్ణజ్వర జర్జరే॥
న క్షీణేషు ప్రయుంజీత కృష్ణసర్ప విషం భిషక్॥

ర-త.

బాలుడు, వృద్ధులు, రాజయక్ష్మరోగి, సన్యాసము, మూర్ఛ, జీర్ణజ్వరము వీనిచే పీడింపబడువారలు, బలక్షీణులు, వీరలకు సర్వవిషమును ప్రయోగింపగూడదు

విశేషాంశములు

(1) పరిచయము

సర్వవిషము గరళమను నామముతో వ్యవహరింపబడుచున్నది కాని గరళశబ్దము విషసామాన్యమునకు "విషం తు గరళం క్ష్వేడం" అని పర్యాయపదముగా జెప్పబడుటచే వ్యవహారములో నున్న గరళశబ్దమును విడచి స్పష్టముగా దెలియుటకై యిది సర్వవిషమను పేరుననే యిట వివరింపబడుచున్నది సుశ్రుతకల్పస్థానమున చెప్పబడిన

పదియారువిధములగు జంగమ విషాధిష్ఠానభేదములలో దంష్ట్రాధిష్ఠితమై కృష్ణసర్పముయొక్క కోరలనుండి ఈ విషము గ్రహింపబడుచున్నది. ఇది యన్నివిధములగు జంగమ విషములలో మిక్కిలి శీఘ్రకాలమున ప్రాణముల హరించునదిగా నుండును. అయితే సన్నిపాత జ్వరములలో మిక్కిలి ప్రాణాపాయ సమయమున దీనిని మించిన ప్రాణరక్షకమగు నౌషధము వేరొకటి లేదు. శాస్త్రమున దీనిని శుద్ధిజేసియే యుపయోగించవలెనని జెప్పబడియున్నది. కాని, కొందరు దీనిని సర్పమునుండి గ్రహించినవెంటనే యేవిధమగు శుద్ధి నొనర్పకయే యట్టి రోగుల కుపయోగించుట వాడుకలో నున్నది. చరకాదుల ప్రయోగమునందుగూడ దీనియొక్క శుద్ధిప్రసంగము గానరాదు.

(2) ప్రయోగములు

1 ఉదరరోగమున సర్పవిషప్రయోగము

శ్లో॥ క్రియాతివృత్తే జఠరే త్రిదోషే చాప్రశామ్యతి।
పానభోజన సంయుక్తం విషమస్మై ప్రయోజయేత్।
యస్మిన్వా కుపితః సర్పో విసృజేద్ధిఫలే విషం॥
భోజయేత్తదుదరిణం ప్రవిచార్య భిషగ్వరః।
తేనాస్యదోష సంఘాతః స్థిరో లీనోవిమార్గగ.॥
విషేణాశు ప్రమాథిత్వా దాశుభిన్నః ప్రవర్తతే।
విషేణ హృతదోషంతం శీతాంబు పరిషేచితం॥
పాయయేత భిషగ్దుగ్ధం యవాగూంవా యథాబలం॥

చ-చి.

సన్నిపాతజ్వోదరము ఇతర చికిత్సావిధానమునకు శమించక యుండెను అనుబంధించి యున్నచో సర్పము నే జాతిఫలమునందైన గోప ముచే విషమును విడచునట్లు కరిపించి యా ఫలరూపమున సర్పవిషమును అట్టి రోగిచే భక్షింపజేయవలెను. ఇందువలన దోషము ధాతువులందు లీనమై స్థిరముగ నున్నట్టిది యా విషక్షోభమువలన భిన్నమై యనగా శైథిల్యమును బొంది బయటకు స్రవించును ఇట్లు దోషశోధనమైన పిమ్మట రోగికి శీతలజలముచే సేచనముజేసి, యావుపాలనుగాని, యవా గునుగాని యాహారముగా నియ్యవలెను. ఇటులజేసిన త్రిదోషజ్వోదరము శమించును

(3) యోగములు (సర్పవిషమిశ్రితములు)

1 సింహప్రతిపాలనరసము

శ్లో॥ సూతం గంధక వత్సనాభ గరళం చైకైక భాగాన్వితం।
సర్వం మర్దత హంసపాది స్వరసే గుంజేన మాత్రా మితం। తైలాభ్యంగ జలోపచార కథితం పథ్యం చ దధ్యోదనం। సర్వం హన్తి సమస్తదోషజగదం సింహా ప్రతీపాలనం॥ బ-రా-జ్వర.

శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన వత్స నాభి, శుద్ధిజేసిన గరళము వీనిని సమభాగములుగ గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిగా నూరి, పిమ్మట నందు మిగిలిన ద్రవ్యములను జేర్చి హంసపాదియాకు రసముచే మూడుగినములు మర్దించి గురిగింజ ప్రమాణమున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయుబడినట్టిది సింహప్రతిపాలనరసమనబడును. దీనిని ఒక్కొక్క మాత్ర మోతాదుచొప్పున అనుపానభేదములతో సేవించిన సర్వదోష

ములచే జనించిన జ్వరములెల్ల శమించును. ఈ యౌషధమును సేవించు నప్పుడు తైలాభ్యంగమును, శీతలజలోపచారమును, దధ్యన్న భోజనమును ఆచరింపవలెను

2 తరుణార్కరసము

శ్లో॥ గంధకం టంకణం చాభ్రం నాభి ధుత్తూర బీజకం।
కృష్ణ సర్పస్య గరళం రక్త చందన వంగకం॥
ఏతాని సమభాగాని సర్వత్ర సమహింగుళం।
మాతులుంగ రసైర్మర్ద్యం త్రిదినం చ మహామృదు॥
వటికాః సర్షమాత్రేణ హ్యనుపాన విశేషతః।
తరుణార్కరసోఖ్యాతః సర్వజ్వర నివారణః॥

బ–రా–జ్వర

శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన టంకణము, అభ్రకభస్మ, శుద్ధి జేసిన వత్సనాభి, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలు, శుద్ధిజేసిన గరళము, రక్త చందనము, వంగభస్మ వీనిని సమభాగములుగను, శుద్ధిజేసిన హింగుళ మును పై ద్రవ్యముల మొత్తమునకు సమముగను గ్రహించి, తొలుత గంధకమును హింగుళమును గలియనూరి, అందు మిగిలిన ద్రవ్యములను జేర్చి మాదీఫలరసముతో మూడుదినములు చక్కగా నూరి సర్షపప్రమా ణమున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను, ఇటుల సిద్ధముజేయ బడినట్టిది తరుణార్కరసమనబడును. దీనిని అనుపానవిశేషములతో సేవించిన సర్వజ్వరములును శమించును

3. మహాతరుణార్కరసము

శ్లో॥ అభ్రకం గంధకం తామ్రం టంకణం నాగవంగకం।
మాక్షికం లోహభస్మం చ మౌక్తికం చ ఫణేర్విషం॥

జాంబూనదోన్మత్తబీజం ప్రవాళం రక్త చందనం। తవ
క్షీరీ చ కస్తూరీ సరోహితమనశ్శిలా ॥ ఏతత్సర్వం
సమాంశాని సర్వతుల్యం తు నాభకం। సర్వైతదర్ధ
మర్ధంస్యా త్తత్స్వయాపస్య హింగుళం॥ సర్వం ఖల్వే
వినిక్షిప్య మాతులుంగ రసేన చ। మర్దయే త్త్రిదినం
ఖల్వే నవనీత సమం మృదు॥ మూలకస్య చ బీజేన
సమంమాత్రాద్వయం దదేత్। ఉద్ధతాః వినిహన్త్యాశు
సన్నిపాతాం త్రయోదశ॥ పుంసాం తు జనితాః
దోషాః స్త్రీణాం దోషం చ నాశయేత్। సర్వరోగా
వినశ్యంతి హ్యానుపాన విశేషత ॥ మహాతరుణార్క
నామాయం బాలదోష ప్రశాన్తి కృత్॥

అభ్రకభస్మ, శుద్ధిజేసిన గంధకము, తామ్రభస్మ, శుద్ధిజేసిన టంక
ణము, నాగభస్మ, వంగభస్మ, స్వర్ణమాక్షికభస్మ, లోహభస్మ, మౌక్తిక
భస్మ, శుద్ధిజేసిన సర్పవిషము, స్వర్ణభస్మ, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలు,
ప్రవాళభస్మ, రక్తచందనము, వెదురుప్పు, కస్తూరి, శుద్ధిజేసిన యెర్ర
మణిశిల వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించవలెను.
మరియు, శుద్ధిజేసిన వత్సనాభి 17 తులములును, శుద్ధిజేసిన హింగుళము
17 తులములును గ్రహించవలెను తొలుత గంధక హింగుళములను
గలియనూరి, అందు కస్తూరిని విడచి మిగిలినద్రవ్యములను జేర్చి మాదీఫల
రసముచే మూడుదినములు చక్కగా మర్దించి, కస్తూరిని జేర్చి గలియ
నూరి ముల్లంగి విత్తులతో సమముగ మాత్రలుజేసి ఛాయాశుష్కము
జేయవలెను ఇటుల సిద్ధముజేయుబడినట్టిది మహాతరుణార్కరసమన
బడును దీనిని రెండుమాత్రలు చొప్పున అనుపాన విశేషములతో సేవిం
చిన సమస్త సన్నిపాతజ్వరములును, సమస్తవ్యాధులును, బాలదోషమును
శమించును

4 సమగరళతరుణార్క రసము

శ్లో॥ గోదన్తం హింగుళం తుల్యం ద్వయోస్తుల్యం హాలాహలం। త్రయాణాం గరళం తుల్యం గరళం కృష్ణసర్పజం॥ మాతులుంగ రసైర్మర్ద్యం దినమేకంతు కజ్జలిం। ముద్గప్రమాణవటికాః నారికేళోదకేన చ॥ దాతవ్యం సన్నిపాతార్తే తతశ్శైత్య ముపాచరేత్। తరుణార్క రసోనామ మృత్యుంజయతి నిశ్చయః॥ మృత్యువక్త్రగతం వాపి రోగిణం జీవయేద్ధ్రువం॥

బ-రా-జ్వర.

శుద్ధిజేసిన తాళకము 1 భాగము, శుద్ధిజేసిన హింగుళము 1 భాగము, శుద్ధిజేసిన వత్సనాభి 2 భాగములు, శుద్ధిజేసిన గరళము 4 భాగములు ఇటుల గ్రహించి వీనినన్నింటిని ఖల్వమునందుంచి, కజ్జలి జేసి మాదీఫలరసముతో చక్కగా నొకదినము మర్దించి పెసరగింజలంత మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినది సమగరళతరుణార్కరసమనబడును దీనిని ఒక్కొక్కమాత్ర చొప్పున నారికేళజలముతో సేవించిన సమస్త సన్నిపాతజ్వరములను నిశ్చితముగ శమించును. దీనిని సేవించునప్పుడు శీతలోపచారములు హితములు

పిత్తములు - చేదుకట్లు

శ్లో॥ మత్స్య మాయూర మహిష వరాహచ్ఛాగ పిత్తకం।
పంచ పిత్త మితిఖ్యాతం సర్వేష్వేవహి కర్మసు॥

పా-సం.

చేప, నెమలి, దున్నపోతు, పంది, మేక యీ యైదు ప్రాణుల యొక్క పిత్తములు పంచపిత్తములని వ్యవహరింపబడును ఇవి యన్ని విధములగు రసకర్మలకు నుపయోగింపబడును

పిత్తశోధన విధానము

శ్లో॥ మత్స్యాది పిత్తం సంశుష్కం నింబద్రావై ర్విభావితం।
దినాన్తే శుద్ధి మాయాతి సత్యం గురువచో యథా॥

వై-శ-సిం

పిత్తములను వేపచెక్క కషాయమున భావనజేసి యొకదినము ఎండలో నెండించిన యవి పరిశుద్ధములగును

విశేషాంశములు

(1) భేదములు

పిత్తములకు ప్రత్యేక నిరూపణముగాని, వీని గుణాదుల వర్ణనముగాని యెచ్చటను స్పష్టముగ గానుపించదు. చరకుడు ద్రవ్యవిభాగ నిరూపణమున "తత్పున స్త్రివిధం ప్రోక్తం జంగమౌద్భిద పార్థివం। మధూని గోరసాం పిత్తం వసా మజ్జా సృగామిషం। జంగమేభ్యః ప్రయుజ్యంతే॥" చ-సూ.—అని జంగమ ద్రవ్యవిభాగములో పిత్తమును పరించియున్నాడు కాని యే యే ప్రాణులనుండి యీ పిత్తమును గ్రహింపవలెనో, వాటికి గుణము లెట్టివియో జెప్పియుండలేదు. సుశ్రుతుడు "తత్ర, దృష్టి నిశ్వాస దంష్ట్ర నఖ మూత్ర పురీష శుక్ర లాలార్తవ ముఖసందంశ విశర్ధిత తుండాస్థిపిత్త శూకశవానీతి॥" సు-క.—అని పదియారు

విధములగు జంగమవిషాధిష్ఠానములలో పిత్తమునుగూడనొక యధిష్ఠానమని జెప్పియున్నాడు. అందు "శకులీ మత్స్య రక్త రాజీవరకీ మత్స్యాశ్చ పిత్త విషాః॥" సు-క —అని మత్స్య పిత్తమొక్కటియే సుశ్రుతు నిరూపణమునుబట్టి విషముగా దెలియుచున్నది అష్టాంగ సంగ్రహమున "గవాది శకృద్రస మూత్ర పిత్తాన్యేవం విధాని చేంద్రియోపశయా న్యన్యాన్యపి తథాస్నేహా క్షీరం రక్తం మాంస రసోధాన్య రసస్తోయ మితి శిరో విరేచనోపయోగీని॥" అష్ట-సం-సూ —అని శిరో విరేచనద్రవ్యములలో పిత్తము పరింపబడినది కాని యితర గుణము లెట్టివియో యిందును జెప్పబడియుండ లేదు ఇక రసగ్రంథకర్తలు పలువురు పలువిధములుగ తమ తమ రసకర్మలకై వలయు ద్రవ్య సంగ్రహణమున నీ పిత్తములను గూడ గ్రహించియున్నారు అందు, "మహిషాజ గవా శ్వానాం మండూకో లూకనక్రత॥ ఖరోష్ట్రి జంబుకనర నఖినాం చ విశేషతః॥ శిశుఘ్న మత్స్య సంభూతా వసా గ్రాహ్యా చ సాధకైః। పిత్తాని తేషాం రక్తాని రక్తవర్గే నియోజయేత్॥ రక్తవర్గస్య భాగైకో నవభాగం జలం స్మృతం। అష్టావశేషకం కృత్వా క్వాథం వస్త్రేణ పీడయేత్। తస్య క్వాథస్య భాగైకం భాగం తైలస్య తత్సమం॥ పిత్తాని రక్త యుక్తాని తామ్రే మృద్వగ్నినాపచేత్। రంజనేషు ప్రయోక్తవ్యం సారణేషు విశేషతః। బీజ పాకేషు సర్వేషు యోజనీయం ముహుర్ముహుః॥" ర-కా —అని రసమునకు జేయు బీజ జారణ రంజన సారణ సంస్కారములకై దున్నపోతు, మేక, గోవు, గుఱ్ఱము, కప్ప, గుడ్లగూబ,

మొసలి, గాడిద, ఒంటె, నక్క, మనుష్యుడు, గోళ్లుగల జంతువులు, శిశుఘ్న మత్స్యము అను నీ ప్రాణులయొక్క పిత్తములు గ్రహింపబడి జారణాదిక్రియలకు వలయు తైలపాకమున జేర్పదగియున్నట్లు జెప్పబడినవి మరియు, సన్నిపాతాది వ్యాధులం దుపయోగింపబడు రసౌషధములకు తీక్ష్ణవీర్యమును గలిగించుటకై "వారాహచ్ఛాగమాత్స్యశ్వ మాయూరం పిత్త పంచకం। అనేన భావితశ్చాపి దేయశ్చైతన్య భైరవః॥" అని పిత్తములతో భావన జేయదగియుండునని రససంకేతకలిక యను గ్రంథమున జెప్పబడియున్నది. ఇటులనే యా రసౌషధముల కల్పన గావింపబడినది. మరియు, నీ రసౌషధ నిర్మాణమున నాంధ్రరసాచార్యు లితోధికముగ నీ పిత్తములను గ్రహించియున్నట్లు దెలియగలదు. అందు, కోడి, పాము, కప్ప, పీత, పిల్లి, కాకి, కొంగ, కోవిల, చిలుక, గోరింక, ఎలుక, తేలు, తీతువపిట్ట, చెవులపిల్లి, ఎలుగబంటి, పెద్దపులి, ఎద్దు, గెద్ద, పాలపిట్ట, గొర్రె, గబ్బిలము, నీటికాకి యను నీ ప్రాణుల పిత్తములు వారిచే గ్రహింపబడినవానిలో నధికములుగా గానుపించుచున్నవి. ఇక ప్రయోగవిషయమును బరిశీలింపగా నివి చరకాదులచేతను చికిత్సాభాగమున బాహ్యాభ్యంతరముగ పలువ్యాధులం దుపయోగింపబడినట్లు దెలియగలదు ఇటుల వీరిచే గ్రహింపబడి, ప్రయోగింపబడియు వీనికి ప్రత్యేకగుణములను జెప్పబడకుండుటకు గారణము దెలియకున్నది అయితే యీ పిత్తములు పిత్తప్రసంగమును బట్టి తేజోగుణభూయిష్ఠములై తిక్తామ్లరసములను, తీక్ష్ణ

ఉష్ణద్రవసరవిస్రగుణములను, విషప్రసంగమును బట్టి వ్యవాయి వికాశ్యాది గుణములను గలిగి మిక్కిలి దీపనకారులుగను, వాత కఫహరములుగను నుండునని యూహింపవచ్చును

ఆయా ప్రాణులయొక్క శరీరములనుండి పిత్తకోశములను అందలి ద్రవసహితములుగనే గ్రహించి, యెండలో గాని, ధూమము (పొగ)వచ్చు స్థలమునందుగాని వ్రేలాడగట్టి యారిపోవునట్లు జేసి జాగ్రత్తబెట్టుదురు ఇట్టుల సేకరింపబడిన పిత్తములు రసౌషధ నిర్మాతలచే తత్తత్ప్రయోజనములకై యుపయోగింపబడుచుండును వీటిని ప్రత్యేకముగ నాభ్యంతరప్రయోగమునకై యుపయోగింపవలసియున్నచో పైని జెప్పిన విధానము ననుసరించి శోధనము జేసి యుపయోగించుకొనుట హితము కాని వైద్యకవ్యవహారమున శుద్ధిజేయకయే యివి విశేషముగా ప్రత్యేక ప్రయోగములను గలిగి యున్నట్లు దెలియుగలదు అందు ఒంటెపిత్తము, చేపపిత్తము అనునవియే యట్లు ప్రయోగమును గలిగియున్నవి, ఇవి వరుసగా "పావుదారు, రోయిపీత" యని వ్యవహరింపబడుచున్నవి వీని ప్రయోగ మాంధ్రదేశమున ధారాళముగా నున్నది ఇవి సన్నిపాతజ్వరములందును, సూతికావాతములందును అట్లు ప్రయోగింపబడుచున్నవి శైత్యమును తగ్గించి దారుణమైన యుష్ణమును బుట్టించును ఇవి యిట్లు ప్రత్యేకముగ ప్రయోగింపబడుటయే గాకుండ యితర పిత్తములవలె నౌషధయోగములందుగూడ జేర్పబడుచుండును. ఈ రెండువిధములగు పిత్తములే బజారున విశేషముగా

లభించుచున్నవి మిగిలిన పిత్తము లిట్లు లభించుట లేదు.

ఇక చరక సుశ్రుత వాగ్భటులుగూడ నీ పిత్తసామాన్యమును తత్తద్వ్యాధులందు ప్రత్యేకముగ ప్రయోగించియు దీనికెట్టి శోధనమును నిరూపించియున్నట్లు గానరాదు.

(2) ప్రయోగములు

1. శ్విత్రకుష్ఠమున మయూరపిత్త గోపిత్తముల ప్రయోగము.

శ్లో॥ కాకోదుంబరికావాసా వల్గుజ చిత్రకా గవాం మూత్రే।
పిష్ట్వా మనశ్శిలావా సంయుక్తా బర్హిపిత్తేన॥ లేపః
కిలాసహన్తా, బీజా న్యవల్గుజాని లాక్షా చ। గోపిత్త
మంజనే ద్వే పిప్పల్యః కాలలోహరజః। శుద్ధ్యా శోణిత
మోక్షైః విరూక్షణైః భక్షణైశ్చ సక్తూనాం। శ్విత్రం
కస్యచిదేవ ప్రణశ్యతి క్షీణపాపస్య॥ చ-చి

(క) బ్రహ్మమేడి, అడ్డసరము, బావంచాలు, చిత్రమూలము, వణిశిల, నెమలిపిత్తము వీనిని గోమూత్రముతో నూరి లేపనజేసిన శ్విత్రకుష్ఠము శమించును

(ఖ) బావంచాలు, లక్క, గోపిత్తము, రసాంజనము, సౌవీరాంజనము, పిప్పళ్లు, లోహచూర్ణము వీనిని గోమూత్రముతో నూరి లేపనము జేసిన శ్విత్రకుష్ఠము శమించును

2 అపస్మారమున శ్వాపిత్త ప్రయోగము

శ్లో॥ పుష్యోద్ధృతం శునః పిత్తం అపస్మారఘ్న మంజనం॥
చ-చి

పుష్యమి నక్షత్రమున కుక్కపిత్తమును గ్రహించి దీనితో నప స్మారరోగికి అంజనము వేసిన హృదయప్రబోధకమై స్రోతస్సులు వికసించి సంజ్ఞాలాభ మేర్పడును

3. ఉన్మాదమున శల్యకాదిపిత్త ప్రయోగము

శ్లో॥ శల్యకోలూక మార్జార జంబూక వృకబస్తజై ।
మూత్ర పిత్త శకృల్లోమ నఖైశ్చర్మభిరేవచ॥
సేకాంజనం ప్రథమనం నస్యం ధూమం చ కారయేత్॥
చ-చి

ముళ్లపంది, గుడ్లగూబ, పిల్లి, నక్క, తోడేలు, మేక వీనియొక్క మూత్రములు, పిత్తములు, మలములు, రోమములు, గోళ్లు, చర్మములు విటిని గ్రహించి, వీనితో పిత్తోన్మాదరోగికి సేక-అంజన-నస్య-ధూమ రూప ప్రయోగముజేసిన హితమగును

4 స్థావర విషమున గోపిత్త మయూరపిత్త అశ్వపిత్తముల ప్రయోగము

శ్లో॥ అథ షష్ఠే సంజ్ఞాయా స్థాపనం కార్యం। గోపిత్త యుతారజనీ। శిఖిపిత్తార్థయుతం న్యాత్పలాశబీజ మగదో మృతేషువర । వార్తా కుపాణితాగార ధూమగో పిత్త నింబంవా॥ గోపిత్త యుక్తైర్గుళికాః సురసోగ్రా ద్విరజనీ మధుక కుష్ఠైః॥ ఉద్బంధ జలమృతే లేపౌ పథినస్య పానాని॥ వ్యోషం శిరీష పుష్పం ద్విరజన్యౌ వంశలో చనం చ సమం। పిష్ట్వా అజస్య మూత్రేణ గోఽశ్వ పిత్తేన సప్తాహం। వ్యత్యాస భావితోఽయం నిహన్తి శిరసిస్థితం విషం క్షిప్రం॥ చ-చి.

(క) స్థావరవిషముయొక్క యీరవవేగమున సంజ్ఞాస్థాపనము జేయదగినది అందుకు పసపుచూర్ణమున గోపిత్తమును గలిపి దీనితో నంజన నస్యములను జేసిన సంజ్ఞాస్థాపనమగును

(ఖ) కంఠమున కురివేసుకునిగాని, విషపానముజేసిగాని, జలము నందు మునిగిపోయిగాని మృతుడైనవానితో సమానముగ చేష్టలుడిగిన వానికి మయూరపిత్తము నొకభాగమును, పలాశబీజచూర్ణము నర్ధభాగమును గలిపిగాని, పెద్దములకవేరు, సగముగాచిన చెరకురసము, కరిదూపము, గోపిత్తము, నింబబీజము వీనినన్నిటిని మెత్తగా నూరిగాని, తులసి, వస, పసపు, మ్రానుపసపు, యష్టిమధుకము, చంగల్వకోష్టు వీటి చూర్ణమును గోపిత్తముతోగలిపిగాని శరీరమునకంతటను లేపనముజేసినను, లేక, ఉపధి యనగా శిరస్సుపై కత్తివాట్లు పెట్టి, వాటిపై నుంచినను, లేక, నస్యముజేసినను, లేక, పానముజేయించినను తిరిగి చేష్టలు యథాపూర్వముగ నేర్పడును మరియు, త్రికటుకములు, దిరిశనపువ్వు, పసపు, మ్రానుపసపు, వంశరోచన వీనిని మేకమూత్రముతో నూరి, యీ పిష్టము నొకరోజున గోపిత్తముచేతను, మరియొకరోజున అశ్వపిత్తముచేతను, మూడవరోజున తిరిగి గోపిత్తముచేతను ఇటుల వ్యత్యాసముగ నేడుదినములు భావనజేసి దీని నట్టి రోగియొక్క శిరమున కత్తివాట్లు బెట్టి వానిపై నుంచిన విషవేగము వెంటనే శమించును

5 అలర్క (పిచ్చికుక్క) విషమున మత్స్య గోపిత్తముల ప్రయోగము

శ్లో॥ పిప్పలీమరిచకూర వచాసైంధవశిగ్రుకాః। పిష్ట్వారోహిత
పిత్తేన ఘ్నన్త్యశ్రుగత మంజనాత్॥ విషేపక్వాశయ
గతే పిప్పలీం రజనీద్వయం। మంజిష్టాంచ సమంపిష్ట్వా
గోపిత్తేననరః పిబేత్॥ చ-చి.

(క) పిచ్చికుక్క కరచుటవల్ల విషము నేత్రగతమైనప్పుడు పిప్పళ్లు, మిరియాలు, యవక్షారము, వస, సైంధవలవణము, మునగవేరు పట్ట వీనిని మత్స్యపిత్తముతో మెత్తగా నూరి యంజనము వేసిన నేత్రగతవిషవికారము శమించును

(ఖ) విషము పక్వాశయమును బొందినప్పుడు పిప్పళ్లు, పసపు, మ్రానుపసపు, మంజిష్ట వీని చూర్ణమును గోపిత్తమునందు గలిపి పానము జేసిన యా విషవేగము శమించును

6. కీటవిషమున మత్స్య మయూరపిత్త ప్రయోగము

శ్లో॥ వచాంవంశత్వచం పాఠాంనతం సురసమంజరీం।
ద్వేబలే నాకులీంకుష్ఠం శిరీషం రజనీద్వయం॥
గుహాం మతిగుహాంశ్వేతామజగంధాం శిలాజతు।
కత్తృణం కటభీంక్షౌరం గృహధూమం మనశ్శిలాం॥
రోహితకస్య పిత్తేన పిష్ట్వాతు పరమోఽగదః।
నస్యాంజనాద్య లేపేషు హంతో విశ్వంభరాదిషు॥
ప్రధానో బర్హిపిత్తేవ తద్వద్వాయస పీలుకం॥

చ-చి.

వస, వెదురుపైనుండు త్వక్కు, చిరుబొద్ది, గ్రంథితగరము, తులసిపువ్వు, బల, అతిబల, దుంపరాష్ట్రము, చంగల్వకోష్ఠు, దిరిశనపువ్వు, పసపు, మ్రానుపసపు, పృశ్నిపర్ణి, శాలిపర్ణి, త్రివృత్తు, వావింట, శిలాజతు, కొమంచివేరు, కంటకశిరీషబీజము, యవక్షారము, కరిదూపము, మణిశిల వీనిని మత్స్యపిత్తముతో మెత్తగా నూరి విశ్వంభరాదికీటవిషమున నస్యరూపమునను, అంజనరూపమునను, ఆలేపనరూపమునను ఉపయోగించిన అట్టి విషము శమించును మరియు, సర్వకీట

విషములందును తెల్లగురివింద గింజలను నెమలిపిత్తముతో నూరి పైవిధముగనే యుపయోగించిన మిక్కిలి శ్రేష్ఠము

7. యోనిరోగమున గోపిత్త మత్స్యపిత్త ప్రయోగము

శ్లో॥ గోపిత్తేమత్స్యపిత్తే వాక్షౌమం త్రిస్సప్తభావితం॥
మధునాకిణ్వచూర్ణం వాదద్యా దచరణాపహం॥
స్రోతసాం శోధనం కండూ క్లేదశోఫహారం చతత్॥

చ-చి.

అచరణ యను యోనిరోగమున పట్టుగుడ్డను గోపిత్తమునందుగాని, మత్స్యపిత్తమునందుగాని యిరువదియొకమార్లు భావనజేసి యోని యందుంచినచో స్రోతశ్శోధనమగును కండు, క్లేదము, శోఫయు శమించును

8. శ్విత్రమున మయూరపిత్త ప్రయోగము

శ్లో॥ లేపాత్ పిత్తంశైఖినంశ్విత్రహారి॥   సు-చి.

మయూరపిత్తమును లేపనము జేసినయెడల శ్విత్రకుష్ఠము శమించును.

9. విషసంసృష్టాంజనముచే గలిగిన నేత్రవిపత్తున గోపిత్త ప్రయోగము

శ్లో॥ అంజనే విషసంసృష్టే   ఫేనో గోపిత్తసంయుతః॥

సు-కల్ప.

విషసంసృష్టమైన యంజనమును ధరించుటవల్ల నేర్పడిన నేత్ర వికారమునందు సముద్రఫేనచూర్ణమును గోపిత్తముతో నూరి నేత్రముల కంజనము వేసిన యట్టి వికారము శమించును.

10. దృష్టిగతపిత్తజరోగమున కూర్మపిత్త - మత్స్య పిత్తముల ప్రయోగము

శ్లో॥ శీతం సౌవీరకం వాపి పిష్ట్వాథ రసభావితం।
కూర్మ పిత్తేన మతిమాన్ భావయే ద్రోహితేనవా॥
చూర్ణాంజనమిదం నిత్యం ప్రయోజ్యం పిత్తశాంతయే॥
సు-ఉత్తర

పచ్చకర్పూరమును, సౌవీరాంజనమును, మాంసరసముతో నూరి, యీ పిష్టమును కూర్మపిత్తముతోగాని, మత్స్యపిత్తముతోగాని భావన జేసి యెండించి చూర్ణరూపమున అంజనము వేసినచో దృష్టిగతపిత్తజ వ్యాధి శమించును

11 వస్తిజేసిన ద్రవ్యము తిరిగి బయటకు రానప్పుడు గోపిత్త ప్రయోగము

శ్లో॥ కుష్ఠం సుపిష్టం కుముదేనసార్థం గవ్యం చ పిత్తం ప్రపిబేజ్జలేన॥
కాశ్యప-సిద్ధి,

వస్తిజేసిన ద్రవ్యము తిరిగి బయటకు రానియెడల చెంగల్వకోష్ఠును, పద్మబీజమును, గోపిత్తముతో నూరి యీ కల్కమును జలముతో పానము జేయించిన హితమగును

12. రక్తపిత్తమున ఆజపిత్త ప్రయోగము

శ్లో॥ అతి నిస్సృత రక్తశ్చ క్షౌద్రేణ రుధిరం పిబేత్।
జాంగలం, భక్షయేద్వా ఆజమామం పిత్తయుతం యకృత్॥
అ-హృ-చి.

రక్తపిత్తరోగికి విశేషముగ రక్తము బయటకు స్రవించినప్పుడు

జాంగల జంతువుల రక్తమును పానముజేయించినను, లేక, మేకయొక్క యకృత్తును పిత్తసహితముగా భక్షింపజేసినను హితమగును

13 సన్నిపాతజ్వరమున మాత్స్యపిత్త ప్రయోగము

శ్లో॥ వచారసోన కటుకం భావయే న్మత్స్యపిత్తేన త్రివా
రం చూర్ణయేత్ దాపయేత్ ప్రాణభిద్రాయాం
సంజ్ఞాకరణ ముత్తమం॥ ర-మం

సన్నిపాతజ్వర పీడితునకు సంజ్ఞామోహము కలిగినప్పుడు వస, వెల్లుల్లి, కటుకరోహిణి మున్నగు ద్రవ్యచూర్ణమును మత్స్యపిత్తముతో మూడుసార్లు భావనజేసి నస్యము జేసిన సంజ్ఞామోహము నశించును

14, స్వర్ణజారణమునకు మయూరపిత్త ప్రయోగము

శ్లో॥ హారాత్తేమపరిధ్మాతో రసస్తద్గర్భసంస్థితః।
మాయూర మాయునా లిప్తం కాంచనం గ్రసతిక్షణాత్॥
ఆ-ప్ర

కచ్ఛపయంత్రస్థమైన మూషయొక్క లోభాగమున మయూర పిత్తమును బూసి యందు స్వర్ణసహితముగా పాదరసమునుంచి, బంధించి కోష్ఠీయంత్రమున బలముగ నూదినచో స్వర్ణము రసమునందు జారితమగును

(3) యోగములు

1. బ్రహ్మాస్త్రరసము

(మయూర-మహిష-మత్స్య-వరాహ-ఛాగ-పన్నగ-శశ-జంబుక-శ్వానపిత్తములచే భావనజేయబడినది)

---

* పిత్తములు విషముతో సమానమై మిగుల తీక్ష్ణమైన వీర్యముగలవిగాన వీనిచె భావనజేయబడిన రసౌషధముల ప్రయోగమున దధ్యన్నభోజనము, శీతలోపచారములు హితములని తెలియవలెను.

శ్లో॥ ద్వితుత్థంచ త్రిపాషాణం గంధకంచ శిలావిషం।
నేపాళం దరదంచాభ్రం సైంధవం మరిచంబిడం॥
త్రిక్షారం టంకణంహింగు సర్వతుల్యంతు పారదం।
జ్యోతిష్మత్యాస్తు తైలేన మర్దయే ద్దినపంచకం॥
డోలాయంత్రే దినేపక్త్వా నీత్వాఖల్వే విమర్దయేత్।
మయూరమహిషీ మత్స్య వారాహచ్ఛాగపన్నగాః॥
శశకా జంబుకాశ్వాన ఏభిఃపిత్తైస్తు భావయేత్।
గుంజామాత్రం క్షురేభిత్వా బ్రహ్మద్వారే వినిక్షిపేత్॥
నశ్యతి తత్ క్షణేనైవ సన్నిపాతం సుదారుణం॥
మూకాపస్మారబధిర హిక్కా శ్వాస వినాశనం॥
బ్రహ్మాస్త్రోఽయం రసోఖ్యాతః సన్నిపాత కులాంతకః॥

బ-రా సన్నిపాత.

శుద్ధిజేసిన మైలతుత్థము, శుద్ధిజేసిన పాలతుత్థము, శుద్ధిజేసిన ఊల్లి పాషాణము, శుద్ధిజేసిన గౌరీపాషాణము, శుద్ధిజేసిన దొడ్డిపాషాణము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన మణిశిల, శుద్ధిజేసిన వత్సనాభి, శుద్ధిజేసిన నేపాళబీజములు, శుద్ధిజేసిన ఇంగిలీకము, అభ్రకభస్మ, సైంధవ లవణము, మిరియాలచూర్ణము, బిడాలవణము, సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, మడ్డివెలిగారము, పొంగించిన యింగువ వీనిని సమభాగములుగను, వీని మొత్తమునకు శుద్ధిజేసిన పాదరసమును సమముగను గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిజేసి అందు మిగిలిన ద్రవ్యములను జేర్చి మాల్కంగునీ విత్తుల తైలముతో నైదు దినములు మర్దించవలెను పిమ్మట నీ పిష్టమును పలుచని వస్త్రఖండములో మూటగట్టి డోలాయంత్రమున కాంజికముతో నొకదినము పాకముజేసి పిమ్మట నా యౌషధపిష్టమును నెమలిపిత్తముతోను, ఎనుముపిత్తము

తోను, చేపపిత్తముతోను, పందిపిత్తముతోను, మేకపిత్తముతోను, పాము పిత్తముతోను, చెవులపిల్లి పిత్తముతోను, నక్కపిత్తముతోను, కుక్క పిత్తముతోను ప్రత్యేకముగ నొక్కొక్కదినము చొప్పున భావనజేసి భద్రపరచవలెను. ఇటుల సిద్ధముజేయబడినట్టిది బ్రహ్మాస్త్రరస మన బడును. సన్నిపాతజ్వర పీడితుడు మూర్ఛాపస్మారబాధిర్యములతో గూడి మిగుల మూర్ఛితుడై యున్నప్పుడు నడినెత్తిపై రోమములు తొలగించి బ్రహ్మరంధ్రమున కత్తివాట్లుపెట్టి అందు ఒక గురిగింజ ప్రమాణమున నీ యౌషధము నుంచి చేతితో లోన ప్రవేశించునట్లు రుద్దవలెను. ఇందువలన అట్టి వికారములన్నియు వెంటనే తగ్గి సన్నిపాతజ్వరము శమించును మరియు నందు గలుగు హిక్క, శ్వాసయుగూడ శమించును.

2. రసరాజేంద్రరసము

(మత్స్య-వరాహ-మయూర-చాగ-మహిష పిత్తములచే భావన జేయబడినది)

శ్లో॥ సూతస్య శుద్ధస్యపలం పలంతామ్రమయోరజః।
అభ్రంనాగం పలంవంగం పలం గంధకతాళకం॥
పలం శుద్ధవిషంచూర్ణం సర్వమేకత్రకారయేత్।
మర్దయేత్కాకమాచ్యాశ్చ పత్రసార రసేనచ॥
మత్స్య వారాహ మాయూర ఛాగమాహిషపిత్తకైః।
మర్దయేద్భిన్నభిన్నంచ త్రికటోరంబుభిస్తదా॥
ఆర్ద్రికస్యరసైః పశ్చాత్ శతవారాన్ముహుర్ముహుః।
సిద్ధోఽయం రసరాజేంద్రో ధన్వన్తరి ప్రకాశితః॥
గుంజామాత్రం రసందద్యాత్ సురసారస సంయుతం।
మేఘధారా ప్రవాహేన ధారితం వారిమస్తకే॥

అనివార్యోయదా దాహ స్తదా దేయాచ శర్కరా।
భోజనం దధిసంయుక్తం వారమేకంతు దాపయేత్॥
ఈశ్వరేణ హతం, కామం, కేశవేనచ దానవం।
పావకేన హతంశీతం సన్నిపాతం రస స్తథా॥

బ-రా సన్నిపాత

శుద్ధిజేసిన పాదరసము 1 పలము, తామ్రభస్మ 1 పలము, లోహ భస్మ 1 పలము, అభ్రకభస్మ 1 పలము, నాగభస్మ 1 పలము, వంగ భస్మ 1 పలము, శుద్ధిజేసిన గంధకము 1 పలము, శుద్ధిజేసిన తాళకము 1 పలము, శుద్ధిజేసిన వత్సనాభి 1 పలము ఇటుల గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిజేసి, అందు మిగిలిన ద్రవ్యములను జేర్చి కొమంచి యాకు స్వరసముతో జక్కగా మూడుదినములు మర్దించవలెను, పిమ్మట చేప, పంది, నెమలి, మేక, ఎనుము వీని పిత్తములతో ప్రత్యేకముగ నొక్కొక్కదినము చొప్పున నూరి, త్రికటుక కషాయముచేతను, అల్లపు రసముచేతను పలుమార్లు భావనజేసి భద్రపరచవలెను ఇటుల సిద్ధము జేయబడినట్టిది రసరాజేంద్రరసమనబడును దీనిని ఒక గురిగింజ ప్రమాణ మున తులసీ స్వరసముతో సేవించవలెను ఇందువలన గలుగు తాప మును శమింపజేయుటకు శిరస్సుపై వర్ష ధారపడునట్లు రోగిని కూర్చుండ బెట్టి, చక్కెర గలిపిన జలమును పానము జేయించవలెను. మరియు దధ్యన్నమును ఆహారముగా నొసంగవలెను ఇందువలన సన్నిపాతి జ్వరము శమించును.

3. స్వచ్ఛంద భైరవరసము

(మత్స్య-కూర్మ-వరాహ పిత్తములచే భావనజేయబడినట్టిది)

శ్లో॥ శుద్ధసూతం విషంచాభ్రం హింగుళం బలితాళకం।
తుల్యంతుల్యం ఖల్వమధ్యే క్షిపేన్మర్ద్యం దినత్రయం॥

హంసపాది కషాయేణ కుక్కుటే పుటపాచితం।
చూర్ణంకృత్వా తతో దేయం మత్స్యకూర్మవరాహకే॥
పిత్తే దినత్రయంభావ్యం మాషమాత్రానుపానతః।
వస్తివాతం నిహన్త్యాశుచాత్యుగ్రం నాశయేద్ధ్రువం॥

బ-రా వాతరోగ.

శుద్ధిజేసిన పాదరసము, శుద్ధిజేసిన వత్సనాభి, అభ్రకభస్మ, శుద్ధిజేసిన హింగుళము, శుద్ధిజేసిన గంధకము, శుద్ధిజేసిన తాళకము వీనిని సమాంశములుగ గ్రహించి, తొలుత రసగంధకములను కజ్జలిజేసి, అందు మిగిలిన ద్రవ్యములను జేర్చి హంసపాదియాకు స్వరసముచే మూడుదినములు మర్దించి, చిన్న చిన్న చక్రకలుజేసి, శరావసంపుటమున బంధించి కుక్కుటపుటముచె పాకము చేయవలెను స్వాంగశీతలమున నా యౌషధమును గ్రహించి, మెత్తగా చూర్ణించి, చేప, తాబేలు, పంది వీని పిత్తములతో ప్రత్యేకముగా నొక్కొక్క దినము చొప్పున భావనజేసి మాష ప్రమాణమున మాత్రలుజేసి వాయాశుష్కము జేయవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది స్వచ్ఛందభైరవరసమనబడును దీని నొక్కొక్క మాత్ర చొప్పున అల్లపురసముతో సేవించిన అత్యుగ్రమైన వస్తివాతము శమించును

8-వ అధ్యాయము

జాన్తవ వర్గము

జాన్తవ ద్రవ్యములు

శ్లో॥ మధూనిగోరసా పిత్తం వసామజ్జాఽసృగామిషం।
విణ్మూత్ర చర్మరేతోఽస్థి స్నాయు శృంగ నఖాః
ఖురాః॥ జంగమేభ్య ప్రయుజ్యంతే కేశలోమాని
రోచనా ॥ చ-సూ-అ 1-69.

తేనె, క్షీరము, పిత్తము, వస, మజ్జ, రక్తము, మాంసము, మలము, మూత్రము, చర్మము, శుక్రము, అస్థి, స్నాయువులు, శృంగము, గోళ్లు, డెక్కలు, కేశములు, రోమములు, గోరోచనము అనునవి చరకునిచే ద్రవ్యవిభాగములో జాన్తవ ద్రవ్యములుగా బరింపబడినవి. ఇందు విశేషముగా రసతంత్ర ప్రవర్తకులచే, "నారీమేషీఖరోష్ట్రీణాం మూత్రవర్గోగజస్యచ। మధ్వాజ్యటంకణం స్యాన్మిత్రపంచకం॥ నరాశ్వ శిఖిగోమత్స్య పిత్తాని పిత్తవర్గకే। మత్స్యాహి నరమేషీణాం శిఖినాంచ వసామతా॥" (రసరత్నాకర) అని మూత్రమధ్వాజ్య పిత్తవసాద్రవ్యములు తత్తత్ప్రాణులనుండి గ్రహింపదగినవిగా తెలుపబడినవి మరియు, "ఊర్ణా టంకణగిరిజతు మహిషీకర్ణాక్షిమల శక్రగోప కర్కటకాః॥" ఆ-ప్ర అని రోమములు, మహిషీ కర్ణాక్షి మలము, ఆరుద్రపురుగులు, పీతమాంసము మున్నగు జాన్తవ

ద్రవ్యములుగూడా గ్రహింపబడియున్నవి ఇవి యెల్ల పాదరసమునకు జేయు భిన్న భిన్న సంస్కారములకై యుపయోగింపదగియుండునని తత్తత్ప్రకరణములందు వార్లచే దెలుపబడియున్నవి అందుచే నీ జాంగమద్రవ్యములను మేము గూడ రసౌషధ విజ్ఞానమునం దొక భాగముగా జేర్చియున్నాము. అయితే నీద్రవ్యముల కన్నింటికిని గుణాదినిరూపణము గ్రంథబాహుళ్యమునకు హేతువగునుగాన వీనిలో ముఖ్యమైనట్టియు, ఔషధార్థ ముపయోగింపదగియుండునట్టియు, మిగుల ప్రసిద్ధిలో నున్నట్టియు ద్రవ్యములను మాత్రమే గ్రహించి యీ భాగమున జేర్చియున్నాము. వీనికి రసతంత్రమున నుపయోగాదులు ఖనిజవర్గభాగమున తత్తత్ప్రసంగమున దెలిపియున్నాముగాన యిట వైద్యకవ్యవహారమునకు వలయు గుణాదుల దెలుపదలచితిమి. విత్తములు తంత్రకర్తలచే విషములుగా వర్ణింపబడియుండుటచే వానిని విషవర్గములో జేర్చియున్నాము మిగిలిన ద్రవ్యములయొక్క యుపయోగాదులను, వాటియొక్క గుణాదులను ఇతర గ్రంథములనుండి పాఠక మహాశయులు గ్రహించుదురుగాక!

కస్తూరీ—కస్తూరి (క)

పర్యాయపదములు

శ్లో॥ మృగనాభిర్మృగమదః కథితస్తు సహస్రభిత్।
కస్తూరికా చ కస్తూరీ వేధముఖ్యా చసాస్మృతా॥

మృగనాభి, మృగమదము, సహస్రభిత్తు, కస్తూరిక, కస్తూరి, వేధముఖ్య అనునవి కస్తూరీ నామములు.

కస్తూరీగుణములు

శ్లో॥ కస్తూరికా కటు స్తిక్తా క్షారోష్ణా శుక్రలాగురుః।
కఫవాత విషచ్ఛర్ది శీతదౌర్గంధ్యశోషహృత్ ॥

కస్తూరి కటురసమును, తిక్తానురసమును, గురుగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును క్షారముగలది శుక్రమును వృద్ధిజేయును. కఫవాతములను శమింపజేయును విషము, ఛర్ది, శైత్యము, దౌర్గంధ్యము, శోష అను నీ వ్యాధులను బోగొట్టును

గంధమార్జారవీర్య గుణములు (ఖ)

శ్లో॥ గంధమార్జారవీర్యంతు వీర్యకృత్ కఫవాతహృత్ ।
కండూకుష్ఠహరంనేత్ర్యం సుగంధం స్వేదగంధనుత్ ॥

పునుగు (కస్తూరిభేదము) మంచివాసన గలిగియుండును శుక్రమును వృద్ధిబొందించును నేత్రములకు హితమైనది కఫవాతములను శమింపజేయును కండు, కుష్ఠము, చెమటవలన గలుగు దుర్వాసన వీనిని బోగొట్టును

లతాకస్తూరికాగుణములు (గ)

శ్లో॥ లతాకస్తూరికాతిక్తా స్వాద్వీవృష్యా హిమాలఘుః॥
చక్షుష్యా ఛేదనీశ్లేష్మ తృష్ణా వస్త్యాస్య రోగహృత్॥

లతాకస్తూరి తిక్తరసమును, మధురానురసమును, లఘుగుణమును, శీతవీర్యమును గలిగియుండును వెంటనే శుక్రమును గలిగించును నేత్ర

ములకు హితమైనది. ఛేదనము కఫమును శమింపజేయును తృష్ణ, వస్తిరోగము, ముఖరోగము వీనిని బోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

మృగమదము.

(ఖ) గుణబోధకములు

సహస్రభిత్తు, వేధముఖ్య.

(గ) ఉత్పత్తిబోధకములు

మృగనాభి.

(2) శబ్దార్థములు

మృగమదము— కస్తూరీమృగముయొక్క మదము (సారము).

వేధముఖ్య—వ్యాధులను బోగొట్టుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. సహస్రభిత్తు - అనేకవ్యాధులనుబోగొట్టునది.

మృగనాభి—కస్తూరీమృగముయొక్క నాభి (బొడ్డు) యందుత్పన్నమగునది

(3) భేదములు

ఇది జాంతవము, ఓషధీయము అని నిఘంటుకారుల నిరూపణమునుబట్టి రెండువిధములుగా నుండునని జెప్ప

వచ్చును. అందు జాంతవమనునది దుప్పివలెనుండు కస్తూరీ మృగముయొక్క నాభియందుత్పన్నమగును అందుచేతనే యియ్యది మృగనాభియను పదముచే వ్యవహరింపబడు చున్నది ఇయ్యది యుత్తేజక సేధ్యవృష్య సుగంధద్రవ్య ములలో శ్రేష్ఠమైనదిగా గణింపబడుచున్నది ఈ కస్తూరిలో కృత్రిమ కస్తూరికూడ బజారులందు లభ్యమగుట గలదు కావున కస్తూరీ లక్షణమును తెలిసి నిజమగు కస్తూరిని గ్రహించుట యుక్తము స్వచ్ఛమగు కస్తూరి దేశభేద ముచే ననేకవిధములుగా నుండును అందు, 'కామరూపోద్భవా శ్రేష్ఠా నేపాలీ మధ్యమాభవేత్। కాశ్మీరదేశ సంభూతా కస్తూరీ హ్యధమాభవేత్॥'' భా-ప్ర.—కామరూప దేశమ నందును, నేపాల దేశమునందును, కాశ్మీర దేశమునందును లభించును వీనిలో కామరూపోద్భవము శ్రేష్ఠమైనది నేపాల దేశజము మధ్యమమైనది కాశ్మీర దేశజము అధమమైనది యని దేశభేదముచే కస్తూరిని ఉత్తమ-మధ్యమ-అధమములుగా భావమిశ్రుడు విభజించియున్నాడు మరియు, రాజనిఘంటు కారుడీ కామరూపాది దేశజములగు కస్తూరులకు వర్ణభేదము నిట్లు తెలిపియున్నాడు ''కపిలా పింగలా కృష్ణా కస్తూరీ త్రివిధా క్రమాత్। నేపాలికే చకాశ్మీరే కామరూపేచ జాయతే॥'' అనగా కామరూపదేశజ కస్తూరి కృష్ణవర్ణమును, నేపాలదేశజ కస్తూరి కపిలవర్ణమును, కాశ్మీర దేశజ కస్తూరి పింగలవర్ణమును గలిగియుండును మరియు, దేశభేదము చేతను, వర్ణభేదముచేతను త్రివిధములుగనుండు కస్తూరి యొక్క స్వరూపభేదములను రాజనిఘంటుకారు డిట్లు

వర్ణించియున్నాడు. "సాప్యేకాఖరికాతతశ్చ తిలకా జ్ఞేయా కులుత్థాపరా। పిండాన్యాపిచ నాయికేతిచ పరాయా పంచ భేదాభిధా॥ చూర్ణాకృతిస్తు ఖరికా తిలకాతిలాభా కౌలుత్థ బీజ సదృశాచ కులుత్థికాచ। స్థూలాతతశ్చకియదియంకిల పిండకాఖ్యాతస్యాశ్చ కించిదధికాయది నాయికాఖ్యా॥" రా-ని ——అనగా - ఖరిక, తిలక, కులుత్థ, పిండ, నాయిక యని కస్తూరియొక్క స్వరూప మైదు విధములుగనుండును అందు చూర్ణరూపముననుండునది ఖరిక యనియు, నువ్వు గింజలవలె నుండునది తిలకయనియు, ఉలవల రూపమున నుండునది కులుత్థ యనియు, అంతకు కొంచెము పెద్ద స్వరూపముతో నుండునది పిండయనియు, అంతకు హెచ్చు స్వరూపముతో నుండునది నాయిక యనియు దెలియనగును అయితే బజారులందు దొరకునట్టిది కృష్ణవర్ణముగలిగి తిలల కంటె తక్కువ స్వరూపమును గలిగి చూర్ణమువలెనుండును. మరియు నందు ఉలవలకంటె పెద్దవియగు నుండలవలెనుండునదిగూడ అప్పుడప్పుడు గలసియు లభ్యమగుచుండును కాని పైని దెలిపిన ప్రత్యేక స్వరూపములతో కస్తూరిగానరాదు ఇన్నివిధములుగ నుత్పన్నమగుచున్న కస్తూరి మిగుల వెల గలదియగుటచేతను, నతిస్వల్పముగ నుత్పత్తియగుచుండుట చేతను దీనిని విక్రయించువార లీరకముల నెల్ల మిశ్రముచేసి విక్రయించుదు రేమో యూహింపవలసియున్నది. మరియు దీనితోబాటు కృత్రిమకస్తూరిగూడ బజారులందు లభ్యమగుచుండును నిజకస్తూరిని కొద్దిగా దీసికొని దీనితో సమాన స్వరూపముగల నితర ద్రవ్యచూర్ణమును గలిపిగాని, యట్టి

ద్రవ్యమునందు కస్తూరీ ద్రావకమును జేర్చిగాని బజా
లందు అమ్ముచుందురు ఇది చూచుటకు నిజముగు కస్త
వలెనే గానుపించును కాని కస్తూరీ పరీక్షావిధానమున
క్షించినచో నందలి తత్వము బోధపడగలదు కావున ఒ
రులందు నిజమగు కస్తూరికై ప్రయత్నింపవలెను

మరియు, జవాది యను సుగంధ ద్రవ్యము గ
రాజము, కృత్రిమము, మృగధర్మజము అను మొద
నామములచే రాజనిఘంటువునందు వర్ణింపబడుటచే గొం
దీనినే కృత్రిమ కస్తూరి యని చెప్పుదురు అయితే
వాసనబట్టి యొకింత కస్తూరీ సామ్యతను గలిగియుండు
కాని స్వరూపాదులనుబట్టి నిజముగ నిది కస్తూరికి భిన్న
నదిగనే గ్రహింపదగినది ఏలయనగా 'సమూహగంధం
నాగ్రాణి కర్దమము, సుగంధతైల నిర్యాసము'
మున్నగు నామములచే నిది సాంబ్రాణి మొదలగు కొ
సుగంధ ద్రవ్యములనుండి రసక్రియరూపమున తయారుచే
బడినట్లు బోధపడుచున్నది మరియు, 'జవాది నీలం సుసి
మీషత్పీతం సుగంధితం। ఆతపే బహులామోదం
యోగ్యం న చాన్యధా॥'' రా-ని —అని చెప్పబడు
జవాది కొద్దిగ పసపువర్ణముతో గూడిన నీలవర్ణమునుగ
స్నిగ్ధముగ నుండుననియు, మంచి పరిమళము గలిగియు
ననియు, నెండలోనుంచినప్పుడు హెచ్చుగ పరిమళించునని
దెలియుచున్నది. అందుచే జిక్కగనుండు తైలమువలె న
యాతప సంయోగమున హెచ్చుగ పరిమళించునట్టి ద్రవ్య

నని దెలియదగినది మరియు, 'పీతూద్భవా కస్తూరికా' యను నిఘంటు రత్నాకర వచనమునుబట్టి గంధమార్జార బీజము (పునుగు)ను కస్తూరీ భేదముగా గొందరు జెప్పుదురు అయితే నిది వాస్తవముగా జాంతవమైనను ప్రత్యేక సుగంధద్రవ్యము గాని కస్తూరీభేదముగ గానరాదు. ఇది చూచుటకు ముద్దవలె నుండును ఒకవిధమగు సుగంధమును గలిగియుండును కాని కొందరకీ వాసన గిట్టదు ఇది యొక విధమగు మార్జాలము (పిల్లి) యొక్క వీర్యము ఇది తెల్లగ నుండును విక్రయించువార లిందు వేరొక నిర్యాసమును సమ్మిశ్రముజేసి బజారులందు విక్రయించుదురు ఇయ్యది నలుపు గలసిన మెరుపు వర్ణము గలిగియుండును కావున అట్టి వర్ణభేదమునుబట్టి నిజమగు ద్రవ్యమును గ్రహించుట యుక్తము ఇది యిట్లుండ దీనిని నిఘంటు రత్నాకరకారు డేల కస్తూరీ భేదముగా వర్ణించియున్నాడో విమర్శింపదగి యున్నది కస్తూరిలో నోషధీయ కస్తూరి యను మరియొక భేదము గలదని తొలుతనే దెలుపబడియున్నది ఓషధీయ శబ్దముచేతనే యిది జాంతవముగాదని దెలియుచునేయున్నది. ఇది లతా కస్తూరి యని వ్యవహరింపబడుచున్నది కస్తూరీ శబ్దమునుబట్టి యీ లత కస్తూరీ గంధమును గలిగియుండు ననియు, నందుచే నా ద్రవ్య మట్లు వ్యవహరింపబడుచున్న దనియు దెలియనగును ఇది దక్షిణ భారతమున నుత్పన్న మగునని నిఘంటురత్నాకరమున దెలుపబడినది ఇటుల కస్తూరియం దనేక రకములుండుటచే నిజమగు కస్తూరిని గురించి దెలుసుకొనుట యుక్తము. ''స్వాదే తిక్తా పింజరా

కేతకీనాం గంధం ధత్తేలాఘువంతోలనేన। యాప్సున్యస్తా నైవ వైవర్ణ్య మాయాత్ కస్తూరీ సా రాజయోగ్యా ప్రశస్తా॥'' ''మర్దితా చిక్కణా స్యాత్। దాహం యానైతి వహ్నౌచిమ చిమకురుతే చర్మగంధా హుతాశే। సాకస్తూరీ ప్రశస్తావరమృగతనుజా రాజతే రాజభోగ్యా॥'' రా-ని — అని రాజనిఘంటువున కస్తూరిని బరీక్షించు విధానము దెలుపబడినది ఎటులనగా - నిజమగు కస్తూరి కొద్దిగా నోటియందుంచుకొనినప్పుడు చేదుగనుండుచు వర్ణము పింజరవర్ణముగానుండును ఆఘ్రాణించినప్పుడు మొగలిపువ్వుల వాసన జూపించును తూచినప్పుడు మిక్కిలి తేలికగా నుండును. నీళ్లలో వేసినప్పుడు నిజవర్ణములో వికృతిలేక యుండును. మరియు, కొద్దిగా హస్తమునందుంచుకుని మర్దించినచో చిక్కదనమును బొందును. అగ్నియందుంచినచో మండిపోక చిమచిమయను శబ్దమును జేయును. చర్మమును గాల్చినప్పుడు గలుగు గంధమును గలిగియుండును ఇటుల వైవిధముగ బరీక్షించి గ్రహింపబడినట్టిది మిక్కిలి శ్రేష్ఠమైనదిగా దెలియనగును. మరియు, 'శాలేజరతిచహారిణా త్తే నరోగిణీచ మందగంధయుతా। కామాతురేచ తరుణే కస్తూరీ బహుళ పరిమళాభవతి॥'' అని కస్తూరీ గంధభేదములు రాజనిఘంటువున జెప్పబడినవి. అందు మిగుల చిన్నదియు, ముదుసలియు, కృశించినట్టియు, వ్యాధిచే బీడింపబడినట్టియు నగు కస్తూరీ మృగమునుండి యుత్పన్నమైన కస్తూరి స్వల్పగంధమును మాత్రమే గలిగియుండును కామముచే బీడింపబడినట్టియు, తరుణవయస్సునం దున్నట్టియు మృగమునుండి

యుత్పన్నమైన కస్తూరి హెచ్చు గంధమును గలిగియుండును. కావున కస్తూరిని గ్రహించునప్పుడీగంధ విభేదమును కూడ గుర్తింపనగును. ఇక త్యాజ్య కస్తూరిని బరీక్షించు విధానముగూడ రాజనిఘంటుకారునిచే నిట్లు దెలుపబడినది. "యాస్నిగ్ధా ధూమగంధావహతి వినిహితా పీతతాం పావకేం తర్నిశ్శేషం యానివిష్టాభవతి హుతవహే భస్మసాదేవ సద్య। యాచన్యస్తా తులాయాం కలయతిగురుతాంమర్దితా రూక్షతాంచజ్ఞేయా కస్తూరికేయం ఖలకృతమతిభిః కృత్రిమానైవసేవ్యా॥" రా-ని అనగా - స్పృశించినప్పుడు జిడ్డు గలిగి యుండును అగ్నియందుంచినప్పుడు పసపుపచ్చని వర్ణముగల ధూమముతోగూడి కొంచెము కాలములో బూడిదవలెనగును తూచినప్పుడు మిక్కిలి బరువుగానుండును హస్తమునందుంచుకుని వ్రేలితో మర్దించినప్పుడు గరగరలాడును ఈవిధముగా బరీక్షింపబడినట్టిది దుష్ట కస్తూరియని తెలిసికొని త్యజింపవలెను ఇటుల నిర్దుష్ట దుష్టకస్తూరీ పరిజ్ఞానముతో నిర్దుష్టకస్తూరిని గ్రహించి యోగములందు జేర్చుకొనుట యుక్తమగును. ఇయ్యది మిక్కిలి యుత్తేజకర ద్రవ్యమగుటచే వాతకఫజ వ్యాధులలో విశేషముగ ప్రయోగింపబడుచుండును సన్నిపాతాదిజ్వరములలో సంజ్ఞామోహముగలిగినప్పుడు తమలపాకుల రసములో దీనిని జేర్చి యుపయోగించుదురు అటులనే అపతంత్రికాది వాత వ్యాధులలోను, సూతికావాతమునందును క్షయకాసాది కఫజ వ్యాధులలోను దీనిని విరివిగా ప్రయోగించుదురు. కొన్ని ప్రాంతములందు ప్రసవించినట్టిస్త్రీకి వెంటనే కొద్ది

మోతాదులో కస్తూరిని తమలపాకులో చుట్టబెట్టి నమిలించి మ్రింగించుదురు. ఈ చెప్పబడిన వ్యాధులందేగాకుండ నితరవ్యాధులలో నసాధ్యలక్షణము లేర్పడినప్పుడుగాని, అరిష్టలక్షణములు గానుపించినప్పుడుగాని కస్తూరిని ముఖ్యౌషధముగా వాడుదురు. ఇటుల నీ ద్రవ్యము ప్రతి వ్యాధిలోను సర్వసాధారణముగా నెప్పుడో యొకప్పుడు ప్రయోగింపబడుచునే యుండును. గంధమార్జారబీజముగూడ ప్రయోగింపబడుచునే యుండును గాని కస్తూరియంత ప్రయోగము దీనికి గానరాదు. మహారాజాధిరాజు లీ కస్తూరిని ప్రతినిత్యము తాము శరీరమున కలంకరించుకొను సుగంధాదిలేపములలో దీనిని జేర్చుకొందురు. మరియు పునుగు జవ్వాది మున్నగువానినిగూడ పై యనులేపములలో జేర్చుకొనుచుందురు. అయితే యివి సామాన్యజనుల కందుబాటులో లేనివి యగుటచే వ్యవహారమునందు వీని ప్రయోగ మరుదుగనే యుండును. ఈ ద్రవ్యములతో ధూపవర్తులను జేసి విక్రయించుదురు. ఇవి మిక్కిలి వెలగలిగియుండును. వీటి ధూపము హెచ్చు పరిమళము గలిగియుండును. ఇటుల నీ ద్రవ్యములు వైద్యకమునందును, వ్యవహారమునందును ప్రతినిత్యము ప్రయోగింపబడుచునే యుండును.

(4) విశేష గుణములు

(క) కస్తూరి - రసాయనము. కిలాసము, ముఖరోగము, తృష్ణ, కాసము వీనిని బోగొట్టుచు. ని-ర — రక్తపిత్తమును బోగొట్టును. రా-ని.

(ఖ) గంధమార్జారవీర్యము – స్నిగ్ధగుణమును, ఉష్ణ
ర్యమును గలిగియుండును. వాన్తిని గలుగజేయును.
వెంటనే శుక్రమును బుట్టించును శరీరమునకు కాంతిని కలి
ంచును వాతమును శమింపజేయును కుష్ఠము, విషము,
ంఠరోగము వీనిని బోగొట్టును　　ని–ర

(గ) జవాజి – స్నిగ్ధగుణమును ఉష్ణవీర్యమును గలిగి
యుండును. సుఖము గలిగించును. వాతమునకు హితమై
నది.　　రా–ని.

(ఘ) లతాకస్తూరి – తీక్ష్ణగుణమును గలిగియుండును
వస్తిని శోధించును వెంటనే శుక్రమును గలిగించును వాత
మును శమింపజేయును. లాలాస్రావము, ఛర్ది, దౌర్గం
ధ్యము, మదము వీనిని బోగొట్టును. ని–ర, హృదయము
నకు హితమైనది.　　రా–వ.

(5) యోగములు

1. కస్తూరీభైరవరసము

శ్లో॥ హింగుళం చ విషం టంకం జాతీకోశఫలం తథా।
మరిచం పిప్పలీ చైవ కస్తూరీ చ సమాంశికా॥
రక్తిద్వయం తతః ఖాదేత్ సన్నిపాతే సుదారుణే॥
భై–ర–జ్వర.

శుద్ధజేసిన హింగుళము, శుద్ధిజేసిన వత్సనాభి, శుద్ధిజేసిన వెలిగా
రము, జాపత్రి, జాజికాయలు, మిరియాలు, పిప్పళ్లు, కస్తూరి వీనిని
సమాంశములుగ గ్రహించి, తొలుత ఖల్వమునందు హింగుళమును

మెత్తగా నూరి పిదప మిగిలిన ద్రవ్యముల చూర్ణముల నందు జేర్చి తమల పాకుల రసముతో జక్కగా మూడుదినములు మర్దించవలెను. పిమ్మట రెండు రక్తికల పరిమితిని మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధముజేయుబడినట్టిది కస్తూరీ భైరవరస మనబడును దీనిని ఒకొక్కమాత్ర చొప్పున సేవించిన దారుణమైన సన్నిపాతజ్వరము శమించును

2. మృగమదాసవము

శ్లో॥ మృతసంజీవనీ గ్రాహ్యా పంచాశత్పల సమ్మితా।
తదర్ధం మధుసంగ్రాహ్యం తోయం మధు సమం తథా॥
కస్తూరీ కుడవం తత్ర మరిచం దేవపుష్పకం।
జాతీఫలం పిప్పలీ త్వక్ భాగాన్ ద్విపలికాన్ క్షిపేత్॥
భాండే సంస్థాప్య రుధ్వాచ నిదధ్యాన్మాస మాత్రకం।
విషూచికాయాం హిక్కాయాం త్రిదోష ప్రబలేజ్వరే॥
పీత్యోష్ణం బలం చైవ భిషక్ మాత్రాం ప్రయోజ
యేత్॥ భై-ర-జ్వర.

మృతసంజీవనీసుర * 50 పలములు, తేనె 25 పలములు, జలము 25 పలములు ఇటుల నొక భాండమునందు బోసి అందు కస్తూరి 4 పలములు, మిరియాలమూర్ణము 2 పలములు, లవంగాలచూర్ణము 2 పలములు, జాజికాయలచూర్ణము 2 పలములు, పిప్పళ్లచూర్ణము 2 పలములు, లవంగపట్టచూర్ణము 2 పలములు ఇటులజేర్చి, బాగుగా కలియగలిపి, అసవసంధానవిధానమున బంధించి యొకమాస మటులనే యుంచ

---

* మృతసంజీవనీసుర.—దీని నిర్మాణ విధానమును ఔషధయోగవిజ్ఞానమునుండి గ్రహింపనగును.

వలెను పిమ్మట వేరొకపాత్రలోనికి వడియగట్టి భద్రపరచవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది మృగమదాసవమనబడును దీనిని 10 మొ॥ 20 బిందువుల మోతాదు చొప్పున సేవించిన సన్నిపాతజ్వరము, విషూచిక, హిక్క యియ్యవి శమించును

3. కస్తూరిమాత్ర

అం-ఆ-ఫా-ఔ-యో.

కస్తూరి $\frac{1}{2}$ తులము, గోరోజనము $\frac{1}{4}$ తులము, జున్ను $\frac{1}{4}$ తులము, పావుదారు $\frac{1}{4}$ తులము, కేవల్చిన్నిపాలు 8 తులములు, శుద్ధిజేసిన వత్సనాభి 8 తులములు, మిరియాలు 8 తులములు, పిప్పళ్లు 16 తులములు, కటుకరోహిణి 16 తులములు చంగల్వకోష్ఠు 16 తులములు, రససింధూరము 32 తులములు ఇటుల గ్రహించి, యిందలి నాభి మున్నగు ద్రవ్యములను మెత్తగా చూర్ణించవలెను రససిందూరమును మెత్తగా నూరి, అందు మిగిలిన ద్రవ్యములను, పైచూర్ణమును జేర్చి ఉమ్మెత్తవేళ్ల రసముతోను, కటుకరోహిణి కషాయముతోను, తమలపాకుల రసముతోను జక్కగా మూడుదినములు మర్దించి, 1 గ్రైను పరిమితిని మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇయ్యది కస్తూరిమాత్ర యనబడును దీనిని ఒక్కొక్కమాత్రచొప్పునగాని, $\frac{1}{2}$ మాత్రచొప్పునగాని చనుబాలలోను లేక, తమలపాకుల రసముతోను, లేక, తేనెతోను ఉదయ సాయంత్రములందు చంటిపిల్లల కిచ్చినచో సుఖవిరేచనమగును కఫము శమించును శైత్యము, కడుపుబ్బరము, జ్వరము, బాలపాపచిహ్నములు, దగ్గు, ఊబ్బసము, కోరింతదగ్గు మున్నగు చంటిపిల్లల వ్యాధులు శమించును.

గోరోచనా - గోరోజనము

పర్యాయపదములు

శ్లో॥ గోరోచనా తు మాంగల్యా వంద్యా గౌరీ చ రోచనా॥

గోరోచన, మాంగల్య, వంద్య, గౌరి, రోచన యనునవి గోరోచనా నామములు

గోరోచనా గుణములు

శ్లో॥ గోరోచనా హిమా తిక్తా వశ్యా మంగల కాంతిదా।
విషాలక్ష్మీ గ్రహోన్మాద గర్భస్రావ క్షతాస్రజిత్॥

గోరోజనము తిక్తరసమును, శీతవీర్యమును గలిగియుండును శుభమును, కాంతిని గలుగజేయును వశీకరణయోగ్యము విషము, అలక్ష్మి, గ్రహదోషము, ఉన్మాదము, గర్భస్రావము, క్షతము, రక్తదోషము (లేక) క్షతరక్తము వీనిని బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధ నామములు

(క) పరిచయబోధకములు

మాంగల్య. వంద్య. గౌరి. రోచన. (కాంచని. పీత.)

(ఖ) ఉత్పత్తిబోధకములు

గోరోచన, (గవ్య, గోపిత్త గోపిత్త సంభవ)

(గ) గుణబోధకములు

(భూతవిద్రావిణి.)

(2) శబ్దార్థములు

మాంగల్య - మంగల (శుభ) కరమగునది. వంద్య - గోసంబంధమైనదగుటచే నమస్కరింపదగినది. గౌరి - గౌర వర్ణముగలది రోచన - పచ్చని వర్ణముచే ప్రకాశించునది కాంచని - పీత - బంగారువలె పచ్చని వర్ణము గలిగి యుండునది గోరోచన - గోవునుండి యుత్పత్తియై పచ్చని వర్ణముతో ప్రకాశించునది గవ్య - గోపిత్త - గోపిత్త సంభవ - గోవుయొక్క పిత్తకోశమునుండి యుత్పన్నమగునది భూతద్రావిణి - భూతవికారములను బోగొట్టునది

N B.—ఇది గోవుయొక్క పిత్తకోశమునుండి గ్రహింపబడును తొలుత ద్రవరూపముననుండి యెండబెట్టిన బిమ్మట గట్టిపడి పసపు పచ్చని వర్ణమును గలిగి యొకవిధమగు పరిమళముతో గూడియుండును. ఇందుచేతనే యియ్యది సుగంధ ద్రవ్యములలో గణింపబడుచున్నది ఇది కొన్ని కొన్ని గోవులనుండి లభ్యముగాదని జెప్పుదురు కొందరు గోమూత్రమును రసక్రియగా బాకము జేసి యట్టిదానిని గోరోచనముగా వ్యవహరింతురని జెప్పుదురు. కాని గోవుయొక్క పిత్తకోశమునుండి గ్రహింపబడిన పిత్త ద్రవమే నిజమగు గోపిత్తమనియు, గోరోచనమనియు జెప్పుట యుక్తము మరియు మధ్యవయస్సుగలిగి వ్యాధిలేక స్వయముగ మృతమైనట్టి గోవునుండి గ్రహింపబడినదే శ్రేష్ఠమైనదని జెప్పుదురు. ఈ

(3) విశేషగుణములు

రుచిని బుట్టించును ఆమమును పాకము జేయును, పథ్యకరము క్రిములను, కుష్ఠమును బోగొట్టును రా-ని, వెంటనే శుక్రమును గలిగించును నేత్రరోగములను బోగొట్టును ని-ర.

(4) ప్రయోగములు

1. శ్విత్రకుష్ఠమునందు గోరోచనా ప్రయోగము.

''సుమనశ్శిలం విడంగం కాసీసం రోచనాం కనక

గోపిత్తము బజారులందు తులము 1 కి సుమారు 12 రూపాయలవరకు వెలగలిగియుండును. ఇది సర్వసాధారణముగా చంటిపిల్లల కుపయోగింపబడుచుండును. మరియు గర్భస్రావమగునప్పుడు దీని నొకటి రెండు మోతాదు లుపయోగించుట వృద్ధవైద్యసాంప్రదాయమైయున్నది ఈ ద్రవ్యము చరకాదులచే నితరద్రవ్యములవలె స్వతంత్రముగ నుపయోగింపబడినట్లు గానరాదు. ఇదియునుగాక వీర్లచే నితరద్రవ్యములతో జేర్చబడి కేవలము బాహ్యముగ లేపాదులకై యచ్చటచ్చట నుపయోగింపబడినట్లు దెలియగలదు. బజారులందు కృత్రిమ గోరోజనముగూడ లభించుచుండును కావున గ్రహించునప్పుడు జాగ్రత్తగా బరీక్షించి నిజమగు గోరోజనమును గ్రహించుట యుక్తము.

పుష్పేం। శ్విత్రాణాం ప్రశమార్థం ససైంధవం లేపనం
దద్యాత్॥''

మణిశిల, వాయువిడంగములు, అన్నభేది, గోర్గోజనము, స్వర్ణ ప్రుష్టి (బలురక్కిస) వీనిని మెత్తగా నూరి లేపముజేసిన శ్విత్రకుష్ఠము శమించును చ-చి-అ 7

2 యోనివ్యాపత్తులయందు గోరోచనా ప్రయోగము.

''గోపిత్తే మత్స్యపిత్తే వా క్షౌమంత్రి స్సప్తభావితం।
ధారయేదచరణాపహం॥''

గోపిత్తమునందుగాని, మత్స్యపిత్తమునందుగాని పట్టుగుడ్డను ఇరువదియొకసార్లు భావనజేసి యోనియందుంచిన అచరణ యను యోని రోగము శమించును చ-చి-అ 30

3 భూతోన్మాదమునందు గోరోచనా ప్రయోగము

''కృష్ణా మరిచ సింధూత్థ మధు గోరోచనాకృతం।
అంజనం సర్వదేవాది కృతోన్మాద హారం పరం॥''

పిప్పళ్లు, మిరియములు, సైంధవలవణము, గోర్గోజనము వీనిని మెత్తగా చూర్ణించి తేనెతో చక్కగా నూరి యంజనము వేసిన భూతోన్మాదము మొదలగు నున్మాదములు శమించును భా-ప్ర

(5) యోగములు

1. గోరోచనాది ఘృతము

శ్లో॥ గౌరాహరిద్రా మంజిష్ఠా మాంసీ మధుక మేవచ।
ప్రపౌండరీకం హ్రీ బేరం నతం ముస్తం స చందనం॥
జాతీనింబ పటోలంచ కరంజం కటురోహిణీ।

మధూచ్ఛిష్టం మధూకం చ మహామేదా తథైవచ॥
పంచవల్కలతోయేన ఘృతప్రస్థం విపాచయేత్।
ఏతద్గోరాదికం సర్పిః సర్వవ్రణవిశోధనం॥
ఆగంతుకాశ్చ సహజా స్సుచిరోత్థాశ్చయే వ్రణాః।
నాడీవ్రణాశ్చ విషమా నశ్యన్త్యేవ నసంశయః॥

బ-రా-వ్రణ.

గోరోచనము, పసపు, మంజిష్ఠ, జటామాంసి, అతిమధురము, ప్రపౌండరీకము, కురువేరు, గ్రంథితగరము, తుంగముస్తలు, మంచి గంధము, జాజియాకులు, వేపాకులు, చేదుపొట్లాకులు, గానుగవిత్తులు, కటుకరోహిణి, మైనము, ఇప్పచెక్క, మహామేద వీనిని ప్రత్యేకముగ 1 తులము చొప్పున గ్రహించి, ఇందలి మధూచ్ఛిష్టమును విడచి మిగిలిన వానిని మెత్తగా దంచి, కల్కమును సిద్ధముజేయవలెను. ఒకపాత్రలో 4 ప్రస్థములు పంచవల్కల కషాయమును, 1 ప్రస్థము ఘృతమును, పైని సిద్ధముజేసిన కల్కమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి, వేరొక పాత్రలో మధూచ్ఛిష్టము నుంచి అందు వడియగట్టవలెను ఇటుల సిద్ధముజేయబడినట్టిది గోరోచనాదిఘృత మనబడును దీనిని అభ్యంగము జేసిన సమస్త వ్రణములకు శోధనమగును ఆగంతుక వ్రణములు, నాడీ వ్రణములు మున్నగునవి యెల్ల శమించును

2. గోరోచనాది చూర్ణము

శ్లో॥ గోరోచనం చ మరిచం రాస్నా కుష్ఠం చ పిప్పలీ।
ఉష్ణోదకేన పీతం చ సర్వజ్వర వినాశనం॥

వై-చిం-జ్వర.

గోరోచనము, మిరియాలు, సన్నరాష్ట్రము, చంగల్వకోష్ఠు, పిప్పళ్లు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి, వస్త్ర

ఖాళీలనుజేసి, 10 యవలు మోతాదు చొప్పున వేడినీళ్లలో సేవించిన సమస్త జ్వరములు శమించును

3. గోరోచన మాత్ర

ఆం-ఆ-ఫా-ఔ-యో.

గోరోజనను 1 తులము, కటుకరోహిణి 4 తులములు, మిరియములు 2 తులములు, పిప్పళ్లు 2 తులములు, శుద్ధిజేసిన వత్సనాభి 2 తులములు, రససిందూరము 4 తులములు, బాలహరీతకి (కరక్కాయ పిందెలు) 1 తులము, కస్తూరి $\frac{1}{16}$ తులము ఇటుల గ్రహించి, రససిందూరమును తొలుత మెత్తగా నూరి అందు గోరోజనమును, కస్తూరిని, మిగిలిన ద్రవ్యముల చూర్ణమును జేర్చి తులసీ స్వరసముతోగాని, తమలపాకుల రసముతోగాని మూడుదినములు చక్కగా మర్దించి 1 గ్రైనుచొప్పున మాత్రలుజేసి ఛాయాశుష్కము జేయవలెను. ఇటుల సిద్ధముజేయబడినది గోరోచనమాత్ర యనబడును దీనిని ఒక్కొక్కమాత్ర చొప్పున చంటిపిల్లల కిచ్చిన జ్వరము, గుల్మము, అజీర్ణము, అతిసారము, మలబంధము మున్నగునవి యనుపానభేదములచే శమించును

మధు - తేనె (క)

పర్యాయపదములు

శ్లో॥ మధు మాక్షిక మాధ్వీక క్షౌద్రసారఘ్యమీరితం।
మక్షికావరటీ భృంగవాన్త పుష్పరసోద్భవం॥

మధు, మాక్షికము, మాధ్వీకము, క్షౌద్రము సారఘ్యము, మక్షికావాన్తము, వరటీవాన్తము, భృంగవాన్తము, పుష్పరసోద్భవము అనునవి మధునామములు.

మధు గుణములు

శ్లో॥ మధుశీతం లఘుస్వాదు రూక్షం గ్రాహి విలేఖనం।
చక్షుష్యం దీపనం స్వర్యం వ్రణశోధనరోపణం॥
సౌకుమార్యకరం సూక్ష్మం పరం స్రోతో విశోధనం।
కషాయానురసం హ్లాది ప్రసాద జనకం పరం॥
వర్ణ్యం మేధాకరం వృష్యం విశదం రోచనం హరేత్।
కుష్ఠార్శః కాసపిత్తాస్ర కఫ మేహ క్లమ కృమీన్॥
మేదస్తృష్ణా వమిశ్వాస హిక్కాతీసార విడ్గ్రహాన్।
దాహ క్షతక్షయాంస్తు యోగవా హ్యల్పవాతలం॥

తేనె మధురరసమును, కషాయానురసమును లఘురూక్ష సూక్ష్మ విశదగుణములను, శీతవీర్యమును గలిగియుండును మలాదులను నిరోధించును. లేఖనము జేయును నేత్రములకు హితమైనది జాఠరాగ్నిని వృద్ధిబొందించును మంచి స్వరమును గలిగించును. వ్రణమునకు శోధన-రోపణములను జేయును చర్మమునకు మృదుత్వమును గలిగించును. స్రోతస్సులను శోధించును. హృదయమునకు హితమైనది ఇంద్రియములను వికసింపజేయును వర్ణమును గలిగించును. మేధాశక్తిని వృద్ధి జేయును. వెంటనే శుక్రమును గలిగించును రుచిని బుట్టించును యోగవాహియగును కొద్దిగా వాతమును వృద్ధిబొందించును కఫమును శమింపజేయును కుష్ఠము, అర్శస్సు, కాసము, రక్తపిత్తము, ప్రమేహము, క్లమ, క్రిమిరోగము, మేదోవృద్ధి తృష్ణ, వాంతి, శ్వాస, హిక్క, అతిసారము, మలబంధము దాహము, క్షతక్షయము, రక్తదుష్టి అను నీ వ్యాధులను బోగొట్టును

---

* తేనెకు చెప్పబడిన సామాన్య గుణములలో 'గ్రాహి, విడ్గ్రహహరత్వము' అనునవి యొకదాని కొకటి

మధూచ్ఛిష్టం - మైనము (ఖ)

శ్లో॥ మదనం తు మధూచ్ఛిష్టం మధుశేషం తు సిక్థకం।
మధ్వాధారో మదనకం మధూషిత మపిస్మృతం॥

మదనము, మధూచ్ఛిష్టము, మధుశేషము, సిక్థకము, మధ్వాధారము, మదనకము, మధూషితము అనునవి మధూచ్ఛిష్ట నామములు.

మధూచ్ఛిష్ట గుణములు

శ్లో॥ మదనం మృదుసుస్నిగ్ధం భూతఘ్నం వ్రణరోపణం।
భగ్న సంధాన కృద్వాత కుష్ఠవీసర్ప రక్తజిత్॥

మైనము మృదుస్నిగ్ధగుణములను గలిగియుండును వ్రణములకు రోపణముజేయును విరిగిన యెముకలకు సంధానము జేయును వాతమును శమింపజేయును భూతవికారములను, కుష్ఠమును, విసర్పమును, రక్తదుష్టిని బోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయ బోధకములు

(మధు) మాధ్వీకము (మధూచ్ఛిష్ట) సిక్థకము మధ్వాధారము

విరుద్ధముగా దోచగలవు కాని కషాయానురసముచే గ్రాహియు, యోగవాహిత్వముచే విధ్గ్రిహహంరత్వమును ఏర్పడునని యిట దెలియనగును

(ఖ) ఉత్పత్తిబోధకములు

(మధు) సారఘ్యము, మక్షికావాన్తము, వరటీవాన్తము, భృంగవాన్తము, పుష్పరసోద్భవము, (మధూచ్ఛిష్ట) మధూచ్ఛిష్టము

(గ) గుణబోధకములు

(మధు) మధు (మధూచ్ఛిష్ట) మదనకము

(2) శబ్దార్థములు

మాధ్వీకము - ఇప్పపువ్వు సారమువలె నుండునది సిక్థకము - అగ్నిసంయోగముచే ద్రవించునట్టిది. మధ్వాధారము - తేనెకు ఆధారభూతమైనట్టిది సారఘ్యము - తేనెటీగలనుండి యుత్పన్నమగునది మక్షికావాన్తము - వరటీవాన్తము - భృంగవాన్తము - భిన్నభిన్నములగు ఈగలచే గ్రక్కబడినట్టిది (అనగా నాయా యీగలచే ననేక పుష్పములనుండి పీల్చబడిన సారమొకచో విడువగా నేర్పడినట్టిది.) పుష్పరసోద్భవము - పుష్పముల సారమునుండి యేర్పడునట్టిది మధూచ్ఛిష్టము - తేనెను తీసికొనిన పిమ్మట నుచ్ఛిష్టరూపమున నేర్పడినట్టిది మధు - తియ్యగా నుండునట్టిది మదనకము - ఉత్క్లేశమును గలిగించునట్టిది

(3) భేదములు

ఇది కొన్ని యీగలవలన నుత్పన్నమై, మధురముగ నుండు ద్రవ ద్రవ్యములలో చేరి, మాక్షికము, భ్రామరము,

క్షౌద్రము, పౌత్తికము, ఛాత్రము, ఆర్ఘ్యము, ఔద్దాలకము, దాలము అని యెనిమిది భేదములతో లేఖన సంధాన వ్రణ శోధన రోపణ ద్రవ్యములలో శ్రేష్ఠమైనదిగా గణింపబడు చున్నది మరియు, "శరీరజానాం దోషాణాం క్రమేణ పరమౌషధం। వస్తిర్విరేకోవమనం తథా తైలం ఘృతం మధు॥" అను సూత్రమునుబట్టి తేనె కఫజవ్యాధులకు ముఖ్యౌషధముగా నేర్పడుచున్నది ఇది పలువిధములగు తేనెటీగలచే సృష్టింపబడుచున్నది అయ్యవి చెట్లకొమ్మలనుగాని, చెట్టు తొఱ్ఱలనుగాని, పుట్టలనుగాని ఆధారముగా జేసుకొని పలు రకముల పుష్పములనుండి సారమును గ్రహించి యచ్చట విడిచిపెట్టును. ఇట్టుల ననుక్షణమును పుష్పసారమునుదెచ్చి యొకచో విడుచుచుండుటచే క్రమముగా నట యంటియున్న సారము కొన్నిదినములకు పెద్ద మొత్తముగా నేర్పడుచుండును ఈ విధమగు నిర్మాణమునకే తేనెపట్టు అని వ్యవహారముగలదు ఈ తేనెపట్లయందు తేనె పూర్ణిమనాటికి సంపూర్ణముగా నిండియుండు ననియు, తిరిగి యమావాస్య నాటి కదియంతయు క్షీణించుననియు అనగా నా యీగలు తమచే నిర్మింపబడిన తేనెను తామే క్రమముగా పానము చేయుననియు, నందుచే పౌర్ణమికి దగ్గరగానుండు దినములలో తేనెను గ్రహింప బ్రయత్నించినచో గావలసినది లభ్యమగుననియు జెప్పుదురు. అట్టులనే సేద్యగాండ్రు ఆ చెప్పబడిన దినములలో నట్లు తేనెను సంపాదించి గ్రామీణుల కొసంగుటగూడ వ్యవహారమునందు గలదు. ఈ విధమగు పరిణామమునకు గారణము శాస్త్రపరిశోధకులచే విమర్శింప

దగియున్నది తేనెపట్టునుండి తేనెను గ్రహించగా మిగిలియున్నట్టి భాగము మైనమను పేరుతో వ్యవహరింపబడుచున్నది అటుల గ్రహింపబడినట్టి తేనె మొట్టమొదట చిక్కగా నుండును గాన కొందరు దానిని స్వల్పముగా వెచ్చజేసి వడియగట్టుకుని యుపయోగించెదరు మరికొందరట్టులనే యుపయోగించుకొనెదరు కాని కొంతకాలము నిలువయుంచినచో అందలి ఘనాంశము తనంతట తానే పాత్ర కధోభాగమునకు చేరుకొనును. మిక్కిలి పలచగా నుండు భాగముపైకి తేరుకొనును ఇదియునుగాక చరకాదులటుల నుష్ణీకరణమును తేనెకు నిషేధించియున్నారు. ''హన్యాత్ మధూష్ణ ముష్ణార్త మథవా సవిషాన్వయాత్॥'' అని చరకునిచే జెప్పబడియున్నది మరియు, ''విషపుష్పాదపి రసం సవిషాభ్రమరాదయః। గృహీత్వా మధు కుర్వంతి తచ్ఛీతం గుణవన్మధు॥ విషాన్వయాత్తు దుష్టం తు ఉష్ణే చోష్ణైనవాసహ। ఉష్ణార్త స్యోష్ణకాలే చ స్మృతం విషసమం మధు॥'' అని భావమిశ్రుడు దెలిపియున్నాడు అనగా పలురకములగు పుష్పములనుండి పలురకములగు ఈగలచే తత్సారము గొనిరాబడి యొకచో జేర్చగా నట్టి సారసముదాయము తేనె యని వ్యవహరింపబడుచున్నది గదా! ఈ పుష్పములలో గొన్ని విషగుణములను గలిగియుండును. ఈ యీగలలోగూడ గొన్ని విషగుణములను గలిగియుండును. అయితే పై విధముగ సమకూర్చబడిన పుష్పసార సముదాయమునకు అత్యంత శైత్యస్వభావమును, సౌకుమార్యకరత్వమును సహజముగా నేర్పడుచున్నవి. అట్టియెడ తేనె

ఉష్ణసంయోగము ఏర్పడినచో నా శైత్యస్వభావమును, సౌకుమార్యకరత్వమును నశించిపోవుచున్నవి. అటుల సహజ గుణ వినాశములో తేనెకు విరుద్ధత్వ మేర్పడును. అనగా విషస్వభావ మేర్పడును అందుచేతనే ఉష్ణీకృతమైన తేనెను ప్రయోగములో చరకాదులు నిషేధించియున్నారని తెలియగలదు ఇంతియేగాకుండ ఉష్ణార్తునకును, ఉష్ణద్రవ్యముతో సంయోగపరచియు, ఉష్ణకాలమునందును తేనెకు ప్రయోగములు నిషేధింపబడినవి కావున తేనెను వెచ్చజేసి గ్రహింపగూడదని యిట తెలియవలెను అయితే, "ప్రచ్ఛర్దనే నిరూహేచ మధూష్ణం ననివార్యతే। అలబ్ధపాకమాశ్వేవ తయోర్యస్మాన్నివర్తతే॥" (అ-హృ-సూ-అ 5-54) అని చెప్పబడుటచే నుష్ణీకృతమైన తేనెకు వమనకర్మలోను, నిరూహవస్తికర్మలోను అది జారరాగ్నితో సంయోగము బొందకయే వెంటనే బయటకు వచ్చివేయును గాన అందు మాత్రము నిషేధము లేదని గ్రహింపనగును మరియు, తేనె నవ-పురాణభేదముచే తిరిగి రెండు విధములుగా నుండును అందు తేనెపట్టునుండి యప్పుడే గ్రహింపబడినట్టిది నవమధు అనియు, కొంచెము కాలము నిలువయుండినట్టిది పురాణమధు అనియు జెప్పబడును అందు, "నవం మధు భవేత్పుష్ట్యై నాతిశ్లేష్మహరం సరం। పురాణం గ్రాహకం రూక్షం మేదోఘ్న మతిలేఖనం॥" అని నవ పురాణ మధువుల గుణభేదములను భావమిశ్రు డిట్లు తెలిపియున్నాడు. దీనినిబట్టి క్రొత్త తేనె శరీరమునకు బుష్టిని

గలిగించుననియు, ప్రాత తేనె శరీరమునందలి మేదస్సును లేఖనముజేసి హరించుననియును దెలియుచున్నది. వీనిలో క్రొత్తది బలకరమైనను, "విడంగం పిప్పలీ క్షౌద్రం సర్పి శ్చా ప్యనవం హితం। శేషమన్య త్వభినవం గృహ్ణీయా ద్దోషవర్జితం॥" అను సుశ్రుతవచనమునుబట్టి ప్రాత తేనెయే ప్రయోగార్హమగునని దెలియగలదు

తేనె గుడ శర్కరాది ద్రవ్యములవలె జన్మారంభము నుండియు ప్రతివానికిని యిష్టమగునట్టి ద్రవ్యమైయున్నది ఇది యాహార ద్రవ్యములలో జేర్చుకొనబడుచుండును దేవతాపూజాదికములందుగూడ ఇది యుపయోగింపబడు చుండును అందుచే ప్రతి మానవునకు అనాయాసముగ దెలిసియున్నట్టియు, ప్రియమైనట్టియు ద్రవ్యమై యున్నది ఇక వైద్యకమునందు దీని ప్రయోగ మసంఖ్యేయము తేనె యొక్క సంయోగము లేకుండ శోధనకర్మగాని, శమన కర్మగాని జేయబడ నేరదు అనగా వ్యాధి సామాన్యమున నే క్రియావిధాన మవలంబించినను అందెల్ల తేనె యను పాన రూపముననో, ప్రధానౌషధరూపముననో గ్రహింప బడుచునే యుండును ఔషధనిర్మాణములో నాసవములు, అరిష్టములు, రసక్రియలు, ఫాణితములు, లేహ్యములు, గుడసర్పి, అంజనములు, లేపములు, గుళికలు, గుగ్గులులు మున్నగువాని నిర్మాణము తేనె లేకుండ గావింపబడ నేరదు ఇటుల తేనె సర్వసామాన్య ద్రవ్యమై యున్నది అయితే దీనిని విశేషముగ భుజింపరాదని శాస్త్రకారులు దెలిపి యున్నారు "నాతః కష్ట తమం కించిత్ మధ్వామాత్

తద్ధిమానవం। ఉపక్రమ విరోధిత్వాత్ సద్యో హన్యా ద్యథా విషం॥ ఆమే సోష్ణా క్రియా కార్యా సామధ్వామే విరుధ్యతే। మధ్వామం దారుణం తస్మాత్ సద్యో హన్యా ద్యథా విషం॥'' (చ-సూ-అ 27.) అనగా మధువును హెచ్చుగా పానము జేసినచో ఆమాజీర్ణ మేర్పడును. సాధారణముగా నుష్ణ చికిత్స ఆమహరముగా నుండును. కాని మధ్వామమున కట్టి యుష్ణచికిత్స జేసినచో మధువు విషాన్వయమగుటచే నా చికిత్సవలన విరుద్ధత్వ మేర్పడును. కావున నయ్యది అహిత మగును. అందుచే నామధ్వామము చికిత్సారహితమై క్రమముగ దారుణత్వమునుబొంది విషమువలె ప్రాణహారి యగును అని చరకమున జెప్పబడినది. కావున మధువును అధికముగా సేవింపగూడదని తెలియవలెను. మాక్షికాది మధుభేదముల లక్షణములను భావమిశ్రు డిట్లు దెలిపి యున్నాడు.

''మాక్షికా పింగవర్ణాస్తు మహత్యో మధుమక్షికాః।
తాభిఃకృతం తైలవర్ణం మాక్షికం పరికీర్తితం॥ కించిత్
సూక్ష్మాః ప్రసిద్ధేభ్యః షట్పదేభ్యోఽలిభిశ్చితం।
నిర్మలం స్ఫటికాభం య త్తన్మధుభ్రామరంస్మృతం॥
మాక్షికాః కపిలాః సూక్ష్మాఃక్షుద్రాఖ్యాః తత్కృ
తంమధు। మునిభిః క్షౌద్రమిత్యుక్తం తద్వర్ణాత్కపిలం
భవేత్॥ కృష్ణాయామశకోపమాలఘుతరాఃప్రాయో
మహామీడికాః వృక్షాణాం పృథుకోటరాన్తరగతాః
పుష్పాసవం కుర్వతే। తా స్తజ్జైరిహపూతికా నిగదితా

స్త్రాభిఃకృతం సర్పిషా తుల్యం యన్మధుతద్వానేచర
జనై సంకీర్తితం పౌత్తికం॥ వరటాం. కపిలా పీతాః
ప్రాయోహిమవతోవనే। కుర్వన్తి ఛత్రకాకారం
తజ్జంఛాత్రం మధుస్మృతం॥ మధూకవృక్షనిర్యాసం
జరత్కార్వాశ్రమోద్భవం। స్రవంత్యార్ధ్యం తదా
ఖ్యాతం శ్వేతకం మాలవేపున ॥ తీక్ష్ణతుండాస్తు
యాఃపీతాః మక్షికాః షట్పదోపమాః। అర్ఘ్యాస్తాః
తత్కృతంయత్త దార్ఘ్యమిత్యపరేజగుః॥ ప్రాయో
వల్మీకమధ్యస్థాం కపిలాం స్వల్పకీటకా । కుర్వన్తి
కపిలం స్వల్పం తత్స్యాదౌద్దాలకం మధు॥ సంసృత్య
పతితంపుష్పాద్యత్తు పత్రోపరి స్థితం। మధురామ్లం
కషాయంచ తద్దాలం మధుకీర్తితం॥"

అందు పింగలవర్ణముగలిగి పెద్దవియగు తేనెటీగలచే నిర్మించబడి తైలముతో సమానమైన వర్ణముగలిగి యున్నట్టిది మాక్షికమని జెప్పబడును. కొంచెము చిన్నవిగనుండి తుమ్మెదలను పేరతో ప్రసిద్ధమైన తేనెటీగలచే నిర్మింపబడి, స్ఫటికముతో సమానమైన వర్ణముగలిగి నిర్మలముగానుండు నట్టిది భ్రామరమనబడును కపిలవర్ణముగలిగి చిన్నవిగ నుండు తేనెటీగలచే సమకూర్చబడి, కపిలవర్ణముగలిగి యుండునట్టిది క్షౌద్రమని చెప్పబడును నల్లగను, దోమలతో సమానముగను, మిక్కిలి చిన్నవిగను, మిగుల బాధాకరము (కుట్టినచో) లుగనునుండు పూత్తికాఖ్యములగు తేనెటీగలచే వృక్షములయొక్క తొర్రలలో సమకూర్చబడి నేయితో సమానముగ నుండునట్టి తెనె పౌత్తికమని వ్యవహ

రింపబడును కపిలవర్ణమును, పసపు పచ్చని వర్ణమును గలిగియున్నట్టి తేనెటీగలచే హిమవత్పర్వత ప్రాంతములందలి వనములలో ఛత్రాకారముగ తేనెపట్టు గట్టబడి యందు సమకూర్చబడినట్టి తేనె ఛాత్రమనబడును ఇది కపిలవర్ణమునుగాని, పసపుపచ్చని వర్ణమునుగాని గలిగియుండును. జరత్కారులను మునియొక్క ఆశ్రమమునందలి యిప్పచెట్లు స్రవించునట్టి సారము ఆర్ఘ్యమనబడును. ఇదియే మాలవదేశమున శ్వేతకమని పిలువబడుచున్నది. అయితే యిట కొందరు తీక్ష్ణములైన ముట్టెలుగలిగి పసపుపచ్చగ నుండు తుమ్మెదలతో సమానమైన తేనెటీగలచే సమకూర్చబడినట్టి తేనె యార్ఘ్యమని చెప్పుచున్నారు. కపిలవర్ణముగలిగి మిక్కిలి స్వల్పములైన కీటకములవలెనుండు తేనెటీగలచే పుట్టలలో మిక్కిలి స్వల్పప్రమాణమున సిద్ధము జేయబడునట్టి కపిలవర్ణముగల తేనె యాద్దాలకమని జెప్పబడును. పుష్పములనుండి కారి పత్రములపై పడినట్టి పుష్పసారమగు తేనె దాలమని వ్యవహరింపబడును. ఇటుల తేనెయం దెనిమిది భేదములును, వానికి ప్రత్యేక లక్షణములును వర్ణింపబడినవి అయితే వైద్యకప్రయోగములలో నెచ్చటజూచినను విశేషముగ మాక్షికమనియో, క్షౌద్రమనియో, మధువనియో గానుపించునుగాని యాభేదములను గుర్తింపదగునట్టి పద ప్రయోగములు గానరావు. కాని ''మాక్షికం ప్రవరం తేషాం విశేషాత్'' అని చరకుడును, ''తన్మాల్లఘుతరం రూక్షం మాక్షికం ప్రవరంస్మృతం'' అని సుశ్రుతుడును, ''మాక్షికం మధుషుశ్రేష్ఠం'' అని భావమిశ్రుడును జెప్పి

యున్నారు. ఈ ప్రమాణములనుబట్టి తేనె భేదములలో మాక్షికమను మధువే ప్రయోగార్హమైనట్లు శాస్త్రకారులచే గ్రహింపబడినట్లును, అటులనే తత్తత్ప్రసంగములందు వారలచే మాక్షికపదమే వాడబడినట్లును, మిగిలినపదములు దానికి పర్యాయపదములుగా నుపయోగించినట్లును, ఈ పదములు మధుభేద సామాన్యమును సూచింపనట్లును దెలియుచున్నది అందుచే నీ మధుభేదములలో మాక్షిక భేదము తప్ప మిగిలిన భేదములను వైద్యకమునందు విడువ వలసినట్లుగా దెలియగలదు.

మధూచ్ఛిష్టము—తేనెను గ్రహింపగా నాయా ప్రదేశములందు మిగిలియున్నట్టి భాగము మధూచ్ఛిష్ట నామముతో వ్యవహరింపబడుచున్నది. ఇది మిక్కిలి మృదు స్వభావమునుగలిగి వ్రణరోపణ భగ్న సంధానకర ద్రవ్యములలో శ్రేష్ఠమైనదిగా గణింపబడుచున్నది. ఇది యగ్ని సంయోగముచే కరగునట్టి స్వభావము గలిగియుండును. అందుచే దీనితో తైలములను, లేపములను సిద్ధముజేసి పై ప్రయోజనమున కుపయోగించుదురు. ఇది విశేషముగ బాహ్యోపయోగముచే వైద్యకమునను, వ్యవహారమునను గలిగియున్నది అయితే యొకటిరెండు ఆభ్యంతర ప్రయోగములు దీనికి జెప్పబడినవి. కాని, అంతమాత్రమున నిది యితర ద్రవ్యములవలె ధారాళముగ నాభ్యంతరోపయోగార్హమైనట్లుగా దలంపగూడదు. ఇది పిచ్ఛిలగుణము గలిగి యుష్ణసంయోగముచే ద్రవించునదియు, శీతల సంయోగముచే ఘనీభవించునదియు నగుటచే నటుల విశేషముగా

బాహ్యముగనే ప్రయోగింపఁబడగియున్నట్లు దెలియవలెను. వ్యవహారములో దీనిని కఱ్ఱపనివారలు, చిత్రపు పనివారలును అనేకవిధములుగా నుపయోగించుదురు. ఇటుల తేనెయు, మైనమును వైద్యకమునందును, వ్యవహారమునందును సర్వసాధారణ ద్రవ్యములై యొప్పుచున్నవి.

(4) విశేషగుణములు

(క) మధుసామాన్య— గురుగుణమును గలిగియుండును భగ్నసంధానముజేయును. వాతమును వృద్ధిబొందించును. (చ.సూ.అ 27), త్రిదోషములను శమింపజేయును. (లఘుగుణముచే కఫమును, మధురరస కషాయానురసములచేతను, పిచ్ఛిలగుణముచేతను వాతపిత్తములను శమింపజేయును) విషమును బోగొట్టును (సు-సూ-అ 45).

(ఖ) నవమధు—సర గుణమును గలిగియుండును. బృంహణమగును. కొద్దిగా కఫమును శమింపజేయును. (భా-ప్ర.)

(గ) పురాణమధు— రూక్షగుణమును గలిగియుండును, మలాదులను నిరోధించును అధికముగ లేఖనమగును. మేదోవృద్ధిని బోగొట్టును. (భా-ప్ర)

(ఘ) మాక్షికమధు—లఘు గుణమును గలిగియుండును. నేత్రరోగము, కామిల, అర్శస్సు, ఉరఃక్షతము, శ్వాసము, కాసము, క్షయ వీనిని బోగొట్టును. (భా-ప్ర.)

(చ) భ్రామరమధు—గురుగుణమును, అధిక పిచ్ఛిల గుణమును, శీతవీర్యమును, మధురవిపాకమును గలిగియుం

డును. మూత్రవ్యాధులను గలిగించును. కఫమును వృద్ధి బొందించును. రక్తపిత్తమును బోగొట్టును. (భా-ప్ర.)

(ఛ) క్షౌద్రమధు—ఇది మాక్షికమధుయొక్క గుణములనే గలిగియుండును విశేషముగా ప్రమేహములను బోగొట్టును (భా-ప్ర)

(జ) పౌత్తికమధు— రూక్షగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును దాహమును గలిగించును. రక్తమును దూషింపజేయును. విదాహకరమగును వాత పిత్తములను వృద్ధిబొందించును. ప్రమేహమును, మూత్ర కృచ్ఛ్రమును బోగొట్టును గ్రంధి అపచి మున్నగువానిని క్షతమును శోషింపజేయును (భా-ప్ర)

(ఝ) ఛాత్రమధు—గురుపిచ్ఛిల గుణములను, శీత వీర్యమును, మధురవిపాకమును గలిగియుండును తర్పణ మగును కృమి, శ్విత్రము, రక్తపిత్తము, ప్రమేహము, భ్రమ, తృష్ణ, మోహము, విషము వీనిని బోగొట్టును. (భా-ప్ర.)

(ట) ఆర్ఘ్యమధు—కషాయరసమును, తిక్తాను రసమును, కటు విపాకమును గలిగియుండును. మిక్కిలి నేత్రములకు హితమైనది. బలమును, పుష్టిని జేయును. కఫ పిత్తములను శమింపజేయును. (భా-ప్ర)

(ఠ) ఔద్దాలకమధు—కషాయరసమును, అమ్లాను రసమును, ఉష్ణవీర్యమును, కటు విపాకమును గలిగియుండును. రుచిని బుట్టించును. స్వరమును గలిగించును. పిత్త

మును వృద్ధిజేయును. కుష్ఠమును, విషమును బోగొట్టును (భా-ప్ర)

(డ) దాలమధు—మధురరసమును, కషాయాను రసమును, లఘు రూక్షస్నిగ్ధ గుణములను గలిగియుండును తూచినప్పుడు మిగుల బరువుగానుండును. జాఠరాగ్నిని వృద్ధిబొందించును రుచిని బుట్టించును బృంహణము కఫమును శమింపజేయును. వాంతిని, ప్రమేహమును బోగొట్టును. (భా-ప్ర)

(ఢ) విశిష్టగుణములు— రాజయక్ష్మకు మాక్షికమధు, రక్తపిత్తమునకు భ్రామరమధు, ప్రమేహమునకు క్షౌద్రమధు, వ్రణమునకు పౌత్తికమధు, సర్వవ్యాధులకు ఛాత్రమధు, నేత్రరోగములకు ఆర్ఘ్యమధు, కుష్ఠమునకు ఔద్దాలకమధు, అరుచికి దాలమధు ఇటుల మాక్షికాది మధువు లాయావ్యాధులకు హితములగును, (యో-ర)

(ణ) మధూచ్ఛిష్ట—మధురరసమును, పిచ్ఛిల మృదుగుణములను, కటు విపాకమును గలిగియుండును వాతరక్తమును బోగొట్టును. (రా-ని)

లాక్షా—లక్క (క)

పర్యాయపదములు

శ్లో॥ లాక్షా పలంకషా లక్తో యావో వృక్షామయో జతుః।

లాక్ష, పలంకష, అలక్త, యావ, వృక్షామయ, జతు అనునవి లాక్షా నామములు

లాక్షాగుణములు

శ్లో॥ లాక్షా వర్ణ్యా హిమాబల్యా స్నిగ్ధా చ తువరాలఘుః।
అనుష్ణా కఫ పిత్తాస్ర హిక్కా కాస జ్వర ప్రణుత్॥
వ్రణోరః క్షత వీసర్ప కృమి కుష్ఠ గదాపహాః॥

లక్క కషాయరసమును, స్నిగ్ధలఘుగుణములను, శీతవీర్యమును, కొద్దిగ నుష్ణవీర్యమును గలిగియుండును వర్ణమును గలుగజేయును కఫమును శమింపజేయును రక్తపిత్తము, హిక్క, కాసము, జ్వరము, వ్రణము, ఉరఃక్షతము, విసర్పము, క్రిమి, కుష్ఠము అను నీ వ్యాధులను బోగొట్టును

అలక్తక గుణములు (ఖ)

శ్లో॥ అలక్తకో గుణై స్తద్వత్ విశేషాద్వ్యంగనాశనః॥

అలక్తకమను లక్కవిశేషము పైనిజెప్పిన లక్కలో నొకభేదము. ఇది మిగుల నెఱ్ఱగ నుండును. పైని వివరించిన లాక్షాగుణములను గలిగి యుండును. మరియు విశేషముగ వ్యంగరోగమును బోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

లాక్ష, యావ, జతు, అలక్త,

(ఖ) ఉత్పత్తిబోధకములు

వృక్షామయ,

(2) శబ్దార్థములు

లాక్ష—చూడబడునది (అనగా ప్రతిబింబము తన యందు గనబరచునది) (లేక) గుర్తుపెట్టుటకు యోగ్యమైనది యావ—వస్త్రాదులందు కలసిపోవునది జతు—బంకవంటి రూపముగలది. అలక్త—పాదాదుల కలంకరణ యోగ్యమైనది. (లేక) వస్త్రాదుల ప్రకాశింపజేయునది. వృక్షామయ—వృక్షములనుండి నిర్యాసమువలె నుత్పత్తి గలది.

(3) ఉత్పత్తి పరిచయబోధకలక్షణము

"లాక్షా బదరీ పలాశ పిప్పలా దీనాం నిర్యాసః॥"

లక్క యనునది రేగు, మోదుగ, రావి—మొదలగు వృక్షములనుండి యుత్పన్నమై బంకవలె నుండును. శి-ద.

(4) భేదములు

ఇది వృక్షజము, కృమిజము అని రెండువిధములుగా నుండును. ఈ రెండును నిర్యాసరూపములుగనే యుండును. అందు ప్రశస్తమగు లాక్ష వృక్షములనుండి బుట్టినట్లును, రెండవది అలక్తకము (లత్తుక) అనునది కృములవలన బుట్టునట్లును గ్రంథాన్తరములనుబట్టి దెలియుచున్నది. అయితే మనకు బజారులందు దొరకువానిలో పైని వివరించినట్లు ఒకటి పుడకల కంటుకొనియున్నదిగను, మరియొకటి పుడకల సంబంధములేక కొద్దిగ లక్కయు మన్నును గలసినదిగను నుండును. దీనినిబట్టి చూచిన పై విభాగము కొంతవరకు

నిజమని దెలియుగలదు ఇంతియేగాక యిండ్లపైనుండు వాసములకు ఒకవిధమగు నెగురు పురుగులు లక్కగూడులను గట్టుకుని వాసము జేయుచుండుట చూచుచున్నాముగదా! అందు క్రిమిజమను లక్క యీ విధముగ నుత్పన్నమగునో (లేక) మరేవిధముగ నుత్పన్నమగునో యూహింపవలసి యున్నది. అయితే యీ విధముగ క్రిమివాసములగు లక్కగూడులనుదీసి చూచినచో నవి యొకింత యరుణవర్ణమును గలిగియుండును. దానిని పరీక్షించినప్పుడు అందు కొంచెముగ లక్కయు, హెచ్చుగ మన్నును జేరియున్నట్లు దోచును నిప్పుమీద నుంచినప్పుడు ద్రవించునదివలె గానుపించును. కావున నిది క్రిమిజమగు లక్క యని జెప్పుట యొకింత సమంజసముగ నుండును ఇటుల గూడులను గట్టు పురుగులు ఒకవిధమగు మన్నును దీని వాసములపై తిరిగి దానిని బయటకు విడచుచు నటుల గూళ్లు నేర్పరచుకొనుచుండునని గొందరు చెప్పుదురు ఇక పుడకలపై నేర్పడు లక్క మిక్కిలి స్నిగ్ధముగను, అరుణవర్ణముగను నుండును. ఇట్టిది మిక్కిలి ప్రశస్తమైనది. లక్క పిచ్ఛిలగుణముగలిగి వర్ణకరద్రవ్యములలోను, రక్తస్తంభనకరద్రవ్యములలోను శ్రేష్ఠమైనదిగ నెంచబడుచున్నది. లక్క యగ్నితాపముచే కరగునట్టి స్వభావముగలిగియుండును. విశేషముగ దీని నుండి స్వరసమునుదీసి ప్రయోగింపుదురు. సకృత్తుగా చూర్ణరూపమున కూడ దీని ప్రయోగము గలదు. వర్ణకరములగు తైలములలో దీని ప్రయోగము విశేషముగా నుండును. కేవలము ఔషధములలో జేర్చుటకేగాకుండ

వస్త్రములు మున్నగువానికి రంగువేయుటకై గూడ లక్క నుండి రసమును గ్రహించుచుందురు. అటుల రసమును దీసి వేయగా మిగిలినదానిని వ్యవహారములో ననేకవిధము లుగా నుపయోగించుచుందురు.

(5) విశేషగుణములు

(క) లాక్ష—వాతరక్తము, విషము, రక్తదోషము, విషమజ్వరము వీనిని బోగొట్టును. (గ-ని.), తిక్తరసమును గలిగియుండును. విరిగిన యెముకలను సంధానము జేయును నాసారోగమును, త్వగ్దోషమును, దాహమును బోగొట్టును. (ని-ర.)

(ఖ) అలక్తక—తిక్తరసమును, ఉష్ణవీర్యమును గలిగియుండును రుచిని బుట్టించును. వాతశ్లేష్మజ రోగ ములను బోగొట్టును. (రా-ని.), రజోరోధమును గలిగిం చును. క్షయమును, ప్రదరమును, రక్తాతిసారమును బోగొట్టును. (ఆ-సం.)

(6) లాక్షాగ్రహణమునందలి నియమము

''లాక్షా చ నూతనాగ్రాహ్యా మృత్తికాది వివర్జితా''॥
(భైషజ్య)

క్రొత్తదిగను, మన్ను మొదలగువానితో మిశ్రము గానిదిగను నుండు లక్కను ఔషధార్థమై గ్రహించవలెను.

(7) లాక్షనుండి రసమును గ్రహించు విధానము

''షడ్గుణే నాంభసాలాక్షా డోలాయంత్రేహ్యుపస్థితా।
త్రిసప్తధా పరిస్రావ్యం లాక్షారస మిమంవిదుః॥''

లక్క నొక గుడ్డయందు మూటగట్టి దీనికి ఆరురెట్లు జలమును డోలాయంత్రమునబోసి యందు పై మూటను వ్రేలాడదీసి నియమితకాలమువరకు పాకము జేయవలెను. ఇటుల నిరువదియొక పర్యాయములు పాకముజేసి యిన్ని తడవుల సిద్ధమైన రసము నొకచోజేర్చుకుని యుపయోగించవలెను. (ప-ప్ర.)

(8) ప్రయోగములు

(1) రక్తప్రదరమునందు లాక్షా ప్రయోగము

"లాక్షాఘృతేన క్వథితా నిపేతానిహన్తి సద్యః ప్రదరం సదుగ్ధా॥"

లాక్షారసమును ఘృతముతోజేర్చి, ఘృతపాకముజేసి పాలతో జేర్చి సేవించిన ప్రదరము వెంటనే శమించును. రా-మా

(9) యోగములు

1. లాక్షాది ఘృతము

శ్లో॥ లాక్షానాగరవైదేహీ కటుకా దార్వివల్కలైః।
సర్పిః సేంద్రయవైః సిద్ధం పేయామండావచారితం॥
అతిసారం జయేచ్ఛీఘ్రం త్రిదోషమపిదారుణం॥
హా-అతీసార.

లక్క, శుంఠి, పిప్పళ్లు, కటుకరోహిణి, మానుపసపుపై త్వక్కు, కొడిశపాలగింజలు వీనిని ప్రత్యేకముగ 1 పలము చొప్పున గ్రహించి, మెత్తగా దంచి కల్కముజేసి, దీనితో 1 ప్రస్థము ఘృతమును, 4 ప్రస్థములు జలమును జేర్చి మందాగ్నిచే ఘృతపాకముజేసి వడియగట్టవలెను.

ఇయ్యది లాక్షాదిఘృతమనబడును. దీనిని 1 తులము మోతాదుచొప్పున పేయతోగాని, మండముతోగాని జేర్చి పానముజేసిన త్రిదోషజాతీ సారము వెంటనే శమించును.

2. లాక్షా గుగ్గులు

శ్లో॥ లాక్షాస్థి సంహృత్ కకుభాశ్వగంధా శ్చూర్ణీకృతానాగ
బలాపురశ్చ। సంభగ్నముక్తా స్థిరుజం నిహన్యాదంగాని
కుర్యాత్ కులిశోపమాని॥ భై-ర. భగ్న.

లక్క, నల్లేరు, మద్దిపట్ట, పెన్నేరు, నాగబల, శోధితగుగ్గులు వీనిని సమాంశములుగ గ్రహించి, మెత్తగా చూర్ణించి వస్త్రఖాళితము జేయవలెను. పిమ్మట నీ చూర్ణమును తేనెతో మర్దించి 5 యవల పరిమితిని మాత్రలుజేసి, యొక్కొక్క మాత్రను సేవించినచో సమస్తమైన అస్థిభగ్నములు శమించును.

3. లాక్షాద్య తైలము

శ్లో॥ తైలం లాక్షారసంక్షీరం పృథక్ప్రస్థం సమంపచేత్।
చతుర్గుణేఽరిమక్వాథే ద్రవ్యైశ్చ పలసమ్మితైః॥
లోధ్రకట్ఫల మంజిష్ఠా పద్మకేసర పద్మకైః।
చందనోత్పలయష్ట్యాహ్వైస్తైలం గండూషధారణం॥
దాలనం దన్తచాలంచ దన్తమోక్షం కపాలికాం।
శీతాదం పూతివక్త్రంచ అరుచిం విరసాస్యతాం॥
హన్యాదాశుగదానేతాన్ కుర్యాద్దన్తానపిస్థిరాన్॥
భై-ర. ముఖరోగ.

లక్కనుండి గ్రహించిన రసము 1 ప్రస్థము, పాలు 1 ప్రస్థమూ, తిలతైలము 1 ప్రస్థము, తుమ్మపట్ట కషాయము 4 ప్రస్థములు ఇటుల

నొకపాత్రలో బోసి, అందు లొద్దుగపట్ట 1 పలము, కాయఫలచెక్క 1 పలము, మంజిష్ఠ 1 పలము, పద్మకేసరము 1 పలము, పద్మకాష్ఠము 1 పలము, మంచిగంధము 1 పలము, నల్లకలువదుంపలు 1 పలము, అతిమధురము 1 పలము ఇటుల గ్రహించి, వీనిని మెత్తగా దంచి, సిద్ధము జేసిన కల్కమునుగూడ జేర్చి మందాగ్నిచే తైలపాకముజేసి వడియగట్టవలెను. దీనిని గండూషము జేసిన ముఖమునందు గలుగు చాలనము, దన్తచాలము, దన్తమోక్షము, కపాలిక, శీతాదము, పూతివక్త్రము, అరుచి, ఆస్యవైరస్యము ఇయ్యవి శమించును. దన్తములకు స్థిరత్వమేర్పడును

క్షీరం - పాలు

పర్యాయపదములు

శ్లో॥ దుగ్ధం క్షీరం పయస్తన్యం బాలజీవనమిత్యపి॥

దుగ్ధము, క్షీరము, పయస్సు, స్తన్యము, బాల జీవనము అనునవి క్షీర నామములు

క్షీర గుణములు

శ్లో॥ దుగ్ధం సుమధురం స్నిగ్ధం వాతపిత్తహరం సరం।
సద్యశ్శుక్రకరం శీతం సాత్మ్యం సర్వశరీరిణాం॥
జీవనం బృంహణం బల్యం మేధ్యం వాజకరంపరం।
వయస్థాపన మాయుష్యం సంధికారి రసాయనం॥

పాలు హెచ్చు మధురరసమును, స్నిగ్ధసరగుణములను, శీతవీర్యమును గలిగియుండును. సమస్తప్రాణులకు సాత్మ్యమైనట్టిది. వెంటనే

శుక్రమును గలిగించును ప్రాణములను ధరించునట్టిది బృంహణము, బలకరము, బుద్ధిశక్తిని వృద్ధిచేయునది కామశక్తిని వృద్ధిజేయును వయస్థాపకము. ఆయుర్వర్ధకము సంధిబంధనము జేయునది. రసాయనము వాత పిత్తములను శమింపజేయును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

దుగ్ధము, క్షీరము, పయస్సు.

(ఖ) ఉత్పత్తిబోధకము

స్తన్యము.

(గ) గుణబోధకము

బాలజీవనము.

(2) శబ్దార్థములు

దుగ్ధము - పితుకబడునది. క్షీరము, పయస్సు - పానముచేయబడునది. స్తన్యము - స్తనాంగము (చనుకట్టు) నుండి యుత్పన్నమగునది బాలజీవనము - బాలుర ప్రాణముల ధరించునది (బాలురను బోషించునది)

(3) భేదములు

పాలు మనుష్యజము, పశుజము అని రెండువిధములుగా నుండును అందు పశుజము - గోమహిషఛాగమృగీ ఆవికబడబాఔష్ట్రిహస్తినీ సంభూతమై యెనిమిది విధము

లుగా నుండును ఇటుల నుత్పన్నమైన పాలలో స్తన్యశబ్దముచే మనుష్యసంబంధమైన పాలకును, క్షీరాదిపదములచే గోసంబంధమైన పాలకును మాత్రమే విశేషప్రయోగము శాస్త్రమునందు గానుపించుచున్నది. మిగిలిన క్షీరవిశేషములు తత్తద్వ్యాధి ప్రసంగమున మాత్రము తత్తన్నామములతో వ్యవహరింపబడుచున్నవి అనగా స్వస్థులకు రోగులకును స్తన్య గవ్యక్షీరములును, కేవలము రోగులకు సకృత్తుగా నితరక్షీరములును గ్రహింపదగినవిగా నుండునని దెలియవలెను మొత్తముమీద పాలు అనే ద్రవ్యము సర్వప్రాణులకు ఆజన్మసాత్మ్యమై, జీవనీయ బృంహణీయ బల్య మేధ్య వృష్య వాజీకరవయస్థాపనాయుష్య రసాయనద్రవ్యములలో మిక్కిలి శ్రేష్ఠమైనదిగా నెంచబడుచున్నది ఇది కేవలము స్వస్థహితమేగాకుండ సర్వవ్యాధిహితముగగూడ నగుచున్నది. అందుచేతనే, "విరేకవాన్తి వస్తీనాం సేవ్యమోజో వివర్ధనం। జీర్ణజ్వరే మనోరోగే శోష మూర్ఛా భ్రమేషు చ॥ గ్రహణ్యాం పాండురోగే చ దాహేతృషిహృద్దామయే। శూలో దావర్త గుల్మేషు వస్తిరోగే గుదాంకురే॥ రక్తపిత్తాతి సారే చ యోని రోగే శ్రమే క్లమే। గర్భస్రావే చ సతతం హితం మునివరైస్స్మృతం॥ బాల వృద్ధ క్షత క్షీణా, క్షుద్వ్యవాయ కృశాశ్చయే। తేభ్యస్సదాతి శయితం హితమేతదుదాహృతం॥" అని భావమిశ్రుడు జెప్పియున్నాడు. అనగా—పాలు విరేచనకర్మ, వమనకర్మ, వస్తికర్మ చేసికొనినప్పుడుగూడ సేవింప హితమైనది ఓజో వర్ధకమగును. మరియు, జీర్ణజ్వరము, మానసికవ్యాధి,

శోష, మూర్ఛ, భ్రమ, గ్రహణి, పాండు, దాహము, తృష్ణ, హృద్రోగము, శూల, ఉదావర్తము, గుల్మము, వస్తి (మూత్రజ) రోగము, అర్శస్సు, రక్తపిత్తము, అతిసారము, యోనిరోగము, శ్రమ, క్లమ, గర్భస్రావము మున్నగు సమస్తవ్యాధులందును హితమైనది బాలురు, వృద్ధులు, క్షతక్షీణులు, క్షుత్పీడితులు, వ్యవాయకృశులు వీరలకెల్ల ప్పుడును పాలు హితమగును అయితే క్షీరము వ్యాధి సామాన్యమునకంతకును హితమగునని చెప్పబడినను అయ్యవి వానిలో ననుపానరూపముననో, ఔషధరూపము ననో, ఆహారరూపముననో ప్రయోగింపదగియుండునని యిట గ్రహించవలెను మరియు జత్రూర్ధ్వగతవ్యాధులలో నస్య కర్మకును, అక్షితర్పణమునకును, శిరస్తర్పణమునకును, ధారాక్రియకును, పిచుక్రియకును, వ్రణములందు శోధనకర్మ కును, పక్వాశయగతవ్యాధులలో చేయు వస్తికర్మకును గూడ ప్రయోగింపబడుచుండును. ఇందుచేతనే క్షీరము వ్యాధి సామాన్యమున సర్వసాధారణద్రవ్యమై యొప్పు చున్నది. మరియు, నీ ద్రవ్యము వ్యాధులలో పై విధముగ నుపయోగించునప్పుడు కొన్నింటిలో యపక్వముగను, కొన్నింటిలో పక్వముగను, మరికొన్నింట సంస్కృతముగను ప్రయోగింపబడుచుండును మరియు, గొన్నింటిలో రూక్ష ముగను (స్నేహరహితముగను), మరికొన్నింటిలో స్నేహ సహితముగనుగూడ నుపయోగింపబడుచుండును మరియు, సన్నిపాతజ్వరమున పాల నమ్లసంయోగముచే విరచి యా తేట నుపయోగించుదురు, ఇటులనే వ్యవహారమునందు

గూడ దీని ప్రయోజన మనేకవిధములుగా నుండును వ్యవహారమున గోమాహిషక్షీరములకు విశేషగ్రహణము గలదు. అక్కడక్కడ పల్లెలలో మేకపాలను, గొర్రెపాలనుగూడ గ్రహించుట గలదు. క్షీరములో ననేక భక్ష్యవిశేషములు కల్పింపబడి ప్రతినిత్యము జనులచే భక్షింపబడుచుండును. క్షీరము గృహస్థులచే మంగళకరవస్తువుగా నెంచబడును అందుచేతనే పాడిగలవాడైశ్వర్యవంతుడని వారి భావము. ఇది దేవతాపూజలకుగూడ నుపయోగింపబడుచుండును అయితే ఇన్నివిధముల క్షీరములలో గోక్షీరమునకే హెచ్చు ప్రాముఖ్యత యొసంగబడుచున్నది గోవు దేవతాస్వరూపమైనదగుటచే దాని పాల నటుల జనులు కొనియాడుట సహజమేగదా! క్షీరకల్పనావిశేషముల లక్షణము లిట్లు భావమిశ్రునిచే జెప్పబడినవి. “క్షీరం తత్కాల సూతాయా ఘనం పీయూష ముచ్యతే। నష్టదుగ్ధస్య పక్వస్య పిండః ప్రోక్తః కిలాటకః। అపక్వమేవ యన్నష్టం క్షీరశాకం హితత్ప్రియం। దధ్నా తక్రేణవా నష్టం దుగ్ధం బద్ధం సువాససా॥ ద్రవ భావేన సహితం తక్రపిండస్స ఉచ్యతే। నష్ట దుగ్ధంభవేన్నీరం మోరటం జర్ఝుటోఽబ్రవీత్॥” (భా-ప్ర), “పాయసం పరమాన్నంస్యాత్ క్షీరికాసితదుచ్యతే। శుద్ధేఽర్థ పక్వేదుగ్ధేతు ఘృతాక్తాన్ తండులాన్ పచేత్॥ తే సిద్ధా క్షీరికాఖ్యాతా సఖితాజ్యయుతోత్తమా॥” (భా-ప్ర) అనగా—అప్పుడే యీనిన పశువుయొక్క పాలు మిక్కిలి చిక్కగా నుండును. ఇట్టి పాలు పీయూషమని చెప్పబడును. ఈ పాలను చక్కెరజేర్చి ఆవిరిమీద గాచినచో గడ్డకట్టును

ఇదియే జున్ను అని వ్యవహరింపబడుచుండును. పాలనుకాచి విరవగా పిండముగ నేర్పడినట్టిది కిలాటమనబడును కాచకుండగనే విరవబడిన పాలలో నేర్పడిన పిండము క్షీరశాకమనబడును. పాలనుకాచి అందు తక్రమునుగాని, పెరుగునుగాని చేర్చి విరచినపిమ్మట నా పాల నొక గుడ్డలో మూటగట్టిన అందుండి ద్రవము క్రిందకు జారిపోవును అప్పుడు గుడ్డమూటలో కొద్దిగ ద్రవముతో నిలిచియున్నట్టి పిండము తక్రపిండమనబడును. పై విధముగ విరిగిన పాలనుండి గుడ్డమూటద్వారా క్రిందకు జారినట్టి ద్రవము మోరటమనబడుచున్నది మరియు, పరిశుభ్రమైన పాలను సగమువరకు గాచి అందు నేతితో తడిపిన బియ్యమునుచేర్చి పక్వము జేయుచు నందు చక్కెరను, తిరిగి కొద్దిగ నేయిని జేర్చి సిద్ధము జేయబడినట్టిది పాయసమని వ్యవహరింపబడును ఇదియే పరమాన్నము, క్షీరికయనిగూడ జెప్పబడుచుండును ఇదేవిధముగ సగ్గుబియ్యముతోను, సేమ్యాతోనుగూడ పాయసములు సిద్ధము జేయబడుచుండును ఇంతియేగాకుండ పాలతో కోవా, బర్ఫీ, కౌసందు మున్నగు పెక్కు భక్ష్య విశేషములు సిద్ధము జేయబడుచుండును. క్షీరముతో జేయబడిన యీ పీయూషము మున్నగు భక్ష్యవిశేషములన్నియు మిక్కిలి రుచికరములుగా నుండును గురుగుణముగలిగి బృంహణములును, వృష్యములును అగుచున్నవి ఇటుల క్షీరము వ్యవహారములోగూడ ననేకవిధములుగా గల్పింపబడి యుపయోగింపబడుచున్నది.

(4) విశేష. గుణములు

(క) క్షీరసామాన్య—మృదుశ్లక్ష్ణపిచ్ఛిలగురు మంద గుణములను గలిగియుండును (చ-సూ అ 27), కఫమును వృద్ధిబొందించును (అ-హృ-సూ అ 5)

(ఖ) స్తన్య—లఘుగుణమును శీతవీర్యమును గలిగి యుండును. జారరాగ్నిని వృద్ధిబొందించును, నస్యకర్మకును, ఆశ్చ్యోతన కర్మకును శ్రేష్ఠమైనది వాతపిత్తములను శమింప జేయును నేత్రశూలంను, నేత్రాభిఘాతమును బోగొట్టును. (భా-ప్ర) స్నేహనము, జీవనము, బృంహణమును అగును. జన్మప్రభృతి సాత్మ్యమైనది (చ-సూ-అ 45.)

(గ) గోక్షీర—మధురరసమును, స్నిగ్ధగురు గుణములను, శీతవీర్యమును మధుర విపాకమును గలిగియుండును స్తన్యమును బుట్టించును దోషములకు, ధాతువులకు, మలములకు, స్రోతస్సులకును కొద్దిగ క్లేదమును గలిగించును. వాతమును శమింపజేయును రక్తపిత్తమును బోగొట్టును నిత్యము సేవించినచో ముసలితనము మున్నగు సమస్తవ్యాధులను శమింపజేయును (భా-ప్ర), సరగుణమును గలిగియుండును. ప్రాణధారణము జేయును, రసాయనము. క్షతక్షీణులకు హితమైనది. బుద్ధి శక్తిని వృద్ధి జేయును శ్రమ, భ్రమ, మదము, అలక్ష్మి, శ్వాస, కాస, అతితృష్ణ, క్షుత్తు జీర్ణజ్వరము, మూత్రకృచ్ఛ్రము వీనిని బోగొట్టును. (అ-హృ-సూ-అ 5)

(ఘ) కృష్ణగోక్షీర— హెచ్చుగుణములను గలిగి

యుండును. వాతమును శమింపజేయును. (భా-ప్ర.)

(చ) పీతగోక్షీర—వాతపిత్తములను శమింపజేయును. (భా-ప్ర)

(ఛ) శుక్లగోక్షీర—గురుగుణమును గలిగియుండును. కఫమును వృద్ధిబొందించును. (భా-ప్ర.)

(జ) చిత్రవర్ణగోక్షీర—వాతమును శమింపజేయును. (భా-ప్ర)

(ఝ) బాలవత్స - వివత్సగోక్షీర—త్రిదోషములను ప్రకోపింపజేయును. (భా-ప్ర)

(ట) చిరప్రసూత గోక్షీర—తృప్తిని గలిగించును. బలమును వృద్ధిజేయును. త్రిదోషములను శమింపజేయును. (భా-ప్ర.)

(ఠ) మాహిషక్షీర— మధురరసమును, ఆవుపాల కంటె హెచ్చు స్నిగ్ధగురుగుణములను, శీతవీర్యమును గలిగి యుండును శుక్రధాతువును వృద్ధిపొందించును నిద్రను బుట్టించును కొద్దిగ కఫమును వృద్ధిజేయును ఆకలిని బుట్టించును (భా-ప్ర), అగ్నిమాంద్యమును గలిగించును (చ-సూ-అ 27)

(డ) ఛాగక్షీర—కషాయరసమును, మధురానురసమును, లఘుగుణమును, శీతవీర్యమును గలిగియుండును. మలాదులను నిరోధించును రక్తపిత్తము, అతిసారము, క్షయము, కాసము, జ్వరము వీనిని బోగొట్టును మరియు, మేక స్వల్పమైనకాయము గలిగి కటుతిక్తరస విశిష్టమైన

ద్రవ్యములను భక్షించుచు, స్వల్పముగ నంబుపానము జేయుచు విశేషమైన వ్యాయామము జేయునదియగుటచే దీనిపాలు లఘుగుణముగలిగి సమస్తమైన వ్యాధులను శమింపజేయునదిగానుండును (భా-ప్ర), ఆవుపాలతో సమానమైన గుణములను గలిగియుండును విశేషముగా రాజయక్ష్మ రోగులకు హితమైనవి జఠరాగ్నిని వృద్ధిబొందించును (సు-సూ-అ 45)

(ధ) మృగీక్షీర —— జాంగలదేశమునందుండు లేడి మున్నగువాని పాలు మేకపాలతో సమానమైన గుణములను గలిగియుండును (భా-ప్ర)

(న) అవికక్షీర—— లవణరసమును, మధురానురసమును, స్నిగ్ధగురుగుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును హృదయమునకు హితముగావు తర్పణము, వృష్యము, శుక్రమును వృద్ధిజేయును. పిత్తకఫములను వృద్ధిబొందించును వాతమును శమింపజేయును. అశ్మరిని, వాతజకాసను బోగొట్టును (భా-ప్ర), హిక్కను, శ్వాసను గలిగించును (చ-సూ-అ 27)

(ప) బడబాక్షీర—— అమ్లరసమును, లవణమధురానురసములను రూక్షలఘు గుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండును బలమును గలిగించును. వాతమును శమింపజేయును శోషను బోగొట్టును. గాడిద మున్నగు ఒంటి డెక్కగల జంతువులయొక్కపాలు పైనిజెప్పిన గుఱ్ఱపుపాల గుణములనే గలిగియుండును (భా-ప్ర.), శాఖావాతమును బోగొట్టును, (చ-సూ-అ 27.)

(థ) ఔష్ట్రీక్షీర— మధురరసమును, లవణానురసమును, లఘుసరగుణములను గలిగియుండును. జాఠరాగ్నిని వృద్ధిబొందించును కఫమును శమింపజేయును కృమి, కుష్ఠము, ఆనాహము శోఫ, ఉదరము వీనిని బోగొట్టును (భా-ప్ర), రూక్షగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. అర్శోవ్యాధిని బోగొట్టును. (చ-సూ-అ 27), గుల్మమును, విషమును బోగొట్టును. (సు-సూ-అ 45)

(ద) హస్తినీక్షీర—మధురరసమును, కషాయానురసమును, గురుస్నిగ్ధగుణములను, శీతవీర్యమును గలిగియుండును బృంహణము, వృష్యము, బల్యము, నేత్రములకు హితమైనవి ధాతుస్థైర్యమును గలిగించును (భా-ప్ర)

(ధ) ఆమక్షీర—పచ్చిపాలు గురుగుణమును గలిగియుండును అభిష్యందకరము ఆమమును, కఫమును వృద్ధిబొందించును. మరియు గవ్యమాహిష క్షీరములు తప్ప మిగిలిన జంతువులయొక్క క్షీరములన్నియు నామముగానున్నప్పుడు అపథ్యకరములగును (భా-ప్ర)

(న) ధారోష్ణక్షీర—పితుకుచున్నప్పుడు వేడిగనుండు ఆవుపాలు లఘుగుణమును, శీత వీర్యమును గలిగియుండును అమృతముతో సమానముగనుండును బలమును గలిగిం

N B.—మానుషక్షీరము నెప్పుడును ఆమముగనే యుపయోగించవలెనుగాని కాచి యుపయోగింపగూడదు

చును. జఠరాగ్నిని వృద్ధిబొందించును. త్రిదోషములను శమింపజేయును (బా-ప్ర)

(ప) పక్వక్షీర—కాచి వేడిగానుండునట్టి సమస్త జంతువులయొక్క పాలు కఫవాతములను శమింపజేయును. (భా-ప్ర.)

(ప) ఖండశర్కరాది మిశ్రితమైనట్టియు, కాలభేదము ననుసరించి పానము జేయబడునట్టియు క్షీరగుణములు—చక్కెర, పటిక బెల్లములతో చేర్చినట్టి పాలు శుక్రమును వృద్ధిబొందించును. త్రిదోషములను శమింపజేయును బెల్లముతో జేర్చినపాలు కఫపిత్తములను వృద్ధిపొందించును. మూత్రకృచ్ఛ్రమును బోగొట్టును రాత్రికాలము చల్లగా నుండుటచేతను, వ్యాయామము లేకపోవుటచేతను ఉదయమున పితికినపాలు సాయంకాలమునందు పితికినపాలకంటె హెచ్చు గురుగుణమును, శీతవీర్యమును గలిగియుండును పగటివేళ సూర్యరశ్మి సోకుటచేతను, వ్యాయామము గలిగియుండుటచేతను సాయంకాలము పితికిన పాలు లఘుగుణ

N. B—పితికిన పిమ్మట చల్లబడిన ఆవుపాల నెప్పుడును పానము జేయగూడదు అయితే పితికి చల్లబడిన గేదె పాలనుమాత్రము సేవింపవచ్చును ఇటులనే కాచి వేడిగానుండు గొర్రెపాలను, కాచి చల్లగానుండు మేకపాలను సేవించిన హితమగును.

N B.—కాచి చల్లారినట్టి సమస్త జంతువులయొక్క పాలు పిత్తమును శమింపజేయును

మును గలిగి, వాత కఫములను శమింపజేయును ప్రాతః కాలమున పాలు సేవించినచో వెంటనే శుక్రము గలుగును. బృంహణము. జఠరాగ్ని వృద్ధిబొందును మధ్యాహ్నకాలమున సేవించినచో బలముగలుగును జఠరాగ్ని వృద్ధిబొందును కఫపిత్తములు శమించును. బాలురు త్రాగినచో వృద్ధియగుదురు క్షయరోగులు సేవించినచో ధాతుక్షయము నశించును వృద్ధులు సేవించినచో శుక్రము వృద్ధియగును రాత్రులకాలము పాలు సేవించినచో సమస్తదోషములు శమించును మరియు, రాత్రికాలమున కేవలము పాలను మాత్రము పానముజేయవలెను కాని పాలతో జేర్చి యన్నము మున్నగువానిని భుజించరాదు అట్లుల జేసినచో నజీర్ణము సంభవించును నిద్రపట్టదు పాలను పానము జేయునప్పుడు పాత్రలో నేమాత్రము పాలను మిగల్చ గూడదు విదాహకరమగు పదార్థమును పగటిపూట భుజించినట్టినరుడు రాత్రికాలమున తద్వికారశమనార్థమై పాలను సేవింపవలెను మరియు, నగ్నిదీప్తికలిగి కృశించినట్టివానికిని, వాతముచే మలబంధము గలిగియున్నట్టివానికిని పాలు మిక్కిలి హితకరములు పాలు శుక్రధాతువును బోషించునవిగా నుండును (భా-ప్ర)

(బ) మథితక్షీర—గోరువెచ్చగానుండు ఆవుపాలను గాని, మేకపాలనుగాని కవ్వముతో చిలికి పానము జేసిన యెడల నయ్యవి లఘుగుణమునుగలిగి, వృష్యములుగను, వాతాది త్రిదోషహారములుగను, జ్వరహారములుగను నుండును (భా-ప్ర)

(భ) క్షీరఫేన—చిలికినప్పుడు పైకి తేలినట్టి ఆవుపాల మీది నురుగునుగాని, మేకపాలమీది నురుగునుగాని గోరు వెచ్చగా నున్నప్పుడు సేవించినచో నయ్యది లఘుగుణమును గలిగి రుచిని బుట్టించును బలమును వృద్ధి జేయును జాఠరాగ్నిని వృద్ధిబొందించును వెంటనే శుక్రమును గలిగించును తృప్తినిగలిగించును త్రిదోషములను శమింపజేయును అతీసారము, అగ్నిమాంద్యము, జీర్ణజ్వరము వీటియందు హితమైనది (భా-ప్ర)

(మ) క్షీరసంతానిక—పాలమీది తొరక గురుస్నిగ్ధ గుణములను, శీతవీర్యమును గలిగియుండును వెంటనే శుక్రమును గలిగించును తృప్తిని గలిగించును బృంహణము బలమును, శుక్రమును వృద్ధిజేయును కఫమును వృద్ధిబొందించును వాతమును శమింపజేయును రక్తపిత్తమును బోగొట్టును (భా-ప్ర)

(య) క్షీరముయొక్క పాకభేదము ననుసరించు గుణభేదము—పాలమొత్తమునకు సగము జలము జేర్చి పాలు మిగులువరకుగాచి సేవించినచో నయ్యవి పచ్చిపాలకంటె మిక్కిలి లఘువుగా నుండును జలము జేర్చకయే పాలను చిక్కగాగాచి సేవించినచో నయ్యవి మిక్కిలి గురుస్నిగ్ధ గుణములనుగలిగి, వృష్యములుగను, బలవర్ధకములుగను నుండును (భా-ప్ర)

దధి — పెరుగు

పర్యాయపదములు

శ్లో॥ క్షీరజం దధి మంగల్యం విరళం చ ఘనేతరం॥

క్షీరజము, దధి, మంగల్యము, విరళము, ఘనేతరము అనునవి దధిపర్యాయనామములు

దధిగుణములు

శ్లో॥ దధ్యుష్ణం దీపనం స్నిగ్ధం కషాయానురసం గురు।
పాకేఽమ్లం శ్వాస పిత్తాస్ర శోథమేదః కఫప్రదం॥
మూత్రకృచ్ఛ్రే ప్రతిశ్యాయే శీతగే విషమజ్వరే।
అతీసారేఽరుచౌ కార్శ్యే శస్యతే బలశుక్రకృత్॥

పెరుగు కషాయానురసమును, స్నిగ్ధ గురుగుణములను, ఉష్ణవీర్యమును, అమ్లవిపాకమును గలిగియుండును జఠరాగ్నిని వృద్ధిపొందించును. బలమును, శుక్రమును గలిగించును కఫమును వృద్ధిబొందించును. శ్వాసను, రక్తపిత్తమును, శోథను, మేదోవృద్ధిని గలిగించును మూత్రకృచ్ఛ్రము, ప్రతిశ్యాయము, శీతజ్వరము, విషమజ్వరము, అతిసారము, అరుచి, కార్శ్యము వీనిని బోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

మంగల్యము, ఘనేతరము.

(ఖ) ఉత్పత్తిబోధకము

క్షీరజము.

(2) శబ్దార్థములు

మంగల్యము - మంగళకరమైనది. ఘనేతరము - మిక్కిలి గడ్డకట్టియుండునది క్షీరజము - పాలనుండి పరిణమించినట్టిది.

(3) భేదములు

ఇదియు క్షీరమువలె మనుష్యజము, పశుజము అని రెండువిధములుగా నుండును. అందు పశుజము—గవ్యము, ఆజము, మాహిషము, ఆవికము, బాడబము, నాగ్యము అని యారువిధములుగా నుండును. మరియు, గుణభేదముచే మందము, స్వాదు, స్వాద్వమ్లము, అమ్లము, అత్యమ్లము అని యైదువిధములుగా నుండును. ఇటుల దధి యనేకవిధములుగా నుండి, క్షీరమునుండి పరిణామమును జెంది, బల శుక్ర కఫ కర జాత్తవ ద్రవ్యములలో గణింపబడుచున్నది పాలను తోడుబెట్టగా ఘనీభవించినట్టి రూపము దధినామముతో వ్యవహరింపబడుచున్నది. ఇందు, "దధీన్యుక్తాని యానీహ గవ్యాదీని పృథక్ పృథక్। విజ్ఞేయమేవ సర్వేషు గవ్యమేవ గుణోత్తరం॥" (ద్ర-గు-సం) అని చెప్పబడుటచే పైని బేర్కొనిన పెరుగులలో నావుపెరుగే శ్రేష్ఠమైనదిగా నెంచబడును అయితే వ్యవహారములలో ఆవు, గేద, మేక, గొర్రె అనువాని పెరుగులే విశేషప్రచారమును గలిగి యున్నవి. అందును మేక గొర్రెల పెరుగులయొక్క వాడుక సామాన్యపు పల్లెలయందుమాత్ర ముండుననియు, ఆవు గేదెల పెరుగులయొక్క వాడుక సర్వసాధారణముగ సర్వత్ర

యుండుననియు జెప్పవచ్చును. మరియు నావు గేదెల పాడి గలవారలు ఆ రెండు పశువులయొక్క పాలను సమ్మిశ్రము జేసియే తోడుబెట్టుచుండుటగూడ వ్యవహారమునందు గలదు ఇటులనే విక్రేతలుగూడ విక్రయించుటయు గాన నగును. పెరుగు పాలవలెనే సర్వసాత్మ్యమై సర్వసాధారణ ద్రవ్యముగా నేర్పడుచున్నది ఆహారమునందు కొందరు దీనిని పగటిపూటయు, కొందరు రాత్రిపూటయు, మరికొంద రుభయకాలములందును నుపయోగించుదురు. "నైవాద్యా న్నిశినైవోష్ణం వసంతోష్ణ శరత్సునా నాముద్గసూపం నాక్షౌద్రం తన్నాఘృతసితోపలం॥ నచానామలకం నాపి నిత్యం నామంద మన్యథా। జ్వరా సృక్ పిత్త వీసర్ప కుష్ఠ పాండు భ్రమ ప్రదం॥" (అ-హృ-సూ అ 5) అను వాగ్భట వచనమునుబట్టి దధి సేవనలో ననేక నియమములు గాను పించుచున్నవి. అవి యెవ్వి యనగా—రాత్రులకాలము పెరుగు సేవింపగూడదు. ఉష్ణముగనుండు దధిని సేవింప గూడదు. అటులనే యుష్ణప్రధానమైన వసన్త గ్రీష్మ శర దృతువులందుగూడ సేవింపగూడదు పెరుగును సేవించు నప్పుడు అందు పెసరపప్పునుగాని, తేనెనుగాని, ఘృతమును గాని, చక్కెరనుగాని, ఉసిరికపండ్లనుగాని చేర్చుకొనవలెను. అదియు నిత్యమును సేవింపగూడదు అందును మందము (అవ్యక్తరసవద్దధి) గానట్టి దధిని సేవింపగూడదు ఇందుకు విరుద్ధముగా సేవించినచో జ్వరము, రక్తపిత్తము, విసర్పము, కుష్ఠము పాండు, భ్రమ అను వ్యాధులు సంభవించును అయితే యీ చెప్పబడిన నియమములలో నేయొక దానిని

జనులు పాటించుచున్నట్లు గానరాదు వారు యథేచ్ఛగా దధిని సేవించుచునే యున్నారు అటుల యథేచ్ఛసేవ జ్వరాది వ్యాధులకు హేతువగుచున్నదేమోయని ప్రశ్నింప వచ్చును. ఇందుకు శాస్త్రవిమర్శకులే సమాధానము జెప్ప వలసియుండును పాలవలెనే పెరుగునుగూడ గృహస్థులు మంగళకరద్రవ్యములలో నొకటిగా గణించుదురు ఇదియు దేవతాపూజలకై వార్లచే నుపయోగింపబడుచుండును. జనులు దీనిని కేవలము నిజస్వరూపముననేగాకుండ దీని ననేకవిధములుగా సంస్కరించిగూడ ఆహారమునం దుపయోగించుకొనుచుందురు. వైద్యకమునందు దీనికి పాలకున్నంత విశేష ప్రయోగము గానరాదు కాని తృష్ణ, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము మున్నగు వ్యాధులలో నల్పప్రయోగము గానుపించుచున్నది ఈ దధియొక్క పరిణామభేదములలో గుణభేదమునుగలిగియుండు మందకాదుల లక్షణము లిట్లు భావమిశ్రునిచే వర్ణింపబడియున్నవి "మందందుగ్ధం యద వ్యక్తరసంకించిద్ఘనంభవేత్। యత్సమ్యక్ ఘనతాంయాతం వ్యక్తస్వా దురసంభవేత్॥ అవ్యక్తామ్లరసంతత్తు స్వాదువిజ్ఞై రుదాహృతం। స్వాద్వమ్లంమధురంసాంద్రం కషాయానురసం భవేత్॥ యత్తిరోహితమాధుర్యం వ్యక్తామ్లత్వంతదమ్లకం। తదత్యమ్లం దన్తరోమహర్షకంరాది దాహకృత్॥"(భా-ప్ర) అనగా-పాలనుతోడుబెట్టిన పిమ్మట కొద్దికాలములో జిక్కగ నుండునట్టిది మందమనబడును దీని కేరసమును స్పష్టముగ గానరాదు. బాగుగా తోడుకుని గట్టిగానుండునట్టి దధి స్పష్ట

మైన మధురరసమును గలిగియుండును. ఇది స్వాదుదధి యని చెప్పబడును. దీనియందు అమ్లరసమవ్యక్తముగా నుండును. పైవిధమగు పరిణామములోనే మధురామ్లరసములను గలిగి, కషాయానురసముతోఁగూడి చిక్కగా నుండునట్టిది స్వాద్వమ్ల దధియని వ్యవహరింపబడును. మధురరసమును గప్పివేయునంత యమ్లరసముతోఁగూడినట్టిది యమ్లదధి యనబడును దన్తహర్షమును, రోమహర్షమును, కంఠాదులందు దాహమును గలిగించునంత యమ్లరసముతోఁగూడి యుండునట్టిది యత్యమ్ల దధియని చెప్పబడును.

(4) విశేషగుణములు

(క) దధి (సామాన్య)—మేదస్సును వృద్ధిబొందించును (ద్ర-గు-సం), సద్యశ్శుక్రమును గలిగించును. (చ-సూ-అ 27).

(ఖ) గవ్యదధి—మధురరసమును, అమ్లానురసమును గలిగియుండును పవిత్రము. రుచిని బుట్టించును జాఠరాగ్నిని వృద్ధిపొందించును హృదయమునకు హితమైనది. పుష్టిని జేయును వాతమును శమింపజేయును మరియు నావుపెరుగు అన్నిపెరుగులలోను మిక్కిలి శ్రేష్ఠమైన గుణములను గలిగియుండును (భా-ప్ర.)

(గ) మాహిషదధి—స్నిగ్ధగురుగుణములను, మధురవిపాకమును గలిగియుండును అభిష్యందకరము సద్యశ్శుక్రకరము కఫమును వృద్ధిబొందించును రక్తమును దూషింపజేయును. వాతపిత్తములను శమింపజేయును. (భా-ప్ర.)

(ఘ) ఆజదధి—లఘుగుణమును గలిగియుండును. శ్రేష్ఠమైనదిగా నుండును. మలమును నిరోధించును. జాఠరాగ్నిని వృద్ధిపొందించును. త్రిదోషములను శమింపజేయును. శ్వాస, కాస, అర్శస్సు, క్షయము, కార్శ్యము వీనిలో మిగుల హితమైనది. (భా-ప్ర)

(చ) ఆవికదధి—గొఱ్ఱె పెరుగు కఫవాతజములగు అర్శస్సులకు ప్రకోపమును గలిగించును. (ద్ర-గు-సం)

(ఛ) బాడబదధి—గుఱ్ఱపు పెరుగు కషాయరసమును, రూక్షగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. నేత్రములను చెరచును జాఠరాగ్నిని వృద్ధిబొందించును వాతమును వృద్ధిబొందించును మూత్రమును శోషింపజేయును కఫమును శమింపజేయును (ద్ర-గు-సం)

(జ) నాగీదధి—ఏనుగ పెరుగు కషాయానురసమును, ఉష్ణవీర్యమును, లఘువిపాకమును గలిగియుండును మలబంధముజేయును జాఠరాగ్నిని మందగింపజేయును. కఫమును శమింపజేయును (ద్ర-గు-సం.)

(ఝ) నారీదధి (మానుష్యదధి)—స్నిగ్ధగురుగుణములను, మధురవిపాకమును గలిగియుండును బలమును గలిగించును తర్పణముజేయును. మిగుల నేత్రములకు హితమైనది. మరియు నుత్తమగుణములను గలిగి త్రిదోషములను శమింపజేయును (ద్ర-గు-సం)

(ట) శర్కరాదియుతదధి—పెరుగులో చక్కెర జేర్చినప్పు డయ్యది తృష్ణను, రక్తపిత్తమును, దాహమును

భోగొట్టును. గడము జేర్చినచో దయ్యాది గురుగుణమును గలిగియుండును సద్యశ్శుక్రమును గలిగించును బృంహణము తర్పణము వాతమును శమింపజేయును (భా-ప్ర)

(౫) గాలితదధి— వడియగట్టబడిన పెరుగు మధురరసమును, స్నిగ్ధగురుగుణములను గలిగియుండును బలమును పుష్టిని జేయును రుచికరముగ నుండును కొద్దిగ పిత్తమును వృద్ధిబొందించును వాతమును శమింపజేయును (భా-ప్ర)

(౬) విస్రావితదధి— పాలనుంచి వెన్నను దీసి యమ్మట కాచి తోడుబెట్టిన పెరుగు లఘుగుణమును శీతవీర్యమును గలిగియుండును మలమును నిరోధించును వాతబాధను జేయును రుచిని బుట్టించును వాతమును వృద్ధిజేయును గ్రహణిరోగమును బోగొట్టును (భా-ప్ర)

(౭) దధిసర— పెరుగుమీగడ తోడక మధురరసమును గురుగుణమును గలిగియుండును పద్యశ్శుక్రమును జేయును అగ్నిమాంద్యమును గలిగించును వాతమును శమింపజేయును ఇది వస్తి అన్నరస [illegible] ములను వృద్ధిబొందించును వ్యాధులను బోగొట్టును (భా-ప్ర.)

(౮) దధిమస్తు— పెరుగునీరాది లఘుగుణమును గలిగియుండును బలమును గలిగించును [illegible] ముననంగ రుచిని బుట్టించును స్రోతస్సులను శోధించును విరేచింపజేయును కొద్దిగ సద్యశ్శుక్రమును జేయును ధాతువులను బోషించును మలభేదనము జేయును కఫవాతములను శమింపజేయును బడలికను తృష్ణను బోగొట్టును (భా-ప్ర.)

తక్రం - మజ్జిగ

పర్యాయపదములు

శ్లో॥ దండాహతం కాలశేయ మరిష్ట మపి గోరసః॥

దండాహతము, కాలశేయము, అరిష్టము, గోరసము అనునవి తక్ర పర్యాయపదములు.

తక్రగుణములు

శ్లో॥ తక్రం లఘు కషా యామ్లం దీపనం కఫవాతజిత్ ।
శోఫో దరార్శో గ్రహణీ దోషమూత్ర గ్రహారుచీః॥
ప్లీహ గుల్మ ఘృతవ్యాప ద్గరపాండ్వా మయాన్ జయేత్ ॥
(అ-హృ.)

మజ్జిగ కషాయరసమును, అమ్లానురసమును, లఘుగుణమును గలిగి యుండును. జారరాగ్నిని వృద్ధిబొందించును కఫవాతములను శమింప జేయును. శోఫ, ఉదరము, అర్శస్సు, గ్రహణి, మూత్రకృచ్ఛ్రము, అరుచి, ప్లీహవృద్ధి, గుల్మము, ఘృతమును పానముచేయుటచే గలిగిన వ్యాపత్తులు, గరవిషము, పాండు అను నీ వ్యాధులను బోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు—దండాహతము, కాలశేయము, గోరసము.

(ఖ) గుణబోధకములు—అరిష్టము.

(2) శబ్దార్థములు

దండాహతము - కవ్వముచే జిలకబడునది కాలశేయము - కలశమునందు బుట్టినది (లేక) కలశమునం

దుండునది గోరసము – గోసంబంధమైన రసము అరిష్టము – మానవులకెట్టి బాధను గలిగించనట్టిది అనగా సమస్త వ్యాధుల నశింపజేయుటద్వారా మానవులకు ప్రతినిత్యము హితమగునట్టిది.

(3) భేదములు

ఇది క్షీరమునుండి పరిణామమును బొంది, సంగ్రహణీయదీపనీయ ద్రవ్యములలో నుత్తమమైనదిగా గణింపబడుచు, క్షీరాదులవలె సర్వసాధారణ ద్రవ్యముగా గ్రహింపబడుచున్నది. తక్రము గవ్యము, మాహిషము, ఆజము, ఆవికము అని నాలుగువిధములుగా నుండును. ఇందు, "తక్రం త్వాజావిప్రభవం నసేవ్య మనిష్టగంధం త్రిషుచాప్యపథ్యం।" (స-గు-క।) అని చెప్పబడియుండుటనుబట్టి మేక మజ్జిగయు, గొఱ్ఱె మజ్జిగయు దోషప్రకోపకరములగుటచే నుపయోగార్హములుగావని తెలియగలదు. వ్యవహారము నందుగూడ విశేషముగా గవ్యమాహిషములకే గ్రహణము గానుపించుచున్నది గాని మిగిలినవాని కంతగా గానుపించుట లేదు. ఇవి కేవలము పల్లెలలోమాత్రము వాడుకయందున్నట్లు తెలియగలదు. మరియు, తక్రీకరణవిధానములలో గల భేదమునుబట్టి 'ఘోలము, మథితము, తక్రము ఉదశ్విత్తు, చచ్ఛిక' యని యైదువిధములుగా నుండును. అందు పెరుగును దానిపైనుండు తొరకతోగూడ గలిపి చిలకగా సిద్ధమైనట్టిది ఘోలమని వ్యవహరింపబడును. పెరుగును దానిపైనుండు తొరకను, జలమును తొలగించి చిలుకగా సిద్ధమైనట్టిది మథితమని చెప్పబడును. పెరుగును అందు నాలవ

వంతు జలము జేర్చి మథించగా సిద్ధమైనట్టిది తక్రమన బడును పెరుగును అందు సగభాగము జలము జేర్చి చిలకగా సిద్ధమైనట్టిది యుదశ్విత్తని చెప్పబడును పెరుగును అందుండి సారమునంతను తీసివేసి, హెచ్చుజలముతో జేర్చి చిలకగా సిద్ధమైనట్టిది చచ్చిక యనబడును ఇట్టుల తక్రమును సిద్ధము జేయుటలో ననేక భేదములు గానుపించుచున్నవి ఈ భేదముల కన్నింటికిని వేరువేరు గుణములు భావమిశ్రుడు దెలిపియున్నాడు. వైద్యకమునందు దీనికి విశేష వ్యవహారము గలదు అంపు విశేషముగ అర్శస్సు, గ్రహణి మున్నగు వ్యాధులలో తక్రమునకు హెచ్చుగా ప్రయోగములు శాస్త్రమునందు వర్ణింపబడినవి తక్రము ననేక ద్రవ్యములతో సంస్కరించి యుపయోగించుదురు దీనితో నరిష్టము గూడ సిద్ధముజేయబడి యుపయోగింపబడుచున్నది రసశాస్త్రమునందు ఖనిజద్రవ్య శోధనమునకై యిది గ్రహింపబడినది వ్యవహారములో దీని ప్రయోగముగూడా విశేషముగనే యున్నది నిత్యముపయోగించు ఆహారద్రవ్యములలో నిదియొకటిగా గ్రహింపబడుచున్నది ప్రతి మానవుని చేతను సాధారణముగా తక్రాంతముగనే ఆహారము భుజింపబడుచుండును గృహస్థులు దీనిని సంస్కరించియు, పక్వము జేసియుగూడ నుపయోగించుచుందురు

(4) విశేషగుణములు

(క) తక్రసామాన్య—మధురానురసమును, రూక్షగుణమును, ఉష్ణవీర్యమును గలిగియుండును. బలమును గలిగించును. ధాతువులను బోషించును. ఛర్ది, ప్రసేకము,

విషమజ్వరము మేదోవృద్ధి, అతీసారము, శూల, క్రిమిరోగము, కుష్ఠము, తృష్ణ, అపచి యను నీ వ్యాధులను పోగొట్టును (స-గు-క)

(ఖ) గవ్యతక్ర—కషాయరసమును, అమ్లానురసమును గలిగి యుండును రుచిని బుట్టించును జాఠరాగ్నిని వృద్ధి గొందించును కఫవాతములను శమింపజేయును గ్రహణి పాండు, శోఫ, ప్లీహావృద్ధి, గుల్మము వినిని పోగొట్టును (స-గు-క)

(గ) మాహిషతక్ర—గేదెమజ్జిగ కామిలలను, పాండురోగమును పోగొట్టును (స-గు-క)

(ఘ) ఘోల (తక్రభేద)—ఇది చక్కెరతో జేర్చి యుపయోగించినచో రసాలయొక్క గుణములను గలిగి యుండును (భా-ప్ర)

(చ) మథితతక్ర—మనోవికాసమును గలిగించును. కఫపిత్తములను శమింపజేయును (భా-ప్ర)

(ఛ) తక్రభేదతక్ర—కషాయరసమును, అమ్ల మధురాను రసములను, లఘుగుణమును, ఉష్ణవీర్యమును, మధురవిపాకమును గలిగియుండును మలమును నిరోధించును జాఠరాగ్నిని వృద్ధిబొందించును సద్యశ్శుక్రమును జేయును. ధాతువులను పోషించును. వాతమును శమింపజేయును. గ్రహణ్యాది వ్యాధులను పోగొట్టును (భా-ప్ర)

(జ) ఉదశ్విత్తక్ర—బలమును గలిగించును కఫమును వృద్ధిబొందించును ఆమమును పోగొట్టును (భా-ప్ర)

(ఝ) చచ్చికాతక్ర—లఘుగుణమును, శీతవీర్యమును గలిగియుండును వాతపిత్తములను శమింపజేయును శ్రమను, తృష్ణను బోగొట్టును ఇందు లవణముజేర్చి సేవించినచో జారరాగ్నిని వృద్ధిపొందించును కఫమును వృద్ధి బొందించును (భా-ప్ర)

(ట) ఉద్ధృతసారాది తక్ర—వెన్న పూర్తిగా దీసి చిలికినట్టి తక్రము విశేషముగ లఘుగుణమును గలిగి పథ్యకరముగ నుండును తగుమాత్రము వెన్నను దీసి చిలికినట్టి తక్రము గురుగుణమును గలిగియుండును. సద్యశ్శుక్రమును జేయును కఫమును వృద్ధిబొందించును వెన్నను తీయకయే చిలికినట్టి తక్రము సాంద్రగురుగుణములను గలిగియుండును. పుష్టినిజేయును. కఫమును వృద్ధిబొందించును. (భా-ప్ర)

(ఠ) అపక్వ - పక్వ తక్ర-అపక్వమైన తక్రము కోష్ఠమునందు కఫమును శమింపజేయును కంఠమునందు కఫమును వృద్ధిబొందించును పక్వమైన తక్రము పీనసము, శ్వాస కాస మున్నగు వ్యాధులందు హితముగానుండును. (భా-ప్ర.)

నవనీతం - వెన్న

పర్యాయపదములు

శ్లో॥ ప్రమక్షణం సరజం హైయంగవీనం నవనీతకం॥

ప్రమక్షణము, సరజము, హైయంగవీనము, నవనీతము అనునవి నవనీత నామములు

నవనీత గుణములు

శ్లో॥ నవనీతం లఘు గ్రాహి సద్యస్కం స్వాదు శీతలం।
మేధ్యమీషత్కషాయామ్లం వృష్యం పిత్తానిలాపహం॥
అవిదాహ్యగ్నికృన్నేత్ర్యం క్షయార్శోఽస్రకాసజిత్।

వెన్న (అప్పుడే తీయబడినట్టిది) మధురరసమును కొద్దిగ కషాయామ్లానురసములను, లఘుగుణమును శీతవీర్యమును గలిగియుండును. మలమును నిరోధించును, బుద్ధిని వికసింపజేయును. వృష్యకర్మమును జేయును. కొద్దిగ విదాహమును గలిగించును. జఠరాగ్నిని వృద్ధిబొందించును, నేత్రములకు హితమైనది. వాతపిత్తములను శమింపజేయును. క్షయమును, అర్శస్సులు, వ్రణములు, కాసను పోగొట్టును.

విశేషాంశములు

(1) ప్రసిద్ధ నామములు

(క) ఉత్పత్తిబోధకము

దధిజము

(ఖ) పరిచయబోధకములు

నవనీతము, (మంథజము)

(2) శబ్దార్థములు

దధిజము—పెరుగునుండి యుత్పన్నమైనట్టిది నవనీతము—క్రొత్త పెరుగునుండి పైకి గ్రహించబడినట్టిది మంథజము—పెరుగనుచిలుకు కవ్వమునకు అంటియుండునట్టిది

(3) భేదములు

ఇది క్షీరముయొక్క పరిణామభేదమగు దధినుండి యుత్పత్తిగలిగి గవ్యమాహిష భేదముచే రెండు విధములుగా

నుండి, బలవర్ణకరద్రవ్యములలో శ్రేష్ఠమైనదిగా గణింపబడుచున్నది అయితే నవనీతము క్షీరమునుండి కూడా గ్రహించబడుచున్నది కాని పెరుగునుండి గ్రహించుట సర్వ సామాన్యముగా నున్నది. ఇదియు క్షీరాదులవలె ఆహారద్రవ్యములలో సర్వసాధారణ ద్రవ్యముగనే గణింపబడుచున్నది పాడిగల యిండ్లలోని చిన్నపిల్లలు దీనిని యథేచ్ఛగా భుజించుచుందురు మిగుల రుచ్యముగానుండును అయితే దీని నంతగా భక్ష్యములలో చేర్చుట గానుపించదు ఘృతముగా పరిణమింపజేసియే హెచ్చుగా నుపయోగించుదురు నవనీతమును శరీరమునకు బూసినచో చర్మమునకు మృదుత్వమేర్పడి నిగనిగలాడుచు మిక్కిలి కాంతివంతమగును అందుచే గృహస్థులు తమ పిల్లలకు తరుచు దీనిని బూయుచుండుటగూడ వ్యవహారమునందు గలదు వైద్యకమునందు బాహ్యాభ్యంతరములుగ దీనికి ప్రయోగములున్నవి కాని ఘృతమునకున్నంత విశేష ప్రయోగములు దీనికి గానరావు నవనీతము గో మేక గొర్రె మున్నగు జంతువుల సంబంధమైన భేదములుగూడ జెప్పబడినవి కాని యీగవ్య మాహిషములకే విశేష ప్రచారముండుటనుబట్టి యవియే యిట గ్రహింపబడినవి

(4) విశేషగుణములు

(క) గవ్యనవనీత—సద్యశ్శుక్రమును జేయును వర్ణమును, బలమును గలిగించును జాఠరాగ్నిని వృద్ధిపొందించును మలమును నిరోధించును వాతపిత్తములను శమింపజేయును రక్తదోషము, అర్శస్సు, అర్దితము, కాసము

వీనిని బోగొట్టును ఇది బాలురకును వృద్ధులకును హితమైనది అందు విశేషముగ బాలురకు అమృతమువలె నుపకరించును (భా-ప్ర)

(ఖ) మాహిషనవనీత—మధురరసమును, గుర్వతి స్నిగ్ధగుణములను, శీతవీర్యమును గలిగియుండును. సద్యశ్శుక్రమును జేయును బలమును గలిగించును. మలమును నిరోధించును వాత కఫములను వృద్ధిబొందించును (భా-ప్ర)

(గ) క్షీరోద్ధృత నవనీత—మధురరసమును, అతి స్నిగ్ధగుణమును, శీతవీర్యమును గలిగియుండును, నేత్రములకు హితమైనది సద్యశ్శుక్రమును జేయును బలమును గలిగించును మలమును నిరోధించును. రక్తపిత్తమును బోగొట్టును (భా-ప్ర)

ఘృతం - నెయ్యి

పర్యాయపదములు

శ్లో॥ ఘృత మాజ్యం హవి స్సర్పి కథ్యంతే తద్గుణా అథ॥

ఘృతము, ఆజ్యము, హవిస్సు, సర్పియనునవి ఘృతనామములు

ఘృతగుణములు

శ్లో॥ ఘృతం రసాయనం స్వాదు చక్షుష్యం వహ్నిదీపనం।
శీతవీర్యం విషాలక్ష్మీ పాపపిత్తా నిలాపహం॥
అల్పాభిష్య న్ది కాంత్యోజ స్తేజో లావణ్య బుద్ధికృత్।
స్వరస్మృతికరం మేధ్య మాయుష్యం బలకృద్గురు॥

ఉదావర్త జ్వరోన్మాద శూలానాహ వ్రణాన్ హరేత్।
స్నిగ్ధం కఫకరం రక్షో రక్తక్షయ విసర్పనుత్॥

నెయ్యి మధురరసముగలదియు స్నిగ్ధగుణములను, శీతవీర్యమును గలిగియుండును. రసాయనము. నేత్రములకు హితము. జఠరాగ్నిని వృద్ధిపొందించును కొద్దిగ అభిష్యన్దకరము. కాంతిని, ఓజస్సును, శుక్రమును, లావణ్యమును బుద్ధివికాసమును కలిగించును స్వరమును గలిగించును స్మరణశక్తిని వృద్ధిపొందించును బుద్ధిశక్తిని వృద్ధిచేయును ఆయువును వృద్ధిపొందించును బలమును కలిగించును కఫమును వృద్ధిపొందించును వాతపిత్తములను శమింపజేయును విషమును, అలక్ష్మిని, పాపమును, ఉదావర్తమును జ్వరమును ఉన్మాదమును శూలను, ఆనాహమును, వ్రణమును, రక్షోగ్రహాది వికారములను, రక్తదుష్టిని, క్షయమును, విసర్పమును పోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

(క) పరిచయబోధకములు

ఘృతము ఆజ్యము, హవిస్సు, సర్పి, (వహ్నిభోజ్య, భోజనార్హ)

(ఖ) గుణబోధకములు

(అమృత, జీవన).

(2) శబ్దార్థములు

ఘృతము - అగ్నిసంయోగముచే కరగునట్టిది. ఆజ్యము - అన్నాదులను తడుపునట్టిది హవిస్సు - హోమాదుల కుపయోగపడునట్టిది. సర్పి - వ్యాపించునట్టిది. వహ్ని

భోజ్య - అగ్నిదేవత కిష్టమైన భోజ్యవస్తువుగా బరగునట్టిది.
భోజనార్హ - జనసామాన్యముచే భుజించుట కర్హమైనట్టిది.
అమృత - మరణములేకుండ దీర్ఘకాలము జీవింపజేయునట్టిది.
జీవన - ప్రాణములను ధరించియుండునట్టిది.

(3) భేదములు

ఇది మనుష్యజము, పశుజము అని క్షీరమువలె రెండు విధములుగ గానుపించుచున్నది అందు పశుజము, గవ్య-మాహిష-అజ-ఆవిక-ఔష్ట్రి-బాడబ మను నారు భేదములుగా వర్ణింపబడినది. అయితే వ్యవహారమున నీయన్నింటి లోను గవ్య మాహిషముల కే హెచ్చు ప్రయోగములున్నట్లు గానుపించును. నెయ్యి దీపనీయ చక్షుష్య మేధ్య ఆయుష్య బల్య రసాయన పిత్త విషహర ద్రవ్యములలో మిగుల శ్రేష్ఠమైనదై క్షీరమువలె సర్వసాధారణ ద్రవ్యముగా గణింపబడుచున్నది ఇది ప్రతి గృహస్థునిచేతను మంగళప్రదమైనదిగా పూజింపబడుచుండును సమస్తమైన పాపములను బోగొట్టి పవిత్రముజేయునట్టిది అందుచేతనే యజ్ఞయాగాదులలో నగ్నియందు హోమముజేయుట కుపయోగింపబడును మానవునిచే జేయబడు సమస్త కార్యములం దిది ప్రధాన ద్రవ్యముగా గ్రహింపబడుచున్నది ఇది భోజ్యద్రవ్యముగా నెల్లరచే సేవింపబడుచుండును భక్ష్యము లెల్ల ఘృతముచేతనే పాకముజేయబడుచుండును. ఇట్లు సిద్ధముజేయబడినట్టివి మిగుల ఆరోగ్యప్రదములుగా నుండును కావుననే ఘృతము సాత్మ్య ద్రవ్యములలో నొకటిగా పరిగణింపబడుచున్నది. మరియు నిది దేవతాపూజాదికములకుగూడ గృహస్థులచే

నుపయోగింపబడుచుండెను వైద్యకమునందుగూడ దీని ప్రయోగము సర్వసాధారణముగా నుండెను. క్షీరమువలెనే సమస్తవ్యాధులందును బాహ్యాభ్యంతరములగ నుపయోగింపబడును అందుకు ఘృతములుగను లేపములుగను సిద్ధము జేయబడుచుండును రసాయనార్థమై ప్రయోగింపబడు సమస్తావలేహ్యములందును ఘృతము చేర్చబడుచుండును. ఘృతములలో గవ్యఘృతము మిక్కలి శ్రేష్ఠమైనదిగను, అందును పురాణఘృతమైనచో నింకను శ్రేష్ఠమైనదిగను శాస్త్రము బోధించుచున్నది

(4) విశేషగుణములు

(క) గవ్యఘృత — మధుర రసమును గురుగుణమును, శీతవీర్యమును, మధుర విపాకమును గలిగియుండును మాంగల్యము పవిత్రము సుగంధమును గలిగియుండును విశేషముగ నేత్రములకు హితమైనది సద్యశ్శుక్రమును జేయును జారరాగ్నిని వృద్ధి హొందించును బుద్ధిని వికసింప జేయును శరీరమునకు లావణ్యమును కాంతిని గలిగించును ఓజస్సును, శుక్రమును వృద్ధిబొందించును వయస్థాపనము జేయును బలమును గలిగించును ఆయువును వృద్ధి జేయును రసాయనము రుచినిబుట్టించును వాతపిత్త కఫములను శమింపజేయును అలక్ష్మిని, పాపమును, రక్షో వికారములను బోగొట్టును (ధా-ప్ర)

(ఖ) మాహిషఘృత—మధురరసమును, గురుగుణమును, శీతవీర్యమును, మధురవిపాకమును గలిగియుండును సద్యశ్శుక్రమును జేయును కఫమును వృద్ధిబొందించును.

వాతపిత్తములను శమింపజేయును రక్తదోషమును బోగొట్టును (భా-ప్ర)

(గ) క్షీరోద్ధృతఘృత—శీతవీర్యమును గలిగియుండును మలమును నిరోధించును వాతపిత్తములను శమింపజేయును నేత్రరోగములను, దాహమును, రక్తదోషమును, మదమును, మూర్ఛను, భ్రమను బోగొట్టును (భా-ప్ర)

(ఘ) పురాణఘృత—ఒక సంవత్సరమునకు పైగా నిలువయుంచబడినట్టి నెయ్యి పురాణఘృతమని చెప్పబడును ఇట్టిది త్రిదోషములను శమింపజేయును మూర్ఛ, కుష్ఠము, విషము, ఉన్మాదము, అపస్మారము, తిమిరము ఈ వ్యాధులను బోగొట్టును (భా-ప్ర)

(చ) ఘృతమండ—పేరిన నేతిపై తేరిన తేట మిగుల పలచగా నుండును మధురరసమును, రూక్షతీక్ష్ణగుణములను గలిగియుండును యోనిరోగములను, కర్ణరోగములను, శిరోరోగములను, నేత్రరోగములను, శోఫను బోగొట్టును (ద్ర-గు-సం)

మూత్రం - మూత్రము

పర్యాయపదములు

శ్లో॥ మూత్రం ప్రస్రావః ॥

మూత్రము, ప్రస్రావము అనునవి మూత్రనామములు.

మూత్రగుణములు

శ్లో॥ (మూత్రం) ఉష్ణం తీక్ష్ణ మథోఽగూక్షం కటుకం లవ
ణాన్వితం। దీపనీయం విషఘ్నం చ కృమిఘ్నం చోప

ద్వ్యే॥ పాండురోగోప సృష్టానాం ఉత్తమం శర్మ
చోచ్యతే। శ్లేష్మాణం సమవోత్క్లిశ్య మారుతం చాను
లోమయేత్॥ కర్షేత్పిత్తం మధోభాగం ఇత్యస్మిన్ గుణ
సంగ్రహః॥

మూత్రసామాన్యము కటురసమును, లవణానురసమును, తీక్ష్ణగుణమును కొద్దిగ రూక్షగుణమును ఉష్ణవీర్యమును కలిగియుండును జఠరాగ్నిని వృద్ధిపొందించును వాతపిత్తకఫములను శమింపజేయును విరేచనము కలుగజేయును పాండురోగమును పోగొట్టును

విశేషాంశములు

(1) ప్రసిద్ధనామములు

పశువిషయబోధకము—ప్రస్రావము

(2) శబ్దార్థములు

ప్రస్రావము—మూత్రవహస్రోతో ముఖము నుండి ధారవలె బయటకు స్రవించునట్టిది

(3) భేదములు

ఇది మనుష్యజ—పశుజభేదముచే రెండువిధములుగా నుండును. ఇందు పశుజము గవ్యము మాహిషజము, అజము ఆవికము హాస్తిజము, ఉష్ట్రజము, హాయజము ఖరజము అని యెనిమిది విధములుగా నుండును అని చరక నిరూపణమునుబట్టి తెలియగలదు మరియు ఉత్సాదనకర్మకును, ఆలేపనకర్మకును, ఆస్థాపనకర్మకును, విరేచనకర్మకును, స్వేదకర్మకును పరిషేచనకర్మకును అనాహ–విష–

ఉదర-అర్శో-గుల్మ-కుష్ఠ-కిలాసవ్యాధులలో శ్రేష్ఠమైనదిగా చరకునిచే వర్ణింపబడినది. ఇదియు నితర జాంతవములవలె సర్వసాధారణ ద్రవ్యముగనే గణింపబడుచున్నది. ఈ మూత్రభేదములలో "గోఽజావిమహిషీణాం చ స్త్రీణాం మూత్రం ప్రశస్యతే। ఖరోష్ట్రేభ నరాశ్వానాం పుంసాం మూత్రం హితం మతం॥" (స-గు-క) అని చెప్పబడుటచే గవ్య ఆజ మాహిష మూత్రములు స్త్రీ సంబంధమైనవిగను, మిగిలినవి పురుష సంబంధమైనవిగను గ్రహింప యోగ్యమైనవి యని తెలియగలదు. మరియు నీ చెప్పబడిన మూత్ర వర్గములో "గోమూత్రం తేషు సర్వేషు మూత్రయోగే ప్రశస్యతే॥" అని చెప్పబడుటచే గోమూత్ర మొక్కటియే యోగములందు జేర్చుటకు శ్రేష్ఠమైనదిగా దెలియనగును. ఇందుచేతనే "అతో విశేషా త్కథనే మూత్రం గోమూత్ర ముచ్యతే॥" యోగములం దెచ్చటెచ్చట మూత్ర పద ప్రయోగముండునో అచ్చటచ్చట గోమూత్రమునే గ్రహించుట యోగ్యమగును. మూత్రముతో నరిష్టములు, క్షారములు, తైలములు, గుటికలు మున్నగునవి సిద్ధముజేయబడి తత్తద్వ్యాధులలో బ్రయోగింపబడుచుండును. అచ్ఛపేయముగగూడ మూత్రము ప్రయోగింపబడుచున్నది. వైద్యకమునందు దీని కీ విధముగ ప్రయోగములు హెచ్చుగా గానబడును. రసశాస్త్ర ప్రవర్తకులచే ఖనిజముల శోధనాది సంస్కారముల కియ్యది గ్రహింపబడినది. వ్యవహారములో గృహాదులను శుద్ధిజేయుటకు గ్రహింపబడుచున్నట్లు దెలియగలదు.

(4) విశేషగుణములు

(క) మూత్రసామాన్య—లఘుగుణమును గలిగియుండును పిత్తమును వృద్ధిపొందించును శోపను శూలను గుల్మమును, అరుచిని పోగొట్టును (అ-హృ)

(ఖ) గోమూత్రి—కటురసమును తిక్తకషాయాను రసములను, క్షారమును (లవణానురసమును), తీక్ష్ణ లఘు గుణములను, ఉష్ణవీర్యమును గలిగియుండుచు జాఠరాగ్నిని వృద్ధిపొందించును బుద్ధిని వికసింపజేయును పిత్తమును వృద్ధిచేయును కఫవాతములను శమింపజేయును శూల, గుల్మము, ఉదరము ఆనాహము, కండు, ముఖరోగము నేత్రరోగము కిలాసము, ఆమము, వస్తిరోగ కుష్ఠము, కాసము, శ్వాస శోష కామిల, పాండు మూత్రకృచ్ఛ్రము వాతరోగము, క్రిమిరోగము ప్లీహ వృద్ధి, మలబంధము కర్ణరోగము ఈ వ్యాధులను పోగొట్టును

(భా-ప్ర)

రసౌషధవిజ్ఞానము

(వర్గత్రయాత్మకము)

సమాప్తము

రసౌషధ విజ్ఞానము

అకారాది పద సూచిక

అ

ట

ద

ధ

న

భ

మ

య

ర

శ

హ

రసౌషధవిజ్ఞానమున

అకారాదిపదసూచిక

సమాప్తము.